# స్వేచ్ఛా కవిత్వం

తొమ్మిదో సంపుటం (2023-2025)



మాదిరాజు రంగారావు

2026

రసధుని సాహితీ పరిషత్తు
శాంతినగర్, హైదరాబాద్-28.

# స్వేచ్ఛా కవిత్వం

**తొమ్మిదో సంపుటం**

**రచనా కాలం 2023 - 2025**

## మాదిరాజు రంగారావు

### నాన్నగారి జ్ఞాపకార్థం

మా నాన్నగారు, ఆచార్య మాదిరాజు రంగారావు గారి విశిష్ట సాహిత్య సేవలకు నివాళిగా, మాదిరాజు రంగారావు గారి స్వేచ్ఛా కవిత్వం తొమ్మిదో సంపుటం **(Volume IX)** పునః ముద్రణ చేసి సాహితీ సహృదయులకు, శ్రేయోభిలాషులకు అందుబాటులోకి తీసుకొస్తున్నాము.

మాదిరాజు సంతోష్ కుమార్

దేవులపల్లి హరిత

మాదిరాజు చరిత

**రసధుని**

**సాహితీ పరిషత్తు**

**శాంతినగర్, హైదరాబాద్–28.**

**SWECCHAA KAVITHVAMU**
**Volume IX (2023 - 2025)**

**by**
**Prof. Madiraju Ranga Rao**

© **Dr. M. Santhosh Kumar**

Edited by Madiraju Santhosh Kumar
Devulapally Haritha
Madiraju Charitha

Frist Edition 2025
Second Edition 2026

ISBN : 978-93-5679-276-0

**Price : 1000/-**

*For Copies :*
Dr. Madiraju Santhosh Kumar
98499 79899

*Printed at :*
**Anupama Printers**
Shantinagar, Hyderabad - 28
Phone : 040-23391364
E-mail : anupamaprinters1978@gmail.com

# స్వేచ్ఛా కవిత్వం

## తొమ్మిదో సంపుటం

## రచనా కాలం 2023 - 2025

విషయ సూచిక


| | |
|---|---|
| స్వేచ్ఛా నవం (127–135) | **2023** |
| **1.** హృది నుండి హృదికి **(127)** | **5–56** |
| **2.** రౌండ్ టేబుల్ **(128)** | **57–94** |
| **3.** మానస తంత్రులపై **(129)** | **95–128** |
| **4.** సరికొత్తగ **(130)** | **129–172** |
| **5.** ఆశా నవం **(131)** | **173–206** |
| **6.** మౌనం మాట్లాడుతుంది & ముక్తకాలు **(132)** | **207–250** |
| **7.** శిల నుండి రసాకృతి **(133)** | **251–276** |
| **8.** అశాంతి చక్రంపై **(134)** | **277–306** |
| **9.** మేనిఫెస్టొ **(135)** | **307–338** |
| అక్షరయానం (136–140) | **2024** |
| **1.** కవిత సర్వస్వతంత్రం 1 & 2 **(136)** | **349–414** |
| **2.** ఇది మలి తెలంగాణ **(137)** | **415–432** |
| **3.** నిజ యానం 1 & 4 **(138)** | **433–518** |
| **4.** స్వేచ్ఛా మేఘం & మెరపులు తలపులు **(139)** | **519–544** |
| **5.** స్వేచ్ఛా పవనం **(140)** | **545–566** |
| స్వేచ్ఛా పయనం (141–144) | **2025** |
| **1.** జీవన దర్శనం – ముక్తకాలు (రెండు భాగాలు) **(141)** | **573–614** |
| **2.** అద్దంలో అనల చిత్రం (రెండు భాగాలు) **(142)** | **615–662** |
| **3.** నిజానిజాలు – ముక్తకాలు (మూడు భాగాలు) **(143)** | **663–696** |
| **4.** ఆశాబద్ధం **(144)** | **697–704** |


* తొమ్మిది, పది, పదకొండు సంపుటాలను కలిపి తొమ్మిదో సంపుటంగా పునః ముద్రించడమైనది.

# స్వేచ్ఛా కవిత్వం
# సూత్రాకృతి

1952-60 ల మధ్య కాలంలో మాట. అప్పటి నుండి ఇప్పటి వరకు అవిచ్ఛిన్నమయిన సూత్రాకృతిని కలిగింది. ప్రక్రియాగతంగా ఇదొక పరంపరను పొందింది. మధ్యలో ఎన్ని పేర్లు తమ ప్రత్యేకతలను సూచిస్తూ వచ్చినా, అన్నిటిలో దీని శిఖరాయమాణమయిన విశిష్టత ఉండనే ఉంది. ఈ 2025 వరకు నాలో అదే సాగింది. నిరంతర ప్రవాహ సంపన్నంగా.

తెలుగు పద్యానికి చెందిన సుభద్రమయిన స్థితిని ఉన్నతమయిన స్థానాన్నీ మన్నిస్తూ, ఈనాటి అవసరాల ప్రమేయంతో మార్పుల్ని కోరుతూ అవతరించిన స్వేచ్ఛా కవిత్వం, తనదయిన మనోజ్ఞతను నిలుపుకుంటూంది. సంప్రదాయ విభవం పక్కన ఆధునిక విజయం అమరుతూంది. ఇది భారతీయ భాషలలోనే కాక ప్రపంచ భాషలలోను సవేగంగా వచ్చే పరివర్తనంగా సమాలోచనార్హమవుతుంది. స్థిరపడింది. అదనంగా నిలిచింది. వికాస వంతమయిన ఆకృతితో.

సృజన చేతనకు సంబంధించిన పరిమితుల్ని ఉపయోగాల్ని అవసరాల్ని దృష్టిలో పెట్టుకొని 1) రచనా రూపం 2) అభివ్యక్తి 3) ప్రయోజనం 4) దార్శనికం పరిగణనంలోకి తీసుకోవడం జరిగింది. స్వేచ్ఛా కవిత్వం ప్రజాస్వామ్య సామ్యవాద దార్శనిక సమాలోచనంతో ప్రవృత్తమయింది. దీనికి నిబద్ధమైంది. ఈ చేతనతో వేదికలను ప్రోత్సహిస్తుంది. ఈ భావదారలను నదింప చేస్తుంది. వ్యక్తుల ఆలోచనల ప్రపంచాన్ని తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తుంది, స్వేచ్ఛా భావనతో.

ఛందస్సు విషయంలో ఉదారతను కలిగింది. స్వేచ్ఛా కవిత్వం. కవిత నా ఇష్ట ప్రకారం వర్తించే అవకాశం కలిగింది. నియమాల పట్ల సడలింపుల్ని చేసుకొనీ వీలుతో స్వేచ్ఛకు సంపూర్ణమైన వికాస రూపాన్ని భావింప చేస్తుంది.

రూపం, అభివ్యక్తితో స్వతంత్ర విధం దృక్పథం. దార్శనికం పట్ల స్వయం కృత నిర్మాణం తలపుకు వస్తుంది. స్వయం చోదిత (Autonomation) ప్రసారంలోకి అనుభవ రూపాన్ని పొందుతూంది. ఇది ఎక్కువగా సహజమైన నిర్మాణాన్ని తలపుకు వస్తుంది. కృత్రిమతకు చోటు లేదు. దారులన్నీ కలుపుకొని వాదాలన్నీ అందుకొనీ, భేదాలన్నీ తొలగిన సహన గుణం గోచరిస్తుంది.

సమ భావనా తత్పరతను పొందింది. నిరాకరణం ఆటంకం నిషేధం బంధనం బదులు స్వీకరణం ప్రోత్సాహం అంగీకారం విమోచనంతో పూర్తిగా ప్రజాస్వామ్య భావమయమైంది, కావడం దీని విశేషం. అందువల్ల అన్నిటికీ వేదికగానూ ఎన్నిటికో కేంద్రంగాను ఉపస్కృతం కావడం జరుగుతూంది.

ఇది వచన కవిత్వం కాదు, దీన్ని తనలో సంవిలీనం చేసుకొనే విశాలమైన క్షేత్రం అనడం సముచితం. స్వేచ్ఛ (liberty) తో పాటు, స్వతంత్రమైన ప్రవృత్తి అవసరం. ఈ గుణం కవుల వ్యక్తిత్వ నిర్మాణానికి దోహద పడుతుంది.

ఎవరికి వీలయిన నచ్చిన విధంతో నియతులతోను లేకుండాను వ్యవహరించే అవకాశం పుష్కలం. ఆధునిక యుగంలో బంధాల నుండి విముక్తమైన స్థితిని సూచిస్తుంది. ఇది స్వేచ్ఛా స్వతంత్ర సమాజంలో దార్శనిక వేదికగా ఆవిష్కృతమయింది.

“స్వేచ్ఛా కవిత్వమన్న ప్రక్రియా పదం ఆధునిక సమాజంలో వచ్చే మార్పుల కనుగుణంగా ఉంది. ఎక్కువ స్వేచ్ఛ తక్కువ నియమ నిబంధనలలో బహుళమైన ప్రయోజనాలతో సంక్లిష్టం వేగం ఎన్ని స్థాయిల్లో ఉన్న వారికైనా అందుబాటులో ఉండడంతో పాటు, సులభమైన విజ్ఞాన దాయకంగానూ ఉండడం దృష్టికి వస్తుంది. పైగా ఇతరమైన ప్రక్రియా పదాలను పద్యం గేయం మొదలైన భేదాలను నిరాకరించదు. వీటి పైన విమర్శను పెంచదు. సహృదయతతో సానుకూలతను ప్రదర్శిస్తుంది.

మార్క్సిజం ప్రవేశంతో తెలుగు సాహిత్యంలో విమర్శపై నెరపిన ప్రభావం మహనీయమయింది. అయితే ఇదే సత్యమన్న భావన దూరీకృతమయ్యే విధంగా ఆ తరువాత ప్రజాస్వామ్యంతో సామ్యవాదం పదం జోడింపబడడం విశేషం. ఇది ఎంతో ఉపకారాన్ని చేసింది. రాజకీయాలలోనూ సాహిత్యంలోనూ ఆర్థిక వాణిజ్య క్షేత్రాలతో నెరపిన పాత్ర చారిత్రాత్మకమైందీ. భారతదేశంలోనే కాక ప్రపంచ దేశాలన్నింటిపై ప్రభావం చాలా వరకు సత్ఫలితాల నిచ్చాయి. మిగతా భాగం ఆ దేశాల స్థానికాలతో ఉన్న బంధాల్ని పురస్కరించుకొని తీర్చబడడం జరుగుతూంది. దీని స్థానం నిర్దిష్టమై ప్రయాణ సుగమతను గమనించవచ్చు. సమస్యల పరిష్కారంలో సామ్యవాద ప్రభావం అపరిహరణీయం గానూ కనిపించింది. మరి కొంచెం ముందుకు వెళ్లి దీనిని మానవీయాన్ని జోడించిన విశిష్ట రూపం సాక్షాత్కరిస్తుంది.

ఈ దేశంలో ప్రజల స్థితి గతుల్ని బట్టి ఆకాంక్షలను సాధ్యాసాధ్యాలను బట్టి మార్పులు సహజం. ఎవరికి ఇష్టమైన ఆదార్శాలు – దార్శనికాలు విశ్వాసాలు,

పరంపరా రూపంలో కొత్తవి ప్రవేశం కలిసిన భాగ్య సంపదతో సంపన్నమయింది. సువ్యవస్థితం (unorganised section of People) కు చెందిన సెక్టార్‌లపై దృష్టి అవసరమయింది. తీక్ష్ణత తీవ్రత తగ్గి, ప్రభుత్వాల రాజ్య హింసకు గుడ్‌బై చెప్పి, పురోగమన లక్ష్యాలను చేరుకోవడం ప్రగతి మార్గం సంపన్నమైంది. చర్చలతో ఎక్కడో ఒకచోట పట్టు విడుపులతో పరిష్కారాలకు ప్రాధాన్యం ముఖ్యమైంది. ఇపుడు జరుగుతూంది ఇదే. దూకుడు వ్యవహారం తగ్గి సమన్వయ పరచే సమభావన మార్గాన్ని ఎన్నుకోవడం ఈనాటి రాజనీతిగా ఉంది, మంచి ఫలితాలనిస్తుందనే.

ఊరు కావచ్చు అడవి కావచ్చు. తోట కావచ్చు ప్రదేశమేదయినా పూవు, పూవే. ఏ జాతి అయినా దాని సహజతను కాపాడవలసి ఉంటుంది. అలాగే మనుషులూ, సమాజంలో దేశాల సంస్కృతులతో జీవితాల తీరులతో ప్రత్యేకతల్ని కలిగే ఉంటాయి. కష్టంలో నష్టంలో కన్నీరు జారుతూతో కూర్చేక చతురతతో ఉపయోగి తలను పొందవలసి ఉంటుంది.

ఆరోహణలు మనిషి జ్వాలా శిఖను తలపిస్తే, అవరోహణలు జలపాతాన్ని కనబరచవలసి ఉంటుంది. ఉత్సాహం ఉద్వేగం ఉత్తేజంతో పాటు సమాంతరంగా ఆర్ద్రత ఉదారత సహకారం సమాజ సుస్థితికి బాగా పనిచేస్తాయి. అగ్ని, నీరు మధ్యలో గాలి వాతావరణ నిర్మాణంలో ప్రధాన పాత్ర వహిస్తూ ఉండడం జరుగుతుంది. భయం లేని ఫలం దక్కే సత్ఫలాల్ని పొందడమే ప్రజల లక్ష్యంగా కృషి అవసరం.

వర్తమాన కాలంలో అనేకమైన విషయాలలో విభేదాలలో విభిన్నతలలో అన్నిటి మధ్య సమభావంతో సమన్వయంతో సామాజిక సుగమతను స్థాపించడమే స్వేచ్ఛా కవిత్వం ప్రయోజనం. ప్రజాస్వామ్య సామ్యవాద సామరస్య వ్యవస్థ ఒకటే “యుగ సంకేతం”గా నిలచింది. ఆచరణీయమవుతూంది. సఫలత చేకూరుతూంది.

**– మాదిరాజు రంగారావు**

స్వేచ్ఛా కవిత్వం సంపుటం - **IX**
**127-135**

# స్వేచ్ఛా నవం


మాదిరాజు రంగారావు





**2024**

రసధుని

సాహితీ పరిషత్తు

శాంతినగర్, హైదరాబాద్-28.

**IX - 127-135 SWECCHAA KAVITHVAM**
(Free Verse)

**SVECCHA NAVAM**

**స్వేచ్ఛా నవం**

by

Prof. Maadiraju Ranga Rao

© Dr. M. Santhosh Kumar

Y.P. 2024

Price Rs. 50/-  (Fifty Rupees)

For Copies

1. Navodaya Book House
   3-3-865, Kachiguda X Roads
   Hyderabad

2. Vishalandhra Book House
   Bank Street
   Hyderabad - 1

Printed at
**Anupama Printers**
126, Shantinagar,
Ph: 040-23391364

# స్వేచ్ఛా నవం

విషయ సూచిక


1. హృది నుండి హృదికి (127)
2. రౌండ్ టేబుల్ (128)
3. మానస తంత్రులపై (129)
4. సరికొత్తగ (130)
5. ఆశా నవం (131)
6. మౌనం మాట్లాడుతుంది & ముక్తకాలు (132)
7. శిల నుండి రసాకృతి (133)
8. అశాంతి చక్రంపై (134)
9. మేనిఫెస్టో (135)


**135** మెనిఫెస్టో

స్వేచ్ఛా కవిత్వమన్న ప్రక్రియా రూపాన్ని బలపరుస్తూ కవిత్వ రూపంలో వెలువడింది


Edited

**Dr. Charitha Maadiraju**

*Secretary*

*Rasadhuni Sahithi Parishath*

స్వేచ్ఛా నవం

# ఆముఖం

## స్వతంత్ర పరిణామంలో ఈ కాలం

## స్వేచ్ఛా సమ నవం - స్వేచ్ఛా కవిత్వం

ఇది కొత్త యుగం. స్వేచ్ఛా సమ నవం ప్రజాస్వామ్య సామ్యవాద దార్శనికంతో కాలం గడచే కొద్దీ స్వేచ్ఛా నవ నవంగా విలసిల్లుతూంది. బడుగు వర్గాల నుండి ఉన్నత వర్గాల దాకా అనేక శ్రేణులతో సంపన్న మయిన సమాజం సమభావం సమన్యాయం సమజీవన స్థాయిలకు ప్రోత్సాహకరంగా రాణిస్తూంది. విభేదాలు వైరుధ్యాలు పోటీలు సమరాలుతో పాటు సమైక్యాలు స్నేహాలు అభివృద్ధి భౌతికంగా వికాసం మానసికంగా పరివర్తనలలో దేశం పురోగమించడం జరుగుతూంది. సుఖశాంతుల్ని కోరడం సహజం, స్వేచ్ఛ కేంద్రంగా స్వతంత్రమైన విషయ మర్యాదలతో ఆకర్షిస్తూంది. స్వేచ్ఛా నవ యుగాన్ని తలపిస్తూంది. కవుల నుండి కొత్త దనాన్ని కోరుతుంది.

చరిత్రలో గాయపడిన హృదయాలను రంజింపచేసే సరికొత్త వాతావరణం ఏర్పడుతూంది. మొత్తం మీద గుణాత్మకమైన మార్పులతో "స్వేచ్ఛానవం" అన్న మాట అన్వర్థమవుతూంది. స్వేచ్ఛతో పాటు స్వతంత్ర మయిన స్థితిచే సమాహితమైన వ్యవస్థ ఇంకా బలిష్ఠం కావలసి ఉంది. ఒక మొగ్గదల చాలదు. అంకిత భావమవసరం. ఇంకా ఖాళీలు, చైతన్యంతో పరిపూర్ణం కావలసి ఉంది. స్థానికంగా ఏర్పడే సమస్యలు పరిష్కృతమవుతూ తీవ్రవాదాలు తగ్గు ముఖం పట్టడం దృష్టికి వస్తుంది. ఇది ప్రజాస్వామ్య విజయానికి తార్కాణం. దీనికి ప్రజలతో ప్రజాస్వామ్య తత్పరతతో పాటు సమస్యల పరిష్కార యోజనంలో అంకిత భావం పని చేసింది.

ఎప్పటికీ ప్రపంచ స్థాయిలో అంతర్జాతీయ సిద్ధాంతంతో నిర్వహణంలో మార్పుల్ని తేవడంలో వేగాన్ని నిలపడం కుదరదు. స్థానికమైన ఆశయాల్ని లక్ష్యాల్ని పరిగణనంలోకి తీసుకోవడం అవసరమవుతుంది. ఇది లోపిస్తే వెనకబడి పోవడం జరుగుతుంది. ఇదే జరిగింది, జరుగుతూంది. తమ కిష్టమైన క్రియా చరణాన్ని స్వేచ్ఛానవంగా స్వతంత్ర శీలంగా రూపొందడం జరుగుతుంది. స్వేచ్ఛా నవం ఈ వాస్తవాన్ని ప్రకాశమానం చేస్తూంది. హేతుపూర్ణమైన సమాలోచనను ప్రోత్సహిస్తుంది. దీనిచేత స్వేచ్ఛా కవిత్వమన్న మాట అన్వర్థమవుతుంది.

ఇది వచన కవిత్వం కాదు, డెబ్బయి ఏండ్ల నుండి వ్రాస్తూన్న (ఈ పేరుతో) రూఢమైంది "స్వేచ్ఛా కవిత్వం."

**- మాదిరాజు రంగారావు**

స్వేచ్ఛా కవిత్వం - 127

# హృది నుండి హృదికి

మాదిరాజు రంగారావు



**2023**

రసధుని

సాహితీ పరిషత్తు

శాంతినగర్, హైదరాబాద్-28.

**127 SWECCHAA KAVITHVAM**

# HRUDI NUNDI HRUDIKI

**Free Verse**

**హృది నుండి హృదికి**

by

Prof. Maadiraju Ranga Rao

© Dr. M. Santhosh Kumar

Y.P. 2023

*Presented*

*to*

*Smt. Haritha*

*Devulapalli*

*M.A., Eng. Lit.*

*Detroit USA*

*with*

*Hearty Good Wishes*

*&*

*Blessings*

*on her Birth Day*

# స్వేచ్ఛా కవిత్వం హృది నుండి హృదికి
## పీఠిక

ఇది స్వేచ్ఛా కవిత్వం (1953 నుండి ఇప్పటి 2023) వరకు సాగుతూన్న కవిత్వ మహా ప్రవాహం.. ఇది ప్రజాస్వామ్యవాద దార్శనిక నేపథ్యంతో పరంపరా రూపాన్ని పొందింది. స్థిరపడింది. ఆధునిక యుగంలో నవ్యతను కాంక్షిస్తూంది.

సామాజిక స్పృహ బాధ్యతతో వర్తమాన జీవన స్థితిగతుల్ని భవిష్య శ్రేయాన్నీ ఆవిష్కరిస్తూంది. కేవలం భౌమమయింది. అనుభవ దృశ్యాలతో కూడింది. సహనం శాంతి ఆనందంతో కూడిన జీవితాన్ని అభిలషిస్తూంది. ఈ కృతిలో వస్తువు (1) మనిషి – వ్యక్తి 2) జీవితం సంఘం – సమాజ తత్పరత 3) కల్పనకు చోటులేని వాస్తవికత, దృష్టికి వస్తాయి.

ఆయా విషయాల ఆవిష్కారంలో దైనందిన జీవన వ్యవహారం ప్రసక్తమయింది. నవ్య కవిత్వానికి ప్రాణ ప్రదాలయిన భావ రూపాలు ప్రతీకలు మనుషులలో చైతన్య ధారా విలసితమైన మనోజగం కనిపిస్తాయి. అనుభవ సాంద్రత సంక్షిప్తత తో గుప్తత వ్యంగ్య శోభితం కావడం ఇందులో విశేషం! కృతిలో నవ్యతకు చోటు దొరుకుతూంది. అదే! ప్రగతీశీల సమాజం – వ్యక్తిశీల సంపన్నత పై దృష్టి ప్రధానంగా తలపుకు వస్తాయి.

ఈ కారణంగా సామాజిక రాజకీయ మనస్తత్వ ప్రభావ రూపం ప్రసరిస్తుంది. రచనకు పూర్ణత చేకూరుతుంది. ఆయా విషయాల బిందువుల నుండి భావరేఖలతో దృశ్యమయం అవుతూంది. నవ్యతకు వేదికగా పరిణమిస్తూంది. స్వేచ్ఛ అన్నమాట ఈ కవిత్వానికి సార్ధకమవుతూంది.

దీని అనుభవ పథంలో లక్ష్యం “హృది నుండి హృదికి” మోదంగా సమర్పితమవుతూంది.

ఈనాడు తెలుగులో కవిత్వం ప్రాదేశిక అంతర్జాతీయ ప్రభావ ప్రసారాలతో సంపన్నం కావడం సాహిత్య జగత్తులో కొత్త అనుభవం స్ఫుటంగా కనిపిస్తుంది, సమాజ శక్తిని వ్యక్తి వికాసాన్ని బింబిస్తూంది

**“మేఘాన్ని అమ్మేదెవరు?**
**హృదయాన్ని కొనేదెవరు?”**

**– మాదిరాజు రంగారావు**

# 1. స్పృహలో స్పందనలో

వాస్తవ శిఖరాలపైన అడుగులు వేస్తూ మనుషులు
తన మేధకు తగిన కల్పనా రమణీయాలతో
వస్తువు కావచ్చు నవ్య భావ జగమయిన అవచ్చు
తెలియని జగం ఆవిధంగానే ఉండేనా?

తెలియాలని ఔత్సుక్యం తెలుసుకునే అభిలాష
తెలపాలని ఆరాటం! సుస్థితికి సూచనలు
అక్షర జగత్తులో భావ ప్రసార దృశ్యాలు
ఎంత దూరమయినా ! ఆయువు పరిమితిలో

కోర్కెలచే చుట్టబడిన జీవితాలు వేరువేరుగా
మదికి నచ్చి హృదికి హత్తి అపూర్వమైనది నైపుణి
పరివారంలో భాగం, సంఘానికి చిరబంధువు
కవిత్వమొక థెరపీ! వైషమ ఘట్టాలను దాటించేను

ఎవరి జీవిత మయినా అసలు మొదలయ్యేది!
తన అనుభవ రుచిలో నిజ వివేచన మతితో
చలన గుణంతో స్వేచ్ఛలో స్వతంత్ర రూపం
పక్కనున్న మనిషిని మీరి మీనార్ వలె ఎదగాలని

వర్తమాన సమాజ చింతనలో భవిష్యత్తు దర్శనం
వ్యక్తిలోని సృజన ప్రతిభ కవితకు ఘన రూపం
మాటలో వ్రాతలో వెలుగుల వలె సంకేతితమై
ఉత్సాహ పరచేను అందరినీ బహు దూరం నడిపించేను

శబ్దం ఉంటుంది ఉన్న చోటునే కదలదు వదలదు
అక్షర ఘటితమైన నిపుణత ! మౌలిక ప్రేరణయై
ఆలోచనా పటంపై ప్రకృతి దృశ్యం ప్రతిఫలనం
స్పృహతో స్పందనలో అనుభవ సుందరమైన సమాజం

# 2. అందరి కందరు

భూమిపైన అనలం మనుషులలో కలిసిపోయేను
జీవన గమనంలో భాగమై నిలిచేను ఎప్పటికినీ
అవసరమైన ఎన్ని విధాలుగనో ! బ్రతుకులో
విలయ తాండవానికి మనిషిలోను మూలమై

నింగిలోని దేవతలలో ప్రముఖంగా మారేను
నిష్కళంక నిర్మలతలకు చిహ్నమై నిలిచేను
భూమిపైన ప్రకృతి సంపద దేని కోసం? అంటే
మెరుగయిన బ్రతుకులకై మేలయిన సంఘంకై

దివిలోని వస్తు నిచయం జనగణ యోగ క్షేమంకై
ఇలపైన ప్రకృతి సమాజ బంధుత ! సురుచిర నవం
ఉపయోగ బలంచే వినియోగాలెన్ని తీరులో
చేతనలో భాగమయింది, సృజనలో పరిగుప్తంగా

నరాలలో ఉత్సాహం సరింప చేసేను
అణువణువున మనోబలం పెరగ చేసేను
చుట్టు నిశ్శబ్దం అపుడపుడు సశబ్ద రేఖల చిత్రాలతో
దీన్ని కవితలో శబ్దమయం జేసే యత్నం నవతలో

బొమ్మ బొరుసు చిత్తు బొత్తు పాత్రలలో నాణేలు
ఉండి ఉండి మౌనం ఛేదింపబడీ ! విలువలతో
విపరీత పరిస్థితులలో ఏ గాలో ఏ వెలుగో
విచ్చేసేనని ఆదుకొనేనని మదిలో పేరాశ

కలలో నవరత్న ఖచిత కిరీటాన్ని
తలపై అమరిన సంతోష సమయంలో
మాటి మాటికి సర్దుకుంటూ ఆచి తూచి
రాజ్య వ్యవహారం తనదిగా నడపేవారెందరో?

# 3. అర్పణం

వాస్తవ మెంత రుచియో కల్పనఅంత ఆకర్షణ
సముద్రంలో కవిత తరింపజేస్తుంది
ఏ సహాయం లేకుండా ! జీవితమూ, అంతే !
ధైర్యం లో నుండి ఎత్తి విసరి వేస్తుంది, తటంపై

ఉత్సాహం ఉద్వేగం ఉత్తేజం ఉదారత అమాయకం
అన్నీ సమయ సమయం కలిసి పోతూ
ఉత్ప్లవింప చేస్తాయి, వివిధ ఘట్టాలలో సులభంగా
దాటిస్తాయి. అనుభవ దృశ్యాన్ని ఉదాహరణగ నిలుపుతాయి

పూర్వం రాజ్యానికి కోట గోడల రక్షణ
రాజ్యానికి భద్రంగా కఠిన శిలా శ్రేణులు
ఇపుడు ప్రదర్శనం ! నినాదాలతో మ్రోగుతూ
నిరసన ప్రతిఘటనలతో ! నేతల చుట్టూ భద్రత

మాటలతో నిశ్శబ్దానికి చోటు లేదు
మనో నిలయమంతా వివిధ శబ్ద మయం
శబ్దం రాజ్యమేలుటుంది నిరంకుశంగా
భావం మంత్రాంగం నెరపుతుంది

మాటలతో చేతలతో సంపన్నమయిన
అర్థం ప్రయోజనం చరణాలై నడిపిస్తాయి
అధికార పీఠంపై ఆకాంక్ష! మాసేది కాదు
రోజులు గడచేకొద్దీ తళతళ లాడేదీ ! మెరసేదీ

చేతికి మట్టి కాకపోతే కారం అందుబాటులో
మనిషిని ఏ స్థితికయినా, చేరుస్తుంది ఆయుధమవజేస్తుంది
గాలి పని! చోటు నుండి చోటుకు శబ్దం పయనంలో
కవిత పని ! వ్యక్తి నుండి వ్యక్తికి గులాబి సమర్పణం

# 4. ప్రకాశ హృదయం

ఉపదేశంలో పునశ్చరణంతో బ్రతుకులు పండేనా?
ఆచరణంలో ప్రకాశ హృదయంతోనే సాధ్యం
తలగడకు పనికి వచ్చే వస్తువు లెన్నో!
మహా గ్రంథం తలలోకి చేరేది మాత్రమే

అన్ని శుభ సూచనలే ! పయనం మొదలైంది
అంతలో ఘోర ప్రమాదం ! వాహనంలో ఉన్న
వారి ప్రాణాలు ఎగిరిపోయాయి ! కనబడకుండా
ముఖాలు చెల్లక పోవచ్చు ! సమయం తల క్రిందులై

బోధలు నీతులు సూక్తులు దేనికది
చెట్టు కొమ్మకు వ్రేలాడుతూ ! కాస్త దూరంలో
అంతా యధావిధిగా ! ఏమీ జరగనట్లుగా
ఎవరికేది పట్టినా పట్టక పోయినా! కాలానికి తప్పవు

జీవన భాగ్యానికి సమాజ విభవానికి
నైతిక మవసరమవుతుంది అనుక్షణం
ఉదయం పుట తెరవబడుతూనే
బాధలు వేదన కష్టం నష్టం ఒకటొకటీ దూకేను

క్రూరమైన జంతు మృగ ముఖాల
ప్రతిబింబాల మాస్కులను తగిలించుకొని
వెనకనుండో ప్రక్కల నుండో మనుషులు
రాత్రి కాదు పగలు తమదే అన్నట్లుగా

అడవిలోన రాలిన నెత్తురు చుక్కలకు
ప్రభవించిన చిన్న చిన్న జెండాలు
రవి కిరణ రశ్మితో కొత్త ప్రపంచం చూపేను
ఇక కన్నీటి బిందువులే శరణమన్నట్లు ఉండేనా?

# 5. ఎప్పటిదే మనస్సు

మనిషి ముఖం చూడగనే మదిలో వికసించిన పూవు
గాలికి కదలుతూ కనబడాలనీ చూపులు సార్థక మవుతూ
బూది తొలగిన నిప్పు కణం తలపుకు రారాదు
రవి కిరణం కిందికి దిగినది తన తోడుగ నడచేనా?

దైవ భావ మణులను పొదిగిన మానవ విగ్రహరూపం
విశాల జగన్మోహనమయం ఎవరిదయిన కావచ్చు
దేశం కాలం ధర్మం అన్నిటికినీ అతీతం ఆధునికం
కళా జగత్తుకు తాత్విక పథానికీ సూచికలై వరలేను

మానవ జీవన చేతన కల్పన తాత్త్విక సంపద, శోభలు
ఇది మరపున బడిపోయేనా?
శిథిల పంక్తిలో చేరేనా?
కలలుగా నిలిచి పోయేనా?

భయం గొలిపే చీకటి రాత్రులలో చుక్కలు పై నుండి
అమృత బిందువుల వలె ! ఆశల్ని మొలకెత్తించేను
ఉదయ కిరణ స్పర్శతో యధాతథం, అంతా
కావలిసిన మానస శక్తికి కరువు లేదు! పుష్కలం

దైవం పేరుతో మనుషుల గురించి ఆలోచనలు
కాల చక్రంపై తిరిగే అనుభవ చక్రంపై కథలు
దైవ మేమో కానీ మనిషి మాత్రమే మర ముద్రలతో
మార్పు కోరని బ్రతుకులు లేవు, ఇది తెలిసిన వాస్తవం

మనిషి మనసు సూట్‌కేస్‌లా, దేని నయినా దాచవచ్చు
ప్రతి బ్రతుకులో రహస్య విషయ రూపానికి ప్రతీకగా
దేనిని వహించదానికయినా సిద్ధంగా ఉంటుంది
పయనంలో చేతులు మారవచ్చు, మనసు మాత్రం ఎప్పటిదే!

# 6. అసాధ్యమయినా

కాలం మనిషిని ముచ్చటింప జేస్తుంది
వివిధ రుతువులలో భిన్నభిన్న స్వర సంకేతాలతో
కవచాలు మారుస్తూ, ఆయుధాలు వేరవుతూ
తంత్రాలు లక్ష్యాలు, ఎవరివి వారికి ప్రత్యేకాలు!

మేఘం భూమిని మాటలాడ చేస్తుంది
ఇది కవులకు బాగా తెలిసిన ! ఇష్టా గోష్ఠి
వాస్తవాన్ని ఆశ్రయించి అన్నీ హేతు దృష్టితో
అన్ని మనిషి కోసం, అన్నట్లుగా ప్రతి కార్యకలాపం

చూచేవారికి ప్రతి మార్పు కనువిందుగా
వీటిలో తీసి పక్కకు పెట్టేదేదీ లేదు
అన్నీ అవసరాలకు పనికి వచ్చేవే
దగ్గరలోనో దూరంలోనో; జీవన చలనంలో

స్వాగతం వీడ్కోలు ఎక్కడి కక్కడ ఉత్సవ మదితో
ఆరు బయట నైనా, నాలుగు గోడల మధ్యనైనా
ఆలోచనలవే క్రియా వైఖరులలో భేదం
గాలి వెలుతురుకై కిటికీలు ! తలుపులు స్వేచ్ఛలో

భూతలాన్ని విడువలేని మనిషి ! ఎప్పటికీ
దివిలో పీఠంపై తిష్టవేయాలని ఆశ
ప్రమాదాలుంటాయని ప్రయాణాలు మానేరా?
ఎక్కడైన అదే గాలి అదే వెలుతురులని ! మారేనా?

స్థలం వీడి వ్యథలు లేని వికాస చరిత్ర కోరేరా?
ఎక్కడయినా రవి శశి బింబ ప్రకాశంతో స్త్రీ ముఖం
తల్లి బిడ్డ సోదరి సతి పూల దండల బంధాలతో
ఎవ్వరైన క్షణాలు సుధా బిందువులుగ మారాలనే

# 7. అందకపోయినా

ప్రతి వ్యక్తి బ్రతుకులో పోను పోను
విషమ శిఖర పంక్తులతో దృశ్య ప్రపంచం
జలదాలై కదల వచ్చు పై నుండి ఆశలు
ఆపైన యశో రూపాలుగ మారవచ్చు

కవిత ఉపకరించవచ్చు ప్రాథమికంలో ఎక్కాలవలె
సామూహిక పఠనపరంగా మారే అవకాశంలో ఆపైన
బ్రతుకులో శ్రమకూ నవతకూ అంత మసలు లేదు
మొదలెపుడో తెలియదు కానీ, దాని ప్రభావం తెలుసును

ఇది నా కవితకు పీఠిక అయితే
రేపు యశో దర్పణం బింబించే
కావ్య మొక ! స్మృతి చిత్ర పరంపర
అందరికీ చెందిన నవ సమాజ పదం

చీకటి దేనికీ భయ పడదు నిశ్చలంగా
వెలుతురు చిమ్ముకొని పైకి వస్తేనో ?
తనంతట తానుగా తప్పుకొనేను
సమయం సందర్భం తెలిసిన చతురతతో

దోషమయిన నేరమయినా నిజం దాగి
ఎవరి జ్ఞాపకం వారికి మహా ప్రియం
అనుభవమెంత చేదుదయినా కానీ
మదిని శర్కర గుళిక రుచి మార్చేను

ఈ భూమి ఎవరిదో ఒకిరి ఆస్తి అవచ్చు
ఆకాశం ఎవరిది? ప్రాణం వీడిన వారిది
బ్రతికినంత కాలం గగన మందకపోయినా
ఆ తరువాత తనదేనని ధీమా అందరిలో

# 8. వాస్తవమొక నదియై

అహంకార మెచట ఏ శిధిల కళతో ఏ బలంతో
మనసుకు చుట్టుకొన్న ఎన్ని రూపాలలోనో జీవితం
అనల శిఖయై పిడుగు పాటు అయి! హిమ శిలయై
ఉత్సాహ శక్తిని పెంచేను మనసుల నాకర్షించేను

ముఖంలోనా – చూపులోనా మాటలోనా ఊహలోను
మంచిని మొలిపించవచ్చు, కీడును చూపించ వచ్చు
మూల గుణం ఎక్కడికి పోదు, అక్కడే తిష్ఠవేసి
పైకి పూలు పండ్లు ఆకులతో చేతనలో బ్రతికేను

రాజ్యంలో వీరంతో మండే ప్రతిభ అంటుకోవచ్చు
లోక తంత్రం విజయంతో కురిసే నీలి మబ్బు కదలవచ్చు
అహంకార వికసనమో విస్ఫోటనమో లేని జీవితం లేదు
వీటి ప్రభావ పర్యవసానాలతోనే సమాజమేర్పడేను

సత్వరజస్తమః పదమేదారినైనా చూపవచ్చు
స్వర్ణ రజత కంచు ఇనుము మరొకటేదైనా ఉండవచ్చు
పుష్పమై వికసించవచ్చు మ్రోడై మౌనం పూనవచ్చు
ఏ వ్యాపకం లేకుండా ఉండడం! జరగనిదీ కూడనిదీ

అహంకార పీఠం నుండి రణానికి సంరంభం ఇప్పటిదా?
అహంకార వేదిక నుండి శాంతి చర్యలు ఎప్పటివో?
మహదహకారంతో సృజన రూపం మేల్కొనేను
సదహకారంతో సుస్థితి క్షస్త్రమం ఏర్పడేను

అణువు నాశ్రయించి ఉన్న తాను, విశిష్టంగా
ఆచరణంలో బ్రహ్మాండంగా రూపొందాలని
మనిషి నుండి మనీషిగా మేధా వేదికపై చేరాలని
జీవన వాస్తవమొక సుందర నదియై సాగాలని

# 9. నిజ చేతనలో

ఆకాశానికి అస్తిత చేకూరేను ! సమార్థంగా
రవిచంద్రులతో పాటు బయటికి కనబడేది
చుక్కలతో పాటు నీలి మబ్బుల దళాలతో
జ్యోతిష పరికల్పనలకు మూలమైంది, సంస్కృతిలో

విశ్వ ప్రాతిపదికకై అనుసంధానం
భూమిపైన మనుషుల బ్రతుకులతో
గొప్ప శాస్త్ర పరిశోధనల విజయ పతాక
మనిషి చేతిలో రెపరెపలాడుతూ ఎప్పటికీ

నేతల వెనకనే జనత ! కనిపించకుండా దృశ్యంలో
పరిశీలనలో అనుమానంలో కనబడి కనబడకుండా
దిశ నుండి దిశకు ఊగుతూ డోలాందోళనలో
రణ వాతావరణంలోనో ఎలక్షన్ల ముందో ! ప్రతి చర్యగనో

ఎన్నికల రోజు నయితే వివిధ వస్తువులతో, హార్డు క్యాష్
చలనంలో ఉన్న కాల చక్రాలను పరుగెత్తించేరు
మనిషికి మనిషికి మధ్య ఈ సందర్భంలో నయితే
గోడలు లేవు కాని, మనసుల మధ్య ముళ్ళ కంచెలు!

పిడికిలిలో పిడుగును దాచే వారెందరో
మనిషి వెనక చరిత్ర ! నిశ్శబ్దంగా కదలేను
ఎవరి కవసరమైంది వారు ముందుకు తెచ్చేరు
ఇది పూర్వుల తరాల ఆస్తి ఎవరైనా వాడుకోవచ్చు

ప్రతి వ్యక్తి నియమ నిబంధనల నుండి నీతి నుండి
దూరదూరం జరిగి పూర్తి స్వేచ్ఛననుభవించాలనీ
సర్వ స్వతంత్రమయిన వలయంలో బ్రతుకు గడవాలనీ
మనిషికి యంత్రం! ప్రత్యామ్నాయం కాదు. నిజచేతనయే

# 10. సహృదయ వేది

ఉత్తమమైన కవిత సహృదయ రంజకమై నిలిచేను
కవిత వినక ముందు చదవక ముందు మనో రూపం వేరు

శ్రోతలకు పాఠకులకు సదహంకారం మేఘంలా కదలేను
వంతెన కిరువైపుల నుండి ప్రవాహాన్ని దాట జేసెను స్తిమితంగా

వ్యక్తి యోగ క్షేమాలపైన ప్రభావం నెరపేను
విషయం అభివ్యక్తి కళాత్మకం దార్శనికంలో రమణీయం
మనిషి మనసు చేతనతో స్పందన ఉన్నంత వరకు
అర్థం భావం ఆదర్శం ఆకర్షణతో బులిపించేను

మనుషులలో సుఖమూ భాగ్యం ఆరోగ్యం అధికారంపై
కోరిక ! జీవన నిర్మాణంలో భాగం, సహజం
కవిత్వమొక థెరపియై సుస్థితికి దారితీసేను
వైజ్ఞానిక ప్రభావం వాస్తవికతకు ప్రయోజకతత నిచ్చేను

ఉల్లాసంగా గడపడం దుస్థితి నుండి దూరంగా
గడవడమొక స్వప్నం నిజమై వరలడమే
మౌనానికి సెలవు పలికి శబ్దాన్ని ఆవహించేను
గళం నుండి శబ్దం ప్రాణ స్పందనతో అమరమయ్యేను

ఉత్సాహ శక్తిని నిలిపే, థెరపి ఎప్పటిదో! ఇప్పటికీ
మనసుకు జీవన సౌభాగ్యం పై దృష్టిని మరలించేను
ఇది ప్రదర్శన కళకాదు, వీధులలో తిరగదు బిచ్చమెత్తదు
ఫల సిద్ధికి ఆకర్షణయై అవకాశాన్ని పరుస్తుంది బ్రతుకులో

ఇది మానస రూపానికి ఆహారం, సమకూర్చేను
థెరపి విలువ ! కవిత్వంతో ముడివడి ఉంటేను
మనిషి మనిషిలో ఉదార భూమికలో "నిదాన" విధానం
ఆంతర వ్యక్తిత్వంతోనే చివరిదాక! ఉత్సవ రూపమయ్యేను

# 11. అనివార్యం

వేగంలో ఉధృతితో ప్రవాహం గట్టును దాటినట్లు
శక్తివంతమయిన భావన, కవితలో సృజన సంకేతం
మెరపులతో ఉరుములతో వర్షా రూపం మేఘంలా
అక్షర క్షేత్రాన్ని సస్యమయం చేసేను ఆర్ద్ర పథంలో

మొదటి అనుభవం; మొదటి సారి చీకటి అరలోకి
ప్రవేశించినట్లు ! ఉంటుంది ఆపైన దీప సహాయం లభించేను
ఆలోచనలో స్వేచ్ఛతో మనిషి మనీషిగా మారేను
నిరాశ నుండి ఆశామయంగా జీవితాన్ని తీర్చడం బాధ్యత

అనుమానమక్కర లేకుండా; కవిత్వమొక థెరపి అయి
జన శ్రేయో రూపానికి సమావిష్కారం పొందుతుంది
వినడం కన్న తాను చదవడం వెనువెంటనే
సమీక్షలో వివేచన కవకాశం! దొరుకుతుంది

ఆలోచనా ప్రపంచ మవతరించేను అమృతాయమానంగా
అభిమానం అభిలాష అభిరుచి ఆనందం
నలు దిశల నుండి ! వచ్చి చేరేను ! ఒకటై
ఆధునిక యుగంలో వెసులు బాట్లను చూపేను

అపూర్వమైన ఘటనలకు స్పందించే తత్త్వం
కవిలో ! నుండి కవితలోకి సరాసరి దిగుతూంది
దీనికి సహాయకర సాధనలెన్నో! చికిత్సలోకి
పరివర్తనం చెందుతుంది అలవాటు ముద్రలతో

చుట్టూ ఉన్న వస్తు చయమంతా పాతవే ! ఎప్పటివో
కొత్తవాటి కోసం తహతహలాడేను మనసు
పాతవి రక్షించుకునే విలువలు కాపాడుకునే
వర్తనంలో పరివర్తన మొక అనివార్యమైన ప్రయోగం

# 12. మదిలో మానవీయం

ప్రస్తుతం గతమై కనిపించకుండా నీలమేఘం వలె
పావురాయినొ ! హంసనొ చిలుకనొ, రెక్కలున్న ప్రాణియొ
కవి హృదిలో మాత్రం ఎచటెచటనో వార్తలనందించేను
కవిత విశ్వమయం అయ్యేను సంతోషంగా భావ జగంతో

తప్త స్వర్ణ దిశా వలయంలో తాండవంలో గ్రీష్మం
తానొక పెద్ద ఎర్ర గులాబి పుష్పమనుకునేను
మహా విలయ సమయంలో మహదగ్ని
బృహత్ కణంగా తలచే వారెందరో?

ఎండ మండి పోతూంది, చెట్టు నీడన చేరడం
తప్పని అవసరమైన స్థితి ప్రాణానికి బయట
పచ్చని ఆకులతో కొమ్మలు పరచుకొని
నాతో పాటుగా నా గుండె ఉండడం, విచిత్రం

ఈ జీవిత మనేకమైన రంగుల కలయికతో
పలు విషయ పరంపరలతో సంకలన రూపం
ఏ కట్టు కొయ్యకు బంధించేది కాలేదు
రక్తిలేని బ్రతుకును శక్తిలేని మానసాన్ని వీడేదెవరు?

ప్రాణమాగి పోతే హఠాత్తుగా విషాద ఛాయలో
భూమి కంపించదు, ప్రపంచం కాస్త పక్కకు ఒరిగేనా?
గాయపడిన మనసకు తత్కాలంలో స్వాగతం లభించేను
కవిత్వ థెరపిలో ఎర్రబడిన కళ్ళకు వెన్నెల అవసరం

ఆశలతో ఆశయాల సాధనలో రణోత్సాహం
వ్యక్తి నిష్ఠమయిన శక్తి సమాజ నిష్ఠగా మారేను
దారిన పడి ఉన్న రాయిని తెచ్చి శిల్పంలో దేవతగా
తలపించే ఉపజ్ఞతో మదిలో ఆలోచనలు మానవీయం

అనుకున్నది దగ్ధమై, నీలమేఘంకై నిరీక్షణం
బీభత్స సన్నివేశంతో దృశ్యం! జన గణ ముఖాలతో

# 13. పరిమళ భేదాలు

పుట్టిన నాటి నుండి కొంత కాలం వసించిన ఊరు
జ్ఞాపకంగా పొలిమేరను దాటుతూ అడుగులు పడుతూ
పైరు పంట తోట ప్రకృతి అనుబంధంతో లోనికి ప్రవేశం
స్మృతి కందనివి ఎవరైనా చెబితే వింటూ తన్మయంలో

లోన అల్లుకున్న స్మృతుల తీగెలు పూలను బయటపెట్టేను
ఊరు పెరిగి విస్తృతమై వైవిధ్యంతో మనసునాకర్షించేను
జీవితావసరాలకు ఊరు ఉపద అనన్యం అసమానం
సంస్కృతి శోభారూపానికి హంగుల వేదిక నగరం

చిన్నప్పటి ఆటలలో మట్టితో కల్పనా రూపాలు
పెద్దయినప్పుడు కట్టే నిర్మాణాలను ప్రాతిపదికలు
మనుషుల ప్రాణాలు నిలవడానికి ఆధారం పల్లెలు
జీవన వికాస భూమికలో ప్రధాన పాత్ర నగరం

ఎన్ని మార్పులు చేర్పులు జరిగినా రాజకీయ సంరంభంలో
మౌలిక సమస్యలపై అదే! సరిదిద్దే మానవ కర్షక శ్రమలోకం
జీవన యానంలో దారి పొడవునా చరిత్రలో అదే!
శిథిలమైన దగ్ధమైన నష్టమైన దృశ్యాలొకటొకటీ! రణంలో

కరువు తీరేట్లు నిలిచి కురిసేనో లేదో! ఎదురుగా
దారులు ! వరదలతో సర్వం కొట్టుకొని పోయే స్థితిలో
వాహనాలు బంతులవలె ఎగిరి ఎగిరి పడుతూ ప్రవాహాలలో
పల్టీలు కొడుతూ ఆపదలో మనిషిని ప్రశ్నకు గురి చేస్తోంది

రాత్రి వేళ కలల పెట్టె తలుపులు తెరచినట్లుంది
ఎక్కడికక్కడ స్తంభించిన దైనందినమైన పనులు
ఒకరిద్దరు మాత్రం ! భద్రంగా గట్టుకు చేరిన వార్త
ఆశాపూర్ణమయిన మనోరూపం శూన్యమైన దిశగ మారేనా?

# 14.

కష్టంలో నష్టంలో గుర్తుకు వచ్చేవారు కొందరే
తల్లి తండ్రి సతి బంధువు మిత్రంతో ఉదార హృదయులు
ఈ పునాది పైనె నిలబడుతుంది సమాజ నిలయం
మానవ గుణ స్పందనతో ప్రజాస్వామ్యంకై నిరీక్షణం

ఎన్ని తరాల నుండో జన హిత భావన తరగిపోతూ
మనుషులు తమ స్వార్థంతో విరివిగ షార్ట్ కట్‌లను కోరేరు
దారిద్ర్యం పుస్తకంలో పేజీలు రోజు రోజుకీ పెరిగేను
ఎదిగి ఎదిగి గగనాన్ని ఆవరించి భూమిని మరచేను

ముడులలో చిక్కుకున్న సమస్యలు ! కలసి పోయి
ఇవి విప్పబడితే కాని పరిష్కారం దొరికేట్లు లేదు
దాట రాని ప్రవాహం అలల చేతులెత్తి ఆహ్వానిస్తుంది
మనిషిలో ఉత్సాహం సాహసం రెండు రెక్కలతోనే సాధ్యం

ప్రకృతిలో పచ్చదనం హృదయంలో ఆర్ద్రత వ్యక్తితను పెంచే
మనిషి కెన్ని మానసికోల్లాసాలనయినా ఒనరగ చేసేను
కవితకు మతమని గతమని ఆటంకాలేవీ లేవు
అబేధంలో కరగి పోతూ ఉండేది ఒకటే ! ప్రగతి మనోజ్ఞం

సృజనకు లోలోన జ్వలించే స్వయం శక్తి అవసరం
బూది జారి కుప్పలుగా చేరిపోయి, గాలికిలేచి చికాకుపెట్టేను
ఇది లక్ష్యానికి దారి చూపుతుంది, దేనికదే ప్రత్యేకం
సహృదయుల ముఖంలో కవితలో పరిచయం

ఉదయ రశ్మి నిన్నటి ధూళి ధూమం లేకుండా శుభ్రంగా
కవితకు సృజన చేతన నందిస్తుంది, నిర్వ్యాజంగా
ప్రసారాసార రసమయమయిన హృదయం మాత్రం
కవిత్వ ధెరపికి సుగమం చేస్తుంది, సుహితం నెరపుతుంది

# 15. ప్రమాదంలో హఠాత్తుగా

విత్తు నుండి సుమ ఫలాలు శాఖాకీర్ణమై ఆకులతో
కల్పనలో ఒకటొకటి చేరుతూ వాస్తవమవుతూ
ఛాయారంజనంతో రూపొందడం మనిషి జీవితం
ఇదొక నాటితో ముగిసేది కాదు; సంకుచితం లేదు

తాత్వికమైన సమున్మేషంతో నేపథ్యం కనబడేది కాదు
కటుత విషమ నవత విజయం మనిషి నుండి మనస్వి దాక
గాధా చక్రం భ్రమణం మానుష నైజంతోనే జరిగేను
ఎవరి గుణ వర్తనం వారికి బలమయి నడిపించేను

తొలి దశ నుండి ఒక్కొకటి చేరుతూ సంపదలు
రూపొందే మనోజగంతో అస్తిత్వం ! అజేయమై
అనుభవించే గడించే కొద్దీ తనదయిన వ్యక్తిత్వంతో
ప్రత్యేకత విశేషతలు ప్రదర్శనలో భాగమయ్యేను

ఎవరికి వారు తమదే పై చేయిగా తలచేరు అందరిలో
గగన కమల పీఠం నుండి ప్రియ రూపం
శాసనమొ ! ఆమోదమొ ఏదో ఒక వస్తువుతో
కవిలో స్వేచ్ఛా బింబంతో పయనం సమకూర్చేను

కవిత చదివేందుకు వినేందుకు సమయంతో పనిలేదు
ఒకపుడు తగిన వ్యక్తి ఎచటనూ కనబడకపోవచ్చు
చుట్టు ఉన్న చెట్టు శిలలు గిరులు గగనంలో రాత్రి చుక్కలు
కోర్కెలు తీర్చేందుకు సిద్ధంగా ఉంటాయి ఎప్పటికీ

తనకు తెలియకుండానే ఒకరు పరంపరలో భాగమై
కవిత్వ థెరపి వినియోగం చక్కగ జరిగేను శ్రేయంగా
ఎపుడో గాయపడే జాగ్రతలో చర్యగ తన ప్రక్కనే అవసరాలు
సిద్ధంగా, ప్రమాదంలో పోయే ప్రాణాలు పోతూనే హఠాత్తుగా

# 16. క్షమార్హం

గతమంటే భావనలో పలు రంగుల పూల గుత్తి కాదు
ప్రస్తుతమొక అనుభవ గాథల బాధల ఆశామయం స్మృతిలో
నవతను కోరుతుంది, భవితను నమ్ముతుంది
కష్టంలో ఉపశమన యత్నంలో చరిత్ర

ఫాలతలంపైన చెమట చుక్కలను రాలుస్తూ
ప్రగతి లక్ష్యంలో మనసుకు దారులెన్నో! ఎదురుగా
శ్రమ జీవన కేతనం గ్రీన్ సిగ్నల్ పొందేను
ఉభయ సంధ్యలలో అతీతం స్మరణకు వచ్చేరు

నాదీ "నీదీ" అని కాదు, అందరిదీ అరుణ తేజం
వాదాల వివాదాల సంక్లిష్టంలో రాజకీయ సంరంభం
ఇది లేని సమాజంలో బ్రతుకులు లేవు, ఆధునికంలో
కాల చక్రంపైన మేఘ హృదయంతో కవితాయానం

చీకట్లను పాలన యంత్రాంగానికి వదలి
నేతలు ! వెలుతురు శాలువ చే తాము
సన్మానం పొందాలని కోరిక ! మారే రంగులతో
పత్రికలు శక్తిని ఝూడిస్తూ తమలో ఉత్సాహ శిఖరం పెంచేను

సాంద్రమయిన చీకటిని గిరులకు వదలి
తేలికయిన వెలుతురులను గ్రహిస్తుంది ప్రవాహం
ఇవి కవితలో ఇరు పక్షాల సూచిక లయ్యేను
రంగుల భేదంతో పని లేనిది, ఈ అక్షర లోకం

ఆవేశం ఉద్రేకం కోపం స్పర్ధలు వికారాలు లేని
మనో రూప మెక్కడుంది జీవన గమనంలో
పశ్చాత్తాపానికి సిద్ధమైంది క్షమార్హతను సాధించేనా?
దూరం నుండి కమల ముఖాన్ని రాల్చేసే బాణం
ఎదురుగ వచ్చే మనిషి హృదిని ఉపేక్షించేనా?

# 17. చర్య - అనుచర్య

ఇంటి పరిమితుల్లో పరివారం
బయట క్షేత్రాలలో సమాజ పథం
రెండిటి ప్రయోజనాలతో జీవితం
చెట్టుకు ఆకులెన్నో! మనిషిలో ఆశలన్ని

గాలికి కదలే కలిసే మబ్బులవలె అనుభవాలు
చెట్లవలె నిలుస్తాయి, కొమ్మలవలె ఊగుతాయి
అలలతో ప్రవాహం వలె మునుముందుకు తరలాలనీ
మనిషి మాత్రం ! వర్తనలో పరిస్థితుల కనుగుణంగా

ప్రజాస్వామ్య భావజాలం ప్రవేశించి స్థిర పడినదై
నిరంకుశ మంతరించిన దనుకుంటే, చిత్రంగా
అధిక సంఖ్యలో బుల్‌డోజర్లు ! వర్తనలో కఠినతతో
ఎప్పటిదో నిరంకుశానికి సమాంతరంగా తరలేను

పనులవే ఇంతకు ముందు గొడ్డలితో జరిగేవి
ఇపుడో యంత్రాలకు వశమయినవి
మతిలో తేజానికి స్వస్తి చెప్పబడేను
స్వార్థ చలన భంగిమలకు చోటు లభించేను

దూరం నుండి అరపులు ! కేకలు ! మధ్య నుండి
విడుదలయిన బాణాలెవరిని గాయపరచేనొ
పూర్వ పూర్వ ప్రభావాలతో రాజరికాలింకా ఇంకా
మనసును సంక్లిష్టంలో జనతను చీకాకులో తోసేసేను

బారికేడ్లతో దారులు మూతబడీ !
కనిపిస్తే కాల్చుడమొకటి తప్ప మిగతావన్నీ
అమలులో అలజడులను అదుపుకు తెచ్చే
చర్య లోకటొకటీ మానుషాన్ని మరపించేను

# 18. పుణ్యభాక్

సముద్రయానంలో నావ ముందుకు సాగుతూ
మునుముందు కదలే అలలు, పక్కలకు నెట్టబడేను
గమనంలో దారి సుగమం అవడం ముఖ్యం
జీవితంలోనూ ఇంతే ! చేసే పనిలో నిపుణతతో

ఆలోచన వివేచనతో దార్శనికం ప్రబోధంతో
క్రియాచరణానికి వశమై సన్మార్గంలో సుగతం
వ్యక్తిలో సహనం శాంతం రెక్కలపై ఆలోచన
విశ్వ పదంలో భావ జగంతో పరిపూర్ణమై

ఉదయ సూర్యరశ్మిలా ప్రభావ ముద్రలు
మనిషిలో రాగ బంధువు పాత్రలో
మనసును ఉత్సాహపరచే చేతనతో జీవితం
ఆదర్శం ఆచరణంతో తాత్త్వికం శాంతముఖంలో

ప్రేయం మదిలో మెదలగానే వెంటనే
శ్రేయం దానికి సమాంతరంగా సాగేను
పేదకు కాలినడక తప్పనిది, అవసరం
కాస్త ఉన్న వారికెదో ఒక వాహనం ముఖ్యం

వాహనమున్న వారికి విమాన యానంపై మోజు
వారి మధ్య వ్యక్తిత్వాల కర్టెన్ ఏర్పడడం సహజం
కల్పనలో వాస్తవం తావన్మాత్రంగా చేరేను
ఎవరికి తెలియని అందరు కోరే స్వర్గముఖం

అర్ధరాత్రి దేశానికి స్వాతంత్ర్యం ఉదయ ముఖంగా
చీకట్లు వెనక్కి జరుగుతూ పోవడమొక భాగ్యం
ఎక్కడొ పైన ఉన్న స్వర్గ శకలం జారి
మస్తిష్కంలో తిష్ట వేసేనా, మనిషి జీవితంలో పుణ్యభాక్

# 19. నిర్ణయం

వాన జల్లు విసరి విసరి వాలిపోతూ లేస్తూ పోయేను
లౌకికం నుండి అతీత కోణంలో మనసు కదలేను
ఎగిరే సీతాకోక చిలుక వెంట పరుగిడి పిల్లలు
ఇంతకు ముందే ఇంటి వసారాను ఆశ్రయించేరు

కల్పనలో తిష్ఠవేసి ఇంతవరకు కాలయాపనలోను
కనిపించని దేవతలు ! జ్ఞాపకం వచ్చేరొకరు
ఒంటరిగా సమాజ బంధంలో స్వర్గాన్ని చూడాలనీ
ఇంతవరెకవరికీ కన్పించని దేవతలిపుడు కనిపించేరా?

నీలిమబ్బు నుండి సన్నని చుక్కలు తెల్లని ధారలవలె
తెల్లకాగితంపైన నీలి అక్షరాలతో కవిత వెడలేనా?
పిల్లలు పిడుగులకు భయపడి లోనికి పరుగెత్తేరు
పెద్దలు హిత వాక్యాలు పలికేరు జాగ్రత పరచేరు

భయాక్రాంతమైన మనసు ప్రకృతిని నిందించేనా?
విశేషమైన అనుభవ సంపదతో హ్లాదం ప్రకటించేనా?
గగనానికి, ఆ సమయంలో విందు భోజనం లభించవచ్చు
శబ్దం ఆహారంగా అందుతూన్న సంతోషంలో ఉంది క్షితిజం

వర్షంలో చెట్టు మూలంలో చేరి ఒకరు
పరవశంలో సంగీతం వినిపించేరు
పజిల్‌లో శూన్యమైన గడులవలె నిశ్శబ్దం
ఏదో మాటతో పిలుపుతో కేకతో ఖాళీలు నిండేను

ఆశ్రయమిస్తుంది నీడ మనిషికే కాదు, ప్రాణులకూ
రవి గమనంలో వెలుగును బట్టి నీడ, మారుతుంది
ఎపుడెవరికేది అవసరమో కాలం నిర్ణయిస్తుంది
ఓటమి విజయంలో ఎవరి బాధ్యత వారికి తప్పనిదీ

# 20. అన్వయం

ఎన్ని కాండలు ! సర్గలు పర్వాలు స్కంధాలు ఆశ్వాసాలు
ఎన్నో మౌఖికాలు లిఖితాలు అవతరించినా సమాజంలో
వ్యక్తి జీవితం సామాజిక చేతనలో పరస్పర సంబంధం
ఇంకెంతో మిగులుతుంది నిర్భరతను కోరేను

మాటలు చేతలు మనిషి నుండి మనిషికి సందర్భాలలో పెరిగేను
జీవన వాస్తవాల మాటలతో కవులెందరో ప్రవేశించేరు
చెప్పవలసిన మాటలెన్నో ! చేయవలసిన పనులెన్నో
మనిషిలోని ఉజ్వల రూపాన్ని వికాస శక్తిని ప్రదర్శించేను

పగలయినా నిశ అయినా కవిలో ప్రకాశ ప్రభావ రూపం
ఒకటే! సృజన చేతనతో సంస్కృతి శిఖరాలుగా ఏర్పడేను
ఎంత మంది కవులుంటే అంత ఎక్కువగా పరిష్కారాలు
సమస్యకు జవాబులు నిరంతరం సాగేను, ఆటంకం లేకుండా

అన్ని ! సృజన సహజ హిత పరంపరా రూపాలే
అడుగు తప్పితే చేరాలసిన గమ్యం మారేను
కవి దృష్టికి వచ్చే దుస్థితులను సుస్థితులుగా మార్చే
సూచక బోధన హితకరులై ప్రసన్నత చేకూరేను

కాలు జారితే ప్రవాహంలో పడి ప్రమాదం జరిగేను
పలు రంగులలో ప్రపంచం ఎప్పటికీ మార్పులతో
సమాజ శక్తుల నడవడిలో నైతిక బాధ్యతలు
కోరే మార్పులు కాల గమనంలో విభాగాలయ్యేను

కవుల వ్యక్తిత్వ ప్రభావం చారిత్రక వాస్తవం రేఖలతో
ఉదయం నుండి రాత్రి వరకు మనుషుల బ్రతుకులు
తెల్లవారేసరికి బంగారం కాదు, స్వర్గానికి మార్గం తెలియదు
ఏ కష్టానికయిన నష్టానికయిన మతి ప్రభతో సిద్ధంగా సమాజం

అన్ని అనుభవ సంపదలోవి స్వీకరణ యోగ్యాలే!
ప్రతిదీ కాలోచితంగా అన్వయ శోభను పొందేను బ్రతుకులో

# 21. రాజకీయం

ఉన్న వస్తువు ఒకటే వెలుగుల కోణాలెన్నో
భేదంతో బహు ప్రకారాలలో నీడ కొత్తది ఏర్పడేను

నీడ అవసరం ఎందరికో ఇష్టంగా
మనిషిలోని శక్తుల నిజ గుణం బయట పడేను

కల్పన దాని అంతట అదే తప్పుకునేను
వస్తువుకు కొరతలేదు విషయానికి తరుగు లేదు
పుష్కలంగా కవిలో తిరిగే వాస్తవ చక్రం ఎప్పటికీ
మనిషికి ఏదో పని పెడుతూనే ఉంటుంది! సృజనలో

మనిషికీ మనిషికీ మధ్య మంచు తెరలెన్నో
రవి కిరణాలకు మెల్లగా కదలి మాయమయ్యేను
మనసుకూ మనసుకూ మధ్య ఇనుప తెరలెన్నో
అవసరానికి పక్కకు జరపవచ్చు తొలగవచ్చు

ఇది జీవన వాస్తవం మనిషి మనిషికీ వేరుగా
రజతమొ స్వర్ణమో తమ తమ స్థాయిలకు తగీ
లౌకిక వ్యాపకాలలో భోగైక దృష్టితోనూ
ఇక ప్రభుతను నిలిపేందుకు సింహాసనం

నియంతలు సహాయకులు ఉదారులు మరొకరు
సామాన్యుల నుండి ఆరోహణలో దివ్వెలు
శైశిరాన్ని వసంత శోభతో తీర్చిదిద్దాలనీ
కౌరవ సభ కావచ్చు రాముని వనవాసం కావచ్చు

చివర ప్రతీకార చర్యలతో విజయం కోరేరు
తనకు తెలియని అగ్ని పరీక్ష వశమయ్యేరు
నిషేధ కార్య కలాపాలకు చీకటితో బాగా
కలిసిన రాజకీయ చతురత ఏదో గట్టుకు చేర్చేను

# 22. మనో జగం ఒకటే

మనః ప్రపంచం ఎప్పటికీ ఒకటే ! భౌతికాన్ని ఆశ్రయించి
మూల గుణాలవేను, పైకి బహు విధాలు రంగు పూల వలె
ఈ కవితా నిలయానికి నాలుగు దిశలలో ద్వారాలు
తాళం వేయబడని తలుపులు ! ప్రతిఫలించే అద్దాలతో

లోనికి ప్రవేశం సులభంగా జరుగుతుంది స్వేచ్ఛలో
జీవన గతిలో పొందే రుచులనేకం! వాస్తవమై తనకై
జన సమ్మతితో హృది సమ్మతి ననుసరించి
సహ జీవన భావన వాస్తవ కళతో యానం

ఆకాశం నీలి రంగు కప్పుగా విశాల క్షేత్రంపై
సూర్యోదయ కిరణ ప్రసారా రేఖలతో జన సంరంభం
రాకపోకల సందడితో సమాజ చేతనలను బట్టి
అంతా శబ్దమయం ఎవరికి తోచిన అర్థంలో వారు

ఎంతటి వారయినా బయటికి వచ్చి స్వచ్ఛంగా
ఉదయ కిరణ స్పర్శతో సందీప్తమై నవమై
అమ్మకు వలె భూమికి తల వంచేరు
భిక్షువు నుండి ప్రభువు వరకు నిరాటంకంగా

నిండిన హృదయంతో అవనతం కావలసిందే
పొంగిన స్పృహతో మారే కవితా నిదానంలా
దశలు దశలుగా దాటే కొద్దీ యుగ యుగాలలో
మానవ శక్తి భాగ్యం సౌఖ్యంలో గ్రాఫ్ పెరిగేను

కవిత ఈ సుస్థితికి రావడమొక భాగ్యం
తొలగి పోయేది కానే కాదు ! ఇది ప్రతిరూపం
సజీవ హృదయ మున్నంతవరకు జీవిత చలనంలో
కవితకు పచ్చని తోరణ మాలతో పట్టాభిషేకం, సన్మానం

# 23. హృదయ బింబం

పవనం హవనాన్ని కాపాడుతుంది జ్వలింపచేస్తుంది
ఆయువుకు జీవితమిస్తుంది, అమృత కళ ఒలుకుతుంది
రెండిటి స్నేహం వివిధ స్థాయిలలో మనుగడ పెంచేను
పైనుండి కిందికి జలకళ దిగేను అందరికీ ప్రాణాధారం

ప్రకృతిలోని ప్రతిది మనిషి బ్రతుకులో
అన్వయ శోభను కలిగి కవితలో ఒకటిగా
జలధారను మీటుతుంది పవమానం
సంగీతం ప్రతిధ్వనిస్తుంది అంతటా

దొరికింది చాలనుకునే తృప్తి రేఖతో
ఎక్కడి దక్కడ శిలవలె అచల ముఖంతో
జన్మ కలిగినందుకు భయమో బాధయో
వెంటాడే శూన్య స్థితి బహు దౌర్భాగ్యకరం

మనిషి మనిషి కొక నాటకం ఉండదు వేరుగా
అందరివి కలిసి ఒకటే, పరస్పర సహయోగంతో
నాటకాన్ని చూచి సంతోషించేందుకు వచ్చి
సీన్ బాగాలేదని, నిప్పులు విసరేరా? ఎవరిపై?

గ్రీష్మంలో తాపాన్ని తట్టుకునేది మనో బలమే
వర్షంలో వరదల్ని ఎదుర్కొనేది మనిషి యుక్తియే
శిశిరంలో దరిద్రాన్ని మాయం చేసేది మానవ కృషియే
వసంతం ప్రతి ఇంటికి ఒకేసారి అతిథిగ వచ్చేను

గుండె లయను ఉన్న స్థితితో జత పరుస్తూ
బాష్ప బిందువులో అగ్నిని నియతం చేస్తూ
ఎవరి జాతకం వారు వ్రాసుకునే స్థితిలో ఉన్నారు
అంతా మన మంచికే అని ప్రజలు సమాధాన పడేరు
జన శ్రేయో లక్ష్యంతో కవి పాత్ర , ఉంటూంది ఎప్పటికీ
కృతిలో దారిని చూపే, ప్రజాస్వామ్య హృదయ బింబం

# 24. ఉదయం నుండి ఉదయానికి

ఉదయం లేచి బయటికి రాగానే
రవి తేజోబింబం నుండి మొదటి కిరణం
ఆనాటి బ్రతుకును పాలిస్తుంది! సుందర వాస్తవమై
వివిధ భావ క్రియా సమీకరణాలతో ఐహికమై

స్వర్గానికి మెట్లు లేవు; స్వప్నానికి చోటు లేదు
ఎదురుపడే దృశ్యాలొకటొకటీ మెత్తనో కఠినమో
ఏదీ నిరాకృతికి వీలులేదు, స్వీకృతికి తప్ప బ్రతుకులో
చిన్నదో పెద్దదో! సమస్య లల్లికల నందుకునేను

గోడకు అంటుకున్న సాలీడు పటం జిగురుతో
చిరు గాలికి సన సన్నగ ఊగుతూ తెగకుండా
సుతారంగా నిదుర రాకతో రాత్రి! సాగిన
నాటకం మిగతా భాగం మొదలవుతుంది! సూటిగా

చరిత్ర మొగమాటం లేకుండా ఎన్ని పాఠాలు చెబుతుందో
ఇదివరకెన్ని చెప్పిందో? అన్ని గాలికి పేలాల్లా అర్పణంగా
ఓనమాలతో మొదలు కావచ్చు ప్రతిచోట చదువులు
సమస్యలెన్నో? అన్నిమారులు, అందరూ విద్యార్థులే

రాక్షసుల సంగతి తెలియదు, అదే మంచిది
దేవతలతో పరిచయం లాభం లేని బేరం
కొంత పాతతో సరికొత్తతో రూప సంకలనం
ఏది మంచి? ఏది చెడు ? ఏ మేరలలో ఎంతగా

మెలకువలో రోజంతా ప్రశ్నలకు జవాబులతోనే
చరిత్ర ఎక్కడ? మనిషి నడకలో నడతలో తలపులో

ఇరుగట్లతో సస్య క్షేత్రాలతో ప్రవాహానికి దారి తొలగదు
ఎడారి ఎదురు కావచ్చు మైదానం పరచబడవచ్చు

ప్రతిరోజు నాందితో మొదలు కాదు నాటకం
ఒకేసారి! పుట్టుకతో మొదలయింది చివరి లిప్తతోనే ముగింపు

# 25. స్మృతిలో మండుతూ

దేశమయినా జీవితమయినా ఒకటే విభాగాలు వేరు
సర్గలు కొనసాగుతూనే ఉంటాయి చరిత్రలో
ఎవరి కేది సుగమమో తెలియని సంక్లిష్ట స్థితులలో
మనిషి మనిషి కొక స్టేట్‌మెంట్ పార్టి పార్టి కొక ఎజెండా

కార్యకలాపాలు ఎవరికి వారికె పరిమితం, ఫలితాలు స్వంతం
నడుస్తూన్న రాజకీయ పాఠాలతో ఎవరి సిలబస్ పరీక్ష వారిదే
అధికార కిరీటాలెప్పుడు వేరయ్యేదీ ఎవరికీ తెలియదు
పీఠాల ఉనికి ఎత్తు లెపుడు మారేదీ తెలియని వాస్తవం

మార్పు ముఖ్యమవుతుంది. దేనికన్నది గౌణమవుతూంది
చిత్త శుద్ధి కన్న మనిషిలో అనల ధూమం ప్రబలుతూంది
బ్రతుకులోన పోరాటంలో తుది విజయమంటూ లేదు
సాధారణ పౌరులు చేరాలిసిన మజిలీలెన్నో ఇంకా మిగిలి

ఏది ఒప్పు ఏది తప్పు? తెలియని వారెవరు? అమాయకులు ?
సమయానికి రెండు కళ్ళు మూసుకొని ధ్యానంలో
ఏ రోజున జరిగే దారోజునే చీకటిలో కలిపేరు
కంటి చూపుతో మదిలో మలిన చిత్రం తొలగేనా?

ఈ దేశం విపుల చరిత్రతో సర్వ సత్తాక స్వతంత్ర రాజ్యం
భారతావని ప్రజాస్వామ్య హృదయ బంధువు ఐనది
పౌరుల ప్రతి జీవ కణంలో తేజో రూపం
సుందర వాస్తవ శక్తి యుతమయినది జీవితం

రాజరికం అధికారానికి నిలయం వినయం కోరేను
ప్రతి మనిషిలోన మబ్బులు క్రమ్మిన సూర్యుడు
ఇప్పటికైనా పూర్తిగ తొలగవలసిన ముఖ్య విషయం
ఉద్యమంలో తగిలిన గాయాలు మానినా స్మృతిలో మండుతూ

# 26. శిలామయం

అద్దంలో ముఖ బింబంలా ప్రతిభా తేజంతో
కాలం నిలుపుతుంది కవిలో కవిత్వ రూపం
అక్షర జీవకళలతో హృదయ స్పందనం వినబడుతుంది
వ్యక్తి ఆయువుపై పరచబడిన రవి శశి ప్రభలతో

చేసిన దోషం నేరం మానవం దైవమేదీ కనిపించదు
శుభ్రంగా కడిగిన ముత్యంలా తానెంతటి వాడైందీ తెలిపేను
ఒక ప్రశ్నకు జవాబులెన్నో దిశదిశ నుండి దూకేను
ఒకరి నుండి మరొకరి అభిమతంలో తేడాలెన్నో

ఇది సమాజ గతి చింతన అభిరుచులకు తార్కాణం
ప్రజాస్వామ్య బంధువులకు బహు ఇష్టానికి మోదం
రంగులు హంగులు నటనలు లేని జీవిత మెక్కడుంది?
ఇవి లేని రోజు ఉండేనా? ఏ మనసు ఒప్పుకొనేను?

పీఠంతో అధికారం, అధికారంకై కలహం
ఒకరిని తోసివేసి మరొకరు వారి వెనుక మరొకరు
వ్యవహారం వ్యాపారం రెండూ సమ ఉజ్జీలుగ
ప్రవాహంలో తేలడానికీ, మునగడానికీ సిద్ధంగా ఉండేను

ఇవి వృత్తులుగా మారినపుడు
దృష్టికి సరళ రేఖలు కనిపించవు
పాలనలో యంత్రాంగం బాధ్యత గురుతరమైనది
ఎచటనైన నిర్వహణం యంత్రమయ్యేను

మనుసును కప్పేసీ బూదితోనా? బొగ్గుతోనా! నిప్పుతోనా
పరస్పరం పోటీలతో ప్రదర్శనంలో పాత్రలుగ మారేను
బురదలోన అడుగు వేయడం పంకజాన్ని అందుకునేందుకే
ఇంతకూ మనిషిలో ప్రేక్షక పాత్ర ! శిలామయ మూర్తులదే

## 27. ఏ రోజున కారోజు

ఏ రోజునకారోజు ఉదయం మొదటి లిప్తలో నాంది
రాత్రి చిట్ట చివరి ఘడియలో భరత వాక్య ప్రసారం
మరో రోజున ఆశా సౌధానికి ప్రణాళిక! సిద్ధమవుతూ
పొద్దునే ఎటు చూచినా సాలెగూడు అల్లిక సంక్లిష్టమైంది

మనిషిలో విద్యుత్తంత్రులపై వలె నరాలపై సంగీతం
స్వర మహితంగా హృదయానికి వినిపించేను
దేనికీ కట్టుబడని కాలం, ఆశా చక్రంపై తిప్పేను
ద్వేషం పగ శత్రుత హింస లేని బ్రతుకులు కనిపించవు

నాలుగు స్తంభాల ఆటతో జీవితమొక సంతోషంగా
సాగే యాన వాహనంలో అందరికీ తెలిసిన ఆలోచన
సత్యం ధర్మం న్యాయం త్యాగంలో తెలియని వాస్తవం
తెలుసుకొనేందుకు మానుష యత్నం ఎప్పటి నుండో

గ్రామం పట్టణంలో ఎక్కడ జరిగే పనులు
అక్కడ జరిగేను మంచి చెడులను గుర్తిస్తూ
ఒకరు గొప్ప మరొకరు తక్కువగా పలు స్థాయిలలో
మనుషులు ! ఇతిహాసంలో పాత్రలకు బాగా తగినవిగా

ప్రకృతి బీభత్సాన్ని అడుకేనేదెవరు? సమాజంలో
మనిషి మాత్రమే తనలో ప్రాణాన్ని పణం పెడుతూ
అవసరాలకు తగిన సౌకర్యాలు లేని పల్లీయులు
ఆడంబరాలకు దీటుగ కోర్కెలలో పట్నీయులు

వీధిలో ఎదురయిన వ్యక్తి ముఖ దర్పణంలో ఏమైనా కనిపించవచ్చు
మంచు బొమ్మ అగ్ని రేఖ గగన శకలం పచ్చపచ్చని భూమి
కోడి పందేలలో వలె కాళ్ళకు కత్తులతో, మనుషులు నాతో
వస్తూ పోయేవారు, నా తలపై సూటిగా జల హృదయంతో మేఘం

# 28. మూల గుణం

మానుష ధర్మం సమాన న్యాయం స్పందన హృదయం కలిసే
ఒంటరి నుండి సమాజ సంబంధాలలోకి తిన్నగ జరిగేను
వ్యక్తికి స్వాగతమొ ! ఆహ్వానమొ! బంధుమిత్ర కళామయమొ
అన్నిటికీ దూరదూరంగా జరిగిపోయి ఎవరు ఉండగలరు?

పగలు వెలుగులలో "నిజం" బయట పడేననీ
ఆశతో మనుషులు నిశిలో దీపం వెలుగును నమ్మేరా?
సుహిత సూక్తు లెప్పటివొ ఆచరణంలో వెనకబడీ
చెస్‌లో ఖాళీ గడులపై ఆశలు పెరిగేను గెలుపు

పగలు రాత్రి మధ్య సంధ్యలు ! రెండు, సందేహంలో దింపేను
ఆరాటం ఆవేగం ఆవేదన అశాంతి ఒకటొకటీ చేరేను
రాజకీయ సామాజిక తీరాలను దాటే ఉపాయాలు వెదకేను
క్రమంగా ! జీవన గతిలో ప్రతీకలై, వంతెనలయ్యేను

సందర్భాలకు నప్పినవి, తమలో మనసుకు నచ్చినవి
పడవలో ? వంతెనలో? విమానమొ! విజయ దశలలో
సహనంలో ధైర్యంలో పయనం తప్పనిదవుతూంది
మనుషుల మనుగడ! వర్తమాన గమనంలో లక్ష్యంతోనే

గుప్పిలిలో భవిష్యత్తు భద్రంగా ఉంటుందనే
గుప్పిలి విప్పితే వాడిన పూలు ప్రత్యక్షం
ఇవి తిరిగి చెట్లు కొమ్మకు చేరేనా?
మట్టిలో కలిసి సృజనకెదురు చూచేనా?

స్మృతిలో పరిమళ లహరులు దాచేవా?
ఏది ఎట్లా ఉన్నా ఇతిహాసాలతో పాత్రలన్ని
ఒకటొకటి మనుషుల వర్తనలో సాక్షాత్కరించేను
ఊరులో రహస్య ప్రకారాలు కనిపించవు
పట్టణంలో వికార ప్రదర్శనలెన్నో బట్టబయలు
ఎక్కడయిన మూల మనో గుణాలతోనే జీవన గమనం

## 29. ధారా స్వనం

దశలు దశలుగా కొత్తదనం కోరే శ్రేణులు బృందాలు
చిన్న చిన్న నిరోధాలకు వెనుదీయని సాహస జ్వాలలు
దోషాలకు తలపడేవారు, నేరాలకు భయపడేరా?
జనం అండగా కొండ నీడలో బాధ్యతలకు సిద్ధంగా

తామున్నది ఎడారిమిత్రం కాదు; పచ్చని జీవన సంకేతం
అక్కడక్కడ మెడలో నేర చరిత్ర వ్రేలాడుతూ తిరిగే వారూ
వీధులలో తిరిగేరు పట్టపగలు హింసకు పూనుకునేరు
దీన్ని సరిచేయడం పాలనా చణుల కర్తవ్యం

పై నుండి క్రింది స్థాయిల వరకూ శ్రమ భావనతో
పనులు జరగడమొక దిశా నిర్దేశక సూత్ర ప్రభావం
ఒక్కొరిలో వేరు వేరు ఆలోచనలు అనుభవ రూపాలు
అందరికీ అన్నిటికీ ప్రజా స్వామ్యంలో మర్యాదాస్థానం

తుఫాను రావచ్చు చెట్లు వేరులు పెకలింప బడవచ్చు
దృశ్యం విధ్వస్తమై కొమ్మలు ఛిన్నమై శీర్ణమై విషాదం ముసరవచ్చు
కవి ఉండలేడు నిశ్చలంగా కొండలా పట్టనట్లు
ఇది నేటి సమాజ పరివర్తనలో స్థితికి అన్వయిస్తుంది

రసధునిలా కవిత సాగవలసిందే పురోగమన లక్ష్యంతో
కవులు కొండలవలె నిశ్చలంగా ఉండలేరు
కవిత మేఘ వాహనంపై దృశ్యమాన మవుతుంది
కన్నీటి బిందువులో అగ్నికళ అమృత కళగా మారేను

జల బిందువులు మల్లెమొగ్గల శోభను తలపించేను
అక్షర యోగంతో కవిత్వమొక ధెరపి అవుతుంది
ఇంతకుముందు అగ్నిజ్వాలా తంత్రులపై మ్రోగింది
పరుగెత్తే జల ధారా తంత్రులపై స్వనించేను మానవం

# 30. మారేను కథయై

స్వవాసం నుండి జారిన శిశువు క్రమంగా
భూమిపైన పెరుగుతూ పొందే అమూల్య మేమిటి?
లాభించేదేమిటి? ఆ పోయే దేమిటి ? ఎవరిది?
ప్రశ్నలతో మొదలై దొరకే జవాబులతో సమాప్తి రేఖ

నఖ శిఖ పర్యంతం నిరంతరం ప్రసరించేను
ఆవృత్తాలుగ వెచ్చని రుధిరాసార క్రమంలో
ఉత్సాహం నింపుతుంది నరాలలో
సరించే విద్యుత్ నాద లహరీ స్వరంతో

మనిషి శరీర నిర్మాణ రూపం
సంగీత వాద్య విశేష పరికరానికి
బహు పోలికగా సంస్కృతి స్థాయిని పెంచేను
హృదయం కేంద్రంగా దేహమంత పాయలుగా ప్రసారాలు

ప్రకాశమతులకు పెదవులపై మాటల నృత్యం చూడాలని
కళా హృదయులకు వేదికపై పద గతులు చూడాలని
ఎంత పని బడినా తమసును కోరే దెవ్వరు?
అది మంచిది కావచ్చు సదుపయోగం వశమై

బుద్ధ వనంలో అన్నీ పూలే! తోడుగనో మధ్యలోనో!
ఆ క్షణం పరివర్తన దిశలో కదలేను మహా వేగంగా
అలసతతో ఎండలకు కఠినత పెరిగేను నిశితం అయ్యేను
ఇది సమాజ సమస్యయై జటిలంగా మారేను కథలో

క్రింద భూమి అణగి మణగి అపుడపుడు దుమ్మురేపుతుంది
పైన నింగి వంగి ఎప్పటికీ యోగ క్షేమం తిలకిస్తూ
రెండిటి అనుసంధానంతో ఉదార మేఘ హృదయం కదలుతుంది
ప్రతి రుతువు శోభతో మనిషి మనసు నలకంరిస్తుంది

# 31. అవసరంలో ఎన్నో

కొన్ని సందర్భాలలో వేదనలో మండే
ఖేదానికి ! దూర దూరం తరల వలసి వచ్చేను
ఇది మానస శక్తిలోని శ్రేయో పార్శ్వం
గాలికి రాలే ఎండిన ఆకుల స్థానంలో
కొత్తవి ఆకులు కనబడేందుకు, కొత్త కాదు
అది వచ్చే వరకూ వేచి ఉండవలసిందే

ఆశలు వికటించిన సమయంలో మనిషికి
స్థిర చిత్తంతో ఏ భయం అవసరం లేదు
లౌకికమైన ఉపచారాలతో పాటుగ తోడుగ
మానసిక మయిన శాంతికి దోహదపడేను

ఎప్పటివో బాధలు కథలు చరిత్రలో దాగి
అప్పుడప్పుడు బయట పడేను తవ్వకాలలో
ఎన్నో ! శిథాలలో అణగి మణగి భూమిలో
ఫాల తలంపై విజయ రేఖల నాశించేను

ధైర్యం సాహసం ఇరు చక్రాలతో కదలే
వాహనంపై పయనిస్తూ ఎంత దూరమయినా
ముందుగ తెలియని మెరపులు పిడుగులతో
ప్రాణదానానికి ప్రాణహరణాకు దారి తీసేను

ఇది నిర్హేతుక మయిన ఖేదం చకచ్చకితంగా
ఈ మెరపు ఇష్టమైంది కళ్ళలో దాగేనా?
ఆ పిడుగు కష్టమైంది మరొకటి వచ్చేనా?
హాయి హాయి ! బాధ ! అరచేతుల కిటికీలు తెరవబడీ

శ్రమ జీవుల కళ్ళలో మెరపులు పిడుగులు రెండూ
హర్షం వర్షం జీవన భాగ్యం పరివారంలో భాగం
అనుభవ గాథలతో ప్రతి మనిషిలో ఒక కొత్త ప్రపంచం
చిన్నదొ పెద్దదొ కనిపించే కనిపించని వాస్తవ రుచితో

# 32. కవితలో మేఘం

మొక్కకు పూచిన పూవు మట్టి జాడ ఎరగదు
గాలికి ఊగుతూ సంతోషంగా బ్రతికేను
ఇది ఊగి ఊగి గాలికే రాలుతుంది, క్షణంలో
మట్టిలో కలుస్తుంది అదృష్ట బంధం తెగీ హఠాత్తుగా

మనిషికి భూమిపై అడుగు పడనిది
మట్టి అంటనిదే అసలు బ్రతుకు మొదలు కాదు
చెట్టు ఆహ్వానిస్తుంది స్వాగత ముఖంతో
మట్టిలో అణువణువు సృజనకై వేచి వేచి
మనిషిలో శక్తి తన పనిలో ప్రకటిత మయ్యేను
మనుషుల బ్రతుకుల చుట్టు రోజులు తిరిగేను

దేని స్థానం దానిదే దేని ప్రయోజనం దానిది
ఎవరికేది లాగాలనుకున్నా కనబడేవి కావు
క్రియాచరణంలో మానవ శక్తిని పెంచేను
విజయాశయంతో నేలపై అడుగులు పడేను

భూమిపై అడుగులు పడంది చేతులు ఆడంది
ఏ బ్రతుకు మొదలయి నట్లు కాదు శిలా సదృశాలు

తమలో గుప్తమైన సుప్తమైన శక్తిని గుర్తించి
సహభావంతో మరొకరి సహకారంతో బ్రతుకులు
చెక్కబడిన విగ్రహ రూపాలయి కొండ రాళ్ళు
మనుషులతో మాట్లాడేను, జీవితాల్ని శాసించేను

మనుషులు ప్రతిమలతో మాట్లాడేరు తమ విషయం
జీవన చలనంలో భాగమై పరివారంలో ఒకరై
కవితలో నిరంకుశానికి ప్రతీక లయిన శిలలు
మనో బంధంతో నవలోకం ఏర్పడేను శాశ్వతంగా
బ్రతుకులలో వలె ఇది పూచిన పూలచెట్టు కావచ్చు
మండే అగ్నిశిఖ కావచ్చు కవితలో మేఘమై రవియై
జనతయై అభినవ గుణంతో జన చేతనయై అలరించేను

# 33. పద్మమొ ! శబ్దమొ

ఇల్లు నుండి ఇల్లుకు స్థలం నుండి స్థలానికి
దేశం నుండి దేశానికి మారడం ఒక అవసరంలో
ధనమో ! అధికారమో సంపదొ ! చదువులో ! వ్యాపారమో
శుభాశుభ ఫల యోగంలో మార్పుల కిష్టపడేరు

భూమి నీరు గాలి వెలుతురు నింగి అందరికీ ఒకటే
మనిషి మనిషికీ ప్రత్యేకత వేరు వేరుగా వ్యక్తిత్వ ప్రకటనం
ఒకరికొకరి మనో గుణాలు వేరు వేరు జీవకణాలతో
అహంకార బీజం నుండి ఉత్సాహం పైకి సాగేను మానుషమై

వివిధ వస్తు చయంతో జన సమూహ చేతనతో
మనిషి బ్రతుకు సార్థకతకు ఎన్ని ప్రయత్నాలో
అన్నిటికీ ఒక దోషం ఒక నేరం ఒక పాపం చాలు
క్షణంలో రూపం లేకుండా బూది చేసి గాలికి వదలేను

ఇంటిలోన మనిషి ఇంటిముందు పావురం
ఇంటి వెనక అడవిలో పొదలో పులి
దేని స్థానం దానిదే అయినా తారుమారయ్యే
ఒకరి బదులు మరొకరు బాగా వ్యహరించవచ్చు

చీకటికి భయపడనవసరం లేదు
ఇది యుగాలుగా రోజూ వచ్చేది, వస్తుంది
దీన్ని దూరం చేయడమే, అవసరమైన కర్తవ్యం
మనిషి కనిపెట్టిన దీపం వెలిగించడం జరిగేను

ఎవరి దారి వారిది తప్పడమంటూ కాదు
దారిలెన్ను కోవడంలోనే ఉంది అసలు కిటుకు
కవితలో భావ రశ్మి! హృదిలో వెచ్చని వాతావరణం
సృజిస్తుంది మంచును కరిగించి దప్పిక తీరుస్తుంది

స్తబ్ధతను తొలగించి ఉత్సాహం నింపుతుంది
భౌతిక బలానికి మానస శక్తిని కూరుస్తుంది
ఇది కవితకు థెరపీని సంతరింప జేసేను
కవులలో సహస్ర ముఖాలుగా విరిసే మహా పద్మం శబ్దం

# 34. సంగోష్ఠి

ఉదయ సంధ్య నొకరు చూడలేక పోవచ్చు
ఆ సమయంలో నిద్రలోనో బయటి కింకా రాకనో
ఏదో పనిలోనో పల్లెలోని వారు తప్ప
సాయం సంధ్యను చూడని మనుషులెవరు?

ఇవి విరామ సమయంలో అనుకోకుండా
ఎదురుగ నిలబడి ప్రశ్నిస్తుంది కాలం
ఒక్కొక ప్రశ్నకు సమాధానంలో అన్నీ కలిసి
ఒక గ్రంథమవుతుంది ! ఆసక్తిని పెంచుతుంది
తీరికగా వినేవారికీ చదివేవారికీ
మంచి కాలక్షేపంలో సహృదయ గోష్ఠియై

విషాద నిశీథి అయినా పరచిని వెన్నెలతో
ఒక వాస్తవ ప్రకృతి దృశ్యం దిగుతుంది
ఆకలి దాహం జంట కవుల వలె
కవితలో ఆకర్షణ ! రంజితమొనరిస్తుంది

పగలు నుండి రాత్రికి, రాత్రి నుండి పగలుకు
కాల వాహనంపై అనుకున్న గమ్యం చేరేను
మార్పుకు సంసిద్ధమై ఉంటుంది మనో రూపం
లేంది అలజడిలో ఆశా రహితం! అస్థిరత పాదుకునేను

ఏ బరువు లెరగని జీవితా లెచ్చట కనబడేను
పైకి కనబడనివెన్నో! మనో నిలయంలో చేరేను
మార్పుల నభిలషించి ఎంతటి హడావిడిలోను
దేశం ప్రజ పతాక పట్ల గౌరవం ముఖ్యం

మార్పులు తెచ్చే ముందుగ అవసర చర్యలు తెలియాలి
మంటను పతాకగా గ్రహించే వారూ ఉన్నారు

రాత్రివేళ ఎదురు పడిన మనిషి ముఖాన
కళ్ళలోన సన్నని వెలుగు రేఖ దాగి
ఆందోళనలోనూ ధైర్య గుణంతో సంగోష్ఠి
వెన్నెల అయితే అదృష్ట భావనతో సంకల్పం

# 35. హృదయాన్ని అమ్మేదెవరు?

మనిషికీ మనిషికీ దూరం జీవిత కాలంలో
ఎంతయినా ఉండవచ్చు పెరుగుతూ తరుగుతూ
సూది మొన మొదలుకొని మొదటి రోజు మొట్ట మొదటి షో
టికెట్‌ను తోపులాటలో దొరకే సన్నని సందువలె

తెరచిన తూరుపు ద్వారం తలుపులు ఉదయం
బట్ట బయలులో వాస్తవ దృశ్యంలో సంరంభం
మనిషిలోతో పాటు నలువైపుల వస్తువులెన్నో అనంతంగా
దూరం ఎవరికి? చెట్టుకా? నీడకా? ఊరుకా? తోడు మనిషితో

మనిషి జీవితంలో వాస్తవికంతో పాటు వెనకనే తాత్వికం
ఏది అవసరమయితే అది తిప్పి ఉపయోగం పొందవచ్చు
ప్రతి మనసు విజయాన్ని విభవాన్ని భవితను కోరుతూంది
మనిషికి తోడుగ వివిధ స్థలాల నుండి దూరం దగ్గరలో

కాలాన్ని అంచెలుగా దాటుతూ శక్తిని చూపేరు
సంస్కృతి శిఖరాలు వరసగా చరిత్రలో ఒకటొకటి
దిశల నుండి నీతి సూక్తులు దారిలో విగ్రహాలు
మనిషి దారి తప్పకుండ కట్టుదిట్టమై. అయినా

మౌనానికి వ్యాఖ్యానం ఎవరిది వారికి "సొంత లాభం"
భౌతిక మానస స్థాయిలలో వాస్తవ తలంపై నిర్మాణం
అంతస్తులెన్ని అయినా పైన నింగి కప్పుగ మారాలని
ఇపుడు కాక పోయినా భవితకు స్వర్ణమకుట మయ్యేను

దగ్గర దూరం పలు రకాల అంతరాలలో వేరువేరుగా
నాది నీది అందరిది జీవన వ్యూహంలో భాగం
విపణిలో కొనవలసినవీ కొనజాలనివీ అమూల్యాలు
మేఘాన్ని కొనేదెవరు? హృదయాన్ని అమ్మేదెవరు?

# 36. స్పందనలో తోడుగ

జలధి గట్టు దాటాలని తరగలలో ఉబలాటం
నియత రేఖ మీరాలని మనుషులలో ఆశలు
దాహం తీరే దోసెడు అధికార తీర్థం కోసం
తీర తీరంలో పొరపాటో మతి మరపో కానీ

ఏమైనా ఫలిత మనుభవించడమే జరిగేది
మును ముందుగ పర్యవసానం అంచన ఒక ఎత్తు
కార్యాచరణంలోకి దిగడ మొక ఎత్తు
వివేక భ్రష్టుల కన్నీ గండాలే, సుడిగుండాలు

మేఘం వస్తుంది? ఎవరి కోసం ? అని అంటే
ఉపయోగించే వారికయి ఉదార మార్గంలో
శాంతికి స్థానం ఇది కోరే వారికి మాత్రమే
మదిలో చందన తరువులా, హృదిలో గంగా ఝరిణిలా

తుఫానును కెగిరి పోయే పూరి గుడిసెలో ఒడ్డున
పిడుగు పాటుకు భయ పడని గుండెలతో
ప్రణాళిక ఎప్పటిదయినా అధికార ప్రతినిధి ఎవరయినా
సామాన్యుల శ్రమ శక్తికి తొడుగులకు ఆరాటం

చేతి నిండ పనితో ఆకలి తీర్చే ఆహారం అవసరాలు
తృప్తి రేఖపై ఉల్లాస మనోరూపం అపుడపుడూ
ఎక్కడెక్కడి నుండో వలస వచ్చే ప్రజలు గుంపులుగా
మనిషిలోని మానవత మరపున బడుతుందని నిశ్శబ్దంగా

ఉన్న చోటును విడిచే సమయంలో
రాలే బాష్పకణం అగ్ని మయం కావచ్చు

కాలాన్ని వీలును బట్టి ముక్కలు చేయ బడీ
వలస పర్వంలో దగ్గర చేరి రాశిగ మారేను
క్రింద మనిషితో పైన పావురం కొంత దూరం
తోడుగ సాగేను; జీవ భావ స్పందన రూపం

# 37. వెలుతురూ చీకటి

దిశా వలయ చక్రం ఒక మారు గిర్రున తిరిగేను
అనుకొని భ్రమణంలో సమస్తం మార్పు చెందేను
వాస్తవం బయటపడుతుంది, కల్పన ఉన్న చోటునే
ప్రజాస్వామ్య రేఖలతో సమాజం భవితకు స్థానంపై

దేని కథ దానిదే, దానితోనే అంతం కూడా
మధ్యలో మరొకటి అందిపుచ్చుకునేది లేదు
బాధలతో మొదలైన విషాద పర్వం
వేదనతో సుళ్లు తిరుగుతూ గడపేను

పగలు వెలుతురు రాత్రి చీకటి ఆపై వెన్నెల
సన్మిత్రులవలె సత్పాత్రుల వలె లోకానికి కనిపించేరు
చీకట్లను ప్రశంసించేవారూ లేకపోలేదు
వెలుతురులో లోపాలను చూపేవారూ ఉన్నారు

మనుషుల చుట్టు చెట్లు ! ఇంట్లో వారితో పెరుగుతూ
వెలుతురు చీకటి వెన్నెల కలిసిన కాలం మహనీయం
చల్లని గాలుల ప్రేరణతో నిశీధి పనులు జరిగేను
సాంద్రంగా ఉన్నది నిశ్శబ్దం శబ్దంచే కరగుతుంది

ఎన్ని భద్రతలు రక్షణలు జాగ్రత్తలు తీసుకున్నా
ముందు జాగ్రత్త చర్యల్ని దాటిపోతుంది రోజు
మంచి చెడు అనేవి సందర్భం ఉపయోగం
హేతు దృష్టిలో జరిగింది నిలుస్తూంది బ్రతుకులో

ఆకులు రాలిన శూన్యాన్ని త్వరగా నిండుగా
చేయాలని ఆరాటం! మనిషిలో సృజనకు  నిదర్శనం
వసంతాన్ని ప్రతి ఒక్కరి ముఖంలో చూడాలని
కోరిక! సహజం, ఉన్న లేని శ్రేణులలో ఒకే విధం

ఎంత చీకటి అయినా పయనానికి ఆటంకంలేదు
మతి ప్రభ రేఖలతో ఒకటొకటి సమకూడేను

పగలు కనిపించే వాటితో ఆపద జరిగేను
రాత్రి కనిపించని వాటితో విపద పొందేను

# 38. అమూల్యం

ఊహలు రెక్కలపై మనిషి విహరణం సాగాలనీ
ఆలోచనా క్షేత్రంలో ఒకచోట నుండి మరో చోటుకు
జల రాసులు మైదానాలు ఎడారులు గాలులు మరొకటి
ప్రజలను కష్టాలకు నష్టాలకు గురిచేసే స్వతంత్రాలు
ఊహ చేయలేని స్థితిలో మనిషి మనుగడ ఉండదు
బ్రతుకులో శక్తితో యుక్తి రక్తి కలిసి త్రిపథగ సాగుతుంది

అలవాటు పడిన రుచులు వదలి ఎంత దూరమయినా
కావలసిన పోవలసిన చోటికి వెళ్ళే వారు ప్రియ పత్నితో
ఎగుడు దిగుడు యాన తలంపై ఆటంకాలెన్నో
దొరకిన అవకాశం నడిపిస్తుంది నిరంతరంగా నిబ్బరంగా

ఉదయం తొలి కిరణం కనిపించింది మొదలు
సాయం సంధ్యా కిరణం నిష్క్రమణంతో చివర
ఉదయ సాయం వేళలలో బయట పతాక ముచ్చటగా
బాధ్యతతో దేశ శ్రమ జీవన కేతన మయ్యేను

నాల్గు దిశలు తన హస్తగతం కావాలనీ చీకటి
రాత్రి అవుతూనే చీకటి బొమ్మల కోలాహలం
రాక్షసులేకాదు చరిత్ర పుటలో మనుషులు తొంగి చూచేరు
వ్యక్తికి ఎక్కడలేని ఉత్సాహం తన అవసరం మేటిగా

అలలు లేని నది ప్రవాహ రూపమొందేనా?
సనసన్నని చినుకులు దీవెనలుగ మారేనా?
మనిషిలో మర్మం మతిలో రహస్య పేటిలో భద్రంగా
వ్యక్తి నుండి సమాజానికి బాధ్యత చరిత్ర నీడలో

పదానికి తెలిసిందే అయినా అర్థం
మాటతో శబ్ద ద్వారం తెరవబడేను
అందరికీ తెలిసేదీ ఏదో కొంచె కొంచెం సేవనం
స్పూన్‌తో ప్రసాదాన్ని అనుభవించే అమూల్యం వలె

# 39. అన్నిటికీ కేంద్రం

రాత్రులు మధ్య మధ్య చంద్ర బింబం తానున్నానని,
అసౌకర్య సమయాలలో నిశీథి హ్లాదమయంకై
అంధకారంలో దారి కాస్త తెలియడానికి, గమనానికి
పనులు లేకపోయినా ఇది నిజ శాంతస్థితి నిస్తుంది

రవి చంద్రు లిరువురి పాత్రలు మనిషి జీవితంలో
పై నుండి జన యోగ క్షేమం కోరే పెద్దలు
ఎవరికి చెందని వారుగ కనిపించేరు కానీ
జాతక చక్రంలో ప్రభావరూపాలు తెలియాలిసి ఉంది

రవి చేయలేని పని చల్లగ చంద్రుడు చేసేను
శని చేయలేని విధిని సూర్యుడు పూనుకునేను
చీకటిలో జారిన బాష్ప కణాన్ని వెతకనక్కరలేదు
నక్షత్రంలా మెరుస్తుంది, చకితంగా ఎంత దూరమైనా
జలనిధి అలజడిని మనసులో త్రిప్పుతుంది
భయదం నుండి శాంతానికి రాత్రి మరలుతుంది

పగలు వెలుతురులో ఒకరి కొకరు పరిచయాలతో
ఒకరి నుండి ఒకరికి కలహ ప్రపంచం దిగేను
ఒకరి తోను ఒకరికి స్నేహ జగత్తు సిద్ధించేను
అనుక్షణం మానవ జీవన గమనం గుర్తుకు తెచ్చేను

రాత్రులయినా పరిమళ జగత్తుకు లోటు లేదు
పగలయినా రాత్రి అయినా మతి విలసనంతోనే
మనిషి మనిషిలో కల్పన వాస్తవం కావాలనే కోరిక
ఆర్ధరాత్రి "స్వతంత్రం" రావడమొక అసాధరణ బలం

మనుషులలో ఉండే చేతన రూపం ఒకటే
అది పొందే ఆకారాలు పోయే నడతలు వేరు

ఇల్లు ఊరు నగరం ప్రపంచం ఒకే సూత్రంపై
నట్ట నడుమ కవిత సమభావం నిజ రాగంతో

ఒక బాష్పకణం! ఏమైనా కావచ్చు రెక్కలతో
చల్లనో వెచ్చనో కలిసిన కాలాతీతమైన విజయం
ఉత్తేజం హ్లాదంతో మనిషిలో సుందర వాస్తవం
వెలుతురుగా మారేను, పగలురాత్రి చెరొక వైపులో

# 40. ఈనాటి కవిత

అక్షర మక్షరం మనోజ్ఞం కాలానికి దర్పణం
జీవన మథనం నుండి భావ ప్రపంచం
ప్రేయో శ్రేయో సమన్వయం కవితాకృతి
హృదిలో రసధుని లహరీ ప్రసార నిలయం

ఎక్కడెక్కడి నుండో జలనిధిలో కెరటాల వలె
కవిత్వానువాద పుస్తకాలు కుప్పలుగా దొంతులుగా
ఒకటి మాత్రం నిశ్చయంగా తెలిసిన వాస్తవం
నేటి తెలుగు కవిత ముందు వెలవెల పోవడమే

ఎప్పటివో పాతబడిన కంటి అద్దాలు ధరించి
ఎన్నిసార్లు చూస్తేనేం ? పిక్చర్ మొదలు కాగానే
నిద్రలోకి ఒదిగి పోయేరు, సాలీడు పటంలో చిక్కినట్లు
యంత్ర యుగంలో మనిషి గౌరవానికి పీఠం దొరకేను

ఎవరి కవిత వారికి మహా నైవేద్య సమం అందరికయ్యేను
వైవిధ్యమెంతో? కవులెందరో? దేవుళ్ళు ఎందరో?
సృజనకు సీనులు లేవు, నిర్మాణాలకు తగిన సమయం లేదు
పూర్వం కన్న మనిషికి, మనిషితో ఉపయోగం ప్రేరణ లెన్నో

కవితకు యుద్ధనౌకగా సమర విమానంగా
వాహన సౌకర్యంతో కష్టం నష్టం తగ్గు ముఖంతో
ప్రతి తరం కోరుతుంది సమాజ చలనంలో నవ వేగం
చేర్పులతో మార్పులతో దార్శనిక ప్రకాశ గుణంతో

కాలం గడచే కొద్దీ ముందుకే లోని జడత తగ్గేను
అనుభవ వైశాల్యంతో జ్ఞాపకాలు ఇనుమడించేను
మనిషిలో సమాజ స్పృహకు గాఢత చేకూరేను
ప్రతి వ్యక్తిలో చరిత్ర పట్ల అవగాహన పెరిగేను
ఇంటిముందు శాఖోపశాఖలుగా విస్తరించిన చెట్టులా
మనిషి మనో రూపం నభోమణి బింబం వహించేను

# 41. కాలిబాట

నేలపైన కాలి బాట ఊహలోన ఆశా జగం
వర్తమాన కథలో కొంత చోటు చేసుకునేను
యధార్థమయినా కొంత, పూర్తిగ కాకపోయినా సరే
మితమై వ్యక్తి జీవితంలో రుచిరంతో విలువలు కూర్చేను

మనో వాహనంపై పయనం ఏ పేరుతోనో ఖ్యాతమవుతూ
భువి నుండి దివికి దివి నుండి భువికి ఆలోచనా లహరులపై
కనిపించని దర్శనీయాలెన్నో అడుగు ముందుకు వేసే కొద్దీ
వెనకకు వెనకకు పోయేను మనిషి మనసును లోభపెడుతూ

వ్యక్తి నడక మునుముందుకే, ఏ స్థితిలోనూ ప్రగతిలో
దార్శనిక రశ్మిలో చూపుకు ఆనని నిజరూపాలెన్నో
స్వవశమయి తనలో ఉన్నది ముందు మనిషికి తెలియాలి
గాఢమైన నమ్మక మావరించిన జీవన గమనంలో
ఎవరి అనుభవ బింబాలు వారికి ప్రియం, నవం
ప్రతి మదిలో సాధుకర్మకు క్రూర చర్యకు వేదిక సిద్ధం

అస్తమయంలో కిందికి దిగుతూన్నట్లున్న సూర్యుడు
తత్కాలంలో చూస్తూ ఉండగనే అదృశ్యమయ్యేను
బ్రీఫ్‌కేస్‌లో దాచిన స్వర్ణ రత్న రజత కిరీటంగా
మనిషిలో రాజత్వాన్ని వహించే ప్రభు రూపం! ప్రతినిధి

ఉత్సాహాన్ని ఇనుమడింప జేసేను, బయట విజయంకై
భద్రత విషయంలో ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా
వికార రూపాలతో విపరీత చర్యలతో
కలహ జగం వేరుగా మదిలో వెలసేను

కోటలో బంధితమై ఉండలేదు, నేటి సమాజం
నేరానికి తగిన శిక్ష అంగీకారం సులభం కాదు

ఎన్నిమార్లు నాల్కపై ఆడినా పెదవులపై పాడినా
ఎన్నిమార్లు పలికినా ఒంటికి పట్టని నైతిక సూత్రం
ఏ ఒకరి సొత్తుకాదు, హితం కాదు అధీనం కాదు
ఏ ప్రభుత చేతిలోని బొమ్మ కాదు ప్రదీపం కాదు

# 42. జటిలమయితే

అహంకారంలో జ్వాలాచలనం వేగాన్ని పెంచుతుంది
మనసుకు దృఢతను పెంచుతుంది, ఇష్టానికనుగుణంగా
వ్యక్తిత్వంలో భాగమై వర్తనకు తీవ్రత నిస్తుంది
ఎంత కాలం గడచినా మూల వస్తు చయం ఒకటే

అది అంతే ఇది ఇంతే ! అని సరిపెట్టుకొనీ
ఉండలేరు ! విజయానికి యత్నం! జరుగుతూనే ఉంటుంది
సమస్య చివరన సహనానికి శాంతానికీ రావలిసిందే
మనిషి మనిషిలో స్నేహం ప్రేమ పునర్భవం కావలసిందే

ఎడారిలో అనుకోనిది, కనిపించనిది
చివురు వేసిన మొక్క మహా భాగ్యం
ఉదయ కిరణ స్పర్శతో సృజన రూపానికి
కవిలో శ్రీకారం చుడుతుంది అక్షరంలో

చీకటి సంచీలో భద్రపరచబడే వస్తువులన్నీ అసామాన్యాలు
వీటి మధ్య మానవం పరమ విశిష్టంగా వెలుతురులో
మదిలో గర్వకారణమై ఉన్నతులను చూపేను
పంచభూతాల తన్మాత్రా రూపానికి వశమవుతూ

ప్రబోధాలు ఉద్యమాలు కలహాలు రణాలు ప్రభావాలు
ఇంతవరకు రూపొందిన కవితలపై అంతో ఇంతో
చరిత్రలో మార్గ దర్శకాలై, సమాజానికి విజయ రూపమిచ్చేను
చెట్టు కొమ్మలలో చిక్కుకునే పతంగిలా సమస్యలెప్పటికీ

ఆలోచన గమనం లక్ష్యం దిశ దిశలో సంరంభం
విశాలమైన సమాజ శక్తి ప్రదర్శనం నిదర్శనం
మనుషుల ప్రమేయంతోనే సమస్య ఉత్పన్నమయ్యేను
జటిలమయితే మానవం, సులభంగా తీరితే దైవికం

# 43. సృజన బంధం

ఆయుధ బలంతో పాలనా నైపుణితో చరిత్రతో నడక
ఎంత దూరమయినా ఒకదానితో మరొకటి పనిచేసేను
కాలంతరాన మనిషి యశో రూపం తలపించేను
ఘటనలు మనుషుల శక్తి సంపన్నతను చూపేను

రాతి పలకపై అక్షరాలలో దాగిన జన జీవనం
శాసన సంపదలో, అమూల్యమైన విషయాలతో
ప్రాణానికి పోషణం బ్రతుకునకు రక్షణం అవసరం
గుర్తించిన పాలన ! "సర్వేజనాః సుఖినో భవన్తు"

అద్దంలో ముఖం బింబిస్తుంది
మనస్సులో మాట కనిపించదు
వాక్ రూపం చేరేందుకు యత్నం
ఒక సంస్కార సంపన్నమైన వ్యక్తిత్వ మయం

జలధిలా ఎదురయిన కన్నీటి బిందువును ఈదుతూ
కష్టాలను దాటుతూ ఎంత కాలమైనా బహు దూరమయినా
జీవన సంరంభం ఒక సుందర వాస్తవ రూపం
దీనికి బ్రతుకుపై నిర్మల చిత్తంతో శ్రద్ధ అవసరం

మనిషి మనిషిగా బ్రతకడంలోనే కృతార్థత
పక్షియో జంతువో మృగమో నప్పదు పనికిరాదు
ఇదే విధంగా సూర్యుడు చంద్రుడు దేవతలు
ఎవరైనా ఏదయినా మనిషి ముందు శూన్యముఖమే

కావలసిన దాని కన్నా ఎక్కువ లభించవచ్చు
పూలు పండ్లుతో పాటు ముళ్ళు శిలలూ
మట్టిపై మమకారాన్ని ఇనుమడింపచేస్తుంది
అయినా మనిషి శక్తి ముందు నిష్ప్రయోజనమే

కళ్ళముందు ప్రపంచానికి పాత కొత్త భేదం లేదు
బీజం శిల పాతవి పూవు కొత్తది, చివురు కొత్తది
మనసుకు సంతోషం కలిగించేవి సృజన గుణంతో
అన్నిటిలో మహనీయంగా బ్రతికేది మనిషియే తన ప్రక్రియతో

# 44. జీవన గతిలో

ఆయువు తన చేతిలో ఉండాలని మనిషి ప్రవృద్ధిచే
ఎన్ని పరిశోధనలో ఫలితాల్ని బట్టి ఎన్ని పూర్తి కానివో
పొరపాట్లో దోషాలో తెలుసుకొని విజ్ఞత నందుకునే లోపల
పర్యవసానం మనసులో మళ్ళీ మొదటికి చేరుతుంది

మృత్యువు రాక తెలియని దెవరికి? ఎపుడో తెలియదు
ముందుగ తెలిస్తేనో? జయంచేనా? బ్రతికే ఉపాయమెత్తేనా?
క్రూరత్వం చూపేనా? హింస నవలంబించేనా?
కత్తితో సాధ్యమా? ధనుస్సుతోనా? రైఫిల్‌తోనా? బాంబుతోనా?

బ్రతుకులో దేనికీ గుడ్ బై చెప్పబడదు
అన్నిటికీ ప్రవేశం లభిస్తుంది, మృత్యువుకైతే భయంతో
న్యాయం ధర్మం నిజం ఇవి సులభంగా దొరకనివి
వస్తువులకై అన్వేషణలెన్నో? పరిశీలనలెన్నో? ప్రశ్నలెన్నో

ప్రతి నాల్కపై దొరకని దానిపై భాషణం
వీటిని వినే వారి కన్న మాట్లాడేవారే ఎక్కువ
వీటి చుట్టూ అనల జ్వాలా వలయం
సమీపించే అవకాశాన్ని మూసి వేసేను

చుట్టు ఎంత శబ్ద ప్రపంచం ఉన్నా
ప్రకృతి ప్రాణికోటితో పాటు మనుషులూ
ఆపదనెదుర్కొనే, ప్రమాదాన్ని తప్పించే
ఉపాయాలతో, బ్రతికేను ఇతరులను బ్రతికించేను

అక్షర ప్రపంచంతో కవి, ఏలుతూ
మేఘంతో హంసతో పావురం చిలుకతో
సందేశం పంపేను? పవన పథంలో
ఎంత దూరమైనా ప్రియమైన విషయంలో

మనసు ఊరక ఉండదు ఉండనీయదు
ఏదో ఒక పనిలో స్మృతి పథంలో తిరిగేను
ఆలోచన కొక వ్యాపకాన్ని నింపుతుంది
అన్ని జీవన గతిలో అవసర విషయాలే

# 45. లాభం నష్టం

ఎపుడో ఒంటరిగా ఉన్నప్పుడు నలువైపుల స్వరచక్రం
తిరుగుతుంది, మనిషితో మాట్లాడుతూన్నట్లుగా
మాట కావచ్చు కవిత కావచ్చు స్వరలహరి కావచ్చు
ఏదయినా కానీ సహజ చలనంతో వ్యక్తికి ప్రియమవుతుంది

ప్రతి వ్యక్తి మనసులో ఆంతర స్వరం సన్నగ స్వనిస్తూ
దీన్ని అందుకొనే యత్నంలో మానవ రూపం
ఇది వశం కావడం కొంత కష్టమైన పనే
ఊరు వెలుస్తుంది పనులతో పట్టణం నగరం కావచ్చు

మనిషి రూపంలో ఏ పులో పీఠ మాక్రమించేను
వ్యక్తిలోని సంస్కృతి రూపానికి స్థానం లభిస్తుంది
మానవ సంబంధాల ప్రయోజనం తెలుపుతుంది
జీవిత గమనంలో చక్రం వేగ మందుకుంటుంది

అధికారం ఏ ముఖంతోనైనా ప్రయోజితం కావచ్చు
ఉపకారమొ అపకారమొ ఏదయినా సాధ్యమే

పలు శాఖలతో ఆకులతో అందం చెట్టుకు
పలు దిశలు విస్తరించిన కొమ్మలతో సంబంధైశ్యం
పూలతో చెట్టు అందాన్ని ప్రకటిస్తుంది
పండ్లతో అదే విజయాన్ని సూచిస్తుంది

చెట్టు ఎదురుగ జీవిత రూపాన్ని ప్రతిఫలించేను
క్రింద నీడ విస్తరించి జీవిత సుఖాన్ని తెలిపేను
అరచేతిలో గీతలు జీవిత గమనం సూచించేను
ఫాలతలంపై ఆకాశం వివిధ వర్ణ ధనుసు రూపం తెలిపేను

చీకటికి భయ పడని గుండె క్షణం ఆగని చలనంతో
ఎన్నిటినో వహిస్తుంది, హితాన్ని శబ్దిస్తుంది

అనుగ్రహ భాషణలెన్ని వర్షించినా మనిషికై
మనిషిలోని కలహ ప్రకృతి, సంపద సంచయ తృష్ణతో
చీకటిని వరిస్తుంది వెలుగులో కనులు మూస్తుంది
కళ్ళు తెరవడం మూయడం తోనే లాభం నష్టం ఎవరికైనా

# 46. ఏదైనా కావచ్చు

ఏరోజు కారోజు ఉదయం శుభ్రం చేసి దిశలు
నిర్మల హృదయంతో కాలాన్ని మనిషి కందిస్తుంది
మాటకు ప్రాణం పోసి మనిషిని నిలబెడుతుంది
వెలుగును ప్రసరింపజేస్తుంది మనుషుల లోకి

పుట్టుకతో మొదలయిన ప్రకృతితో స్నేహం
గాలి మొదలుకొని వెలుగుతో అగ్నితో ఎంతో
మనుషులతో సంబంధం అనివార్యమై
సమాజ బంధాలను దృఢతరం చేసేను

స్వేచ్ఛలో మనిషి ఏదయినా కావాలనుకోవచ్చు
ప్రభువో ఋషియో రెండిటి మధ్యలో జీవించేను
ఏదయినా అనుకోవడం వేరు, అది అవడం వేరు
అసలు రూపం మరుగున బడే ప్రమాదం ఉంది

అసంభవాన్ని సంభవం చేసే యత్నం మనిషిలో
దేనినైనా సాధించే సంకల్పంతో క్రియా రూపం
కృతిమత కవకాశం కలగడం బహు సులభం
సహజతను కాపాడే మానుష గుణం వరణీయం

గాయాలపాలయిన చరిత్ర! తన పోరాట తత్త్వంతో
వచ్చే తరానికి వీరంలో పాఠాన్ని నేర్పుంతుంది
మదిలో మంచి కోసం పెద్ద సింహాసనం వేసినా
వివేచన ఆగుతుంది సందేహం వద్ద నిర్ణయం ఆగుతుంది

దేనికది అవసరమో అది దొరకడం అవసరం
దానితోటి జరిగే పని శ్రేయోదాయకం కావాలి
పర్వతం నిశ్చయతతో ఘనతను తెలిపితే
నిర్ఝరిణి చలనంలో కరుణను నేర్పుతుంది

సంఘంలో ప్రతి నిమిషంపై ఏదో కల్పన
అన్ని కలిసిన సమన్వయ రంగంలో పూర్ణత

అది సూర్య బింబం కావచ్చు చంద్ర బింబం కావచ్చు
నక్షత్రం కావచ్చు బిందువు కావచ్చు కవిత కావచ్చు

# 47. ఏదీ ఆగదు

జీవితంలో దేనికీ గుడ్‌బై జరగదు
అన్నీ వస్తూ పోతూ ఉండేవే
మనిషిని పలకరిస్తూనో వికల పరుస్తూనో
సకలం తనదే అనిపిస్తూ ఏదీ కాకుండా పోయేను

బాధ పెట్టాలని ఎవరనుకుంటారు
హత్య చేయాలని ఎవరనుకుంటారు
ముసుగు ముఖంతోనో మరో వేషంతోనో
మానసికంగా మరో ఉపాయం తంత్ర పథంలో

స్వార్థంలో మనిషికి మరొకరికి
జరిగే కీడుపైన దృష్టి ఉండదు
పక్కనున్న మనిషి గురించి ఆలోచన కన్న
తనలో మార్మోగే సత్వర కర్తవ్యం ముఖ్యం

అది ఏదైనా కావచ్చు, తనకు చెందిందే అయినా
బ్రతుకుల వలె కవితలు మారడం వింత కాదు
క్రితం అనల దృశ్యమయమై పొడకట్టింది
క్షణం లోన మేఘ పటలమై ప్రేలవచ్చు

వర్షాకాలం కచేరి కనిపించని వినిపించని దెవరికి?
గభీర గర్జనలో లయ విన్యాసంలో శబ్ద ప్రకటనం
చినుకు నుండి ధారా ప్రసార విస్ఫుమర రాగం అపూర్వం
మెరపు తీగె భావ బంధువు విచకిత ప్రకాశ విశేషం

లిప్తలలో పరివర్తన ప్రకృతిలో ప్రాణిలో మనిషిలో
జీవితాన సుస్వాగత మన్నిటికిని సృజన కీర్తి మయమై
పైరు పంట పాడితో బ్రతుకు చల్లగా
ప్రేమ వల్లి పూచి నేటి కవిత వెచ్చగా
పిడుగులు పడనీ మెరపులు మెరవనీ వరదలు పొంగనీ
జీవిత మాగదు కాలం తరగదు జీవించే యుక్తి శక్తి పెరిగేను

# 48. ఆవిష్కారం

భాగ్యం లభించడం అది నిలవడం ఒక అదృష్టం
ఇది కనిపించక పోవడమొక మహా దరిద్రం
ఏ మూలనుండో లేమి తన ముఖ మెత్తుతుంది
ఏ రూపంలో నయినా విచక్షణ లేకుండా వస్తుంది

నైతిక చక్రం రక్షణయంత్రంలో మనో నిలయం చుట్టూ
కోపం ద్వేషం స్వార్థం అసూయ స్పర్ధ ఒకటొకటి
వదలుతూ, నీరులేని బావిలోకి మనసును దింపుతుంది
ఏ చేసే పని అయినా జీవితాన పూర్తికాదు ఇంకా ఉంటుంది

మధ్య మధ్య అందుకొనే బహుమానాలు గౌరవాలెన్నో
మనసును బ్రతుకుతో బంధం దృఢతరం చేస్తుంది
అప మార్గాలతో దురుపయోగాల కవకాశ లెన్నో
చుట్టూ దిశా కోణాలెన్నో అన్ని! చూపులో విప్పారుతూ

బ్రతుకు పచ్చదనంతో గుండె వెచ్చ దనంతో
ఏకాంత వలయం నుండి ఊహతో సమాజ విశాల భావనలోకి
కాంతి నుండి శాంతికి పయనం ప్రతి మనిషిలోన
అగ్ని నుండి జలదానికి ఆశా రూపం సంకల్పంలో

మానవ దృష్టికి ఉదయం ! విరిసిన మహా పద్మం వలె
భవ్యం నుండి నవ్యం వరకు అనుభవ వాస్తవ రూపం
శబ్దానికి అర్థం పరిమితం అర్థానికి భావం గగన సమం
వర్తనలో ప్రయోజనం అందరికీ అందుబాటులో వివేకంతో

ఎవరు రానీ ఎవరు పోనీ ఇంటి తలుపులు తెరచే ఉంటాయి
పగలయితే పూర్తిగ తెరచి, రాత్రి కాస్త పేరుకు మూసి చంద్ర కళలా

మనః కార్యనిలయానికి సెలవు లేదు అందరికీ
ఇది పవిత్ర నిలయంగా మారేది మనిషి చేసే పనులతోనే

సృజన వేళ కవి మనసు కనిపించని అతీత పీఠంపై
పూవు ఫలంతో దేనికయిన శుభ శాసనంతో కవి హృదయం

ఇది స్వేచ్ఛా కవిత్వం! బహిర్లోక వాస్తవ దృశ్యమయం
అంతర్లోక రహస్య ప్రకాశ గుణంతో నవ్య సమావిష్కారం

# రౌండ్ టేబుల్

మాదిరాజు రంగారావు



2023

రసధుని

సాహితీ పరిషత్తు

శాంతినగర్, హైదరాబాద్-28.

# 128 SWECCHA KAVITHVAM

# ROUND TABLE

**Free Verse**

# రౌండ్ టేబుల్

by

Prof. Maadiraju Ranga Rao

© Dr. M. Santhosh Kumar

Y.P. 2023

*Presented*

*to*

*Dr. M. Santhosh Kumar*

*my son*

*with*

*Blessings & best wishes*

*on his BIRTH DAY*

## పీఠిక

# రౌండ్ టేబుల్

వలయాకారంలో ఉన్న విశాలమైన టేబుల్ చుట్టూ వివిధ కోణాల్ని ఆశ్రయించింది. చుట్టూ కూర్చునీ శిష్టులతో జరిగే సమావేశ ప్రపంచం. వ్యక్తుల మాటలతో చర్చలతో స్నేహ సుందరమైన దృశ్యంలో వాతావరణాన్ని ఆవహించి ఆకర్షిస్తుంది. ఉన్నత స్థాయిలో ఎదురుగా సభ్యుల ఆలోచనా ప్రకారాలు దృష్టికి వస్తాయి.

ఈ భావన కవిత్వం ఉన్న ప్రస్తుత స్థితికి అన్వయించడం జరిగింది. మాటల సందర్భంలో కవిత్వపరంగా వ్యక్తి కేంద్రంగా సమాజ విశాలతతో సమస్యలపై చర్చా రూపం ఎంతో కొంత పురోగతిని సాధించే సోపాన క్రమంలో భాగమవుతుంది. ఈ భావ రూపం ఉత్తమమైన విలువలతో సమస్యల పరిష్కార మనో రూపంగా గోచరిస్తోంది. ఇదొక విధంగా ఉన్నతమైన స్థాయిలో మర్యాదామయంగా విలసిస్తుంది. ఈ మొత్తం కలిసిన వ్యవహారం ప్రజాస్వామ్య ప్రభావ రూపాన్ని సంకేతిస్తుంది. మెరుగయిన చర్యలకు ప్రేరేపిస్తుంది. స్థాయిని పెంచుతుంది.

ఒక్కొక్క కోణంలో ఉన్న శిష్టమైన వ్యక్తి, ఒక్కొక్క అంశానికి ప్రాతినిధ్యం వహిస్తూన్న స్థితి అందరి దృష్టికి వస్తుంది.

ఈ రచన ప్రజల అభీష్టం ఆలోచన మొదలుకొని లక్ష్యంలో ప్రజాస్వామ్య దార్శనిక ప్రకాశాన్ని కలిగింది. సందర్భాన్ని బట్టి క్రియాశీలకమైన పాత్రను నిర్వహించడం కూడా జరుగుతుంది. సమాజంలో ఉత్తమ జీవన స్థాయికి వీలుగా పరివర్తన కోరని వ్యక్తి ఎక్కడో క్వాచిత్కం. ప్రజల భాగ్యం క్షేమం సుఖం మోదంతో సంపన్నం కావాలనే అభిలాష ఎప్పటికీ ప్రతిధ్వనిస్తుంది. ఇది శాంతి సమర్పకం అవాలనీ వ్యక్తి సమాజం మార్పు వికాసం దిశా నిర్దేశాలతో, దీనికి చారితార్థ్యం.

అయితే ఇది కవి సహజమైన సామాజిక స్పృహతో నైతిక పథంలో దార్శనిక స్పర్శతో అవతరించడం అవసరం. దీనితో వ్యక్తిత్వానికి పూర్ణత చేకూరుతుంది.

ఇందులో ఈ సామాజిక రూపం కవిత్వాన్ని పొందింది. అక్షరాకృతిలో తన ప్రత్యేకతను నిలుపుకొంది. ఇది వర్తమాన జీవన ప్రతిఫలన దర్పణం. అన్నిటినీ స్వాగతిస్తుంది. అందరినీ ఆహ్వానిస్తుంది. ఈ“రౌండ్ టేబిల్” దశలు దశలుగా మర్యాదకరమైన జన క్షేమాన్ని శ్రేయాన్ని కోరే సత్ సంకల్పంతో సృజన స్పందనం కవిత్వ కళతో పాటు సమాజ స్పృహ బాధ్యత ప్రయోజనం సిద్ధిస్తాయి.

**– మాదిరాజు రంగారావు**

# 1. నైతిక తేజంతో

దేనికయిన సిద్ధంగా ఉండేను కవిత విషయ విన్యాసంలో
ఉదయం ప్రాచీ దిశా దృశ్యం వలె ప్రజలలో ఉత్సాహ నవం

నాలుకపై నీతి సూక్తి నృత్యం చేసేను
తొలగ చేసి దీనిని, మతి చతురత చూపేను

లోకం తలపైన నింగి నిప్పు పూలు వదలేనో?
దీవెనలతో దిశలు మల్లెపూలు చల్లేనొ?
రెండిటి బాధ్యత సమంగా కవి హృదయంలో
అనుభవ దృశ్యంలో ఇంకా కనిపించని వెన్నో!

ఖాళీలను నింపేందుకు వార్తలు కోకొల్లలు
చిన్నవి పెద్దవి పొట్టివి పొడుగువి, శకలాలు

ప్రతిభ చాలని కవి కృతిలో
శూన్యమైన నిలయానికి
అలంకరణ లెన్నెన్నో
వార్తలతో అల్లిక కళతో!

చేసిన మంచి పనుల సారం
ఒక చోట చేరి నిచ్చెనయై
ఆరోహణలో మనిషి మనిషికీ
దివి విభవం మతి విజయం తెలిసేనా?

ఆశలు తీరే దారులు తెలిసే దెవరికి?
తెలిసింది గడ్డి పరకే అయినా తనలో
మోపులు మోపులుగా చుట్టూ పేరాశలు
ఏ రోజూ శున్నాన్ని నింపడమే పనిగా

కోర్కెలతో వ్యక్తి కథకు పుష్టి
మనిషి బ్రతుకు దీని తోనె తుష్టి

నియత వేళ ఎదుట పడే ఉదయ రశ్మి
మునుముందుగ మనిషి మనసు నలంకరించేను.
అంతరంగ వశమయిన జీవన నిజ రూపం
నైతిక తేజంతో వెలిగేను ప్రజాస్వామ్యంలో సమాజం

## 2. ఆగని కాలంతో

అపూర్వమైన అనుభవ కళాజగం కవిత
బయటికి విసరిన మాటల మూట కాదు

లోన కొత్త మనో నిలయం నిర్మాణంలో
కాలానికి ప్రతి రూపం! ఇది శాశ్వత వాస్తవం
వ్యక్తిలో సాగే క్రియా శక్తికి తార్కాణం
కాలం చెల్లిన కొమ్మను చివురింపజేసేను

తత్కాలం సరికొత్త పాఠం నేర్పేను
బయట ఉన్న తరువు ప్రేరణయై నిలిచేను

జీవన గతిలో ఎవరికి నచ్చింది వారు
చేయ వచ్చు పొందవచ్చు నిరాటంకంగా

క్షతి లేని ఆశయ సంకల్పంతో దీనికి
సర్వస్వతంత్రం! సమాజ భావనా చలనంలో
సదాశయ గుణ సంపన్నం స్వర్ణపథం
నిరంకుశం కన్న ఎన్నిరెట్లో మేలైనది అవసరమైనది

ఏ రోజూ ఏదో ఒక బీభత్స దృశ్యంతో
కాలానికి విచిత్ర చిత్రాకృతి ఏర్పడడం! ఘోరం
జీవన గమన దిశలను బట్టి వ్యక్తిత్వంలో
మానవ గుణ వర్తనలో సభ్య సమాజం

ఇపుడు కావలసింది, ఈ విషమ సమయం
నైతిక ప్రాథమిక విలువలతో దార్శనిక స్వచ్ఛత

గిరి శిఖరం నుండి ఊరు ఎప్పటిదే స్థూలంగా
దగ్గర కెళితే తరాలు గుర్తులు సూక్ష్మంగా

మనిషి మనిషిలో వేరు వేరు ఆలోచనలు
వాస్తవ జీవన కళతో తిరిగే లౌకిక చక్రం

రాత్రి అవుతూనే దీపం కనులు విప్పారేను
చీకటిలో దీపం వెలుతురు విజయానికి చిహ్నం
మార్పులు కోరే మనుజు లెందరో?
ఆగని కాలంతో బ్రతుకులు సాగేను ప్రవాహంలా

# 3. ఎవరి చేతులలోనో ఉపయోగం

అన్నిటిలో మిన్న కవిత! ఈ జగదనంత భావనలో
శాస్త్ర వేది కెదురుగ నిలబడ గలిగిందీ, మన గలిగిందీ
శ్రవణ సుఖంతో అందరికీ ప్రీతి పాత్ర మైంది
ఇది వాస్తవ స్థితులను బింబించే అక్షర దర్పణం

కళాత్మకమైన సుందరతలతో ప్రయోజన విశేషం
పద పదాన దాగి శక్తి మనోమయమై ధ్వనించేను
మేధా సంపదతో గిరి శిఖరంలా ఒకరు
సృజనలో మానుష చక్రం తిప్పుతూ మరొకరు
పరిమితులలో సుహితంగా విజయ ముఖంతో
చీకటిలో వెలిగే దీపంలా పని చేసేను కవిత

కోరిక లన్నిటిలో కొన్ని జారి పోయేను
జీవన చలనంలో మిగిలేవి ఏ కొన్నో!
నదిలో కెరటాలకు ఆరాటం! ఆవేశం
భూమిపైన అడుగులు వేయాలని
పట్టరాని ఉత్సాహంతో కట్టను తాకేను
ఆ సమయంలో లిప్తలు ప్రగతి సూచకాలు

గోరంత దీపం వెలుతురు నానుకొనీ
కొండంత చీకటి జరగ రాని పనికి ఆశ్రయం
మనో గుణ విశేషత లెన్నో! సమస్యలు అన్ని
అన్నిటికీ కవితలో సముచిత స్థానం లభించేను

ధైర్యంతో నిర్భయత కవిలో గుప్తంగా
ఉన్నది ఈ వేళ బయటికి వచ్చేను దీపమై

ఉన్న స్థితులు బీభత్స ముద్రలతో అలంకృత మయ్యేను
ఇవి నిరంకుశ వర్తనకు పలు దారులు చూపేను

వ్యక్తి స్వేచ్ఛ ఎక్కడి కక్కడ ముక్కలై చెదరేను
అధికారంలో ముక్కలు జ్వాలలుగా మారేను

ఎప్పుడు బడితే అప్పుడు మేఘం వచ్చేనా?
అగ్నులనార్పేనా? భగ్నత ఆగేనా? మనుషులు మారేరా?
ఎట్లా బడితే అట్లా నడవదు ప్రజాస్వామ్యం
ఎందరి చేతులలోనో దురుపయోగం! జరిగేను

# 4. పైన విహగం, కింద మనిషి

ఈ దారి ఆ పథంలో ఊరు ఆ నగరం
ఈ వాగు ఆ ఝరిణి ఈ కొండ ఆ జలధి
దాటి తేనే గమ్యం చేరేది ఎవరయినా
ఏదో ఒకటి అడ్డంగా! అడుగులు నిలిపేను

మానవ యత్నంలో ఏ నావో, ఏ విమానమో
సృష్టిలో మనిషి స్థాయి స్థానం ప్రకటితమయ్యేను

ఒకరి ఆలోచన వివేచన ఎత్తులు వ్యూహాలు
మరొకరి ప్రమేయంతో విషమం రాజకీయమవుతుంది
ఈనాడు జరుగుతూన్న స్థితి! ఇదే, ఏ రోజూ కథలో
ఎన్ని నిరోధాలు విరోధాలు తగిలినా, ప్రగతికే సిగ్నల్

జలధిలో అలల వలె మనిషి అడుగులు ముందుకే
ఒక్క అడుగు కూడ వెనక్కి పడదు ఆగదు
క్రాస్ రోడ్ జంక్షన్‌లో చిక్కుకున్న వాహనం
ఈ జీవన గమనానికి దారులెన్నో దిశలలో
సిగ్నల్ మారే వరకూ నిరీక్షణం తప్పదు

తరాలు గడచినా యుగాలు తరలినా
జంక్షన్‌లో దిశావలయంలో దారులు అనంతం
సింహాసనాలు మారినా జీవత మదే
మూలాధారం నుండి విశాల గగన పుష్పం వరకు
ఆలోచనకు మితం లేదు, అనుభవానికి హద్దులు లేవు
పాత గాయాలకు కట్లుకట్టి ప్రదర్శనలో
కొత్త సాధనాలతో జీవన భాగ్యం తలచేరు

మంచో చెడో ఒక పని ప్రభావం
మరొక పనితో ఉన్న దృశ్యం మారేను

సందిగ్ధ స్థితిలో సూచన లెన్నో!
పాటిస్తేనే సుఖకరం జయప్రదం

చెట్టు నీడలో పాదులో నీరుకై సర్పం
చెట్టు కొమ్మపై ఆకుల నుండి చూచే విహగం

# 5. స్వర్ణ భారతం

అర్ధరాత్రి చీకటిలో వెలిగే దీపంలా
కొత్త తేది, స్వాగత ద్వారం నుండి
చూపులు ప్రసరిస్తూ ఉంటే, సాదరంగా
సూర్యబింబం ఊహలో తేలుతూ! కనబడేనా?

ఈ దేశ పౌరుని హృదయంలో స్పందనం
ఆరోజు సువర్ణ రేఖా విభవం, చూపుతూ
యుగాల చరిత్ర పుటలు తిరుగుతూ
బింబమదే! స్వతంత్రభావ జగతికి ప్రతీక

రవి చంద్రులు గగన చరులు, దూరంగా
భూమిపై మనిషికి వశం కాని వారు
మనిషిలో ఉన్న విశేషం నవ మానవతా బింబం
ఏది ఎపుడు క్రమ్మి మసక వేసేదీ తెలియదు

అద్దాలకేసులో రాజ్యాంగం మహా గ్రంథం
రెక్కలు ముడుచుకొని పంజరంలో విహగంలా
బయటికొచ్చి తీసే కార్డులో చిలు క జోస్యం!
చెప్పరాని కోర్కెలను సద్దు మణగ జేసేను

గురి తప్పకుండ మనుజులు దీని నన్వయించు కునేరు
తమ భవితను తెలుసుకునే ఆరాటం అందరిలో
అందరికీ తెలిసినదే అయినా లోలోన వ్యాఖ్యానంతో
హేతువు పనిచేయని మానస గుణ బంధనలో

తన కనుకూలం కాని ఎడారులు లోయలు దాటి
మనిషి ప్రతిభ సాధించిన ప్రయోజనం
నవ మానవ బంధం మానవతా స్పందనం
విజ్ఞాన గుణ శిఖరాలపై సంస్కృతి తేజంతో

స్వస్థానం స్వదేశం స్వతంత్రం స్వేచ్ఛాపథం
ఆధునిక యుగ వాహన చేతనతో రూపాలు

చంద్రునితో సూటిగ మాట్లాడినట్లుగా
సూర్యునితో నేరుగ మాట్లాడగలరా?
ఈ సమయం ఒక హృదయం తప్ప అనుభవంలో
తెల్లవారితే మహా పరివర్తనం స్వతంత్రం స్వర్ణ భారతం

# 6. జేబులో నాణేల వలె

వ్యక్తికి ప్రత్యామ్నాయం లేదు కుదరదు
శిల్పమా? చిత్రమా? మరో మనిషియా? మరొకటీ
ఏ ప్రాణి ఏ వస్తువు దరిదాపుకు రాలేదు
మనిషి మనిషే! అస్తితలో వ్యక్తితలో అనన్యం

వైరం నుండి స్నేహానికి వర్తనం క్లిష్టతరం
మిత్రత నుండి శత్రుతకు మారడం జారడమే
ఎప్పటికప్పుడు పరిచయాల్ని ఆసరాగా
దుర్గమాల్ని దాటేరు, దుర్లభాల్ని పొందేరు

సృష్టిలో ప్రముఖమైన భాగం సముద్రం
తన నుండి జలదాన్ని పైకి వదలుతూంది
గగనంలో సంచారం తత్కాలంలో
అవనిపై మెరపు చూపులతో జలసేచనం

మనిషి బ్రతుకు వీడి, కవిత లేదు కవిలో
తనలో విశేష గుణంతోనే విలువల అంచనా

దోసెడు నీరు, ప్రాణాన్ని కాపాడేను
పిడికెడు అన్నం! ఏ రోజూ అవసర విషయం
బారెడు యశస్సు అందలమెక్కిస్తుంది
గీసిన అగ్గిపుల్ల చీకటిలో వస్తువు తెలిపేను

అడుగులతో స్థలం నివాసోచితంగా ఎప్పటికీ
అన్నీ నావి నీవి ఆపై మనవీ అవసరమైనవి
ఇవి సార్థమయ్యేది, శుభ్రమైన మతితో
తన వెంట తోడుగా ఇపుడు మనిషి కాదు, ఆయుధం

అడవుల నుండి జన పదాలకు మనుషులు
అన్నిటిలో శ్రమ తేజంలో ఎవరి ప్రత్యేకత వారిదిగా

తన నీడన ఎవరైనా తోడుగ స్వాగతం
ఎవరి ప్రమేయం లేకుండా ఏదీ జరగదు

సహనం శాంతం ప్రేమ కరుణ పలు సందర్భాలలో
ఒకటొకటీ సమాజానికి త్యాగ ఫల మందించేను

చేతిలో ఆయుధం మబ్బుల మాటుకు వెళ్లేను
జేబులో నాణేల వలె కవితలో గల గల విలువలు

# 7. మళ్ళీ కనబడని దృశ్యం

ఈ భూమి అందరిదీ సహజ లింగ భేదం లేదు
అవసరాలకు సరిపడ భాగ్యం కోరేను
చరిత్రలో జ్ఞాపకాలు వెలిగే దీఫ శిఖలవలె
సమాజ రూపం సంకుచితం వదలి విశాలత కోరేను
అనుభవాలు చెక్కిన శిల్పాలవలె బ్రతుకులు
మనిషి నుండి మనిషి ! నవ ప్రదర్శన దృశ్యం

సహస్ర దళాలతో పద్మం వలె సమాజ దృశ్యం
ఊపిరిలో పరిమళాల్ని అద్దుతూ పవనం కదలేను

నిశిత తీవ్ర స్వరంతో పరిష్కార రయంతో
మార్పులు మెరుగుగా ఉండాలని బహు యత్నం
సృజన జగంలో ఎప్పటి దప్పుడే విశిష్టం
క్షణ క్షణం కొత్తదనంతో హవణించాలనీ

ఉన్నది దాచిపెట్టి ఉంచేది కాదు
అక్షరాలు అవే పాతవి ఎప్పటివో
భావ పథం వేరు, దార్శనికం కొత్తది
చేర్పులతో మార్పులతో తీర్చి దిద్దేరు

నేరాలకు శిక్షలు శారీరకాలే కాక మానసికాలు
ఇరువైపుల నుండి నిజ జీవన రూపం
క్రూరత పరాకాష్టకు చేరితే
నిర్బంధంలో మ్రగ్గే దుస్థితిలో

కష్టాలకు బాధలకు నలుపు రంగులో
కోపానికి తాపానికి ఎరుపు రంగులో
సుఖానికి భాగ్యాని పచ్చరంగులో
ప్రతి చర్యకు రేఖలు ప్రతీకలుగా ముఖంలో

అచటి నుండి నగరానికి సుఖమూ భాగ్యంకై
స్వేచ్ఛలో వికాసం బహుముఖాలలో విస్తరణం

కదలే కాల పటంపై కనబడే దృశ్యం
మళ్ళీ మళ్ళీ చూచేమా? పునరావృతమయ్యేనా?

# 8. చీకటి అంచులలో

'నిజం' గురించి తెలియని దెవరికి?
అందరికీ తెలుసు, ఎంతో కొంత చిన్నగా పెద్దగా
కొందరు రంగుటద్దాలో నుండి చూచేరు
అదే నిజమనుకునేరు కొందరు భ్రాంతిలో

ప్రశ్న వెనకనే జవాబు తెర వెనక సిద్ధంగా
అన్నిటికీ మూలం మానవ ధర్మం మనిషిలో
బ్రతుకులో పరీక్షలకు గురి అయిన వెన్నో?
దార్శినికా లొకటొకటీ! వ్యక్తి నుండి సమాజానికీ

శబ్దం మనసును స్పృశిస్తుంది
అర్థం వెలుతురు విప్పుతుంది
రెండూ కలిస్తేనే భావ ప్రపంచంతో
కవిత! వివిధ ప్రయోజనాలతో

మంచి కవిత రావాలి
మంచి బ్రతుకు పొందాలి
మంచి రోజు చూడాలి
మంచి మనిషి ఎదగాలి

అందరిలో కోరిక, మంచులా చల్లగానో
గుణం మారుతూనే నిప్పులా వెచ్చగానో
చివురులానో! మల్లె మొగ్గ గానో
"చివరకు ఉన్నవాటి నుండి ఏరుకోవడమే

ఇది ప్రదర్శనలో కనిపించవచ్చు
అదే ప్రకటనలో తల ఎత్త వచ్చు
వివేచనతో సరి అయింది ఎన్నుకోబడేను
ఏదైనా ఏమైనా మంచి మనిషికై నిరీక్షణం

భూమిపై అనల కణాలు నృత్యం చేసేను
నింగిలో మబ్బు తునకలు హర్షం కురిసేను
ఎప్పటికీ ఏదో పనిలో మనుషులు మార్పులతో
మానవ విజయానికి కారణమైన ప్రేరణతో

ఉదయం రవి కిరణంతో జగత్తు భూషితమయ్యేను
సాయం అస్తమయంతో చీకటి అంచులు తెలిసేను

# 9. వెలుగు చూసే సందర్భం

సృజనలో ఏదీ దాచబడేది లేదు
రహస్య మసలు లేదు. అంతా ప్రకటనమే

నేరం శిక్ష ఒక దాని వెనుక ఒకటి అల్లుకొని
స్వార్థంలో అవసర సందర్భంలో బయటపడేను

ప్రవాహంలో జలాల్ని దోసిలిలో తీసుకొని
గుండెకు హత్తుకొని విద్యుదనుభవం పొందేరా?
వెలుగులతో జీవితాన్ని పరిశుభ్రం చేసేనా?
తరగలతో క్షాళితమై స్వచ్ఛత చేకూరేనా?

కవుల మనో వేదికపై క్రీడా విలోలంగా
మంచినీ చెడ్డనీ వేరు చేసే, వివేచనంలో
స్పందనలో విశేష స్థాయి భేదాలతో
ఆంతరమైన వెన్నో! బయట పడేవికావు

కొత్త కవిత రావాలి కొత్త బ్రతుకు పొందాలి సాగాలి
అలజడి లేని ఆందోళన జరగని ఉద్యమాలు లేవు

ప్రజాస్వామ్య దార్శనికంతో ప్రవహించే కవిత
ఎప్పటికపుడు సరిచేసుకొనే మార్చుకొనే వీలుతో

కవి మేధ విశ్వమయ మయిన సమైక్య వేదిక
కవి హృదయం రసధునితో మనోమయం మైంది
నీరు లేని చెరువు కాదు కవి హృదయం
ఎండలలో పరచిన ఎడారి ఖండం కాదు

మబ్బు ఎరగని గగనం కాదు
కుసుమ శోభలేని వనం కాదు
సమాజ బంధుత తెలిసిన మనస్వి, యశస్వి
మనిషికీ మనిషికీ మధ్య ఉన్న ఎడం
కలహానికి వైరానికి స్థానం కారాదు

నేడు సాధ్యం కానిది చిర యత్నంతో
రేపు సాధ్యంగా పరిణమించవచ్చు
కలత పెట్టే దుర్మార్గం దగ్ధమై మదిలో
మేలు చూపే సన్మార్గం వెలుగు చూపవచ్చు

# 10. వ్యక్తిలో రేఖలతో రూపం

మొన్న సాధ్యం కాదనుకున్నది
నిన్న ఎంతో దగ్గర అయింది
నేడు సాధ్యం అయ్యేనని మనిషిలో
తన వశమవుతుందనే ఆశతో

నిర్ణయంలో అనిశ్చయం తూగాడుతుంది
నిరీక్షణంలో కాలం సరిస్తుంది నిశ్శబ్దంగా
బ్రతుకున కిరువైపుల జన సందోహాలు
మధ్యలో మనుషులు వ్యక్తిత్వ నిర్మాణ శ్రమలో

జీవన సంచయ కృషిలో ఒకటి
అనుభవ ప్రసార మతితో ఒకటి
రెండిటి మేళన మొక సుందర చిత్రం
నిజ సంస్కృతి తేజంతో వ్యక్తిని చూపేను

గడియారం ముళ్ళను తిప్పితే
కావలసిన పని జరిగేనా?
రోజు వెనక రోజు రాక తప్పదు
బ్రతుకులో విజయానికి సోపానాలు ఎదురుగా

చేయవలసిన వన్నీ ముందుగ ఆలోచనలో
ఎవరి ప్రమేయం లేకుండానే సాగేను
రోజుతో ఏ రోజుకు పోలిక లేదు
దేని స్థితిలో ప్రత్యేకత దానిదే
దేని ప్రయోజన రూపం దానిదే
లాభం లేని దానిలో ఎవరు దూకుతారు?
అవని వస్తు చయంతో బ్రతుకులో వాటి
ఉపయోగంతో, ఉనికిని కాపాడుకునేనా?
కోపం తాపం సహజాలని మౌలికాలని
నిరంతరం వాటిని చిమ్ముతూ పోయేరా?
కవి దృష్టిలో అన్నిటికీ మహదవకాశం
వ్యక్తిలో మనస్తత్వ రేఖలతో మరొకరు

## 11. వెలుతురులా

వెలుతురు స్పర్శతో కలిగే హ్లాద మెవరు కోల్పోయేరు ?
హరిణం సింహం ఎదురెదురుగ బోనులలో
స్నేహ సుందర వాతావరణంలో జీవన ప్రకాశం
వెలుతురుతో పాటు మెలకువతో మతి చలనం ఆనందం

చీకటిలో వేదనయో; నిద్రాగత రూపమో
చీకటి పలకపై అక్షరాల వలె చుక్కలు
కనిపించని స్థితి కన్నా, ఎవరికయినా
వెలుతురు బిందువునే ఇష్టపడేరు

దారి తప్పే మాయ మయ్యే స్థితి లేక పోలేదు
అపుడపుడూ నల్లరాయి శిల్పాలుగ కనబడేను
అనుభవాలు జ్ఞాపకాల లగేజితో నడచేరు
ఏది ఎపుడు బయట పడేదీ తెలియదు
మనసులో దాగి నిజం! గుప్తంగా నిలిచేను
కట్టు కథలతో పవన వాహనంపై మనో రూపం

ఈ మధ్య గాయాలతో వజ్రాల హారంలా
విజయానికి దగ్గరగా బ్రతుకులు గడచేను
ఆటంకాలను దాటే ధైర్య సాహసాలు
ఏ కొందరి సొత్తు కాదు; ఇవి అందరిలో

చివరకు మిగిలేది, స్నేహ సుందరమైన విషయం
మర్యాదల సమ సమాజం! సమష్టి శక్తితో ఐక్యం

రవిచంద్రులు చుక్కలు అపుడపుడూ మేఘం
జీవన పథంలో మానసాన్ని ఎంతగనో తీర్చిదిద్దేను

వ్యక్తి మనసులో దాగిన 'నిజం'
కట్టు కథలో పవమాన వాహనంపై

రాత్రి దీపం వెలుతురులా ప్రతిభ
ఎన్ని పనులో సమన్వయ శోభతో
ఉన్న చేతనకు దీప్తిని ఇచ్చేను కాలం
పునరాలోచన పశ్చాత్తాపం మనిషిని కాపాడేను

# 12. నిలబడ గలిగిన మనిషి

అక్షర పంజరం నుండి విడుదలయిన పావురం
సహృదయ తరు శాఖ పైకి చేరుతుంది
తనకు తోడు కోసం చూపులు ప్రసరిస్తుంది
ఉత్ ప్లవనంలో నైపుణి తెలియాలని, నేర్వాలని

ఏది ఇష్టమయినా కాకపోయినా
చీకటి డ్రెస్‌లో రాత్రితో బంధం తప్పనిదీ
ఇది మనిషికి రోజూ అవసరం, విరామంతో
మూసిన కనులతో నిశి పద్మాలయ రూపం

ఎంత తెలిసినా, తెలియనట్లు
ఉండే సందర్భాలెన్నో; గుప్తంగా

ఇంటి ముందు మట్టి కెంత ఉబలాటమో
తన గుండెపై మొలిచిన మొక్కను చూడాలని
మనుషుల కెంత ఉల్లాసమో పూలను చూడాలని
సృజనలో కవి హృదయంతో ప్రకృతి సంబంధం

సహనం శాంతి ప్రేమ కరుణ త్యాగం
మనిషి మనో నిలయానికి తెరచిన తలుపులు
సుందరమైన పూల తోటయై నిలవాలని చుట్టూ
ఎంత తెలిసినా తెలియని దెంతో మిగిలి బ్రతుకులో

కాలంతో రుతువుల ప్రభావ మెట్లా ఉన్నా
పుట్టుకతో పయనం ఆగదు మారదు
విరామాలు ఉండవచ్చు వికాస చరిత్రలో
గమ్యాన్ని బట్టి దిశ దిశలో దారులెన్నో

పచ్చగ ఉండవచ్చు గడ్డి పరచినట్లు
వెచ్చగ ఉండవచ్చు ఎండ సోకినట్లు

అన్నిటినీ మలచుకుంటూ తన కనుగుణంగా
అన్నిటికీ తగిన చర్యలతో జన జీవనం
ఎండకు వానకు చలికి తట్టు కొనే శరీరాలు
జీవితంలో వచ్చే బాధలకు నిలబడగలిగేను

# 13. హద్దులు దాటిన విపరీతాలు

పయనంలో సమస్యలెన్నో! దిశలలో దారులన్ని
వికాస విస్తరణ లక్ష్యంతో జంక్షనులన్నీ ఒకే విధం
ప్రజల అవసరాలపై చూపు, సౌకర్యాలపై శ్రద్ధ
జడతకు చేతన రూపం వచ్చేను, మనిషికి మానస తేజం వెలిగేను

సామాన్యులు సుఖదంగా సాగించే అవకాశంతో
పలు రంగుల కలయికతో మనిషి మనో రూపం
వస్తూ పోయే ప్రయాణికుల సంక్లిష్టమైన దృశ్యం
రుతువులతో పరిసర దృశ్యాలు మారడం సహజం

ఏ పని అయినా చిన్నది పెద్దది
సమాన స్థాయిలో ఏ భేదం లేకుండా
కోణాలన్నిటిలో ఒక రౌకరు వెలసి
గోష్ఠిలో పూర్ణత చేకూరేను విధిలో

ప్రతి వస్తువు సమాజానికి ఉపయోగపడేను
జీవన చక్ర భ్రమణాలతో మనిషి ఆలోచన
అధిపతి అయ్యే రాజయోగం కోరేను
నవ సమాజ నిర్మాణానికి యత్నంలో

సమస్య లెన్ని ఎదురయినా విమర్శలెన్ని పైబడినా
మనిషిలో వివేక ప్రకాశంతోనే “నిజం” బయటపడేను
మనిషి జీవితంలో ప్రతి రుతువుకు మన్నన
మరవని తన బాధ్యతతో బహు జాగరూకతతో

వ్యక్తి కేంద్రం నుండి సమాజ విపులతవరకు
నవ జీవన సంకల్పం ఆచరణంతో
దార్శనికతకు మేలును చేకూర్చేను
పయనంలో జీవన గంధాన్ని అందరికీ పంచేను

ప్రతి వస్తువుకూ పరిమితి తప్పదు ఉపయోగంలో
ప్రతి మనిషికినీ హద్దులు తప్పవు ఆచరణంలో
సమాజంలో ఎవరి ప్రాముఖ్యం వారిదే ఎప్పటికీ
ఇప్పుడైతే ఎక్కడికక్కడ హద్దులు దాటిన విపరీతాలు

# 14. చీకటిలో చోటు

మేఘంతో మానవ ఘన స్నేహం ఎప్పటిదో?
స్పందన గుణ మున్నంత వరకు ఉండేది

వర్షా తంత్రుల్ని మీటుతుంది పవనం
వినదలచిన వారికి వినిపిస్తుంది రాగం

ఉన్న చోటు నుండి ఏదో ఒక దిశలో
దహనం విధ్వంసం హింసలో జ్వాలా సంచారం
జనుల క్షేమ వార్తలలో ఆయుధం అమూల్యం
బాధలనూ వేదననూ శమింపచేసే సహాయవర్తనం

సమాజ చక్రంలో అరలపై భ్రమణం
మంచి చెడు కలిసిన ప్రకృతి వికృతి దృశ్యాలు
పిడుగు వార్త పడేది ఎవరిపైనో తెలియదు
ఇది వ్యక్తి పరిధి దాటి, ప్రజల విషయ మవుతుంది

ఆలోచనా దిశలు అంధకారంలో మునిగీ
పొగలతో సెగలతో బీభత్స వాతావరణం
దీనికి బాధ్యులెవరంటే పాలనా యంత్రాంగం
ప్రజాస్వామ్య భావన క్షతిలో మానవ రూపం

ఇది ఆహారం ఆరోగ్యం విద్య వర్తకం గురించి కాదు
అధికారం నుండి అహంకార విస్ఫోటనం ! తోనే
చిన్నపాటి రాజకీయ రణ మారణోత్సవాలు
కొత్త కాదు అలవాటయి, మనిషిని సాగకుండ చేసేను

హద్దులు మీరిన మాటలు, గీతలు చెదరిన నడతలు
సుగమం సుఖదం ఎరగని సాగని జీవితాలు
మానసికమైన నిద్రకు సమయ పాలనం ఎక్కడిది?
విసరిన రాళ్లు సమయానికి ఆయుధాలు అవే!

'యుక్రేన్' తాత్కాలికంగా చల్లబడిన దనుకుంటే
ఫ్రాన్స్ రష్యాలలో హద్దులు మీరిన ఆందోళనలకు "నాంది"

ఇవి గాయాలతో అలంకరింపబడిన శరీరాలు
బొమ్మలుగా ప్రదర్శనలో భాగమై పోయేను
చీకటిలో స్ఫుటతకు రూపానికి చోటు లేదు
ఎక్కడబడితే అక్కడ ఈ కలహ దృశ్యాలెపుడైనా

# 15. నైతిక విజయంతో

శ్రమ జీవన బృందాలు దూర దూర స్థలాల నుండి
తీరు తీరు కార్య సన్నాహ సంరంభాలతో నగరం
ఏరోజూ దృశ్యాలెన్నో ఆహారంకై పాట్లెన్నో!
కాలం గడుస్తుంది ఏ స్థితిలో నన్న ప్రశ్న ఎప్పటిదో?

ప్రయాణ సమయంలో ఒకరి కొకరు అందరూ
అండగా ఉండేరు, మిత్రులవలె బంధువుల వలె ఎందరో
జంక్షన్‌లో వస్తూ పోయే ప్రయాణికుల కోలాహలం
కవి హృదయం వసుధైక కుటుంబ స్ఫూర్తి కళతో

గమ్యంలో మార్పులతో మలుపులు తిరిగేను పయనం
ఇది కేంద్ర స్థాన మయ్యేను సుఖకర యానంలో
పరిచయ మున్నా లేకపోయినా! మాటలు సాగేను
ఈ స్థితిలో చిన్న తప్పిదంతో ప్రమాదం ఘటిల్లేను

చిన్న పొరపాటు కష్టాలకు కారణమై
ప్రాణాలు హరించేను, మృత్యువును విసరేను
వందల క్షతగాత్రులు గత ప్రాణులు
తుపాను ముద్రలు పొందిన బీభత్స దృశ్యాలు

సంక్షోభం నుండి బయట పడడం సామాన్యం కాదు
అర్థరాత్రి వేళ! మృత్యు క్రీడా దృశ్యం! హాహాకారాలు ! అరపులు
మనిషికి ప్రకృతి మృత్యు కారణమయ్యేను
మనిషికి మనిషే శాంతి స్థాపకుడయ్యేను

ఎన్ని తప్పులు చేసినా, ఎన్ని అనుమానాలున్నా
మనిషి నుండే అండదండలు! ఉపకారం జరిగేది
ప్రేమ కరుణ శాంతి మైత్రితో ముందుకు వచ్చేను
విరోధాలు విభేదాలు ప్రక్కకు పెట్టి సత్ప్రవర్తనంతో

చెట్టుపై చిట్ట చివరి ఫలం చేతి కందేది కాదు
దీనికి భౌతిక బలంతో యుక్తితో ప్రయత్నమవసరం
జీవితాన్ని సంతృప్తిగ గడపే కోరిక అందరిలో
సాధ్యాసాధ్యాలు నైతిక గుణ గణ విజయంతోనే

# 16. ఆశకు ఆకృతి

ఆకలి వేస్తే మనిషి! భరింపరాని భౌతిక దుస్థితిలో
ఎదురుగ ఉన్న పచ్చని చెట్ల ఆకులు నమలేనా?

దప్పిక వేస్తే మనిషి భరించలేని ప్రాణహాని జరిగేనా?
నిరాశ కోపం ద్వేషంలో వ్యతిరేకత లెగసిపడేనా?

పైన కదలే మబ్బుల్ని మ్రింగాలనుకునేనా?
చేయి చాస్తే దుమ్ము తప్ప ఏముంది? కనబడదానికి
నాల్కపై మంచు బిందువు! ప్రాణం రక్షించేనా?
మార్పులో మనో రూపం! ఆదుకొని కాపాడేనా?
రుచికరమైన కల్పనలు ఈ సమయం పనికి రానివి
కల్పనా రమణీయాలు దాహం ఆకలి తీర్చేనా?

ఊరు బయట కాలం పరచిన బూదిపొరలు
నిశ్శబ్దంగా నిర్మోహమోటంగా ముఖాల్ని కప్పేను
ముసుగు వేయవచ్చు, సెగలు విసరవచ్చు
పై నుండి జలబిందువుకై ఎదురు చూస్తూ చెట్లు

ఈ జగత్తులో జీవన పరిణామ దశలు
దేని పాత్ర దానిదే! అవసరాలలో బ్రతుకులో
అనుభవ వాస్తవాలు వ్యక్తిత్వం నిర్మించేను
పోత పోసిన స్థితిలో ఏదీ ఉండదు. ఉన్నా నిలవ్వు

పిడుగు పడుతుంది భయద శబ్దంతో
మెరపు తీగె చీకటిలోని దృశ్యం చూపేను
వెలుగులో వస్తువు పక్కనే నీడ ! తోడుగా
ఉపదేశం సందేశం ఉపశమనం అందరిలో

లలాటాన్ని నిప్పు కణం ఎగిరి వచ్చి తాకేను
ముఖాలలో బూది పొరల్ని ! చిత్రమయం చేసేను

గాలి వీచి బూది పొరలు లేచి అనల కణం చూపేను
ఒక ప్రక్కన భయం వెనక నుండి ఆశా బంధం
నింగిలో మేఘం నుండి పిడుగులతో వర్షం
జగతిలో పరిణామ గుణంతో సృజన దృశ్యం

మనిషి పురాబంధువు ప్రత్యక్షం ఆశకు ఆకృతి అయి
జీవిత మిపుడు సార్థకమై మనిషిలో సంతోషం మిగిలేను

# 17. భవితకై

ఉదయాశయ కిరణ స్పర్శ సుఖంతో
భూమి తలంపై సర్వం ఆశా మయం, రుచికరం

అంతా ఒక చూపుతో బట్ట బయలు అనుభవం
కనబడేది చెప్పేది వినేది మనిషి నుండి మనిషిలో
అన్నిటికీ దగ్గరగా ఉండాలనుకుంటే
ఎన్నిటికో దూరం కావలసి వస్తుంది

ఆగాధ జలరాశిలా జీవన సమస్యల ప్రవాహాలు
ఈత రాని మనిషికి యాన సాధన మవసరం
పక్షి రెక్కలపై కోరిక, తీర్చేను, లోహ విహగం
సహాయ కరమయ్యే పడవ! మరో విశేషంగా

మనసులో అణగి ఉన్న కోరిక లొకటొకటీ
బయట పడేను ఉత్సాహం ఉద్వేగం పెంచేను

చల్లని గాలులలో అనల రాగం వినాలనీ
వెచ్చని వాతావరణంలో శీత పవనం తాకాలనీ
గమ్యం చేరే ఉద్దేశం! అడుగడుగున సంశయంలో

వెలుతురులో చీకటిలో అనుభవ ప్రభావాలు వేరు
తన కవసరమైనవి కానివి కలిసిన విషయాలతో
వెన్నెలలో తరగని హ్లాదకర దృశ్యాలొకటొకటీ
వివిధ పాత్రలలో వాస్తవ తలంపై పరిచయంలేని రూపాలు

నాలుగు వైపుల రక్షణ కవచంలా కోట గోడ
ఎత్తులో ఐదవ వైపు శూన్యమనిపించే అవకాశం
ప్రమాదంలో తప్పుకునేందుకు ఇపుడైతే వీలుగా
చిత్ర విచిత్రమైన ఊహలతో ఆకాశల కనిపిస్తుంది

కదలి పోయే కాలం గురించి చింతలేదు
గడచి పోయే బ్రతుకును గురించి శ్రద్ధ ముఖ్యం
సాగే నడత గురించి అనుమానం అందరిలో
వచ్చే భవిత గురించి ఊహలో ఆశా బింబం

# 18. ఏదో తపన

ఎవరి అభిమతం వారిది సంకుచిత మనిపించవచ్చు
విజయ గతికి దశదశలో జన స్పందన మవసరం

దేశ ప్రజల అంగీకారం రాజ్యాని కవసరం
జన హితకర రూపానికే అగ్ర తాంబూలం

అనలానికి పూల కిరీటం తొడగాలని ఒకరు
శిశిర ముఖంలో వసంత శోభ చూడాలని ఒకరు
సమాజ స్థాయిలో కార్యక్రమాలు నాయకుల బాధ్యత
కవితలో సమతను నవతను జోడించడం ఒక శిల్పం

స్వేచ్ఛలో తిరుగులేని ఆయుధం తన గౌరవాన్ని
విపదలో నిలిచిన జనం నుండి పొందుతుంది
ఎవరి దార్శనికం వారికి బహు ప్రీతికరం
ఈ వేదిక ఎందరి భావ ప్రకటనలకో అవకాశం!

భవితను గురించి ఆలోచన వర్తమానంలో
నవతను గురించి చింతన క్షణ క్షణం
జరిగిన మంచి పనికి గుర్తుగా చరిత్రలో
సంస్కృతి హారంలో నవ రత్నాలయి వెలసేను

సమరం ఎరగని సామాన్యుని మస్తకంపై
పిడుగు పాటు శబ్దం, అడవిలో ప్రేలుడులా
తెలియని విషయంతో సమాచారంలో భేదాలు
ప్రేలుడు గురించి భిన్న భిన్న వాదాలు ఇష్టాలు!

జలధి ఎంత మహనీయమైన దయినా
దాహం తీరే అవకాశం లేని స్థితియే
చెలమ ఎంత చిన్నదయినా అభయ ముద్రతో
కనిపిస్తుంది, అసువులు నిలుపుతుంది ప్రేమగా

జీవన గతిలో కష్టాలు ! గొప్ప పనుల నుండి
చిన్న వాటి ఉపకృతులు చెప్పరాని ఆమేయమై

ఎవరికి వారు సమగ్రతను కోల్పోయినా
చిలక కొయ్యకు వ్రేలాడేరు ప్రత్యేకతలతో
అల్లిన ఉత్సాహం పొందిన ఉద్వేగంతో
ఏదో చేయాలనే తపన ! తన స్వంత సొత్తులా

# 19. జీవిత మొక వాహనం

విత్తు నుండి భూమిపై తల ఎత్తిన మొలక
శాఖోప శాఖలుగా తరువై వ్యక్తిత్వంతో
మనిషిని తలపిస్తుంది, మాటలాడ జేస్తుంది
కొమ్మలతో దశ దిశలను స్పృశించాలనీ

లో నుండి ఉద్రేకం ఉత్తేజం రెండు రెక్కలపై
జీవన రాగంతో మనసు వాస్తవ పథంలో
కలలు నిజం కావని అందరికీ తెలిసిన వాస్తవం
వ్యక్తి ప్రమేయం లేకుండా చోటు చేసుకునేను

ఆలోచన వర్తనలో వ్యక్తిత్వం ప్రతిఫలించేను
దరిద్రంతో ఖేదం, భాగ్యంతో మోదం
బరువులు మారేను, విలువలు తరిగేను
కాలాంతరాన ఏదో జరిగేనని ఆశ! భవితపై

కోపం క్రోధం రౌద్రం వీరం చీకటి వశమయ్యేను
మనిషిలో అస్తమయం మానసికంగా క్రుంగజేసేను

తన పరిసరాలలో పెరిగే చెట్టుతో ఎదిగే మనిషి
జీవశక్తిలో సహనం ప్రేమ శాంతి కరుణలను కోరేను

అధికార మెంత ఉన్నా, భాగ్యాలెన్ని ఉన్నా
పచ్చ గడ్డిలో హాయిగా సర్పం నిద్రిస్తూ
ఇది మనిషి కంట బడితే ప్రాణార్పణం
భయం ఆవహించి, ప్రాణిని హతమార్చేరు

రాత్రివేళ చంద్రబింబం నుండి వెన్నెల
ఊరట నిచ్చేను, శాంత భావ స్థితి ఏర్పడేను
తనలో నిశిత వివేకం! భయ ముక్తం చేసేను
యధాస్థితికి చేరుకునేందు కాస్త సమయం పట్టవచ్చు

నేను నీవు, మనం సమాజంతో అందరూ
దేని కది ప్రత్యేక స్థాన బలంలో జన శక్తితో

అపుడపుడు ట్రాఫిక్ జామ్‌లో చిక్కుకున్న
వాహనంలా జీవితం, సహనానికి గీటురాయి

# 20. పూవు లాంటి ఉపదేశం

వస్తువు లేవయినా ఎన్నైనా భూమి సహిస్తుంది
ఎందరితో అనుభవమయినా మనసు, పుష్పక మవుతుంది
గగనంలో జలద పంక్తుల వలె కదలే ఆలోచనలు
మౌనంలో విరిసిన హర్షం పద పదాన వెలసేను

ప్రకృతి పులకరించి స్వాగతమిస్తుంది
వేల వేల పచ్చని ఆకులతో కొమ్మల చేతులు
చాచి నాల్గు దిశలను హత్తుకోవాలనీ
స్నేహ రుచిర వాతావరణం! నిర్మించాలని

ప్రాణం రేకులతో పద్మంలా స్వచ్ఛంగా
ధూమం ధూళి ఎరగని స్థితిలో బ్రతకాలని
ముఖాన ఉదయ రశ్మితో నవ తేజంతో
మనసున ప్రవహించే రసధుని ఆర్ద్రతతో

అణువణువు పరవశ భావనతో నింపుతూ
సృజనోన్మీలనంలో గుణ విభవంతో
చినుకులకు విప్పారిన పద్మంలా కవిత
గ్రీష్మంలో గొడుగులా మేఘం బహుమానం

మిత్రత శత్రుత త్రాసుకు పళ్ళేల వలె
తూకంలో విలువలతో జీవన రూపం

ఎంతటి చలి అయినా మనుషులలో
వేడి వేడి ఊహలతో చలి తగ్గేను
దీనికై తన పడకకు నిప్పంటించే దెవరు?
వెనుక నుండి పనిచేసే ఉప చేతన పనియే!

హృదిలో జ్వాలా రూపం పరిగుప్తంగా
జీవన గమనంలో శ్రేయోరూపం తీర్చేను
ప్రాణం పూవుగ తలచే మదిలో
అనుభూతికి ప్రాధాన్యం, మానస విభవం

ఎంతటి ఎండలలోనూ కాపాడే ఓజోన్‌లా
దుస్థితిలో అవనిపై నిలబెడుతుంది తాత్వికం
చిన్న మెత్తు ప్రబోధం! విశ్వమయత కూర్చేను
పూవు లాంటి ఉపదేశం! జీవన సుందరతను చూపేను

# 21. ఒక మేఘం తప్ప

పునరాగమనంపై నమ్మకంతో కొందరు
ఆశలలో చిక్కుకొనీ నిజమను కొనే భ్రమతో
అనిశ్చయ స్థితిలో ఊహల ఊయలపై ఊగేరు
ఎవరి నిర్ణయం వారిది! ప్రకటిత మొనరించేరు

ప్రజాస్వామ్య దార్శనిక ప్రయాణంలో ఎవరెవరో
సంధించే బాణాల నెదుర్కొనే కవచంతో సిద్ధంగా
వ్యతిరేకత నెదుర్కొనే ఉపాయాలతో నిరంతరం
వెను వెనుకనే! వచ్చే జవాబులు, రాసులు రాసులుగా

తరం నుండి తరానికి యశో సోపానాలపై
ఎంత దూరం వెళ్ళ గలిగితే అంతవరకు
సుగమంగా సుఖదంగా జరగడమే కావలసింది
కోరిక లెన్నో ఈ పరిధిలోనివే, ఏ మనిషికైనా

అశ్రువులో జ్వాల నెవరు ఆపగలరు?
అనునయ ధారలతో ఒక మేఘం తప్ప
ఎక్కడయినా ఎప్పుడైనా నమ్మకాన్ని వమ్ము చేయదు
ఎవరి కైనా ఏమయినా దీవెన లందించేను

ధూళి క్రమ్మిన అద్దంలో బింబించే
ముఖం మసక మసకగా, ఆకారం
రంగస్థలంపై వేషాల్లో పాత్రల్ని తలపించేను

ఆయువు అలలపై తేలుతూ సాగే మనుషులు
ఎవరికి కావాలసిన నిజాన్ని పదవలా గ్రహించేరు,
పయనం సాగించేరు నిశ్చయంగా నిర్భయంగా

ఇందులో నేతలు దేశికులు సామాన్యులు విశిష్టులు
పైనుండి దేశ దేశాలలో జలసేచనతో నీలమేఘం

వ్యక్తి ముఖం రంగులద్దబడి వివిధ పాత్రలలో
మనిషిలో ఎందరు మనుషుల ప్రభావాలో ! విశ్లేషణలో

రాత్రి చీకటి పై నిందలు విసరే రొకరొకరు
పగలు వెలుతురుపై నేరం మోపే రొకరొకరు

ఇవి బ్రతుకులో అలంకార విచిత్రాలై
కవితలో నిలిచేను సృజన విభవ కళతో

# 22. మనిషిని నిలిపేవి

నాటితే మొలకెత్తేది కాదు ఏ ఆయుధం
కంటికి కనబడితే మనిషిలో ఉత్తేజం నింపేను
మదిలో చుట్టలు చుట్టుకున్న విజయ వాంఛపై
ఆశను నడిపించేను రణ నీతిని జ్ఞప్తికి తెచ్చేను

ప్రస్తుత విషయానికి వస్తే ఈ సమాజంలో
చెదరిన ప్రజాస్వామ్యం సుస్థితి పొందాలనీ
ఇది నిజరూపాన్ని ఇంకా పొందవలసి ఉందనీ
మౌన బంధం వీడి జనత, క్రియాశీలత చూపాలనీ

జీవ వంతమయిన ప్రజాస్వామ్య దార్శనిక ప్రభావం
అనుభవంలో సమన్యాయం సమభావన పొందాలనీ
వ్యక్తిలో సమాజ మహిత స్వరం మార్మోగాలనీ
ఎటు చూచినా క్రింది నుండి పైకి ఆచరణం చూడాలనీ

ప్రవాహం నిలిచి గడ్డ కట్టిన హిమ శిలలను
శిల్పాలుగ మార్చే యోచనలో కొందరు నేతలు
విగ్రహాలుగ తీర్చాలని మరి కొందరు శిష్టులు
రంగులేని వస్తువు లేదు, పనికి రాని రూపం లేదు

ఎన్ని హంగులతోనో ఆకర్షణ తప్పకపోయినా
మానవతా స్పందనతోనే రుచిరమైన బంధుత
వినాశనం విధ్వంసం రెక్కలపై ఆయుధం
చరిత్రలో వహించిన పాత్ర అసాధారణం

ఆశలు పెంచుతుంది, మనిషిని తిప్పుతుంది
రణంలో మృత్యువు, విజయ కిరీటం ధరించేను
దగ్గరికి చేరరాని ఎగసే అగ్ని శిఖలతో
ఎందరినో భయభ్రాంతం చేసేను హఠాత్తుగా

శరీరానికి ఆహారం, బ్రతుకునకు ఆయువు
ఎప్పటికీ మనిషిని కాపాడే యోచనలో ఆయుధం
మృత్యువు ఆయుధం రెండూ భయ రూపాలు
మనిషిని ముందుకు సాగనీయనివై బ్రతుకును నిలిపేవీ

# 23. వర్తమాన నిర్మాణంలో

వర్తమాన నిర్మాణానికి సరిపడే ఆదర్శంగా
సారభూతమైన జీవన రూపానికి శ్రేయో చిహ్నంగా
ప్రజాస్వామ్యం! ఎప్పటి కప్పుడు నవ్యమైన లక్ష్యంతో
సమాజ శిశిర రూపానికి వసంత రేఖలు తీర్చేను

బాహ్య దశలో సంకుచితం చొరబడే అవకాశం
మెండుగా! పరంపరా ప్రభావంతో గతమయ్యేను
అంతర్దశలో రాలే నిప్పులతో మొగ్గలతో
సమానంగా కనిపించేను విశిష్టమైన రూపం

కఠోర వాస్తవాల్ని ఎదుర్కోవలసి వస్తుంది
దరిద్రం ఏ పనికయినా జార జేస్తుంది
మనిషి కళ్ళ నుండి బాష్ప కణం
సమాజాన్ని విచలితం చేసేను అగ్నియై

తిరోగమనం ఎరగని మనిషి చోటు నుండి
మరో చోటుకు పయనం నిరాశ క్రమ్ముకొనీ
ఎవరి కెవరు రుణపడే ప్రసక్తి లేదు ఇందులో
ఎవరి పీఠం పై వారు భద్రంగా ఆయుధ బలంతో

ఏ దిశను ఎన్నుకున్నా ఏ దారిని వరించినా
పూర్తి సమాధానం దొరకని జవాబులతో గడవడమే
సుఖమూ భాగ్యం అధికారం ఆనందం కోరేవారు
ఎవరి క్షేత్రంలో వారు ఇష్టపడే నిరంతర శ్రమశీలురు

భూమి నుండి మొలక నింగి వైపు చూచేను
జన్మ లోన శిశువు అమ్మ వైపు చూచేను
గత మెప్పటికీ చరిత్రకు చిర బంధువు
వెనక నుండి ప్రేరణతో ముందుకు నడిపేను

భూమిపై అగ్ని చెలరేగి నపుడల్లా
మేఘ రూపం శాంతిని ప్రసాదించాలనీ
మనిషిలో దేనికయిన సిద్ధపడే స్థితిలో ఇపుడు
ఆయుధాల పాత్ర, అడవి నుండి నగరానికి

అక్షర సహయోగంతో ఎన్నిటికో నిలయమై
ఆశ్రయమై కవిత ! ప్రతి ఒకరికి తనదే అనిపిస్తుంది

# 24. అమరంగా నిలిచే

గగవాన నీల మేఘం తల ఎత్తుకొని ఠీవిగా
జగత్తుకు కావలసిన జీవన దానం ! ఉపాయనమే
స్మృతిలో చిత్రాలు నింపి నిష్క్రమిస్తుంది! సత్వరం
రోజులు లెక్క పెడుతూ మనిషి తన పనులలో నిరతం

పోయేకొద్దీ వేగమందుకునే నదుల వలె బ్రతుకులు
చేసే పనికి ఉన్న కాలం సరిపోదని తలచేరు
భాగ్యం విభవంతో పాటుగ అధికారం కోరేరు
పరిష్కార లక్ష్యంతో జీవితాలు! సమాజంలో

మౌన పద్మం విప్పారేను తనలో కిరణమయమై
వచ్చే తరాలకు మిగిలిన శ్రమ రూపంతో
ఎంత ఎగిరినా రెక్కలు దిశలను తాకలేవు
ఎంత ఎత్తు పోయినా రవి చంద్రులు అందేరా?

ఉదయ కిరణంతో జీవన సన్నాహం మొదలై
రోజుకు సరికొత్త కళ రావాలని కోరిక
అర్థం కాక కొంత భావం అందక కొంత
కవిత ఎప్పటి కపుడు పునర్నవ మవుతుంది

ఇది అక్షర సహయోగంతో, అపూర్వమైంది
జారే బాష్ప కణం నుండి అగ్ని శిఖ వెడల వచ్చు
ఎన్నిటి సంకలనంతోనో, ఆదర్శంగా
భయాన్ని వదలి, మోదానికి దారిగా

ఇది ఏడుస్తూ కూర్చునే సందర్భం కాదు
ఇది ఏ బ్రతుకుతోనో ముగిసేది కాదు
చేతులు కలవడంతో పాటు
మనసుల మేళనం ముఖ్యం

సంస్కృతిలో అమరంగా నిలవడం విశేషం
మానవ విజయానికి సుస్వాగతం లభిస్తుంది
జీవిత వాస్తవ దృశ్య పరంపర ప్రతి మనసులో
ఇతరుల కాదర్శంగా, అపూర్వం అనంతం

# 25. నిరీక్షణం

శిశువు జనన శుభ సమయం నుండి
వృద్ధు చివరి ఘడియ వరకు నిరీక్షణం
జీవన గతిలో మజిలీ లెన్నో! కలిసిన సంకలనం
అన్నీ అనుభవ ముద్రలతో వివేచనలో మనిషిలో

పక్షులకు గగన విహరణం కొత్త కాదు
రెక్కలు లేని మనిషిని కికురించే దెందరో?
తల ఎత్తి నిటారుగా నడచి నంత మాత్రాన
నీలి మబ్బు స్థానంలో పక్షికి బదులుగ మనిషి రాక జరగదు

పిడుగు పాటుకు భయపడి మబ్బును నిరసించేరా?
నిషేధ చర్యలతో దూరం చేసుకునేరా?
స్వప్నంలో కల్పనలో అసంభవాలు సంభవాలుగా
ఏదీ అవకపోయినా? పనిలో తృప్తి రేఖ వెలసేనా?

భయంతో మౌనం వరించిన వ్యక్తికి
మెరపుతో ధైర్య కవచం లభించేనా?
అన్వేషణలో వర్తమాన బిందువు నుండి
సుందర భవితను కోరేను ప్రతి మనిషి

ఆధునిక యుగంలో మేలయిన సాధనాలతో
పరిశోధనలో వివేచనతో నిర్ణయాలు మారేను

దినసరి అవసరాలలో కావలసిన వస్తు చయం
ప్రతివ్యక్తి బ్రతకడానికి సమకూర్చే పాలనా యంత్రం
సామాన్యుల నుండి శిష్టుల దాక వివిధ స్థాయిలలో
పొందే హక్కు ప్రజాస్వామ్యంలో ప్రజలదే అభేదంగా

నీల మేఘంకై స్వాగత ముఖాలతో నిరీక్షణం
నవ సమాజ నిర్మాణంలో ప్రకృతితో సమాజం
పాలనా విధిలో పాత్ర అనన్యమైన విద్యుదుత్సాహంతో
ఆర్ద్ర భావ చేతనతో పరాకాష్ఠ రూపం జలదం

స్వేచ్ఛా జగత్తులో గమనానికి హద్దులు లేవు
శుష్క భూమిపైన జల సేచనకు నియతి లేదు

## 26. కల జారవచ్చు

ఇష్టమైన కవి నుండి కవిత ప్రకాశమానంగా
కనబడేను! ఉన్న మచ్చలు కప్పబడీ
స్మృతు లెప్పటివో ఎంత పాతవో అయినా
మనసు నలంకరించేను ! వాటి ప్రత్యేకతలతో

వాడని శోభతో కంటికి ఇంపుగ కనబడేను
వ్యక్తితలో ఆశ్రయ నిలయాలుగ! నిలచేను
సహృదయుల ఆదరణ మొక వాస్తవ విభవం
రాజకీయ ప్రభావ జాలంతో వర్తమాన స్థితులు

ఇంటి ద్వారం తలుపులు తెరవబడి పరిమితులతో
పోను పోను విశ్వ ద్వారం తెరవబడేను విపులతలో
ఎగసిన జలధి హృదయ బింబం! మేఘం
ప్రజలకు మంచి నీరు అందించేను వర్షంతో

లోయ నుండి ఆర్తరవం వినబడేను సన్నగా
కొండపైన కేకలు ! దూసికొనీ నిశితంగా
స్వేచ్ఛలో మనసు స్వచ్ఛత ప్రకాశించాలనీ
మలిన రహితమైన శుభ్రత చేకూరాలనీ

ప్రవాహం ఆగదు, అలల నృత్యం చూపుతూ
ఎటుచూచిన క్రింది నుండి పైస్థాయి వరకు
దుస్థితులు! సర్దుక పోవలసిన స్థితి రావచ్చు
చూచే మనుషులలో ఉల్లాసం నింపేను

పనిలో చేతన క్షణాలను పూలుగ మార్చేను
ఆరోహణలో మనసును కిరణ్మయ మొనర్చేను
జీవితం నిలవదు, ఏదో పనిలో మగ్నమై కదలుతూ
శ్రమ చేతనలో కాలం! అశ్వంలా పరుగిడేను

వీధిలో ఎదురు పడిన మిత్రుని ముఖంలో
ఇంద్ర ధనుసును చూడాలని ! కోరిక ఎదలో
కానీ అనల కణం కనిపించ వచ్చు
దొరలే హిమబిందువు నుండి కల జారవచ్చు

# 27. స్వేచ్ఛాలోలం

స్వేచ్ఛ దేనికి? ఎంతవరకు ? ఎంత?
ప్రశ్నలకు సమాధానం ఎవరి పరిధిలో వారిది
పూర్తిగ తమ తమ గమ్యంలో దృష్టిని బట్టి
మరో మనిషి అవసరంలో నిరంకుశ మవచ్చు

జీవన యానంలో కుడి ఎడమలు తారుమారై
ఒకరికి అనుకూలం మరొకరికి వ్యతిరేకమయ్యేను
పయనంలో కుడి ఎడమలలో మార్పులు సహజం
ఇది సంక్లిష్టతకు దారి తీసేను అనుభవంలో

స్వేచ్ఛలో ఆలోలం ఎవరి అభిమతాలు వారివై
సర్వ స్వతంత్ర భావనకు సందర్భం బహు ముఖ్యం
క్రియాత్మకంలో బయటపడేను ప్రయోజనం
ప్రజా స్వామ్య వహన మంత సులభ తరం కాదు

అందులకే విభేదాలు విభిన్నాలు వ్యతిరేకాలు
పలు వైపుల నుండీ హిత బోధలు సూచనలు

భవిత వైపు కదలుతుంది వర్తమానం
ఆ సమయం వ్యక్తిలో అనుభవంతో జన మతితో
స్వేచ్ఛకు వేదికయై చేతనతో విలసిస్తుంది
మనుషు లెందరో అన్ని స్వీయ ప్రపంచాలు

కష్టాలలో ఎదిగిన చెట్టు కొమ్మలతో ఆకులతో
సంపద నందిస్తుంది, సుమ ఫలాలతో ప్రకృతి

విశ్వమయతకు హేతువై నిలిచేను దార్శనికం
అణువు నుండి బ్రహ్మాండం ఒదిగేను కవితలో
జీవితంలో చేసే పనులు సగంపైన ముందున్న
భవితపై ఆశలతో ఉపక్రమించినవే! ఎవరైనా

మనసులో జిగీషా మనీష బలంగా
విజయ పాత్రకై యత్నంలో నిరంతరం
అధికారం త్యాజ్యం కాదు, నిపుణత స్వచ్ఛత అవసరం
దీని సదుపయోగం చేతనే మనిషి బ్రతుకు సార్థకం

# 28. స్వేచ్ఛలో స్వచ్ఛంగా

వర్తమానంలో కోరే భవితపై ప్రకాశం
మనిషిలో సన్నద్ధం చేకూరుస్తుంది
వాగ్దానం చేయడం చాలా సులభం
నెరవేర్చే సంకల్పంలో యత్నం యజ్ఞం వంటిది

రాజ్యానికి సమస్య పట్టక పోవడం
మౌన ముద్రలో కాలక్షేపం చేయడం
తప్పిదమే! క్షంతవ్యం కాదు, ఎవరికీ
ఎవరికి అంగీకారం కాదు, ప్రజలలో

శిథిలాలపై దృష్టి నిర్మాణానికి దారి తీసేను
నిర్మాణాలపై అభిలాష! నివాసానికి తలుపులు తెరచేను

ఇది బహిరంతర్వ్యక్తిత్వాలను పెంచేను
భౌతిక మానస సంచరణలు కవితకు
విశాలతను ఉన్నతిని విలువలు చేకూర్చేను
దురుప యోగంలో స్వేచ్ఛ ప్రజాస్వామ్యానికి క్షతియే

సృజనలో మొదలయిన స్వేచ్ఛ
ప్రశ్నల కవకాశ మిస్తుంది
ఇంతవరకు బంధనలో ఉన్న కపోతం
ముక్తమై జవాబుకు "శాంతి" చిహ్నమై
ప్రగతిని ఒడ్డుకు చేరిన అలలను తలపించేను
సోపానాలుగ మారేను, కావలసినది చేకూరేను
బంధనలో ప్రాకారాల మధ్య నుండి కపోతం
ఎవరికి అందని ఎత్తులో మనిషి మనసును తెలిపేను
ఇది భౌతిక మానస సమ్మేళన రమణీయం కవితలో
ఆధునికంలో మానవ తేజంతో సమత మమత నవతతో

ప్రజాస్వామ్య కిరణ ప్రభావాలు సార్థకమయ్యేది
సుఖ సంపదతో ప్రగతి యశో రూపంతోనే
నేతలు శిష్టులు ప్రజలు, ఎవరి విధిని వారు
మరవనపుడే స్వచ్ఛంగా శ్రేయానికి 'వెల్‌కమ్'

# 29. అపుడపుడూ మృత్యువు

పగలు సూర్యుని రాత్రి, చంద్రుని
తలకు సూటిగ వహించాలనీ కిరీటాల వలె
కోరిక ఎప్పటిదో మనిషిలో
ఆ వెను వెనుకనె చీకటి సంసిద్ధంగా పొంచి

తన ఇంటి ముంగిలిలో వెలిగే దీపం
ఎదురు ఇంటి వారికినీ ఉపయోగం
వీథిన వెళ్లే వారికీ సహాయకరం
మనిషిపైన విశ్వాసం లేకనే, సాక్షిగా రవి

కవి హృదయానికి అందరి తోను పరిచయం
మబ్బుతో పూవుతో అలలతో మెరపుతో
నదులతో గగనంతో జలధితో గిరులతో
ఒక్క మనిషితో తప్ప, ఎప్పటికీ మిగిలీ

మనసు కెన్ని తెరలో కంచెలో గోడలో అడ్డంకులో
కవికి ఎదురుగా మరో కవి! ఆశారూపంతో
ఒకరొకరు ఒక్కొక రంగు ముఖంతో
మనిషిలో తెలియని వాస్తవ విషయాలెన్నో
అన్నీ కలిసి ఎపుడో సమయానికి బయట పడవచ్చు
భూకంపం తుపాను మినీ రణం కలహం స్నేహం
ఏ వస్తువు విషయంతోనైనా సరిపెట్టుకోవచ్చు
మనుషులలో వివిధ కోణాలలో విభేదాలతో తప్ప

అదృష్టం! ఎక్కడి నుండో తెచ్చి ఎక్కడనో పడేసేను
ఇష్టం కాకపోయినా బ్రతుకు గడపక తప్పదు
మనసులోని మర్మం బయట పడదు సులభంగా
మనిషి అస్తిత ఏర్పడేను ఎన్ని సంబంధాలతోనో

ఉదయం సాయం సంధ్యలతో అనుబంధం తెలిస్తే
జీవిత రహస్య చిత్రం మనసుకు తెలిసినట్లే

నాలో మృత్యు పదం దూర దూరంగానే ఉంటుంది
అపుడపుడు సూచనలు హెచ్చరికలతో ఉన్నాననిపిస్తుంది

# 30. ప్రగతి అవసరం

ప్రతి మనిషి చర్యలలో హ్లాదమో ఖేదమో
ఎప్పటికీ మోదమే పరిపాలన చేయదు
వ్యర్థమైన సమయ మంటూ లేదు శ్రమలో
ప్రయోజన ఫలాలు మాత్రం దక్కేదెవరెవరికో

బాధలు భౌతికం, పడే కష్టాలు మానసం
సుఖమూ భాగ్యం నిరంతరాన్వేషణలో
కఠినత ఆర్ద్రత రెండూ రైలు పట్టాలవలె
పయనంలో జీవితం, కాలానికి సమాంతరంగా

వీరం అధికమై ఒక సమయంలో అనల రూపం పొందేను
మనిషి మనసును తేజోమయ మొనరించేను చకితంగా

గిరి శిఖరం నుండి ధారలా బాష్పజలం
విరిసిన కమలం రేకుల వలె ఆలోచనా ముఖాలు
జీవన గమనంలో సహజమైన దృశ్యాలు
మనుషుల కోర్కెలతో సంబంధం లేనివి

జననంతో వెలిగే ప్రాణ దీపం ఆరేది !
ఒక్క మారే, చిట్ట చివరి దశలో అదృష్టం

కాలగతిలో రోజూ తప్పక వచ్చే ఉదయం
డిటోగా ఉండదు, మార్పులతో కదలేను

మనసున ఊహలతో మానుష రూపం ఏర్పడేను
మనుషుల చర్యలతో కాలం అలంకృతమయ్యేను
కొత్తదనం వాస్తవాకృతిలో ప్రముఖంగా
నిరీక్షణతో మొదలై రాత్రులు భవితకై నిలిచేను

కవి మేధ పగలు రవి బింబాన్ని తలపిస్తే
కవి మనసు రాత్రి శశి బింబాన్ని చూపేను
వ్యక్తి నుండి సమాజానికి వంతెన అయి
రాక పోకలతో బ్రతుకులు విశ్వమయ మయ్యేను

వెలుతురు వెన్నెల చీకటి నీడలు కూడా
తప్పనివి, ముందుగ కదలేను బ్రతుకులో
వీటి నెదుర్కొనే సంకల్పం యత్నంలో
వ్యక్తిలో సమాజ ప్రగతి చేతన అవసరం

## 31.

ఎండలలో చెట్టు నీడ! ఆహ్వానం పలుకుతుంది
ఎంత ఇష్టమయినా అది నివాస నిలయం కాదు
దాహంలో గట్టున నిలబడి ! మనిషి శక్తి పరుడు
మేఘం రాకకై ఎదురు చూచేను! తలచేను

కన్నీరు నుండి వేడికి జలద మవతరించేనా?
ఆవేదనలో మతిలో ఆత్మ హత్య! తూగాడేనా?

కవిత ఒక ఎదిగిన సరికొత్త తరువు
ఆకు పూవు ఫలం కట్టె లందరివీ!
ప్రాణి తతికి నీడ! చల్లని ఆశ్రమం
అక్షర యోజనతో భావ జగం అమరం

జ్ఞాపకాలలో నిలిచిన చిన్న తనం ముద్రలు
ఆయువులో చిట్ట చివర అందల మెక్కించేను
దాటిన ఆటంకాలను విజయాలుగ తలచేను
ఒకటొకటీ మెడలో పూల దండగ మారేను

పుట్టుకతో ఏర్పడే పరిచయాలెన్నో !కలిసీ
సమాజ శక్తిని పెంచేను, వర్తనలో మానవీయం!

రాజ్యం పెట్టెలో పైకి కనిపించని నిరంకుశం
ప్రజాస్వామ్య ముఖంతో జన గణ రూపంలో
రోజు రోజు కొత్త దుస్తులతో వీథులలో కనబడేను
వర్తమాన వేదికపై భవిష్యత్తు ప్రణాళికలు

వచ్చే మార్పులను బట్టి రంగు రుచి వేరవుతూ
కవితలు ! ఇవి దేనికీ మినహాయింపులు కావు

ప్రతి కవి వ్యక్తిత్వం భిన్నమై ప్రయోజనంలో
లక్ష్యంలో దార్శనిక పథంలో అన్వర్థంగా

అభిరుచి అభిలాష రెండూ సమాంతరంగా
సృజనకు అనితర రచనా శిల్పం చేకూరేను

సమాజ రూపంలో భాగమైన మనిషి జీవితం
ఎవరిది వారికి విశిష్టం ప్రత్యేకమైన విభాత దృష్టితో

# 32. తలపులలో వివాదం

ఉదయ హృదయం విప్పారి కిరణ కరాలతో
నిశి చీకటి బాష్ప కణాలను తుడిచేను
మనసుల్ని శుభ్రపరచే అనురాగంతో
అనుభవ బంధాలను ఆయత్త పరచేను

సృజన నిలయం కవిలో వివిధ వస్తు చయంతో
అక్షర మెరిగిన వారంతా కవులే నమోదులో
చెలామణీ అయ్యేరు విపణి వీధిలో ఎప్పటికీ
ఏదయినా ఎపుడైనా ఎంతయినా స్వీకార్యమే

మనిషి మనసు మౌలికంగా స్నిగ్ధం ఆర్ద్రం
మాటలతో చేతలతో ఆలోచనలతో వర్తనలో
నలిగి చెదరి మలిన మయిన స్థితిలో
వ్యతిరేకం విపరీతం వికృత ప్రభావాలతో

బంధు మిత్ర పరిచయ స్థాయిలలో మనుషులు
సామాన్యం నుండి విశేష విశిష్ట అస్తితలతో
పుష్ప గుచ్ఛంతో, మైత్రి ఎదురయ్యేను
ప్రవాహ రూపంలో ప్రేమ తోడయ్యేను

నడక నేర్పి నప్పటి నుండి కదలుతూ
భూమిని తన వశం చేసుకోవాలని

గగనంపై చూపు సాలె గూడు వలె అల్లుకొనీ
కోరిక జలపాతం వలె దూకేను. రాళ్ళపై
ఛిన్నమై పాయలుగా చీలి దారులు భిన్నమై
చెలమలు చెరువులు బావులు జలధులు వలె
బ్రతుకులు వచ్చే మేఘం జాడలు కనిపించక
ఎడారిలో విషాద దృశ్యాలను చూపేను

నెరవేరని ఆశలు అనల కీల లవచ్చు
బూడిదయై గాలి కెగిరి పోవచ్చు
శూన్యంలో ఏ నేరానికో దిగవచ్చు
ఎరుపు రంగుపూలు గాయాలుగ తోచవచ్చు

# 33. ఆకర్షణ

ఆశయ మెంత ఆప్తమయినా విశిష్టమయినా
సత్ప్రయోజన మతికి నిర్వహణ శిల్ప మవసరం
ఉదారతతో స్వచ్ఛమయిన నడత ముఖ్యం
లౌకిక జన బంధువుగా రాణించడం జరిగేను

నడచే దారి ప్రత్యక్ష సాక్షిగా నిలిచేను
అపుడపుడూ ప్రమాదాలు ఆపదలు వాహనమయినా
సంక్షుభ్ధమయిన వార్తలతో వేడెక్కిన గాలులు
అనల స్వరం వినిపించేను, విషాద కథ చెప్పేను

మనిషితో వచ్చే సమస్యలు వేరు
వాహనంతో ఎదురయ్యే చిక్కులు వేరు
ఈదారి ఏ ఊరుకు వెళ్ళుతుంది? ప్రశ్నకు
జవాబు ! నీవు ఏ ఊరు పోవాలని సూటి ప్రశ్న!

అడుగు స్థాయి సామాన్యుల సమస్యలు తీర్చలేనివి కావు
సాధారణ జీవన గతులవి! పార్టీల కతీతమైనవి
సమాజ నిర్మాణానికి శ్రద్ధతో పనిచేసే
"శ్రమ బంధం" ఒకటే! అందరినీ కలుపుతుంది

త్యాగ బుద్ధి వికసించే లోపల ఏమయినా జరగవచ్చు
విషయం పాతబడవచ్చు, మరుగున పడవచ్చు
కొత్తవి ప్రవేశించవచ్చు, ఆలోచన మారవచ్చు
కోరికలో గాఢత జారవచ్చు, కాంక్షా వేగం తగ్గవచ్చు

జరుగుతూన్న రోజున పేదకు ఆహారం కయి పని
చుట్టూ అనుభవ రూపం! పచ్చని చెట్ల మధ్య

సూర్యరశ్మి చంద్ర హ్లాదం కనిపించే ననుకుంటే
చీకటి చిత్రాలొకటొకటీ కనిపించేను ముఖాలతో

హత్తుకొనే చీకటితో మనిషి మటు మాయం
ఇవి రోజు రోజుకూ పెరిగేను, చరిత్ర నిర్మించేనా?

జననంతో మొదలైన దేహంలో జీవ కణం
కలిసే వీడే రేఖలతో చిత్రశాల! ఒక ఆకర్షణ

# 34. శ్రమలో పుస్తకం

స్థిరంలో పుస్తకం పూల పాన్పుకాదు
చలనంలో పరచిన రెడ్ కార్పెట్ కాదు
కష్టపడి అయినా ఆయా విషయ మర్యాదలతో
విశాలతను ఉన్నతులను పొందడమే ధ్యేయం

లక్ష్యం ఉపయోగ బలం! సమాజాని కవసరం
అందరి గమ్యాల కలయిక తోనే! నాగరకత
సారభూతమై నిలిచిన సంస్కృతి! చిర బంధువు
మేధలు వేరు వేరు, హృదయా లొకటే, మోడల్

అపుడపుడు అగ్ని శిఖల నృత్యం కనిపించేను
ఇప్పుడయితే, ఎప్పుడు బడితే అప్పుడు శైశిర ముఖాలు
విషమ ఘట్టాలలో సంక్షోభ నివారణ చర్యలు
దారుల కడ్డంగా నిలిపిన బలగాలు బ్యారికేడులు

మెరపుల వలె లాఠీ విసరులు, ఆపైన దూకే పిడుగులు
టార్గెట్ ఎవరనేది తెలియదు, ఆశా జనకం జలదం, లేదు

పూసిన ఎరుపు రంగు ముఖాలతో ఉద్రేకులు
అలజడి నుండి కలహంతో మిని రణం లోకి

పరిచయంతో స్నేహాలయిన మానవ సహజ సంబంధాలు
ఒకే సూత్రంలో గుది గ్రుచ్చిన సమాజ సంరంభాలు
దిశ దిశ వ్యాపించి విశ్వాకృతి పొందేను మస్తిష్కంలో
హృది హృది బింబించి ఏకాకృతి చూపేను ఆత్మీయంగా

పర్వత శిఖరాలు దాటుతూ గమ్యం చేరాలనీ
బ్రతుకులలో నిర్ఝరి వేగం ప్రగతిని పొందాలనీ
అభినవ దృశ్యం! ఎదురుగ "జయ" రూపం చూడాలనీ
విద్యున్మతితో జన బలంలో 'నిజం' తెలియాలనీ

అణువణువున మదిలో చేతన గుచ్ఛంతో దార్శనికం
స్వేచ్ఛా సంకల్పంలో తమ అనుభవం మహనీయ మవాలనీ

స్వేచ్ఛా కవిత్వం - 129

# మానస తంత్రులపై

మాదిరాజు రంగారావు



2024

రసధుని

సాహితీ పరిషత్తు

శాంతినగర్, హైదరాబాద్-28.

# 129 SWECCHAA KAVITHVAM

## MANASA TANTRULAPAI

## మానస తంత్రులపై

by

Prof. Maadiraju Ranga Rao

© Dr. M. Santhosh Kumar

Y.P. 2024

*Presented*

*to*

*Smt. Indira*

*my wife*

*on her Birth Day*

# పీఠిక

ఈ కృతి "మానస తంత్రులపై" భౌతికంతో పాటు మానస భూమికకు ప్రాధాన్యంతో వెలవడింది, వాద్య విశేషం తీగలపై స్వర లహరుల్ని స్వనిస్తుంది. ధ్వని సారాన్ని కలిగింది. పరోక్షంగా సమాజంలో నేడు నెలకొన్ని అలజడి శత్రుతలతో ప్రబలిన విషమ స్థితుల్ని దృష్టిలో పెట్టుకొని ఎట్టకేలకు సహనం శాంతి స్నేహం ప్రేమ పరివర్తనం ప్రగతి లక్ష్యంతో సంపన్న మయింది. ఆధునిక కవిత్వంలో దృష్టికి వచ్చే భావ రూపాలు (Images) ప్రతీకలు (Symbols) మనస్తత్వ పరమయిన విశ్లేషణం, చిత్రణం ఈ విషయానికి పుష్టిని చేకూర్చేవిగా ఉన్నాయి.

'మానవ జీవన మర్యాదల్ని కలిగింది. మోదం భాగ్యం కోరే మనిషి చుట్టూ ఉన్న సమాజంలో దైన్యాన్ని కష్టాల్ని అవరోధాల్ని ఎత్తి చూపడమూ జరిగింది. సాధారణమయిన విషయ చింతన మొదలుకొని విశేష సందర్భాలలో ప్రత్యేకతల్ని కలిగింది. మానవ వికాస నేపథ్యంలో మంచి చెడు కలిమి లేమి లాభం నష్టంతో వర్తమాన దృశ్య పరంపరా రూపం కదలే జీవన రూపాన్ని హృదయాని కందిస్తుంది. ఇది వర్తమానం నుండి భవిష్యత్తుకూ అనివార్యాలయిన శిథిలాలనుండి నిర్మాణానికీ దృక్పథసారం ప్రకాశితమయింది.

జలధిలో ఎగసి కదలిపోయే తరగలవలె రచన నదిలో వేగవంతమయిన అలల వలె పద పంక్తులు అనుభవైక వేద్యాలుగా గోచరిస్తాయి.

ఈ సంక్లిష్ట స్థితులలో ఎగుడు దిగుడు సమాజ తలంపై అందరిని కలుఉకొని పోయే జన హితకర లక్ష్యం దార్శనికంగా ప్రజాస్వామ్య సామ్యవాద భావజాలం విశ్లేషణ కందుతుంది. సాహిత్య విమర్శకు ఉత్సాహాన్ని ఇస్తుంది.

Mixed economy human facet freedom equality, human rights, ఇట్లా ఎన్నో అంశాల్లో భిన్నమైనదిగా సమాలోచన కందుతుంది. సాహిత్య వేదికపై విభేదిస్తుంది.

స్వేచ్ఛా కవిత్వం 1953 నుండి తొలి కవిత, స్వతంత్ర పత్రికలో వెలుగులోకి వచ్చింది, ఈనాటి వరకు అవిచ్ఛిన్నంగా సాగడం జరుగుతూంది. ఇది తనదైన stand తో వికాసొన్ముఖమైంది. ఇది దేనికి ప్రత్యామ్నాయం కాదు. స్వతంత్రమైంది, ప్రత్యేకతను కలిగింది. ఆధునిక యుగంలో స్వేచ్ఛా కవిత్వమన్న మాటను అన్వర్థం చేస్తూంది.

**– మాదిరాజు రంగారావు**

# 1. అన్నీ సక్రమంగా

విప్పిన నిప్పుల మాటల మూటల్ని విసరేవారూ
మధ్యన అనివార్యంగా ఉన్న ఎరుపు తెలుపు పచ్చన
హద్దుల్ని చెరపి ఆటవికానికి నడిపించేవారూ
రంగులు మారుస్తూ దుస్తులు ధరించేవారూ

వికార చర్యలతో వినోదమనుకునే చతురులు
భయపెట్టే ఉరుములతో రాజకీయం నడిపే వారూ
చదరంగంలో పావుల్లా సామాన్యుల జీవితాలు
కలహాగ్నికి ఆజ్యం పోసే పనిలో తిరిగే వారూ

ప్రాణాలంటే చెట్ల ఆకుల్లా తలచేవారూ
అదీ ఎండినవి, గాలికెగిరిపోయేను కనబడకుండా
సహనం నశించి, కట్టె రగిలినట్లు పొగలతో
ఏమున్నది? విలువయినది ! బూడిదెలో వెతకాలి

అశాంతి వలయాలను దాటడం తోనే
రోజు గడచేను, ఇక క్రియా ఫలమెక్కడ?
దుష్ట శక్తుల నేరివేయడం మాత్రం
మంచి పరిపాలనలో భాగమై నిలిచేను

ఊయెలపై ఊగే అస్థిర చలనంతో
గడపడ మొక వినోదమై అలరించవచ్చు

భీకర బీభత్స ముద్రలు ప్రజాస్వామ్య చిహ్నాలు కావు
దుశ్చర్యలతో సంపాదన అనుచితం ఆదర్శం కాదు

సిగరెట్ వెలిగించుకునే మిషతో శత్రువుపై
మండే అగ్గిపుల్లను విసరడం అమానుషీయం
ఒకపుడు అరాచకంలో భాగమవుతుంది
రాజకీయాలలో కుతంత్రమవుతుంది

స్వార్థంలో అరాజక శక్తుల విజృంభణం
సమాన శాఖలన్నిటిదీ కర్తవ్యం అణగేందుకు
పేదలు పీడితులు నిర్వాసితులు బాధితులు
ప్రధాన స్రవంతి నుండి తొలగిన నిర్భాగ్యుల

పట్టాలపై రైలు క్షేమంగా గమ్యం చేరేదీ
అన్నీ సక్రమంగా అమరితేనే, మనిషీ యంత్రం

# 2. మట్టి అంటకుండా

ఇపుడయితే అటు ఉత్తర దిశలో గురుగావున్‌తో
మొదలై అలజడి తీగెలా సాగుతూ "నూహ్" ప్రాంతం
పట్టణం చేరింది, ఇనుప తీగె మంటలతో
ప్రస్తుతానికి మణిపూర్‌ను హాహా కారంతో నింపేను

మతం కులం తెగలు మరొకటి విద్యుదాఘాతంలా
సంక్షుభిత దృశ్యాలతో కాలాన్ని అలంకరించేను
విరోధాలు విభేదాలు విపరీత కృత్యాలతో
జన పదాలు పట్టణాలలో మానవ మృగ సంచారం

సహనం ముడుచుకొనీ అశాంతి పెచ్చు పెరిగి
జన చేతన శిశిర వనాన్ని తలపించేను
దుష్ట శక్తులవశమై మానవం కుంచితమై
పాలనలో లయతప్పిన పెను ఘోషలు! విన్పడేను

మజిలి మజిలిలో తాప హరం నీడలకై
పేదలలో ఆరాటం, ఆవేదన ఉబికేను
భూమిని తవ్వితే తాగే నీరుతో మట్టి కూడ
ఖనిజ సంపదతో మనిషికి ప్రీతికరంగా

అలంకారానికి పనికి వచ్చే బంగారం దేశంలో
రిజర్వులో విలువల్ని కాపాడే భాగ్య మయ్యేను

సామరస్యం ఐక్యత లోపించిన దుస్థితులలో
ఏది ఉన్నా! ఎంత ఉన్నా! లోపమే! అంచనాలో తక్కువే

అపుడపుడూభద్రతకు వినష్టం, క్షేమానికి ప్రమాదం
అల్పమైన కారణం జటిలతలకు దారితీసేను
ప్రజలను చీమల దోమల స్థాయికితెచ్చేరు
అధికారం చేతికి చిక్కాలని పీఠం పొందాలనీ

విద్వేషంతో వినాశనం సంక్షోభం సంహారం
సామాన్యుల కోర్కెలను బూదిగ మార్చేసేను
భూమిపై మట్టి అంటకుండా తిరగాలని మనిషిలో
తాను మాత్రం స్వచ్ఛంగా ఉన్నట్లు, లోన ధీమా

# 3. శ్రమతో మానవం

గిరి శిఖరంపై కాలుపెట్టే ప్రబలమైన కోర్కెతో
యత్నంలో మనిషి కాలుజారి దొర్లవచ్చు! క్రిందికి
రాజకీయ పక్షంలో ప్రతి ఒకరికీ తాను
నేతగా ఎదిగి పై పదవి చెందాలనే పొందాలనే

ఉన్నంతవరకు మనిషిలో మతి ఆరాటపడుతూనే
మధ్యలో విరామ స్థితులు నిశ్శబ్దంగా చేరేను
ఒక కష్టం ఒక నష్టం మనిషిలోని ప్రతిభను
బయటికి తీసి సమాజోపయోగానికి తెచ్చేను

చోటు నుండిచోటుకు మనిషి! ధనమో పదవో
తన సౌకర్యం ముఖాన్ని చంద్రబింబంగా మార్చేను
అదృష్టం కలసి వస్తే చీకటిలో పయనం
వెనుక నుండి మరో వాహనం ఫోకస్‌లో సాగేను

రోజు గడవడమే దుర్లభమైన బ్రతుకులలో
సహజమైన శ్రమతో పాటు కాలిక స్పృహతో
సమాజ వివేచన అవసరం! చేతన గుణంతో
దీనికి ప్రజాస్వామ్య హృదయం! ఎవరికైన ముఖ్యం

ఏదో ఒక నీడనాశ్రయించని వారెవ్వరు? బ్రతుకులో
అది చెట్టే కానక్కరలేదు, ఏ వస్తువో మనిషో కావచ్చు

మనో భూమినుండి తవ్విన కొద్దీ మట్టి సందుల నుండి
దాహం తీర్చే నీరు లాగ కవిత బయట పడేను
క్రియతో ఆలోచన అనుసంధానం జరిగేను
హృదయానికి కాస్త చోటుతో కొత్త అనుభవ నవం

వర్తమాన మొకటే ముందుకు అడుగు వేయజేసేను
భవిష్యత్తు వెనక నుండి ప్రేరణ హస్తం వలె పనిచేసేను

తాననుకున్నవి పనులన్ని సాధ్యం కావు కాలేవు
ప్రవాహాన్ని కత్తితో ముక్కలచేసి జయించేరా?

కలమూ సమాజం రెండూ చేతన శ్రమతో కలిసిన మానవం
వ్యక్తి నుండి సమాజానికందే పరిణామ మనోజ్ఞం

# 4. జ్ఞాపకాలు

కలల నుండి తేరుకొని మేల్కొని బయటికి వచ్చిన
మనిషి ఫాల తలంపై ఉదయ కిరణం పుష్పిస్తుంది
దగ్గరలో నీడలు స్వాగతం పలుకుతాయి ఆప్యాయంగా
పొద్దెక్కే కొద్దీ కష్ట జీవులకు పయనంలో ఆశ్రయం దొరకేను

వెలుతురులో పగలు రాత్రి రోజంతా
ఒక వైపు నుండి మరో వైపుకు హెచ్చు తగ్గులతో
వివిధాకారాలలో నీడలు ! మనుషుల రూపాల ఆకారాలు
నీడలు ! చెట్లలోని ఉపకృతి గుణానికి సంకేతం
భయ మనేది లేకుండా, స్నేహ సుందరంగా
ఎండ హెచ్చిన కొద్దీ తాపం పెరుగుతూ స్నిగ్ధ మయ్యేను నీడ

ఎండలో చల్లదనం కోరే స్థితి రావచ్చు
అందరికీ ఉపకారం రక్షణ ఆర్ద్రత చూపేను
ఇది మానవ జీవితంలో భాగంగా ఉపకృతి జరిగేను
చెట్టులో దివ్యత్వం దర్శించే వారూ ఉన్నారు

ప్రతి మదిలో పెన్నిధిగా భావ ప్రపంచం
విశ్వాసానికి ఆశా రూప మేర్పడేను
యంత్ర విభాగంలో 'కూలర్' చల్లదనం పాత్రలో
నిలయం వరకే పరిమితమయ్యేను వివిధతలతో

మనిషి జీవితంలో ప్రకృతి పాత్ర తప్పనిదీ అమోఘం
రూపంలో వివిధ వస్తు చయంతో జనులకు మేలుగా

బ్రతుకులోన దీని ఉపయోగం పొందని దెవ్వరు?
ఒక సందర్భంలో విషాద స్థితికి చిహ్నమయ్యేను
నీలి నీడలు క్రమ్మడం అభాగ్య వశంలోనే
చెట్టు చుట్టూ నీడలు !వెలుతురుతో సస్నేహంగా

చెట్టు వేళ్లు పాతుకోనీ ఆకులతో ఉన్నవి
కొమ్మలు కీర్లమై దట్టమైనపుడే నీడకు బలం

ఇది స్వప్నం కాదు కనుల ముందు యధార్థం
మనిషికి ప్రేమ శాంతి గుణాలను జ్ఞప్తికి తెచ్చేను

# 5. ఆగని కాలంతో సాగే మనిషి

ఊరు దాటితే తన చుట్టూ దారులెన్నొ
తనకు కావలసింది ఆ సమయంలో ఒకటే
మజిలీ చేరే మధ్యలో చీలే కలిసే దారులెన్నో!
అంతరాయ మేర్పడకుండా ఉంటే చాలు!

పగలు రవి! అందని ఎత్తులో వజ్రంలా మెరుస్తూ
రాత్రి ఈ ఎదపై శోభిల్లే నెక్‌టైలాగా
విజయంలో మెట్లు ఎక్కినట్లు అయింది
ఓటమిలో మెట్లు దిగే విధంగానూ అవుతుంది

శ్రమ చేతనలో పొందే ఫల భాగంకై
ఆరాటాలు పోరాటాలతో సమాజం
ఇది నెరవేరకపోతే తను దృఢ చిత్తంతో
సమర ప్రపంచంలోకి దిగవలసి రావచ్చు

స్వార్థానికి చెందిన బీజం మొలకెత్తేను
వేరులతో పచ్చ పచ్చని ముఖం బయట పడేను
ఆకులు పూవులు పండ్లుతో తరువులు ఆకర్షించేను
స్వంతంగా సర్వ స్వతంత్ర రూపం విలసించేను

క్షితిజం బుజాలపై వేలాడే సిల్కు శాలువాలా సూర్యరశ్మి
ఉదయ సమయంలో గౌరవ సన్మాన శోభను పొందేను

జరిగేది జరుగుతూ పోతుంది ఆగదు
మనిషికి కావలసింది! తన పాత్రను మరవక పోవడం
తెలియని వెన్నో అదృష్ట పేటిలో భద్రంగా
మనిషి! సత్తాను తెలిపేవి పతాను చెప్పేవీ

డైరి పేజిలో తిష్టవేస్తే చాలదు! బ్రతుకులో
సమాజ పరివర్తనపై అవగాహన మరీ ముఖ్యం

చేయెత్తి పైకి, ఆకాశాన్ని రాసి ఇస్తామనేవారూ
వేలెత్తి చూపి ఈ భూమిని ధారాదత్తం చేస్తామనేవారూ

అన్ని తనవే నన్న ధీమాతో అనల గీతం వినిపించేరు
తొడిమ నుండి జారిన పూవు అవసరం, పాఠం నేర్పేను

# 6. ఏ రోజు కారోజు

ఏరోజుకారోజు శ్రమ విభజన రేఖపై
అంచనా జరిగేను మనుషుల వ్యక్తిత్వం
తూకానికి వస్తుంది లాభ నష్టాలతో
ఏదో విధంగా సరిపెట్టుకొని సాగేరు

బయట వ్యవసాయ క్షేత్రమొ ! యంత్రాగారమొ!
మరొక వృత్తి పదమొ ! ఉద్యోగమొ! సక్రియలో
ఉనికిలో ప్రతి వ్యక్తి కల్పన నుండి వాస్తవానికి
దిగక తప్పనిదీ! ఏదో విధంగా ప్రత్యేకత నిలుపుకునేను

శిథిలమైన పురా నిర్మాణాలను వీక్షిస్తూ శోధిస్తూ స్పందిస్తూ
నవ నిర్మాణాలపై ఆలోచన అందలమెక్కింపబడేను
ఇలా పరిశీలనం జరగడం మంచి పనే అవుతుంది
కాలంపై దశదశలో పరీక్షలకు గురి అయ్యేరు

అధికార లాంఛనం లేకుండా రాజ్యం నడచేనా?
ఇష్టమైన పనులు తృప్తి రేఖలో కనిపించేనా?
ఇది ఒక గురువుల తోనే సాధ్యమయ్యేనా?
దోషం లేని మనిషి కనబడేనా? వినబడేనా?

ఉన్నదానితో తృప్తి పడుతూ ప్రజలు
ఏలాగో కాలం గడిస్తే సరిపోయేనా?

ఎవరి కృషి ఫలం వారికి దక్కేనా? మిగిలేనా?
ఏ విజయం దేనికి. ఎవరికి? ఎందుకు ?జవాబుగా

లోన అనుభవ భవనం నిర్మాణంలో అందిస్తుంది
ప్రశ్నలతో నిలయం లోనికి చేరిన మనిషి
పొందిన జవాబుల బ్యాగ్‌తో బయట పడేను
తనకు కావలసినవి స్వంతం చేసుకొనేను

విజయం! మార్పుకు ఉత్సాహ శక్తి నిస్తుంది
మనుషుల బ్రతకులలో బాధల్ని మరపిస్తుంది
ప్రయోజనమందరికీ, ఆనందమందరిదీ
అనల జ్వాలను మార్చేను ఏ స్వర్ణ ప్రతిమ గానొ!

# 7. ఫల భాగం

రోజు తప్పక వచ్చేను రవి బింబం
మనిషి మనిషితో వేరు వేరు మార్పులతో
వారి వారి జీవన స్థితులకు అన్వర్థ మయ్యేను
భయాన్ని దూరం చేసి ఉత్సాహం నింపేను
ఎవరికెంత అవసరమో అంతగ పొందేరు
మహా నేతను మహా కవిని ఉపదేశికుని తలపించేను

ఉదయం మొదటి కిరణం నుండి
సాయం చివరి వెలుతురు దాక
అన్నిటినీ బాధ్యత ఈ మనిషిదే అవనిపై
సూర్యుడు మాత్రం పెద్ద మనిషి పాత్రలో నింగిలో

భువి దివి రెండిటి అనుబంధం ఎప్పటిదో
నిరతంగా వ్యక్తుల అస్తిత్వం రూపొందుతూ
జననం మొదటి ఘడియ నుండి చివరి దాకా
మబ్బులతో గిరి శిఖరం వలె మేధ
రసధుని పంక్తులతో సాగే హృదయం
పాడి పంటలు యంత్రం జీవిత వాస్తవం

మూలధాతువులతో కవితకు సజీవ రూపం
మానుష స్పందనతో సృజనకు ప్రగతి పథం

ఊరు దాటితే ఏదారి ఎటు పోయేదీ తెలియాలి
మనిషి కలిస్తే పరిచయ భాగ్యం పొందాలి

క్షితిజం బుజాలపై ఉదయ రశ్మి
జరీ పట్టు శాలువావలె మెరసేను
రాత్రులు చీకటి వెన్నెల డ్రెస్‌లో మురువుగ
చంద్రుడు నెక్‌టైతో ఆకర్షించేను

కాలం గడుస్తుంది! భాగ్యం పక్కనే దరిద్రంతో
భద్రత వెనకనే ప్రమాదం మంచి చెడు క్షణాలలో

జరిగేవి జరుగుతూనే, పోయేవి పోతూనే
మనిషి పెద్దరికాన్ని చిన్నతనాన్ని తేటతెల్లం చేస్తూ
ఓటమిలో మెట్టు దిగుతూ విజయంలో మెట్టు ఎక్కుతూ
పోవడమే! శ్రమ చేతన ఫల భాగం! ఆస్వాదిస్తూ

# 8. అవసరాలు

ఆలోచనా వేదిక పై నుండి ఎప్పటికీ
అనుకోనివి స్మృతి పటంపై అనుభవ దృశ్యాలు
తెర వెనక నుండి ససందర్భంగా పాత్రలు బయటికి
నాటకంలో పాత్రల వలె ప్రవేశాలు నిష్క్రమణలు

ఇది జీవన సంఘటనల పరిస్థితుల సంకలనం
అన్ని కలిపి సంఘటిత మయ్యేను ఒక చోట
మనిషి మనిషికీ భేదిస్తూ ముఖాలెన్నో
అన్నిటికీ సమాజంలో ఉపయోగ మెచటెచటో

వేషాలతో ముఖాలు మారేను నాటకంలో
నిత్య జీవితంలోనూ తటస్థ పడేవి ఎన్నెన్నో
నేలపై గమనంతో ముడి పడిన పరిస్థితులు
మనిషిని వదలించుకొనే అవకాశం లేదు

బ్రతుకులో ఎదురుపడే అవరోధాలు కష్టాలు
స్వార్థంతో మారే ముఖాలెన్నో వేరు వేరుగా
ఎవరికైన తమ ప్రత్యేకత చూపాలని ఉంటుంది
వలయాకారంలో దిశదిశ పరిమితులతో

ఎందరి బలమో సహాయ సంపదతోనో ఎదుగుతూ
ఎవరికి వారు మరొకరితో పోటీకి సిద్ధంగా

అక్షర నిలయం తలుపులు తెరవబడీ
విజయ కాంక్ష కీర్తి రక్తి ధనం బలం కోరేరు
ఆర్తి నుండి ఆనందానికిచేరే కోరికతో
బాధ నుండి ఉపశమనానికి దారులు వెదకేను

మనుషుల నిలయం వస్తువులున్న స్థలం ముఖ్యమై
నీడలు! రాత్రులు చీకటి ప్రతినిధులై ప్రతి చోట
చంద్రునిపై మచ్చలు తొలగేవి కావు తొలగవు
చీకటిని ఆశ్రమం ఎక్కడబడితే అక్కడ మేలులో

ప్రశ్నకు జవాబులు కాలానికి ఆభరణాలు కావు
కోరే ప్రగతికి ప్రేరకాలు సమాజానికి అవసర సూచికలు

# 9. కవితలో అన్నీ

మనిషి ఆశయం సంపన్మయమైన భూమిని పొందడం
పైన కప్పు నేల పైన కాస్త చాటు ఆపక్కనే చెట్టు
నిలయ స్థలంపై కోరిక కొత్త కాదు హంగులతో
చూపులో దృశ్యాలెన్నో అన్వేషణలో కనబడేను

కోర్కెలను పెంచే ఆశా రూపాలతో
మనిష్ శక్తి కనుగుణంగా ఆశా నివాసాలు

మహానదికి ప్రవాహకతలో బ్రేకుల్లేవు
జన సంక్షేమంకై సంపదకై డ్యాములు వంతెనలు

కాలినడకను బండిని జంతు వాహనాన్ని అధిగమించి
యంత్రంతో ఆధునికం, వేగంతో విమానం పూలబాటలో
ప్రకృతిని వశం చేసుకొనే ప్రయోగాలెన్నో
అన్ని బ్రతుకులు వ్యక్తి శ్రేయంకై సమాజ ప్రగతి చక్ర గతికై

ఒక సందర్భంలో మనుషుల నీడలే కనిపించేను
ఇది వారి వారి యశో రూపాలకు చెందినవి కావచ్చు
ఒక దృశ్యంలో కాలానికతీతమైన చేతనతో
ఇది వారి వారి యశస్సు ప్రకాశానికి చెందినవై

ఏ పెట్టెలోనో దాచేదికాదు స్వేచ్ఛ భద్రంగా
కవిత ఏ మదిలోనో దాగేది కాదు, క్షేమంగా

చీకటికీ వెలుతురుకూ మధ్య పచ్చని తెర
జరిగేది జరుగుతూ చూస్తూ ఉండడమే చేసేది
జరిగేది ఆపలేరు! ఎవరైనా చూస్తూ ఉండడమే

వాహన గమనంలో ప్రమాదాలు ఆపదలు
మనిషిలో జాగ్రతలకిది విశ్లేషణతో వివేచనం
నేలపై వాహనం నీటిలో నావ నింగిలో విమానం
ప్రకృతి వశం చేసుకున్న యంత్రంతో ఆధునికం

ఆయుధ మున్నది కదా అని ప్రయోజనాన్ని తెచ్చిపెట్టుకోరు
కనిపించే కనిపించని వస్తువులు కవితలో చేరేను

# 10. రుజువైనది

మనుషుల ఆగమనం నిష్క్రమణం మధ్యలో కోరేరు
ఆయువు కాలం శూన్యం రమ్యం నవ్యం కోరేరు
ఉగ్రం హ్లాదం ఉన్నతా వనతంలో వికలత
సహించ వలసిందే భరించవలసిందే మౌనంగా

ఒక సజీవ నదిగనో సుమసుందర మూర్తి గనో
తీర్చి దిద్దబడాలనీ కోరక ప్రతి ఒకరిలో
కోపం కలహం శత్రుత ఓటమి విజయం తప్పనివి
ఈ పావులతో జూదం సాగుతుంది ఆటలలో

సమాజ చలనంలో వ్యక్తి జీవితం ఒక భాగం
మతి విభవం సూక్ష్మదృష్టి వివేచన ఆచరణలతో

ఎవరి జీవితం వారిది ! తమ తమ ప్రత్యేకతలతో
దారులలో దృశ్యాలు మనుషులతో పరిచయాలు

ఇది ఉత్తమమయిన విలువలతో చేతన రూపం
స్వేచ్ఛలో ప్రజాస్వామ్య హృదయంతో ఆధునికం

నవ యుగాన్ని స్వాగతిస్తూ ముందుకు సాగడమే
ఇప్పటికీ పేదరికం హోరు నిశ్శబ్దాన్ని చీల్చుకొనీ
సంస్కృతి సంపదలతో బహు విధ చైతన్య శిఖలను
శాస్త్ర సాంకేతిక ఫలితాల వినియోగంలో రక్షణం

ప్రతి బ్రతుకులో జీవకళ ప్రకాశించవలసి ఉంది
సమష్టి చరిత్రనుండి విజ్ఞాన వికాసం ప్రభావాలు ఎన్నో
అందరికీ చెందినపుడే ప్రజాస్వామ్య సామ్యవాద విజయం
దొరకే అవకాశాలలో విపులత పొందవలసి ఉంది.

పెను తుఫాను గాలికి కొండపై నుండి బండరాళ్ళు
కిందికి దొరలే శబ్దం తీరని క్షుధలో భయదస్వరం
శ్రమలో సఫలత పరిణతితో పూర్ణత
స్వల్ప కాల కష్టంతో సమకూడేది కాదు

సమాజ చరిత్రలో ప్రేరణం చేతనకు సంకేతం
చంద్రయాన్‌తో రుజువయిన విశ్వ వాస్తవం

# 11. ఆప్తంగా

వెలుతురు ప్రమేయ మున్నంత వరకు
చీకటి కదలదు కరగదు ! కానీ వెలుతురులో మాయం
బయట ప్రపంచంలో కొండలుగా తోచవచ్చు
జడత నాశ్రయించి తన రూపం చూపవచ్చు

అనుభవంలో తరిగిన కాలం ముక్కల వలె క్షణాలు
ఒకదాని వెనుకనే మరొకటి జారిపోవలసిందే
మనిషి మనో రూపం క్షణ క్షణం ఎదుగుతూ విస్తరిస్తూ
కణకణం మట్టి నుండి ఎగసి నింగి నాశ్రయించేను

అంతవరకు హద్దులేదు ఆజ్ఞలేదు
అదుపు తప్పుతూ స్వంత్రమైన శక్తితో
ఒడ్డున ఉన్న రాళ్ళను చెట్లను పలకరిస్తూ
ప్రవాహమై పోతుంది ఆలోచన వర్తమానంలో

ఇది మానవంలో భాగమైంది ఎప్పటికీ
పీఠం పొందాలని ప్రభుత నెరపాలని కోరిక
అందరిలో కోరిక చివురులతో గమ్యంలో
తొడిమవీడి పుష్పంలా గాలిలో యశో రమ్యం

ప్రజలు దిష్టి బొమ్మలు కారు ఆదుకోడానికి
మధ్య మధ్య చెక్ చేసే హేతు గుణం వ్యక్తిలో
గుర్తుకు తెచ్చేను జ్ఞాపకంలో నిలిచేను
ఎవరి మనసు ఏది బడితే అది అంగీకరించదు

పూలు ఎన్ని రూపాలో కోర్కెలన్ని విధాలు
వైవిధ్యం భిన్నత్వం విశ్వమయత పెంచేను
జీవన రుచులతో సాధన సంపత్తితో
దార్శనిక నిబద్ధతతోనే శ్రమ ఫలం దక్కేదీ

శోక తప్త విషాద ముద్రలతో ఇక ముందు
బ్రతుకులు ఈడ్వబడే రోజులు రాకూడదు

కవితలో గతం ఉంటుంది అదృశ్యంగా వెనకనే
చీకటి అనివార్యమై దీపం వెలుగుతుంది ఆప్తంగా

# 12. మునిగేనా? తేలేనా?

సృష్టిలో రెక్కలున్న ప్రాణులలో శ్రేష్టం విహగం
చెట్టుపై నుండి ఎగసి గగన విహరణం
రెక్కలు లేని మనిషిని ఉద్గమనం ప్రీతికరం
భూమిపై ఉండే మనిషికి ఆలోచనా రమణీయం ఉడ్డీనం

భూమి తలం నుండి పైకి నింగిలో కవిత!
విహరణ మొక వాస్తవానుభవం విభిన్న రుచితో
జీవన లక్ష్యాన్ని సాధించే పనిలో సమాజం
సంతృప్తి స్థాయిలో రాణించేను ప్రయోగం

సమాజ లక్ష్యానికి మబ్బులు ఆదర్శంగా
సృజన శీలురకు కవితలో స్వాగతం లభిస్తోంది
ఆరోగ్యం ఆనందం భాగ్యం పరితృప్తితో
పలు రకాల పూలవలె మనుషుల వికాసాలు

అక్కడక్కడ ఏర్పడే ఖాళీలకు నింపేను
ఆలయాల నుండి ప్రార్థనా స్వరం! ప్రీతికరం
అపుడపుడూ మధ్యలో ఏ మూలనుండో ఆర్తరవం చకితంగా
మనిషి బుజాల పైనుండి దూసుకొనీ వేగంగా

వ్యక్తుల జీవితాలు వారి సమాజ స్థాయిని తెలిపేను
వెనుక నుండి సంస్కృతి తేజం ఫోకస్‌లో
కన్నీటి బిందువుల నుండి చీకటి దూకవచ్చు
కన్నీటి దృశ్యంలో నిప్పులు ఎగరవచ్చు

ఈ రెండిటి సమ్మేళనంతో విచిత్ర జీవితానుభవం
స్వేచ్ఛలో ప్రబలవచ్చు, అదుపు చేయ బడవచ్చు

ఈనాడు! మనసును విచలితమొనర్చే వెన్నో
సాయం సంధ్యా భ్రాంతిలో బ్రతుకు బండ బారేను

తన జీవితమే అయినా, తన వరకే మితం కాదు
పరిచయ స్నేహాలతో అనుబంధ బంధాలతో
రాజకీయ సమస్యలిపుడు అత్యంత ప్రధానమై
గుండంలో నుండి పైకి తీయడమొక ఘనకార్యం

పట్ట శక్యం కాని ఉత్సాహ లహరులపై పయనం
ఒడ్డుకు చేరేనా? మునిగేనా? ఆశా ప్రకాశంతో తేలేనా?

# 13. శక్తికి సంకేతం

పరుగెత్తే కాలాన్ని అందుకొనే తొందరలో జీవితాలు
దీనికి సమాంతరంగానైనా సాధించే యత్నంలో మనుషులు
చిన్న పెద్ద సామాన్యులు శిష్టులు బ్రతుకు తెరువుతో
మంచి చెడు ప్రసక్తి లేని తమ బ్రతుకులు బాగుపడే వరకు

తీగెలానో నదిలోనో సాగే చిన్నదో పెద్దదో
జీవితం పలు స్థాయిలలో విరిసిన ఇంద్ర ధనుస్సుతో
మనిషిలో వాడిని ఎండిన ఆశకు ప్రాణం లభించేను
బాధలు కదలి పోవడానికి మబ్బులు కఠినలు కావు

ప్రతి రుతువు తన ప్రభుతను నెరపగచూచేను
మనిషి మాత్రం అన్నిటినీ ఎదుర్కొని మిన్నగ నిలబడేను
విజ్ఞాన విశేషాలకూ జీవన వాస్తవికతలకు మధ్య
అఖాతాలు దాట గలిగేదొక సమన్వయ శక్తి తోనే

నిజాన్ని పట్టుకో గలిగిందీ అలంకృతమయ్యేదీ
సృజన చేతన రేకులతో విరిసిన కవిత్వ కళయే

కాలాంతరాన ఘనీభవించిన బాష్ప సమూహరాశి
చంద్ర బింబంలో రాళ్లు కొండలుగా! మారేనా?
ఊహ వెనుక నుండి క్రియాచరణం సాగేను
దీనికి ధైర్య మవసరం, మతి ప్రకాశం ముఖ్యం

చీకటిని చీల్చేందుకు కిరణ స్పర్శతో
మానుష యత్నం ! ఎప్పటినుండో దీపం రూపంలో

రంగులో వస్తువు నలుపు! కష్టానికి ప్రతీక కాదు
మృత్యువుకు అయితే కావచ్చు, దుఃఖం మానసికం నలుపు

జీవులకు ప్రకృతికి ఉపకృతి చేసే మేఘం
రంగు నలుపు! చీకటిలోనే చంద్ర బింబంరాక
వెన్నెల శాలువాతో విజయ భావనా గతిలో
రంగుల మార్పులతో ఆకర్షణ వేరవుతుంది

ప్రతివ్యక్తి సృజన మూలంనుండి ఎదిగే చెట్టు
జీవితాన్ని ఆవహించి కొమ్మలతో ఆకులతో పండ్లతో
బయటి నుండి శబ్దం! చలన శక్తికి సంకేతం
హెచ్చరిక కావచ్చు, సూచన చేయొచ్చు! సందేశం వినిపించవచ్చు

# 14. స్నేహతంత్రులు మీటుతూ

ఉద్యమం నుండి నిరసన ప్రతిఘటన వ్యతిరేకం
పూర్వ రంగంలో కోరే మార్పులు తెచ్చే తొందరలో
ఉగ్రవాద రాజకీయం తీక్షణంగా చండంగా మారణమై
వ్యక్తుల్ని అగ్ని గోళాలుగ తీర్చే మహా యత్నం

కొందరు స్థావరాలు శిబిరాలు నుండి పని చేసేరు
కొందరు లోన ఉదగ్రం బయటకు సత్వం చూపేరు
భిన్నత్వం వైవిధ్యం సహజమై ప్రజాస్వామ్య చలనంలో
ఉన్న స్థితుల నుండి జన హిత గుణ భావనతో ఆయోజనం

విధ్వంసంలో హింసకు హత్యకు చెక్ తప్పనిదీ!
ఒకరి మీద ఒకరు నేరాల్ని మోపుతూ
రణసమాన చర్యలు చేపట్టేరు నిర్దాక్షిణ్యంగా
అడవి నెన్నుకున్నా రహస్య నిలయం చేరినా చర్యలవే!

ఉద్యమంలో ఊపు నుండి విప్లవానికి మార్గం సులభమనీ
భావించే తీవ్రవాదుల ఆచరణ సర్గ మొదలయ్యేను
కర్మ వీరుల పథకం వలయాకారంలో
ఏ కోణం నుండైనా సాగవచ్చు మునుముందుకు

విస్తృతమైన ఆకాంక్షలతో ఆశలు విఫలం కావచ్చు
దీర్ఘమయితే, పలచబడిపోవచ్చు, నిర్వహణం తగ్గవచ్చు
స్వార్థంతో స్వంతానికి ఉపయోగం కాకుండా నయితే
జనహిత లక్ష్యంలో విజయానికి అవకాశం లభించేను

సంఘంలో వ్యాపకాలు పనులు వృత్తులు వ్యవహారాలు
వీటి నంటి  ఆర్జనకు మార్గాలనేకం, మనుషుల చుట్టూ
నిరంతరం తిరిగే జీవన చక్రంలో ఆగని కాలం
గడవక తప్పనిదీ ప్రతి ఒక్కరికి అవసరమైనది

పీడకులు హంతకులు మోసకారులు దహన మతులు
ఎందరితోనో సమాజం! వివిధ  కోణాలలో బ్రతుకులు
కలకు ఎవరి ఇష్టంతో పని లేదు! వాస్తవమొకటే ఎప్పటికీ
అందరినీ కలుపుకొని స్నేహ తంత్రులు మీటుతూ పోవడమే

# 15. తాఖతు మేరకు

హిరణ్మయ పాత్రలో భుజించాలని మహాకాంక్ష
తాను తినేది ఆహారమా? పాత్రయా! అనుబంధమా?
ఈ మాట మాత్రానికి ఆ పాత్రను వదిలేసేరా?
అరచేతులతో సర్దుకొని పోయేరా? మరొకటా?

తత్తదుచితంగా సమంజసమనిపించేనా? ఆ స్థాయిలో
ఈ ప్రతీక ఏ తృప్తికైన మితంకైన వర్తిస్తుంది! సందర్భంలో
బ్రతుకులో అభిలాష అభిరుచి అవసరం ముఖ్యమై
జీవన గతిలో దృష్టి కోణం మారుతుంది

జీవిత భావనలో ఈనాడు చెలామణిలో ఉంది
హక్కుల వినియోగంలో బాధ్యత స్థానం గురించి
ఎంతటి వ్యక్తిలోను ఆచరణ లోపం బాహాటంగా
ఎక్కడయినా సరె ! కనిపించని గుణ దోష వివేచనం

ప్రతి అడుగులో అనుమానంతో పయనంలో
ప్రతి ఊహ ఎంతో కొంత నైతిక శిశిరం
ఎక్కడా నీతికి చోటు లేనట్లు, కవితలో ప్రకాశించేను
సృజనలో దొరికేను ! వసంత స్పర్శలో అనుభవం

అస్తమయ మెరగని దార్శనిక బింబం! ఇప్పుడు
శూన్యమైన ఆ కృతితో ఎక్కడి కక్కడ ముక్కలుగా
భూమి పైన దారు లెన్నో మనిషిలో గమ్యాలన్ని
లక్ష్యాన్ని ఛేదించేందుకు వ్యక్తిత్వంలో పూర్ణత అవసరం

కవియో నేతయొ మతిలో 'నిజ" రూపంతో?
అంతవరకు జన సమూహ కోలాహల చలనంతో
సందు చేసుకొనీ ముందుకు సాగ వలసిందే
ఏ యుగ మయినా ఏ తరమయినా ఏ వ్యక్తి అయినా

ఒకరు పొందాలనుకునేది సూర్య రశ్మి స్వర్ణమా?
చంద్రకాంతి రజతమా? అవసరానికి మిగతావా?
నిజ హృదయం పొందేనా? శక్తిమేర కోరిక తీరేనా?
లౌకిక వ్యూహాల నుండి స్వచ్ఛంగా ఎదిగేనా?

# 16. దేనికి ఆరాటం

ఒకటి తరువాత మరొకటి ఆశా బీజంతో మనుషులు
ఒక్కొక విధమైనవి ఎదిగే సుమించే ఫలించే అవకాశాలతో
విజయానికి దగ్గరవుతూ ఆగేవి కొన్ని
ఓటమికి కాస్త ఎడమవుతూ తప్పేవి కొన్ని

విజయాలన్నీ పాక్షికాలు, అసమగ్రాలే మొత్తం పై
ప్రాణాలు పోయినవారు గాయాల పాలయిన వారు
ఇక భౌతిక వస్తుచయం! కోల్పోయే దెంతగనో
స్నేహం ప్రేమ శాంతికి దూరమయిన కాలంలో

అభ్యర్థులు ప్రత్యర్థులు ఒకరిపై మరొకరు
ఆరోపణలతో నిందలు తప్పులెత్తి చూపడం
ప్రజల అభిమతం మేరకైన వాగ్దానాలు గాలిలో
ఈదుతూ భూమిపైన నడవాలనీ ఉంది సహజం

మనిషిలో కాలమేదయినా! నీతి నిజాయితి స్వచ్ఛత
ఉంటే మౌలిక సమస్యలిప్పటికేనా ఎంతో మిగిలీ
పేదరికం ఆకలి విద్య వివేకం ఉండవలసి నంతలేని
మాట! నిజం! ఇది అగ్నియై విప్లవ మాశించేను

ప్రజాస్వామ్య భావనలో శూన్యతకవకాశం లేదు
అన్నిటిలో అందరికి భాగం లభింపజేసేను
సంపూర్ణ విజయానికి మనిషిలో! సంకల్ప బలంతో
కార్యాచరణంలో నిబద్ధత ముఖ్యం! లక్ష్యంతో

జీవన యానంలో అడుగడుగున ఆటంకాలెన్నో
రాత్రి చుక్కల్ని లెక్కపెట్టవలసి వస్తుంది
పగలయితే ఇవి మాయమై చెట్లపై దృష్టిపడేను
వైజ్ఞానిక ప్రభావం! ఆధునిశాన్ని తీర్చి దిద్దేను

మనిషిలో బ్రతుకు బరువులు కొంత తగ్గినా
విధులతో బాధ్యతల అవసరంపెరిగేను

తనకు లేని రెక్కలకై మనిషి తపన చెందవచ్చు లోపంపై
తనకు ముఖ్యమైన నీతి నిజాయితి పట్ల ఆరాటపడేనా?

# 17. డ్రైవింగ్ స్థానంలో

స్వసంపాదన మొదలుకాగానే ఎవరికి వారు వేరే వేసేరే
సర్వస్వతంత్రంగా ఉండేందుల కిష్టపడేరు
చిన్ననాటి అనుభవాలు స్మృతిలో తలచుకుంటూ
అపుడపుడు బాష్ప బిందువు రాలేను

ఇవి సంతోషంతో పూలను తలపించవచ్చు
ఇవి సమ్మోదంతో అగ్నిని మెరపించవచ్చు
ముత్యమో వజ్రమో కావచ్చు! సంకల్ప ప్రభతో
గతం గురించి పునర్భవం! దృశ్యం కనుపించదు

తగిలిన గాయాల గుర్తులు! సస్నేహంగా
పరిచయ జ్ఞాపిక ముద్రల్ని మేల్కొల్పేను
సుప్త చేతనలో పనికి రానివిగా ఉపేక్షితమయ్యేనా?
యంత్ర శక్తి ఉన్నా! కంట్రోల్ చేసేది మనిషే!

ఉదయం వెలిగే దీపం ఉపయోగం లేకపోయినా
రాత్రులు అవసరాలకు సంసిద్ధంగా ఉంటుంది
ప్రతి లిప్త విలువైనది మళ్ళీ రావాలని ఉన్నా
వాస్తవానుభవంలో రాలేనిది అక్షరంలో తప్ప

పుట్టుకతో ఏర్పడిన సమాజ భావం సంబంధం
పోను పోను దృఢతరమై ఒంటరితనం పోయేను

రాత్రి చీకటి బాధలు అనివార్యాలయిపోతే
వెలుతురు బ్రతుకున సౌఖ్యానికి సంకేతమై నిలచేను

మనిషి నుండి అక్షరం ! అమృత మయం
ఆయువు అందలమెక్కినంత ఆనందం

అడుగు తీసి అడుగులో వెలుగు ఉన్న మాటలో
హేతు గుణంతో బయట పడే కొత్త చూపుతో
మనిషిని బలవంతునిగా తీర్చడమే జరిగేయత్నం
ఏది ఎంత దొరకినా? ఎంత అనుభవించినా

మనిషి మనోరూపం! డ్రైవింగ్ స్థానంలో ప్రస్థానం
విజయం పొందే కొద్దీ సంస్థితిలో నవ సమాజ హృదయం

# 18. తూకానికి

హృదయ స్పందన లయతో మానవులకు
కాలం గడచేను ఉదయం రాత్రి ఇరు సంధ్యలు దాటుతూ
ఏ ఆటంకం లేకుండా ఒకటొకటీ క్రమంగా సాగేను
ఎవరికినీ ఏ సమస్య లేకుండా, విమర్శ రాకుండా

మృత్యు భయం లేకుండా జీవన లక్ష్యం మరవకుండా
నిశ్చయ వ్యక్తిత్వంతో శ్రమచేతనతో కాసిన ఫలం
లోన బంగారమయిన మనిషిని నగలకు కొదవలేదు
ఆఖరికి వేలికి ఒక ఉంగరమైనా; ఆకర్షణయే

రెండు కళ్ళు వస్తువు విలువలు తెలిపితే
తరాజు పళ్ళేల వలె కదలుతూ
వ్యక్తిని వ్యాపార జగత్తులోకి దింపేను
లాభమో నష్టమో తాకట్టునో దివాలాయో
అన్నిటికీ సంసిద్ధమయి ఎదురు చూస్తూ
పునర్నవంతో ప్రకృతి వలె! ఆశారూపం

సజీవ వర్తమానంలో ఎన్నో మంచి పనులకు
ఆధారం కావచ్చు ప్రేరణ నీయవచ్చు! తోడ్పడవచ్చు

వ్యక్తి బ్రతుకు సమాజ చరిత్ర రెండూ మనిషిలో
పరస్పరాను బంధంతోనే గభీర విశాల లోకం

చూపుకిష్టమైన దృశ్యం మనిషిలో
సంతోష పెట్టేది కాకపోయినా
బాధ పెట్టేది కాకూడదు, ఎవరినీ
ఇది వెలుతురు రేఖలతోనే సాధ్యం

కాలం ఎక్కడికక్కడ ముక్కలై పోతే
ఎదురు పడే కవిత్వం! ఎందుకు కాదు

కవిత్వాన్ని కాల పరీక్షకు నిలపాలనుకుంటే
రకానికొక వెలుతురు తూకపు రాళ్ల అవసరం
మరొక రకానికి చీకటి తూకపు రాళ్లను కోరేను
ఇంకొక రకానికి వెన్నెల తూకపు రాళ్ళు తప్పవు

# 19. పైదాక

ఇది స్వేచ్ఛా కవిత్వం దేనికీ విరోధం కాదు స్నేహమయం
దేని కదే సాటిగా స్వతంత్రం దేనితో ముడిపడదు
ఈనాడు ప్రజాస్వామ్య సామ్యవాద హృదయంతో
తన అస్తిత ప్రత్యేకతలతో ఆధునిక ఘట్టం లోనే

ప్రకాశ రేఖలతో మానవతా పూర్ణమైన వెలుతురు బింబం
వేగంలో నదిలో సుడిగుండాలను ఖాతరు చేయదు
ఆర్ద్రమైన వాతావరణ శోభను కలిగిందీ, నిర్భయంగా
వెచ్చనైన పరిసరాలతో వేగంలో నిజం నిర్భరంగా

చినుకుల నుండి బ్రతుకును బయటికి తీసి చూపేను
చుక్కలలో తిరిగే చూపును భూమికి దింపేను
ఈ దేశం స్వతంత్రం అనంతర కాలం! ఇపుడైతే
జన చేతనతో సమస్య లెదురై రాజ్యాంగంతో పని

ఇజాలకు స్నేహమయమై 'నిజం" కు హృదయస్థానమై
అగ్ని శిఖల బదులు చల్లని మబ్బుల నీడకు చేర్చేను

స్వేచ్ఛా చరణంలో ఆచరణకు బల సంపదతో
హక్కుల వినియోగంలో రాజ్యం అనుమతులతో
క్లిష్టమయిన సమస్యను సులభతరం చేసేను
కాలం గడచే కొద్దీ! పొందే అవసరాల విస్తృతితో

దేశ దేశ సంబంధాలు పెరిగేను! సహజ వర్తనంతో
చరిత్రలో సమాజ ముఖం తళతళ లాడేను

మృగమో! జంతువో! తిరిగేను మనో వనిలో
వీటిని అదుపులో పెట్టడం తక్షణ కర్తవ్యం

ప్రతి బ్రతుకు వెనక నుండి ఏదో ఒక వాద్యం
సనసన్నని స్వర లహరులతో స్వనించేను

విషమ స్థితుల నుండి విజయ దశలలోకి
అనుకోని అతీతమైన భావన స్పందించేను
అడుగు నుండి పై దాక జీవన దృశ్యమొకటే
అంతర్విశేషాలతో స్ఫూర్తికి వచ్చేను రహస్యం

# 20. కొత్త ప్రేరణం

ఆయుధంతో కాదు ఇపుడు హృదయంతో పని
ఇది చేయలేని పని అంటూ లేదు బ్రతుకులో

ఇపుడు లోయలతో నెరియలతో వికార రూపంలో
సమాజం! కోపం ద్వేషం కలతలు విభేదాలతో
నీతి మాలిన రాజకీయాలు గతులు తప్పిన లక్ష్యాలు
నిప్పులు చిమ్మే చలనంతో విఘాతాలు విశీర్ణాలు

వణికించే భయ వాతావరణాన్ని సరిదిద్దేందుకు
ఏ విధమయినా ధైర్యంగా ఎదుర్కొనేందుకు
ఒకే మాట చాలు! సుప్రియ మయింది
ఒకే స్పర్శచాలు!  మానవ మయింది

గతంలోని పనికిరాని దనుకున్నది వదలి
ఎవరికి వారు శుభ్రంగా బయట పడవచ్చు
తమకు నచ్చిన తాము మెచ్చిన దానిని
స్వీకరించవచ్చు దూషణలో ముంచే వీలు లేదు
జరిగిన వాటిపై నిందలు మోపే
వర్తమాన నవజీవన దృశ్యంలో భాగమై
అడుగులు పడవలసిందే ముసు ముందుగ లక్ష్యంకై
గతం లోది తెలిసింది తక్కువ మాట్లాడేది ఎక్కువ పనిలో

ముక్కలు ముక్కలుగా చెదరి ఉన్న వాటిపై
సంబంధం లేని కాల ఖండాలపై ఊహలు గారడీలు

స్వార్థ భూమికలకు వాడుకొనే ఆరాటం
పోరాటాలకు ప్లానులు అలజడులకు తొందరలు

పిడుగుల శబ్దానికి భయపడని తరువులే
వర్షధారలకు నిలబడగలుగుతాయి
జలజడుల కెదురు చూసే రాజకీయాలపై
బ్రతికేరు కొందరు! నరుల మన్నమాట మరచి

ఉత్సాహం ఉత్తేజం ఉన్మీలనం ఉత్సవనం ఉజ్జీవనం
ఈ సమయం మనిషికి కావలసిన నవ ప్రేరణలు

# 21. పునర్భవం

అందరూ ఏదో ఏదో అనుకునేరు కానీ
ప్రతి ఒకరి జీవితం తమదైన ప్రణాళికతో
సాగుతుంది మలుపులతో, ముందుగ తెలియక పోవచ్చు
అలసటతో చెట్టు నీడలో వింజామర కోరవచ్చు

తాపంతో పచ్చని కాంతికి స్వాగతం లభించవచ్చు
ప్రకృతితో సమాజం! సమాంతరంగా పరి తృప్తిలో

రవిచంద్రులు చుక్కలు మబ్బులలో నుండి బ్రతుకులో
మనిషిలో అంతో ఇంతో ప్రతిఫలించేను ప్రతీకలుగా
కవితలో వీటి స్థానం అంతా ఇంతా కాదు
శ్రమ జీవనంలో భూమిపై ఎవరి విధంలో వారు

భౌతికం మానసం భువి దివి స్థాయిలలో వేదనలో
పరిపూర్ణతకై మనిషి మనిషిలో సంకల్పంయత్నం
నిర్వాహణం వ్యాపారం విజ్ఞానం రాజనీతి శ్రేణులలో
ఎవరికి తగినవి వారు తమ తమ క్షేత్రాలలో

కృతి వెలువడడంతో, కవి ప్రభావం పరోక్షంగా
ఎదుట ఉండేది ఎదలో నిలిచేది అక్షర చేతనయే
సగం తెలిసిన పత్నితో పావు తెలిసిన విమర్శకులవలె
ఖాళీ మనసులతో ఎవరికిష్టమైంది వారు గ్రహించేరు

నీడ దొరికితే వసించేను నిలయం లభించినట్లేనా?
కవిని వదలి కవితపై దృష్టి! సుందర వాస్తవ విభవం

వెనుక నుండి వక్తిత్వ ప్రభావం తప్పక పని చేసేను
కవిలో రహస్య ప్రపంచం! ఎవరి మనసులో వారిది

కవితలో ఆంతర దృశ్యం అందరికీ కనబడేది కాదు
ఏదో ఒక ప్రమాణంలో అసమగ్రంగానే తోచేను

సృష్టిలో వైవిధ్యాలెన్నో విభిన్నతలు అన్నీ! ఎన్నో?
అందుకే కవిత! విశ్వమయం! సర్వజన హితం

పనిముట్లు కలం ఆయుధం! విధ్వంసం నిర్మాణం
విజయం ఓటమీ పునర్భవం అన్నిటికీ స్థానం కవితలో

# 22. తెలిసిన నిజం

చేతిలో ఆయుధం పనిబడనంత వరకు
అలంకార శోభతో, శాంతి పద విన్యాసాలతో
మెడలో పూల దండ పడితే సంతోషకరమే
మరు నాటికి వాడిపోయి ఉరి తాడుగ మారేనా?

ఇంట్లో నయితే చిమ్మి వేయబడీ నిర్దాక్షిణ్యంగా
బయట వర్షపు చినుకులకు తడిసి విత్తన మయ్యేనో
కాలంపై పునర్భవ సృష్టిని తలపించేనో
ఒక చేతిలో పెన్ను పాళీ కొన కనబడుతూ

ఖజాన వేలాడే గన్ను కవర్‌లో మెలకువతో
దేని అవసరం సమయం దానిదే! పరిమితం
"శాంతి" గేటు వద్ద ఆయుధం ధరించి మనిషి డైస్‌లో
భయ బంధంతో రక్షణ భద్రతలకు కాపలా నిలిచేను

ఆవేశంలో ఖజాన ఊగే బాగ్‌లో ఆయుధంతో
చాటు చాటుగా అడవిలోకి పరుగెత్తడం వేరు
చేతిలో ఆయుధంతో కాలం మెలకువను కనిపెడుతూ
హింసకు గురి అయ్యేది, మనిషి నుండి మనిషియే

ఇష్టంలేని కష్టంలోని ఆర్థిక బాధలు భరించలేక
జనపదం బదులు అడవి నెన్నుకోవడం భద్రతకా?
డిప్లొమసియా? రాజనీతి తంత్రమా? ఆవేశమా?
హిపోక్రసియా? కాకపోవచ్చు! ప్రజాస్వామ్య స్వేచ్ఛలో

ప్రతిచర్యను దార్శనిక భావనతో ముడివేసి
సందేహ చక్రంపై దిశలు తిప్పడం జరిగేను

సిద్ధాంతపై విశ్వాసంతో పనికి అంకితమై
వాడని చెదరని ఘన రూపంతో ఏ రోజూ
అడవిలో వాడిగా వేడిగా వార్తా నల శిఖలతో

ఏరోజూ ఉద్రేకంతో క్షణాలు ఊగిపోతూ
కాలం బీభత్స రచనలతో ఆక్రాంతమయ్యేను
రుతువులు వలె తెలిసిన నిజం సమాజ గతిలో "సహజం"

# 23. అక్షర ప్రకాశం

పగలు సూర్యుడు రాత్రి చంద్రుడు చుక్కలు
లోకాన్ని చూడాలని గగనంలో బయటికి వచ్చేరు
క్షితిజాన్ని అలంకరించేరు తమ తమ స్థానాలలో
మనిషిలో పైన విహారం పై ఆశ! ఎప్పటినుండో

పైన కదలే నీలమేఘంతో నడవాలని కోరిక
క్రింద ఉన్న మనిషి తన నీడను తీసుకపోవాలనీ
కనిపించని పవన సహాయ బలంతో నీలజలదంపై
కోరిక! కవితలో అక్షరం కొంతవరకు తీర్చేను

ఈ భూమిపై దేశ దేశాలలో మనుషుల జీవనం
దుర్భరమైన స్థితులలో ఎవరికి నచ్చిన విధంగా వారు
వ్యాఖ్యానించేరు, కనీసస్థాయిలేని జీవన విషాదంలో
నిప్పంటిన అడవిలో ప్రమాదం! ఎన్నికపై జరగదు
ముళ్ళు గంధం పూలు పండ్లు ఏ తరువయినా
ఒకటే నవ సమాజ శక్తిని పరీక్షకు నిలిపేను

ఆకలి మంటల్ని మేఘం ఆర్పే మాట నిజమయినా
ఇది తక్షణం జరిగే పని కాదు ఎన్ని చర్యలపైనో
ఎన్ని దశలు దాటితేనో ప్లేటులో ఆహారం!
ఎన్ని బాధలు గాధలయితేనో! చేతికందేదీ

జీవన గమనంలో మార్పులు ఎప్పటికీ జరిగేను
ఎవరైనా మార్పులు చేర్పులు తప్పనివీ ఒప్పేవీ

సందేహాలను తీరుస్తూ సమస్యలను పరిష్కరిస్తూ
ముందుకు పోవడమే ప్రభుతలో ఒకటే కవితలో

కవులయినా నేతలయినా శిష్టులయినా సామాన్యులయినా
తులా దండ మొకటే విలువలతో విషయ మొకటే

కలలు నిజం కావు కానీ వీటికి మూలం ఉంది
కారణాలు తెలియడం హేతు చర్చలో భాగం
రహస్య మెరగని మనో నిలయంలో కవిత
అక్షర ప్రకాశంలో, విచిత్రాలకు స్వాగతం

# 24. కలిసి వస్తే?

బ్రతుకులో రహస్యం ఎప్పటికపుడు విప్పి చూపాలనే
వెలుతురుతో అప్పటికప్పుడు మాటలు పలకాలనీ
నదిలో పొంగే అలల ఆలోచనల్ని అప్పటికపుడు
నియంత్రణం చేయాలనీ, ఇంకా ఎన్నో అణచబడినవీ

కవితలో సమస్తం చూచినవీ వినినవీ రికార్డు చేయాలనీ
ఇవి వచ్చే కాలంలో దారుల వలె బయట పడాలనీ
మనిషి మనిషికీ భిన్నమై సృజన శీలుర నావహించేను
బ్రతుకులో కొత్తది కవితలకు పెద్ద ఆకర్షణ అయి

భౌతిక దృష్టికి ఆవల ఎంతో దృశ్యపరంపర
వెలుగు లేని చోట పొంచిన చీకటి విజయం
ఎవరి పనులలో వారు జిజీవిషపై మక్కువతో
మధ్యలో స్నేహం బంధుత ప్రేమ నిరంతరం ! మనుషులలో

సమస్య తరువాత మరో సమస్య గురించి విశ్లేషణం
మానుష స్పందన చలనంతో మాటలలో ఒదిగేను
అనుభవంలో హృదయం మరచిన ద్వేషం శత్రుతలు
చోటు చేసుకొని మతిలో తిష్ఠను వేసేను

ఘర్షణ మూల రహస్యం తెలియకపోవడం విచిత్రం
శాంతి కవచం మరచి కలహాలకు దిగేరు వెంటనే
కవితలో భావనా ప్రసారం వ్యక్తి నుండి వ్యక్తికి
కావలసిన లక్ష్యం ఎవరికి వారు తమ స్వంతంగా

తన అవసరమున్నంత వరకు అంతా తనదయినట్లు
తన కందనపుడు మరొకరిది, వశమై మౌన ముద్రలో

నీళ్లలో చల్లదనం ఉందని నివాస ముండేరా?
ఎండలో వెచ్చదనం ఉందని స్థానం వదిలేరా?

అక్షరంతో పని! కనుచూపులో కవిత వెడలేను
గళస్వరంతో పని! శ్రవణ బలంతో శబ్దం

ఎన్నిటిలోనో పనులు కలిసి వస్తే మంచిదే
కవితకు ప్రత్యేకతలో కళాత్మకం ప్రయోజనంతో రెండూ

# 25. చేతులు - రెక్కలు

ఎన్నెన్నో మనిషిలో బాధలు వేదనలు తప్పనివీ
దారిలో నేలపై నడకలో ముళ్ళు రాళ్ళుతో చేదు అనుభవాలు
వీటితో సమానమైనవి అడుగడుగున ! అననుకూలాలు
తొలగనిది! బ్రతుకులేదు మెతుకులేదు, అంతా శిలామయమే

మనిషి మనో జగంలో ఎప్పటికీ అవిచ్ఛిన్నంగా
స్పందనతో పాటు విలయ దిశలు అడుగడుగునా
జీవన ప్రమాణ స్థాయికి తక్కువయినపుడు
విశ్వమానవ తేజోరూపంపై దృష్టి సాగేను

పట్టు పగలు ఇవి అలంకారాలు కావచ్చు
బ్రతుకు లోన శోభను పెంచవచ్చు మెప్పుగా

పూలు ఎంత అందం గంధంతో ఆకర్షించినా
ఆయువు మాత్రం స్వల్పకాలమే! విశేష విభవంతో
జీవన గమనంలో ఆనందానికి చోటు పొందేను
మానవ వ్యక్తిత్వానిక అదనపు కీర్తి లభించేను

మెరపులతో పిడుగులతో మేఘం వస్తుంది
అట్ట హాసంగా దాహంతో ఉన్న అవనికి తృప్తిగా
ఎడారిలో రాళ్ళ మధ్య ఆలోచన ! సృజనపై
పచ్చదనంతో విజయ కేతనం చూడాలనీ

ఉదయ సంధ్యలో అందం ఎక్కడ దొరకుతుంది
రవి ప్రకాశంలో శాంతతేజం! కొన్ని లిప్తల వరకే
రాత్రి చంద్రుని వెన్నెల ! స్వప్నంలో ముంచి తీసినట్టు
చీకటితో పాటు నిదుర సహజం! జంట కవుల్లా

ఈ జగత్తు ఏ రోజూ కొత్తగా ప్రేమగా
మనిషి వికాస చరిత్రకు సంస్కృతి నిస్తుంది

ఈ భూమిపై మనిషి ప్రపంచ వలయంలో
మనిషికి మనిషి తోడు భాగ్యంగా తలచేరు

# 26. కథలో నడవ జేసేవై

ఒకే ఒక కన్నీటి చుక్కలో నుండి జారి విడువ లేక
చీకటిని దాటుతూ మెలకువ లోకి విశేష స్థితి
దీన్ని భద్రంగా దాచుకొని బ్రతుకుతుంది కవిత!
బాగా లేకున్నా “తమరు బాగా ఉన్నారంటే” సంతోషం

ఏమంతగా లేకపోయినా అంతా అమరినట్లే ఉంటుంది
అన్నిటినీ పోగొట్టుకొని జలధి లోకి దూకితే
అలలు నా సోదరులయి గట్టుకు చేర్చేను ప్రియంగా
ఎక్కడ ఏ పడవ మునిగితే అందులో నేనున్నానేమోనని! ఆప్తులు

మాటి మాటికీ కిటికీ తెరచి చూస్తే! ఏముంది?
రోజూ చూచే చెట్టు! మనుషుల దృశ్యం మారేను
కుటుంబం సమాజం ప్రపంచం విభాగాలెన్నో? అన్ని!
తెలిసిన నిజం మాత్రం ప్రవాదమయ్యేను ప్రతీకలయ్యేను

చేతులలో ఒకటి ఆహారానికీ మరొకటి సంచయానికీ
పక్షికి రెక్కలు ఒకటి విహారానికి మరొకటి నిద్రకు ముదుచుకొనీ
చేసిన మంచికి ఫలిత మెరుగకున్నా
చేసిన తప్పుకు శిక్ష చీకటి ముక్కలా కనిపిస్తుంది
చీకటిలో నయితే కాళ్ళకు శృంఖల వేసినట్లే

నిశ్శబ్దంలో హితవుతో సూచన చీల్చుకొని వచ్చేను
కోరేవారికీ కోరని వారికీ సమంగా వినిపిస్తుంది
నిశ్శబ్ద తలంపై జారుతుంది, కూని రాగంతో
మాట నుండి కోపం శోకం తాపంతో
కలహంతో స్నేహం! ఎచట నుండి ఎచటికో?
కళ్ళలో ముఖంలో కవితకు సుందర స్థానాలు
కవితను విననివారు జీవితంలో ఎందరో! సమాజంలో

వివిధ భంగిమలలో శిలలు చెక్కబడీ! శిల్పాలై మూర్తులై
రోచకమై ప్రేరణయై దేవతలై మనుషులలో మనుషులై

వెన్నెలలో నవ్వు ముఖంతో భయంలో ధైర్యమిచ్చే రూపాలై
బాధలలో బరువులలో తేలికగా నడవజేసేవయ్యేను కథలో

# 27. చేతులు - రెక్కలు

జీవిత కాలంలో మహనీయంపై ప్రతి ఒకరి ఆశ
ఆశా వల్లరికి పూవో ఫలమో చూడాలని ఉబలాటం
కాలం గడుస్తుంది ఏదో ఒక గాథా చలనంతో
చిట్ట చివరి క్షణందాక మనిషితో బంధం దృఢమై

ప్రాణం నిలవడానికి వేళకు కాస్త ఆహారం
లేని వారికి కొండను తల పింపగ చేస్తుంది
ఉన్న వారికి ఆగని ప్రవాహాన్ని చూపిస్తుంది
ప్రాణంపై దృష్టి కన్న బాగ్య రాశిపై శ్రద్ధతో

వినడానికి ప్రియమైంది కవులకు సన్మాన పత్రం
అదనపు బలం! తలుపు తెరచుకొని వచ్చేస్తుంది
అలంకృత భావనలో, కవిత ఏదైనా కావచ్చు
గిరిశిఖరం కావచ్చు నిర్ఝరి కావచ్చు, మరొకటీ

మేల్కొన్న మనిషి కళ్ళు తెరవబడీ మొదటి సారి
ఆరోజు వెలుగును చూడాలనే! ఆకాంక్ష! మనసులో

మోదం ఖేదం అనివార్యాల రెక్కలపై
కొండను జలధిని దాటాలని ప్రతి మదిలో
కాలం గడచే కొద్దీ ప్రియాతి ప్రియ మయ్యేను
మనిషి వ్యక్తిత్వం ప్రకాశించేను సామాజిక భావనతో

ఏ పరిస్థితిలోను వీటిని వీడాలనిపించదు
మరో జన్మ కన్నా దీని పొడిగింపును కోరేరు
నా కెదురుగా బయట ఒక్కొక చెట్టు
ఒక్కొక్క మనిషిగా, కాంక్షా రూపానికి ప్రతీకగా

అన్నీ కలిసిన రూపం వనంపై దృష్టి పడుతుంది
అందరూ కలిసిన సమాజంపై ఇష్టం! ముందుగనే

ఈ విశాల ప్రదర్శనలో అందరికీ అవకాశం
ఎవరి ప్రత్యేకత వారిది, ఉన్న కాలానికి కీర్తి తెచ్చేది
ఏదీ చేయి జారకుండ గట్టిగ పట్టుకొనీ మదిలో
వదలని స్థితి చిట్ట చివరి మెట్టుపై ఏమయ్యేనో?

# 28. చంద్రయాన్ - 3

## వర్తమాన వాస్తవం - స్వర్ణాక్షర సమాధానం

భూమితలం నుండి గగన హృదయం దాక
బహు ధీర్ఘ మయిన పయనం సుందర వాస్తవం
ఉత్కంఠ భరిత మయిన స్థితిలో తరంగాలోలం
ఏ రహస్యం బయటపడి మురిపించేనో అనీ

చంద్రయాన్-3 అనుభవ గుణ రమణీయం
శాస్త్ర సాంకేతిక రంగంలో విశేష ప్రతిపత్తితో
సూర్యుని అనుగ్రహ ప్రభావ ప్రసారంతో వెన్నెలగా
ఇంతవరకు జాబిల్లి! మనకు హ్లాదకర బింబం

సందిగ్ధ భ్రమణం ఆవరణంలో నలభయి ఒక రోజులు తిరుగుతూ
కల్పనలకు గుడ్ బై, వాస్తవ స్థితులకు వెల్‌కమ్
ఇది విజ్ఞాన శాస్త్ర పరిణత నైపుణి ఫలితం విశ్వమయం
గతంలో వెన్నెల అనుభవం మోదకరం సాక్షికం

దూరం నుండి చాంద్రీ కళలతో సుఖంకర విషయం
దగ్గరగా చిన్నచిన్న గిరులు రాళ్ళు గోతుల విషమత
అనుభూతి నుండి ఆలోచనకు పయనింపజేసేను
పరిశోధనలో గవేషణమొక ప్రయోజన లక్ష్యం

చెదరని విశ్వాసంతో ఉన్న మనిషిలో పరివర్తనం
వ్యక్తి ప్రతిభ చేత భవితకు నవ్యం ఆశ్చర్యం!

సూర్యకిరణ ప్రతిఫలనం మనోజ్ఞం మనకు ఎప్పటికీ
దూరం ఉన్నంతవరకు మనో జగం వెన్నెలతో

ఈ ప్రయోగంలో ఉత్కంఠం ఉల్లాసంగా మారేను
దాగిన రహస్య విపాటన మొక సాహస కమనీయం

చంద్రుని గురించి అపోహలు తొలగి, నిజం తెలిసి
మానవ చేతనలో అస్తిత దృఢతర మయ్యేను
ఇంతవరకు మౌనం వహించిన గగనం ఉలికేను
ప్రజలతో మాట్లాడే అవకాశం లభించేను

కొత్త దృష్టి కొత్త ఊహ సరికొత్త చరిత్ర
కాలం డైరిలో నమోదు! స్వర్ణాక్షర సమాధానం

# తెలంగాణ - నేడు

## ఆహ్వాన పత్రం

**1**

ఇది తెలగాణ శాంతిని వ
రించిన ఉద్యమ భావ దీప్తితో
ఎద విజయమ్ము తథ్యమని
నిన్న జనాళి ప్రతిధ్వనింపగా
అది సఫలమ్మునై ఇపుడు
పౌర హృదంతర తేజమై నిశా
వదనము దూరమై ఉషసు
స్వర్ణమయాకృతి నొందె! స్వచ్ఛమై

**2**

ఇది వేరై నవ రాష్ట్రమై నపుడు సం
క్షేపంబు విద్యుత్తులో
ఇది చీకట్లను స్థావరంబగు నటం
చే జోస్యముల్ వమ్ములై
ఎదలో ఎప్పటికీ నిరంతరము, వీ
చే గాలిచే శుభ్రమై
మదిలో మానవ శక్తిచే తనరు స
మ్మానంబు శోభిల్లగా

**3**

చెరువులు నిండి, నిమ్న గయి
చీలిన తీరులు భాగ్యరేఖలై
పరువుకు ! పూల దండల ప్ర
భావము త్యాగ ఫలమ్ము గుర్తుగా

మురువుగ నేడు రాజ్యము ప్ర
మోద భరమ్ముగ "మేలె" చూపెదున్
కరువులు లేని కాలమును
కన్పడ చేసెడు వాంఛితార్థమై

**4**

శాంతికి ప్రాణమిచ్చిన మ
హాత్ముడు ఆ పయినన్ పరంపరా
క్రాంతిని అంది పుచ్చుకొని
కంటికి రెప్పల వోలె! నేతలున్
ఈ తెలగాణ కారణము
నీతి సమాహిత వీర శేఖరుల్
నాయకు లందు అందరి మ
నస్సులు దేశ వికాస రేఖలే.

**5**

ఈ రాష్ట్రమ్ము చరిత్రలో ప్రజల సం
శ్రేయంబె కోరేరు
ఈ రంగ స్థలిపైన పాత్రల నిజం
బేనాటిదో! కావ్యమై
ద్వేషం కూడని స్నేహ బంధు మతితో
ఏ పార్టి ఐనా సరే
ఆరామంబున ఎవ్వరైన పువులే
ఆహ్వాన పత్రం బిదే!

స్వేచ్ఛా కవిత్వం - 130

# సరికొత్తగ

మాదిరాజు రంగారావు



2024

రసధుని

సాహితీ పరిషత్తు

శాంతినగర్, హైదరాబాద్-28.

**130 SWECCHAA KAVITHVAM**

(Free Verse)

**SARIKOTTAGA**

**సరికొత్తగ**

by

Prof. Maadiraju Ranga Rao

© Dr. M. Santhosh Kumar

Y.P. 2024

*Presented*
*to*
*My Grand Daughter*
*Chiranjeevi Navya, M*
*with*
*Blessings*
*&*
*Best Wishes*
*on her Birth Day*

# పీఠిక

ఇప్పుడు వస్తూన్న పలు మార్పులతో రూపొందే ఆధునిక తెలుగు కవిత్వంలో స్వేచ్ఛా కవిత్వం 1953 నుండి పరంపరలో భాగాలుగా వెలువడినది. ఈకృతి 2023 చిట్ట చివరలలోది. ఇది మనసును హ్లాద పూర్ణం చేయడం సహజం. "సరికొత్తగ" ఈ స్వేచ్ఛా కవిత్వం ఇపుడు వెలువడే వాటికి భిన్నంగా ఉంది. ప్రత్యేకత కలిగింది. విశిష్టమయింది.

ఈ లక్షణాలు భాష అభివ్యక్తి లక్ష్యం నిర్మాణ కళతో సంపన్నమైనాయి. దీనికి కీలకం ప్రజాస్వామ్య సామ్యవాద దార్శనికతయే. మొదటి నుండి చివరిదాకా ఇప్పటి వరకు దీనినే అవలంబించడం జరిగింది. జరుగుతూంది. సామాజికం, రాజకీయం మనస్తత్వం కళాత్మకం దార్శనికం ప్రసార రేఖలతో ఆకర్షిస్తుంది.

ఈ రచనలో వివిధ వస్తు విషయ తత్పరత స్ఫుటంగా దృష్టికి వస్తుంది. అనేక సమస్యలు పరిష్కార దిశా నిర్దేశంతో సూచిత మయినాయి. నా కవిత్వంలో మొదటినుంచీ ఉన్నదే "శ్వేతేతర పక్షులు" ప్రతీకాత్మకమైంది. స్వతంత్ర (1955 పత్రికలో వచ్చింది). అప్పటి ఎలక్షన్ల సందర్భంలో వ్రాసింది. భావ రూపాలు ప్రతీకలు మనస్తత్వ విశ్లేషణం ప్రజాస్వామ్య సామ్యవాద ఛాయలతో సంపన్న మయింది.

ఏ ఛందస్సు లేని కవిత్వాన్ని నిర్వహించడం కష్టమైన పనే. దీనికి స్వయం నియంత్రణం బాగా అవసరం. కవిత్వ కళ – చైతన్య స్రవంతి స్పృహ నాలో మొదటి నుండీ మొగ్గగా ఉంది. ప్రేయో రూపంతో పాటు శ్రేయో రూపాన్ని కాంక్షిస్తుంది. ఈ రెండు రెక్కలపై మనో విహరణం జరిగింది. భౌతికంగా జీవన చలనంతో బాహ్య జగత్తు నాశ్రయించింది. రెండు కాళ్ళపై కాలినడకతో, వాహనంతో ఉపకరించడం ఉన్నదే. కవిత్వానికీ ఏదొక వాహన రూపమవసరం.

స్నేహం ప్రేమ బాధ వేదన పీడనం ఉదారత, కరుణ శాంతి ముఖ్యంగా స్వేచ్ఛ స్వతంత్రం ఆధారాలతో ఆవిష్కృతమయింది. సహృదయ సమర్పకమైంది. రుచి భేదం ఉన్నదీ, తప్పనిదీ. సామాజిక, సాంస్కృతిక పరివర్తనలో అనివార్యమవుతుంది. దీన్ని బహు సులభంగా గుర్తించవచ్చు, సహృదయ లోకానికి స్వాగతం.

**– మాదిరాజు రంగారావు**

## 1. మనిషితో పాటు

ఏకాంతం వ్యక్తిగతం జన తతితో అందరిలో
వలయాల నుండి విశాలమైన అవనిపై నైకం

మానవ జీవన చేతన గుణ వికాస విధాలు
ప్రభావ జగత్తుతో ఈ కృతి సరికొత్తగా

వసంత మెంత గొప్ప దయినా
సృజన వికాస హేతు వయినా
మనసుల నలరిస్తూ కాల గతిలో
ఎప్పటికీ నిలువదు ఎదురుగా

ప్రకృతి మారుతుంది మారుస్తుంది
కాల చక్ర నేమి గమనంలో
బ్రతుకు పొందవలసి వస్తుంది
సమాజ ప్రగతి సందర్భంలో

ఒంటరిగా ఉన్నపుడు వ్యక్తి తానొక బింబం
కిరణ ప్రసారంలో ఏదో అవాలనీ ఏ వేళనూ
సమూహంలో ఉన్నపుడు సమాజ హితమే లక్ష్యం
పరిచయాల్ని బంధువుల్ని అధిగమించి మానవం

సజీవ రూపాన్ని వదలి శిల్పంపై మోజు
మానవ చేతన ప్రతిఫలనం చేతనే అనురాగం
ప్రజల మధ్య మానసికంగా బాధలు మరచేను
ప్రతి మతిలో బ్రతుకు తూకానికి ఎపుడయినా

ఒంటరిగా పశ్చాత్తాపాని కవకాశమెంతో
విజయ తోరణానికి సంసిద్ధంగా ఎప్పటికీ

ఎవరి అవసరం పడేనో అనీ
ఏ దారి దొరకు తుందో అనీ
తెలియని స్థితిలో అనిశ్చయంగా
నాలుగు దిశలు చుట్టి రావాలనే!

జీవితంలో అగ్ని చేసే మేలు! అంతా ఇంతా కాదు
మనిషితో పాటు దేవతలూ దహన మూర్తికి భయపడేరు

# 2. అన్నిటికీ సమాధానం

ఎవరికైన కష్టంలో భరోసాగా సమాజం
అంతర్ముఖ వీక్షణం వివేచనంతో ఏకాంతం
ప్రతి చర్యలో సహన కలహ స్థితుల వర్తనం
జీవన చలనంలో మూలం మనిషే! స్వార్థమైనా

ఎన్ని కథలు కట్టిన తోరణాలయి వెలసినా
ఆ మరు నాటికి వాడిపోయి రాలిపోయేను
మనిషి పరిచయం ముఖాన విరిసిన పుష్పంలా
ఆ సమయంలో పరిమళానికెంత విలువో!

మానవత ! మర్యాదాలంకృత సూచనగా
దీనికే తంత్రం వాదం హేతువుతో పనిలేదు
ఎంతటి క్రోధం ద్వేషం శత్రుత పగలోనూ
జ్వాలా చలనంతో నడవడమొక కఠిన పరీక్షయే

ఉత్తేజ స్థితులలో చరిత్రలో ఉద్రేక సంరంభాలు
పైపై దశల నందుకొనే వేగంలో ఉద్యమాలు!
బాధలో ఆర్తిలో అనల శకలాలను తలపించేను
దహ్యమాన ఆకృతులతో విషాద కర దృశ్యాలు

తోటి మనిషి పట్ల బాధ్యతను మరచిన వ్యక్తి
విధ్వంసానికి వెనకాడని క్రియాశీల దృష్టి
క్షామంలో దాహంలో ఆకలిలో దరిద్ర పదం
బాధామయం ఏ ఒక నాటితో ముగియనిదీ

తరతరాలనుండి ఉన్నదీ, ఉండేదీ వెనుకనే
దీనికి తోడుగ చుట్టుకున్న సంక్లిష్ట సమస్యలు
రావలసిన నీల జలదంకై చూపులు పరచేరు
ఇది స్వార్థాని కతీతమైన ఉదార వర్తన సంకేతం

ఉన్న స్థాయి పెరిగేందుకు భాగ్య దశల ప్రణాళికలు
మానుష శక్తుల ప్రయోజనం వెలుగుతుంది ఎప్పటికీ
జీవితమెన్ని కోర్కెల నిలయమో రాసులుగా
అన్నిటినీ జవాబులతో ప్రజాస్వామ్య మతి చర్యలు

# 3. ఏమైనా కావచ్చు

ఏది మంచిదో? ఏది చెడ్డదో? పాతదా? కొత్తదా
సదుపయోగంతోనే సార్థకం ప్రయోజనం
దూషణ భూషణ హేషా ఘీంకృతులతో
బయట తిరిగి వచ్చే సరికి అలంకారాలయ్యేను

జలధి సమస్తం అలల హోరుతో బృహదాకృతితో
ఒక్క కన్నీటి చుక్కతో పోటీ పడలేదు
కల్పనలో విహరణ కొందరికి మహా ప్రీతి
భూమి నుండి నింగి నావహించాలని, అట్ట హాసంతో

కష్టాలలో నష్టాలలో రాపిడులలో నలగి
కలగి మనసు అనుభవ ముద్రలతో వాస్తవమెరిగేను
పోను పోను గడచే జీవితంలో
అశ్రు దీప కాంతుల వెనకనే
చింతనలో మనిషి అమాయకంగా
చివరన విజయం, మనిషి దన్ను నమ్మకం

జ్వాలయై బ్రతకాలని ఉండ దెవరికీ
తాపం తీర్చే మేఘమయి కదలాలనే ఉంటుంది

నిరాశను మాయం చేసి ఆశతో నిలవాలనే
రాత్రి చీకటిలో ఉదయ కిరణంకై ఎదురు చూచే
మంచు కొండలవలె జన సమూహాలు పంక్తులుగా
ఉన్న మాట నిజం! సమాజ పథాన అక్కడక్కడ

మనసులో అమూల్యమైన సృజన బీజం
మేల్కొని! బాహ్య జగత్తును పూల వనంచేయాలనీ
వెలుతురుల నెవరి కందకుండ తన్నుక పోయే
రోజు లింక రాలేదు. రాకూడదనే మనిషిలో

కాల దర్పణంలో బింబించే యశో రూపాలు
బ్రతుకులో కనిపించని సమయ వాహనాన్ని నడిపేను

అది బండి రథం అశ్వం మోటార్ విమానం
వాస్తవమై ఏదయినా కావచ్చు జీవన సుఖం కోరేను

# 4. జ్వాలా సమ భ్రాంతితో

జీవన యానంలో దారి ప్రక్కన చెట్లు ఎన్ని రకాలో
మనుషులు కనిపించని లోటును తీర్చేను సుకరంగా
నీడల రాజ్యానికి పాలకుల వలె నయి
మనిషి లోని ఆధిపత్యం వెలుగులు విప్పారేను

ప్రతి బ్రతుకు రూపం గమనంలో విభవం వికాసం
తమ వశమై నిలవాలని నేతల సంకల్పం! రాజకీయం
ఆశలు ! మనుషుల మనసులను పట్టుకొని వేలాడుతూ
ఎపుడే మలుపు తిరిగేదీ తెలియని విషమ ఘట్టాలు

ఏ ధర్మమయినా మనిషి మనసు కేంద్రంగా
తిరుగుతుంది జీవన చక్రం ఆగని గతిలో
ఇది విరామ మెరగని వ్యవహారం వ్యాపారం కావచ్చు
చేతుల రేఖలను బట్టి అదృష్ట పరిశీలనంపై నమ్మకం

ఆశలు తిప్పుతాయి మూల నుండి మూలకు
మట్టి అంటకుండా, అనురక్తిని పెంచాలనీ
ప్రతి దిశలో ఏదో ఒక ప్రత్యేకత దూరదూరంగా
కనబడకుండా ఇతరులకు సుప్తంగా గుప్తంగా

ఇది మేల్కొనేందుకు బయట పడేందుకు
ప్రయత్నాలెన్నో! సామాన్యులనుండి శిష్టుల దాకా
మెడపై మొనతో నిలిపిన కరవాలం
ఎంతటి హానికైనా సంసిద్ధంగా ఉంటుంది

దీనికి పూల దండ వేసి బులిపించేరా?
లోన కలహగుణం వీడని సమర పథంలో
సహనం శాంతికి నిలయం కిటికీలను తెరచేరు

అద్దం ఎన్నిటికో ప్రతీకగా కవితలో
పగిలిని ప్రతి ముక్కలో తన ముఖం బింబించేను

సమయ సమయం కాలంలో మార్పులతో మనిషి
అభిలాషను అభిరుచిని అవసరాన్ని మార్చుకునేను
సాయంకాలం నిష్క్రమణం జ్వాలా రుణ భ్రాంతితో
ఈ కవితలో ఇరు కొసలు అనుభవ ప్రకాశాలు

# 5. ప్రతిఫలనం

గతమొ వర్తమానమొ అతీతమొ మానసికంగా
వేరు వేరు స్థానాల నుండి వచ్చి కలసేను సృజనలో
మూడు కాల రేఖల ప్రభావాల మేళనంతో
కవిత! జీవన ప్రతి ఫలనం కనబడ చేస్తుంది

యశసుకు మూలమయిన అనుభవ జగత్తులో
పీఠమొ మకుటమొ! అధికారానికి గుర్తులుగా
ఏ దిశ నుండో మనిషి బాధా స్వరం
సానుభూతి కన్నా పరిష్కారం కోరుతుంది

ఏ జాతి మతం దేశం అయినా కారుణ్యం
మనిషి వ్యక్తిత్వంలో భాగమై విలువను పెంచేను
కలలు! వాటికవే వస్తాయి! స్వచ్ఛందంగా
ఎవరి ప్రమేయం లేకుండా ప్రవేశిస్తాయి

సమాజానికి ప్రతిబింబంగా శిల్ప జగం!
ఎవరినైన ఆకర్షిస్తుంది సంస్కృతి సంపదయై
ఆ కాలాన్ని అధిగమించి యదార్థ బంధువై
మనిషిలో ఆలోచనకు కొత్త దన మిచ్చేను

నిద్రా మేఘాన్ని ఎవరూ ఆహ్వానించ నక్కరలేదు
కను రెప్పలపై దాని అంతట అదే దూకుతుంది
రెప్పలు వాలతాయి జలధిలో అలలవలె
జల పాతంలో పడవల వలె! సవేగంగా

చల్ల దనంతో రాత్రి! నిదుర కొదగ చేసేను
వేడి స్పర్శతో పగలు మేల్కొనగా జేసేను
అగ్ని లేందీ, లోన ప్రాణం లేదు జీవం లేదు
అనుభవ జీవన దృశ్యాలతో కదలేను కాలం

ప్రకృతి తాపాన్ని చల్లార్చే శీతల పవనంతో
మనిషి ప్రాణాన్ని కాపాడే వాయువు చలనంతో
జీవిత మెవరి దయినా ఏ నాటి కయినా విలువైనది
అనలం అనిలం కలిసి ఆంతర జగత్తు వెలసేను

# 6. ఆయుధం ఎప్పటికీ

ఆయుధ మవసరం లేని రాజ్యమున్నదా? చరిత్రలో
దుర్మార్గం దుష్టత్వం ఉన్న చోటున తప్పక ఉంటుంది
సన్మార్గం శిష్టత్వం ఉన్న చోటున భద్రత రక్షణలో
కుడి ఎడమల ఇరువైపులలో ! తన ఉనికిని చాటుతుంది

మొత్తం సమాజంలో కొద్దిమంది చేతనే దుశ్చర్యలు
వీటి నెదుర్కొనేందుకు నియతమయ్యేను ఆయుధం
వ్యక్తి భద్రత దేశ రక్షణ ఇరువైపులలో నిఘా
ప్రవృత్తిలో భేదాలతో ప్రవర్తనం, అనుభవ ప్రధానమై

సమాజంలో వివిధ స్థాయిలలో ! పలు విధాలుగా
ఆయుధాలు ! హింసలో రణంలో పాత్రలతో
అలజడి దౌర్జన్యం కల్లోలం స్థితులలో
అస్థిరతను అశాంతిని అణచే సాధనమయ్యేను

కష్టాల భయంతో అశాంతి మాయం కావచ్చు
శాంతమైన స్వరంలో ప్రవృత్తి పయనించేను
వ్యక్తుల క్షేమం దేశం ప్రతిష్ఠ క్షతమవకుండా
ఆగ్రహోదగ్రమైన బీభత్స మేర్పడకుండా

అహంకారంతో ఆక్రమణం అన్యాయం జరిగేంతవరకు
సమాజంలో జీవన భాగ్యం చెదరిపోయేప్పుడు
ఇది మంచికి మాసిన తలుపులు తెరుస్తుంది
మనుషులు మరచిన దారిని దిశలను చూపిస్తుంది

దర్జాకు ఠీవికి తగిన ఉపయోగం ప్రయోజనంలో
పదుగురిలో స్థాయి ప్రమాణాల కనుగుణంగా
పరంపరలో సంప్రదాయ మూలాలతో
ఆధునికానికి అవసరాలు తీర్చే, ప్రధాన విషయం

వ్యక్తి స్వేచ్ఛ సమాజ ప్రగతి తత్కాలంలో అవసరంతో
గతంలో ఇప్పటికీ అలంకార ప్రాయంగా ఉపయోగంలో

శాంతిని కాపాడే ఉత్తమ సాధనం ఆయుధం ఎప్పటికీ!
ఉండేదీ! చరిత్రలో సంస్కృతిలో కలిసిన జీవిత విజయం

# 7. అదృష్ట చక్రం

మనిషే ఆయుధమై అడుగులు వేసేనా?
సమరం వ్యూహం ఎరగని మనో రూపంతో
ఆయుధ మక్కర పడేది పలు సందర్భాలలో
ప్రాణిని మనిషిని కాపాడేను, సద్భావనతో

కవిత్వ మొక స్పందన గుణ క్షేత్రం
వంచన పద గత యానం కాదు
స్వచ్ఛత శుభ్రత నవతతో
అలంకార సుందరతను పొందేను

రాజ్యాంగం పరి రక్షణలో ఆకతాయిల నుండి
కాపాడేను, వ్యవస్థలో సుస్థితికి తోడ్పడేను
ప్రచార నినాదాలతో ఆదర్శ కేతనాలతో
ధూళి పొరలలో దాగితే ఆశయం నెరవేరదు

మాటల పొట్లాలతో నీతులు చాక్లెట్‌లతో
ఎన్ని రుచుల లోనో! సందర్భాలకు తగీ
గురి పెట్టిన ఆయుధ బలంతో రాజ్యాన్ని నడిపేరా?
సమాజాన్ని కాపాడేరా? ఏ సమాజాన్ని? ప్రశ్న తప్పదు

ఉరితీస్తే న్యాయం జరిగినట్లేనా?
బులెట్‌తో ప్రాణం తీస్తే మనిషి బలం పెరిగేనా?
ఊరు అయినా పట్నమయినా నగరమయినా
అందరికీ అందే శ్రమ ఫలాల ప్రమాణాలొకటే

దోషం నేరం గురించి ఆలోచనల క్రమంలో
కోర్టు బోనులో నిలబడడం ఆశ్చర్యం కాదు
పశ్చాత్తాపంలో ఏకాంతం కోరేను మనిషి
స్వేచ్ఛా చరణంలో ప్రజాస్వామ్య యానంలో

హింసకు వెనక నుండి ఆ పనిలో క్రూరత
బుజాన సిల్కు పూల శాలువతో రావచ్చు
సమయ సమయం తెరపై ఎవరే పాత్ర వహించేదీ
తెలియని రహస్యం! అదృష్ట చక్రంతో మానవం

# 8. మార్పు

ఎవరి జీవితం ఏ దార్శనికంలోను ఎవరి బింబం కాదు
ఆలోచనలో అనుభవంలో జీవన శీలంతో ప్రత్యేకం
ఏ ఆదర్శానికో ఏ సిద్ధాంతానికో ఏ వాదానికో
కట్టుబడిన మనో రూపం నడకకు సంకెల కారాదు

వికాసం అభ్యుదయం ప్రగతి విప్లవం మరొకటి
సమాజ శ్రేయో చేతనతో మహా కాల చక్రం అరలు
ప్రేయో రూపాన్ని బ్రతుకులో ఎవరు వదలుతారు
అన్నీ తన అధీనం కావాలని కోర్కెలతో మనుషులు

ఇంకిన నీళ్ళతో శుష్కమైన చెరువో నదియో
దరిద్రా కృతుల సమాజ శ్రేణుల్ని ఎవరు ఏలేరు?
బాధలలో పల్లకియొ రథమో ! కారో! విమానమో
కోరే దెవరు? ఎవరికి దొరకేను? ఎందరికి ? ఎపుడు?

ఎపుడు బడితే అపుడు పాత్రను వేషాన్ని మార్చేరు
రాజకీయ మైన నేటి సంక్షుబ్ధ చిత్రమెదురుగా
ప్రజల జీవన లయను చెదరగ చేసేరు
కాలం విషమతలతో కళా హీనమయ్యేను

త్యాగ ఫలం తనకు పరిమితం కాదు, అందరిదీ
ప్రతి ఒకరి కంద జేయడం నేతల కర్తవ్యం
ఏ ఒకరు నిరాకృతులు తిరస్కృతులు కారాదు
భాగ్యం ఏ కొందరికో పరిమితమై పోరాదు

మనిషిలో అహంకారం తేజో మయం మూల మట్టంగా
ఉండవచ్చు, ప్రేరణ అవుతుంది, సదాశయంలో
ప్రగతికి అభిలాషను కలిగించేను వేగాన్ని పెంచేను
విపరీతంలో ఉచ్ఛ స్థాయిలో అపకీర్తిని తెచ్చేను

వికలమైన స్థితిలో శకలాలయిన రూపం
ఏ లక్ష్యం చేరుతుంది ఏ విజయం పొందుతుంది
మరకలు మసకలు చీకటిలో మెరుపులతో ఆపై
కవితలో జ్వాలాను పుష్ప గుచ్ఛంగా మార్చేను

# 9. రవి చంద్రులతో

కవితలో ప్రతి అక్షరానికి స్వాగతం
అవసరాన్ని బట్టి ఉచితానుచితాల్ని దృష్టిలో పెట్టుకొనీ
ప్రవేశం లభిస్తుంది, భాషపై పట్టుతో
ఏది లోపించినా శూన్యత! మనసుకు తెలుస్తుంది

చదివే వారికీ వినేవారికి సాహిత్య సంస్కృతి
పరిచయ మెంతో కొంత ! ఉంటే మంచిది
ఏదీ వ్యర్థం కాదు అన్నీ సార్థకాలే, వాడుకలో
ఇందులో ఏదీ! ఎవరికీ దేనికీ కట్టుపడదు

అన్ని పదాలకూ గౌరవం కవి మదిలో సమానంగా
ఇది శైలికి నిర్మాణానికి బాగా తోడ్పడేను
గురి పెట్టిన ఆయుధం ప్రేలుతుంది చకితంగా
లక్ష్యం కుదరవచ్చు కుదరక పోవచ్చు ఆ క్షణంలో

ఇది ప్రాణానికి మృత్యువుకూ సంబంధించిన విషయం
ఇది ఎన్ని సమస్యలనో ఒడ్డున పడవేస్తుంది
ఇంటి గేటు దాటగనే ఎదురుగా ఉదయం
కదలే అలలతో జలధి వలె శ్రమ జీవుల కలనం

నాలుగు దారుల కూడలిలో ఒక చోట మూలన
పంజరంలో చిలుకతో కార్డులు పరచుకొనీ
జోస్యం చెప్పే మనిషి చిలుక చేత దృష్టంగా
అదృష్టానికి దారిని చూపే శ్రమ జీవుల భాగ్యంగా

రాత్రి చంద్రునితో చేయి కలిపి రావాలనీ
ఉదయం సూర్యునితో మాటలాడి రావాలనీ

ఆ జ్యోతిష్కునితో తన కోర్కెలు తీరేనా?
తనలో విశ్వాసం దృఢతర మయ్యేనా?

పగలంతా తాపంతో వెచ్చనైన మనసుకు
వెన్నపూతలా వెన్నెల మారేను హ్లాదంగా

నిశి అంతా చల్లదనంతో మంచు బొమ్మలు
సూర్యరశ్మికి కరగి మనసు నార్ద్రపరచాలనీ

# 10. ఎప్పటిదో చిత్ర పటం

ఉన్నవాటిలో అవసరం లేనివి వదలేందుకు
లేని వాటిలో అవసరం ఉన్నది పొందేందుకు
చేతుల్లో విన్నపాలు మహజరులు కాగితాలతో
ఎందరో కష్ట జీవులు సామాన్యులు బారులుగా

అసంతృప్తిలో తాపంలో మబ్బు నుండి చినుకుకై
బయట ఎదరు చూచే ముఖాలు తలలెత్తి
నిరీక్షణంలో కాలం గడపేరు ప్రజలు సమూహాలుగా
పాలకులు నేతలు సమస్యను ఎన్నికలయ్యాక తీర్చేరా?

ఈలోగా కొరతలో విభేదాలు నిప్పులు చెరగేను
కనుల ఎదుట జరిగే చిత్ర విచిత్రాలెన్నో
కవితలో భావనలో రూపాంతరం చెందేను
సమస్య లెన్నో! సృజనలో బహిరంతర్వివేచనతో

ఇవి ప్రకటిత మయ్యేను సమాచార హక్కు వెలుగులో
అధిక భావనతో పక్షాలు పరస్పరం మతి ఆహరణంలో

వాన చినుకులతో కలుపు మొక్క లెదగవచ్చు
ఈలోగా పరివర్తన గతితో ఉగ్రవాద చేష్టలు
భీషణ ఘోషలతో భయదమైన విపరీతాలు
పొగలు సెగలతో సమస్యలు చర్చనీయ గతిలో

శిశిరాకృతిలోనున్న సమాజ తరువు తలపై
పలు రంగు కాగితాల పూల చెండు కిరీటమై
అలంకార శోభతో వసంతాన్ని తలపించేనా?
శ్రామిక చేతనతో కార్య మగ్నులైన ప్రజల దృశ్యం

రాత్రి చల్లదనంతో మంచు బొమ్మలయిన స్థితులు
ఉదయ రశ్మిచే కరగి ప్రవాహకతను పొందేనా?

లౌకిక జగత్తులో వర్తమాన తలంపై ఊరటగా
మధ్య మధ్య కబడీ నుండి క్రికెట్ ఆటల సంచిక
వీధిలో ఎదురుపడే కష్ట జీవుల ఫాల తలంపై
ఆశా రూపానికి వ్రేలాడుతూ రంగుల చిత్ర పటం

# 11. వీడని బంధంతో

స్వచ్ఛమైన హృదయంతో స్వేచ్ఛా పథంలో శిష్టులు
మౌనంగా ఉండేరా? నిశ్శబ్దంగా గడచేనా?
భావ ప్రసారంలో శబ్దానికి దూరంగా ఉండేరా?
అక్షర పద రుచిరం నిలయం వేరులు ఎక్కడనో?

గగనంలో శిరసుతో జీవన ఘన రూపం
వర్తమాన తలంపైన నిర్మలమైన యశసుతో
తాను మాట లాడక పోయినా సరే!
మరొకరి నోట పలుకు వెడల చేస్తుంది

ప్రజా స్వామ్యం రేఖల దారులలో సవేగంగా
లక్ష్యంలో విజయం కోరే ఇచ్ఛా జగంతో
వేట మొదలు పెట్టి దోష మెత్తి చూపేరు
లేనిది ఉన్నదిగా ఉన్నది లేనిదిగా దిద్దేరు

విషయం తలక్రిందులయి వెలసేనా? అమరేనా?
ఎవరి మెప్పు కోసమో ఎవరి మాట పైనో చెలామణి
రమణీయం వరణీయం రమ్యం హర్మ్యం బదులుగ
వెనుక నుండి సుహిత సుపథ సమాజ హస్తాలు

జన సమూహ ముఖ పంక్తులలో ఆశలు పూయాలనీ
చూచే చూపుల బదులుగ కనులపైన నేరం
మోపబడీ, ప్రజల పేరిట రాజ్యాలేలేరా?
చేసే ఘన కార్యంకై చీకటి సంచులతో వెడలేరా?

మాటలు రాని ఫోటో ముందు నిలబడి
ఏవేవో! కోరిక లెన్నో! ఒకటొకటి
రాసులు రాసులుగా మదిలో ఎప్పటి నుండో
ఇవి తన "స్వంతం" ప్రకటన లేబుల్‌తో నిర్భయంగా

తన చుట్టూ ఎందరు మనుషులు ఉన్నా కదలుతూన్నా
తన నీడ లేంది! తోడుగా కాలం కదలేనా? ఇష్టంగా
కాస్త దూరంలో బొగ్గుల రాసులు! స్తబ్ధంగా
ఏ కాలమయినా సన్మిత్రం! వీడని బంధంతో అంటుకొనీ

# 12. అరచేతులలో

చేతిలో ఆహార పొట్లం! దీనికై ఎన్ని పాట్లో
పేదల కోరిక ఆ రోజు ఆకలి తీరడం
ఆరగించక ముందు కాలం! బహు కష్టమయం
తృప్తి రేఖలో వీచే పవన స్పర్శకు సుఖ కరం

తన చుట్టు ఎన్ని వస్తువులు మనుషులు ఉన్నా
దగ్గరలో తన నీడతోనే ! ప్రీతి కరం
ఇది మరువరాని ఆశ్రయ భావ రూపం
ఏ ప్రాణి పట్ల మనిషి పట్ల వ్యతిరేకం లేని హృదయం

శాంతంగా ఉండేనని పూల వనికి వస్తే
ఒక్కొక పూవు తమ తమ బాధను వినిపించేను
ఇది బాధల తోటగా మారే అవకాశంతో
కల్పనలో వాస్తవం పరివర్తన ముఖంతో దగ్గరగా

సహనం శాంతం ప్రేమ కరుణ ఉదారతల
అయిదు దారులతో కేంద్రమైంది మానవం
జీవన గమనానికి చేతన రూపం వాహనం
అణువణువును కదలిస్తూ నవ వికాస రేఖలతో

ఏ బ్రతుకులో ఏ క్షణం రాయి ఆకృతి పొందదు
అనుక్షణం ఆగని అలల ప్రవాహ మయం
రాళ్ళలో దాగిన నవరత్నాలు దొరకవచ్చు
అవనిపై అస్తిత స్వర్ణ మయం కావచ్చు

బ్రతుకులో ఏ లిప్త! కిరణ స్పర్శచే
కుసుమ రూప మెత్తేదీ తెలియదు
ఫలా కృతిని పొందేదీ తెలియదు
ఈ రుచిరం కవితలో మెరసేను

ఇది మానుష హృదయ స్పందన రికార్డు
అందరికీ అన్ని స్థాయిల లోనిది
మండే అగ్ని అయినా కురిసే జలసేచన అయినా
ఒకటే! పిల్లల అరచేతులలో దూకే నాణేల వలె

# 13. జవాబు కవితయే

చెట్టును నరికి నిలయం కూల్చి మనిషిని చంపి
కలహం వైరం సమరంలో సాధించే దుష్క్రియలో
అల్పమైన స్వార్థంతో అహంకార ప్రకటనం
ఉదార ఘనంతోనే భూమి సస్యమయమయ్యేను

రవిచంద్రులు చుక్కల ఆగమనం నిష్క్రమణం
గురించి అనుమానం లేదు! మనిషి గురించి తప్ప
మనస్సు చేసే ఆలోచనతో అస్థిరతలకు చోటు
జీవన సంచరణంలో ఒడుదుడుకులు! ఆటంకాలు

వ్యక్తి నుండి వ్యక్తి తరం నుండి తరం
యుగం నుండి యుగం పరం పరాగతం
జీవితాలు! నిరంతరం తిరిగే శ్రమ చక్రంపై
లక్ష్యంతో భాగ్యం! పొందే యత్నం! మహనీయం

ఇది ప్రగతికి దారులు చూపే సూచిక
అందరిలో ఉన్న శక్తి ఒక చోట చేరి
వర్తమాన తలంపై భవితకు పయనం
శ్రేయంతో గమ్యం చేరేందుకు యత్నం

రాత్రులు వస్తాయి చుక్కల బలగంతో
ప్రభాత బింబాన్ని నీలిమబ్బు అడ్డు వచ్చే
మిషతో చీకటి కలిగేనని లోపల దాగేరా?
ఇది ప్రతుకులో సమస్యలకూ వర్తిస్తుంది

ఒక మనిషి మనసు ఏ రూపమైన ఎత్తవచ్చు
అగ్ని మయం కావచ్చు సూర్య తేజం పొందవచ్చు
మరొకరిలో జలదమొ చంద్రకళయొ కావచ్చు
దీటుగ ఎదుర్కొనే శక్తికూడ గట్టుకొనీ

రోజు వెంట రోజు చక్రార పంక్తి వలె
హింసతో ప్రచండమైన హృదయం
కరుణతో సమార్ద్ర మైన విజయం
మనిషిలో ప్రశ్నకు జవాబు! కవితయే

# 14. సమస్య జటిలమై

ఆహ్వానం! ఈ సుందర నవ లోకంలోకి
విశాలమైన అవని హృదయం విరబూచేను
నింగి తన కరాలెత్తి ఆశీస్సులతో
చుట్టు చేరిన బంధు మిత్ర జనత స్వాగతం

గాలికి పరచిన శ్రమ కేతనం నీడలో
వివిధ శ్రేణులలో బ్రతుకులు గడచేను
ప్రతి ఒక్కరిలో హృదయాంజలి దృశ్యం
సమాజ విజయం కోరే శ్రమ చేతనతో

ప్రపంచ సంస్థితిలో భాగమైన దేశం
సీమలతో ఎవరో కొందరి దనిపించేనా?
ప్రతి ఒకరికి పీఠంపై వదలని ప్రేమ
ఆయుధాన్ని నమ్ముకొని ముందుకు నడచేరు

నిరంకుశమైన ప్రభుతకు చోటులేని
స్వేచ్ఛలో స్వతంత్రంగా ఆధునిక జీవనం
కఠినమైన వాస్తవానుభవాల శిఖరాలపై
సమాజ స్పృహతో కవి బాధ్యత పెరిగేను

రాజ్యాంగంలో పొందు పరచిన నిజాలెన్నో
అమాయక ముఖాలతో ఎందరికో తెలియనివి
దారిన వెలుతురు స్తంభాలు లేక పోవచ్చు బయట
తానే ఒక వెలుతురు రూపమై పోవలసిందే

చుట్టూ చీకటిలో పయనం! ఆ సమయం
నిశ్చల జల కాసారంలో పడవలాగ
భయంలో మనిషి మనసు అరణ్యమై
కవిత కొొక అవకాశం లభించేను

ఏది కవిత? ప్రశ్నకు వచ్చే జవాబులెన్నో?
ఎవరు మనిషి? అనేది ముందు బయట పడేను
తిరిగే చక్రానికెన్ని కోణాలో అన్ని విభేదాలతో
సమస్య ! ఉక్కిరి బిక్కిరి చేసేను జటిలమై

# 15. ఫల రూపం

అంతరాంతరాలలో కోరిక
మేఘ జల సేచనతో మస్తిష్కం
పలు రంగుల పూల వనం అవాలనీ
ఆయువు క్షణాలు పరిమళితం కావాలనీ

భద్రతకై రక్షణకై అవసరమైనవి
బహు తరహా ఆయుధాల నిలయం
ఎప్పటికీ సర్వ సన్నద్ధంగా ఉండాలని
అందరు శాంతంగా బ్రతికే విభవంతో

అంతరాంత రాలలో కోరిక ఎప్పటికో
అనుభవ జగత్తులో ఆలోచనతో ఆచరణం
దశ దశలో మార్పుల కవసరాలు వరసగా
ప్రతి రుతువు ప్రభావంతో మనుషులు! ఎదిగేరు

చలన మెరుగని పర్వతం శిరస్సుపై పచ్చ తోరణం
చలన గమన గుణాలతో ఆదర్శ మవుతూ మహానది
వ్యక్తి మనసు ఆల్ ఇన్ వన్ దేనికయినా
యుగయుగం మారే నిజ సంస్కృతి ప్రభలతో

అంతరాంతరాలలో కోరిక! ఇప్పటికీ
భూమిపై మనిషి చుట్టు ఎన్ని వస్తువులో! అనంతం
వాటితో అనుబంధం తప్పనిదీ క్రమక్రమంగా
తెలిసీ తెలియని సూక్ష్మమైన భావ జగం! మనసులో

భస్మం చేసే అగ్నికి ఉపయోగ పాత్ర లభించేను
మనిషిలో క్రోధం వేదన వైరం ఘర్షణ బదులు
మనసులో సహనం శాంతం మిత్రత భాగ్యం కవితతో
ఏ పరీక్ష కయినా నిలబడేను శక్తి విలసనం

జలధిలో అలల వలె స్మృతులొకటొకటీ
ఈ లోకంతోనే మతిలో చిరంగా
మనసుకు హ్లాదం స్తిమితం ! అభిమాన ఘనం
కాల దర్పణంలో శ్రమ చేతన! ఫల రూపం

# 16. తమ పనులను బట్టి

ఎవరి కిష్టమైన పని! వారికి విభవం
అది ! దొరకడమే అదృష్ట మందినట్లు
ఉదయ సంధ్య కన్న సాయం సంధ్య వైపే
మనుషులు చూచేది ఎక్కువగా ఏ రోజూ!

ఉభయ సంధ్యలలో జ్వాలా మూలం ఒకటే
ఉదయం ఆగమన పదంలో స్వాగత దృశ్యం
సాయం నిష్క్రమణ పదంలో వీడే చిత్రం!
మనుషులు మరచినవెన్నో జ్ఞప్తికి వచ్చేను

ప్రకృతి మనిషి బ్రతుకు మనసు ఒక సంకలనం
సంశ్లిష్టమైన యోజనతో ఆకర్షణ యంత్రం
ప్రతి ఒక్కరిలో విభిన్నమై రంగుల రూపాలలో
ఎవరి కిష్టమైంది వారు ఎన్నుకొనే స్వేచ్ఛ! తో

భౌతిక జగత్తుకు ఆధారం భూమి
మానస జగత్తుకు మనీష! ప్రేరణం
పోరుబాట పట్టడమంత సులభం కాదు
శాంతి మార్గ మనుసరించడమే బహు సుకరం

అస్తమయాన్ని రోజూ చూచేరు, ఏదో విధంగా
ఏ రోజూ! స్మృతిలో ఒకటిగ కనిపించదు
విషాద ముద్రల్ని కదలిపోతుంది అలవోకగా
చంద్రుడు వస్తేనే కాస్త ఊరటగా ఉంటుంది

అలసిన శ్రమ జీవులు చల్లని రాత్రికై ఎదురు చూచేరు
పగలు ఎండలకు తప్తమైన భూమి సరే సరి

సాయం సంధ్యా దృశ్యం! ఏ రోజూ చూచేది
ఏ రోజూ ఎవరికినీ ఆప్తం కానే కాదు

విరామ సమయంలోకి అడుగుపెట్టిన మనిషి
నిద్రా జగత్తులో కలల ప్రవేశం! అదో! అనుభవం
తీరిక ఉందని గగనంలో చుక్కలు లెక్కించేరా?
తమ తమ పనులను బట్టి గడియారం ముళ్ళను మార్చేరా?

# 17. స్వేచ్ఛలో స్వతంత్రం

స్వేచ్ఛలో స్వతంత్రం వివిధ స్థాయిలలో
మనుషులతో వాస్తవ రూపానికి విలువలనిస్తూ
ఉత్తమ ప్రయోజనానికి సంకల్పిస్తూ చర్యలలో
దార్శనికంతో ఆదర్శం! అక్షర సహ భావనతో

వివిధ వాహనాలు! కాలి నడకలతో పలు దారులు
కవిత్వ మొక అక్షర ప్రపంచం! భాగ్య సీమలతో
ఎందరినో కలుస్తూ మాటలతో గడవడ మొక హ్లాదం
అందరితో పాలు పంచుకోవడమొక అనుభవ బంధం

మతి విభవం పెరిగి మనిషిలో విపులత కలిగేను
అక్షర ప్రపంచానికి గౌరవం విశ్వమయ మయ్యేను
ఆకు రాలి ఎండిపోయి చెట్టు ఇంటి కెదురుగా
సరికొత్త అనుభవంతో పునర్భవం కోరుతుంది

అక్షర ప్రకాశంతో తరతరాల వికాసం
వివేచన లేకుండా ఏదీ జరగదు కవితలో
మనిషి మనిషి జీవితాన భిన్న విభిన్నం
తన వశ మవడం ఒక భాగ్యం ! విజయం

ఆధునికంలో ఉరలే జీవన వాస్తవ కలనం
మార్పులతో ప్రజాస్వామ్య సంస్పృహ ఒక అదృష్టం
ఇది గొప్ప కవిత్వం! ఎవరి బిడ్డలు వారికి ప్రియం వలె
ఆధునిక భావజాలంతో అక్షర నవ విభాత కృతి

తనలో తొలి ఆలోచనయే బ్రతుకునకు పునాది
శాంతి కోరని హృదయం ఉండదు జీవన నిజ గతిలో
జలధిలో పడవను తలపించేను పయనంలో
తప్పని కష్టం పొందే నష్టం ప్రయోజన పరతలో ఉండేదే

ఆవాసానికి గుడిసె నుండి మేడ దాక
నిర్మాణ లక్ష్య మొకటే! సమాజ శ్రేణులలో
వెనుక నుండి సంస్కృతి తేజం! మేల్కొనేను
సోపాన క్రమంలో అంతస్థులెన్నో! పైపైకి

# 18. జీవితం విచిత్రం

అనల చర్యలతో పలు బాధలు పెట్టేవారు
తుపాను వర్తనలో కష్టాలను కురిపించేవారు
పిడుగుల్ని జార్చి అనుకోని భయం చిమ్మేవారు
ఏ యుగమయినా ఏ తరమయినా ఏ స్థలమయినా

తన నిజ రూపంతో బ్రతుకును నడిపించే వారికి
వేష భాష దేశ రుచులు వేరు కావచ్చు
ఆపద ఆటంకం తత్కాలంలో మతి కిరణంతో
చీకటులను దుర్గమాల్ని దాటేను అనాయాసంగా

సంకల్ప బలంతో మానవ శక్తిని నడిపించేను
ఏ రోజు ! అనుక్షణం తనఖీల బ్రతుకు సంతోషమా?
ఇది సాధ్యం కాదని తెలియని అమాయకులెవరు?
దీనికి ప్రతిచర్యగ ! ఎన్నో తంత్రాలు ఉపాయాలు! ఎత్తులు

జిగీషలో మనిషి మనసు ఎదిగేను
గిరి శిఖరంలా దీటుగా నిలిచేను
ఎగసే అలల జలధి వలె ఉత్సాహం చూపేను
వెనుక నుండి జనమత మొక పెట్టని కోటయై

జయానికి దగ్గరగ పోవచ్చు ఘనకార్యం
ఓటమికి దగ్గరగ పోవచ్చు సందర్భం
ఆహ్లాదం ఆనందం ఉపయోగం ప్రయోజనం
ఎవరి అంచనా వారిది ఎవరి నిర్ణయం వారిది

చట్టాలయినా నియమ నిబంధనలయినా
ఆజ్ఞ లెవరివయిన అమలు జరిగేవి మాత్రం
వ్యక్తుల మనో గుణ వర్తనలో కోరికతోనే
గుట్టలుగ పేరుకొన్న సమస్యలొక ఆటంకంగా

రాజకీయ నీతి కొరవడి నిర్వహణంలో
రాజనీతి విభవమెరగని అమాయకంలో
కఠినత క్రూరత రెక్కలపై తిరగడమేనా?
ఉత్సవ మూర్తులుగా ఎవరికి వారు స్వేచ్ఛగా

# 19. ఆగని నదిలా

పవనం తెరచిన కాల మహా గ్రంథంలో
రోజు పుటలలో కవిత్వమొక అక్షర విజయం
ఈ స్వేచ్ఛా కవిత్వం ఒక బహువిధ వస్తు మయం
విశాలమైన జీవన కథా వార్తా వాస్తవ పథం

ఎవరి స్థానం వారిది ఎవరి పుటలు వారివి
చిన్న దయిన వాక్యం నుండి స్ఫుటంగా

పెద్ద దయిన సర్గ వరకు ఆధునికం
మానవ జీవన చలనం సంశ్లిష్టం

ఆలోచన ఆచరణం రైలు పట్టాలవలె
ఏ లోపమయినా! పనికి తగని ఆటంకం
గమ్యం ఉద్దేశించిన నావయో ! విమానమో
ఏ దయినా చివరకు కాలి నడక లొకి! వచ్చేను

పుట్టిన చోట ఊరు నుండి మొదలయి
దిశలలో దారులనేకం, చుట్టూ
వివిధ వాహనాల అవసరమూ కలిగేను
పెరిగే కొద్దీ పోయే దారుల సంఖ్య పెరిగేను

అనల తేజంతో కవిత్వమేర్పడేను
సర్వమానవ శక్తి సమన్వయ నవంగా
హక్కులు మానసికంగా అందరివీ! వర్తించేను
భాషా వలయాలను ఛేదించేను విశ్వమయమయం చేసేను

సమయమేదయినా వాటి అంతట అవే కల్పనలు
చోటు చేసుకునేను, వర్తమాన పాత్ర వహించేను
వర్తమానం లేంది భవితను కోరే జీవితం లేదు
ఎవరి కిష్టమైన పథం వారిది! అమూల్యం

భూమిపై నుండి ఎగసి గగన మందు కోవాలనీ
ఎవరి వాంఛ వారిది పరిమిత వలయంలో
వేగానికి ఉత్సాహం అధికంగా తప్పనిసరి అయి
ఎప్పటికప్పుడు సరికొత్త అలలతో నదిలా కవిత!

# 20. ప్రియం మిన్న

ఇది స్వేచ్ఛా కవిత్వం ప్రజాస్వామ్య నవం
స్పందనలో సహృదయ లయకు సార్థకం
ఆంతర గుణ విశాల విషయ సంస్కృతులతో
ఒక సమయం దారి తప్పవచ్చు, దొరకక పోవచ్చు

లోన ఉన్న నిజం గుర్తింపబడక పోవచ్చు
బయట పడిన వాస్తవం ఇష్టం లేక పోవచ్చు
గుప్త నిధిలా దాగుడు మూతలాడవచ్చు
దీని వెనుక నున్న రహస్యం కవిలో రేఖా చిత్రం

విపణి నుండి ఎంతైనా కొని తెచ్చేది కాదు
ప్రతిభను మరొకరికి ఒప్ప జెప్పేదికాదు
కాలాంతరాన ఏ మిషపైనో బయట పడవచ్చు
అంతా మన మంచికే అన్నట్లుగా తెలిసిందే అనుకునేరు

గతంలోని వికాస భూమికను గౌరవించేను
రోజు రోజుకీ పరిచయాల సంఖ్య పెరిగేను
గగనంలో చుక్కల వలె పృథ్విపై మనుషులు
కావలసిన వేళకు నింగి నుండి ఆప్తంగా
ఆహారం పొట్లం చాచిన అరచేతుల నుండి జారేనా?
ఎవరికేది పైనుండి ఆదుకొనేదీ ఇంతకు తెలియదెవరికీ

తిరిగే శ్రమ చేతన చక్రం సమాజ గతిలో భాగం
నిపుణతను బట్టి స్తోమతను బట్టి ఎవరికేది లభించేనో తెలియదు?

ఎప్పటి నుండో వీడని కోర్కెల సాధనలో
ఉద్యమ మొక పీఠంగా మారేను సక్రియలో
చేతిలో ఆయుధంతో పొందిన విజయాలతో
బ్రతుకులో కష్టాలు నష్టాలు బాధలు కూడా
విస్ఫులింగం కావచ్చు, ప్రహారం కావచ్చు బీభత్సంలో
శాంతి లక్ష్యంగా సుమ సేచన జరగవచ్చు

లోన ఉన్న మంచి పైకి తేలిన వెన్న ముద్దలా
చంద్రుడు! లోకానికి ప్రీతికరంగా కనిపించేను

# 21. అన్వేషణ

ఇష్టమైంది ఎన్నుకొని ప్రగతి పథంలో వ్యక్తి
స్వేచ్ఛకు సాకారం కల్పించేను సార్థక మొనరించేను
మౌనం వహించిన పర్వతం, ఒంటరిగా
తన తలపై జలపాతం కోరుతుంది

పచ్చదనం ఆర్ద్రంగా పరిసరాలు శోభాకృతి పొందాలని
స్మృతిలో గతం చల్లని నీడలా నిలిచి పోవాలని
కోరిక నెరవేరకపోవచ్చు కానీ అనుకోవడం సహజం
ఉన్న కాస్త సమయాన్ని ఆవహిస్తుంది, ఆహరిస్తుంది

సమాజ వలయం నుండి జీవితాలు, ఆపై
విశాల ప్రపంచం లోకి విశ్వమయంగా
మనిషి ప్రకృతి ప్రాణి వస్తు సముచ్చయం
హృది మది బలంతో, పరివర్తనం ఆధునికం

మానవీయ మొక అనుభవ వాస్తవం
భౌతిక మానస సమ్మేళనంతో
వివిధ నిష్పత్తులలో జీవన రూపం
ఎవరికినీ ఏ నమూన వర్తించదు

నిరాశా జీవులలో మనిషి భయం లేకపోలేదు
క్రోధం నేరం దోషం తెలిసీ తెలియని ప్రజలు
భూమి నుండి నింగిదాక! ఆలోచనా సోపానాలపై

దగ్ధమయిన దేహం బూడిద రాశిలో
తెలిసిన మనిషిని స్ఫురింప జేసేనా?
ఇపుడు దేని కోసం వేచి ఉండేరు?
పుష్పం కోసమా? రత్నం కోసమా? వెదకేరు

వెనుక నుండి గళస్వనం సన సన్నగ
తీగెలా తోచేను సిగరెట్ అంటించేందుకు
"నిప్పు రవ్వ అవసరం", బూది వైపు నడచేరు

# 22. అన్నిటికీ మిన్నగా

స్మృతిలో గతం దయచేస్తే చాలు! ప్రేమలో
నిష్క్రమణం ఆలస్యమవుతుంది అనుబంధాలతో
కాలాన్ని ఆవహించి తిష్ఠవేయ చూచేను
వర్తమాన క్షణాలపై ఆయువు ఉన్నంతవరకు

మహా తరువు నీడ శ్రమ గతిలో ఆశ్రయణీయం
వర్తమానానికి గొడుగు వలె ఎప్పటికీ అవశ్యంగా
బ్రతికే సమాజంలో ఆపై చోటుతో ప్రపంచం
తోడుగా ప్రాణ వస్తు సముచ్చయం విశ్వమయం

భూమి నుండి నింగిదాక ఎన్నిటితోనో పరిచయం
వ్యక్తిని శిఖరాయమాణ స్థితిలో కనిపింప చేసేను
మనుషులు తీరికలేని క్రియా కలాపాలతో నిరంతరం
జననం నుండి చివరి దాక! అనుబంధం దృఢతరమవుతూ

మండే ఎండలకూ అగ్నులకూ నీడ దగ్ధమవదు
దారిన మనిషికి ఈ మాత్రం విశ్రాంతి అవసరం
వర్తమాన క్షణాలపై ఆరోహణ మెప్పటికీ
ఇది ఆంతర రూపానికి ఉన్నతి చేకూర్చేను

రాత్రులు ఇంటి గోడలపై వెలుతురులో నీడలు
భూతాలయి కొందరికి భ్రమలో మానసం
నిరాశ నిస్పృహలో అపాయాలతో ప్రమాదాలతో
దిశ నుండి దిశకు ఆందోళనంలో డోలనం అనిశ్చయంగా

శ్రమ జీవుల ఆశా రూపాల్ని నిలబడ జేసేనా?
మనుషుల గుణవర్తనలో భేదం అస్తితను తీర్చేను
తొలి ఉదయ రశ్మి లిప్తల్ని పునర్నవ మొనర్చేను
రవి బింబం మనిషిలో అతీతాన్ని స్మరింప జేసేను

ఇది జీవన దృశ్యాల ప్రపంచం, కవిత్వ కళతో
ఎట్లా ఉన్నా ఎవరి బిడ్డలు వారికి మిన్నగా ప్రియం

# 23. శైశిర మూర్తులు

చేతనకు బదులు ఉగ్రత పై చేయిగా
పైని జలదం కయి చేతులు చాస్తే
మానుష తేజంకై దృష్టిని ప్రసరిస్తే
అనిలం తోడుగ అనల శిఖలు వరసగా

ఉత్సాహంతో ఉద్వేగంగా అనితరమై
తమ తమ తీవ్రతలతో ఉదగ్రంగా
ఆగ్రహం ఆవేశం అవేగం ముద్రలతో
అనల చిత్రాలు పచ్చదనం మరపించేను

అసమానత అన్యాయం పీడనం ఆందోళనలు
నిరసిస్తూ ఘర్షణలకు శమనం మాటలేదు
సమాజ సకలాన్ని వికల పరచే విధ్వంసంతో
ఆ పని అయిపోయాక ఎవరి దారిన వారు!

సృజన ఊసులేదు నిర్మాణ ప్రసక్తి లేదు
ద్వేషానల చతురతలో శత్రు భావనతో
శ్రమను వదలి ఎత్తులను వరించేరు
ఇంతవరకు కనిపించని మార్పును కోరేరు

జనతకు కావలసిన అవసరాలు మరచి
ఎప్పటివో యక్ష ప్రశ్నలకు జవాబులుగా కొన్ని
కాలం గడిచేను విషమ చర్యలతో
వికాస యోగాన్ని మరచి భయ భావంతో

చుట్టు రాతిగోడలు కోటలా రాజకీయం
లోపల జరిగేది తెలియని రహస్య తంత్రం

లోపలికి వెళ్ళే దారి తెలిసినంతగా
బయటికి వచ్చే దారి తెలియని అమాయకులు

ప్రజాస్వామ్య హృదయాన్ని సర్జరీకి అర్థంగా
మార్చే యత్నంలో కుటిల చర్యలు వెలసేను

పొగలు రేగి సెగలు తాకి ఉక్కిరి బిక్కిరి అయ్యేరు
సామాన్యులు! శిశిరంలో రాలిన ఎండుటాకుల్లా ! కదలేరు

# 24. అన్నిటికీ అవకాశం

అక్షర పద ఘటితమైన నిలయం కవిత
అగ్ని మబ్బు పూల గుత్తులు ఆయుధ సంకేతాలతో
దేనినయిన స్వీకరిస్తుంది లక్ష్యానికి సంసిద్ధంగా
దౌర్భాగ్యం సౌభాగ్యం జీవన విహగానికి రెక్కలుగా

సమ భావం సహదృష్టి సహ బంధం సహ గమనం
జీవన వాహన యంత్రానికి చక్రాలయి అమరేను
మౌన ముఖంలో వెలుతురు ఫోకస్
మనో జగత్తును చూప చేసేనా?
ఇది కవి దృష్టికి సాధ్యమైంది కవితలో
మనస్తత్వ విశ్లేషణకు తలుపులు తెరవ బడేను

పేదరికంలో అమాయకం అడవిదారి పట్టించేను
ఏ వాదం ఏ దార్శనికం శాస్త్రీయంగా జరిగేను
ఏ నియమ నిబంధనలు గతిలో
కాళ్ళకు సంకెల అయి వర్తింప రాదు

పయనంలో ఆటంకంలో ఫలితం మారేను
ఉన్న వేగం తగ్గి నిరాశకు లోనయ్యేను
దాపరికం లేని నిజంతో ఆకర్షణ సహజం
వెల తెలియని అనుభవ సంపదలో భాగమయ్యేను

ఏ దేశ మయిన ఏ జాతి అయిన ఏ మనిషి అయిన
భౌతిక మానస వైపులతో నాణేల వలె చెల్లేను

ఇంత దాక పొందే ఉత్కంఠలో అదృష్టం
ఇక బయట పడేది జన మత ప్రకాశ రూపం
జరిగిన ఎన్నికల ప్రకటనల స్వర్ణ లిప్తలు
దేశ భవిష్యన్మహా పథ సంకేతం కావచ్చు

ఇది స్వేచ్ఛా కవిత్వం భిన్నం జన జీవన దృశ్యమయం
గడ్డి పోచ నుండి మహా తరువు దాక
పల్లె నుండి మహా నగర ముఖం వరకు
ఉదారాశయాల వివిధ వాద మేళనం కళాత్మకం

# 25. ఎవరి స్పందన వారిది

ఎప్పటిదో? దరిద్రం! ఇప్పిటికీ సమూహాలుగా
శ్రమ జీవులు! ఆహారం దొరకని స్థితి దారుణం
తరువాత కావలసింది! వసనం అచ్ఛాదనకు
ఆపై ఆవాసం ఆశ్రయం ఏ నీడనో! ఏ పంచనో!

విద్య విజ్ఞానం సాధారణ జీవనంలో లౌకిక విషయం
స్తిమితం సుస్థితి! చిర సమాజ బందువులు!
ప్రతిరోజు డైరిలో మారే పేజీ వలె
జీవిత మొక వాస్తవ దృశ్యం! అనివార్యంగా

అభిమాన ఘనంతో ఆయువు అభిలాషామయం
పదవులకై పీఠంపై ఆలోచనా ప్రసారం
ఉన్నస్థాయి నుండి పెరిగిన కొద్దీ
పోను పోను సరికొత్త సమస్య లావరించేను

క్షణ క్షణం లహరి ననుసరించి లహరిలా
ఒకదాని నొకటి అందుకొని ముందుకు
పోవడమే కర్తవ్యం! చలనంలో బాధ్యతతో
ప్రమాద మెరుగని పయనం కోరేరు! గట్టుదాక

ప్రతిభ చేత సృజన డిటోపై దృష్టి ఉండదు
"నవా" దృష్టిచేత విశిష్టతను ఒలికేను
గతానికి చెందిన పుటలేవి ఖాళీగా ఉండవు
వర్తమానం పుటలు ఒత్తిడిలో జగాకై రెపరెపలాడేను

కవుల నుండి కవులు భేదించడం లోనే ప్రత్యేకత
స్వేచ్ఛలో స్వతంత్ర వ్యక్తిత్వం! తప్పునిదీ, ఒప్పినదీ

డైరీలో ఏ పేజీ కవులకు మరో పేజి డిటో అవదు
ప్రకృతితో సంవదిస్తూ మనోలోకంలో పూర్ణత చేకూరేను

సమాజ కేంద్రంగా ప్రకృతి ఆధారంగా
మానవ బంధంతో ఈనాటి కవిత్వం
మనస్తత్వ ప్రకాశంతో అంతర్గుణ రేఖలతో
ఆధునికం జగన్మయం ఎవరి స్పందన వారి స్వంతం

# 26. మిక్స్‌డ్ బ్యాగ్

బాల్యం నుండి పరిణత రూపం వరకు
వ్యక్తిలో శక్తి ప్రసారాల విజృంభణం
ఆలోచన ఆచరణం కలిసిన ప్రభావాల
లౌకిక తంత్రంతో సమాజ నిర్వహణం

సమాజ పథ మెరగని మనుషులు ఉండరు
వికాస రశ్మి కోరని మనసులు దొరకవు
పరితాపం సంతోషం సంవేదన పరిశుష్కత
సమార్ద్రంగా బ్రతుకులు! మహాకాల విభవాలు

ఒకటొకటి తమ తమ శక్తులను చూపేను
బ్రతుకులో కవితలు ! కవి సమ్మేళనం వలె నై
మేధ నుండి మధ్య మధ్య విద్యుత్ప్రసార దృశ్యం
సంస్థితులయి ప్రభలతో వెలిగేను బల్బుల వలె

ప్రతి ఒక్కరిలో ఒక రమణీయ జగద్విభవం
చీకటి మాట లేదు మనో మయ లోకంలో
కాలానికి అవరోహణం లేదు, ఆరోహణమే
వలయాకృతులలో, ఇది ప్రజ్ఞకు నిదర్శనం

పరివర్తనలో సరికొత్త లోకం అన్ని స్థాయిలలో
ఇది తాత్విక కవిత కాదు, మానవ జీవన వాస్తవం
నేటి జీవితాలు అర్థమయితే
ఈ కవిత్వ మర్థమయి నట్లే

చీకటి రాత్రులు వెలిగే కొరకంచులయి కదలేరు ఒకరు
పగటి వేళల జల ధునులై సాగేరు కొందరు

హిమశిలలై కొందరు, పూల గుత్తులై మరొకరు
సంశ్లిష్ట సమాహారం ఇది అందరికీ చెందిన మిక్స్‌డ్ బ్యాగ్

చీకటికి రంగులు దిద్దే ఆలోచనలో కొందరు
వెలుతురులను సాటిగా తీర్చాలని మరి కొందరు
ఎవ్వరేది అయినా ఏది  కావలసినా, కానీ కాకపోనీ
మనిషి మనిషిగా నడవడమే గమ్యం చేరడమే ముఖ్యం

# 27. కాలాన్ని జయిస్తూ

క్షణాలు పూలయినా మణులయినా నాణేలయినా
చేతిలో నిలిచేవి కావు, జారిపోయే అలలవలె
కాల మహా ప్రవాహంలో కనబడకుండా పోయేను
అక్షర యోజనతో కవిత! కాలాన్ని జయించేను

మండే పొయిపై శ్రద్ధ లేని మతిచే పాల పొంగులా
ఒక విధం బ్రతుకులో కొన్ని ఘట్టాలు తప్పనివీ
హద్దుల్ని దాటి అనుకోని ప్రమాదాలతో దోషాలతో
వ్యక్తినీ సమాజాన్ని చుట్టుకొనేను ప్రభావాలు

ఒకే ఒక విడతలో ముగిసే ఆయువు “రిన్యూ’ కాదు
జీవ వంతమయిన స్థితిలో టేక్ ఒకటే బ్రతుకులో
ఏ రోజూ డైరిలో తెరచిన పుటవలె ప్రత్యక్షం
శూన్య ముఖంతో వచ్చి భావ నిర్భరమై తరలేను

విశేష సందర్భంలో పనికి వచ్చేది, అయింది
కఠినమైన రాయితనం పొందేను! సులభంగా
శిల్పాలు కావచ్చు గౌరవ మర్యాదలు పొందవచ్చు
దేవతలై పూల దండలను వహించవచ్చు

మనసులో చీకటికి సమయ మంటూ లేదు
బ్రతుకులో సందర్భం అనువుగ ఉంటే చాలు
దుఃఖమో విషాదమో మెరుపులా మెరసేను
హద్దులు మారేను, జీవన సార్ధకత కోరేను

అక్షర యోగంలో సూర్య చంద్రుల కిరణాలు
మనో ధైర్యం ఇచ్చేను, ఆశకు పూర్ణాకృతి నిచ్చేను
కవుల దృష్టిలో లక్ష్యంలో ప్రయోజనంలో వేరయి
విభేదించవచ్చు వాదమయినా పక్షమయినా వర్గమయినా

జీవ వంత మయిన స్థితిలో ఒకే దీర్ఘ జీవితం
కవిత్వ కళ దార్శనికం కలిసిన రమణీయ రూపం
ఊయెలపై ఊగుతూ దిశలను స్పృశించాలనీ
మనిషికి మనిషికి మధ్య చెదరని వంతెన అవసరమవుతుంది

# 28. స్వేచ్ఛా పథంలో

మనుషులతో మనుషులకు సంబంధాలవసరం
ఇది మానసికంగా హ్లాద బింబమై ఆదుకునేను
ఏ పని అయినా హేతు దృష్టితో నిర్దిష్టం కానిది
సాధించే ఉపకరణం లేనిది ముందుకు సాగదు

ఎక్కడెక్కడో సజావుగా జరిగి పోతూంటే
నివాసం దేనికి? అదొక మోయలేని బ్రతుకుగా
మనసును తన పనిని చేయ నీయదు స్వేచ్ఛలో
ఇతరుల చేష్టలతో కష్టం నష్టం ఆపదలు బాధలు

ఎక్కే గడప దిగే గడపతో ఉన్న చోటునే
దిగబడిపోతే ఉద్యమ గతి శీల మెక్కడుంది?
సంస్కరణ పరివర్తన విప్లవం దేని కయినా
మనిషిలో చేతన సాకార మయ్యేను విజయ స్పృహతో

లేనిది ఖజాన శూన్యంగా వ్రేలాడే జోలె
సమాజ రూపం మారే అవకాశం కోల్పోయేరు
దీక్షా స్ఫూర్తితో ప్రజలకు తప్పని అవసరం
ఆరోహణంలో ప్రతి మెట్టుపై త్యాగమూర్తి, ప్రేరణగా

ప్రయాణంలో రైలు ఆగిన ప్రతి స్టేషన్‌లో దిగేరా?
గమ్యం మరచేరా; ఎక్కడ బడితే అక్కడ దిగేరా?
లక్ష్య సిద్ధికి సంకల్ప బలంతో యత్నం అవసరం
ప్రగతిలో మనిషి వెనక్కి నడవడం జరగదు

చేసే పనికి అంకితమై పోవడమే జరిగేను
బ్రతుకులో కోరిక పూలు పూయవచ్చు
కంటకాలు ముఖాలెత్తి తమ ఉనికిని తెలిపేను
లక్ష్యాల్ని చేరుకునే, పని ఒక శ్రేయోరూపం

పొలాలలో కోతలకు పనికి వచ్చే కొడవలిని
మనిషి మెడపైనొ కత్తుకపైనొ నిలిపేరా?
ప్రస్తుత సమాజ దృశ్యం విషాద రేఖలతో కూడీ
స్వేచ్ఛా స్ఫూర్జితమై స్వతంత్ర భావనతో, ఉద్యమ కళతో

# 29. తెలియని నిజం

న్యాయం కై విద్యుదావేశం ఉద్యమంలో భాగమై
వెలిగే బల్బులా మనిషి ముఖం ప్రకాశించేను
విద్యుత్ ప్రసరణ గతి నిలిచిపోయి
ఏ చీకటి కుటినో తలపించేను

వెలుతురులో నీడ మనిషి నంటుకొనీ
నీడలేని మనిషి రూపమెచట దొరుకుతుంది
నీడతో అనుబంధం విడిపోరానిది
చల్లని హృదయంతో ఆశీర్వస్త్రాలతో

వెలుతురు నీడల బొమ్మల ఆటలు సాగేను
జీవన గతి రేఖలతో వ్యూహాలయి
కాలంతో ఎపాటు రోజు మిత్రం కావచ్చు
కాలాని కెదురుగ ఆ రోజు! శత్రువు కావచ్చు

ఏ పూవు పరిమళం చెట్టుకు తోటకు మితం కాదు
మనిషి మనిషిని స్పృశిస్తూ విశ్వమయ మవుతుంది

నిప్పులతో పని! ఏ ఇంటిలోను ఉన్నదే
బూడిదతో పని! బ్రతుకు చివర తప్పనిది

పవన డోలికలో అటు ఇటు తూగుతూ
వచ్చే పరిమళ లహరులు సంస్కృతిలో సారం

ఆకాశమెంత విశాలమూ ఉన్నతమూ అయినా
కాలం తల ఎత్తి, దారి చేసుకొని పోయేను

మనిషిలో మహనీయం అల్పీయంగా మారే
క్షణాలు! బ్రతుకును పెను బండగ మార్చేను

నష్టం అయితేనో! ఎవడికి “వాడు”
ఇష్టం అయితేనో? ఎవరు తమరు?

గౌరవ మర్యాదలు కోరేరు అభిమాన ఘనులు
రాజ్యమేల చూచేరు సమాజ చలనంలో సంరంభంతో
ఉండి ఉండి విజృంభణం తీవ్ర చర్య బాపతు
సర్జరి నుండి షాక్ ట్రీట్ మెంటుకు దశదశలో

# 30. తెలిసిన వాస్తవం

భూమి ఎంత గిరులు ఝరులు జలధులతో
దుర్గమ మయినా నిరోధకాలయినా సాగ రాని వయినా
కాలంతోపాటు కఠినమైన వాస్తవాలు ఎదురుగ
దిశల నావహించి పురోగమనంలో దృఢ సంకల్పం

చీకటి గురించి బాధ లేదు చింత లేదు
ఇది వ్యక్తుల ఆరోహణలో మానసికంగా
ఎంత దూరమయినా ఎంత ఎత్తు అయినా
ముక్కలుగా మెట్లకు బాగా ఉపయోగపడేను

మట్టిలో కలిసిన అశ్రువు! పునర్జీవితం పొందేనా?
విషాద తరువుకు బీజమై హ్లాదమై నవమై
తెలియనిది తెలియనట్లు ఉండడం అమాయకం
తెలియనిది తెలిసినట్లు ఉండడం చతురం

జీవన పుట బంధం మేఘం, ప్రయోజనం బహు విపులం
వాన చినుకులు అక్షరాల్ని వదలుతూ పోతుంది
కవితలో పద చలన వాక్య మనోహరంగా
కవిలో ఉల్లాసం ఉత్తేజంతో సరి కొత్త లోకం

మనసుల ఆవహించి ఆక్రమించి ఏలే
పుష్పాల నెవరు నిరాకరిస్తారు, మరుస్తారు
గుండెకు హత్తుకొనీ బ్రతుకులు పరిమళభరమయ్యేను
అందరికీ ప్రీతి పాత్రం, ఎన్నిటికో సంకేతం బ్రతుకులో

దేనికీ చిట్ట చివరి మాట అంటూ లేదు
వస్తువు ఒకటే, విషయాలెన్నో ఉపకరణాల వలె
దీనికి మొదలు ఏదో తెలిసినట్లు ఉంటుంది
చిట్ట చివరది మాత్రం తెలియని రహస్య నిలయం

భౌతికాశ్రయంతో సృజనతో సంపన్నమై
అద్దంలో ప్రతిబింబం కాదు, సృజన లోకం
శ్రమ జీవన భాగ్యంతో పూలతో పంటలతో
ఇది తెలియని నిజం, తెలిసిన వాస్తవం

# 31. వెలుతురు ఫోకస్‌లో

ఆశామతి వెలుతురు ఫోకస్‌లో
బాధా నిశి తలపులకు సుదూరంగా
తిరిగే అశాంతి చక్రం పై ఎన్ని నిరసనలో ఉద్యమాలో
సంధ్యా దృశ్యంలో అనల కీలల్ని తలపిస్తాయి

ఒకరికొక స్వవృత్తి పరం
మరొకరికి ప్రవృత్తి గుణం
సంక్షోభం తేరుకొనీ శుభ్రమై స్వచ్ఛమై
శిఖరాలుగ మకుటాలుగ! మనో నిలయం!

ఇది మనిషిలో పునర్జవానికి నిదర్శనం
ఉత్సాహం నింపేను, ఉత్తేజం కలిగేను క్షణాలలో
నిరాశ కవకాశం లేని దారులెన్నో
లేంది! ఈ సమాజ మెలా ఉండేదో?

తలుపులుతెరవబడి చూచే వికాస ముఖాలతో
పనులకు దిశలెన్నో? ఏదో ఒకటి ఆకలి తీర్చేనా?
ఆపైనే వికాస భాగ్యాలతో ప్రమాణాలు
సంస్కారం హెచ్చే కొద్దీ అనుభవ స్థాయి పెరిగేను
అవసరాల్ని బట్టి వస్తువు విలువలు పలికేను

నిరాశ రాజ్యమేలే అవకాశం రాకూడదనే
ప్రజాస్వామ్య ప్రయోజనం దృఢతరమై నిలిస్తేనే

ఆశామయమైంది మనిషి జీవితమే కాలంలోనూ
జారిపోయిందని పునరాగమనంతో వెలయాలనీ
దురాశ ప్రాపకం కయి తారాడేను చోటుకై

అందలమెక్కించలేదు పీఠం చూపించలేదు
ఆశకు తోసుక పోవడమే అప్పటి పని
ధైర్యంతో ప్రజ్ఞ కలిసిన స్థానం! చెనక రానిదీ

ఆకలిలో బయలుదేరి మనిషి దాహం తీర్చే
నదులతో పరుగెత్తేను, అధికారంతో రాజ్యం! ఏలేను

# 32. జీవన రాగం

ఎంత దూరమయినా ఎన్ని ఏండ్లు గడచినా
అవని దారి ఇస్తుంది నింగి దివ్వె నిస్తుంది
పైన గగన తలం క్రింద అవని తలం
మధ్యలో మనిషి తనకు భద్రకరంగా

ఆవాసం కోరేను సంతోషం కలిగేను
సమస్యను పట్టుకొని వ్రేలాడేరు
తానేదో గెలిచిన యాత్ర జరుగుతున్నట్లు
ఓటమి నొప్పు కొనని ధీరులు యానంలో
జీవన గతితో ఎప్పటికప్పుడు
అనుభవ వాస్తవంలో ఫల రూపంకై

ఉత్ప్లవనంలో చూపుల కందని ఎత్తులో
తిప్పుతుంది చూడని దృశ్యాలను చూపేను

ఎండిన తరు శాఖలా
ఇసుక మేటలలో నదిలా
అపుడపుడూ నిరాశ! కల్లోల పరుస్తూ
సృజనకు చేతన గుణం ఆశామయమై

గగనాన అవతరించిన మేఘం
జీవన గతిలో చినుకులు రాలిస్తే
మనిషిలో ఆశాబంధం! నవనవంగా
పచ్చని శాలువతో లోకం ప్రత్యక్షం

నిరాశ ఉపయోగపడేను కొన్ని పనులలో
పదును కత్తి పిడికిలికి జడాకృతియై
ఎదురుగ తెరచిన ఆశా ముఖ ద్వారం
అందరికీ అవకాశం! జీవన రాగంతో

# 33. ఆశా నిలయం

ఇల్లు వసించేది, కుటుంబానికి పెద్ద ఆసరా
కొన్ని పరిమితులతో వీడరాని అనుబంధంతో
ఆవాసం నిలయం సత్రం మరొకటి ఆశారూపం
సంతతకి హక్కుగా మూలానికి ప్రతిష్ఠగా

ఇంటి కిటికి నుండి కనిపించే బయటి దృశ్యం
వచ్చే గాలి సోకే రశ్మి మనసును స్తిమిత పరచేను

ప్రకృతి తీవ్రతల నుండి
మనుషుల విపరీతాల వరకు
వదలిపోయే కాలం బాధ్యతను
సమాజ బుజాలపైకి నిశ్శబ్దంగా

తరం నుండి తరం పరివర్తనలో
సమస్యలు మారేను వేరయిపోయేను
ఆశా రేఖలపై బ్రతుకులు తూగాడుతూ
బాధల నుండి ముక్తమయ్యే ఆలోచనలో

భూమిపై నసించే మనిషిలో కోరికలు
వ్యక్తి పరిమితుల్ని దాటి విశ్వామయమయ్యేను
గగనంపై మనిషి దృక్ప్రసారం సహజం
విహరణ పథకాలెన్నో, పోస్ట్ పోన్ అయ్యను

సాధన సంపత్తితో వైజ్ఞానిక నైపుణి ముఖ్యం
ఆశా రూపం విరాట్ మయమవుతుంది ప్రతిభచే
చిన్నవౌ! పెద్దవో ఆశలు లేంది? బ్రతుకు లెక్కడ?
గుహలోనా? వనిలోనా? ఏ రోజునకారోజు చేరుతూ
రాసులుగా నై గాలికి రెపరెపలాడేను 'పుటలు'

చరిత్రలో అలంకార పాత్రను వహించేవి కావు
మానవ జీవన పూర్ణతకు ప్రగతి రూపమిచ్చేవీ
విజయంతో మనుషుల సమాజ శక్తిని పెంచేవీ

# 34. మారక మిత్రంతో

నిరాశలో నిస్పృహలో అసువులు బాసిన వారెందరో?
తమ ఆశయాల సాధనలో ఆశల ఒత్తిడిలో
అందరి నేపథ్యం ఒకటి కాదు, వివిధలతో కారణాలు
తీవ్రమైన క్రియాశీలత విపదలకు దారితీసేను

బ్రతుకులో ఓటమిలో క్రుంగిన మనశ్శిఖరం
కూలిన ఆశా సౌధం వ్యక్తితకు క్షతి కలిగించేను
ఆశల చయనానికి చిన్న పెద్ద స్థాయిలు లేవు
గుడిసె నుండి మేడ దాక ఏ నివాసి అయినా కావచ్చు

దూలానికో తిరిగే ప్యాన్‌కో హత్యకు ఉపాయాలెన్నో
జలధిలోనొ పై అంతస్తు నుండో, ఆవేశంలో
ఆ వేళకు ఉద్రేకంలో ఏది తడితే అది ఖాయం
ఆ పని చేయడమే! పిడుగులా వార్త! వినవలసిందే

ఎదురుగా ఆవరించిన శూన్యంలో ఒంటరియై
నేపథ్యంలో బలమైన కారణం! ఆ వ్యక్తి పరమై
విపరీతమైన నృత్యం దుర్భరతలో ఆత్మహత్య మెరసేను
చీకటిలో నల్లని గండు పిల్లిలా సమయం! మరణ వాహనంలా

ఇది నిరాశలో దురాశనో, బాధాక్రాంతమైంది
కళ్లు మూతలు బడి తనలో శూన్య ప్రపంచంతో
హద్దులు దాటిన నిరాశ ఎక్కడి కక్కద! స్తబ్దత
బ్రతుకులో విస్తృతినీ ఉన్నతినీ ఖండిత మొనర్చేను

అవనిపై పాత వాహనం వదలి వేసి
నింగిలో లోహ విహగం కోరేను మనిషి
మనిషిలో బలహీనత జీవితాన్ని ఏలేను
ఇది ప్రమాదకరమై విచిత్ర స్థితిగా ఏర్పడేను

ఇది విపరీతమైన మానసిక స్థితి ఫలితం
ఎప్పుడేమి చేసేదీ తెలియని విచిత్ర విషయం
మనిషిలో ఆశ అగ్ని రూపమెత్తవచ్చు అమాయకంగా
కత్తిలా దూయ వచ్చు దూకవచ్చు మారణ మిత్రంతో

# 35. ప్రేరణతో మానవం

ఆశలేని భూమి మట్టి జలధిమనిషి ఉండేనా?
విత్తు చివురు కొమ్మ తరువు బ్రతుకు ఉండేనా?
ఆశా మయమీలోకం యావత్తు సమాజ రూపం
మనిషిలో ఆశలు చుక్కల వలె లెక్కలు తెలియనివి

ఆశా బంధంతో మనిషి జీవన సార్థకతను పొందేను
నిరాశ ఎక్కడి కక్కడ విచ్ఛేదం ప్రదర్శిస్తుంది
సకలాన్ని వికలం చేస్తుంది విభేదం సృజిస్తుంది
ఆశాస్వరం వినిపించని గళం లేదు రాగం లేదు

భూమిపైన అడుగు పడడంతోనే ఆశామయం జగం
దీనిని తన వశం చేసుకునే మతితో చలనం
చేసే పనిలో మహనీయతను బట్టి
అసలు పేరు మారుతుంది అన్వర్థంగా

అవనిపై మనిషి నడకలో నది కదలుతుంది
మాటలో ఉపదేశం, ఆలోచనలో దార్శనికం
మహానేత మహా కవి ఎందరో మహనీయులు నిర్మాతలు
మనుషులు! విశిష్టమైన చరిత్రతో, కాల దర్పణంలో

చీకటిలో వెలుతురు దివ్వెయై దారి చూపే
మనిషి ముఖం చూస్తే ఉల్లాసం ఉత్తేజం పొందేనా?
క్రుంగిపోయి శిథిలాలలను పోలినవయ్యేనా?
కొడిగట్టిన ఆశను తళతళాలాడించేనా?

చూడని జగత్తును పరిచయంచేసేను
మనిషి మనిషిలో తీరు తీరుబంధాలను స్థాపించేను
సారభూతమయిన ఆదర్శానికి చిహ్నం విగ్రహం
తప్పే దారిని సరి చేసే అలార్మ్ స్వరంతో

ఊగే మనసును స్తిమితం చేసే మౌనాకృతి
ఇవి చరిత్రలో నిలిచిన అయస్కాంత విజయం
తరాలు తరలిపోతున్నా నిశ్శబ్దంగా కనుల ముందు
ప్రేరణ గుణాల్ని కోల్పోని విజయంతో నవ మానవం

# 36. ఎవరికేది అవసరమో

నిర్మోహ మాటంగా నిరాశ వదలబడాలి
నీళ్ళ చెరువులలో చేపల కాహారం గానో
అగ్నితో పనికయి ఎండు కట్టెలు గానో
ఒక స్థితిలో కరుణను చూపుతుంది హృదయం

స్వతంత్ర మయిన ఆశకే ఆశ్రయ మక్కరలేదు
స్వేచ్ఛలో శక్తులకు దిశలన్ని తెరవబడీ
సమస్యను ధైర్యంగా ఎదుర్కొనే దృఢ సంకల్పం
మనిషిలోని శక్తిని ముందుకు నడిపిస్తుంది

ఇది మానుష కర్తవ్యం కూడా ఎప్పటికీ
అన్నీ యధావిధిగా జరగడం మంచిదే
ఏదీ ఆగదు, ఎవరికోసమైనా
చరిత్రలో వాస్తవ దృశ్యాలకే ప్రాధాన్యం

వ్యక్తిలో తృప్తి రేఖ లెచట? ఎన్ని?
హద్దులు లేని ప్రతి జీవన గతిలో
కార్యాచరణంలో వర్తమాన శ్రమ చేతన
ప్రతి ఒకరికి తన ఉనికితో చోటు చూపుతుంది

గౌరవ ప్రదమమయిన బ్రతుకు నాశించేను ప్రజాస్వామ్యం
భాగస్వామ్యంతో పాటుగ భాగస్వామిత్వం జనమతితో
గుడి గోపురం చేరి ఆకాశమందుకునే యత్నం
మనిషిలో ఎప్పటికీ ఏ దేశం జాతి భాష మతమేదయినా

నా భాగం నీ భాగం ఎవరి భాగమెంత ప్రశ్నలకు
జవాబులొక అంతరంగానికి మాత్రమే తెలుసు

నీటి కరువుతో బాధపడే ఎడారిలో నడుస్తూ
పూలపై పండ్లపై కోర్కెలు దాహం సంగతి మరచీ

ఇల్లుకు నాలుగు వైపుల కిటికీలున్నా
చూచే సమయం ఒక కిటికీ నుండే
వెళ్ళే దారి! ఏ ఒకటితోనో కాలం గడచేను
ఎవరికేది అవసరమో దానితో మనిషి జీవితం

# 37. హృది నుండి కవిత

మనిషి అడుగు జాడలు కాలంపై వరసగా
తరువాత వచ్చే వాటితో చెదరేని గుర్తు పట్ట లేకుండా
కాలాంతరాన ఏమయినా కానీ
ఇంద్ర ధనుస్సు మాత్రం ఆశా పతాకయై

దురాశలో నిరాశతో మనిషిలో దుస్తంత్రం
ఎప్పటినుండో ఇప్పటి దాకా? ఎప్పటికీ !
నిన్న అయినా నేడు అయినా దర్పణమొకటే
సంఘంలో జీవిత దృశ్యాలు మాత్రం వేరువేరు

అందునా కవిత్వం ప్రత్యేకతను కోరుతుంది
రాత్రివేళ చీకటి మనిషిలో కొత్త జగం
దర్శింప చేసేను, ఆలోచనలో తిష్ఠ వేసేను
వెలుతురులో అభిమానం చరిత్ర పుటను తెరచేను

కోరే మార్పులలో సాధ్యం కానివెన్నో!
హక్కుల నధిగమించి డిమాండ్లు రోజూ
సమాజాన్ని అశాంతి కంకిత మొనర్చేరా?
రాజ్యాంగం ముందు నేరాలకు శిక్ష అవరసరమా?

తీవ్రమయిన గాలి వేగానికి తరువు ఎప్పటిదో?
విరిగి పడేను భయదంగా చకితంగా చలనంలో
వేళ్ళతో కొమ్మలు ఆకులు పూలు! పుష్కలంగా
చెట్టుపై భూమిలో సంవేదన, మనిషిలో ఉత్తేజం

పర్వత శిఖరం నుండి జలపాతం భూమిపై దూసి
రాళ్ళపై పాయలుగా చీలి, గతాన్ని మరపించేనా?

వెనక్కి మరలేనా? ముందుకే పరుగెత్తేనా?
వర్తమాన కాలంలో జరిగేది ఆగని జీవితం

నేలపై నెత్తురు చుక్కలు అనుమానం పెంచేను
భూమి కోరేది మాత్రం పచ్చదనం పరచిన క్షేత్రం
ఇంద్ర ధనుస్సుకు తాను భూమిపై దిగాలనీ
ప్రతి మనిషిలో నయితే పైన దివిలో నడచి రావాలనీ
అసంభవాల్ని ఆలోచనలో దింపేను కవిత
"ఎప్పటికైనా కలగకపోదా?" అని ఆశా రూపం హృదిలో

# 38. చైతన్య ఝరిణి

ఒక మహా కావ్య సంకల్పంతో ఉన్న హృదయం
లోపలి సత్వంతో స్వర్ణమొ రజతమొ
ఇనుమొ మట్టియొ మరొకటొ ఇష్టమైంది
కష్టమైనా సాధించే యత్నం ఘనకార్యమే

సందర్భ వశమయిన జీవిత మొక సుందరతను పొందేను
దీనితో మాటలాడేరు, పాట పాడేరు, ఆట ఆడేరు
మౌన ముఖంలో శబ్ద విపంచి నిస్వనించేను
ఇది లౌకిక జగత్తు! ఎవరికి నచ్చిన తంత్రంతో వారు

స్నేహం నెలకొనేను ఆప్తం అయి పోయేను
నాది నీది కాదు ఇది అందరిదీ అయ్యేను
స్థాయి హెచ్చి అందరిలో కీర్తి ప్రతిష్ఠలు పెరిగేను
అధికారం భాగ్యం చెరొక వైపున రెక్కలు కోరేను

విహారానికి బయటికెళితే ప్రహారాలు తప్పవు
సందర్భం లేకుండా హింసలు దాడులు పార్టీల గమ్మతులు
అటు నుండి విలాసాలు ఇటునుండి విఘాతాలు
రాజకీయ క్రీడాలోకం ఉన్మాద చర్యలు సంక్షోభం

ఏ నాదం రేగినా ఏ ఇజం చెలగినా ఏ బుజం నలిగినా
అలజడి మూకల నినాద పంక్తుల సంరంభం తప్ప
సామాన్యుల కందని ఆశల మూటల పైనే “స్వాహా!”
ప్రజా స్వామ్య మిపుడు డొంకలు తిరిగే దారులు పట్టేనా?

దహన కాండలో అనల కణ విహార మిపుడు
పూల వనం కోరే విజయ విభాతం తలచేను

అనల కణం పుష్ప ముఖం మార్పుకు సంకేతం
శాంతి కోరని మనసు లేదు, ఉండదు జగతిలో

జ్వాలలచే చుట్టబడిన మల్లె దండ ఎవరికిష్టం?
చీకటి ఎంత పెద్ద దయినా, చిన్న దీపంతో
అవసరం తీరుతుంది? కావలసిన వెలుతురుతో
ఎవరికెంత కావలయునో! వారు రావచ్చు, పొందవచ్చు

# 39. ఆశా బంధం

రాగం భోగం రెండూ ఒకటి కావు ఎన్నటికీ
బ్రతుకులో పరస్పరం భిన్నం విరుద్ధం కూడా
భోగం చే ఎంత వారైనా దారి తప్పవచ్చు
దొరకిన అవకాశ మెవరు వదలు కునేరు?

హృది తలుపులు తెరచి మనో దీపం వెలుగుతూ
ఎంతటి చీకటి నయినా బింబమై జయించవచ్చు
దీర్ఘ రాత్రులు కళ్ళు మూసి నిద్రలో కలలలో
చీకటి తెరపై మనిషి! వెలుగు రేఖల ఆకృతితో

ఆపదలేని దిశలలో దూర దూరంగా చీకటి
జరుగుతుంది! దారినుండి పక్కకు తొలగుతుంది
మనసుపై ఇరు సంధ్యల ప్రభావచిత్రాలు
ఆగమనం నిష్క్రమణం స్వాగతం వీడ్కోలు! రోజూ

రెపరెపలాడే పుటలతో జీవిత గ్రంథం స్వంతం
ఎవరి స్థానం విలువలు వారికి కేటాయింపబడీ
మనిషికి తోచే భావాలెన్నో ! అన్నిటికన్ని రాగాలు
ఒకటొకటీ స్వర్ణ పద్మం రేకులు విప్పారీ

సకల విద్యలు శాస్త్రాలు తెలువులు చతురతలు
అన్నీ మనుషులు బ్రతకడానికే నిండుగ నూరేండ్లు
పయనం పూర్తి కాకుండా మధ్యలో ఆగేది కాదు
ఏది బడితే అది, స్వంతం అయ్యేదీ! కాదు

పుట్టింది బ్రతికి బట్ట గట్టి పెద్దయి చేతనతో
అనుభవ బంధంతో ఆశారూపంతో ప్రతి మనిషీ
మనిషిపై మనిషిలో కోపం ద్వేషం పీడనం కాదు
కావలసింది ! స్నేహం ప్రేమ త్యాగం అమర యశస్సు

సూక్ష్మ జీవి బ్రతుకుతుంది స్థూల ప్రాణి కదలుతుంది
చెట్టు బ్రతుకుతుంది జలధిలో చేప బ్రతుకుతుంది
ఎగిరే పక్షి బ్రతుకుతుంది, అన్నిటికీ మిన్నగా మనిషి!
ఆశా బంధంతో వాస్తవ జీవిత దృశ్యాలతో అనుక్షణం

# 40. ఆశా సోపానాలపై

ఆశా సోపానాలపై పురోగమనంతో
విజయ రహస్యం తెలిసేదొక మహానేత
మహాకవి మహామౌని దార్శనిక ప్రభలోనే
విశిష్టులకు తెలిసినంతగా వికాసం మరొకరికి తెలియదు

ఏదో ఒక విధంగా నలుగురిలో తిరిగేందుకు
ఏదో రకంగా బ్రతుకు వెళ్ళ బుచ్చేందుకు
తెలియడ మొక విద్య కాదు, ఉపజ్ఞ కాదు
మానస చేతనతో పునీతం కావలసిందే

సమాజ చరిత్రలు గడచిన ప్రస్థానాల్లో
గ్రీష్మ రవంతో పాటు వర్షా స్వరం కూడా
శిశిర దైన్యంతో పాటు వసంత మనోజ్ఞం కూడా
అన్నీ కలిస్తేనే ఒక క్రమంలో అభ్యుదయం మనిషిలో

శిలను శిల్పంగా మలచి దైవాన్ని దర్శించే వారు
మనిషిలో చేతన గుణంతో అతీతమనుకునే వారు
మనిషి వెనుక ఆయుధాలు ప్రేల్చేవారూ
నడక ముందు నిప్పులు పరచే సంకుచితులూ

కవితలో అన్నిటికీ సముచిత స్థానం దొరకేను
ఒకరికి అపాయాన్ని ఎదుర్కొనే పని
ఒకరికి ప్రమాదాన్ని వారించే పని
నేతలు శిష్టులు కవులు దేనికయిన సిద్ధంగా

మనిషిమనిషికీ దూర మెక్కడుంది?
మునుముందుకు నడిస్తేనే పరిచయమైనా
సమజానికీ మనిషికీ ఆంతర సూత్రమొకటే
సమాజంలో భాగమైన మనుషుల ఊహలు! చర్యలొకటే

బయట నీరు చెలమ చెరువు నూయి నది
మనిషికి సేవ్యమయిన గుణంతో
జధి నీరు ఉప్పనతో దూరమై నిలిచేవీ
ఏదయినా వ్యక్తిలో స్వతంత్రమయిన వివేచనతోనే!

స్వేచ్ఛా కవిత్వం - 131

# ఆశా నవం

మాదిరాజు రంగారావు



2024

రసధుని

సాహితీ పరిషత్తు

శాంతినగర్, హైదరాబాద్-28.

# 131 SWECCHAA KAVITHVAM

(Free Verse)

## AASHA NAVAM

## ఆశా నవం

by

Prof. Maadiraju Ranga Rao

© Dr. M. Santhosh Kumar

Y.P. 2024

*Presented*

*to*

*Dr. Santhosh Kumar*

*my Son*

*with*

*Blessings & Best Wishes*

*on his Birthday*

# ఆశా నవం

## పీఠిక

ఆశా నవం ఈ యుగం, ప్రగతి శీల భావమయం
ఆశలు మనిషికి సహజం చెట్టుకు ఆకుల వలె
జలధిలో అలల వలె, ఎప్పటికీ !
శ్రమ జీవన మంతే ! దీనికి సమాంతరంగా

ఫలిత మెవరి కంటే, వ్యక్తులకూ
వ్యక్తుల సమాహారం సమాజానికీ
రాళ్ళ మధ్య నీటి ఊట వలె
ముళ్ళ మధ్య విరిసిన పూవులా

వీటి ఆలన పాలన మేఘానిదే
జల సేచనతో బ్రతుకులు తీర్చేను
మంచి మాటకై మంచి పనులకై
మనసు వేచి ఉంటుంది అందరిలో

సందర్భం, వివేచనం ఔచిత్యంతో విశ్లేషితమై
మంచి చెడ్డ క్యాటగరీ లెపుడో జరిగిపోయి
ఇతహాస ముద్రలతో పాత్రలుగా
మూల మనస్తత్వ ప్రకటనంతో

ప్రకాశిత మయ్యేను పరంపరలో భాగంగా
సులభతర మయ్యేనా? జటిలతర మయ్యేనా
హేతు దృష్టిలో సమస్యకు కొత్త కారణమేర్పడేను
శాంత భావనతో చరిత్ర ప్రయోజనం మారేను
పరిస్థితుల ప్రభావం మనోరూప విశ్లేషణం
ఇంతవరకు మనిషి చూడని మనసు కందని
ఎత్తులు లోతులుతో దృశ్యం మారేను
మోదం ఖేదం సహనం కలహం జంటలుగా ఎదురయ్యేను
మానవ జీవన ప్రగతికి అనివార్యాలయ్యేను
స్వేచ్ఛ ! అన్నిటినీ ప్రశ్నించే స్వతంత్ర మిప్పుడు
వ్యక్తిత్వంతో అస్తితకు పునాది అయ్యేను
పై అంతస్తులతో సుందర వాస్తవమై బ్రతుకులో
దేనికదే ప్రమాణ పరిణామాలతో ప్రజాస్వామ్య దార్శనికం
దాని కదే పూర్ణాకృతి ! జీవితం ఆశా నవం

– మాదిరాజు రంగారావు

# 1. ఆశా మేఘం

మేఘం వస్తుంది ఎంతో ప్రేమగా
అవనిపై ప్రజలు దాహంతో అలమటించేరని
నెరియలు పడిన పొలం బయట పడే రహస్యంలా
ఎండిన స్థితిని తట్టుకోలేక విలవిల లాడేను

మనిషి జీవితంలో ఆశా శిఖర పంక్తులు
బ్రతుకుల నాక్రమించి పూర్తిగ ఏలాలని

రాత్రి చీకటిలో ఇంటి ముందు సౌకర్యంగా
వెలిగే బల్బు ! గతంలోని అనుభవ స్మృతిలా
తన చుట్టు ఉన్న దృశ్యం అందరూ చూడాలని
కనబడి నంతవరకు పై నుండి చుక్కలు చూస్తూనే

అహంకార బీజం నుండి ఎదిగిన
మనస్తరువుకు అగ్నులే కాదు పూవులు పూస్తాయి
ఆత్మ ప్రత్యయంతో ఏదైనా ఎవరైనా కావచ్చు
ఏ వైపైనా విధ్వంసం జరగవచ్చు నిర్మాణం పొందవచ్చు

మెరపు చూపులో వెలుగు క్షణంలో మాయమై
చూచే మనుషులపై ప్రభావ రేఖలు
భిక్షాకృతి నిచ్చేను, వర్తమాన స్థితిలో
కవితలో విద్యుదున్మేష శక్తికి దారి చూపవచ్చు

ప్రయోజనంలో శ్రేయానికి తగిన అవకాశం
మనుషుల ఊహలు చర్యలు బట్టి ఏర్పడేను
కవితకు చోటు లేని విషయం లేదు ప్రపంచంలో
అణువు నుండి విశ్వమయమైన రూప సంపద వరకూ

ఎదిగే తరువునో, పారే నదినో సాహస రుచితో
దీనికి ధైర్య రథం ! సంసిద్ధంగా రణావేశ దృశ్యమైనా

# 2. ఆశా దశలతో

విజయంతో విరిసిన ఆశా పద్మంతో పారే నదితో
జీవిత వాస్తవం మనిషికీ ఛేదిస్తూ అస్తిత్వంతో
అహంభావ అహంకార క్రియా శక్తిలో భాగమై
నింగిలో రవిచంద్రులు ! చుక్కలతో మేఘం అనివార్యంగా

ప్రతి వ్యక్తిలో జీవన గమనంలో దీనికై నిరీక్షణం
మెరపులతో ఉరుములతో గమన సుందరంగా
శ్రవణ పేయమై దీనులకు ఆర్తులకు పిపాసువులకు
ప్రాణి కోటితో దీర్ఘకాల యోజనలో అన్నార్తులు

ప్రకృతి ప్రపంచానికి ప్రభువు మేఘం
తెలియని సృజన, హేతువు
తెలిసిన నిర్మాణ కారణం
వివిధ విషయ సంధానక బంధువు
మట్టి అంటని చలన గుణంతో పైకి
ఎదుగుతూంది గాలికి ఊగే ప్రాణంతో

జలదం కనిపించని ఆకాశంతో
భూభాగంలో దేశ మెక్కడైన ఉందా?
ఉంటే అది సంపన్మయం కాదు దరిద్ర ఖండం
దప్పిక ఆకలి వీడని అగ్నులతో ఎప్పటికీ

మేఘ దర్శనం కనులకు చల్లగా చూపుకు ఇష్టంగా
కదలే సుమ దళ పంక్తులుగా తోచేను
భూమి మనిషి ప్రకృతి సమాజానికి బంధువుగా
అనుభవ సుందరంగా ఆలోచనా శిఖరాలపై

గతం జలధి నుండి వర్తమాన క్షణాలపై ఎగసే
దివ్యబంధువు, క్రియా కలాపాలకు బంధిత మొనరించేను
భౌతిక రూపానికి దివ్య దశను చేకూర్చేను
మానవ మహా శక్తికి దోహద పడేను సమాహితమై

# 3. ఆశల వంతెనతో

అలలు లేని ఉదధి లేదు
కలలు రాని మెదడు లేదు
ఆశ లేని మనసు లేదు
భాష లేని కవిత లేదు

చెప్పేది వ్రాసేది కవి అయితే
వినేదీ చదివేది శ్రోతలే !
భద్ర పరచేది పాఠకులే!
వివిధ శ్రేణులలో సమాజం

ఇది ఏ కొందరికో పరిమిత మవదు
సంస్కృతి సంపన్నతతో నిరీక్షణంలో
ఎందరో ! కనులు తెరచి మనసు నిలిపి
ఒకరి కన్న ఒకరు మిన్నగ ఉండాలని!

నీరు గడ్డ కట్టి మంచు శిలయై
ఘనతల ఫలకం ! చక్కగ
స్కేటింగ్‌కు భాగా పనికి వచ్చేను
శిల్పం అయితే కరగి పోయేను

అనంత కాలంగా విశాల జగత్తులో
భాషా బంధంతో హృదిని స్పృశించేను
ప్రతి కవిత తొలకరి జల సేచనతో
పునీతమై తేలేను నవనవంగా స్వేచ్ఛలో

కవితకు ఆరంభముంది సమాప్తి అంటూ లేదు
రాళ్ళ కొండ వద్ద ఆగ వచ్చు మందమై అందంగా
చుట్టూ తిరిగి మలుపులతో కదలవచ్చు
యశో రూపంలో వంతెన హోదా పెరగచవచ్చు

# 4. ఆశా పవనం

గిరిపై నుండి జలపాతంలో నీడను చూచుకొనీ
ముఖాన జన హృదయంలో ఆప్తత తెలుసుకొనీ
విద్యున్నవ తేజంతో ప్రకృతి నలంకరిస్తూ
మేఘం ! వస్తుంది! జనతపై ఆశీస్సులతో

చినుకు చినుకు' అక్షరమై శబ్ద జగంతో
కవిత వెడలుతుంది, తృప్తి రేఖలతో
శబ్దంలో వినిపించే అమృత బిందు కళలతో

ఏది వేరు! ఏది పూవు! ఏది ఫలం! అందరి లక్ష్యం ఒకటే
త్రిదశత్వంతో కవిత అమరమయ్యేను
పఠన శ్రవణ భేద భావ రేఖలు తొలగేను

అనల రాగమయినా పవన స్వరం అయినా
జల సేచన అయినా కవి మాటతో ప్రాణవంతమయ్యేను

ఒకరి నుండి ఒత్తిడితోనో ఇష్టంగానో
ధ్యానంలో ఉన్న మెడలో మృత సర్పం పడేను
ఒకరి నుండి ఉరితాడు ప్రాణశక్తి హరించేను
ఒకరి చేయిచే పూల మాల అలంకరింప బడేను

పవన వాహనంపైనో మేఘ వాహనం పైనో
గగన వలయం చుట్టి వచ్చే పేరాశ
ఇప్పట్లో ఇది తీరేదే కాదని తెలుసు
దీనికి సమంగా అంచున తృప్తి రేఖ వెలసేను

అత్యుచ్ఛ పదవిపై ఆకాంక్ష తీరదం
రాజ్యం పీఠంపై ఆశ! నెరవేరదం
కల్పనలో మేఘం కవితకు ఊపయోగంగా
ప్రాణ రక్షణలో తీరిక లేనిదిగా పవనం

# 5. ఆశా కమనీయం

ఒకమారు చూచింది ఒక మారు తలచింది
కవి వదలినా అవి కవుల మనో నిలయం వదలవు
ఇదొక వస్తు ప్రదర్శన శాలలాగ నాలో ఎప్పటికీ
ఏకాంతంలో మనిషికి కాలక్షేపం! అనుభవ గంధంతో

పవన పటంపై శబ్ద చిత్ర పరంపరా రూపం
ఎవరి కవసరమో వారు జాగ్రత పడేరు
మరొకరి జోక్యంతో సమస్య క్లిష్ట తరంగా
తోడుగ అనలం చేరడ మందరికీ తెలిసిందే

ప్రతి ఊహకు ప్రతి చర్యకు భాష ఒక్కటే
అద్దంలో ప్రతి ముఖ బింబానికొక కథ
అద్దంలో ఎదురుగ అన్వేషణలో మనషులు
కాలం గడిపే దొక కవియే! తీరిక ఎవరికి?

ఎంత దూరమైనా కనిపెట్టిన టెక్నాలజి
గవేషణ వివేచన విజ్ఞానం అనుభవ క్షేత్రం
శూన్యమైన గగనంలో శబ్దం పయనంలో
మనిషి మేధ నతిక్రమించి హృదిని తాకాలనీ
పక్షి తోనో మబ్బుతోనో మనసుతోనో మనిషితోనో

పూర్వ పంపే వార్తా రూపం ! శబ్దంతో మతి విభవం
ఇపుడు ధ్వనుల సంకేతాలతో ఆపూర్వంగా
మనిషిలో దివ్యతకు సమీప బంధువుగా

జలధిలో ఎగసి అలలు ! ముందుకు సాగుతూ
అక్షర పంక్తుల వలె జల భాషలో కావ్యాలు
శబ్ద సార సంగ్రహమై ఎవరికి వారు ఇష్టంగా
భద్రంగా వైజ్ఞానిక సృజన కళా కమనీయం

# 6. విశ్లధమై నిరాశలో

వసంతంపై ఆశతో నిరీక్షణంలో ఉన్న నా
చూపులో అప్పుడొకటి ఇప్పుడొకటి
అచట ఒకటి ఇచట ఒకటి దర్శన మిచ్చేను
ఈ బ్రతుకున కిది సరి! అన్నట్లుగ సంతోషం!

ఆశాపథంలో మనిషి యానం నిరంతరం
సాగవలసిందే! కోరని చీకటి ఎదురు పడేను
కోరే వెలుతురు నా కవసరమైనది, వెనకనే
పిల్లల దాగుడు మూతల ఆటలలో నడచేను

మనిషిలో మనిషిని వెదకడమొక దిన చర్యగా
ప్రతి వ్యక్తిలో నిరాశ అంచున మనస్సు ఊగుతూ
వెలుగు లెన్ని రంగుల లోనో జీవితాన
మనిషి కోర్కె లెన్నో అన్ని విధాలుగా

మౌనంలో ఆకాశం పరచుకొనీ
ఉండే సర్వం సహ, విస్తరణ కాంక్షతో
ఆశా బంధంతో మనుషులు విడలేనివి
మధ్యలోన జలదం స్నేహ సుందరంగా వస్తూ పోతూ

పంటలు కోరే మదికి జలదంపై ఆశ సహజం
కర్షకుల చూపులో దీర్ఘమయిన స్వాగత తోరణం
ఇది మనుషుల మనుగడను తీర్చి దిద్దే సాధనం
సంస్కృతికి ఆర్థిక వనరుల ఆధారం సంపన్మయం

చేసే పని ఏదయినా మూల బలం ప్రవృత్తి గుణంతో
ఇది శ్లథమైనప్పుడు అస్తిత విశీర్ణమై దిగ జారేను
కాలం గడచే కొద్దీ అసలు రూపం అందం కోల్పోయేను
అడవి కంకిత మయ్యే ఆలోచన భయదంగా వీచేను

## 7. ఆశా బింబం

ఆశా స్పందనలతో రూపొందే మహా సమాజం
ఉదయం తొలి కిరణం రాత్రి తుది చీకటి రేఖ దాకా
తెలుపు నలుపు పలు రంగుల రేఖలతో నవచేతనతో
ఎవరి బ్రతుకు వారికి ప్రియమై నవమై నిజమై

ఎవరి పసందు వారికి అనుభవ రమణీయం
భౌతిక మానస గుణ కలితం కవిత బింబమై, అమూల్యం
ప్రతి మదిలో మిని సూర్యునిలా
ప్రతి హృదిలో మిని చంద్రునిలా

మబ్బు చాటు కావచ్చు
చూపు పడక పోవచ్చు
సందర్భం కుదరక పోవచ్చు
సమయం సరి కాకను పోవచ్చు

చుట్టు ఉన్న విషయాలలో నే కోరేది
డబ్బు నుండి అధికారాల పీఠాల వరకు
ఏది అందుకో బోయినా అదిపై కెగురుతుంది
ఏది పట్టుకో బోయినా అది పరుగులిడుతుంది

అద్దంలో ప్రతి ముఖం బింబం ! ఏ కొందరికో మితం కాదు
ఎవరికయిన! నీరాజన మెత్తేను హృదయ పూర్వకంగా
అసలు మాట! బయటికి రావలసినది
మనసు లోనె ! అణగిమణగి ఉంటుంది

హేతువు గుప్తంగా ఉన్నపుడే తెలియకుండ
మదిలో నిరాకరణ తత్త్వ శోభ పొందుతుంది
మనిషి మనసు వహించరానిదంటూ లేదు
మనసును చేరగనే మబ్బుగా మారేను

# 8. దొరకిన ఆసర - ఆశ

పర్వత సాకారం చూచి భయంతో వణకులో
శిఖర తలం నుండి జారిన ప్రవాహం బాధ్యతగా
నిర్భయంగా నిర్భరంగా ఆశామయమై ఆసర!
అండగ తోడుగ కదలీ భూమి హృదిని చేర్చేను

ఏ రోజున కారోజు బుజాలను చేరే బరువులు
దారిన ఏ పచ్చని తరువుల పైనో హరువులు చేర్చాలని
ఈలోగా కాలం తలపై చరిత్ర కాకరమై
వ్యక్తి నుండి సమాజ శక్తిగ మారేను కవితలో

తరువు దేనికది ఒంటరిగా బ్రతుకును గడిపేను
ఒక చోట కొన్ని కలసి అడవియై విలసిల్లేను
వ్యక్తి కూడ ఎవరికి వారు జీవన రుచి పొందేను
మనుషులెందరో కలసి నివాసాలతో జీవన సంస్కృతి పొందేరు

వీథిలో కనిపించే ముఖంలో ఎవరికి వారు మదిలో
ముఖంలో పూల గుత్తి వేలాడుతూ కనిపించాలనీ
ఆరని నిప్పుల కుంపటి కనిపించడం విచిత్రం
వ్యక్తి ఉండి సంఘానికి పరివర్తన జరుగుతూనే అంతా

దీపమెవరి చేతిలో ఉంటేనేం? ఎవరు వెలిగిస్తేనేం?
ఆ వచ్చే వెలుతురు అందరికీ సమానం! అందడంలో
దీపం వెలుగులతో నవ్వే సంతోష ముఖం వేరు
దీపం మలగి పోయి ఏడ్చే కన్నీరు ముఖం వేరు

ఆశాబంధం ఉన్నంత వరకు సమాజ చేతనతో
ఆకర్షణలో పరిణతి, ఒక అనుభవ వాస్తవం
ముక్కలుగా చీల్చబడిన చీకటి తునక సహాయంతో
జలధిలో పడవలా! ఒడ్డుకు చేరేనా? భద్రంగా

# 9. ఆశా దీపం

పుట్టుకతో స్వర్ణమయం యశో ముద్రలకై మనిషి మూర్తులతో
ఎదురు చూచే దిశలు వివిధ కోణాలలో
ఇది మనిషి అదృష్టం, ఒక వైపున సౌభాగ్యం
మరో వైపు నిరసనం విరోధం వ్యతిరేకం ఆటంకం

అన్నిటినీ భరిస్తూ సహిస్తూ నదిస్తూ పోవడమే జరుగుతుంది
నిరాశకూ నిస్పృహకూ చోటు లేదు స్వేచ్ఛా కవిత్వంలో
వచన కవిత కాదు, ఆ ఛాయలు మృగ్యం, ఇవి కొత్తది
ఆలోచనలో అనుభవ పద పంక్తి, నిర్వహణం దార్శనికంతో

బాధలు వేదన కష్టం నష్టం ఖేదం విషాదాలు దురాశలో
మనిషి చుట్టు అనల రేఖల వలె పరిభ్రమణ సంకేతాలు
లోన బారులు తీరి, సౌఖ్యం సౌభాగ్యం సమ సుస్థితికై
ఎన్ని ఇక్కట్లలోనో, లోలో ఆశాముఖం నవనవంగా

కలలో విహార విలాసాల కన్న వాస్తవానికి యధార్థమైంది
మెలకువలో చిన్న గాయం స్మృతిలో దీపమై రాణించేను
భ్రమలో గడచే బ్రతుకులో దాహం ఆకలి సంగతితో పాటు
వర్తమానంలో నడచే మనిషిలో ఆశా శిఖరంపై మానవం

బ్రతికి ఉంది తెలిసేందుకు కల్పనలో కాదు వాస్తవంలోనే
ప్రజాస్వామ్య దార్శనికం దృష్టిని తోటి మనిషివైపు తిప్పేను
నలుపులో నీడ ఒక సమయం కవిలో ఆశారూపం
వీడని బంధుతతో హ్లాద హృదిని చూపుతుంది సహాయకరం

రెప్పలు మూస్తే చీకటి! తెరిస్తే! ఆ సమయం ఉన్నది
ఎదురుగ మనిషి ముఖమయితే వెలుగు! పూవులా మణిలా
బ్రతుకులో చేరిన వన్నీ ఇష్టంగా తోడుగా ఉండేనా?
మధ్యలో పోయే వెన్నో! సంబంధం లేనట్లుగ క్షణాలలో

# 10. ఆశా మేళనం

ఏ భీకర విషాద ఘటనలోనో చకితంగా
ఎగసే అనల జ్వాలా రూపం నుండి
బాష్ప బిందువు జారేనా? కారుణ్యంలో
ఇది సమరం కావచ్చు, ఘోర ప్రమాదం కావచ్చు

మనిషి కున్న నయన దృష్టి చెదరేనా?
మనసు లోని అంతశ్శక్తి మేల్కొనేనా?

తన చేతులలో నుండి పట్టు తప్పి జారి
ప్రతిమ మట్టిది ముక్కలు ముక్కలయితే
దాని బాధ్యత ఎవరిది? ప్రశ్నావళి సహజం
స్వర్ణమయం ఏ క్షతి లేకుండా బయట పడితే
బాధ్యత ఎవరిది? జాగ్రతలో తనదేనా?
పని విషయంలో ఒకరి నుండి మరొకరికి బాధ్యత

అడవి దారి పట్టే మనిషి హేండ్ బ్యాగ్‌లో
ఉన్నది ఆయుధమా? పూల మాలయా? లేబుల్‌తో
చెప్పేది ఒకటి చూపేది ఒకటి చేసేది ఒకటి
సమాజాని కెంతగానో ఉపయోగపడేవే కావచ్చు

ప్రత్యేక పరిస్థితులలో విశేషమైంది కావచ్చు
రహస్య విషయం ప్రకటితం కావచ్చు, కాకపోవచ్చు
ప్రాణంపై తీపి లేని దెవరికి? ఏ మాత్రం?
ఆ విపరీత స్థితులలో తక్షణ కర్తవ్యాలెన్నో?

స్వార్థానికి పీఠం లభించే ఆలోచనలో
స్వేచ్ఛా చరణానికెదురుగ కట్టిన గోడలు అడ్డుకావు
దారిలో కంటకాలు శిలలు ప్రయాణాన్ని నిలపలేవు
సమాజమంటే ఎన్నిటి సమ్మేళనమో? అన్ని సమస్యలు

# 11. ఆశా భంగం / విజయం

ఆశా భంగంగాని కెన్ని కారణాలో! దిశ దిశ నుండీ
జలధిని దాటాలని గట్టుపై నిలిచి చూస్తూంటే
ఒక కెరటం తరువాత మరొకటిలా ఆటంకం!
వీలు చేసుకొని ఉపాయంగా ఉపజ్ఞచే పోవలసిందే

ఎదురుగ ఆశాభంగం తదుపరి ఆశా విజయం
ఇది మానవ జీవన వాస్తవ రేఖా చిత్ర పటం
రారానీ పోపోనీ! ఆటంకం ఆహ్లాదం మరెన్నో
దేని అవసరం దానిది, ఇది పరంపరా నవ నవం

ఒక దిశ ఆశా తేజం ఇంద్ర పదవి భాగ్యం
ఒక దిశ ఆశా భంగం మృత్యు చరణ చలనం
మానవ జీవన చక్రంతో సరిపడే విధంగా
కాల భ్రమణంలో ఆయా స్థానాలన్నీ నిర్దిష్టం

ఆకాశమెత్తు ఎదిగే ఉన్నతిపై దృష్టితో ఐశ్వర్యాలు
ఆ ప్రక్కనే నేల మట్టంగా క్రుంగి లేవలేని దారిద్ర్యాలు
సౌభాగ్యం దౌర్భాగ్యం ప్లస్ మైనస్ సంకేతాలతో
రుతువు లన్నిటిలో ఒక్కొక ప్రధాన స్పృహ అందిపుచ్చుకొనీ

కార్యకారణ సంబంధం పైకి తెలియని సూత్రమై
ఎన్నికైన పూల మాల గుండెపై నిలవాలనీ
ఆశా భంగం విజయం ఇరు పక్షాల కవకాశం

అల్పమైన ఉహలతో ఎవరికి వారొక గొప్పనేత
ఏదీ పోయేది కాదు అన్నీ ప్రజతో బ్రతుకులో ఉండేవే
దైన్యం హైన్యం, నైచ్యం ఆర్భాటం హాహాకారం కలహం
భోజ్యం రుచ్యం నేలపై నడక నింగిలో మేఘ హృదయం
తప్పనివి! ఎప్పటి కపుడు తిరిగే ఆశా భంగం దాటి జీవితం

# 12. ఆశకు కిరీటం

మనిషి కెదురుగా మనిషి! వచ్చేను నిలిచేను పలికేను వెళ్ళేను
ఈ బంధం చాలు ! ఆశా స్పందనతో వెలిగేందుకు
కాలం గడచే కొద్దీ గాయం స్మృతికి ప్రతీకగా ఉన్నది
ఇంత కాలం చూడని కొత్త అన్వయ శోభను చూపేను

దీపం వెలిగించి ఒకరు నవ్వు ముఖం విరిసీ
దీపం ఆర్పేసి ఒకరు దీన ముఖం నిలిపీ
ఎవరి చేతిలో దీపం వారికి పరిమితం కాదు
అందరికీ వెలుతరు లందరివీ! ఎప్పటికీ! అంతటా

చీకటిని చీల్చి ముక్కలు చేసి జలనిధిలో విసరితే
అందులో ఒకటి పడవగ మారేనా? తీర భూమికి చేర్చేనా?
అన్నీ జరిగేవే, ఆశ్చర్యం లేదు! ఎందరికో పరిచయమే
చింతనలో మనసుకు తెలిసిన రహస్య వార్తలతో

అచలమైన కొండపై నుండి అవనిపైకి అభినవ నవంగా
రసధుని! చూచే మనసులో ఆలోచనా ధార నిరంతరంగా
తాపాన్ని తొలగ జేసి శుష్కతను సమార్ద్రపరచి
చల్లని కరాలు సాచి దీవెనలు ప్రసరించేను

కత్తి మొనతో అక్షరాలు వ్రాసి ఏ సందేశం పంపేరు?
రక్త మయమైన కత్తి వాదర పంక్తితో శాంత పథం
శిల్పాకృతిలో మనస్సు ఏ శిల్ప భంగిమ నలంకరించేను
సమరం జాడలేని స్నేహం ఒకటే కలిపే వంతెన

ఏ శ్రమ రూపానికీ అట్టహాస విభవంతో పనిలేదు
రవి కిరణం కన్న సూటిగా చంద్ర కళల హ్లాదం కోరేరు
మనిషి కలిస్తే ముఖాన చిరునవ్వు విరిసిన పుష్పం అవనీ
అదే ! విశేష ! రహస్యం! సంకెలపడినా! కిరీట మమరినా!

# 13. ఆశ సహజం

ఆశా స్ఫూర్తికి ప్రతీక! ఉదయ రేఖ
జీవశక్తి ప్రసార ప్రకాశ ప్రమోదాలతో
ఆశా బిందువు లేనిది సృజన లేదు

సాయం సంధ్యా విషాద ఘడియ లేంది
ఆరోజు ముగింపులో కథకు వాస్తవమెచ్చట?
నిరాశలో గుప్తంగా ఆశా బంధం చిత్రంగా
ఎవరూ దేనికీ వగచే అవసరమేలేకుండా

పొద్దేక్కే కొద్దీ శ్రమ జీవుల లలాటాన
చెమట చుక్క ముత్యమై జారేనా?
తారయై గగనంలో చేరేనా? అదృశ్యంగా

హననం దహనం పీడన రాపిడి కార్ఖానా తెరవబడేనా?
దారుణ మారణ బీభత్స ఎపిసోడ్ టి.విలో సాగుతూనే
ఉన్నది! ఆగేనా? పరివర్తన లక్ష్యంతో మానవీయ కళతో

విషాద చిత్రంతో సాయం సంధ్య! రాత్రిని వరిస్తుంది
నిరాశలో క్రుంగిన మనో రూపం! ఆత్మహత్య శరణమై
నిశ్శబ్దంలో స్తబ్ధత! రేపటి తొలి కిరణం దాకా
వేచి ఉండవలసినదే, ఆశా భంగం కుదుట పడేదాకా?

ఒకచోట తెగిన సమాజ బంధం మళ్ళీ మళ్ళీ
జరగకుండ ! జన సంకల్పం క్రియాత్మక మయ్యేనా?
హిమగిరి పంక్తుల వలె పరచుకున్న నిరాశ ! కరగి నదించేనా?

చూపు కన్న ముందుగ ఆలోచన ప్రవాహ సదృశమై
అవసరాలు తీరే ప్రయోజనం పొందే తరుణంపై ఆశలు
ప్రగతిని కోరే ప్రపంచ మానవ సహజం ఎప్పటికీ
ఇది ఏ నియమ నిబంధనలతో పనిలేనిది వాస్తవానుభవం

# 14. ఆశా స్వరం

ఆశా నవంతో సమాజ పురోగమనం నిరంతరమైంది
ఎక్కడా ఆగడం లేదు మందంగానో వేగంగానో సాగాలిసిందే
విరామ మసలే లేదు, రాళ్ళ నుండి మిసైల్ చర్యల దాకా
భద్రత రక్షణ దురాశ నిరాశలో మహదుపయోగ కరమైనది

ఇది లేని సంఘం రాజ్యంతో వ్యవస్థ, ఊహకందని వాస్తవం
ఆయుధాల అండతోనె ఇంతవరకు అధికారం ప్రభుతలు
చివురించిన ఆశలు శాఖలై విస్తరిల్లి లక్ష్యం బలపడి
వెనుక నుండి ఉద్యమాలు పోరాటాలు, ముసు ముందుకు వచ్చేను

ఆశా మూలం కుదురుగ, మార్పులకై ఆంధోళనలు ప్రదర్శనలు
తనను సమీపించక పోయినా మహానది వేగం ఆగదు
పౌరులలో ఉత్తేజం నింపేను, ఆశాతేజం! విప్పారేను
నష్టం ఒక భౌతిక స్థితిలో, లాభం ఒక మానస తృప్తితో

బ్రతుకులో ప్లస్‌మైనస్ లెక్కల గారడి ఉండేదే ఎప్పటికీ
ఆశామయం! సర్వం, దిశలు చొచ్చుకొనీ పోవలసిందే
ఎవరి కిష్టమైంది వారు ఎన్ను కొనీ స్వేచ్ఛలో
ఎందరి త్యాగాలయినా! ఇంకా మిగిలేదెంతో!

వ్యక్తిలో పూర్ణత సమాజంలో సమగ్రత
ఒక నాటితో ముగిసేది కాదు! తరాలయినా
భూమితలంపై దాగిన వాహన వేగంతో
మిత్ర శత్రు పట్టాలపైన రైలులా పవన వీథి విమానంలా
జలధిలో అలల పయి నావలా ఆశా బంధంలో
మానవ వ్యవహారం వ్యాపారం ఉద్యోగం సర్వం యంత్రమయం

దూరం నుండి జలధి ఘోష దగ్గరలో సమాజ కోలాహలం
బింబం ప్రతిబింబం భావనతో ఆశా మయమైనది జీవితం!

# 15. ఆశా హృదయం

ఆశా దృష్టిలో మనిషి ప్రగతి తరతరాలుగా సాగేను
రెక్కలు లేకపోయినా చక్కగ గడచే జీవితంలో
గగనాన్ని స్వాధీనం చేసుకొనీ ఉత్సాహం, ఉత్తేజం
దుష్క్రియలకు దుర్గతులకు బాధ్యులు! మనుషులే

చెప్పడాని కెన్ని విషయాలో ! ఒకటి తర్వాత మరొకటి
ఓపిక ఉండాలే కాని అనంతంగా, వినదగినవి
నీడలు ఆశా చిహ్నాలయి ప్రాణుల నాదుకునేను
వెలుగులు మానవ శక్తికి ప్రతీకలై నడపించేను

ఎక్కడో పడే పిడుగు! శబ్ద ధాటికి వణకుతూ
అది వినబడేంత మేరకు భయాక్రాంత మయ్యేను
పైన మబ్బులలో మెరసే మెరపులకు చకితంగా
క్రింద భూమిపైన మనుషుల కనురెప్పలు మూతబడేను

గాలిని మరపించే వెలుగులు ప్రసరించే
బల్బులాగ కవిత! ఆశా హృదయానికి సంకేతం
నేడు దగ్ధమైన చెట్టు! రేపు చివురు వేసేనని మనిషిలో
ఆశ! మనిషిలోని సృజన బంధుత ఎప్పటికీ సహజం!

గాలి చేతులలో పగ్గాల్లా జలధిలో కెరటాలు
మనిషిని సాహస చర్యకు ప్రేరక మై సాగేను
ఎవరి అనుభవం వారికి పరిమితమై చలనంలో
మనసును సంకుచితంలో పరిభ్రమింప జేసేను

వరండాలో తీరికగా కూర్చుని ఉన్న వ్యక్తి చేతిలో
పేపర్ చాటుగ ! ముంజేతిపైనో బుజం పైనో తలపైనో
వ్రాలే పావురమొక ఆశా సంకేతం ! స్వేచ్ఛలో
గుప్తమైన సూచన తెలిసే దొక ఆశా హృదయానికే! ఓటు

# 16. ఆశ అనపాయంగా

ఆశా స్పందనం అంతరాత్మ సన్నిహితం సన్మిత్రం
మహా పద్మ దళమై జీవన గుణ విశాల పార్శ్వంలో
ఆశా చలనంతో జీవితాల ఆరంభం సంరంభం
జలధిలో అలల చలనం!జీవన గమన సూచికయై

బ్రతుకులో మంద్రమో తీవ్రమో గమనం అనివార్యం
ఆశామేఘం రాకతో సృజన కవకాశం పుష్కలంగా
బ్రతుకు పంట కళ్ళముందు లాస్య ప్రియంగా
నిరాశ నిస్పృహ దురాశ దుర్విధి ఎక్కడో మూలన విసరబడీ

విశాలాకాశంలా ఆశ పరచబడవచ్చు ఎదురుగా
మహానది అస్తితతో ఇరువైపుల సుఖ సంపదతో
వేగమందు కొని, సంస్కృతి ప్రకాశించవచ్చు
నిరంతరం నిర్భరతలతో మనుషుల బాధ్యత పెరిగేను

మనిషితో స్నేహం మనిషిపై ప్రేమ కరుణ నమ్మకం
దేని నైనా సాధించే సంకల్పంతో పని మొదలయ్యేను
కవితలో పూలు ఒకటొకటి కలిసి దండగ మారేను
ఏనాడో గతి తప్పిన దృశ్యం! ఎప్పటిదో ! ఇప్పటికీ

మధ్య మధ్య సరిచేయబడే ఊహలు మాటలు చేతలు
మనుషుల మనసుల్ని శుభ్రపరచి స్వచ్ఛత కూర్చేను
తప్పటడుగు లొకటొకటీ! మనిషి వివేచన కందేవీ
జలాంజలిలో జారిన కన్నీటి బిందువు! అగ్నికణ మయ్యేనా?

అలజడిలో అశాంతిలో వాడిన కమలిన ముఖాలతో ఆశలు
దహ్యమాన సాయం సంధ్యా సమయం మారేననీ నమ్మకం
ఉదయం తొలి కిరణం సుందర వాస్తవమై నవమై
ఒక్కొక్కరిలో ఒక్కొక విధం ఆశా జగత్తు అనపాయంగా

# 17. ఆశలో శాంతి

ఆశా పూర్ణతలో తను పొందే ఊరటలో సుఖదంతో
మానసికంగా వికసన శాంతి మహద్భాగ్యం! ఎంతో
ఇతరులు కూడా పొందాలని కార్యాచరణులలో కోరిక
ఇంచుమించు అదే స్థాయిని విషయ మేదయినా అవచ్చు

విద్యతో వివేకం అనుభూతి అనుభవం ఉన్నతి పరిణతి
తిరిగే చక్రంలో అరలుగా ఆశా జీవన గతిలో
లౌకిక మర్యాదలకు వ్యవహార జగతికీ చెందినవీ
మధ్యలో భయదమయినవి ! విపదలెన్నొ! అనుకోనివి

మండుటెండలు పెను తుపాను హిమ యవనిక శిశిరం
ప్రకృతి నుండి సమాజానికి బదిలీ కష్టంలో నష్టంలో
ముళ్ళ బాధలు హృదయ వేదన రెండు జోడుగ
బుద్ధి బలం నిపుణతతో అన్నిటికీ సిద్ధంగా మానవులు

ఇపుడయితే ఉన్న దానితో సరిపెట్టుకోవలసినదే
మునుముందు వికాస కీర్తిలో మేలైన దశ చూచేమని
వర్తమాన సుస్థితిపై నమ్మకం భవితపైన మనిషి లోన ఆశ
ఏ లక్ష్యానికయిన ఎదగ జేసేను ! సంకల్ప బలం

సమాజ ప్రగతికి రెండు అంచెలపై మానవ కృషి
వర్తమానం నుండి భవితకు యోజన కఠిన వాస్తవ రూపం
భౌతిక మానస సమస్యల పరిష్కారం అనివార్యం
రైలు యానం లాగ అందరికీ ప్రవేశ నీయమైంది

కాలానికి గోప్యం లేదు! అంతా ప్రకటితమే
శాంతి ఎక్కడుంది! ఏ దిశలో ? ఏ మదిలో?
అమ్మకంలో బయట వేలాడే పూలదండ లోనా?
సన్మానంలో కవి బుజాలపై పరచిన పూల శాలువ లోనా?

# 18. ఆశా పరిమళం

చౌరస్తాలో పేవ్‌మెంట్‌పై పరచిన పాతపుస్తకాలను
చూస్తే ఆశలలో చరిత్ర స్మృతులు ! పైకుబుకుతాయి
ఎవరి మనో నిలయం వారికి ప్రత్యేకం! స్వంతం
తన మేధలో ఆలోచన తన హృదిని తృప్తి నిచ్చేను

ఒంటరిగా పోయే దారిన ఎవరూ లేనపుడు చెట్లు
మాటలాడుతాయి ! తమ జీవన భాగ్యం గురించి
వాటి బాధలు వేదన వినేందుకు సిద్ధంగా మనిషి
ఇంతకన్న కావలసిన దేమనిపిస్తుంది మనిషిలో

ఆశామయ లోకంలో ఎవరి స్వార్థం వారికి ప్రియం
ఎవరి విజయ కాంక్ష వారికి బహు ప్రాధాన్యం
కార్య సాధనకై ఎవరి పథం వారిది ఎటులైనా
ఆశలు ఎన్నో, వేషాలలో పాత్రలు నడిపించేను

మౌన శిలల్ని చూస్తే ! శిల్ప సౌందర్యం మెదలుతుంది
శూన్య గగనాన్ని చూస్తే మబ్బుల సందడి జ్ఞాపకమొస్తుంది
భూమిపై ప్రజలు ఆర్త రవం పదే పదే వినిపిస్తుంది
వివిధ శ్రేణులతో సమాజాన సమస్యలు దూసుక వచ్చేను

శిల్పాలకు ఆయువు కాలమంటూ లేదు
చిరకాలం యశో రూపాలుగ నిలచేను
కవితకు జీవన కాలం పరిమితి లేదు
అక్షర సహభావనతో అమరత సిద్ధించేను

సందేశం తీసుకవెళ్లే వార్తా హరులెందరో?
చిలుక పావురం తుమ్మెద మనసు! ఇంటర్నెట్
పోస్ట్ మ్యాన్ సరేసరి! దివ్య వాక్కు కలిగింది మేఘం!
ఆశా గంధంతో హ్లాద కరం పవమానం హృది మనోజ్ఞం

# 19. ఆశా తేజం

ఆశా తేజమెప్పటికీ దేని కోసమో హృదయ స్పందనతో
ఉదారమైన ఆశయ లక్ష్యం సాధించేందుకు సంకల్పం
స్వేచ్ఛలో స్వతంత్ర భావ మూల బలంతో
సమస్యలన్నీ తన పర్యవేక్షణలో మనో రూపం

ప్రజా స్వామ్య దార్శనికతను సార్ధకమొనరించే
సామ్యవాద స్పృహతో సామాన్యులలో చేతన
అవసరమెంతో ఈ సందర్భంలో,
అట్టడుగు జనగణంపై దృక్ప్రసార రేఖలతో

చరిత్ర రూపం సరికొత్తగ తీర్చబడీ
దార్శనిక ప్రకాశంతోనే కవితకు మన్నన
లేనిది ఆధునికంలో చీకటి గుహల సమం
సమాజ సందర్భాలెన్నో ఆశా రూపాలన్నీ

ఆశా పూర్ణతపై అభిలాష తో దృఢత
విజయం అంచులలో మనిషిని చరింపచేసేను
ఆటలో ముగింపు ముందుగా తెలిస్తే
ఉత్సుకతలోని అనుభవ సుందరతలు లోపించేను

ఆకాశం అవని కలిస్తే ఎవరి నుండొ
అవి కలిసే అవకాశం లేని చోట
సమస్యను సుకరంగా అల్లి విసరేసేరు
పని లేని వేళ పనికి రానివెన్నో! ముసరేను

ఈ కోవకు చెందిన ఆశలెన్నొ జీవితాన
విప్పిన పంపు నుండి వ్యర్థంగా ప్రవహించే నీరులా
పంటను చెడగొట్టే అకాల వర్షంలా
బ్రతుకులో నిరాశ నెదుర్కొనక తప్పదు

# 20. ఆశకు ప్రాధాన్యం

జటిల మయిన ముడులు తొలగి చిక్కులు వీడిన
ఆశారూపం ! భయం నుండి ముక్తం కావలసి ఉంది
జలధి హోరు సమాజ సంరంభం ఒకటి కావు
బింబం ప్రతిబింబం భావనతో ప్రకృతి సమాజం

విత్తు మొలక చివురు ఆకు పూవు శాఖ ఒకటొకటీ
దశ దశలో ఆశా పూర్ణతకై మానవ యత్నం కూడా
దేనికది విలయ జ్రుజన విభాగాలలో అమరేను
భౌతిక తలం నుండి మానస తలానికి సుకరంగా

ఆశా రూపం వ్యక్తుల బ్రతుకులు శాసిస్తుంది
ఎన్నిక చేసిన రంగులే కాదు గుణ జాలంతోనూ
శబ్దం నుండి నిర్మాణం దాకా సమాజ బంధంతో
నిరంతరమై జీవితం ఆశారూపానికి సమాప్తి లేదు

నిరాశను రాత్రి చీకటిలో విసరివైచి
ఆశయ సాధనలో మనిషి నిమగ్నమయి
ప్రతి వస్తువు ఏదో ఒక రూపం రంగులో
ఏ పని అయినా అంకిత భావంతో సగమయి నట్లే
ఏ బ్రతుకులో విజయానికి చివరి మెట్టు లేదు
ఆశా బింబాలెన్నో! కవితలో ప్రతీకలయి ఆకర్షించేను

రంగులతో గుణాలతో ప్రత్యేకతలతో విశిష్టతలతో
కవితకు నవతను చేకూర్చేను ప్రియంగా
ఆశలు చిన్నవో పెద్దవో మనసులో భద్రంగా
వ్యక్తుల విశేషతలు పెరగాలనీ స్థాయి మీరాలనీ

కష్టాలను నష్టాలను భరించే మనోబలం! అంతర్విషయం
ఆశా జగత్తు తిరిగే వాస్తవ చక్రంపై
కాంతి నుండి శాంతికి పయనమొక మార్గదర్శకం
దీనితో మనస్తత్వ విశ్లేషణలకు బహు ప్రాధాన్యం

# 21. ఆశా నృత్యం

ఆశా ముఖాలెన్ని రంగులలోనొ! బయట వేదిపై
ఆకుపచ్చ పసుపు పచ్చ తెలుపు నలుపు ఎరుపు నీలంలో
మిశ్రమ గుణ కలనంతో బ్రతుకులో వివిధ రుచులతో
ఇష్టపడిన వేష భాషణాలతో కళామయంగా తీర్చబడీ

కవితలో భావజగం ప్రతీకబలంతో విలువలు పెరిగేను
ఇది సాంద్రమై విశాలతకు ఉన్నతితో ప్రేరణ అయ్యేను
వెనుక నుండి సృజనకు వికాస హేతువు అయ్యేను
ఆశా చలనంతో కొత్తగా ఉత్సాహం ఇనుమడించేను

ఇది దురాశ వలలొనో పేరాశ బంధన లోనొ!
దౌర్భాగ్యం దుర్దశకావచ్చు, గీత దాటరాదని కూడా?
ఆశా ప్రకాశ పథం లేనిది జీవిత మెక్కడిది?
అంతా చిక్కుల వలలొ ముడుల బంధనలొనొ!

దృష్టిలో నిలిచిన శిఖరం పక్కన తను చేరాలని
శ్రవణీయ మయిన స్వర లహరుల గతిలో అక్షర ధుని
తన కవితకు పక్క వాద్య విశేషం కావాలని
ఏది ఏమయినా పోయినాసరె! ఆశ మాత్రం దండిగా

ఆశా బంధనలను పూల దండలుగ మార్చుకుంటూ
నడచే ఆశా పరులెందరో! యశః కాములు
ధనం కన్న కీర్తిపైనె కాంక్ష కొందరికి అమితంగా
నిజం కన్న నిలువుటద్దంలో తన విభవం మెరుగులు ముఖ్యం

తన చుట్టూ నిండిన ఆకుల వలె ఆశలు
గాలి కెగురుతూ గలగల సవ్వడి చేస్తూ
ఎంత ఇష్టమో! సంతోషంతో హేలానృత్యం చేసేరు
దురాశ దుర్భర దశల మధ్య ఆశా నిజ రూపం కవితలో

# 22. నీతుల మధ్య ఆశ

నదిలో ఆశా రూపం రసమయ గతిలో
ఇది మానవ జీవిత గమనం సంకేతించేను
తన కిరువైపుల తీరభూమిని ఆకుపచ్చని
శాలువతో భాగ్యాన్ని ప్రసాదించేను

రస నిధి లక్ష్యం చేరే వరకూ ఉద్వేగంతో
కవిలో ఆరాటం ! ఆలోచనలో పరిభ్రమిస్తూ
జన తతిలో నిరీక్షణం అభిలాషా తత్పరతతో
దారిన పోయే నడకలో సుమ వికాస బంధుజగం

కవుల మనో మూలాలను తలపిస్తూ
వర్తమాన రూపానికి భాష్యం
బ్రతుకు బ్రతుకు మధ్య స్నేహం వంతెనతో
మనిషి మనిషి మధ్య మానవ గంధంతో

కవిలో ఆశా వికాస ప్రసార ప్రకాశ మూలం
చీకట్లను కరగించి తొలగించి వెలుగు దారితో
లోకాలను మనస్సులను సంపన్మయ మొనరించేను
ఆశలు చివురించని బ్రతుకులు ఎడారితో సమం

ఆశా బంధంతో భయమెరగని మనో జగానికి
కవులతో పాఠకులు శ్రోతలు ! సహృదయ గణం
మూసిన తలుపులతో ఉన్న చేతన నిలయం
తెరవబడీ స్వాగత తోరణాన్ని చూపేను

కటుతను చూపే కుటిలత నెరపే దురాశలు లేకపోలేదు
కొడవలి గొడ్డలి వైపున చూచే దుర్మతులు లేకపోలేదు
ఇవి శ్రమ జీవనంలో గొప్ప పాత్ర నెరపేను
ఆశామయమీ లోకం! నీతుల మధ్య పీడన హింసలతో

# 23. ఆశా హృదయం

చండమయిన మంటల వలె గ్రీష్మంలో
ఉడక పోతలో గాలి ఆడని స్థితిలో
కావలసిన ప్రాణవాయువు అత్యవసరమయినది
గాలిని స్పృశింప జేసే సాధనాలవలె ఆశలు
ఏ ప్రాణ రక్షణకో సుఖ సంపాదనకో
గాలి ఎప్పటికీ వర్తమానంలో అడుగులు వేస్తూ

క్షణం ఆగని గాలి ఎక్కడి దక్కడ స్తంభించిన స్థితిలో
మనిషిలో జీవన శక్తికి ప్రేరక మయ్యేను
గతం మాటు పక్కకు! వర్తమాన గమనంలోనే ఎప్పటికీ
సరికొత్తకు ప్రాధాన్యం! ఒక ప్రాణావసరమైనది

ఆశకు దిశా భేదం లేదు, ఏదో ఒక పేరుతో
తనకు నచ్చిన ఆశకు నిబద్ధమై
బ్రతుకును తన పిడికిలిలో బంధించేరు
విజయానికి ఆధార తలంగా మారేను

ప్రతి బ్రతుకులో తాను ఉన్న చోటు బిందువుగా
నాల్గు దిశలు! ఆశా ముఖాలతో పనులకై
మనో భూమికలతో తృప్తికి ఆవకాశంగా
కార్యా చరణంలో చేతన! సంకేతంలో వ్యక్తిత్వం
కాలు జారడం! తప్పు కాదు
నీరు కారడం! అవును ! తప్పు
విధి నిర్వహణంలో లోపమొ
తన బాధ్యతను మరవడమొ!

ఏదో ఒక దోషం ఆశా భంగానికి కారణం
చిక్కుముడులతో ఇరువైపుల నుండి సమస్యలు

బయట తూగు టూయెలపై కాలి బొటన వేలుతో జయించాలనీ
మానవ జీవన ప్రకాశంతో ఆశామయ నిజ హృదయం చూపాలనీ

# 24. ఆశా మోదం

ఎవరి బ్రతుకు వారికొక సద్యః చలన చిత్ర మోదం
వర్తమాన సమాజ దృశ్య పరంపరపై ఉత్సుకత నిలిపేను

మానవ జీవితంలో పనులు వివిధలతో
ప్రత్యేకతలతో విశేషతలతో ఎన్ని విభాగాలో
అన్ని అరలతో తిరిగే నిర్విరామంగా ఆశా చక్రం!
వాస్తవ జగత్తుకు ప్రతిబింబం; సంగ్రహ ప్రపంచ రూపం

మనిషికి తన స్వంతమయినా, పని బడిందయినా
వస్తువొ విషయయొ ప్రాణియొ మనిషో
ఆశయంలో వాటి విలువలు పెరిగేను
అందని తారా స్థాయికి చేరవచ్చు

విపణిలోన హెచ్చు తగ్గులతో ధరలు
వస్తు చయం అవసరాన్ని బట్టి విలువలు
సాహచర్యం! లభించేననుకోనే దవుతూ

జీవితం ఉత్తమం ఉన్నతం అయిన మనిషిలో
సందర్భాలను బట్టి ! ఆశలేమయినా కావచ్చు
జ్వాలయొ ! జలదమొ! పూలవనియొ! ఆయుధాగారమొ
దహన కాండ చూపవచ్చు సృజన కీర్తి ఒలకవచ్చు

దేనిపైనొ సూక్ష్మమొ స్థూలమొ! ఏ స్థాయిలోనో
ఆశలేంది! నిజం లేదు! రణం లేదు
జీవన వికాస చరిత్ర లేదు! నవత లేదు
కాల ఫలకంపై మనిషిలో మనిషి చిత్రం లేదు

తిండి లేని గుడిసె లేని పేద కనుల ముందు
చీకటి నృత్యం తప్ప మరొకటి కనుపించేనా?
వెలుతురు నీడలలో ఉన్నవారికి లేనివారికి చెందినవి
వేరు వేరుగా మొగమాటము లేకుండా బట్వాడాలో

# 25. ఆశా కిరణం

ఆశా కిరణం ఉపయోగ పడేది! ఎన్ని విధాలుగానో
ముఖ్యంగా మనుషులలో ఉత్సాహానికి పని కల్పించేను
రాజకీయ తంత్రంలో ఉపజ్ఞతలకు చోటు దొరకేను
సమాజ స్పృహకు ఉదారమైన రేఖాకృతి నిచ్చేను

ఈ వైపున పాలకులు ఆ వైపున పాలితులు వంచితులు
పీడక పీడిత విభేదాలకు సమాప్తి పలికి
మధ్య నున్న అఖాతం జలాలతో ప్రవాహ మయ్యేనా?
పై నుండి వంతెన సుస్నేహానికి గుర్తుగా నిలిచేనా?

ప్రజాస్వామ్య భావ జగతిని అన్వర్థం చేసేను
ఆశలు చెదరని బల సంపదతో మైత్రీ బంధం
జల సంభృతమై అఖాతం! ఆకలి దాహం తీర్చేను
అవనిపై పచ్చ దనంతో పూల కెదురు చూచేను

ప్రతి ఏడు ఉగాది ఉత్సవ కళతో
పరివర్తన భాగ్యం ! సుందరమైన దశకు ఆరంభం
షట్ రుచులతో జీవన దృశ్యం
ఇది బహు గుణ మిశ్రమ సంకేతం

ప్రజల మనుగడలకు స్వర్ణ పథం
ఇది ప్రజల సొత్తుగా అందరికీ చెందుతుంది
పాలకులు పాలితులు మధ్య అఖాతం తొలగడం
ప్రజా స్వామ్య విజయంలో ఆశా పూర్ణతకు యత్న ఫలం

ఈ ఉదయ క్షణం వెనుక ఉన్నది గతమై
సర్వేక్షణలో కొత్త ఏడు పునర్నవ కళతో
ఉన్నదానిపై పెంపును కోరే ప్రగతి శీల సమాజం
నిర్మాణ కళతో భౌతిక మానస స్థాయిలలో యశో దీప్తమై

# 26. ఆశా లోకంలో

ఎవరి దారి వారిది ఆశా లోకంలో వేరు వేరుగా
చరిత్ర చదువుతూంటే పద పదం నుండి
రుధిర బిందువులు జారేను, ఆర్త స్వరం వినబడేను
సర్వం విషాద ఛాయా మయం! ఎక్కడో మంచు ముత్యం!

ఎప్పటి నుండో ఎక్కడి కక్కడ జ్వాలల్ని పచ్చగ మార్చాలనీ
తెలుపులోకి మార్చి తమలో శుభ్రత ప్రకటిత మవాలనీ
బాధలకు గురి చేసే మనిషి
గాథలుగ మార్చేసేది మనసు

ఈ రెండిటి కెంత దూరమయినా ఉండవచ్చు
వ్యక్తులు జాతులు దేశాలు మారవచ్చు అవలీలగా
ఎందరి తోడునో పొందవలసి ఉంటుంది
ఎందరి తోనో! విభేదించవచ్చు, వేరు కావచ్చు

ఏర్పడిన వర్గాలలో తమ తమ అభిమతాలతో
ధర్మాకృతులుగ కనిపించే ఉపాయాలెన్నో ఎందరిలోనో
కారణాల్ని వెదకుతూ 'నిజ' రూపంకై తహతహలాడేరు

ఎండిన వేరు తప్ప ఆకు లేని పూవు లేని ఫలం లేని
చెట్ల వలె బ్రతుకులు గడిపేరా? ఈ జీవిత మాశా మయం
ఏ ప్రశ్నకు తృప్తి కరమైన సమాధానం దొరకేను? యత్నంలో

ఆర్త రవం విని ఎవరు బయటికి వస్తారు?
సమస్య నెదుర్కొని ఫలితం కనుగొంటారు?
ఎవరి బాధ్యత నెవరు వహిస్తారు? నెరవేరుస్తారు?
ధైర్యమున్న వారు చతురత కలవారు ఉపాయ మతులు తప్ప

ఇది ఎవరు బడితే వారు రంగంలోకి దిగేది కాదు
నీడ తప్పదు వెలుతురులో పరీక్షకా? పర్యవేక్షణకా?
ఇప్పటికీ తాపంలో మంచు ముక్కలకు బదులు
అనల కణాలు బూదిలో దొరకడమొక విచిత్రం విశిష్టం!

# 27. అశాంతిలో ఆశ

అక్షర మకురంలో నేటి కవిత అశాంతిలో
అల్లుకొని గాఢంగా, వివిధ పుష్ప ఫలాలు
విద్యున్నవ తేజంతో ప్రగతి శీల వాహకులు
ఉత్సాహంతో పాటు ఉత్తేజం ఉద్యమ స్ఫూర్తులతో

సమాజంలో ప్రతి దిశ స్థలం పథం నుండి
కళాత్మకత కన్న ప్రయోజన తత్పరత ముఖ్యమై
సమస్యకు వెంటనే పరిష్కార భూమికతో
క్రియా రూపానికి శక్తి రేఖల నిచ్చేను

ఎవరెస్ట్‌లో ఆశ! ఇంకా పైపైకి చేరాలనీ
చంద్రుని తలపై కిరీట మవాలనీ !
ఎవరి స్థాయిలో వారు నిపుణత చతురతతో
ప్రతిభను కూడ గట్టుకొనీ వ్యవహార జగత్తులో

చీకట్లను ఛేదిస్తూ శీర్ణ పరుస్తూ విసరుతూ
ముసు ముందుకు సాగాలని వెలుతురుల కోరిక
ప్రవాహానికి మరింత వేగంగా పరిమితి లేకుండా
అవనినార్ద్రపరుస్తూ సాగాలని, ఉబలాటం

గిరి నది అవని నింగి దిశలు అన్నింటినీ
తన వశం చేసుకోవాలని మనిషిలో
సర్పం మెలికల నడకలతో ఎప్పటికీ
ప్రవచన బీజాలెన్ని నాటినా చల్లినా
మనిషిలో అదే మూల మనస్తత్వం
వివిధ ప్రయోజనాలతో వేరువేరుగా
తొలకరి చినుకులలో కరుణతో కదలికతో
కఠినత పాయని శిలల అచల గరిమతో

తన కలలు సుమించే రోజుకై
ఎడారి ఎప్పటి నుండో ఎదురు చూచేను
రాత్రి నడచిన దారిని ఉదయం మంచు తడిలో
నెత్తురు అడుగుల ముద్రలు అస్పష్టంగా

# 28. సార్థకమై ఆశ

విధ్వంస గుణ చణతలో ఒకరు
మండే తీవ్ర వాద చండతలతో ఒకరు
వెనుక నుండి నిర్మాణ యోజనలో ఒకరు
సమాజాని కవసరమైనవిగా తలచేరు

వ్యక్తిగతం కన్న సంఘ పరంగా బలపడేరు
స్వయం శక్తి సంఘ రక్తి ఇరువైపుల నుండీ
శత్రుత కలహం అనివార్యాలయిపోయేను
ఉన్న నీరు చాలని పక్కనున్న రాష్ట్రం అభ్యర్థన
బుట్ట దాఖలు అయ్యేకన్న ! సమస్య తీరే
మార్గానికి ప్రాధాన్యం! అందలి బాధ్యత
నదులలో జలాలు ఎక్కడికి పయనం
ఉప్పు నీరు నిలయంలోకి అనాలోచితంగా

వైరాన్ని ఏ రూపంలో నయినా ఎదుర్కోవచ్చు
ఎత్తులతో జిత్తులతో సాహస చర్యలతో
స్నేహాన్ని మాత్రం మంచితనం తోనే సాధ్యం
సులభంగా అడుగులు ముందుకు సాగజేసేను

సూర్యుని పై రాళ్ళు విసరి వేసే వారూ నీళ్ళు చల్లేవారు
బాణాలు సంధించే వారు బాంబులు వేసేవారు
మిసైల్ వదలే వారూ మనుముందు రావచ్చు
అన్నిటికీ నిలయం మనిషి మేధ, సర్వగుణ మండితం

తత్కాలంలో శాంతి కవచమంటూ లేదు
అంతా మనోమయమే మానవీయ మహా గ్రంథంలో
చరిత్రను తలపించేదీ తన కథను మరపించేదీ
మూలలలో ఆకలి జ్వాలలతో చుట్టబడీ
దాహంతో ముఖాలలో ఎడారులు పరచుకొనీ

ఏ కవిత కయినా స్వేచ్ఛా జీవన యానంలో
దైన్యాన్నీ సైన్యాన్నీ తుడిచేసే కిరణ ప్రసారం
ఆశానవం! సృజన భవం! జీవన వనం
మనిషి మనిషిలో విశ్వబంధు సార్థక లోకం

## 29. విశ్వమయమై ఆశ

లౌకిక వ్యవహార జగత్తుకు ఆధారం ఆర్థికం
దీని మూల బలంతో ఆశా కలాపాలెన్నో
నైతిక స్థాయిని కాపాడుకునే అవసర మెంతో
ఇది ఎవరూ కాదనలేని వాస్తవ ఘనకార్యం

నిలబడేవీ ప్రజల కుపయోగపడేవీ పై దృష్టి
ప్రజాస్వామ్య వ్యవస్థకు తప్పనివీ ఒప్పినవీ
చీకటిని కప్పుకొని నడవాలని కొందరు
వెన్నెల నలంకరించుకొనీ తిరగాలని ఇంకొకరు

వెలుతురు రూపంతో బ్రతకాలని మరొకరు
మనుషుల చర్యల తోనే సమస్యల సందడి!
చెట్టు అనుమతితో నీడకు పనిలేదు
ప్రతి ఒకరికి భిన్న భిన్నం అవసరం

ప్రవాహంలో పడవ భద్రతలో కావలసీ
దాట లేనిది దాట జేసే ఆశారూపం
భూమిపైన ప్రకృతి నేపథ్యంలో సమాజం
వివిధ ఘటనల దృశ్య పరంపరలతో జీవితం

వేదికపై కనబడేది పాత్రలలో మనుషులే
అభినయ మయి పోగానే, అందరితో సమానం
వ్యక్తి శక్తి ప్రభావ మెక్కడికీ పోదు
శుక్ర తారలా వెలుగుతుంది ! ప్రతిభ

జీవిత సాఫల్యం ఆనుషంగిక మవదు, కాదు
ఉన్న ఆయువు కాలానికి సూర్య దీప్తి నొసగేను
తనకు నచ్చిన తాను మెచ్చిన శ్రమ జీవనం
విశ్వ మయమై దారులన్నిటినీ కలిపేను ఆశ

# 30. చేతన పథంలో ఆశ

కవిత గగన యాన సమం సహచలనం
కేబుల్ లోకి ప్రవేశాలు నిష్క్రమణలు నిర్భరతలు
బయటపడే అనుభవ గుణ సాంద్రమయం
మనిషిలోని పరిణతకు నిదర్శనమై వాస్తవమై

పిల్లల ఆటకన్న తేలికగా మబ్బు లాగ
రాకపోకల యానాలు సుందర తర సారణులు
జీవన రుచులు మునుముందు మనోజ్ఞమై
అసాధారణ మైన మతి నిపుణతతో నిర్వహణం

ఇది వైజ్ఞానిక ప్రపంచ బంధం అనివార్యం
కవితల కనుసంధితమైన దిపుడు విపులితమై
విజయానికి మెట్లు లెక్కపెడుతూ పోయేరా?
విభవానికి తాము ఒక్క అంగ లోనే చేరాలా?

నవతను ప్రతిఫలించే చేతన గుణ సంపదతో
రేకులు విప్పారే ఉదయ కమలంలా వర్తమానం
కాల వాహనంపై కవిత! ఎచటికయిన ఎప్పుడయిన
శుచి స్మిత ముఖంతో భాగ్యరేఖతో నవమై కవి హృదయం

తృప్తి రేఖలతో తీర్చబడిన మనసుతో ఆశతో
కలల ప్రమేయంతో లోన ఒత్తిడి తగ్గేను
కలలు నిజం కావని అందరికీ తెలిసిందే
ఆ సమయంలో గుణాపూర్ణమై కనబడేను

రసధునీ లహరులతో విశేష గతిలో
ప్రతి పదాన విభుత కన్న సమతకు ప్రాధాన్యం
మెలకువలో ఆశలు పరిభ్రమణ పరిక్రియలు నిర్దేశితమై
ఎన్నిటితోనో బహు సంశ్లిష్టమైనదీ స్వేచ్ఛా కవిత్వం

ఎప్పటికప్పుడు సరికొత్త జల లహరులతో
నిర్ఝరి వలె సృజన కళ! ధారా కమనీయం
సహృదయ స్పందనతో చందన గుణ స్పర్శతో
ఏ బంధన మెరుగని సమాజ చేతన పథంలో

స్వేచ్ఛా కవిత్వం - 132

# మౌనం మాట్లాడుతుంది & ముక్తకాలు

మాదిరాజు రంగారావు



2024

రసధుని

సాహితీ పరిషత్తు

శాంతినగర్, హైదరాబాద్-28.

**132 SWECCHAA KAVITHVAM**

(Free Verse)

# MOUNAM MATLADUTHUNDI

# & MUKTAKALU

# మౌనం మాట్లాడుతుంది

# & ముక్తకాలు

by

Prof. Maadiraju Ranga Rao

© Dr. M. Santhosh Kumar

Y.P. 2024

Presented
to
Dr. Charitha, M
on her
Birth Day
with Blessings
&
Good wishes

# పీఠిక

**బహు శాఖలతో సృజన తరువు**
**పలు పాయలతో జీవన ఝరి**
**జన హిత కరతేజో రుచిరం**
**స్వేచ్ఛా కవిత్వం సర్వ స్వతంత్రం**

"మౌనం మాట్లాడుతుంది" కృతి Main Stream ప్రధాన స్రవంతికి సంబంధించింది. ముక్తకాలు (మూడు పాదాలు కలిగింది) తో సంపన్నమయింది. 1960లలో వ్రాసిన ముక్తకాల సాగింపే ఇది. ఎక్కువ పాఠకుల్ని ఆకర్షించింది. మనో రూపం కేంద్ర స్థానంగా ఉంది. ఆధునిక సమాజ జీవన దృశ్యాలతో కూడింది. ప్రగతి భావ జాలంతో ప్రజాస్వామ్య సామ్యవాద దార్శనిక భూమికతో కూడింది. దీని పట్ల చెదరని నిశ్చలత అంకిత భావం అభిలాష అరవై ఏండ్ల పైగా సాహిత్య జీవితంలో ప్రకాశవంతమయిన పాత్రను నిర్వహించింది. ఇదొక తృప్తిరేఖ, స్వర్ణమయమయింది. సాహిత్య జగత్తులో విలువయింది.

మౌనం వెనుక నుండి సమాజ దృశ్యాలు వ్యక్తి చింతన నుండి మానస చిత్రాలు తీర్చబడినాయి. దార్శనిక కోణంలో వెలుగులో కవిత్వం విస్తృతమయింది. వైవిధ్యాన్ని పొందింది. విషయాలు పెరిగాయి. ఈ కృతిలో కళాత్మకత దార్శనికత రెండిటికీ ఆయా సందర్భాఆల్లో ప్రాముఖ్యం ఈయబడింది. Main steam విషయంలో కవుల బాధ్యతలో నిశ్చయమైన నిర్ణయాలతో పరిష్కారాలతో కూడింది.

ప్రస్తుత కృతి విషయంలో భావరూపాలు ప్రతీకలు భాష అభివ్యక్తిపై శ్రద్ధ పరంపరా స్థిరత Stability అవసరం.

కవిత్వ నిర్మాణంలో సంక్షిప్తత అభివ్యక్తి విధం, వ్యంజకతతో మొత్తంమ్మీద అతీతభావన Beyond frontiers దృక్ప్రసారసారం అవసరమవుతాయి. వ్యంగ్యము / ధ్వని / కళ వైపు మొగ్గుచూపితే ఆ దార్శనికం అతీతం తాత్త్వికంవైపు దృష్టిని తరలిస్తాయి. ఆధునికతను కోరే ప్రస్తుత సాహిత్య ప్రపంచంలో కవుల పాత్ర అనిర్వచనీయమైంది, ప్రవాహ సదృశమయిన సృజన చేతన శబ్దాకృతిని పొందదడంతో విజయం లభించదు. దీనికి తగిన వస్తువు విషయం భాష శిల్పం. ప్రయోజనం అంశాలు నిర్వహణంలో కవి ప్రతిభను పరీక్షకు గురిచేస్తాయి. ఇది ఆత్మ ప్రత్యయంతో తనదైన శ్రద్ధతో సహృదయుల నాల్కలపై పెదవులపై ఊహలలో నిరంతరమైందీ, స్వేచ్ఛా కవిత్వం, సుస్వాగతం.

**స్వేచ్ఛా కవిత్వం మెదురుగ పరిమళమంతటా**
**కాల మహా పద్మ నిభం, మనో జగంతో**
**శబ్ద భావ 'సమాహితం' కళాత్మకం**
**వ్యక్తిలో సమాజ చేతన గుణ నవ పథం**

**– మాదిరాజు రంగారావు**

# 1. శ్రమలో స్వేచ్ఛ

స్వేచ్ఛా రూపానికి సంకేతం క్షితిజం
సమాజ వలయంలో తిరిగేను మనోజగం
ఇది జన సమూహ వర్తనలో ఉద్యమ నిలయం
అనుభవాల విలువలతో ఎప్పటి కప్పుడు కొత్తగ

విశాల గగనానికీ విపుల పృథ్వికీ మధ్య
జలదం ! వ్యక్తిలో స్పందనకు కారణమై ప్రియమై
జీవితాన కావలసిన వన్నీ సమ కూర్చే
'అమ్మ'లా ధరిత్రి కల లెరుగని వాస్తవమై

వర్షా సేచనతో మట్టి నుండి సృజన కళలు
బ్రతుకులోన ఎడారి స్థితులను మరపించేను
స్వేచ్ఛలో పునరాలోచన కవకాశం దొరకేను
ఆశించే మార్పులకు శ్రీకారం చుట్ట బడేను

బ్రతుకులు పెను బండలు కావచ్చు
గొప్ప కళాకృతులను పొందవచ్చు
ఏ దేవత రూపమొ! చెక్కబడీ ముక్కలు
ఏ రాజ శాసనమొ! వెలసిన పలకలు !

పదపదాన శ్రమ బిందువులు రాలి
చినుకులతో ఆర్ద్రమయిన క్షేత్రం ఇచ్చే
ఫలితం గొప్పది తలుపులు మాయబడీ
శంఖరవం వినబడేను, మనిషిని తట్టేను

ఇది స్వేచ్ఛా కవిత్వ వేది పఠనానికి శ్రవణానికి
సంసిద్ధంగా, దొరకిన దానిపట్ల జాగ్రత్త అవసరం
దారి తప్పవచ్చు, సమత చెదరవచ్చు
కర్తవ్య పాలనం! ప్రతి ఒక్కరి బాధ్యత

# 2. శ్రమ చేతనతో

ఆధార భూమి మూలం నుండి
ఆరోహణలో శిఖరం దాక
వివిధ దశలలో స్థాయిలలో జీవన ప్రపంచం
శ్రమ కేంద్రంగా పెరిగే రూపంలో బ్రతికే విధంలో

ఇది పలు విధాలుగా విశ్లేషణలో
మేధకు చెందిన విజ్ఞాన ప్రపంచంతో
సామాన్యుల లోక వ్యవహారం దాకా
ఎన్ని ప్రకారాలలోనొ సుసంగతమై

శ్రమ చేతన నుండి శాఖోపశాఖలుగా
మనిషి బ్రతుకు ఆవరణం నుండి
పెరిగి పెరిగి విశ్వ విశాల మయ్యేను
భౌతిక క్షేత్రాల నుండి మానస వలయాల దాక

మట్టితో నీటితో నిప్పుతో నింగితో
గాలితో సరే సరి ! ప్రాణ శక్తియై
జీవన చలనంలో పనులతో సమాజం
నింగి వైపు చూపులతో మానుష విభవం

మంచు క్రమ్మి బూదిని తలపింపజేయవచ్చు
బూది ఎగసి మంచును భావింపజేయవచ్చు
ఈ జీవన కోలాహల సంరంభంలో
నిశ్చయ రూపంకై అన్వేషణ మదిలో

ఉదయం కమ్మిన మంచు పొగలవలె
మరపులు తొలగేది! జ్ఞాపక కిరణ స్పర్శతోనే
దేనికీ అనుకూలించని సందిగ్ధ స్థితులు
బ్రతుకులో పలు ఘటనలలో ఎదురు పడేను

# 3. సృజనలో శ్రమ

స్మృతి ఫలకంపై రాజశాసన హృదయంలో కవిత
మరొకరు ఎప్పటికీ మార్చరానిదీ చేర్చలేనిదీ
కాలం గడచే కొద్దీ పెరిగే విలువలతో ఆశలతో
మౌనానికి భాష్యమయిందీ, అక్షరాకృతిలో

అభిమానంతో చూచే ప్రతిముఖాన
గతంలోని మెరపును ప్రతిఫలించేను
మనసులో ఆగని ఊహలు కదలుతూ
పెదవులపై వెడలే మాటలెన్నో అనన్యాలయి

దేనికదే సాటిగ! సంస్కృతిలో విలీనమయి
మనుషులలో పరిణత గతిని తెలియజేసేను
పుష్పం! ఒంటరి తనానికి చిహ్నామయితే
ప్రవాహం సమూహ చేతనకు సూచన అయ్యేను

వ్యక్తి తలచు కుంటే అయ్యే సద్భవ రూపం
కనిపించీ కనిపించని సృజన కళకు సంకేతం
విజయం సంతోషం భాగ్యం శ్రేయం ఒకటొకటీ
మహా పద్మ దళాలవలె ! బ్రతుకుల అస్తితలు

మరపు నుండి బయట పడేసే మెలకువతో
దృశ్యంనుండి దృశ్యానికి! జీవన సార్థకాలు

ఉదయం తలుపు తెరవగనే సూర్యకరాల నుండి
రకరకాల రంగులలో పరిమళాలతో పూలగుత్తి
పూవు పూవునూ కలిపే సూత్ర పంక్తిలా సందర్భం
చాచిన అరచేతులలో విప్పారిన ఆనందం

మనిషికి మనిషి తరువాత చిరబంధంతో ఉండేది
పచ్చని తరువుల సమూహ బల సంపదతో ప్రకృతి!

# 4. శ్రమ స్వరం

యుగాలుగా సాగే బాధాకర స్థితులిపుడు
ప్రజాస్వామ్య భావనతో సుముఖంగా మారేను
మానవ దృశ్యం! ఒకటొకటీ ప్రగతికి సూచికలయి
శ్రమలకు తగిన ఫలంతో హక్కుల సంప్రాప్తం

మంచి చెడులు తరాజులో తూచేవి కావు
చెరొక బుజాన చేరేను మారే విలువలతో
మనిషి మనిషిలో వేరు వేరు దృష్టి భేదాలతో
న్యాయం ధర్మం ప్రేక్షక పాత్రలలో నీడల బొమ్మలు

మనుషులు స్థిర సంకల్పంలో దృఢ చిత్తంతో పని సాధించాలనీ
చేతనా చేతన ప్రపంచాన్ని మారణ కథలుగా మలచేరా?
విజయం, మోదం భాగ్యం శ్రేయంతో ఒకటొకటీ
మహా పద్మ దళాలవలె మనుషుల అస్తితలు

కంటకాల పహరాలో చంద్ర కళా రుచితో గులాబి
తనకై చాచిన మనిషి చేయి నందు కోవాలనీ
దీనికెంత జాగరూకత అవసరమో? చెప్పలేరు
పూవును ఊపే గాలి చెబుతుంది! చూపిస్తుంది!

రాతి గోడ సహాయంతో కోట బుజాలపై
ఫిరంగు లెందరి ప్రాణాలను తీసినవో?
ఎంతటి ఘన చరిత్ర కలదయినా! చెబుతుంది
గాలి వార్తలో సనసన్నగను గతం చూపలేదు

చరిత్ర ఊసురాగానే! ఒరనుండి బయటికి
తీసిన కత్తి మొనపై, వీర నృత్యం తలపుకు వచ్చేను
అపుడైనా ఇపుడైనా మారణ గుణ వర్తనమొకటే
వ్యూహం లక్ష్యం ఒకటే! సాధకాలు వేరు! మోహరింపులో

# 5. తెలిసిన శ్రమ

మౌనం మాటలాడుతుంది మానవ హృదయంతో
శ్రమ చక్రం తిరుగుతూ ఉండడంలో ఎందరికో ఉపయోగం
క్రియాశీల రూపానికి సార్ధకత చేకూరేను
పైకి కనిపించని భాగ్యంతో ఒకటై ఆదరణం పెరిగేను
వ్యక్తిలో స్తబ్ధతతో కాలం ఆగినట్లనిపిస్తుంది
బ్రతుకులో చేతనతో కాలం కదలినట్లనిపిస్తుంది

విశాలమైన ప్రపంచంలో విపులమైన సమాజంలో
కేంద్ర బిందువు మనిషికి తనదయిన ప్రమాణం తెలియదు
తలచు కుంటే సర్వం తన వశం చేసుకునే, కార్యశీలి
కళ్ళు మూత పడిన మాత్రాన, అన్నీ ఎక్కడిదక్కడ మాయం కావు

మనిషిలో ఆశలు కొందరిలో జ్వాలా రూపమెత్తేను
వర్షాధార కావచ్చు రాతి బండలుగా మారవచ్చు
ఆయుధం కనబడితే అది తనశం కావాలనీ
ఏదో సాధించాలని, నలువైపుల పరిశీలన జరిపేను

కొత్త ముఖాల పరిచయం పాత ముఖాల స్నేహం
ఏ వేళదొ అప్పటి కపుడే సమాప్తి! అనుభవం
నిన్నను మరచేను నేడుకు స్వాగతం పలికేను
రేపు మాత్రం ప్రియాతి ప్రియం! రిజర్వులో

ఎవరికి వారు తమ దార్శనికం అందరూ పొందాలని
తమలో స్వార్థ లోకాన్ని అందరికీ పంచాలని
తెలియనిదెంతో ! అది తన అక్కర తీర్చేనా?
తెలిసిన దానిని ఆచరణంలో చూడాలని

గుడి గోపురం మీనార్ దీప స్తంభం ! సూటిదనంతో
మనుషుల జీవితాలకు ప్రేరణలై నిలిచేను ప్రతీకలై

# 6. శ్రమ ప్రకటనం

మట్టి నుండి భూమిపై సృజన దృశ్యం
సమాజంలో జనగణాలకు సమాంతరంగా
కాలం వేపే ప్రశ్నలకు జవాబులుగా మారేను
పూలు పండ్లు శాఖలు నీడలతో ప్రతిష్ట పెరిగేను

భూమికి సుందరమైన సంపద రూపం సిద్ధించేను
జల సంభృతమయిన మేఘంలా కవిత వచ్చేను
వచ్చే సమయానికే వస్తుంది మోద కరంగా
ఎపుడు బడితే అపుడు పిలిస్తే వచ్చేది కాదు

కాలం తంత్రులపై నిస్వనించే నాదం
స్వర స్వచ్ఛతతో అనితర శబ్ద శక్తి చూపేను
ఎన్ని సారులయినా! కొత్తదనం కోరేను
మనిషి మనసు! వాస్తవ రేఖలపై సుందర గమనంతో

జ్వాలా శిఖల అలలపై కదలే మనో రూపం
తరలే నీల మేఘాన్ని తలపించేను, మదిలో
దప్పిక తీరుస్తూ ఆకలి బావుతో పోయే జలదం
మెరుపులతో సూచనలు పిడుగులతో హెచ్చరికలు

సంఘమయినా ప్రకృతి అయినా బ్రతుకు అయినా
ఎవరి పాత్ర వారి వారి నిర్వహణం! మహనీయం
మనిషి మాత్ర మెంత చతురుడైనా! నిశ్చింతగా
తన శ్రమను నమ్ముకొని బ్రతుకును గడపేను

ఉదారంగా జలదం వలె ప్రవాహంలా ఆర్ద్రంగా
మనిషికి బ్రతికే అవకాశాలెన్నో! ఎదురుగా
అన్నిటితో అందరితో ముఖాముఖి! కరచాలనం
వరమై నిజమై మనిషిలోన ఉపయోగితను పెంచేను

# 7. శ్రమ భాగ్యం

ఆయుధాల ప్రదర్శనాన్ని చూచిన మనిషిలో కోరిక
తాను ఒకటి ధరించాలనీ దాన్ని ఉపయోగించాలని
దీనిచే మెడలో పూల మాల అలంకృత మయ్యేనని
జీవితానికి గొప్ప స్థాయి చేకూరేనని మనసులో

ఏ దిశ నుండైనా రావచ్చు కవిత ! కవిలో
ఆశ్రయం అక్షర నిలయంలోకి ప్రవేశంతో
అమర నగరం చేరువలో ఉన్నట్లు ఉంటుంది
ముక్కలు ముక్కలయిన చీకటి మూలల నక్కుతుంది

గగన మయినా భూమి అయినా అనుభవ గుణంతోనే
మానసికంగా ప్రయోజన వాస్తవం అధికార పీఠంతోనే
స్వేచ్ఛలో స్తబ్ధత కవకాశం లేదు, ఉత్సాహ కరమే
విషయ మేదయినా సద్భావనతోనే చేతనకు విజయం
జీవన శ్రేణులలో మనిషి ఏ గమ్యం చేరాలనుకున్నా
అక్షర పద కవితలో కవితోనే పరివర్తన సులభం
తాను చేసిన ఘన కార్యాలకు సన్మానం మదిలో అభిలాష
అందరికీ చెప్పేది కాదు! వస్తే స్వీకరణం ఉత్తమం
రాకపోతే ఏడవడం తగని పని! ఎవరయినా కానీ
శపించడ మంతకన్న అనుచితం, తగని నిర్వాకం

శ్రమ చేతనతో పొందే భాగ్య ఫలం ఆనంద కరం
కాల చక్రంపై ఎవరి స్థానంలో వారు భద్రంగా
పాలకులు పాలితులు పీడకులు పీడితులు వర్తకులు
కుశలురు సోమరులు కార్మికులు కర్షకులు సామాన్యులు

ఒకరి ముఖం ఎదురుగ మరొకరి ముఖం కనబడేను
స్నేహమొ వైరమొ రుజురేఖయో? వక్రమొ మెరపులతో

## 8. శ్రమ చలనం

ఇంతవరకు భూమిపై రాజ్యాలేర్పడింది
నెత్తురు చుక్కల నుండి అంకురితాలే
పరంపరా గత చరిత్రలో కొనసాగుతూ విశేషాలు
కలహం సమరం ఓటమియో విజయమో! సిద్ధంగా

భయ దాతావరణంలో ముక్తమైన స్థితిలో
దేశంపై భారం వేసి చాచిన చేతులలో
ఏది రాలితే ఏది జారితే అది వరల
చింతనలో అతీతం, బ్రతుకులు దరిద్ర శకలాలు

అచ్చుటచట పై మెట్టు నుండి పైకి ఎగిరే కోరిక
అనుభవ సాంద్రమయిన, కార్యకలాపాలు
వెలుతురు బల్బుల నతికించుకున్న ముఖాలు
మాటలలో విశ్వాస రూపాల తాండవం

కవిత! ఎవరికి ? మేధ చివురులు వేసే వారికి,
ఆలోచనలో ప్రవాహరూపం పొందినవారికి
ఉత్సాహం కళతో క్రియాశక్తి రూపాలకు
పూవు ఫలం నీడతో అదే తరువు శాఖలుగా

కాళ్ళక్రింద వ్యర్థమనుకున్న మట్టినుండి
చినుకుతో సృజన రూపం ముఖమెత్తేను
చీకటి రేఖలతో గీసని చిత్రాలు ఎదురుగా
అంతమెవరు చేయలేని తపస్సు ముక్కలుగా

భూమిని గురించి ఆలోచనలో స్వంతం చేసుకునే కోరిక
శ్రమశక్తులు పనిచేసేను చిన్నచిన్న రీతులలో
సమాజ రూపానికి గౌరవ ప్రతిష్టలు తెచ్చేను
ఎవరికి వారు తమ పనులలో స్వార్థానికి పెద్ద పీటతో

# 9. శ్రమ బంధం

దేశం సరిహద్దులు మంచు కొండల శ్రేణులతో
రక్షణలో పహరా దేశ భక్తి బంధంతో కర్తవ్య పాలనం
వెచ్చని పరిసరాలకై పరితపించేను సోల్జర్! మంచులో
మధ్య మధ్య పిలుపులు హెచ్చరికలు తమ ఉనికిని తెలిపేను

కాలగతిని చల్లదనం పెరిగి నీరు ప్రాణానికి ముప్పై
విషమత తితిక్షను చేకూర్చేనా? శిలా సమమయ్యేనా?
వెచ్చదనం విలువ అనుభవంలో తెలిసి వచ్చేను చలిలో
ఏమరు పాటులో డ్యూటికి అలసట అసహనం సనసన్నగ
వీటిని జయించే మానవ శక్తి ప్రకటనం జరిగేను
ప్రకృతి నుండి ప్రాణానికి ముప్పును తలపించేను

వర్షం శీతం ఉష్ణం తప్ప వసంతం దూరదూరంగా
గస్తీలో కాలి నడక వాహనం ప్రాణంతో ముడవడీ
అపుడపుడు రాత్రులు! చంద్రుని హ్లాదకరం! పై దృష్టి
కష్టాల గాయాలకు వెన్నరాసినట్లు వెన్నెల! ఆప్తంగా

ఆరోజు గడిస్తే చాలు! భద్రంగా అన్నట్లు జీవితం
శత్రువు రహస్య శిబిరం నుండి మధ్య మధ్య గర్జా ధ్వని
రెప్పలు వాలబోయే మనిషిలో భగ్గున ! జ్వాలా చలనం
మేల్కొని చెంపలు నిమిరే చల్లని గాలని స్మరింపజేసేను

ఎన్ని సౌకర్యాలమర్చబడినా ఒంటరితనం తప్పనిదీ
తోటి మనిషి దూర దూరమై అననుకూలమైన ప్రకృతి
తప్పని సరియై దేశభక్తి తాండవం! మనోమయం
ఎదలో జ్వాలా సదృశం ఆలోచన! నిరంతరంగా
ప్రాణాలను కాపాడేను ప్రతిష్టను పెంచేను
పగలు రవి రాత్రి శశి మైత్రీ రమ్యంగా సైనిక శక్తికి బలంగా

# 10. భవితలోకై

తాతగారి పెట్టెలా పాతబడిన ముఖంతో గతం
వర్చస్సుతో చూపును లాగి తెరవగ చేసేను
ఏదో పనిపై తెరిస్తే ఎప్పటిదో ఫోటో బయట పడేను
చూపుల భ్రమణంలో మనసు సంభ్రమ మొందేను

అలలపై తేలుతూ జీవన విజయం దృశ్యం!
క్షణాల్ని నిలిపేను గతాన్ని హత్తుకొనేను
బంధుగణం హృదయంతో రాగవంత మొనర్చేను
ఊహలో మెదలేను ఫోటో దిగిన నాటి సమాజం

ఇపుడవసర మైనవి కాకపోయినా ఉన్న వస్తు చయం
ఒక మారు చూడడం! ఉత్సుకతకు ప్రేరణ నిధి
చరిత్ర వని విప్పారిన పద్మం రేకుల వలె
స్మృతిలో వాడనివీ మానస తేజం నిలిపేవీ

తరం నుండి తరం ఏర్పడేను కొత్త వంతెన
ప్రజల మధ్య మిత్రత బంధుత వాస్తవ పథంలో
ఆనందంతో వ్యక్తులు! దొరకిని అమూల్య రూపంతో

చూపు పడగనే మనసు గతం లోకి ప్రవేశించేను
వెల కట్టలేనిది తెలిసి, సంతోషంతో కావలసిన వారు
దీని విలువ మనిషి కొక విధం సంబంధంతో
వర్తమాన స్పృహ మరుగున బడి తత్కాలంలో
గతం ఆవహిస్తుంది ఆసన పీఠంపై ప్రేమగా

పజరం నుండి బయట పడిన చిలుక లాగా
మాటలు ! పోటో ముద్రలతో కమనీయ మనో నిలయం
వర్తమాన తలం నుండి పరంపర నందు కొని కాలం
భవితలోకి మనిషిని నడిపిస్తుంది ప్రవహిస్తూ పోతుంది

# 11. అన్ని స్థాయిలలో

ఫోటో ! బయట పడీ చూచే యువతతో
మాట్లాడుతుంది. ఆధునికంలో యోగ క్షేమాలు
మిత్రులూ బంధువులూ హృదయం స్పందించేవారు
పరిచయ బంధంతోనొ ! నవ మానవ ధర్మంతోనో
ఏ వీధిలోనో ఏ ఆఫీసులోనో ఏ సందర్భంలోనో
కలసిన నవ యువ స్నేహకాంతి మరచేదెట్లా?

ఏ జలాకరమయినా కదలే అలలు మాత్ర మొకటే
పైకి అమాయకంగా కనబడేను, లోలోతు తెలియదు
కవిత్వ మయినా అంతే! విశాలమొ సుదీర్ఘమొ! గభీరమొ
ఏ నీరయినా తాగేదొకటే! దప్పికలో మొక్కలకూ, మనుషులకూ

మౌనం మాట్లాడుతుంది హృదయమున్న మనిషితో
ఫోటో మాట్లాడుతుంది ఇష్టమైన వారితో
ఒంటరి అయినప్పుడు చెట్లు కాకపోతే శిలలు
సంచిలో పెట్టుకొని బయట తిరగాలనిపిస్తుంది

గమ్య మెరగని మనిషి బ్రతుకు ప్రదక్షిణం తోనే
ఎన్ని ఉన్నా కష్టంలో సానుభూతి పరామర్శ పరీక్షలే
కుదురు లేని బ్రతుకులు శూన్యమైన బంధనలోనే
భూమి ఘనమైంది, నివాస యోగ్యమైంది, నింగికన్న
రెండూ దాటింది! వటుడు చేసిన పనికి భిక్షా పాత్రతో
క్షితిజంలో ప్రభుతతో దేవతా సిద్ధితో కిరీటంగానో

కవిత మాటలాడుతుంది వ్యక్తి హృదయంతో
ఇది తెలిస్తే కవితలో సృజన మర్మం తెలిసినట్లే

ఏ విలువలేని మనుషులు లేరు ఆయువు లేని బ్రతుకు లేదు
దండలు దండలుగా ఆశయాల తోరణాలు!
అన్ని స్థాయిలలో సమాజాన శ్రమ జీవన నవ సంకేతాలు

# 12. ప్రగతిని నడిపించేను

ప్రాచీ దిశా సూర్య రశ్మి వలె కవిత నాలో
భావమయమయింది అక్షరాకృతి పొందేను
మనసుకు ఉత్సాహం ఆహ్లాదం ఉత్తేజం ఆవేగం
కలిసి నాల్గు అంచుల నుండి ప్రగతిని వరించేను

సమ భావనతో జీవన శిఖరాలను వెలయగ చేసేను
ఏ ఆజ్ఞ అక్కరలేనిది! ఏ అదుపులేనిది స్వేచ్ఛగా
ఆశా మయ మయిన పథం చూసేను దార్శనికం
కవి నుండి కవిత! ఎప్పటికీ వేరుగ ఉండదు!

ఊహల ఉన్మేషానికి చల్ల దనం కన్న
వెచ్చని మృదు స్పర్శను కోరుతుంది మనసు
క్రియా శీలతలో అభినవ చేతనతో
అస్తిత కవసరమైనది, విశ్లేషణతో వివేచనం

ఎడారిలో ఇసుక మేడను వారించే దెవరు?
తీవ్రమైన తుపాన్ గాలికి కుప్ప కూలి
ముక్కలయి! జల్లెడ పట్టిన శిథిలమైనట్లుగ
దీని స్థానంలో మరో నిర్మాణం జరిగేను

కోటగోడ ! చుట్టూ యధా తథంగా
భద్రతకు రక్షణకు రాజ్యతంత్రంలో భాగం
నదీతీర వాసాలు వరదలలో కొట్టుక పోయేను
ఒంటరి అయిన వ్యక్తి! తరిగేనా? పెరిగేనా?

సమాజ సందర్భంలో మనిషి ప్రతిభ కేంద్రమయింది
భూమి తలం నుండి పైకి ఏయాన మయినా సరె
చంద్రుడో! గగనమో! ఆశా సందీప్తమై వాస్తవం
కాలం తన రెక్కలపై మనిషిని మోసేనా? ఎగిరేనా?

# 13. తలుపులు తెరవబడీ

రుద్ర నిటల నయన జ్వాలా ప్రసారంలా
జలదా గమనంతో ప్రాభాతవేది ఉషస్సులా

నాలో కవిత నవ జీవన కేతనమై నిలిచేను
తరం నుండి మరో తరం! గుండె లయ ధ్వనితో

సంస్పందన సహభావనతో రాజ్యమేలాలనీ
సామన్యుల జీవన గతికి లక్ష్యమేర్పడేను

ఇప్పటి వరకూ మూసిన ముంగిలి తలుపులు
తెరచి ప్రవేశం లభించవలసి ఉంది

లోపలికి ప్రవేశంతో మానవ గుణ సహజంగా
స్వనించేను ఆధిపత్య గళం అహంకార శబ్దం
వివిధ రాగ సంభృతమై పరివర్తన కళతో
ఇది ఒక నాటితో విజయం పొందేది కాదు

ఇంతవరకు సుకరంగా దాటించిన శిఖరాలు
కరగి తరగి దాటరాని ప్రవాహాలుగా మారేను

కిందికి దిగి భూమిని సస్యమయం చేసేను
సహభావం సమన్యాయం సమ గుణమిచ్చేనా

కర్తవ్యం పేదరికానికి తావులేని ఆర్ద్రతతో
విశ్వమానవ గళంలో పూల మాల పడేను

లోనికి ప్రవేశంతో నేను నీవు భేదం
నదిలో పయనించే పడవకు బాగా తెలుసు
గాలి విప్పుతుంది చెట్ల మౌన బింబాన్ని
శక్తి మౌన బంధాన్ని మరో మనిషి విప్ప జూచేను

స్నేహమెంత దూరమయినా తీసుక వెళుతుంది
ప్రేమ ఎంత ఎత్తు కయినా ఎత్తుక పోతుంది

# 14. జ్ఞప్తికి తెచ్చేను

అక్షర పంక్తిలో మాటలలో రేకా చిత్రాలొకటొకటీ
దృశ్యం మదిలో మరపును జ్ఞప్తికి తెచ్చేను
నైతికమొ ! తాత్త్వికమొ దైనందిన వ్యవహారమొ
ఆచరణంలో శూన్య ముఖం రాజ్యమేలుతుంది
కలహం సమరానికి దారి తీయ వచ్చు
విజయం విభవానికి ఆశ పెంచవచ్చు

ఎడ్లు బండి బదులు యంత్ర వాహన మెదురుగా
ఎగిరే పక్షిని చూచి విమానంతో సంతృప్తి
అన్నీ మానవ గాధలను ప్రతి ఫలింప జేసేవే
వెనుక నుండి ఆత్మ ప్రబోధాలు జరుగుతూనే

కరెన్సి నోటులాగ ఇరువైపుల ఆకర్షణతో
ఎందరి ప్రమేయ జాలంతోనో జీవన భాగ్యం
కవితలో కళాత్మకంతో జీవన ప్రయోజనం
కాళ్ళను దాటుతూ విషమతలను తొలగిస్తూ

అడవులలో నుండి ఊరు పైన మరో ఊరు
బ్రతుకు తెరువు వెలుతురులో ఊరులు తనవే
పబ్లిక్‌కు తెలియని తానైతే మరచినవి ఎన్నో
ఎవరి గుణ వర్తన మనో నిలయం! వారి స్వంతం
అందరికీ తమలో దాగిన జీవన రహస్యం
చరిత్ర పుటలో చివరనైన చేరాలని కోరిక

ఏది మంచి? తెలియని సందేహంలో మనుషులు
అంతరంగ ప్రియమైనది తెలియడమే కావాలి
అభిరుచి అభిలాష అవశ్యం స్థాయిని బట్టి
వలయంలో భ్రమణం ఒక ఉత్తమ సంస్కారం

తర తరానికీ మార్పులతో వ్యక్తి శక్తి బయటపడేను
అభివ్యక్తి సాధనాలు! అన్నీ ఆవిష్కార కళలే

# 15. శ్రమ సంకేతాలు

"సోహం" శబ్ద తరంగాలు సన్నని స్వరగతిలో
ఇది పంపరాగత విశేషం ఏ భేద భావం లేకుండా
చండమైన గ్రీష్మమయినా తీవ్ర వేగ వర్షా సేచన ఐనా
శీత శిశిరం అంచులలో వసంత హృదయం దాగి

అధికారం సంపద రెండూ కలిస్తే ఏమైనా అవచ్చు
తొలి సదహంకారంతో దురహంకారం బయటపడేను
నిర్మాణం విధ్వసం! ఏదయినా జరగవచ్చు
మనిషి మనసు నిశ్శబ్దంగా ఊరక ఉండలేదు

తుపాను రావచ్చు వరదలు విజృంభించవచ్చు
సర్వం ఎక్కడి దక్కడ భగ్నమై ! బీభత్స రచనలో
సృజన విలయ రేఖలతో అలంకృత మయ్యేను
మోదమో ఖేదమో! స్ఫూర్తికి వస్తుంది మనసులో

బ్రతుకులో కోణాలెన్నో! అన్ని అహంకార విధాలు
విలయానికి ధీటుగా పచ్చని సృజన చేతనతో నవమై
భయాలోలమై ఆకులు నేల రాలేను
భూమినాశ్రయించేను అమ్మ ! దీవెనతో గడచేను

భూమిపై నీరుకూ పచ్చదనానికీ స్నేహం
ప్రాణిలో అగ్నికీ స్వర్ణ పథానికీ బంధుత
ముందునకే అడుగు వేయడం! మానవ సహజం
నిశ్శబ్దంగా ఎత్తు నుండి చివురు జీవ శక్తి నిదర్శనం

బ్రతుకులు! జీవన చక్రంలో అరలై తిరిగేను
వివిధ స్థలాల దేశాల పరిచయ భాగ్యంతో
అస్తిత విశాలమై మనిషికి ఉన్నతి చేకూర్చేను
చుట్టూ రంగుల పాత్రలతో, ప్రదర్శనం జరిగేను

తుపాను ! తత్కాలంలో విరిసి విసరేదీ దూర దూరం
నదిలో అలలపై సుగమంగా సాగేను పయనం
మట్టి అంటని స్థితిలో జలతలంపై మానవాకృతులు
కొమ్మలపై పక్షులు! స్వేచ్ఛను జ్ఞాపకం చేసేను

# 16. శ్రమ చింతనం

ఉదయం కన్న ముందుగ కంటికి కనిపించే
సూర్య బింబం గమనం పైన అందని ఎత్తులో
ఆ పూట గడిస్తే మరో పూట నుండి
నా కన్న ముందుగ ధగధగ లాడుతూ

కనురెప్పలు వాలజేస్తూ బ్రతుకులలో ప్రమేయం
ఆశ్చర్యం లేదు! కాల గతిలో సహజమైంది
రవిచంద్రులు చుక్కలు మేఘంతో ఈ జగత్తు వేరు
భూమి తలంపై పుట్టే గిట్టే జన ప్రపంచం వేరు

పరస్పరం ప్రభావ ప్రసారాల రేఖలతో
అనుబంధ గుణంతో మానవ జీవన దృశ్యం
మేధ చే నిపుణతలో మిన్న ! అయిన మనిషి
బ్రతుకులో ఆరోహణం ఒక మనోజ్ఞ వాస్తవం

మోదం ఖేదం హ్లాదం తాపం సుఖమూ బాధలు
పేదరికం భాగ్యం జంటల గురించి ఆలోచన ముఖ్యం
దీనికై మనుషులు దేనికయిన సిద్ధపడేరు
పోటీ పోరాటం! వేషం మోసం! ఆవసరాల్ని బట్టి

చంద్రుని కడ నుండి సూర్యుని కడకు యానం
ఇప్పటివర కయితే వైజ్ఞానిక స్వప్న కుసుమ గుచ్ఛం
ఎల్లపుడు దేని కోసమో అన్వేషణం జీవితంలో
బయటనో లోనో రెండిటి సహయోగంతో పూర్ణత

సూర్యుని చంద్రుని అందుకొనే మతి ప్రతిభతో
మనిషితో మనసును స్పృశించే ప్రకాశంతో
రెండూ పాక్షికమన నిజాలు! వాస్తవ తలంపై
ఈ సమయంలో పురాగాథలే కాదు, ప్రస్తుత ఘటనలు

హేతుక్రమం! స్వానుభవం చెరొక వైపునుండి
సంసిద్ధంగా ఎప్పటికీ, స్వేచ్ఛా కవితలో అనివార్యం
నాలుకపై నృత్యం చేసేను పరవశంగా
పెదవులపై రాగం తీసేను తాదాత్మ్యంతో

# 17. శ్రమ స్పందనం

జలధి అలల కదలికలో లయ
గుండె నుండి వినబడేదీ ఒకటే!
సమాంతరంగా కాపాడే ప్రేమతో సదా
కవితను సజీవ రూపంగా మార్చేను

ఇది కవి అంతర్నిహిత మైంది సహిత మయింది
ముందు సహితమైంది ఆపై సహిత మవుతుంది
కవితా కుటుంబం! సమాజ వేదికపై ప్రవేశం
సహృదయ స్థానంలో ప్రతి ఒక్కరు భాగ స్వాములే!

నిశ్శబ్దం ఎక్కడుంది? మౌనం ఎంతవరకు? ఎంతసేపు?
ఏ గళ స్వరమొ! ఏ వస్తువు కదలికొ! ఏ ధ్వనియొ
మౌనంలో విరామ మనుకున్న కొంత సమయం
క్రియా శక్తి ప్రభావ ప్రసారాలు ! జన చర్యా రూపాలు

వినిపించే జలధి హోరు, వినిపించని ఆత్మ ఘోష
ఎదురుగ ప్రకృతి భవం, మనసున మానుష గీతం
కనిపించే వ్యక్తి శక్తి, కనిపించని మానస బలం
ఎన్నిటి మిశ్రమమొ! ఎందరి గుణ సంకలనమొ

చూపు మేరలలో సముద్రం ముందుకు రావాలనీ
మనిషి దోసిలిలో నీరు నింపి దప్పిక తీర్చాలనీ
గగనాన నీల మేఘ మాల ! కవిని పైకి లాగాలనీ
ముందు జాగ్రతలో భాగం 'బ్యాగ్‌లో వాటర్ బాటిల్

మంచికల కోసమెదురు చూచి నిదుర పోతేనో
ఎవరో ఎత్తుక పోయి! చిత్రం చూపజూచేరు
ఆ వెనుకనే చెట్టు క్రింద కవుల సమ్మేళనం
ముఖాలోకేతీరు బుద్ధులు వేరు వేరు, హృదయమొక్కటే

# 18. ఎవరి శ్రమ వారిదే

వత్సరంలో ఏ రోజూ వలయాకృతి తిరిగే
చక్ర రూపంలో ఆకుల వలె రోజు లొకలొకటీ
బ్రతుకుల కస్తిత మనిషికి వ్యక్తిత నిచ్చేను
గతం సరేసరి! వర్తమానం ఉన్న స్థితి నుండి భవిత వైపు

ఆయువు ఉన్నంత వరకు చేతనతో గడచేను
మనిషి కన్న విశిష్టత మరొకటికి లేదన్నట్లుగ
పట్టపగలు బయట శ్రమలో జారి స్వేద బిందువు
సూర్య కిరణాన్ని తిరస్కరించేను సూటిగా

చండతను నిరంకుశతలను ఆట పట్టించేను
హేతు దృష్టిలో కిరణగుణం కోష్ట శక్తి
మంచు కొండలను స్రవింపగ చేసేను
సమయం పడుతుంది, విజయం లభిస్తుంది
యానం సాగేను ! లక్ష్యం చేరేను
ఉభయ సంధ్యలు వేరు వేరు పాత్రలలో
ఏ రోజు ప్రభావం ఏ ఒక్కరిది కాదు
అందరిది సమాజ సంపద నిర్మాణ పథం

ఇది ప్రబోధ పంక్తి కాదు, కవిత
దృఢ చిత్తం కోరుతుంది నవత

కష్ట నష్టం అందరిదీ మోదం లాభం అందరిదీ
రాసులుగ శిలలు వేచి శిల్పాలకై
రంగుల కుప్పలు వేచి చిత్రాలకై
ఉదయం సాయం సంధ్యలు వేరు వేరు

నిశీథి లోని సాయం సంధ్య బంధం అయి
చీకటి నుండి ఉదయం సంధ్యలోకి
ఈ రోజు గడవనీ, మరో రోజు రానీ
చేతుల నిండా పని! ఎవరి శ్రమ వారికే

# 19. ఎవరి కోసమో

క్షణాలతో సమయ సమయం రుతువుల గమనాగమనం
కాల చక్రం ఉండవచ్చు నేపథ్యంలో
చరిత్రలో సమాజ పరిణామానికెంతో తోడ్పడేను
భ్రమణం ఆవరణంలో బ్రతుకులు ప్రభావ రూపాలు

అనుక్షణం బ్రతుకుల్ని చింతనలో ఉంచుతాయి
ఎవరికేది అవసరమయినా కాకపోయినా
వివిధ క్రియల సంకలనంతో కాలం కిర్మీరితమై
నిరాశకు తావు లేని సర్వం! ఆశా సోపానాలపై

అణువణువున ప్రకృతిలో కణకణాన మనిషిలో
పైకి కనబడని బరువులు గగనమంత విశాలమై
సమస్యలతో కోలాహల సమాజం ఎప్పటికీ
హెచ్చరికలు శాసనాలతో జలధి ఘోష ఆగేనా?

ఆదేశంతో మనుషుల మదిలో దాగిన
అనల చర్యలు ఆగేనా? తొలగేనా? మారేనా?
అన్నీ యథాతథంగా జీవన సౌధం పునాదులు
జన్యుభావ రేఖలతో తీర్చబడిన గుప్తాకృతి

తత్త్వం అందరికీ తెలిసిన దయినా జీవన గతిలో
లౌకిక వ్యవహార వర్తనలో ఆచరణీయం కానిది
కలలో కనిపించవచ్చు భావ జగం ప్రతీకలతో
రాగం ద్వేషం శాంతం క్రోధం అన్నిటికీ ప్రవేశంతో

కాలంతో జీవన యానం తప్పనిది శ్రమ యుతమై
మానవ శక్తుల ప్రదర్శనం జరుగుతుంది కూడా
పృథ్వి జలం గాలి అగ్ని నింగి కలిసిన మిశ్రమం
చేతన రూపం అంతా తన ఇష్టమనుకునేరు మదిలో

ఆచరణంలో బాధ్యత కర్తవ్యం రెక్కలవలె ఎప్పటికీ
జీవిత మున్నంత వరకు విలువలతో ప్రతిష్ఠ ! పెరిగేను
వ్యక్తి ఉన్న చోటునే! నిలిచిన తీరునే! ఉండేనా?
శిలలా బ్రతికేనా? ఎవరి కోసమొ! ఎదురు చూస్తూనే

# 20. తప్పని శ్రమ చేతన

ఇది ఘోరమయిన ప్రమాద క్షణం! ముందుగ తెలియని విపత్తు
అర్ధరాత్రి! మృత్యుహేల! హఠాత్తుగా భయ జలధిని త్రోసేను
ఈ దోషమెవరిది? మసక కప్పిన నిజం! ఏ మూలనో?
సందేహ భ్రమణంలో తిప్పుతుంది, ముఖ ముఖాన వార్త

ఇది సులభంగా బయటపడలేని ఘటన విషాద ఘట్టంలో
సూటిగ అరపులు కేకలు హాహాకారాలు తీవ్ర స్థాయిలో
ఎదురెదురుగ సాగే రెండు రైళ్ళు ఢీకొన్న ధాటికి
కుప్పకూలి బోగీ ప్రయాణికులు నలగి కలగి లగేజి చెల్లాచెదురై

పోయిన ప్రాణాలతో బ్రతుకులు బండలైన స్థితిలో
ఏడ్పులు అరపులు మధ్య గాలులు! ఉక్కిరి బిక్కిరి చేస్తూ
భవిత విసరి వేయబడీ, విపరీత ధ్వనుల సుడులలో
కారణం లేని విధ్వంస కాండలో జరుగరానిది జరిగేను

తెల్లవారితే గాని జరిగిన దానికి స్ఫుటత సిద్ధించదు
ఇది రోజూ వచేచ ఉదయం కాదు మానుష తేజో రూపం
ఇది ఏ క్రూర మతి చేసిన పనియొ! తెలియని నిజం
ఏదీ తేల్చలేని స్థితిలో అన్నీ జారి, శూన్యం మిగిలేను

ఎండల కెండి రాలిన ఆకుల్లా బాధితులు నలిగిన దేహాలతో
ఊరట లభించేనా? పరిష్కారం దొరకేనా? ఎవరికి?
మునుముందు జాగ్రతలను ప్రేరణకారణమయ్యేనా?
ఆక్రోశ ధ్వనులు బీభత్సం నుండి కరుణకు మరలేను

కచేరీ మధ్యలో వేదికపై తీగెలు తెగిన
వాద్య విశేషం నుండి విషాద స్వరం మ్రోగేను
పోయిన ప్రాణాలనెవరు తిరిగి ప్రతిష్ఠించేరు
ఉన్నది కాపాడడమే ఘనకార్యమవుతుంది

భద్రతలో రక్షణలో ఓర్పుతో నేర్పుతో
ఆయువు వెళ్ళ బుచ్చుడమే కర్తవ్యం!
వ్యక్తులెంతటి వారయినా పాలనలో దక్షత తప్పనిది
జరిగేది జరగనీ సమాజ ప్రవాహానికి నియతి అవసరం

# ముక్తకాలు
## 21. I

ప్రతి మదిలో మబ్బులతో కలసి నడవాలనీ
పిల్లలు వృద్ధులు ఆలోచనా పథాలొకటే
కల్పనలో ఒకరు అతీత రుచిలో ఒకరు

రాత్రి వస్తుంది జగతికి విరామ సంకేతం
చీకటితో వెన్నెలతో వెలుగుల బల్బులతో
అక్కర లేని దెవరికి? నిరాకరించే దెవరు?

కనుల నుండి బాష్పకణం జారని దెవరికి?
నిరాశయో ఉత్సాహమో అగ్నికి నీరుకు ప్రతీకలు
జీవించే ఇచ్ఛకు ప్రేరణ గుణ చరిత్రతో

వైశిష్ట్యం వైవిధ్యంతో ఆధునికం పృథ్వీసమం
ఆంతర తేజో రూపంతో వ్యక్తులలో అస్తితలు
తనలో నిశ్శబ్దాకృతిని కవిత! అలంకార ప్రియం

జగతిలో అణువణువున మంద్ర స్థాయిలో
స్వరధుని రాగ ప్రకాశంతో సంగీత ప్రసారం
అన్నీ బ్రతుకున కవితకు అర్హత కలవియే

కనబడని మనస్సులో బరువుల నెత్తుకొని
ఇంటి నుండి బయటికి బయటి నుండి ఇంటికి
ఖాళీగా ఉన్నదెపుడు వివిధ విషయ చయంతో

కొమ్మ నుండి గాలికి రాలే పూవు స్వరం వినిపించేనా
వీడిపోయి నేల రాలి పడే నిజ దుస్థియా?
ఇది బంధం నుండి స్వతంత్ర మైన సుస్థితియా?

రాత్రులు మూసిన తలుపులు తెరచి నిర్భయంగా
ఉదయ కిరణ ప్రవేశాని కవకాశం దొరకేనా?
ఇంటిలోని మనిషి వాలకం కనబడ జేసేనా?

తెలవారిందని కానీ అంతా అనిశ్చయం క్లిష్టం జటిలం
విభేదాలు పైకి పాల పొంగు లాగ హద్దు దాటి
మనుషులలో రణ వ్యూహం నిర్మాణం జరిగేను

# 22. II

ఒకరికి నచ్చిన రంగు మరొకరికి
మెచ్చనిదిగా ఒక విశేషం! విభిన్నం
అన్నిటికీ మనిషి! చతుర గుణంతో సిద్ధం

పైకెగిరే ఊహ అందరిలో
అనుకోవడమె! చేయడ మంటేనో!
వెనుక నుండి జడత లాగుతుంది

ఒడ్డున నది దాటాలని వేచి ఉన్న మనిషి
తన నీడను పడవను కొని అడుగు పడేను
ఆ వెనుకనె ! మరో జీవికి యాన పాత్ర దొరికేను

సూర్యుని వైపు చూస్తే కనులు మూత బడేను
చంద్రుని వైపు చూస్తే హృదయం తెరచుకునేను
పర్యవేక్షణలో ఒకరు, అందరిలో కలిసి ఒకరు

గళం నుండి పెదవి దాటి మనిషి మాటలు
శుద్ధమై పట్టు కుచ్చుల వలె పూల వలె
హృదిని స్పృశించేను కవితలో కళాత్మకం

పూవు ఫలం మాటలాడు చూస్తాయి మనుషులతో
బీజం వృక్షం తమ తమ స్థాయిలలో
వీటితో మాట లాడే దొక కవి హృదయం

గుడిలో మ్రోగే గంట నుండి శబ్ద ప్రపంచం
ఎవరికి వినిపిస్తుంది ! కొందరికేనా? అతీతంగా
అది మ్రోగించే వారి సంగతి! కల్పనలో ! జయమై

నిప్పు రాజేసి తీగెలుగా పైకి సాగే మంటలు
పూలు పూయాలనీ మదిలో కోరిక! కలగవచ్చు
సత్వరం తాననుకోకుండా నీరు అవసరం కలిగేను

స్థాయి తగ్గిన పవన స్వరాన్ని అందుకోజూచేరు
ఆ పైన ఎచటనో ఉన్న జలదం ఉరుములతో
ఈ భూమిపైన వణకే మనిషి కేమి తెలుసు? స్నేహం

# 23. III

గగన వీధి విమాన మొకటి
కనబడితే చాలు ! ధైర్య బలం
పైకి లాగి వింతలు చూపేను

బ్రతుకులో పచ్చదనం ఎప్పటికీ
ఎదురుగ ఉండాలనియే మనిషిలో
లేంది తానొక జ్వాలయై నిలబడాలనీ

సూర్యుని వలె మనిషిలో ప్రతాపం
చంద్రుని వలె మనసులో ప్రసన్నత
ఉన్నపుడిక సమస్య ఎక్కడ? ఎవరికి?

నిదురలేని మనిషిలో అలజడి
అగ్ని రేఖ వదలుతుంది! భయాకృతిని
దీని కన్న కలయె నయమని పిస్తుంది

నేలపైన చలన వక్రగతులలో సర్పం
నింగిలోన ప్లవన భ్రమణ బలంతో విహగం
ఇరువైపుల ఒకరినొకరు భయపెడుతూ

చీకటిలో బ్రతుకు నెవరు కోరతారు?
జీవితమంతా సుఖకర మెంతయినా కానీ
సూర్య కిరణ స్పర్శతోనె మానుషీయ గాథలు

కొత్త పరిచయం అనుకోకుండా
స్విచ్ ఆన్ అయిన రాత్రి బల్బులా
కను దమ్ములు సరె! మనసులోని మాట

నీళ్ళతో సరస్సు లాగ మౌన ముఖం
మాటలో కమలమొ హంసయొ
ఊహ జగం వేరయి పోయేను

అవసరాన్ని బట్టి స్వరం
పాత్రను బట్టి మారేను! ప్రవర్తనంలో
అన్నిటికి మూల బలం! మనిషి నైపుణీ విధం

# 24. IV

మేఘానికి మిత్ర శత్రు భేదం లేదు
వర్షానికి పాత కొత్త తేడా లేదు
కిరణానికి పుణ్యం పాపం పక్షం లేదు
భేదాలెన్నో! అన్నీ మనుషుల బ్రతుకులలోనే!

రాత్రులు శిలాకృతులుగ ఘనీభవించేను
పగటి వేళ జలాలుగ మారేను
ఈ రెండు పనులలో బ్రతుకులు

సంకుచిత సువిశాల ఘన రస రూపాలతో
ఇటునుండి అటు నుండి ఇటు పరివర్తనం
కాలంతో మార్పులతో చేతనకు కట్టుబడీ

కవితలో శబ్దం అర్థంలో కరగుతుంది కదలుతుంది
అనుభవానికి వచ్చే సుందర ఘడియలుగ మారేను
సహనానికి సమరానికి మధ్యన పొలిమేరలతో

ప్రవాహంలో వదలిన కాగితం పడవలా
క్షణాలెన్నో ఎందరి కలలనో మోసుకొనీ
తెలియని గమ్యం కోసం ఉత్సాహం అందరిలో

బ్రతుకంటే ఇంత నిజం, అంత కల్పన
అంత ప్రకాశం ఇంత రహస్య ప్రసారం
రెండిటి మధ్యన అరలెన్నో అంచలెన్నో వంతెన లెన్నో

దారిలో నియంతల పాద ముద్ర లొకటొకటి
ఆ వెనుకనె వచ్చే వారికయితె ఇనుపవి బ్లేడులు
మొనలు తేలి రక్త బిందు చిత్రమయాలు

లోనికి వచ్చేవారు వస్తూ ధైర్యంగా
బయటికి వెళ్ళే వారు వెళుతూ మౌనంగా
ఆగమనం నిష్క్రమణంతో జీవితమంతా

అక్షర యోగం వాహనమై వాస్తవమై
తరాల కాదర్శంగా నిలబడ జేసేను
అన్నిటి కతీత మయినదిగా వెలసేను

# 25. V

సూర్య రశ్మి స్పృహతో కొత్త దృశ్యం
చూడాలని అందులోన భాగం కావాలని
కిరణం పాతది అనుభవ విషయం కొత్తది

కవితకు జీవన రూపం కొత్తది
నడిపే శక్తులు ఒకటే ఎప్పటికయినా
ఊహలు చర్యలుతో గమ్యం మారేను

కొత్త మనిషిని కలవాలని వెంటనే
కొత్త మనసును చూడాలని చర్యలో
ఒకదాని వెనుక మరొకటి రెండూ

పగలు రాత్రి రవి శశి యశస్సు వెనక నుండి
కాలం తన ప్రభుతను మనిషికి చూపేను
కాలానికి తల వంచి పోవలసిందే ఎవరైనా

ఎదురట ప్రకృతి ఎన్ని వస్తు చయాలు తోనో
ప్రదర్శన శాలలాగ నిరంతర పరివర్తనం
ఎవరికి మిక్కిలి అవసరమంటే? మనిషికి ప్రాణికి

కొత్తదారి కొత్త మాట గాలి ఇష్టం మనిషికి
కొత్త దారులెన్నో మనిషి చుట్ట అల్లుకొనీ
కొత్త విజయ ఫలం రుచులు అనుభవించాలనీ

కొత్తగ దృశ్యం! చూడాలని మనుషులతో
స్పందనలో నులివెచ్చని హృదయంతో
గగనయాన సుందరతలలో ఒకటై పోవాలి

నభం ధరణి ఆలోచన ఆవాసం జీవన సందర్భం
నాలుగు వైపుల కార్యకలాపాలతో మనుషులు
వచ్చినప్పటి శూన్యాన్ని నింపుకొనీ అంతా వదలేసేరు

మబ్బులు! తమలో బరువులు వదలగ చూచేను
మనుషులు! కొత్తవి హరువులు హత్తుకోవాలనీ
ఒకరు నింగిలోన ఒకరు నేలపైన మధ్యలో కవిత

# 26. VI

మనిషి మనిషి కొక రహస్య నిలయం మనో భూమికలో
పని లేనపుడే తలుపులు తెరచేదీ బయట పడేదీ
సమీక్ష జరిపి తన తప్పులు దిద్దు కొనేనా?

బ్రతుకున ఆదాయ వ్యయాలు శేషాలు పూరించే పనిలో
ఆర్థిక విషయాల లెక్కలతో ఖజానా కూడా
అంతరంగ సాక్షిగా మూల మనస్తత్వంతో

ఉండి ఉండి విరామాల నిశ్శబ్దం ఏలుబడిని
హితవులు సూచన లోకటొకటీ వెలగని బల్బులు
అసంతృప్తి సెగలు ఎగసి ఉద్యమాల దృశ్యాలు

కాలం తమ వ్యక్తిత్వం చుట్టూ తిరగాలనీ నేతలు
తమ కవితకు ఊయెలలో దిక్కులు చూపాలని కవులు
నిశ్శబ్ద తలంపై శబ్దం ! ధ్వని సారం స్వరాలయి

మట్టి ఎంత మహనీయమొ ఉదార చరితయో
తమ అనుభవ గతిలోనె తెలిసే రుచిరం అవసరం
ఆవాసం నుండి పైరు పంటల వరకూ విలువలతో

మాట వ్యక్తులకే కాదు, సంఘానికీ అలంకార ప్రియం
దార్శనిక దర్పణం చేతి నుండి జారి పడీ
ప్రతి ముక్కలో తన ముఖంతో జననం చరితార్థమై

ఎవరికి వారు తమ లక్ష్యం తెలియని స్థితిలో
అమాయక ముఖంతో వికార చిత్రమయమై
సమస్యను ఉరితాడుగ మారజేసే క్రియలతో

ఒడ్డు నున్న పడవపైన వాలిన విహగం
మరో ఒడ్డుకు చేరేను బహు సులభంగా
రెక్కలున్న ప్రాణి కిదొక సరదా! మనిషికి న్యూనం

ఎంత వీరుడయినా హింస అలంకారం కాదు
ఎవరి కేది ముఖ్యమో తెలియని అనిశ్చయంలో
రాత్రికి! వెలుగులతో చుక్కలు స్వాగతమిచ్చేను

# 27. VII

రాత్రి పిడుగుల శబ్దానికి భయ కంపితమై
ముడుచు కున్న శరీరం ఉదయ రశ్మితో ఉల్లాసంగా
శ్రమ పుటల్ని నావహించి గతాన్ని మరచేను

కదలిక ఎరుగని పర్వత పంక్తుల్ని గురించి ఆలోచన
నిలవడమంటూ తెలియని నది అలల గురించి సంస్పందన
చేతన జడ రూపాలను తన వశం చేసుకునేను మనిషి

తేనె చుక్క కోసం తుట్టె దరికి చేరే మనిషి
తేనె టీగల బారి నుండి ఆపద రావడమెంతో!
క్షేమానికి ధైర్యంతో ఒడుపు ఉపాయ మవసరం

శిశిర మస్తకంపై పూల తీగె కదలుతూ గాలికి
మనిషిని తన ఉన్నతి గురించి ఊహ చేయ జేసేను
పరిమళ స్పర్శలతో దూర దూర హృదయాలను స్పృశించేను

కోటను కూల్చేసే ఆవేశ పరులెవ్వరు?
మూల మట్టంగా శిథిల దృశ్యం చూపేరా?
ఇక దేశానికి జాతికి మిగిలే సంస్కృతి విశేషమెక్కడ?

ప్రతి ఒకరిలో ఆశా ప్రపంచం పలు విషయాలలో
ఏ రోజుకారోజు! వర్ణం భావం ఫలితం మారుతూ
మృత్యువు దరి చేరగ లేనిది త్యాగం ఒకటే

మనసు మోయలేని బరువు లేదు
అందరినీ మెప్పించే వాహనమెక్కడ? ఏ దారిన?
మనిషి తాను మెచ్చితే సరి! బ్రతుకులో ఎపుడయినా

కాలం నిలవదు బ్రతుకులు ఆగవు
నడక ఆగితే నీడ ఆగేను
రూపమదే పొడుగు పొట్టి సైజ్‌లలో

నిద్రలో గడచేను రాత్రి కలలలో
ఉదయ మవగనే నీడయై మిత్రమై
బంధువయి కలసిరాక పోతే శత్రువు కాదు

# 28. VIII

ఈ భూమి ఎందరికో ఎన్నిటికో ఆశ్రయం
ఈ చెట్టు అందరిదీ ఎప్పటికీ ఆసరా
మనిషికి మనుషుల తోనే వైరం శిఖలై

ఊరు దారిన బయలు దేరితే
ఉన్న రాళ్ళు స్వాగత మొసగేను
ముళ్ళు మంచి స్నేహితులయ్యేను

అన్ని నిరంతరంగా సాగాలనె మదిలో
ఎగిరి ఎగిరి గాలి పటంలా? దారం తెగవచ్చు
అక్కరలకు ఆగవచ్చు చలన భ్రమణ గమనం

చదరంగంలో ఖాళీ జగాలపై దృష్టి
రాజు నుండి బంటు దాక రణ వ్యూహపటంలో
జీవితానికిది ఉదాహరణ మవదు, ఎవరికీ

ఆయుధ బలం కోరని రాజ్యముండేనా?
చిన్న దయితే బహు పరిమితమై
పెద్ద దయితే రహస్య మయమై

చేతికి మట్టి అంటని మనిషి కలడా?
దానికి కుసుమ బంధ మాలోచనలో
కఠోర గతిని ఏ మలుపో తిరగవచ్చు

నిద్రలో కల కనడం ఆషామాషీ వ్యవహార మవదు
మానస కోణంలో తృప్తి రేఖ ఊరటయై
ఇది ముందుగ తెలియని సంధ్యః ఫల సంగతి

సృజన కృతికి ముగింపు ఉన్నదా? లేదనే
క్రాంతి దర్శనంలో శాంతి ప్రయాణంలో
మనిషి జీవితం వలెనే ఇంకెంతో మిగిలిపోయి

మనోజగం గురించి తెలియ వలసిందెంతో
మజిలీ మజిలీకి విరామ దశ, ముగింపు కాదు
జీవితం వలెనే ఇంకెంతో జ్ఞేయం కర్తవ్యంతో

# 29. IX

ఈ రోజున ఆరోహణలో శిఖరాల సమాజం
అపుడపుడేదో శిఖరం జారుతుంది పెనుబండలా
అంతలో సుస్థితికి పుంజుకొనే శిఖరాలు! జన శ్రేయంగా

భూమిపై చుట్టు ముట్టిన రణ మారణ చర్యలెన్నొ
కోటలు పైకి గగనంలోకి ఉత్ప్లవనానికి సిద్ధంగా
రక్షణ భద్రత రెక్కలపై మనిషిని క్షేమంగా నిలిపేను

అవసరాల విధాలెన్నో సమాజ విభాగాలన్ని
వివిధ స్థాయిలలో తీరులలో సంశ్లిష్ట కదంబం
బహు కార్య కలాపాలతో మానవ శక్తిని చూపేను

ఆరోహణలో మనిషి తరం నుండి తరం నిరంతరం
మధ్య మధ్య పోరాటాలు విరామాలు! చేతన ప్రభావాలు
పరిణామంలో పరిణతికై ఆరాటం! సమూహ చేతనతో

రెక్కలు లేని మనిషికి వాహన సౌకర్యాలు ఈతలు
శ్రమ గతిలో మానుష యత్నం! సుందర వాస్తవం
అందరికి తోడ్పడేది, వ్యక్తి నుండి విశ్వమయ మైనది

ఉత్ ప్లవనమెరగని యానంలో ప్రత్యామ్నాయాలెన్నో
మనిషిలో వశీకృతం చేసుకునే శక్తి ప్రభావాలనన్యం
ఆర్ద్రమయిన హృదయం ప్రకాశమాన మతితోనే సర్వం

బ్రతుకులో సమాజ బంధంతో రవి శశి బింబాలు
పై నుండి ఉత్సాహం నింపేను ప్రతీకలై నిలిచేను
వ్యక్తి స్వేచ్ఛ సమాజ శ్రేయం ప్రధాన లక్ష్య నిర్దేశాలయి

వెలుతురు కడ్డీల బోనులో అన్ని తెలిసిన వారు
చీకటి కడ్డీల బోనులో తెలియని జంతువులు
రంగుల మధ్య ఎడం విభేదం, తెలియడం కష్టం

ఇది స్వేచ్ఛా కవిత్వం! వేగవంతమైన ప్రగతిలో
పరిణతితో విజయంకై చేతన వేదికయై,
రణ చలనం బయట పడే కత్తి, ఇపుడు పూలదండతో

# 30. X

రాయిగనో సూదిగనో అమ్మగనో విడుదలయిన
ప్రశ్న! పూవుగనో ఫలంగనో చిలుకగనో
జవాబు! గా మనిషిలోని యుక్తిని శక్తిగ తీర్చేను

తనకు తెలియకుండగనే సృజన చోటు చేసుకునేను
మూలంలో ఉన్న ప్రతిభ ప్రేరణగా నిలిచేను
జీవితాన సమస్యలకు పరిష్కార శోభ ఒక విజయం

జలధిని దాటే పడవలాగా సృజన చేతన సాధనమై
చింతన జరిగేను ప్రపంచ స్థాయిలో మర్యాదామయమై
ధరణిపై మానవ చరిత్ర, ధైర్య సాహస నడతతో కదలేను

వేచి ఉన్న మనిషి ముఖంలో సూర్య కిరణం
మును ముందుగ ప్రతిఫలించదు, అందరితో పాటే
అందరికన్న ముందుగ చేరి నందుకు అవార్డు లభించదు

వ్యక్తిగతంతో పనిలేదు అలవాట్లతో ఆలోచన జరగదు
చుట్టూ చేరినవి తన కిష్టమైనవే ఉన్నతితో
మనిషి కెన్ని ఒత్తిడులో అవరోధాలో స్వేచ్ఛాయానంలో

మనిషిలో మనిషి మనిషితో మనిషి మనిషికై మనిషి
ఈ వైపున ఆ వైపున వెనుక ముందు సమాజ సంరంభం
అయినా మనిషిని ముంచేను, ఉన్న నీడ! చాలుననుకొనీ

రాత్రులు మూల నున్ననాగలి పంట కలలు తలపిస్తుంది
పగలు శబ్దించే యంత్రం! అన్నిటిని మరచి తన పనిలో
మనిషి! కలల సంగతి మరచి, గురకలో పయనించేను

ఏది ఆగుతుంది ఎవరికోసం ఎంత సేపు
రోజూ ఉండేదే! తన మాట వినమంటుంది
కాలం! అనుభవతలంపై ఆగని ప్రవాహ సమం

శబ్ద ప్రపంచంలో నిశ్శబ్ద దృశ్యాలతో
శ్రమ జీవన చరిత్రలో నిజాలు వెదకుతూ
మౌనం మాట్లాడుతుంది మానవ హృదయంతో

# 31. XI

ఏది ఎట్లా ఉండాలో ఏది ఎట్లా జరగాలో
ముందుగ మదిలో నిర్ణయ పథాన మనుషులు
ఏది తరిగేదీ ఏది తొలగేది? తెలియదు

అందకుండ పోయే వెన్నో
తెలియ కుండ జరిగేవెన్నో
అనుభవ స్పందనలో గాథలు

తెలియని స్థలాలలో తిరగడ మెవరికి సరదా
తెలిసిన చోటులలో నిలవడ మొకరికి ఇష్టం
ఎందరి కథల సమాహారమో ఈ సమాజం

ఒక సమయంలో మాట నిప్పులా మెరుస్తుంది
ఒక సమయంలో అదే పూవులా తాకుతుంది
రాయి లాగ బొగ్గులాగ పడి ఉండవచ్చు, స్తబ్దంగా

ఎందరి ప్రమేయ బలాల తోనో బ్రతుకులు
ఒకరిపైన ఒకరు బాధల పొట్లాలు విసురుతూ
ఒకరినుండి ఒకరు పాఠం నేర్చుకొనే స్థితిలో

ఉషస్సు బహు దగ్గరగా వస్తూన్నట్లుగ ఉంటుంది
సూర్యుడు బహు దూరంగా పోతూన్నట్లుగ ఉంటుంది
చిత్రమైంది మనసు, మనిషి నుండి మనిషి ఎడం ఎడం

రాత్రివేళ చుక్కలు గగనంలో తదేకంగా
చూపులతో భూమిపై మంచి చెడులను
స్పష్టంగా చూపుతూ న్యాయ మూర్తులవలె

తమకు వచ్చిన లిపిలో కనిపించేను చుక్కలు
అక్షర రూపంలో జ్ఞాపక చిహ్నాలై తళతళ
దేని కయిన సమాధాన బాధ్యత మనిషిదే చరిత్రలో

ఎవరి ఏడ్పు వారికి ఇష్టం స్వర విషాద భావనలో
మనిషి మోద మందరి విశ్వమయమై ప్రేయమై
దేనికయిన సిద్ధంగా ఇరు పక్షాలు రణరేఖలతో

# 32. XII

శ్రవణేంద్రియం అపస్వరాన్ని సులభంగా గుర్తిస్తుంది
లేకపోతే ! రెండు చెవులు మూసుకోవడమే
నిష్క్రమణ కాండ మొదలవుతుంది! దూరమయ్యేను

ఇష్టమైన ధ్వనికి కుసుమ స్పర్శ కోరవచ్చు
అవసరానికి తూటానొ బ్లేడొ కావచ్చు
కత్తుల వలె ఎదురెదురుగ సమర రచనలో

బరిలో గీతలతో ఇరువైపుల సన్నాహాలు !
ఏ పనికయినా జవాబు దారి మనుషులదే!
కాలానికో చరిత్రకో సంఘానికో సూటిగా

మనసు కన్న మిన్న జగత్తులో లేదు
మనిషి కన్న మిన్న ప్రాణులలో లేదు
దేని ప్రభావమెంత? అన్నదే ముఖ్యం

ఒక్క కన్నీటి చుక్క వెనక, సముద్రంలో
రేగిన తుపానుకు తలక్రిందులయిన పడవ
ఎవరి ఇష్టం పైనో బ్రతికి బయటపడేనా?

నోట్ల కట్టల మెట్ల పై నడచి వచ్చే ఎన్నికలు
ఎవరి కోసమంటె, ప్రజల కోసం బాగుకోరీ
కరువున బడి రెండూ ఏ జలద మాదుకునేను?

ఆయుధ మెప్పటికీ కళ్ళముందు విన్యాసంతో
ప్రజలను వేడుకలో ముంచి తీసి చూపదు
రక్షణ భద్రత లోనే నిజ విశాల రూపం

నిశీధి చీకటిలో చుక్కలతో గొప్ప చిత్రపటం
    భయ వాతావరణంలో ధైర్యకళ నిచ్చేను
ఆయుధ బల సంపద ఒక కరమై"శాంతి పదం"తో

ఆయుధం తన ఆధీనంలో ఉన్న దయితే
ప్రతిరోజు శుభ్ర పరచబడి దీప్తిని పొందేను
ఓజో గుణంతో తేజో రేఖతోనే అస్తిత

# 33. XIII

కవితలో అనుభవమేర్పడేను చిత్ర పటంగా
మనసు శాలలో ఎప్పటికీ ప్రకాశ మాన బింబం
పరిణత స్పందనను బట్టి ఆంతర రూపం

కవి ఎవరయినా ఏ భాష అయిన ఏ దేశమయిన
తన కవితకు శ్రోత దొరకడమొక భాగ్య విశేషం
వలసిన యశస్సముద్రంపై పడవగ మారేను కవిత

కవులకు కవి ప్రతిభ తెలియక పోవడం విచిత్రం
ఒక సందర్భంలో గాలికి తలలూపే చెట్ల మధ్య
నిశ్శబ్దంగా ఉన్న శిలలు నయమని పించేను

సహృదయ నిలయం ఊడి పడిన స్వర్గ ఖండ మయితే
మనసుపై రాపిడినీ ఒత్తిడినీ దూరం చేస్తుంది
ప్రతి వ్యక్తిత్వంలో సమ తౌల్యం కోరుతుంది

స్వప్నం మూట కాదు ముల్లె కాదు వ్యక్తి స్వంతం
తనకు తప్ప ఎవరికినీ తెలియని గ్రంథం
హఠాత్తుగా వచ్చి వాలతాయి ఎవరితో పనిలేదు

ఏ యుగమయినా ఏ స్థితి అయినా ఏ మనిషయినా
కలలకు క్షతి లేదు ఎప్పటివో అనుభవ దృశ్యాలు
ముక్కలుగా ఆపై మెలకువలో మనసు నలరించవచ్చు

సమర మనేది అప్పటికపుడు పై బడేది కాదు
ఇరు వైపుల ఆయుధాల మొనలపై చూపులతో
మనుషులతో మనుషుల నడకలు నడతలు తీర్చేను

గాలులు చల్లనివో వెచ్చనివో ఒకరికి నచ్చిన విధంగా
కోరిక చోటికి వింజామరలుగ వర్తించవు, నర్తించవు
వస్తువు అన్నీ తమ తమ రూప గుణ క్రియాలోల విభాగాలు

వేదికను సమీపిస్తూనే కవిత! దూకుడు ఆగేట్లు ఉండదు
పెదవులపై నృత్యం చేస్తుంది పద పదం ఉత్సాహంతో
ముఖాన ఆరాటం! కాలాన్ని నిలపాలని కాసేపు అక్షరంలో

# 34. XIV

ప్రవాహమాగదు ఆలోచన ఆగదు జీవిత మాగదు
నిరంతరత లోనే వీటి అస్తిత అనుభవ దర్శనం
నిశ్శబ్దం నుండి శబ్ద ప్రపంచంలోకి దృశ్య మయం

మబ్బుల రాకతో పయనమాగి పోయేనా?
వర్షం కై వేచివేచి ముఖాలు ఎడారులయ్యేనా?
ప్రకృతి సహకారంతోనే మనుగడలు సార్థకం

పరిసరాలలో జరిగే పరివర్తన గుణాల
ప్రభావ పర్యవసానాలెన్నో! వాస్తవ తలంపై
సాధారణ జీవన గతిలో బింబించేను.

ప్రవాహాని కిరువైపుల మైదనాలు పరచబడీ
జీవన రాగం వినబడుతుంది! భాగ్యం తలపిస్తుంది
కుడి ఎడమలు దూరంగా విసరబడిన దరిద్ర రూపాలతో

వీటిని భాగ్యాలుగ మార్చే ఉత్సాహంతో
మాటలు చేతలు! ఎప్పటి నుండో! ఇప్పటికీ
అందరిలో దాగిన మానుష శక్తి మేల్కొనాలనే!

ప్రజాస్వామ్య దార్శనికం లోను వెనకబడినవి
అమలులో వికాస స్వరం వినబడాలనీ
అందల మెక్కించాలని కాదు బ్రతుకులు పండాలనీ

చేసే ప్రతి పనిలో మదిలో కారణ నేపథ్య దృశ్యం
మంచి చెడులు అనుభవానికి తోడుగ ఆంతర చేతన
ఇది మనుషులలో పలు అంతరువులకు సంకేతం

ఇది యుగాలతో తరాలతో ఉన్నతావనతంతో
దశలలో సంక్లిష్ట స్థితులతో ఏ సంబంధం లేదు
ఆధునిక కవిత్వంలో పొరలు పొరలుగా తోచేను

దృశ్యంలో నాదధునిని శబ్దంలో వినేరు
సంగీత స్పృహతో స్వర లయల స్పర్శతో
కవిత్వ కళకొక ఆకర్షణ హత్తేను ప్రేమగా

# 35. XV

చుక్కలు చుక్కలుగా రాలేది కాదు స్వేచ్ఛ
ప్రవాహమై తరలేదీ నిరంతరం వేగంగా
చోటు ఏదయినా వాస్తవాకృతి మునుముందునకే

ఎవరి బ్రతుకు వారికి దోష దూర బింబం
సూర్యుడొ చంద్రుడొ తప్ప మరొకటి సరిపడదు
ఆత్మ బింబ మెప్పటికీ దేని చేతనొ కప్పబడీ

రంగులతో ముఖాన్ని దాచాలని అనుకుంటే
మరింత ఆకర్షణతో భ్రమింపజేసేను
కనిపించని మనసును మరవగ జేసేను

అడుగు వెనక అడుగులు మనిషి నడక గుర్తులు
అన్నీ కలిసి పయనాన్ని తలపిస్తాయి
ఒక్కరితో కాని వెన్నో! సమాజ భుజాలు వహిస్తాయి

ఎవరి కోసం శత్రువు స్థానం వెదకుతున్నారో
ఆ రూపం తన వెనకనొ! పక్కనొ ఖైదుగా నీడన ఒదిగీ
ఇది తెలిసేనా, తెలియకనా? గుప్తత ఎంత వరకు

సూర్యరశ్మి చంద్రకాంతి చుక్కలు తళతళలు
చీకటిలో భయం, వెలుతురులో ధైర్యం
అందరికీ తెలిసిన వయినా! అమాయకంగా

బయట కనిపించే లోకం లోన కనిపించని మనో జగం
రెండిటి కలయికతో మానవ జీవన రహస్యం ఎప్పటికీ
ఉండే తీరును బట్టి వ్యక్తి వికాసం! సంఘ ప్రయోజనం

మస్తిష్కంలో మేధతో గగన తలమందు కోవాలని
అనిలమొ! అనలమొ! జలదమొ! ఏదో ఒకటి
మనుషుల జీవన వాస్తవ చరిత్రను బయట పెట్టేను

స్వేచ్ఛా పద చలన దిశా వలయంలో
కవి నుండి కవితలో హృదయం! స్పందిస్తుంది
మట్టి అయినా సృజన శక్తితో “అమ్మ”ను తలపిస్తుంది

# 36. XVI

చీకటి జలధిలో పడవలా మాట
అర్థవంత మయి సార్థమై గట్టుకు చేర్చేను
దృష్టి కన్న స్పర్శకు గుర్తింపులు కలిగేను

గాలిలో పక్షిలా సరసిలో చేపలా
భూమిపై ప్రాణిలా కవి ఎదలో కవిత
మరో జగతిని పరిచయ మొనర్చేను

శూన్యానికి నిండుదనం ఇచ్చేను! వస్తువులతో
భావనలో పదపద మొక సుమ దళమై
పూర్ణాకృతి పొందుతుంది సృజన రూపం

ఎడారిలో నడిపిస్తుంది! మైదానంలో కలలతో
చీకటిలో వెలుగయి గమ్యం తెలిపేను
అతిథి లాగ రాత్రులు మధ్య మధ్య తప్పనిదీ

బాష్ప బిందువులో మోదం మెరసేను
మనిషి బాధ లోని ఖేదం జారేను
చీకటి తోడుగ ఉండేది చిరంగా

కవిత తిప్పుతుంది మనసును ఏ చోటికయినా
స్పందనతో ఆలోచన విశ్వమయమవుతుంది
జన్మ నుండి అనుక్షణం ఆరోహణ మతితో

భూమి పైని లోకాలను కనిపెడుతూ
చుక్కలు వస్తువు లన్నిటితో మాట్లాడతాయి
ప్రకాశ మానమయిన మౌన భాషలో

ఏ రోజూ గడవని చింత లేదు ఎవ్వరికి
సూర్యుడు రాడను మాట లేదు ! ఎప్పటికి
మానవ జీవిత మొకటే! భిన్న విభిన్నం

చీకటి స్వతంత్ర రూపం కాదు! అవలేదు
కళ్ళు మూత బడితే చీకటి తొలగేనా?
వెలుతురయితే మనసుకే సమస్య లేదు

# 37. XVII

భూమిపైన దిశదిలో దారులన్ని మూతబడి
రాజకీయ వ్యూహంలో తలపై నుండిపైకి
పవన యాన మొకటే రెక్కలపై సాగేను

స్వర్గం పై కోరికతోనా? విహరణమా? అవసరమా?
ఇది కనుగొనిన మనిషిలో ఉపజ్ఞకు నిదర్శనం
విజయం, మేధా జగత్తు విభవం పెంచేను

వికాస చరిత్రలో ప్రగతికి వేగం హెచ్చేను
కీర్తికి కిరీటమై మహదాకృతిని నిలిపేను
ప్రయోజనంతో పయనం సుందరతరమయ్యేను

ఎవరెస్టు శిఖరం యశస్సును జయించాలనీ
యత్నంలో వంచని తలకు గాయం కావచ్చు
ప్రమాదానికి భయపడితే లక్ష్యం చేరేరా?

చుట్టూ కొర్కెలతో మదిలో సంకల్పం
అధికార విజృంభణంతో జ్వాలా చలనం
వీరానికి ఉత్సేకం తొడగ బడేను

ప్రతి మనిషిలో కోర్కెల చివురుల వనం
జననంతో సంస్కార సంపదతో బీజం
ఎవరి వ్యక్తిత్వం వారిది! పెరిగే కొద్దీ

మహా జలధి వలె చీకటి, అందంగా రాత్రులు
ఎక్కడా సూది మొనంత కిరణ స్పర్శ లేదు
పైన చుక్కలు మనిషికి ధైర్యమిచ్చేను సన్మిత్రులవలె

చేతిలో పూలచెండు విజయంలో హ్లాదకరం
చేతిలో వాడి కత్తి అభయ పదం ఆయుధ బలం
రెండిటి సహయోగంతో సమాజ గమన వైభవం

బ్రతికినంత కాలం మనిషి యశో రూపం
కర్తవ్య పాలనలో పొందే పాలును బట్టీ
దిశా పరిమళాలతో వివిధ వర్ణ రంజితమై

# 38 XVIII

మెరపు తీగె ప్రకాశంలో విశాల ప్రపంచం
బయట పడేను క్షణంలో దొరలిన ముత్యమై
మదిలో వాస్తవం సుందర తర నైజమై

ఇష్టం వెనకనే జీవన వాస్తవం! నీడ వెంట
కోరిక ముందు గగనం ఒక గొడుగు, భూమి పీఠం
మేఘం ముందు సమస్త జగత్తు ఆట వస్తు చయం

అంతర్ధ్వనితో కవిత మాటలాడు తుంది
అంతర్జగతికి హ్లాద ఖేద మందుతుంది
అందరికీ చెందినదీ మనసు కవసరంతో

ఆకలి మంటలు చల్లారేందుకు, మేఘగర్జ చాలదనీ
ఆయుధాన్ని వహించాలనీ కొందరి అభిమతం
ఆ దిశలో యత్నం ఎగసే బూది బొమ్మల ప్రదర్శనం

వ్యక్తుల సంఘటనలలో సమాజ దృశ్యంలో
అగ్ని నుండి బూది ఎగసి రెండూ సమమే
కవిలో కవితకు ఇరువైపుల స్వాగత హృదయం

మట్టి గుణమయితే మనసుకు తెలియని స్థితిలో
ప్రతిఫలనంతో నయితే తెలిసిన రవి కీర్తితో
రెండూ సంభవమే? వివిధ సందర్భాల వశంలో

ఎడారి దాహంలో పైన సమార్ద్ర మేఘం వేలాడుతుంది
ఆకలిలో వీధులలో ఆయుధ మెవరి కోసం?
ఉచ్ఛ నీచ భేద నివారణలో కృత్రిమత ప్రవేశించేనా

చుట్టూ వలయాకారంలో నిర్దిష్ట నిరంకుశ సమాజంలో
ఎగసే జ్వాలా చలనంలో నృత్య చిత్ర ప్రదర్శనం
దూరంలో జలసేచన సన్నాహ క్షణాలొక టొకటిగా

# 39. XIX

రుతు పరివర్తనలో చలి కాచుకునేందుకు
ఇంటి ముందు అనలోత్సవం మార్పులు తెచ్చేనా?
హేళికకో నేతకో ఆహ్వానం పలికేనా?

ఎంత కాలం నుండొ రోజు వెనుక రోజు
చీకటి తొలగేనని ఎదురు చూస్తూ ఉండేరు
లోతున పాతుకున్న దీని వేరులు తొలగేనా?

ఉన్న తెలుపు నలుపుల నుండి పలు రంగులు
కలసిన సమీకరణంతో సమాకలన దృశ్యం
ఆధునికతకు కావలసిన మార్పులతో జనస్వామ్యం

కవితకు వస్తు భేదం లేదు, విషయ వైరం లేదు
శబ్దంలో దిగిన భావ జగం ప్రజలందరి సొత్తు
కొత్త దనం స్వేచ్ఛలో ముందుకు నడిపిస్తుంది

మట్టి గాజు ప్లాస్టిక్ లోహ రజత స్వర్ణ పాత్రలలో
దేని కయిన సిద్ధంగా విలువలతో వైవిధ్యంతో
సృజన రూప మవతరించేను పరిచయానుభవంతో

పరిచయ సంబంధాలతో అనుభవ విస్తృతి
అవరోధాలను దాటగ చేసేను అనాయాసంగా
వ్యూహం ప్రతి వ్యూహం మారణ ఛాయలు క్రమ్మీ

దేని పరిమితి దానిదే, ఎవరి స్థాయి వారి వరకే
ఎక్కడో హస్త రేఖలు కలిసే అవకాశం లేకపోలేదు
ఎవరూ తెలియని చోటికి ఒంటరిగా చేరేరు

ఎందరో తెలిసిన చోటు నుండి వీడేరు
ఇది తత్వం కాదు కఠిన జీవన వాస్తవం
నిజాలకు తప్ప కల్పనలకు తావులేదు

రాత్రి చీకటిలో ఒడ్డున వెలుగు రేకయై
నావ కోస మెదురు చూడడమొక అవసరమై
ఇది తప్పితే మరొకటి ఉండనే ఉంది విమానం

# 40. XX

కవి మనసుకు తెలియని రహస్య మెక్కడుంది?
ఏ పని కయినా హద్దులు తప్పవు గమనంలో
పావురాళ్ళలా పదాలు వచ్చి చేరతాయి ప్రియంగా

పక్షి ఎగిరి చెట్టుపై గూడును చేరేను
పదం తరలి కవితలో చోటును పొందేను
పక్షికి నింగితో, కవితకు భూమితో బంధం తెగనిది!

జీవిత మెగిరే గాలి పటం కాదు
ఎప్పటికీ ఎవరి చేతులలోనో ఎగురుతూ ఆడుతూ
ఏ కొమ్మకో తీగెకో తగిలి శీర్ణ మయ్యేను

పొలిమేరల హద్దులతో దేశం
కోటలతో రాజ్యం మాటలతో మానుషం
చరిత్రలో గుర్తించే తొలి సాధనాలు

జటిలతతో మనస్సు అహం క్రియను పొందుతుంది
మేఘ శకలమై ఆలోచన మనిషిని తడుపుతుంది
వసంత హృదయంకై నిరీక్షణలో మనిషి ముఖం

మనిషికి పోటీ ఉన్నది నీడకు స్వేచ్ఛ లేదు
ఎచటి కచట సంకుచిత రూపాలతో అరలు
ఎక్కడయినా రణ చరిత్రలో రుధిరాక్షరాలొకటే

తృప్తి రేఖలతో చిరునవ్వు పూలు విసరబడినా
బరువు గుండె నుండి ఏడ్పు స్వరం విన వచ్చినా
భాగ్యంతో దైన్యం మర్మం తెలియని దెవరికి?

బ్రతుకు లెంత మహనీయాలయినా ప్రాణాలున్నంత వరకే
ప్రేమకు చిహ్నంగా కళ్ళముందు శశి బింబం హ్లాదంగా
ఆపై చీకటి మనిషిని గుర్తించ రాని భయదంగా

కాలానికి ఓటమి లేదు, జన చేతన హృదయంతో
మనిషికి వాహనమై నాల్గు దిశలు చుట్టి రావడమే
ఆయుధం బదులుగ! ఉదయ కిరణ తంత్రులపై స్వాగత స్వరంతో

స్వేచ్ఛా కవిత్వం - IX -133

# శిల నుండి రసాకృతి

మాదిరాజు రంగారావు



2024

రసధుని

సాహితీ పరిషత్తు

శాంతినగర్, హైదరాబాద్-28.

# IX -133 SWECCHAA KAVITHVAM

(Free Verse)

# SHILA NUNDI RASAAKRUTI

# శిల నుండి రసాకృతి

by

Prof. Maadiraju Ranga Rao

© Dr. M. Santhosh Kumar

Y.P. 2024

*Presented*

*to*

*my daughter*

*Haritha Devulapalli*

*M.A., Lit.,*

*USA*

*with*

*Blessings & Best Wishes*

## పీఠిక

ఈ కృతి "శిల నుండి రసాకృతి" స్పందనలో ఆలోచనా విస్తృమరమైంది. సృజన కమనీయమైంది. కవి ఎవరయినా సృజనలో ఏదో ఒక ప్రత్యేకతను చూపే ఆలోచన సహజం. దీనికయి ప్రయత్నం వారివారి స్థాయిలలో అభిలాషలలో అభిరుచులను బట్టి జరుగుతుంది. అందువల్ల వైవిధ్యం సహజం. భిన్నత అపరిహరణీయం. ఇక్కడ సహృదయులయిన విమర్శకులు కాస్త సహనం జాగరూకతతో పాటు **Positive attitude** తో వ్యవహరించవలసి ఉంటుంది. దీనివల్ల ఏదో తరిగినట్టు కాకుండా పరోక్షంగా పెరిగినట్లే అవుతుంది. సాహిత్య విమర్శ ప్రక్రియకు మేలుగనే పరిణమిస్తుంది. విశాలతను పొందుతుంది. వికాసాన్ని హ్లాదలహరిని అనుభవింప చేస్తుంది.

"శిల" ఉన్న స్థితిలో జడానికి ప్రతీక అందరికీ తెలిసిన విషయమే. తర్వాత తర్వాత శిల్పంగా ప్రయోజనకరంగా పరిణమిస్తుంది. సౌందర్య శాస్త్ర (**Aesthetics**) మర్యాదలతో మానవ సంస్కృతిలో గొప్ప పాత్రను నిర్వహించడం జరుగుతుంది. ఈ చింతన అందరికీ తెలిసిందే. సమయానికి గుర్తుకు రావడం జరిగితేనే లాభిస్తుంది. "రసాకృతి" మార్పుతో జీవన గతిలో ప్రవాహ రూపాన్ని ఆవిష్కరిస్తుంది. జీవితానికి సార్థకతను చేకూరుస్తుంది. నిత్య చైతన్య శీలమయిన పాత్రను నిర్వహిస్తుంది. ఈ వివేచన అందరికీ తెలిసిందే. ఇది కళాత్మకమైంది. తెలుగు సాహిత్య విమర్శలో ఈ విషయం పై శ్రద్ధ కనిపించదు. ఇప్పటికీ పాశ్చాత్య దేశాల కవిత్వంలో ఈ అంశాన్ని స్పష్టంగా గమనించవచ్చు. న్యాయంగా కవిత్వంలో నిలిచేదీ, నిలిపేదీ ఇదే పద్యరచనలో ఇది సాధించే ప్రయత్నం జరిగింది. విజయవంతమయింది.

ఇక స్వేచ్ఛా కవిత్వం, దీన్ని సాహిత్య శాస్త్రంలో సౌందర్య కళాత్మకమైన **Aesthetics** దృష్టితో ఈ కృతిలో సమాలోచనార్హమైందిగా కనిపిస్తుంది.

శిల నుండి రసాకృతికి మనః పరిణాహ స్థితిని బట్టి కవి పయనం సాగుతుంది. ప్రవాహకత చివరది. మానవ జీవితంలోను వివిధ స్థితులలో ఇది ఉత్తమత వైపు కదలికనూ, చలనాన్నీ, వేగాన్ని పరిణతనీ, కవులతో పాటు సహృదయుల అనుభవంలో హ్లాదైక ప్రభావాన్ని పొందడం జరగుతుంది. దీనికి కృతి విశ్లేషణ మొకటే మార్గం. దేని ప్రత్యేకత దానిదే, అన్న మాట మరచిపోకూడదు. ఇది స్థిర పడేంత వరకు చర్చా రమణీయంగా విలసిస్తుంది.

– మాదిరాజు రంగారావు

# 1. కాలిబాట నుండి

శిలలను శిల్పాలుగ చూచే భావన ఒక మార్పు
మంచును కదలే ఝరిగా అవసర మొక మార్పు
సాధారణ చర్యల నుండి అతీత ప్రకాశం వరకూ
కవితలో జరిగేది ఇదే ! అక్షర చేతన పరిణామం

అక్షర చలనంలో భౌతికం, భావ జగంతో ఆంతరం
ప్రకృతి స్థితిలో జీవన గతిలో ఒక సుందర వాస్తవం
జగత్తులో అందరిదీ కలిసి, నిఖిల మానవ సంస్కృతితో
కల్పన లెన్నో కాలాంతరాన గాలిలో కలసీ

కంటికి కనిపించని స్పృహాలోల విషయాలెన్నో
వ్యక్తి నుండి వ్యక్తికి ప్రసారమయ్యేను వివిధ స్థాయిల్లో
ఆరోహణలో కొన్ని, మెట్లు దాటి నట్లనిపిస్తుంది
ఇది నిరంతర ప్రక్రియ, అభిలాషతో చేసేదీ
అంతవరకు దొరకని రహస్యం!
గవేషణలో బయట పడేనా?
అనుకోని వ్యగ్రతలో స్తిమితంగా
దేని కయిన సంసిద్ధంగా, అభిరుచిలో

వివేచనలో సులభంగా ప్రాప్త మయ్యేనసీ
స్వేచ్ఛలో సత్క్రియ సర్వ స్వతంత్రంగా జరిగేను
కాలి బాట నుండి యాన సాధనాల వరకు
పవన వాహనంపై సాధ్యాసాధ్యాల ప్రసక్తి లేదు

విహరణంలో పొందే ! అనుభవ సంపద
ఎంత జరిగినా ఇంకెంతో మిగిలి పోయేను
ఎన్ని పరిష్కారాలో జరిగేను తరంతరం పరిశోధనలో
ఇది మనిషిలో ఈహా ప్రపంచానికి నిదర్శనం

అపుడపుడూ అతీతంపైన దృష్టిని ప్రసరించేను
లోకంలో తన ప్రత్యేకత చూపాలని ప్రతి ఒకరు
కాలి బాట నుండి యాన సాధనాల వరకూ
రెక్కలు లేని మనిషి! మనో యానంలో గడపేను

## 2. తప్పని మార్పులు

అన్ని మార్పులు నిఖిల మానవ శక్తిని, యుక్తిని
తెలిపేవే, ఎంత కాలమైనా కొత్తసమస్యలతో
చివరి మాట అంటూ లేనిది ! ఈ జీవితం !
ఇక ! సామాన్యుల గోడును పట్టించుకునేదెవరు?

పూర్వం ప్రభువుల స్థానంలో ఇపుడు నేతలు !
పాలకులకు పెద్దలకు ప్రజల ఆర్తిలోని
హృదయ భాష ఒకటే, అందరిదీ అర్థం వెలిగేను
ప్రభ్రష్టుల బ్రతుకుల లోతులు తెలియాలనీ

ఆకులు రాలిన చెట్టు ! ఇచ్చే సందేశం "పునర్భవం"
అన్నిటినీ స్వీకరిస్తూ పోయే మనిషిలో ప్రశ్నలు
పరిష్కార దిశలో తల ఎత్తడం సహజం !
అనాథుల బాధలోని, ఆవేదన ఆక్రోశం
శ్రోతల చెవులను దాటి విశ్వవ్యాప్త మయ్యేను
దారి పక్కనే పడి ఉన్న శిలపై దృష్టి పడేను
అవి ఎవరికోసమో ఎదురు చూచేను
శిల్పంలో వికసించే సృజన చేతన పొందేనా?

అక్షర యోజనలో వాస్తవం కళాత్మకమై
బ్రతుకులో తన అస్తితలో ప్రత్యేకత చూపేను

శిలల నుండి శిల్పం, మంచు గడ్డనుండి జలధుని
దప్పిక తీరే దవుతూ కోరని వారెవ్వరు?

శ్రమ జీవనంలో భౌతిక మానస ప్రమేయం
అనుభవ ప్రపంచానికి సమగ్రత కూర్చేను
ఘర్షణ నుండి సమరాని కంత సులభం కాదు
ఎక్కడి కక్కడ శాంతి సీమలతో మనిషిని నిలిపేను

ప్రాణ భయం కఠిన చర్యలకు దారి తీసేను
అగ్నుల నార్పేందుకు కరుణ జలం సిద్ధంగా
మరణం తప్పని సందర్భంలో, ధైర్యం ముందుకు నడిపించేను
ఆటంకం దాటే శక్తిని పరిపుల్లం చేసేను

# 3. అనుభవ చలనం

అనుభవ యానంలో గుణ వర్తన కోణాలలో ఆలోచన
సాగుతుంది, సృజన పరిణామంలో పరిణత వ్యక్తిత్వం ముఖ్యం
సమాజం కోరుతుంది, ఆదర్శ జీవన దర్శనం
స్వేఛ్ఛను దురుప యోగంలో ముంచే వారే ఎక్కువగా

దీని సదుపయోగానికి మానవ స్వఛ్ఛత ప్రధానం
యాన సాధానాలెన్ని తీరులవి ఉన్నా
లక్ష్యంలో చిత్తశుద్ధి తోనే విజయం లభ్యం
సంక్షోభంలో, ఎవరికి నచ్చిన విధంలో వారు

ధైర్యంగా తల ఎత్తుక తిరిగే వారూ
ధైన్యంలో తల దించుక తరలే వారూ
ఎక్కడ బడితే అక్కడ ! తటస్థపడేరు
ప్రాతినిధ్య సభలలో నిరసన సమూహాల ఘోషలతో

శిశిరంలో ఎండిన ఆకుల గలగలలవలె రాజకీయాలు
ఉన్నతమూ ఉత్తమమూ అయిన మానుష చేతన బదులు
పాప భయం లేని మృగతత్వమొ రాక్షసమో కనబడేను
విడంబన మొకరొకరిలో, బూది కమ్మిన నిప్పుల వలె

కాలం! సుందర వాస్తవ మయిన ప్రవాహంలో
పడవలో భద్రంగా ఒడ్డుకు చేరడమవసరం
ఇరువైపుల అడవులు మైదానాలు, ఎడారులు
తోటలు పొలాలు పంటలు! నగరాలు యాంత్రికాలు

స్థానికమయినా దేశం అయినా అంతర్జాతీయమయినా
వ్యక్తి నుండి సమాజానికి పరుగులు పెట్టించేను
కాలంపై తేలుతూ రోజు ముందుకు సాగేను
సుఖయానంకై యంత్ర బలంతో ప్రయత్నాలెన్నెన్నో

పయనం అనుక్షణం ఏ రోజూ సరళ రేఖలో సాగదు
మధ్య మధ్య వంకరలు మలుపులు శిలలు గిరులు
ఆటంకాలెన్నో అన్నిటికీ అధిగమించి విజయం
వాస్తవమై చరిత్ర నిర్మాణానికి బల సంపద అయ్యేను

# 4. కుసుమమో? అనలమో

ప్రతి వ్యక్తిలో ఊహ సృజన సమున్మీలనంతో
పుష్ప గుచ్ఛం కావచ్చు, అనల కణం కావచ్చు

ప్రేమకు దగ్గర కావచ్చు కరుణకు దగ్గర కావచ్చు
శాంతికి దూరం కావచ్చు వెలుగుకు దూరం కావచ్చు
అన్నిటికీ కవితలో స్థానానికి చోటు పదిలం
స్వాగత వచనంతో జీవన పూర్ణత కవకాశంతో

స్నేహమయినా వైరమయినా సహనమయినా ఉగ్రమయినా
హేతు కిరణంతోనే విశ్లేషితమై వర్ణితమయ్యేను
విషయం లోతులు తెలిసేదీ దృష్టిలో వెలుగుతోనే
తమ బ్రతుకులు విశిష్టంగా జరగాలనే మనుషుల కోరిక

ఆధునికం విప్పారిన నగరానికి పురారూపం పల్లె నుండి
ఆకర్షణలో మనిషిని ఉపయోగంతోనే
తీర్చేను కూర్చేను విలువలు ! ముందు చూపుతో
కాలంతో పాటు అలలతో రసాకృతి ప్రవహించేను

బహుముఖ చైతన్యానికి మనిషి కేంద్ర బిందువై
చుట్టూ వివిధ వర్ణ రేఖలతో చిత్ర ప్రపంచం
ధనం బలం ఒక సుందర వాస్తవమై మనసు తృప్తిగ
భాషలు దుస్తులు అభిరుచులు వర్తనలతో నిలిచేను

ఎన్నిటి సంగమమో ! విశాలతతో ఉన్నతిని
భావింప చేసేను, ఆధునికం అమరేను
ఎంతటి సృజన చేతన అయినా సరే!
వేరులు మట్టిలో చివురు పూలు ఫలం గాలిలో

మనిషికి తోడుగా చెట్లు ! పచ్చని స్నేహంతో
అభిరుచి కనుగుణంగా కల్పనలో ప్రతీకలై

అనలం ఉత్సాహ పరుస్తుంది ఉత్తేజమిస్తుంది
పవనం తగు పరిమితితో ప్రాణశక్తి నిలుపుతుంది
ఎన్నిటి సహాయ సంపదతోనో ఈ బ్రతుకులు
ఒకదాని కన్న మరొకటి, గగనం చుంబించాలనీ

# 5. ఉద్గమనం

అడుగు నుండి ఆరోహణంలో ఉద్గమన కాంక్ష
నేతయో కవియో మహదాశయ సంపన్నులో
సమాజ చలన మహనీయులు ! చిర యశస్కులు

తరు గిరి శిఖరాల వరకు కొందరు
మేఘాగమన పథంలో కొందరు
చుక్కల మధ్యన తిరిగే కొందరు

తన లక్ష్యం అవలీలగ చేర్చే మేజిక్ కాదు
సద్భావం సత్క్రియతో కూడి ఎప్పటికీ
జీవన సార్థకమై వెలిగేదీ నిరంతరం
ఉన్నతికీ విజయానికీ ప్రతీక అయింది

కలలో తరలే జ్ఞాపక చిహ్నాలొకటొకటీ
మెలకువలో మరచిన బాధ్యతలను గుర్తుకు తెచ్చేను
మదిలో సంస్పందనల రికార్డు జరిగేను
"స్వగతం" అవశ్య వేదికయై వరలేను

మెలకువలో కలలు కరగి అదృశ్యమై
మనసు పైన బరువు తొలగి నట్లుగా
ఇది మిక్స్‌డ్ బ్యాగ్ ఎవరికి తోచిన అర్థంలో వారు
అలలపైన తేలుతూ తమ లక్ష్యం సాధించాలని

జీవన గమనంలో అనుభవ చక్రంపై భ్రమించేరు
ఏదో యానంతో అస్తిత్వం ఆలోచనతో వ్యక్తిత్వం
వ్యక్తి నవత దేశ భవిత రెండూ సమాంతరంగా
లక్ష్యం ఒకటే ప్రజాస్వామ్య దార్శనిక పథంలో

తేనెకయి తుట్టెను సమీపిస్తే కదలిస్తే
అలికిడి స్పర్శకు లేచిన కందిరీగలు, కుట్టడం
సహజం! ఆ సమయంలో ఆ దారిన పోయే
వారిని బాధించడమూ ప్రాణాంతకమూ కావచ్చు

"దోషమెవరిదన్న ప్రశ్నకు తావులేదు
కారణాలు దుర్విధిపై నేరం మోపే సందర్భం
అందరి మనస్సులను సందిగ్ధ భ్రమణంలో దింపేను

# 6. మార్పులో

వాస్తవాన్ని ఎదుర్కొనే సంకల్పంతో వ్యక్తిలో మనుషులు
వేరు వేరుగా చరిత్ర పుటల్ని ఆవహించేరు
శిలా ఫలకం నుండి మహా గ్రంథం ఈ కవిత వరకు
పరచబడిన వాస్తవంలో నిజరూపం బింబించేను

భీరుత్వం వదిలి వీరత్వం విజయ పథం వరించేరు
దేనినయిన స్వీకరిస్తుంది కవిత పేదను బాధను చీకటినీ
సంఘటనం ప్రతిఘటనం వర్తమాన రుచి నుండి
భవిష్యత్తు దిశా పథాన నిర్మాణ గుణంతో గమనం

పిడికిలిలో గాలి ఎంత సేపు నిలుస్తుంది? అదృశ్యంగా
కనిపించని గతం స్మృతులలో తల ఎత్తేను మిత్రంగా
దూరమయినా దగ్గరయినా వర్తమాన మొకటే
చేతులు చాచేను, ఎదకు హత్తుకొనే ఆప్తంగా

అంతో ఇంతో చరిత్ర లేని మనిషి ఉండదు
దేశ దేశాల అస్తితలతో వీరగాథలు ! వినిపించేను
శిష్టమొ ! విశిష్టమొ ! విశేషమో ! విచిత్రమో
క్షణ క్షణం కణ కణం సుధలొలికే బ్రతుకును కోరేరు

వ్యధ లొలికే చర్యలను మరపించేను
అభిమానం పెరిగి సంస్కృతిని మెరపించేను
కవిత్వానికీ చరిత్రకు సంబంధం ! ఎప్పటిదో?
ఇప్పటికీ ఎప్పటికీ సాగేను చారిత్రక వాస్తవాలు

లాభం నష్టం లెక్కలలో ముగిసేను రోజు
దేశానికి మానవానికి ఉపదగ, ఎంతో మిగిలేను
దప్పిక ఆకలి పేదరికం దౌర్భాగ్యం ఆ వెనుక నుండి

ఆరని కోర్కెలతో సూక్ష్మసూక్ష్మంగా చరిత్రలో భాగమై
స్నేహ దీప్తి బంధుప్రీతి ఆప్త గంధం హృదయరాగం
ఎన్నిటితోనో చుట్టుకొనీ కేంద్ర స్థానంలో మానుషం
ఎగసిన ధూళిక్రమ్మి శిలాకృతి చూపేనా? బ్రతుకులు

# 7. అందని చేయి

పవన యానంలో మేఘ హృదయంతో
భౌతిక సంస్థితిలో ఆదర్శంగా నడవాలనీ
గోపురం మినార్ చర్చి శిఖరాలను స్పృశిస్తూ
మనిషిలోని సమున్నతిని స్థాపించాలని కోరిక

చీకటి బేనర్‌పై తెల్లని అక్షరాల వలె
గగనంలో నిండుగ చుక్కలు రాత్రులలో
మనుషులలో కోరిక తీర్చేందుకు సిద్ధంగా
ప్రతి వ్యక్తిలో పుట్టి నపుడు వెలిగిన దీపంతో

బ్రతికినంతకాలం వాస్తవ శిఖరాలపై అంగలు వేస్తూ
దిదృక్షలో కవి చూపుకు సహాయపడేను ఎంతగనో
నిశిత కాంతి ఖడ్గంతో ముక్కలు ముక్కలయిన చీకటి
అక్కడక్కడ ఇంకా మిగిలిన వయి తల లెత్తేను

నిరంకుశ చర్యలు సమాప్తి కావాలని ! అందరిలోనూ
పగలు సూర్య రశ్మి, రాత్రులు చీకటి ! వెన్నెలో
ప్రణాళికా బద్ధమైన కాల చక్ర పరిభ్రమణం
ఆగమనం నిష్క్రమణంతో ప్రభావ రూపాలతో

కాల మహా యానంలో చీకటి విరోధాలను
ఆటంకాలను తొలగించే యత్నం ఎప్పటిదో?
ఎంత మంచి కళ్ళు ఉన్నా తెలిసే దేదయినా
మరో మనిషి సహాయ సూచికతోనే! బయట పడేది

వేసిన తలుపులు తెరవ బడడ మొక ఒక ఘట్టం
ప్రజాస్వామ్య గమనంలో నైతిక మది ప్రభతోనే
ప్రతి వ్యక్తి వికాసంతో పొందే సమాజ చేతన
ఇది పరిహరణీయంకాదు, సుదీర్ఘ చరిత్రగతిలో

కొందరి బ్రతుకులు మరొకరి ప్రభావ సంపదతో
విశాల తరమయి తృప్తి రేఖల చిత్ర మయ్యేను
ఒంటరిగ చేయ లేనిది సమాజ ప్రమేయంతో
విజయం సాధించేను ప్రగతిలో చేయి అందడమే మిగిలేది

# 8. ఎదురుగా

జీవన గమనంలో దగ్గర దూరం ప్రసక్తి లేదు
దిశావలయం చుట్టూ ఎన్ని గమ్య స్థానాలో
అన్ని విధాల పనులు మార్గాలలో వేరు వేరుగా
సామాజిక రాజకీయ ఆర్థిక నైతిక పార్శ్వాలతో
ఆధిపత్య ధోరణులతో సంక్లిష్టమైన స్థితులు
కార్య సాధనలో స్వార్థం దుర్నీతికి పాల్పడ చేసేను

వ్యక్తిలో మూడో కన్ను ఆంతరంగా
విశేష స్థితులలో ఉపయోగ కరంగా
ఇది జ్ఞానమో వివేకమొ ప్రతిభయొ
గొప్ప గొప్ప పాత్రలు నిర్వహించేను

స్థలమూ కాలం అవసర ప్రయోజనంతో
సమాజ చలనంలో వ్యక్తి అస్తితలను స్థాపించేను
ఉత్తరోత్తరం బలమయిన వయి
సామాన్యుల్ని చకిత పరచేను

ఇది చక్కగ జరిగితే మహనీయమయ్యేను
సంఘంలో ప్రత్యేకత రేకులు విప్పారేను
మనిషిలో సరికొత్తగా సూక్ష్మ ప్రపంచం
అంతలోనే ప్రమేయాలతో ! కనబడేను

మనిషి హృదయం, మేఘం కావచ్చు
నీరు నిండిన చెరువు కావచ్చు
అలలతో ప్రవాహమై పోవచ్చు
వివిధ స్థాయిలలో అవసరాలు కోసమే

కవిత ప్రకటిత మవదంతోనే
నేరుగా కవి ప్రమేయం తగ్గేను
క్రమంగా తదనంతరం బాధ్యత
భూమిది నింగిది సహృదయ లోకానిది

శబ్దంలో కవి అక్షర విగ్రహ మొకటే
కాలానికి ప్రతినిధియై ఎదురుగ నిలిచేను

# 9. పరివర్తనం

గుండెలో సూర్య రశ్మి చేతనతో పిల్లలు వరసగా
వీపున పుస్తకాల బ్యాగ్‌తో ముఖాన చంద్రకళతో
ఆటపాట నుండి చదువులోకి అడుగులు వేస్తూ
వచ్చే కాలాన్ని తమ వశం చేసుకొనే కల్పనలతో

మనిషి హృదయం మేఘం కావచ్చు
నిండిన చెలమ కావచ్చు పొంగే వాగు కావచ్చు
తోట కావచ్చు, ఎడారి కావచ్చు
వర్తమాన స్థితులలో అనిశ్చయ గతిలో

కవుల మనసు ఎప్పటికీ వసంత చేతన రూపమే
గగన ముఖం స్పృశించాలని చెట్లు చేతులు చాచి
ఇది సాధ్యం కాదని తెలిసి కూడ మనిషిలో కోరిక
ఒకటే, తన ఊహలు కర్మలు వేరుగ తేజంతో

ఈ రోజు సంక్రాంతి ! రవి గతిలో మార్పుకు సంకేతం
ఉదయం ! శ్రమ జీవుల ముఖాలలో విప్పారిన ఎర్ర గులాబీ
కవుల కవిత సృజన బంధువు కాలానికి వ్యాఖ్యానం
నిశ్శబ్దం నాద పూర్ణమయి ఖాళీలను నింపేను
రసభరమై అక్షరం అమృత బిందువు జారేను
కవి నుండి వేరయి కవిత ! తన అస్తిత చాటేను

మాట పూవులా తాకవచ్చు బొగ్గు లాగనో మారవచ్చు
రాయి వలె విసరబడవచ్చు, ఉపకరణాలను బట్టి ప్రభావం

బాల్యంనుండి పెరిగి పెద్ద అయిన దాక
మార్పు లెన్నో నడక నడత బరువుతో గమ్యంతో

ముంగిలిలో పలు రంగులలో ముగ్గులు
గంగిరెద్దు గంగడోలు సన్నాయి కొత్త దుస్తులు
అంతా కొత్త దనంతో మార్పులు ప్రకృతిలో బ్రతుకులో
మనిషిలో సమాజ చింతనలో పరివర్తనం తప్పనిదీ

# 10. దేనికదే

కాలి బాటన మట్టిపై అడుగు జాడలు
వాన చినుకుల కై ఎదురు చూచేను
చేతిలో బొమ్మ కాదు మనో రూపం
వ్యక్తి స్థాయిలో సమాజ గతిలో చైతన్యాకృతి !

తనలోనే ఉన్న మనిషికై అన్వేషణం జరిగేను
సమస్య ఎదురయి నపుడు అవసరమెంతో

బుజాలకు రెక్కల నమర్చుకొని షోకుగా
పైకి ఎగిరితే ! గగన యాత్ర సాగేనా?

రెక్కల రెపరెపలతో నిశ్శబ్దం శబ్ద మయమై
ఆలోచన రాగమయమై నినదించేను, తనలో
నీడ ఆదరణీయంలో ఆశ్రయమవుతుంది
ఇల్లు ! రక్షణలో క్షేమం వహిస్తుంది! బంధువులా

మానవ వ్యక్తిత్వంలో మేఘ చలనం
సంఘంలో ప్రవాహ గుణంతో కీర్తి పాయ
ఏ రోజునకారోజు కొత్త సమస్య మొదలు
మార్పులు చేర్పులు సవరణలు మార్పులతో

మోదానికి ఖేదానికి స్నేహానికి కలహానికి
మధ్య సన్నని రేఖతో ఫలితాంశం మారేను
ఏ ఒకరితోనో అయ్యే పని! జీవితంలో
మనుషుల పరిచయాలతో విస్తరణం పొందేను

ఏ రోజున కారోజు కొత్త దారులు కనబడీ
తీర్చబడిన వ్యూహం! మార్పుకు లోనయ్యేను
కలల కోసం నిద్రను కోరే వారెవరు?
ఎవరి కోరికపైనొ వచ్చి చేరవు కలల లెవరికినీ

చరిత్రలో దృష్టి నుండి తప్పిపోవడం జరగదు
ఏ మూలనో దాచబడవచ్చు, ఏచోటునో చేరవచ్చు

మాటకు మాట ! ఆలోచనా రమణీయమై
దెబ్బకు దెబ్బ ! ఆయాశక్తికి ప్రతీకయై

# 11. ప్రశ్నలొకటే

గగనం శూన్యం కాదు
గ్రహాలతో సంపన్నమయింది
పై నుండి భూమిపైని
మనుషుల బ్రతుకుల్ని తీర్చేది

మేఘాల వితరణ జలాలతో
క్రిందనున్న ఆర్తిలో ఆకలినీ దాహాన్నీ
తీర్చేది, బాధను మరపించేదీ
మనోబలం కూర్చేదీ, ప్రయోజన మయ్యేదీ

భూమిపైన మనుషులలో అతీతానికి
కారణమైన, చైతన్య శక్తిని నింపేదీ,

స్వేచ్ఛా కవిత్వ క్షేత్రానికి గొప్ప ఉపదగా
సమాజ చలన విధాలకు ప్రేరణగా
ప్రాంతీయ దళిత స్త్రీ వాద మైనార్టీల
ప్రత్యేకతలకు, భూమికగా నయ్యేను

గగనం నాలుగు వైపుల నుండీ ఆకర్షణం
సృజనకు పోషణయై, చేతన గుణయుతమై

మనిషి మానవతతో ప్రకృతి జీవితంలో
మనసు అతీతంతో, కల్పనలో వాస్తవం
భూమికలతో నిండుగ కనిపించేదీ
ప్రధాన స్రవంతిలో ఆలోచనా రమణీయమైంది
వ్యక్తి వికసనం అనుభవ సాంద్రతతో
సమాజ తత్పరత కలిగిన మహా ప్రవాహం

అంత పెద్ద ఆకాశ విశాల వక్ష స్థలంపై
పడవ యానంతో హృదయ మెగుర చూచేను

పిడికిలిలో బంధించిన పావురాయి స్వేచ్ఛ కోరేను
ప్రశ్నలొకటే ప్రజల నుండి జవాబులెన్నో వేరు వేరు

# 12. తనతోనే ప్రాణదం

కాలంతో పోటీ మనిషికి! పుట్టుకతో ఎప్పటికీ
అనుభవ వాస్తవ తలంపై దూసుకపోయేను జీవితం

ఎగసే జలధి తరంగాల్ని ఆహ్వానిస్తుంది ! ఆకాశం
కానీ! అది మధ్యలో జారిపోతుంది, మళ్ళీ మళ్ళీ
వెనక్కి వెళ్ళే ప్రశ్న లేదు; మనిషి కయినా
ఉద్గమనం ఉత్పతనం ప్రకృతిలో బ్రతుకులో! జరిగేవీ

జ్వాలా తోరణమయినా వర్షధారా నృత్యమయినా
రెండూ సృజనలో ఇరు వైపుల నుండి
అనుభవ రమణీయాలు కావచ్చు
బీభత్స ముద్ర లయిన కావచ్చు

శూన్యమనుకున్న గగనం మేఘావృత మవుతుంది
పై నుండి జలాభిషేకం ఎవరితలపైనో
కర్షకులా? కార్మికులా? సామాన్యులా? శిష్టులా?
ఎవరయినా? అందరు ఒకటే! తొలకరి జల్లుకు

చూపులో వెలుగులు దీపం వెలిగించేనా?
తేజం! శాంతం మధ్యన కరుణ ! నులివెచ్చగా
అవని కొందరిది అన్నట్లుగ ఉంటుంది
గగనం అందరిది అన్నట్లుగ ఉంటుంది

హద్దులలో దిశలెవరికి వారేర్పరచు కొన్నవీ
ఆధిపత్యం మాత్రం శక్తి యుక్తిగల వ్యక్తిదే

ప్రేమ ద్వేషం పోటీ పడే విషయాలు కావు
దేని ప్రాబల్యం దానిదే, జీవన రుచిలో
కవితతో కవికి అమరత లభించేను
చీకటిలో దీపంలా అలరించేను

విజయంలో సంతోషం అందరికీ చెందింది
ఓటమిలో పరితాపం కొందరికే పట్టేను

మేఘం ఒంటరి అయినా! భూమికి సమస్తం తనదనే!
తనతోనే ! దప్పిక ఆకలి తీర్చేదీ ప్రాణదమై

# 13. చకితంగా

వేణు నాదం స్వాగత స్వరం నదిస్తుంది
వాయు లీనం ఆహ్వాన స్వనం పలుకుతుంది
వీణా రావం గారవ మొలుకుతుంది
గాత్రం అతిథి గళం వినిపిస్తుంది

ప్రకృతి ఉపదగా ఎదుగుతుంది చెట్టు
సుమ ఫల సంతతి వివిధ వస్తువులతో
కనిపించని చీకటిలో దీపం సార్థకమయ్యేను
వినిపించని శబ్దంతో అర్థం భూషిత మయ్యేను

గడప దాటిన మనిషి చుట్టు దారులెన్నో
అన్నిటిలో ఒకటే ఎన్నుకోబడి పాయేను
విశ్వాసం సంకల్పం రెక్కలపై ఎగరాలనీ
మనసులో కోరిక ఉంటే సరిపోదెవరికినీ
శక్తి కొలది ప్రయోజన లక్ష్య మవసరం
రక్తి లేని జీవన గతిలో మిగిలేది సున్న

సమూహ గతిలో చేతన విప్పారుతుంది
వ్యక్తిలోని తేజంతో ముందుకు నడచేను
అందరికవసరమైనవి ఒకటే కావు, కాలేవు
ఎవరి అవసరం వారిది, తమతమ పరిమితులలో

గాలి వీచి ఊయెలలో ఊపుతుంది మనసును
కాలానికి ప్రతినిధిగా కవిత ! అనుభవ రుచులతో
తాపం సెగల నుండి శీతల పవన లహరి
వర్షా ధునుల నుండి వసంత హృదయ వాటి

జీవన గమనంలో సుఖ దుఃఖ ప్రసారాలు
లాభం నష్టం అంచనాలతో నడచేను జీవితాలు

మానవ సంబంధాల స్థితులలో శ్రేణులుగా
అసమత విషమతలతో మనుషులెందరో

కోరింది దొరికితే సంతోషం ఉదయ కిరణంలాగా
అందని దయితే ఖేదం చీకటి! చకచ్ఛకితంగా

# 14. నిర్మితికి సిద్ధంగా

నది పరుగిడుతుంది ఎంతో ఆత్రంగా వేగంగా
ఏదో పని ఉన్నట్లు ఎక్కడెక్కడో కాచుకొనీ మలుపులతో
ఏది అడ్డమయినా దారి చేసుకొని పోయేను
పైనుండి దూకో పక్కకు తొలగో మలపులతోనో

నదిలో అలలు ఎంతో కొంత అదుపులో
ఉంటేనే ఇరువైపులా శాంతమైన వాతావరణం
లేంది! నీరు మీరి వరదలు, నీరు తగ్గి నెరియలు
కష్టాలకు నష్టాలకు గురి అయ్యేది ప్రజలు

చెరువయినా నీరు నాపే కట్ట బలంగా ఉన్నంత వరకే
జనం క్షేమ సమాచారం, గండి పడితే నీరు ఖాళీయే
దిగువ నున్న క్షేత్రంలో పంటలు తొలగడ మవడమే
పంటలు కొట్టుక పోయే అవకాశమూ లేక పోలేదు

ప్రతి మదిలో నది ! కొండలపై నుండి కిందికి
దిగేది, పిల్లలపై పెద్దల ప్రేమ వలె, దిగువలో
పై నుండి దూకే నది సశబ్దంగా వడివడిగా
నీటి చుక్కకయి గ్రీష్మంలో అల్లాడిన ప్రజలు
వర్షాకాల జలం తక్కువైతే ఆ పై వగ చేరెంతో

వేగవంతమయిన గాలి ! ఉన్న వస్తువుల్ని
ఎత్తుకపో చూచేను, దూర దూరం విసరేను
తనలో శక్తి యుక్తి రెక్కలు తెగిన పక్షుల వలె
ప్రజలు ! ప్రమాదం లేని ఆశ్రయాల్ని వెదకేరు

ఉన్న ఇల్లు కూలితే కొత్తది వచ్చేనని తలచేరా?
వేరులు తెగిన చెట్టు పడిపోతే కట్టెలు దొరకే ననుకునేరా?

దేనికదే విధ్వంసం నుండి నిర్మాణం జీవన గతిలో
ప్రకృతి ప్రభావంతో సమాజం ! దుష్పరిణామాలతో
కొత్త పాఠం నేర్చుకునేను, నాశనాన్ని మరచేను
సృజనలో నిర్మితికి స్వాగతం పలికేందుకు సిద్ధంగా

# 15. అనల స్మృతిలో

జీవితంలో వ్యక్తిలో గాఢనిద్రా సమయ మొకటే
సుఖావహమైంది సమస్యలేంది, అశాంతి లేంది
కష్టంలో ముంచనిది జటిలతలకు వీలులేనిది
ఆర్భాటం లేనిది ప్రమాదాలెరుగనిది, శాంతమైనది

వరదలు రానిది హిమ సమాధులు లేనిది
మనసులో ఆలోచన ! స్థగితమై నిలిచేను
కల్పనల కవకాశ మొసగేను కలలు
మనసును తృప్తిలో ముంచిపైకి తీసేను

సహజమైన మచ్చతో గగనం నుండి చంద్రుడు
మనసులో ప్రతిఫలించేను నిష్కళంకంగా వెన్నెల
బింబంలో మచ్చ అనుభవ రుచిలో మాయమై
బ్రతుకులపై ప్రభావ మంతంత మాత్రమే

ఎవరికి వారు ! ఏ బ్రతుకునకదే ! స్వతంత్రం
దేని కదే జరిగే ఘటనలు ! సమస్య కొక విధం
స్వేచ్ఛను కోరే మనిషి ! స్వతంత్ర మభిలషించేను
పుట్టిన భూమిపై ఉండేది ! తప్పని వాస్తవం

ఏ జాతి కది ప్రత్యేకంగా విలసిల్లాలని కోరిక
ఏ గుంపునకది తన కాశ్రయ విభవం కావాలని

విప్పారిన నెమలి పురిని జ్ఞాపకం చేసే
ప్రకృతి సుందరమయిన మణిపురి ఇపుడు
మంటల పురులతో బీభత్స రూపం చూపేను
అలజడి ఆక్రందన హింసలపై చూపు నిలిపేను

హఠాత్తుగా ఎగసే, పొగలతో మంటలపై
ప్రజల జీవితాలు ! హాహాకార రవాలతో

కన్నీటి బిందువు నుండి అనల చిత్రం వెడలేను
పాత ఘటనల బొగ్గులకు నిప్పంటుకొన్నట్లుగా

# 16. ప్రజల స్మృతిలో

శాంతంగా ఉన్న మనుషుల్ని మింగాలని చూచేను
మృత్యువుతో ఆడే భీకర మానుష రూపం! అగాధమై

జలదం రాక కయి మనుషు లెదురు చూచేరు
వస్తే ! దీనికి కూడ నిప్పంటించే ఆలోచనలో ద్రోహులు

ఎప్పటిదో విషాద స్వరం ఆగింది, మళ్ళీ మళ్లీ
అందుకొనీ, నినాదాలు సూక్తులు, ఆదర్శాలు
ఒకరిని మించి మరొకరు పజిల్ ముఖాలతో
రావణ కీచరక దుర్యోధన దుశ్శాసనులను మించీ

లోయలలో, అభిమానం గౌరవ మానం అఖాతంలో
రెండూ చెరొక వైపున ! దెబ్బ తగిలిన రూపాలతో
ఆగ్రహంతో ఊగి పోయే, శత్రు భావనతో
వివిధ జాతుల వర్గాల విభేదాల చిచ్చులతో

దాగిన నిజాలు బయటికి కనిపించకుండా
ఎవరి స్థాయిలో వారు కట్టు దిట్టంగా
ఏ క్షణంలో ఏమి జరిగేదీ తెలియని అరాజకం
పాలనలో విధ్వంసం! ఆలన ఎవరికినీ తెలియనిది

పచ్చని ఆకులతో చెట్ల వలె బ్రతికే మనుషులు
వాడిన ముఖాలతో మాసిన ఊహలతో బ్రతికేరు
గొడ్డలితో మూల మట్టంగా నరికేసే
యత్నంలో ఉన్నవారూ లేకపోలేదు ! ఇక్కడ

క్షణాలలో సర్వం శిశిరాకృతి పొందాలనీ
తోటలో పూలను అనల దృశ్యంలో చూపాలనీ
పారే నదికి ఆగని కారణంగా నిప్పంటిచాలనీ
అమాయకుల వలె వివేచనలేని తీవ్ర వాదులు గుప్తంగా

జలదాగమనం బదులు పొగలు క్రమ్ముకొనీ
ఉక్కిరి బిక్కిరి అయి దొరకిని దారులు తలచేరు

మబ్బులో మెరపులకు బదులుగ కొందరికి
నీరుకు బదులుగ పాప భాక్లై పిడుగులు

# 17. స్వతంత్రంలో

ఆయుధ ఛాయల్ని వీడి కవితలో
మానవతా సుమ గుచ్ఛం కళను నిలుపుతూ
రక్షణ కవచంగా మారేను సాధనం!
కవిలో స్పందన హృదయం తోడుగా

మారణ చణ వ్యూహాల నుండి ఉద్యమాలు వదలి
ఉన్న వాద పంక్తి నుండి తొలగే వారూ లేకపోలేదు

అక్కడక్కడ మూల మూలలలో ఒదిగి ఒదిగి
చిన్ని చిన్ని రాతి ముక్కల వలె చీకటి గుర్తులు

ఘోరాలకు తలబడి ముఖాలు కప్పుకొనీ
రూపాలను దాచుకొనీ ఎందరో రహస్యంగా
ఎవరి కోసమో నిరీక్షణలో ఉండే వారూ కొందరు
ఈ భూమిని వదలి పోయేరెక్కడకి? ఇప్పటికిపుడు

బాధా హృదయాలతో చోటు నుండి చోటుకు
కాలి నడకన ఎందరో! ఆరని అనల మతులతో
గురి తప్పి బయట పడి! వడివడిగా అడుగులు వేస్తూ
మరి కొందరు ప్రాణాలను కాపాడు కునేరు, జాగ్రతగా

అహంకారంతో ఆత్మ ధృతికి చండ రూపమిచ్చేరు
పట్టుదలకు కావలసినంత దృఢతను పొందేరు
తేజో రూపాన్ని దశ దిశల ప్రసార మొనర్చేను
ఉద్యమంలో లక్ష్యం! దార్శనిక బలంతో వేగంగా

చేపట్టిన కార్యం ! పవిత్ర భావనతో స్థిర పడితేనే విజయం
స్వల్పమయినవి ! అల్పమయినవి! ఎన్నో గాలికి పోయేను

తాము చేపట్టిన నిప్పుల ప్రవాహాన్ని దాటేందుకు
అడ్డంగా వంతెన! నిర్మాణంలో శిష్టులు కొందరు

వర్తమాన నది ననుసరించి ఎంత దూరమయినా
వాహన సౌకర్యంతో పోవడ మొక సరదాయే

ఉదయ కిరణంతో కలిసి స్వేచ్ఛా యానంలో
క్షణాలు గడవడం స్వతంత్ర ప్రవృత్తిలో భాగం

# 18. ప్రత్యామ్నాయాలు

ఎంత భూమి నాక్రమించినా ఆవహించినా
భౌతిక మానస స్థాయిలలో ఇంకా కావాలనే
భూమి నుండి నింగికి ఎగసే ఆలోచనలను
ఈ సమయం ! కుటిల నీతి మంటలపై నడిపించేరు

సామాన్యుల నుండి శిష్టుల దాక అందరూ
తమ తమ ప్రత్యేకతలతో అహింసను కోరేరు
చెట్టు నీడలో నెమలి ! నృత్యం చేసేను నిర్భయంగా
ఇది జరిగితేనే, అందం ! భాగ్యం మణిపురి వైశిష్ట్యం

క్రోధానికి క్రూరత ఆలవాలం కాకుండా
సమాజ వేదికపై కోరిక ! శాంతికై అన్వేషణం

ఆకు రాలి కాస్త కాస్త కాలిన పచ్చి కొమ్మలు
నీడలు మాత్రం ! మనుషుల కాశ్రయ మయ్యేనా?
ఇది నేతల ఘన కార్యంగా తోచేనా?
ఇది ఆయా కీర్తి శిఖర చిహ్నాలయ్యేనా?

ఈ పాటికి మణిపూర్ విషాద ఘట్టాలలో ఎన్నవదో
తెరచిన చరిత్రలో పేజీలు రెపరెపలాడేను
అనల స్వరం వినిపించేనా? ఎవరికి? ఎంతగ?
అమృత బిందువు జారేనా? ఎవరికి? దేనికి?

నగ్న రూపాలు చూపేరా? శత్రువు లెవ్వరు?
విభిన్న రూపాలను గమనించేరా? ఎప్పుడు?

మనుషులలో జీవన తేజం వాడి మాడి పోయి
దహనంలో మిగిలిన కట్టె ముక్కల వలె బ్రతుకులు

వైరంలో ఇవి కొరకంచులుగా మారేనా?
మనుషులు సరికొత్త నాటకాన్ని చూపేరా?

బీభత్స రసంలోనే క్షణాలు తేలుతూ పోయేనా?
గంధం చెక్కను వదలి, బొగ్గులు నింపుకునేరా?

ఈ విశాల సమాజ వేదిక పయి ఎవరితో వైరం?
నిప్పు కణాలతోనా? బొగ్గు ముక్కల తోనా?

ఉన్న మనుషులతోనే ఆయుధమొ? సుమమాలయొ
వైరమొ మైత్రియొ బ్రతికేది ! "శాంతి" నిలయంతోనే

# 19. ఆప్త రేఖ

ఆలోచన అనుభవమూ రెండూ వివిధ నిష్పత్తులతో
కలిసిన జీవన సంగతి రూపం మనుషుల ఆయువు

ఎవరి కథ వారికి మితమై గతమై చరిత్ర కెక్కవచ్చు
తన దయిన విశేష ఘటనలతో దార్శనికంతో

తడి హృది నుండి బయట పడేను సృజన ముఖం
ఇది తెలిసే దొక మూడో నయనానికి మాత్రమే
ఎవరి సహజత వారిది, పరిమితులు దానివే
కవుల నుండి ప్రజలలోకే సూటిగ చేరేను

నేతల నుండి జనులలో కదలాడేను
మార్పుకు సిద్ధం చేసేను మనస్సులను
వ్యక్తి మదిలో అన్వేషణ నిరంతరం
ఎవరి కేది దొరికేది తెలియని గోప్యం

తల ఎత్తితే ఆకాశ మాకలిని తలపించవచ్చు
తల దించితే దప్పిక చూపులో తూగాడవచ్చు
ఏ కాల మయినా ఏ కవుల కయినా
ఈ బ్రతుకుల కొక వ్యాఖ్యానం కవిత్వం

గాయానికి కుసుమాకృతి నవ కళతో
బాధను మరిపించేను సృజన హృదయం

సమరం కోరదు ఎవరి అంతరంగమూ
స్వార్థంలో గానుగ మనో గుణం తప్ప

చరిత్రలో పేజీలను మాయం చేస్తే
ఓటమిలో ప్రభావ పరిణామం మారేనా?
విభేదాలు వివాదాలు ప్రవాదాలు అసహనం అశాంతి
మనిషిలోని ఆటవికాన్ని ప్రోత్సాహ పరచేను, ఎంతకయినా

కాలిబాట ఎప్పటిదో? ఈ భూమి నావహించి
అవసర ప్రాధాన్యంతో వివిధ వాహనాల మధ్య
జగతి నలంకరించేను చిర బిందువుగా నిలిచి
పల్లె నుండి పట్టణానికి ఆప్త సూక్తి రేఖలాగా

# 20. అద్దంలో నిజం

సమాజంలో మనిషిని పోలిన మనిషి ముఖం
ఎక్కడనూ కనిపించకపోవడం ! సృష్టి విశేషం
అద్దంలో బింబించే ముఖంతోనే సంతోషం
లోన ఉన్నది పలు సంస్థితులతో మహద్భాగ్యం

ఇది అంతర్లీనమయిన చేతనకు ప్రతీకయా?
క్షణ క్షణం మారే లక్ష్యాలతో నిజరూపం మారేనా?
మనసు నుండి మనసుకు పయనం ! జరిగేనా?
లోతు తెలియని రాత్రి, మనుషులు నిదురవశమై

మనిషిలో మరో మనిషి గుప్తంగా అద్దంలో తానే
కాల చక్రం గతిలో జీవన గమనంలో తన యానం
ఆపదలో జారే! బాష్పకణంలో అనలం
విషాద బంధువుగా మారేనా? చెలగేనా?

కొత్తదనం కయి అన్వేషణం ఏ రోజూ
వ్యక్తినుండి సమాజ చేతనలోకి బదిలి!
కవితలో హృదయ జలదం ఆరాటం
భూమి పైన మనుషుల మధ్యన తిరగాలనీ

అహంకార మూలమైంది బయటికి పలు శాఖలతో
ఎదుగుతుంది ప్రయోజనంలో పాత్రకు సిద్ధంగా
బ్రతుకులు విపులత పొందేను హద్దులు మారేను
అడుగు జాడలు భూమిపైనే, తరం వెనక తరం

అద్దంలో కనిపించని మనోజగం ప్రభావం
భౌతిక నిలయంలో సంసూచిత మవచ్చు
చుట్టే చూపుకు కనిపించే వస్తువు లెన్నో
అద్దంలో కనిపించే తన ముఖం ప్రియం సహజం

నిశ్శబ్దం నుండి శబ్ద ప్రపంచంలోకి మనుషులు
సాగేను పయనం తనలో పరితృప్తి రేఖలపైనే

ఒకరి తరువాత మరొకరి పరిచయంతో
వ్యక్తినుండి సమూహశక్తియై సమాజ శ్రేయమై

ఈ భౌతిక మానస తలాలపై నిజ జీవన దృశ్యాలు
శిలలనుండి రసాకృతులుగా స్వేచ్ఛా నవ కవితయై

# 21. అపాయ కరంగా

నేనెవరిని? నేనెంతని అలనా? సుడినా? బిందువునా
దేని అవసరం ప్రయోజనం దాని వరకె ప్రమితం
ఇన్నిటి మధ్యన మేఘమయి ఎగసి గగనంలో
విహరిస్తూ భూమి పైన సృజన కళను తేవాలనీ

రాత్రి నిదురకుపక్రమించే సమయంలో
ప్రశ్న ! మనసు కొమ్మకు తూగాడుతూ
ఇలాంటి ఊహలే ఇంచు మించు అందరిలో
కోరే సమాధానాలు వేరు వేరుగా వ్యక్తులుగా

నేనెవరిని? నేనెంతని కలయా? అగ్నినా? మంచునా?
దేని ఉపకృతి దానిదే బహు ముఖ ప్రదర్శనంలో
మనిషి మనిషికీ ముఖంలో స్వరంలో ఊహలో
భేదం ఇది ! నర జాతి విశిష్టతకు నిదర్శనం

తెలియనంత వరకు నేను కొత్త మనిషినే
తెలిసిన తరువాత మిత్రమొ ! బంధువుగనో !
కంటికి కనిపించని పార్శ్వాలెన్నో మరో వైపున
గోడ లేదు! దడి లేదు ! అడ్డు లేకపోయినా

అలజడిలో నిశ్శబ్దాన్ని డ్రెస్‌లా
ధరింప చూస్తే ఎప్పటి నుండో
కాస్త కాస్త తక్కువ అవుతుంది
డ్రెస్ మారినట్లా? మనిషి పెరిగి నట్లా?

సమాజంలో ఎప్పటికిని ఏదో మారణ కాండ
ప్రమాదమొ! ప్రహారమొ కావలనో స్వార్థంలో
హద్దులు దాటిన స్వేచ్ఛా చరణంలో ఎందరెందరో
డేంజర్ గుర్తును దాటిన అపాయకర స్థానంలో

కాలం ఏదయినా పాలన ఎవరి దయినా
పార్టీ లేవయినా అగ్గిమీద గుగ్గిలాలె
మనుషులలో జడ శకలాలు విసరబడీ
ప్రజాస్వామ్యం గాయాల పాలవడం దారుణం

# 22. ప్రియమై హితమై

గగనంలా మనసు ఎన్నిటిలో తనలో వహిస్తుంది
చినుకులతో భూమి సృజన జగతి నావిష్కరిస్తుంది
విత్తు నుండి ఆకు పూవు ఫలంలా బ్రతుకులో
మనిషి పరిచయంలో స్నేహ బంధుతల ప్రపంచం

వర్తమాన పీఠం నుండి కవిత రేపు పై చూపుతో
ఇది ఒకరి ఆధిపత్యంలో ఒదిగేది కాదు
ఇది స్పందించని స్పృశించని చేరని విషయం లేదు
మనో దర్పణంలో దృశ్యం ! అక్షర చేతనతో

ఆశయ మెప్పటికీ చెదరని నవ లక్ష్యం తోనే
స్థానిక ముఖం నుండి ప్రపంచ హృదయం దాకా

సమాజ ప్రగతిలో పాలకులు పాలితులు మధ్యన
కార్య సాధనలో లోయలు ! కొండలు నదులు వలె
ఆటంకాలనివార్యం! ఇవి దాటే పయనం సాగేను
ఇది మనిషిలో అజేయమయిన శక్తికి నిదర్శనం

స్పందన నిరసన ప్రతిఘటనం ప్రతిచర్యలు స్వేచ్ఛలో
స్వతంత్ర ప్రపంచంతో అన్నిటికీ తగినది! ప్రజాస్వామ్యం
సమస్యల పరిష్కార వేదిక యైనది ఈనాడు
ఓటమికి కారణం ఆయుధం కాదు, ప్రయోగమే

ఆగ్రహం ఉదగ్రమై జ్వాలా శిఖలు సృజించేను
వరణీయం మాత్రం ! స్నేహం ప్రేమ కరుణ శాంతి
నిరంతరం జాగ్రతతో మనిషి మూలం అమూల్యమై
గెలుపుకు కారణం ! బలసన్నాహంతో ఆంతర వివేకం

ప్రతి బ్రతుకులో మొదటి పాఠం ఇతరులదే
పరంపరా పరిణతితో భాగమై మనిషిని తీర్చేను

చరిత్ర స్వర్ణ హారంలో సామాన్యుల బ్రతుకులు
నవరత్న ఖచిత సుస్థితులను పొందేననే
సమాజంలో ఎవరి పాత్ర వారికి ప్రియమై
ఎవరి కర్తవ్యం వారికి జన మతి హితమై

స్వేచ్ఛా కవిత్వం - IX - 134

# అశాంతి చక్రంపై

మాదిరాజు రంగారావు



2024

రసధుని

సాహితీ పరిషత్తు

శాంతినగర్, హైదరాబాద్-28.

# IX - 134 SWECCHAA KAVITHVAM

(Free Verse)

## ASHANTI CHAKRAMPAI

## అశాంతి చక్రంపై

by

Prof. Maadiraju Ranga Rao

© Dr. M. Santhosh Kumar

Y.P. 2024

*Presented*

*to*

*my daughter*

*Dr. Charitha, M*

*U.S.A.*

*with*

*Blessings & Best wishes*

*on her Birthday*

# అశాంతి చక్రంపై
## పీఠిక

"అశాంతి చక్రం పై" స్వేచ్ఛా కవిత్వంలో విషయాన్ని బట్టి దీర్ఘమైన కృతిగా పరిణమించింది. ఎక్కడ మొదలు! ఎక్కడ చివర అన్న ప్రసక్తి కవకాశం లేదు. అశాంతి అనేది ఒక తిరిగే చక్రం అంచులలో మనిషి జీవితం ! భ్రమణంలో నిరంతరం 'శాంతి"ని కోరే మనో రూపాన్ని స్ఫురింప చేస్తుంది. ఈ చక్ర సన్నిభమైన రూపం భ్రమావరణంలో వాస్తవానుభవ శీలంతో వర్తిస్తుంది. అనుభూతి సాంద్రతతో పాటు సూక్ష్మ సూక్ష్మ రేఖలతో ఆలోచనా రమణీయమైంది. వివేచనా ప్రసార శోభిత మయింది. అనేకమైన దృశ్య పరంపరల్ని సంతరించుకునే అవకాశం కలిగింది. నిరంతర చలనంలో క్షణ క్షణం కొత్తదనాన్ని పొందే నవం నవ లక్షణం కలిగింది.

స్వేచ్ఛా కవిత్వంలో దీని స్థానం ప్రజాస్వామ్య సామ్యవాద భావజాల స్పృహ చేత దార్శనికాన్ని భావింప చేస్తూంది. విషయంలో విశాలతకు ఉన్నతికీ ఉత్తేజాన్ని సమాజ హిత చింతననూ కలిగింది. పయనంలో ఆరంభం నుండి లక్ష్యానికి చేరే వరకూ 1) వ్యక్తి – సమాజం 2) స్పందన – వివేచనం 3) వర్తమాన స్థితి చిత్రణం – భవిష్యత్తు యోజనతో సంపన్నమయింది. గత స్మృతుల మెరపు రేఖల్ని గమనించవచ్చు.

వస్తువు సాధారణ చింతనలో సామాన్యం నుండి విశేషం దాకా పర్యాప్తమైంది. తిరిగే అశాంతి నుండి క్రమంగా శాంతి నిలయాన్ని చేరడమే లక్ష్యం, వ్యక్తిలో ప్రకాశమానం చేస్తూంది. గతంలోని మేలునూ వర్తమానంలోని వేగంతో అనివార్యాల్నీ భవితలోని ఉపయోగాన్నీ ఆవిష్కరిస్తూంది కాల చక్రాన్ని తలపిస్తుంది.

ఈ దీర్ఘ కృతి స్వేచ్ఛా కవిత్వంలో సృజనతో – వికాస రూపాన్ని తలపిస్తుంది. ఇది భావరూపాలు ప్రతీకలు మనస్తత్వ రీతులు, చైతన్య స్రవంతికి చెందిన గుణాస్పదమైంది. ఈ కాలంలో అనివార్యాలుగానూ కనిపిస్తాయి.

సహృదయులకు ప్రీతి పాత్రమయింది, సమాలోచనానికి దీప్తినీ, అనుభవానికి ప్రయోజన రక్తినీ కలిగింది. క్షణ క్షణం నవనవాన్ని దర్శింప చేస్తూంది. అశాంతి చక్రంపై వివిధ దృశ్యమయమయింది.

**– మాదిరాజు రంగారావు**

# 1. క్షణ క్షణం - నవం నవం

ముందుకు చాచిన చేతులు స్వాగత మిచ్చేను
ఎత్తిన అరచేయి పైకి వీడ్కోలు చూపేను
ఈ లోకానికి ఆగమనం ఒక సుందర వాస్తవం
మనో బలంతో నిలవడమూ నడవడమూ విశేషం

తిరిగే జీవన చక్రంపై నుండి మధ్య మధ్య
ఆగుతూనొ, తీరికతోనొ! పరిచయాలతో
సమాజ శక్తి విపులిత మవుతూ మనిషిలో
ఎవరి దారి వారిది ! ఈ మహా జగత్తులో

అనల జ్వాలయై ఒకరు
జలద శకలమై ఒకరు
కలహం సహనం ఓటమి విజయం
అడుగు తీసి అడుగు బ్రతుకులో చదరంగం

ఆలోచన కర్తవ్యం ఇరు బుజాలపైన
తీర్చిన బాధ్యతతో విధి నిర్వహణంలో
మదిలో వెలుతురు సుదీర్ఘ నదియై తరలించేనా?
ఎదురుగ చీకటి పరి కుంచితమై నిలిపేసేనా?

నదిలో కెరటం ఒకదాని వెనుక ఒకటి
తీరాన ఉన్న మనసులను శుభ్ర పరచేనా?
పగలు వెలుతురులో తళ తళ లాడుతూ రాగంతో
రాత్రి వెన్నెలలో మిలమిల లాడుతూ హ్లోదంగా

చీకటి మాట మరచి నిద్రలో గడపేరా? మెలకువలోనా?
ప్రజాస్వామ్య బంధువులయి క్షణ క్షణం నవం నవంగా
వ్యక్తిలో తనదైన అనుభవ గుణ నిజ లోకం
ఎందరి ప్రభావాలతోనొ పూర్ణాకృతి పొందేను

## 2. ప్రేయంగా హ్లాదంగా

కాలానికి వాహన సౌకర్యంగా నవత
హృదయానికి బహు దగ్గర అయినది ఈ కవిత
విజయానికి నిజ పథ గమనంలో సాగేదీ
మానవతకు విశ్వమయం ! స్వేచ్ఛా చరణంతో

మౌన ముఖంలో ప్రతి బింబిస్తుంది
కంటికి కనిపించని అదృష్టం
ఇది మానవ తేజంతో ఏర్పడేను
శాంతి కిరీటంతో ఏలుతుంది నవం

చదరంగంలో ఎత్తుల వలె
బ్రతుకంతా వ్యూహ రచనతో
ఆరు రుచుల మేళనమీ ఉగాది
జనగణ ప్రియ సూచనతో పర్వం

క్రోధం మరచి క్రూరత వీడి రాగంతో
ఎటు చూచిన తెల్లని పచ్చని ఎర్రని కళ!
సరికొత్త మజిలి ఆరోహణలో తొలి మెట్టు మొదలు
ఏ రోజు క్షణం నుండి క్షణానికి అంతర్ధానం

నీడలో మనుషులు వెలుతురు బొమ్మల వలె
తాపంలో కోపంలో అలసటలో నీడ నాశ్రయించేరు
చీకటి బంధువులు నీడలు దేని కది వేరు వేరుగా
తమ తమ వ్యక్తిత్వాలను చూపే ఆరాటంతో

జలధిలో కెరటం ఒకటొకటీ ఒకదాని తర్వాత
మరొకటి వేగంగా ఒడ్డున శిలలను శుభ్రం చేసేను
పగలు తళ తళ లాడేను వెలుతురులో ప్రియంగా
రాత్రి మిలమిల లాడేను వెన్నెలలో హ్లాదంగా

# 3. జ్వాలామణులతో

ఒకపుడు మణులు పొదిగిన హారంలా మణిపూర్
ఇపుడో ! జ్వాలా శిఖలతో ధూళి పొరలు క్రమ్మి
రక్త సిక్త చిత్ర గాథలతో ! భయదాకృతిలో
మణి భావన తొలగి మసి ముఖంతో ! ఆర్తిలో

శతమానానికి దూరంలో ఆయువు బంధం తెగి
మిగిలిన ఆయువు? యశో రూపంలోనా?
నిర్దిష్టం మారేనా? ఆగిన గతి అంతేనా?
దేని కోసమేదీ ఆగక పోవడమే జీవితం!

గాలికి కదలే చెట్లూ కదలని రాళ్ళూ
నడచే మనుషులు! ఇంకా ఏదో పొందే కోరికతో
వివిధ స్థాయిలలో మనిషికి పని ! ఎన్నిటితోనో?
అనుభవ సుందరమైన జగత్తును పాలించేను

ప్రవహించే నది ! పాటను ప్రాక్టీసు చేస్తుంది
స్థిరపడిన పర్వతం కల్పనలకు దారి తీస్తుంది
శబ్ద జగత్తులో దాగిన, అర్ధ వికాసం
ఎవరికంటే? మనిషి కోసం మాత్రమే, నిరంతరం

చినుకు చినుకు కలిసి ఏకమై క్రమంగా
మనిషి మదికి జలధి రూప మొసగేను
కాలాంతరాన మేఘంగా మారేను
అవసరాలకందితేనే ! సార్థకమేదయినా

బిందువు నుండి జలధి, వ్యక్తి నుండి సమూహం
మబ్బు నుండి మెరపు ప్రియదం, పిడుగు భయదం
జీవన వాస్తవ రూపానికి శక్తిని చూపేను
ఇది ప్రకృతికి అలంకారం కాదు, సహజ ప్రకటనం

# 4. ఏ దిశలో శాంతి

నిశ్శబ్దంగా ఉన్న మనిషిని కదలిస్తే ఒక కథ
జ్వాలా సదృశంగానో, ధారాచలనంగానో
శాలువ కప్పిన దేహం పయి కనబడని గాయం
చూపు లెంత నిశిత మయినా! తెలియని వారెందరో?

మనుషుల రాకల పోకలతో
ఏ మనస్సు ఖాళీ కాదు
ఎవరి పనులలో వారెప్పటికిని
బరువు లెత్తు కొంటూనో! దింపుకొనో!

ఊరు నగర మేదయినా
శ్రమ జీవన సంకేతాలు
బ్రతుకుల నౌక గాటికి కట్టేసేనా?
ఉదయం వెలుతురు నెవరు ఆపగలరు?

స్వీయమొ సమాజభారమొ ! పరులదొ ! ఏదయినా
పౌరుల బాధ్యతలో మానుష కర్తవ్యం మరువరానిది
మేళన మొక శిల్ప శాల కాదు
జీవన భావన చర్యల కలనం

చినిగిన బట్టలతో మాడిన కడుపులతో
దీపం ఎరగని రాత్రితోనా! శూన్య ముఖంతో!
ఏ వైపు నుండొ విస్ఫోటం! కుటిని దగ్ధ పరచేనా?
ఏ పార్టీ బలమొ ! మనిషి మదిని నడిపించేనా?

ఏ తలలో భారమొ ! గుండెకు చేరేనా?
తాప స్వరంతో ఏ పూల వనం చేరేను?
శమనంకై ఏ రాజధాని నీడ లభించేను
స్వేచ్ఛ లుప్తమైన మనిషికే దిశలో? “శాంతి” లభించేను

# 5. సబ్ మెరిన్

స్థలమూ సమయం ఆశయం జీవనం రూపాలు
ఎన్ని విధాలో ! వివిధ దిశల మధ్య మనిషి! చూపులలో
బాష్పలవం జారుతూనో! అనల కణం రాలుతూనో
దీర్ఘమయిన చరిత్ర పుటపుట ఒక సంస్కృతి దర్పణం

సమరం సంస్కృతి రెండూ ఒక దాని వెనుక నొకటి
గమనం మలుపులలో "శాంతి" విరామ లిప్తలు
మధ్య మధ్య దారులలో స్మృతి విశేషాలయి
ప్రతినిధి ముద్రలయి నిలిచిన సంస్మరణలు !

జలధిలో సబ్ మెరిన్ లా మనసు మాత్రం
పైకి కనబడకుండా లోన పరిగుప్తంగా
అసలు రూపం కనబడేది ఆత్మ ప్రకాశంలోనే
స్వేచ్ఛలో ఏర్పడే కవిత్వం పోకడలెన్నొ? సృజనతో

మది నుండి హృదికి సాగుతుంది!
ఒక క్షణం స్థానంలో మరో క్షణం
ప్రకటిత మవుతుంది మరో స్థితిలో
లేనిది! వైవిధ్యం లేదు విశాలత లేదు

ఒక నవం స్థానంలో మరో నవం! అనన్యం
అక్షరాక్షరం! కన్నీటి చుక్కలతో
తన గాథను వినిపించాలనే ! కోరిక
మనుషులు కరువై వినేదెవరు? చెట్లేనా?

విజయ సృజనలతో పాటు విధ్వంసం నిర్మాణం
వ్యక్తి జీవితంలో సమాజ చలనంలో తప్పనివి
క్షణ క్షణం మార్పులతో వైవిధ్యం! పొందేను
"నవం నవంతో ఎవరి ప్రపంచం వారిది! అనుభవంలో

# 6. అనుక్షణం

అతీత భావనలో ఆకాశం విప్పారిన ఛత్రంలా
కంటికి కనిపించని హర్షంలో వర్షానికి భద్రంగా
ఆంతర జీవన యానంలో జరిగే వెన్నో ఇంకా
ఏకాంతంలో నిశ్శబ్దాన్ని సరింప జేసేను లోన కవిత!

నిజం ఒక మాటలోనే కాదు, లోలోన మనసులో ప్రతిఫలిస్తూ
మనసు నుండి బయటికి శాఖోపశాఖలుగా విస్తరించేను
దీని కవసరమైన స్వచ్ఛమైన చూపు వేరు
ఐహిక రూపంలో భూమి! సర్వం సహ పాత్రలో

జీవన వాస్తవ చక్ర భ్రమణంలో
కాలానికి కావలసిన శక్తిని కూర్చేను
పల్లెను విడిచి పట్నం చేరుతూన్న యువత
మేలయిన జీవన స్థాయిలో సుఖ సంపదకయి

వైకుంఠ పాళి నౌకరు! వ్యవహార విధంలో
చదరంగం ఆట నౌకరు! ఇష్టపడే రెంతో
బ్రతుకులో బరువు కనబడేది కాదు! పైకి
నడవడిలో కనబడేను, చీకటి బొమ్మల వలె

అస్తమయం నుండి ఉదయమయ్యే సమయం వరకు
దీపమై నిలిచేందుకు మనిషి సర్వసన్నద్ధంగా
భవితకు సోపాన వినిర్మాణంలో తిరిగే చక్రంపై
పుస్తకం తెరిస్తే! దీప తోరణమాలలా అక్షర పంక్తులు

బ్రతుకంటే నిప్పులపై నడచే స్థితి రాకూడదు
ప్రతి పనికీ బోనులోకి కదలే ఊహా రాకూడదు
రుతువుల తీవ్రత నుండి మానుష వర్తన దాకా
ఒత్తిడిలో మనిషికి తన పాత్రను మరచే క్షణాలు రాకూడదు

# 7. విశేష కర్తవ్యం

తిరిగే అశాంతి చక్రం అంచులలో మొనల్ని పట్టుకొనీ
తప్పని వాస్తవ జీవన చలనంలో మానుష ప్రమేయాలు
అక్షర దృశ్యంలో ఎవరి ప్రపంచం వారిది స్వగతంలో
తెలియని తెలిసిన ముఖాలతో మనుషుల మేళనం !

రోజుల నుండి యుగాల వరకు అశాంతి ముద్రలతో
సమాజాలు! ఇష్టాలతో పనులలో ప్రత్యక్షంగా
దళం నుండి స్వరం! బాధ ఖేద వలయ పంక్తులతో
ఉదయ కిరణ మెదురుగనొ, వెనకనొ ! పొంచి పొంచి చీకటి

బ్రతుకులో సమస్య ఎక్కడి దక్కడ ముగిసినట్లయినా
మరొకటి అందుకొని, ఎప్పటికప్పుడు కొన సాగేను
పిడుగులతో భయదం! మెరుపులతో హ్లాదం వెంటనె
అశాంతిని జయించే సంకల్పం! మనిషిలో స్థిరమై

వాన చినుకుతో ప్రకృతికీ మనిషికీ పని! ఎప్పటికీ
సమస్య లెన్ని విభాగాలో ! క్రియాశక్తి కన్ని ముఖాలు
ఉదయం రాకతో, రాత్రి వేసిన మనసు తలుపు తెరవబడీ
దివా నిలయానికి స్వాగత స్వరం వినబడేను

ఆగిన జన జీవన సంరంభం తిరిగి మొదలయ్యేను
పైకెగుర వేయబడి! తిరిగే గాలి పటం వలె ఊహలు
భిన్నమై ముక్కలై శీర్ణమై ఎచట పడేదీ తెలియదు
వ్యవహారం వ్యాపారంలో ఎవరి తొందర వారిది

బాధ అయిన వ్యథ అయిన అశాంతి ప్రభావ జాలంతో
బ్రతుకు పంటలోని సొగసు తెలిసేది శ్రమ జీవులకే
శ్రమ రూపం విలువలు అవసరాలు నిజ దార్శనికంలో
సమాజ శ్రేణులలో సంపద పంపకమొక విశేష కర్తవ్యం

# 8. సమాజ లక్ష్యం

తన ఉనికికి భూమిని నమ్ముకొని
బ్రతికే మనిషికి గగన సహకార మవసరం

మొదటి నుండి చిట్ట చివరి దాక
భువి దివి మధ్యన చిర బంధాన్ని
మేఘం! నిలిపేను ప్రధాన పాత్ర అయి
ప్రాణానికి కావలసిన పవన స్పర్శతో

చుట్టూ జీవితానికి రూపమిచ్చే విభాగాలెన్నో!
శాఖోపశాఖలుగా విస్తరిస్తూ పరంపరా సమాజం
ఇన్నిటిని మధ్యన "శాంతి" అవసరమెంతో
తిరిగే అశాంతి చక్రంపై అలజడిలో బ్రతుకులు

భౌతిక మానస దశాచరణంలో మనో రూపం
బాధా కలితమయి వేదనా భరితమై అశాంతి!
స్వార్థంలో ఒకరి నుండి మరొకరిపై ప్రభావం
సాధారణ విషయం కాదు, స్థితిని మంట కలిపేను

ఒక చిన్న పాటి గలాటా పెరిగి
అశాంతి చిత్రాలను ఒకటొకటీ చూపేను
ఒక అల్పమైన తగాదా ఎగసి
అశాంతి దృశ్యాల నొకటొకటిగి చిమ్మేను

కలహం సమరం విస్తరణంలో విజయం కోరేను
ఇరు పక్షాలూ! కలుషిత వాతావరణంలో నుండి

అశాంతి ఎరగని మనిషి లేడు! చోటు లేదు
శాంతి కోరని మనసు లేదు! బ్రతుకు లేదు
విభేదాలతో పోరాటాలు వికాసాలపై ఉద్యమాలు
ఎవ్వరేది చెప్పినా? జన శ్రేయంకై, సమాజ లక్ష్యంతో

# 9. హృదయవశమై

భౌతికమొ! మానసమొ ! అతీతమొ! త్రిదశలు
శాంతి సమర్పకమై మనిషిని శేఖరీకృత మొనర్చేను
ఎవరికి వారు నిర్ణయ వివేక మతి విభవ గుణంతో
అందబోయి అందని శాంతి! హృదయ వశమయ్యేను!

ముందుకు తరలే తరంగ శ్రేణుల జలనిధి దృశ్యం
చూస్తూ ఉంటే ఒడ్డున మనసుకు "శాంతి" లభించేనా?
ధారాపాతంగా జోరున కురిసే వర్షా నృత్యం
చూస్తూ ఉంటే  ముంగిట, మనసుకు "శాంతి" లభించేనా?

ఒకరికి భీకరమైనది ఇంకొకరికి ఊరటగా
శాంతానికి దగ్గరగా దృష్టిలోని భేదంతో
మనిషికి సందేహంలో తలక్రిందులు చేసేను
స్పష్టత కొరవడి రూపంలో మార్పులు కోరేను

ఎక్కడి కక్కడ తల లెత్తిన ప్రశ్నల ముఖాలతో
ఇది సంశ్లిష్ట సమాజం! ఇది సంక్లిష్ట జీవితం
ప్రమాద సూచికలతో అపాయ ఘటికలతో
అందరికీ చెందినదీ సన్నగనైనా ఉంటుంది సంక్షోభం

దారుల కిరువైపుల నీతి నియతి తొక్కివేయబడీ
చేతి కందినంత సంచులు నింపుకొనీ పోవాలనీ

సమస్యల తీర్పులో చిట్ట చివరి మాట లేని వ్యవహారం
లౌకిక శక్తులదే పై చేయిగ! రాజ్యం తంత్రం నడిపేను

అష్ట కష్ట భ్రమణ గతిలో మానవ ధర్మం
నష్ట జాతకంలో రాజకీయ తంత్రం!
ఉగాది వస్తుంది! ఆరు రుచులకు ప్రాక్టీసుగా
తన పరిచయంతో గంధం అలది పోతుంది!

# 10. యశోమయం

అశాంతి నుండి శాంతికి సహన బంధుతలతో లభ్యం
మనిషిలో కోర్కెలెన్నొ బద్దె దాటితేనె గమ్యం చేరేదీ
నిర్భయంగా జల పర్వత పంక్తులు గడచీ
ఆయువును పూర్తిగ! అనుభవించాలనీ! మనస్సు

మౌనంలో జ్ఞాపకాలెప్పటివో ఎక్కడెక్కడివో!
దాచిన రత్నాల్లా బయట పడేనా? ఒకటొకటీ
హృదిలో మోదం మదిలో ఆలోచనతో,
ఎందరి బ్రతుకులలోనో వ్యధల తాండవం

మాటలతో స్వగతంలో విభాత కిరణ పంక్తులు
అశాంతిని శమింప జేసేవి! మానసికంగా
పరీక్షకు గురి అయిన క్షణాల సందర్భంలో
జ్వాల నుండి చివరన సుమగుచ్ఛం బయటపడాలనీ

కవితలో బలాన్ని నింపుతుంది యుగాల సంస్కృతి
అంతః కిరణ స్పృహతో అస్తిత పెరిగేను
భావనలో సదాకృతి హృదయ పీఠ మధిరోహించేను
మేధను పాలించాలని మానుష నవ ధర్మంతో

చుట్టిన అశాంతి వలయంలోకి మేఘాన్ని కోరేరు
మెరపులతో చినుకులు శాంతికి సహాయ పడేననీ
అక్షరంతో శబ్దం! సార్థకమై అమరత కోరేరు
నాల్గు దిశలలో పరిమళ భరితం సమస్తం

బ్రతుకులు వ్యర్థం కాని చర్యలతో తృప్తి రేఖ
కొత్త దనంతో మాటలు పురోగమన శీలంతో
అక్షర పద సహయోగంతో యశోరూపం
అందరికీ, మనోజ్ఞమై, హేతువుతో శాంతికి జయం

# 11. బాధా స్వరం

శాంతిని కోరని వారెవ్వరు? ఏ హృదయంతో !
దాహంలో నీరు లేని నూయి లోకి దింపే ఊహలతో
వినిపించే కనిపించే దృశ్యాలకు చలితులెచట?
మౌనంలో మోదకరంగానా? అణచివేతలోనా?

ప్రేమ కరుణ లుప్తమైన
ఆర్ద్ర స్పర్శ లేని చోట
అశాంతి కవకాశ మెంతొ
శాంతికై దిశదిశలో అన్వేషణం

ఏ గమ్యం స్థానాల మధ్యనో
ఏ లక్ష్యం చేరే యత్నంలోనో
ఎడారులు దాటవలసి రావచ్చు
లోయలు తరింప వలసి ఉండొచ్చు

క్లిష్టమైన రాజకీయ విషమ గతులలో
అశాంతి జ్వాలా తంత్రులు మీటేవారూ
శ్రమ ఫలం ఏ కొందరి వశమో? స్వంతంగా
వ్యవహారం నడిపే వ్యూహ రచనలు కోకొల్లలు

మానవ వర్తనలో పేరుకొన్న విపరీత స్థితులన్నీ
అంతరించ దమసంభవమై పీఠం వహించేను, అశాంతి
ఇందులో చిక్కుకున్న శాంతి బయట పడేనా? ఎపుడు?
ఎప్పటికపుడు అశాంతి చక్రంపై తిరిగే మనుజు లెందరో?

సమస్యకు పరిష్కారం కావాలి సమాజంలో శాంతికై
ఇది అనుభవ రమణీయమైంది, దొరకేది కాదు
ఎవరినుండొ అపహరించేది కాదు ఎంతకాలమయినా
శాంతి ఎంత అమూల్యమో! మానవ సంస్కృతి ప్రభలో

# 12. అనుభవ తేజం

విశ్వ బంధువు భాగ్యఫలం ఏ కొందరిదో కాదు అవదు
గొప్ప కట్టడం మొదలుకొనీ సామాన్యుల కుటి వరకు
ప్రతి మంచి పని ప్రభావ మందరిపై అంతో ఇంతో
విశ్వ సూత్రానికి మానవ బంధానికి తోడ్పడేను చిరంగా

బొమ్మలుగ మనిషి నుండి దివిని దేవతల వరకు
అన్నిట కోరబడేది శాంత మయిన మనో జగం
అందరిలో బీజ భూతంగా ఉంది! ఎదగవలసి ఉంది
మనిషే అతీత శక్తి నిలయ మయ్యే స్థితి రావచ్చు

ఐస్‌క్రీంలా కలలు చప్పరిస్తూ కల్పనలో కాదు, జీవితం
వాస్తవ ప్రవాహమయం క్షణ క్షణం నవం నవం ప్రతి వ్యక్తి
నిశిభయ ముద్రల నుండి ముక్తం కావాలనీ
ఉదయం అశాంతి చీకటి కుటి మతి వెలగాలనీ

రోజుకొక మెట్టు ఎక్కుతూ పోయే ఆరోహణలో
మధ్యలో కలిసిన వారు! ఎక్కడికి? ఎవరి కోసమనీ
అడిగేరిది! సామాన్యం దీనికి ఎవరికి వారే సమాధానం
ఒకరి జీవితం మరొకరికి నమూన కాదు, ఆకరం కాదు

బృహదాకృతి "శాంతి" వెనుక నుండి అశాంతి దోబూచులాడేను
ఎంత వారినయినా చిన్న పిల్లల వలె ఆటలాడిస్తుంది నిర్మోహమాటంగా
అశాంతి బోను నుండో పంజరం నుండో "శాంతి" బయటపడేననీ
స్వార్థం వదలిన మానవీయమైన విలువలకు చోటు తోనే!

రాత్రి వేళ ఖాళీగా ఉన్న మనిషి ముఖంలో
ఉదయం వెలుగుల సంపద పరచబడాలనీ
జీవితంలో భవిత! ముందుగ తెలియని "అదృష్టం"
వ్యక్తి నుండి కవిత సమాజానికి పెన్నిధి అనుభవ తేజం!

# 13. దుర్గతిలో

కోరిక లెక్కువ ! శక్తి తక్కువ! వనరులున్నవే అయినా
ఉపయోగంపై దృష్టి లేదు, నిర్వహణం లోను లోపం
సమస్య లెన్నో ! పరిష్కార సోపానా లెన్ని అవసరమో?
ఆధునికానికి భవ్య దృష్టిలో దార్శనిక ప్రసార మవసరం

'అశాంతి' రూపం వెనుక నుండి కొరతలతో నైతికం
ఆధారం లేని వాహనంలోనా? పయనమెంత దూరం?
ఆలోచనలో వివేచనతో శ్రమ చేతనచే సాధ్యం
అందని చంద్ర బింబంలాగ ప్రతి ఎద శాంతిని కోరేను

ఏ రోజున కారోజు ఉదయం తూరుపు వైపు చూస్తే
సరికొత్త బ్రతుకు మొదలయినట్లుగా ఉంటుంది
ఫాలతలం పై చూపు నుండి మాటలో చేతలో సృజన స్పర్శ
మృత్యుంజయ కళతో రాత్రులు! చంద్రుని ఆగమనం!

పరిష్కృతం కాని సమస్యలు నైకమై తీవ్రమై చండమై
వ్యక్తి నుండి సమాజ స్థాయిలో ప్రబలమై, ఆటలై
నిరంతరత అస్తితలకు ప్రమాదకరమయ్యేను
అగ్నులచే చుట్టబడీ బ్రతుకులు, బూది బొమ్మలయ్యేను

భోగం మోదం ఎవరిదొ? భగ్నం దుఃఖం ఎవరిదో?
అడుగు నుండి పైపై వరసల దాకా
భౌతిక దుర్గతిలో మానస వికలతలో
తెచ్చి పెట్టుకున్న కొయ్య బారిన బ్రతుకులు

ఎదిగే మనుషుల మానోజ్ఞం ఏ మూల?
కంటికి కనిపించని దుస్థితిలో ఎక్కడనో
చిత్త శుద్ధిచే సదూహలోనే సాధ్యమేదయినా
సత్ప్రయత్న లక్ష్యం తోనే చరిత్రతో స్థానం

# 14. అకస్మాత్తుగా

కవి పరిచయమేర్పడేది, అసలు
కవిత్వం తోనే, భిన్నతను కలిగి
అచల పర్వతమై నిలవాలని ఎప్పటికీ
తరలే నదియై సాగాలని, ఆర్ద్రంగా

విభవం, విజయం రెక్కలపై యశో రూపంతో
తిరగాలని అందని ఎత్తులో నడవాలని
ఎండిన ముళ్ళ కంపలా దారికి అడ్డంగా
కొందరు! అలజడిలో అశాంతికి కారణమై

స్వార్థంలో కఠినతతో వ్యవహారం మాత్రం
అశాంతికి నిలయమై అగ్నులు విసరేను
శిథిలాలలో తీగెలు తెగి పడి ఉన్న
వాద్య విశేషంలా ధూళి క్రమ్మి శాంతి

దీనిని కాపాడడం! మనిషి మొదటి కర్తవ్యం
ఆ మనిషిని ఆదరించడం ఆ మరో మనిషి బాధ్యత
తన ప్రభుతను చూపాలని, నిలవాలని
అశాంతి తెగించేను నిర్మోహమాటంగా

కవి మనో జగంతో కవిత ప్రత్యేకత పొందేను
"శాంతి" ముఖంలో వెలుతురు నృత్యం చూడాలని
అశాంతిలో అనల తాండవం! బయట పడేను
కలహానికీ సమరానికి ప్రేరణయై "అశాంతి" పదం

ఆర్ద్రత వీడని హృదయంలో శాంతిని వరించేరు
కాల చక్రంపై సామాన్యులు ! అశాంతి రేఖలతో
ఎప్పటికపుడు కల్మశాన్ని తొలగిస్తూ పవనం
వెలుతురుతో కలిసి జన హృదయం బింబిస్తుంది

# 15. వర్తనలో మార్పులు - గ్రీన్ లైట్

ఈ భూమిని పచ్చని సృజన ప్రపంచాన్ని వదలి
కావలసినవి మనసు సంచి నింపుకుంటూ బ్రతికి
గగనాన దివి పేరిట విభవంపై విశ్వాసం పెరుగుతూ
ఎక్కడికో పోవాలని! దేనికోసమో? ఏ నివాసమో?

మనుషులలో ఆరాటం! ఏ శాంతి నిమిత్తం?
ఆక్రమణానికా? ప్రభుత నెరపడానికా?
ఆకలి దప్పులు తీరేనా? సంపద విజయం పొందేరా?
మోజు దేనిపైన ? శాంతి చక్రంపై తిరగాలనా?

మనిషి మాట మరచేరా? దేవతా ప్రియ మతులతో
ఉబలాటం ఉత్సాహం కొత్త దనంపై అవకాశంలో
కళ్ళకు కనిపించని వస్తువు పై ఎక్కడలేని అభిలాష
మూసిన పిడికిలిలో బంగరు నాణెం విలువలతో, దాగీ

దీనికి అంతరంగ మొకటే సాక్షి! ఎవరికయినా
ఊరు నుండి పట్టణానికి! శాంతిని వెదకుతూ
దివిపై ఆలోచన చిట్ట చివర ఆయువు అంచులలో
తృప్తి రేఖ ఒకటే పయనంలో "గ్రీన్ లైట్" లాగా

అశాంతి నిష్క్రమణ మెంత కష్ట తరమో?
శాంతిని పొందడమంత క్లిష్ట తరమై
మనో బలం చేతనే సాధ్యా సాధ్యాలకు వేట
దేహంతో భావనతోనే మనుగడల కవకాశ భాగ్యం!

గ్రీష్మంలో నదిలా శాంతి! విషమతలలకు మధ్య
శిశిరంలో తరువును తలపించేను ఉద్వేజనంలో
ప్రకృతిలో వలెనే ! సమాజ వర్తనలో మార్పులు
మానవ జీవన ప్రయోజనానికి వాస్తవ రూపం!

# 16. రెన్యూలో

శబ్ద ప్రపంచంతో మనసును నిశ్శబ్ద మావహించేను
అక్షరమొ పదగతియొ! నాదమొ ! నాట్యమొ ! నినదించేను
యశ శ్శిఖరంపై మనిషిలో వెలుగు దీపం నిలబడాలని
అశాంతి చక్రం నుండి విముక్తం కావాలని కోరిక

విరిసిన పూవును చూస్తూనో ఎగసిన అలను తలస్తూనో
శాంతిని పొందాలని మనుషులు ! స్తిమితమైన మనస్సుతో
శ్రమ చేతనలోని విలువ తెలసినపుడె బింబానికి పూర్ణత
ఏదేని వరించే ఉద్దేశంతోనే యత్నం కొనసాగేను

ఇది సుందర జగత్తు వాస్తవ రేఖలతో దృశ్యగమనం
వచ్చే సృజనకు తప్పని విలయ భావ బిందువులతో
ఎవరి మతికి తగిన అనుభవ మర్యాదలతో వారు
దుర్లభాలు పొంది వాటి సద్వినియోగమవసరం

మనుషులు చూచే దృష్టి కోణాలలో విభేదాలు
ఇది అనంతం కవిత లెన్ని విధాలో అన్ని ముఖాలుగ
శిశువుకు పాత బాటే ! ఎదుగుదలతో కొత్త బాట
పాత కొత్త కలయికతో ఒకటొకటి నవం నవం

అయ్యే ప్రతి పనిలో సంశయ పద చిహ్నం
ఎడారి నార్ద్ర పరుస్తూ ముందుకు పోవడమే
నది పని, దుష్కృతి నుండి సమాజాన్ని శుభ్రపరచడమే
దగ్ధం చేసే అగ్నిని దూరం చేస్తూనే మనుషులలో ఎప్పటికీ

ఎవరికి గుడ్ బై చెప్పగలవు చేతులు, మనసుతో
మళ్ళీ వచ్చే సంకల్పం! దృఢతర మయినపుడే
నిశ్చయ భావంతో స్థిరతను పొందినపుడు
జరిగిన స్వాగతాన్ని రెన్యూ చేయడమే “వసంతం” ఆగమనం

# 17. తేజో వేదిక

అశాంతి! ఎన్ని రంగులలోనో కలయికలలో
జీవన భేదాలను తీరులను ప్రతిఫలిస్తూ
ధూళి ధూమం కోపం తాపం వైరం వికలం
ఇవి ఏవీ! లేని జీవితం లేదు; ఉండలేదు

శత్రుతలో మనిషి మనసు, రాత్రి వేళ
నిప్పుల పాన్పుపై నిదుర కొదిగి నట్లు
దీని కిదే సాటిగా విచిత్రం సమాజంలో
సరితూగేది లేదు... ఉండదు జీవితంలో

అందుకే అశాంతి కెక్కడలేని ప్రాధాన్యం
ప్రజాస్వామ్య వ్యవస్థలో వ్యగ్రంగా
అనల రాగమందు కోవడం జరిగేను హక్కుగా
వెనుక నుండి జలదం! శామన రూపం రావాలని

గిరి నది పచ్చని చెట్ల మధ్య జీవితం
మనిషిని దాటిన మానస బంధంతో
విస్తృత మయ్యేను, వికాస కళ పొందేను
అనుభవ స్పందనలో రాగ రంజితంగా

వర్ణ సామరస్యం శాంతి ముఖం చూపేనా?
అంతరంగ స్పృహతో ప్రకాశాన్ని పొందేనా?
పీడన రోదన బాధలు వేదన హింస హత్య
కనబడకుండా వినబడకుండా! పోయేనా?

అశాంతి పేరిట శిక్షలు బంధన కారాగారాలెన్నొ!
ఒకటొకటీ శాంతి కోసమనీ! చర్యలు ప్రతి చర్యలు
నాగరక సమాజానికి దారులు చూపే ప్రణాళికలు!
మానుషానికి నైతిక బలమిచ్చే తేజో వేదిక స్వేచ్ఛా కవిత్వం

# 18. నిరంకుశం క్రీడాలోలం

అణువణువున శాంతి పదం
అశాంతి నెదుర్కొనే కళతో
దీని పర్యవసానమే మానవ వికాస విశేషం
అగ్నితో మొదలయిన కథ! జలదంతో సాగేను

ఉన్న విషమ స్థితులలో కనిపించని వినిపించని
శాంతి కయి అన్వేషణ సాగుతూ! నలు వైపులలో
ఆరాటం ఆవేదన! ఆగని వాస్తవ చనలంలో
కుసుమం కిరణం కెరటం మానస ప్రతీకలుగా

అనుభూతి పారవశ్యం ముందు
ఏదీ తల ఎత్తలేదు, నిలువలేదు
అన్నిటిలో శిఖరాయమాణ మయిన "శాంతి"
ఉల్లోల జలధిలో సబ్ మెరీన్‌లా పయనం

కొండలో కనిపించే జడతత్త్వం శాంతం కాదు
నింగిలో తలపించే మౌన ముద్ర శమనం కాదు
మనసులో అలజడి ఒత్తిడి లేని. చేతనయే శాంతం
బ్రతుకులో అకల్మషం హ్లాద కరం జీవన ఘనం శాంతం

సిద్ధాంతం రాద్ధాంతం నాదం వాదం ఎంత అవసరమయినా
ఎప్పటికీ పరమమైన విషయానికి సంప్రేరణ రూపాలే
దుమ్ము చిమ్ముతూ రాళ్ళు విసరుతూ వచ్చేది కవిత కాదు
శాంతిని పిలువ నక్కరలేదు ఇది మానసికం సహజాతం

బయట వీధిలో నిలయం అద్దాలు పగల వచ్చు
అమర్చిన వస్తు చయం చెల్లా చెదురైపోవచ్చు
ఆ దారిన పోయే మనిషి గాయ పడవచ్చు
సంబంధం లేని వాటిపై అలజడి ప్రభావం నిరంకుశం క్రీడాలోలం

# 19. విడంబనం

మహాకాల గమనంతో ముడివడింది
నిరంత భ్రమణంలో "అశాంతి" చక్రం
ఇది వీడే ప్రశ్నలేదు, ఆయువు ఉన్నంత వరకు
కష్టం సౌఖ్యం నష్టం లాభం అంచనాలతో బ్రతుకులు

మధ్య మధ్య ఎచటెచటో ఎవరెవరికో! "శాంతి" పదం ప్రియంగా
ఇది కొందరికే దొరకే అదృష్ట ఫలం! అనర్ఘం
దీక్షా తత్పర మతితో సాధించే వెన్నో! అన్నీ ఘనకార్యాలు
త్యాగంతోను మంచుక్రమ్మిన పూవులాగ శాంత రుచిరంగా

రాత్రి వేళ చీకటిలో దారి చూపే
వెలుతురు స్తంభాల్లో శాంత భావ సూచనలు
వరసగ నిర్భయతకు సూక్తులు! ఉత్సాహ పరచేవి
కాలం మానవ వశమయ్యే నేర్పుతో మోదమై

పుట్టుకతో శాంతివనం ఎద ఎదలో
బీజ భూతమై ఎదిగే కొద్దీ తరువు పెరుగుతూ
బ్రతుకులోన ప్రకృతికి ప్రతీకలయి నిలిచేను
అశాంతి నుండి శాంతికి పరిమళ పవనం

అశాంతి ఏర్పడేది మలుపులతో వక్ర రేఖలపైనే
లౌకిక వ్యూహాలలో ఎంత తప్పనివయినా, నైతిక మవసరం
శాంతికి మార్గం ఋజు రేఖలపైనే హృదయ వశమయ్యేను
మట్టిపై జాగ్రతల తోనే ఆకర్షణ నుండి బయటికి శుభ్రంగా

మాటకు చేతకు పొంతన లేని దయి అశాంతి
సహనం కోల్పోయిన మనిషి పని! నకారాత్మకం
మనసును ఏలుతుంది వికృతమయిన విడంబనం
జలధిలో ఉప్పు నీరు జన శ్రేయోదాహం తీర్చేనా?

# 20. అశాంతి ముద్రలతో

ఇది అశాంతి! భయాలోలమైన విరూపంతో
దారి తప్పినా తమకు సరిగనె తోచేను
బాహ్యాంతర వర్తనతో ముడివడింది పూర్తిగ
తెలిసీ తెలియని విషయంలోనూ నైపుణి కారణం

మనస్తత్వ విధంతో దీప్త మయిన ధైర్యంతో
ఇదే జీవన పథంలాగా లాభాన్విత దృష్టితో
స్వార్థంలో విపరీతాలు సృజింప బడవచ్చు
జ్వాలా రేఖలతో ఉద్యమాలు! చూపవచ్చు

అరాజకంలో మనసున వెలిగే అగ్నుల్ని
ఆర్పేదెవరు? ఇది తెలిసే దెవరికి?
స్వాంతంలో అంతరంగ రూపం తెలిసేనా?
ఇది శాంతం! కమల దళాలతో సంపన్నమయ్యేను

మనసులో ఒక చోటున రాశీభూతమైన నిశా శిఖరాలు
కూలేనా? చెదరేనా? కరగేనా? పోయేనా?
"అశాంతి" బోనులో చిక్కిన వారు లేకపోలేదు
అలజడి వరదలలో కొట్టుక పోయే వారు ఉన్నారు

బయట పడడం సామాన్య విషయం కాదు
శాంతి లేని బ్రతుకులు అశాంతి ముద్రలతో
పక్షికి ఉన్న గూడు మనిషికి లేకపోవడం అభాగ్యం
ఎవరి కెవరు సాటి కాదు, స్వేచ్ఛా చలనంలో స్వతంత్రం

ఛందః శిల్ప పరాకాష్ఠ పద్యం తెలుగు కవిత్వంలో
స్వేచ్ఛా కవిత్వ వేదికపై విలసనమొక మహద్భాగ్యం
ఇది సహృదయలోకంతో సంస్కృతీ మనోజ్ఞం
సౌమనసం సౌభాగ్యం కలిసిన జన నిజ సంకేతం

# 21. ప్రియ రూపం

పౌర హక్కుల రక్షణలో రాజ్యం ప్రమేయం బలం బాధ్యతలతో
సంపద సంస్కృతితో ప్రమాణ రేఖలవసరం శాంతికి
సుస్థితికి దార్శనిక విభవం విజయం! తప్పనివీ
ఆదర్శంలో శక్తికి తన ప్రతిబింబం! స్ఫుటమై

అశాంతికి స్థాన చలనం అనివార్య మయ్యేను
వికాస రూపానికి శాంత పదం లభించేను
పురోగమనంలో భూమిపై ఎంత దూరమయినా
ఇచట లేంది అచట లభించేనని తరలేరు

ఆకాశంలో యానం, నియతమయిన రేఖలపై
మానవ శక్తిని విస్తృత పరచేను జలధిలోను అపూర్వమై
ఎవరి వ్యవహార చతురత వారిది ! స్వంతం
శాంతిపైన గౌరవ మర్యాదలతో అనవరతం

నిజం నిప్పు లాంటిదనీ! ఎందరో?
బూది అయ్యే వరకూ వేచి చూచేరా?
ఎవరి వ్యవహార రూపం వారిది, స్వంతంగా
“శాంతి” పైన మానుష స్పృహతో అనవరతం

అశాంతి శిథిలాల నుండి పచ్చ మొక్క మొలుస్తుంది
మంచుగడ్డ నుండి నీటి పాయ కిరణంతో సరిస్తుంది
దేని గుణం దానిదే! అన్నీ సృజన చేతనతో
ప్రతి వస్తువు! చివరలో శాంతినాశ్రయించేవే

ఆర్కెస్ట్రా ధ్వని సారం నాదమయం సంగీతం
మానసమై శాంతి కళకు పట్టం కట్టేనా?
తెలియని హృదయానికి కోలాహల మయ్యేనా?
తృప్తిరేఖ దాటుతూ ప్రియ రూపం పొందేనా?

# 22. కనుల ముందు

అణువో! కణమొ! లవమొ! బిందువో! ఘనమొ!
మహనీయమొ! వరణీయమొ! దేశమొ విశ్వమొ
కలవరమొ! కలహమో! విపరీతమొ విలయమొ ! నిర్మాణమొ
ఎన్నిటికో అమరినవూ అశాంతి చక్రంలో జీవితాలు

అనయమొ విపరీతమొ అశాంతి శకలాలు రాసులుగా
వ్యర్థ మతులు సంస్పర్థలు ఒకటొకటి వేరువేరుగ
అశాంతిలో అన్నిటికీ వీలుగ జీవన శకలాలు!
సమాజ శక్తికి బదులుగ అస్తిత కోల్పోవచ్చు

మనుషులిపుడు మానవ సూత్ర పంక్తి వీడి మరచి
అతీత బంధంతో సమయాలను గడపేరు
భావం పలు రంగుల తీరుల అలంకార ప్రియంగా
కోర్కెల దండలు బహు సమర్పణంగా సమర్చనంగా

మనిషి వ్యక్తి మనీషి మనస్వి మానవతల చైతన్యాకృతి
వివిధ స్థాయి భేదాలతో మానుష ధర్మ ప్రపంచం, ఈ వైపున
స్వేచ్ఛా కవితకు దర్శన జీవన సంపద లోహ మేళన నవం
చంద్రయాన్‌తో సూర్యయాన్ పరిశోధనతో ఆయోజనం ఆ వైపున

కిరీటం బరువు ఎక్కువని తెలుసు తెలియనిదెవరికి?
ఆసనం బాధ్యత అధికమని తెలుసు తెలియని దెవరికి?
అన్నీ తెలిసినా ఏదీ తెలియని తనంగా నిర్వహణ విధం
సమరానికి సమయమున్న విధంగా, శాంతికి ఉండేనా?

శాంతని గురించి చర్చకు సమయాలూ సందర్భాలు ఎన్నో?
అశాంతిని గురించి ఊహ చేసే తీరిక ఉన్న దెవరికి?
నిజం ముడిని విప్పే ఆలోచన ఎందరిలో?
కళ్ళ ముందెవ్వరో పరుగెత్తినట్లు ఉంటుంది

# 23. అవకాశంతో

యాన సాధనాలెన్నో జీవితంలో
అన్ని వేరు వేరు అనుభవ జగతులు
లోటును తగ్గించే గుణ వివేచనంతో
సమగ్రత కవకాశం లభించేను ప్రజలకు

క్రమ శిక్షణలో తీర్చబడిన శాంతి
మేలును కూర్చేను నాగరక సంఘంలో
ఎంత అనుకూలమయిన ఎంత ప్రతికూల మయిన
సమస్యలకు భయ పడిపోవడం జరగనిది సహనంలో

అనుభవంలోకి రానివి కల్పనలకు వీలుగా
ప్రకృతి నుండి నేర్చుకునేదెంతో! రుతువు రుతువులో
మనిషి మనిషిని పరిచయంతో దాటి పోవాలనీ
ప్రశాంత చిత్తంతో చేయ కలిగిన వెన్నో!

అశాంతి చక్రమొక నిరంత జీవన భ్రమణం చిహ్నం
జీవన రూపమెవరి నిర్వచనంకి వారికి సంకేతం

మొదటిసారి ప్రాంప్టింగ్ లేని పాత్రలతో సమాజ వేదిక
రంగస్థల మయ్యేనా? ఫలితంలో నిజ జీవన నైజం తెలిసేనా?
రాజ్య నిర్వహణకి సంరంభానికి దూరంగా అశాంతి
అనుభవ గమనంలోనే అశాంతి నుండి శాంతి చరిత్రలో!

శాంతమయిన హృదయ పీఠం నుండి
రాజకీయ మయిన మానవ రూపం
శ్రమ జీవన ప్రజాస్వామ్య మొకటే రాజ్యాంగం సంసక్తమై
మనిషి గుండెను హత్తుకొనే ఔదార్యంతో జనాలోల చేతనయై

# 24. అశాంతి భ్రమణంలో

అశాంతి చక్రంపై పరిచయమున్న వారు లేని వారు
లోలోన ఆసక్తి మారేను అనురక్తిగా స్నేహంతో
ఒక మనసుకు మరో మనసు బలమందించేను
సూత్రం వలె మానుష ధర్మం ఉన్న వారి నందరినీ కలిపేను

వ్యక్తి వికాసం సుస్థితిచే విస్తృత మయ్యేను
ప్రతి కదలికలో చేతన జీవన సార్థకతను తలపించేను
విప్పారిన ముఖంలో తెరచిన పుస్తకాన్ని చూడాలనీ
కావలసిన పేజి కయి చూపులు కదలేను

బిందువు కదలికతో ఏర్పడే రేఖ ఒక చిత్ర రూపం పొందాలనీ
ఎవరి గమ్యం వారిదే అయినా; ముందుగ గమ్యం చేరాలనీ
చివరకు మిగిలేది తన నీడయే మౌనంగా
ముందు పడిన స్మృతి ముద్రలు వచ్చే వారికి సూచనలయ్యేను

ప్రవచనాలో ప్రబోధాలో అపుడపుడు వినేది
ఎవరి కయినా బ్రతుకులో అపుడపుడు పనికొచ్చేవి

ఎచటి నుండి ఎచటికొ పోయే పవనం
ఎందరి ప్రాణాల రక్షణలో పోషణలో నిమగ్నమై
చేసే పని కల్మష రహితంగా పొడ చూపాలనీ
ఆలోచన పుస్తకం నుండి అంతర్విషయానికి కదలించేను

చినుకు చినుకు కలిసి జలమై
అవనిలో అణుస్పందనంతో సస్యమయి
ప్రకృతిని బ్రతుకును సంపన్నం చేసేను
వ్యవహార జగత్తులో లౌకికం ఒక అవసరం ప్రవాహమై
ఎటు నుండి ఎటు పోయినా! గాలి స్పృశిస్తుంది
ప్రాణులకు ఆయువు నిలుపుతూ చల్లని ఆశీర్వాదంతో

# 25. ఆయువు అంకితమై

ఇది స్వేచ్ఛా కవితా మనో వేది నుండి
సాయం సంధ్యా కమనీయమని అక్షర క్షణాలతో
భావ జగం! అశాంతి కుటి నుండి శాంతి నిలయంకై
గవేషణం వివేచనం రెక్కలు సాచి విహరణం!

జన విశాల పృథ్వికి ఆయువు అంకితమై
నవ వికాస రూపానికి నిజ జీవన తేజమై

ఊరు బయట అడవుల మొగదలలో
చిన్ని చిన్న గుడిసెలపై కప్పు నుండి
సందు చేసుకొనీ నీలి పొగలు దట్టంగా
వీలు చేసుకొనీ ఎరుపు సెగలు సన్నంగా

శాంతికి క్షతి కలిగించే అమాయకాలు సంకుచితాలు
అల్పమైన స్వల్పమైన భేద భావ బంధురాలు, తెలియనివీ
నిప్పు రవ్వల తాండవాలు ! అచటచట గుప్తంగా
మానవతను మంటకలుపుతూ బయటకు బాహాటంగా

ఈ ప్రాంతం ఆ ప్రాంతం అని లేదు భేదం
సంఘంలో దుష్టమయిన పాత్రల ప్రాధాన్యమెక్కువయి
దీనిపై ఇది! ఇక చివరి మాట అవాలనీ
శిశిర పదం తలపుకు రాకూడదనీ

గ్రీష్మం ఎదురుగ వచ్చి నిలవరాదనీ
వర్షం బాష్ప లవం తలపించరాదనీ
ఇది చిట్ట చివరి వాక్యం కావాలనీ
అశాంతికి "నో వేకన్సి" ఎదురు పడాలనీ

అక్షర ముఖాలు చాటు చేసుకొనీ
అర్థవంతమయిన దృశ్యం విసరబడాలనీ

# 26. ఒక సమాజ చరిత్రయై

మచ్చేలేని పూర్ణచంద్ర బింబంలా శాంతి
అపుడపుడూ కప్పబడీ మబ్బులచే
మనసును హ్లాదంగా ఉంచడమే దీని పని
బరువులు తగ్గించే వెన్నెలతో కళాత్మకం

జనన క్షణం నుండి బ్రతుకు చివరి దాకా
తెలిసో తెలియకనో అలవోకగనో
బ్రతుకులోన మధ్య మధ్య "శాంతి" పదం
అవసరంలో ప్రముఖతను కనబడ జేసేను

ఇరువైపుల ప్రేమ కరుణ లేనిది
శాంతానికి ఉదార చరిత లేదు
ఎడారి తునకల వలెనో చీకటి ముక్కల వలెనో
బ్రతుకులు, తీర్చిన బొమ్మల కొలువుల వలెనే

శ్రమ జీవన వివిధలతో ప్రవాహ రూపాలు
అంతఃకరణ ప్రకాశంతోనే కనబడేది, మనసుకు

అది ఒక విషయమో సమస్యయో అశాంతి చక్రంపై
మనిషి తిరుగుతూ మేల్కొని ఉన్నంత వరకు వాస్తవ తలంపై
ఖేదం మోదం సమరం విజయం! తృప్తిలో శాంతితో
మానుష ధర్మానికి కట్టుబడిన తేజో రూపం మానవం

ప్రతి రుతువు ప్రభావానికి లోనయిన మనిషి
ప్రతి మనిషి గుణాకృతినీ ఇముడ్చుకునేను
ఇది! విచిత్ర మేళనం బ్రతుకంతా ఒకటై
అందరికీ అన్నిటికీ స్వేచ్ఛా కవిత్వమొక శాంతి పదం
అగ్ని కన్న తేజం పవిత్ర హృదయంతో
మనిషిలోని చేతన రూపం ఒక సమాజ చరిత్రయై

స్వేచ్ఛా కవిత్వం - IX - 135

# మేనిఫెస్టో

మాదిరాజు రంగారావు



2024

రసధుని

సాహితీ పరిషత్తు

శాంతినగర్, హైదరాబాద్-28.

# IX - 135 SWECCHAA KAVITHVAM

(Free Verse)

## MENIFESTO

## మేనిఫెస్టొ

by

Prof. Maadiraju Ranga Rao

© Dr. M. Santhosh Kumar

Y.P. 2024

*Presented*

*to*

*my daughter*

*Dr. Charitha, M*

*U.S.A.*

*on her*

*Birth Day*

*with Blessings*

*&*

*Good wishes*

# "మేనిఫెస్టో"
# పీఠిక

ఇది "మేనిఫెస్టో" కృతి స్వేచ్ఛా కవిత్వం యొక్క అవసరం ప్రయోజనం రూపంతో పాటు నిర్వహణం గురించి ప్రత్యేకతను తెలుపుతుంది. దేశంలోనే కాక సమస్త ప్రపంచంలో సిద్ధాంతాలకు వాదాలకు సంబంధించిన మానవీయ రాజకీయార్థిక సామాజిక మనస్తత్వ స్థాయిల్లో, ఆలోచన అనుభవం పర్యవసానంతో వర్తమానం నుండి భవిష్యత్తుకు పయనంలో ఎదుర్కొనే అనేక విషయాలు ప్రసక్తమయినాయి. జీవిత దర్శనం, సమాజ చింతనం వ్యక్తి వికసనం కలిగింది.

ఇది ప్రధానంగా ప్రజాస్వామ్య సామ్యవాద దార్శనిక పథాన్ని వరించింది. సమస్త జన భావనలో విశ్వ హితాన్ని కోరేదీ. ఇది వచన కవిత క్రిందికి రాదు. పద్యం, గేయం వచనం నుండి వివిధ ప్రక్రియలతో కూడిన శిల్ప దృష్టితోనే కాక పరంపరాగతమైన విషయ మర్యాదలతో సంపన్నమయింది. రాజకీయమైన సామాజికమైన విషమతలకు అభిప్రాయ భేదాలలో అలజడికీ సంక్షోభానికీ దారి తీయకుండా సహనం శాంతం ప్రేమ సహృద్భావంతో సాగింది. సృజనలో క్లుప్తత గాఢత నిపుణత స్పందన చేతనతో సంశ్లిష్టంగా కళాత్మకమైన దృష్టితో, శిల్పంతో నిర్వహణంలో అన్నిటినీ విలీనం చేసుకునేది. బృహదాకృతిని పొందింది. అందరికీ ప్రకాశవంతమైన సుస్థితిని సంకల్పించేది, సమన్యాయం సమభావన సమదృష్టి కలిగి మానవీయమైన విరాట్ రూపాన్ని ఆవిష్కరిస్తూంది. మేధతో పాటు హృదయ స్పందనకు అవకాశమిస్తుంది. వస్తువు ప్రధానంగా మానుషీయమైంది. ఇహ భావనామయమయింది.

ఈ కారణంగా బరువు బాధ్యత ఎక్కువ కావడం సహజం. ఏమయినా ఇదొక ప్రత్యేకమైన స్థితిలో విశిష్టమైనది. ప్రగతి శీలమైన వికాస భావజాలంతో సంపన్నమయింది. స్వేచ్ఛగా సాహిత్య లోకాన్ని అలరిస్తుందనే విశ్వాసం సహృదయ సమర్పకమైంది. స్వతంత్రమైన ఆలోచనాగతమైంది. అనుభవ సాంద్రమైంది, కళాత్మకమైంది.

ఇది పాఠకులకు శ్రోతలకు మార్గదర్శకమైంది. ప్రణాళికా బద్ధమైంది. సృజనలో భావ రూపాలు, ప్రతీకలు **(Images Symbols, Stream of Consiciousness)** చైతన్య స్రవంతి, ఆలంకారికతలతో సంపన్నమయింది. ఈ విధంగా విశిష్టతను కలిగింది.

**– మాదిరాజు రంగారావు**

# 1. మేనిఫెస్టో

1. బహు శాఖలతో సృజన తరువు
పలు పాయలతో జీవన ఝరి
జన హిత కర తేజో రూపం
స్వేచ్ఛా కవిత్వం ! సర్వ స్వతంత్రం

2. స్వేచ్ఛా కవిత్వ మెదురుగ పరిమళ మంతటా
కాల మహా పద్మ విభం ! మనో జగంతో
శబ్ద భావ సమాహితం ! కళాత్మకం
వ్యక్తిలో సమాజ చేతన గుణ నవ పథం

3. కవితా పరిణామ దశలలో స్వేచ్ఛా రూపం నవ్యం
మార్పులు కోరే ఆధునికానికి వలసిని ఉత్తేజం
సామాజిక రాజకీయ తాత్విక వైజ్ఞానిక మానస
సంపుటి స్పృహతో జీవన ప్రతిఫలం తప్పని విషయం

4. ప్రతిభ కలిగి శిల్ప దృష్టి ఉన్న పద్య రచన
స్వేచ్ఛా వేదికపైస్థానం పదిలం హ్లాదకరం
క్రియా శక్తికి సత్ప్రయోజనం అనుభవంలో
సృజన ప్రపంచంలో ఆరని వెలుతురు స్తంభం

5. బ్రతుకు లోన ఎన్ని దిశా విభాగాలో కోణాలలో
అన్నిటి ప్రతి బింబాలుగ స్వేచ్ఛా కవిత్వ కళలో
జీవికతో ప్రకృతిని కలుపుకొని ముందుకు సాగేను
ప్రజాస్వామ్యం ఏ శిష్టుల స్వయంభావ జగంకాదు

6. అంతరంగ సాక్షిగా మనో గుణం తీరులలో
నియత రేఖలు ! ఎవరికివారు ఏర్పరచు కునేరు
శబ్దాకృతి ! తత్క్షణాన ప్రవాహ మయమయ్యేను
స్పందనలో భావలహరి! ధ్వనితో శోభిల్లేను

7. మనిషి చూపు పడేది ముందుగ మనుషుల పైనే
చండమయిన తీవ్రమయిన భావ లోక మయినా
విపులమైన విలువలున్న వాద మార్గమయినా
స్వేచ్ఛా కవిత్వ నిలయం ! స్వాగత మొసగుతుంది

8. లోనుండి పైకి చిమ్మే సదహంకారం
బలంచే రాశియై పర్వతమై నిలిచేను
శక్తిచే ఆర్ద్రమై ప్రవాహమై సాగేను
దేశం ఏదయినా కవిత పలకని సంఘం లేదు

9. సత్సంకల్పం స్వేచ్ఛా కవితకు మూల బలం
ప్రకటనలో  ప్రకాశ రేఖలతో భావ జగం
వస్తువు విశ్వమయం విషయం జీవన గమనం
ప్రజాస్వామ్య దార్శనికంచే సమాజం సంపుల్లమయ్యేను

10. ఊరు నుండి దేశం దాటి ప్రపంచ దృశ్యం లోకి
అందరికీ చెందినదీ కుటిలతకు లొంగనిదీ
ఫోకస్‌లో మానుష జీవన వర్తన సంధాయకం
స్వేచ్ఛా కవిత్వమిది! అక్షరయానంలో అనుభవ హృదయంతో

11. ఉన్న చోటు నుండి జలధి అలలతో పాటుగా
మరో చోటికి కవితలో అక్షర పద విన్యాసంలో
తరలి అమరడం సుందర వాస్తవ గుణ ప్రతిఫలనం
స్వేచ్ఛా తత్వంతో కవి స్వతంత్ర భావనతో విశిష్టం

12. ఈ ప్రక్రియ తనలో ఎన్నిటి నయినా మార్పుల్ని
ఇముడ్చుకొనే విపులమైన సహభావ కరం
విశాలమయిన ధరణి ఉన్నత గగనంతో దిశా వలయం
ఆధునిక ప్రతీకలుగా సార్థక మయ్యేను, స్వేచ్ఛలో

13. జలదం చూడని మనుషులు దివ్యాంధులు
మెరుపులు తెలియని మనస్కులు నిష్క్రియులు
పిడుగులు వినబడని ఎదలు మౌన శిలలు
ఆధునికం కాని కవిత! స్వేచ్ఛా రహితం ! డిటో

14. గ్రీష్మంలో హిమ బిందువు వర్షంలో వెచ్చదనం
శిశిరంలో నిప్పుకణం వసంతంలో సృజన భవం
ఇష్టమైన దాని కయి గవేషణం దిశ దిశలో
స్వేచ్ఛా గతమై ఎన్న బడిన కవితలో అమూల్యం

**15.** కొత్త మాట వెడలుతుంది అనుభవ మతిలో
కొత్త బాట దొరకుతుంది అనితర గతిలో
కొత్త పాట స్వనిస్తుంది పవన తరంగం
కొత్త అడుగు కనబడేను ధరణి తలంపై

**16.** తలుపులు తెరచిన ఆధునికతతో స్వేచ్ఛా రూపం
కఠిన వాస్తవాలతో గడచేను వ్యక్తి జీవితం
భౌతిక మానస స్థానాల మధ్య అఖాతాలెన్నో
పలు అంతస్తుల భవనంపై కోరికతో ఆశాపరులు

**17.** మానవ వికాస ప్రకాశ తేజో రూపాలతో
సామాజిక ఆర్థిక మానస తాత్త్విక సంపదలు
హక్కుల రక్షణ బాధ్యత తన విధి నిర్వహణలు
స్వేచ్ఛా కవితకు అస్తిత కూర్చే సంప్రేరణలు

**18.** పూవుపై ఎంత కోరికో! ముల్లుతో అంత జాగ్రత
రెండూ స్వేచ్ఛా జగత్తులో ప్రకృతి సంభవాలు
మనుషులయితేనో వివేక మనితర విషయం
మానస వర్తనలో జ్ఞాపక ముండేది మరవనిది

**19.** నవ్వే పూవు వెనకనే నిర్భయంగా నిశ్చలంగా కంటకం
అనుకోక పోయినా మనిషి చూపు పడేను
కవిలో విమర్శకుని వలె రిజర్వులో యథాతథం
కొమ్మ నుండి నేలపై ఎప్పటికీ తన మిత్రంలా

**20.** ఏ కవి నుండైనా కవిత అవసరం అందరికీ ఎప్పటికీ
వికాసమొ ప్రగతియొ ప్రేమయో శ్రేయమో మరొకటో
పరంపర లోనిదో నవ్యమొ! అతిశయమో! తెలియనిదో!
సిద్ధంగా ఉంటుంది! సమాజం, స్వేచ్ఛా కవిత్వ కళతో కవులు

**21.** స్పందనలో స్థూల సూక్ష్మ నిశిత తీవ్ర భేదాలెన్నొ
అన్ని విధాలుగా కవితలు ! మనస్తత్వ బింబాలు!
పద యోజన చలనంలో భావమయం ఆకర్షణతో
కాల ప్రవాహంలో తేలుతూ తీరం చేరాలనీ, గమ్యంలో

**22.** సంస్కృతులన్ని చారిత్రకాలు సమాజ విషయ నిధులు
దేని రూపం గుణ వర్తనం దానిదే! జీవన గతిలో
సుగతి నుండి ప్రగతి! లక్ష్యం ఆధునికం! జన ప్రియం
ఏ రోజున కారోజు దార్శనికంలో సరి కొత్త అనుభవం

**23.** అభిరుచి అభిలాషలు ! శ్రద్ధా హృదయం కవిత కవసరం
అలంక్రియకు కాదు, సహజావయవ సుశోభితమై
నిశ్శబ్దం కన్నా శబ్దం కోరేరు! అర్థ భేద బలంతో
కేవల వచనంలో కవిత! శుష్క పత్రంపై చినుకులవలె

**24.** ఒంటరిగా పయనం జలధి అలలపై పడవపై
తీరం చేరే దయితేనే జీవిత సాఫల్యం
ఎవరి బ్రతుకు వారికి గుణ పాఠం
మరొకరిది సరిపడని వేషం, విచిత్రం

**25.** ఎండి పోయి "ఎప్పుడు రాలి పడి పోయేనో" అని
ఇపుడు దాని వేళ్ళు నరకి తృప్తిని పొందేరా?
తన వెంట నున్న సంచి నింపుకొని మరొకటి సిద్ధంగా
ప్రయత్న సఫలతలో అసలు రంగు బయట పడేను

**26.** ఆయుధ లక్ష్యం అహంకార విస్ఫోటం మరణం విజయం
కవిత్వ గమ్యం మనో భవన నిర్మాణం, చేతనతో హ్లాదం
బహుముఖ పార్శ్వాలు వ్యక్తి మనుగడలో ప్రధానమై
నిశ్శబ్దం ఉండి ఉండి, మరణ ధ్వని అను రణించేను

**27.** ఊరు కానీ నగర మైనా హృదయమున్న మనిషికై
వెదక నక్కరలేదు, స్వచ్ఛమైన మానస ముకురంలో
తనతో పాటుగ పలు రంగుల రేఖలతో దీటుగా
ప్రక్కన మానవ గుణ భూషితమై చివరన స్వప్నమై

**28.** కవిత ఎవరి చేతులలోనో? కాలం చేతిలో భద్రంగా
ఎవరి చేతి కందనిదీ స్వేచ్ఛగ దర్శన మిస్తుంది కవితలో
కాలానికి స్తంభనం లేదు, మహా ప్రవాహ గతిలోనే
ఈత రాకపోయినా ఏ సహాయమొ పొందేరు, దాటేరు

**29.** బయట నడుస్తూ గగనం వైపు చూస్తే పైపైన
కలుస్తూ వీడుతూ సాగే మబ్బులు! అసంఖ్యాకంగా
గళం దాటని నేటి బ్రతుకుల రహస్యం సూటిగా
ఒకటొకటి కవితలో ఆప్తంగా ధ్వనించేను ప్రియంగా

**30.** మబ్బుల వలె అలలవలె గాలుల వలె ఊహలు
ఊయెలపై ఊగినట్లు దిశ నుండి మరో దిశకు
వీటి వెనుక నుండి పిడుగులు కల్లోలం భీబత్సం ముద్రలు
కవితలో ప్రభావ శక్తి నవ సృజనగ మార్చేను స్వేచ్ఛలో

**31.** శ్రమ బిందువు బిందువులో అనల చిత్ర మేర్పడీ
ఒకటొకటి కలిసి ప్రదర్శన శాలగ మారేను
ఎవరి కోసమంటే ! వచ్చే తరాలకు తెలియాలనీ
జీవిక కయి ఆరాటం హక్కులకై పోరాటం నిరంతరం

**32.** తమ జీవన ధునుల తీరాలలో జన సంస్కృతి నిలయాలు
నిఖిల మానవ సంపదలకు ప్రతినిధులయి నిలబడేను
వర్తమాన ప్రవాహ రూపమీ స్వేచ్ఛా నవం నవ కవిత్వం
వ్యక్తుల అస్తితలను సంఘం సమ గతులను కాపాడేను

**33.** పగటి కలలు కనే అవకాశమెక్కడుంది
గాఢ నిద్రలో ఎప్పటిదొ! అలసట బాకీగా
ఇపుడు చెల్లు చేసుకునేను తనకు తెలియకనే
ఈ ప్రక్రియ ఉత్సాహం ఉత్తేజం నింపే సాధనం

**34.** మనుషులతోనే కాదు అన్నిటితోనూ మాటలాడుతుంది
కవి హృదయం అవని తరువు కొండ నది గగనం ఎదురుగా
పగలు రాత్రి చీకటి వెన్నెల భేదం లేకుండా అక్షర గతమై
కవిత విశ్వమయం కాలానికి సమాంతర పాత్రలలో

**35.** క్షణాలు సుందర శిలాకృతులతో నిలువ కూడదు దారిలో
నిప్పు రవ్వలయి ఎగర కూడదు ముఖంపైకి గాలిలో
జల బిందువులయి తరల వచ్చు కలిసి ఏరులుగా
అందంతో పాటుగా ఉపయోగం, అనితరంగా ఎపుడూ

36. నిశ్శబ్దం సాధించే దాని కన్న మౌనంగా ఎంతో
శబ్దంలో పొందేదెంతో నిజ జీవన గతిలో
బరువయినది విలువయినిది ముందుగ తెలియనిదీ
అతిథి వలె వర్తమానం ఆదరణీయ మవుతుంది

37. సౌభాగ్యం సౌహృదయం చెరొక వైపు నుండి
ప్రతి పనిలో పోటీలో మనస్తత్వ ప్రభావంతో
విజయం ఉన్నతి భావనల రెక్కలు లేని లోటు తీర్చేనా?
మనసును  తృప్తి రేఖలపైన స్తిమితంగా నడిపేనా?

38. క్రూరమైన హింసలో రాలిన కన్నీటి చుక్క
అనల కణం కావచ్చు దహన కాండ చూపవచ్చు
గుప్తమైన అగ్ని బీజం తరువై నీడ నీయవచ్చు
వెలుతురు గురించి ఆలోచన! చీకటిపై వివేచన అవసరం

39. రాత్రి చీకటిలో మేఘం నుండి మెరపు మెరసి
ఎక్కడ్డ ఏ వస్తువు ఉన్నదో తెలిసి పోతుంది ఆ క్షణంలో
ఏకాకృతి నుండి వేరు చేసి వివిధాలకు వెళ్ళిపోతుంది
మదిలో విశ్లేషణ మొదలవుతుంది మనిషికి ఉపయోగం

40. ఉదయంపై విశ్వాసంతో నిశ్చింతగ నిశ గడచేను
మనుషులు సంశయ భారంతో రంగంలోకి దిగేరు
నిర్దిష్టమైన ప్రణాళికతో కొనసాగేందుకు నాటకం కాదు
అనుక్షణం మార్పులతో తెలియని జీవితం, స్వేచ్ఛా కవిత్వం

41. అనుభూతిని సూక్ష్మస్థాయిలో పొందేను మానసం
అనుభవాన్ని స్థూల స్థాయిలో పొందేను భౌతికం
అతీతాన్ని అందుకునే యత్నం స్పృహ మాత్రంగా
పూర్ణమైన జీవితాన్ని  బింబిస్తుంది అక్షర ప్రపంచం

42. ప్రకృతిలో దృశ్యాలు కవితకు నేపథ్యమై
సమగ్రతకు సహకరించడం  అవసరం
సృజనలో కళాత్మకతతో పాటుగ
ఆధునిక స్పృహా లోల మయ్యేను స్వేచ్ఛలో

**43.** ప్రకృతిలో మార్పులు కవితలో ప్రతీకలయి
పెరిగిన జీవన స్థాయిని సూచించేను
భావ రూప జగత్తులో అమరిన వస్తువులు
ప్రమాణాలను మరింత విశాలతర మొనరించేను

**44.** ఒంటి పైన గాయాల గుర్తులొకటొకటీ
సమరంలో హింసచే కరుణను కదలిస్తుంది
సామాన్యులు బాధాగ్రస్తులు కావడం
చరిత్ర నుండి పాఠం నేర్చుకొనని ప్రభావమే

**45.** ఒక సమస్య నుండి మరో సమస్యకు చేరడం
ఒక చెట్టు నీడ నుండి మరో నీడను పొందడం
ప్రతి ఒకరి జీవితం వారి వారి ఇష్టాలపైనే
జరిగే నిర్మాణం వ్యక్తి నుండి సమాజ విభవానికి

**46.** విజయం ఓటమి ప్రతి జీవన గమనంలో
పూర్ణమయ్యే క్షీణమయ్యే చంద్రకళల వలెనే
వినేవారు దొరకితే ఓపికతో స్వగతానికి
ఉత్సాహం చూపేవారెందరో, పబ్బం గడచేననీ

**47.** నాగలి ఆయుధం కాదు, అయ్యే అవకాశం లేదు, కాలేదు
దీని ప్రయోజనం మీరీ విస్తృతం, అనివార్యం పోషకం
భాగ్యవశం మౌలికం పాత్ర కీలకం ప్రణాళికలో
అయితే మేఘం? రెండిటి సంబంధం సృజన కళామయం

**48.** దేని స్థానంలో అది పదిలంగా ఉంటేనే సుభద్రం
జన జీవన సుస్థితికి సమన్వయ సుఖ వాతావరణం
శరీర మొక వాద్య విశేషమయితే
ఎవరి కిష్టమయినది వారికి బహు ప్రియం

**49.** రాత్రివేళ ఆరకుండ చీకటిలో వెలిగే దీపం
నేరాల్నీ దోషాల్నీ నిశ్శబ్దంగా దూరంగా ఉంచేను
అవకాశం దొరకిన నీడలు ! మాటలాడతాయి
మనుషులు మాత్రం, లోన అగ్ని శిఖలు పైకి మంచు బొమ్మలు

**50.** శిథిలాలపైన చింతన సహజం! శాంతంలో
తిరిగే మనసులలో నిర్మాణాలపైన కోరిక
కొడవలి బాణం రైఫిల్ బాంబులు డ్రోణులు
ప్రయోగాలతో చరిత్ర పరిణామం అస్తిత పెరిగేను

**51.** ఆ మరునాటికి వాడే పూలను సంచీలో
వేసుకొనీ నింపి మరో సంచీతో సిద్ధంగా
చైతన్య పార్శ్వాలలో విప్లవ ముఖ మొకటీ
వర్తమానంలో తిరిగే వాస్తవ చక్రంపై సమాజం

**52.** ఆశలు గొప్పవి మంచివి అయినపుడు దేనికయిన సిద్ధంగా
త్యాగంతో పాటుగ ఆయుధ బలాన్ని వహించేను మనిషి
చరిత్రలో జరిగిందెట్లా మరవగల రెవరయినా
స్వేచ్ఛలో వివిధతలతో భిన్న రుచుల సమాజంలో

**53.** చీకటి నుండి ముక్తమవడమే కావలసింది
వెలుతురు ముఖం దాని అంతట బయట పడేను
ఆలోచన వెనుకనె అనల జ్వాల కదలవచ్చు
సత్క్రియా వేదికపై మబ్బులు దీవించవచ్చు

**54.** ఆశాపూర్ణమైన మనోరూపం ఆశయాన్ని అందల మెక్కిస్తుంది
ప్రయత్న శీలమయిన ఆలోచన, దివి సమాన తృప్తిని వెలిగించేను
మంచి బ్రతుకులకు కావలసినవెన్నో చుట్టూరా
ప్రణాళికలలో అన్నీ ముక్కలు ముక్కలుగా అనుభవంలో

**55.** ఒంటరి రక్తిని కోరే మనోరూపంతో సూక్ష్మాకృతి
సమూహ శక్తిని చూపే సమాజావసరం బృహదాకృతి
రెండూ ఈ ప్రక్రియకు కర చరణాలయి పని చేసేను
హృదయం నిరంతరం స్పందనలో నవ జీవన సత్యం

**56.** అభిలాషతో పాదుకొనీ అభిమానంతో పెరుగుతూ
పరిణామాకృతి జన మనోహర రూపమైంది ఆధునికం
మనిషి మనసుకు తోడుగా స్నేహం బంధుత ఆప్తతలతో
నిశ్శబ్దంలో బింబించే శబ్ద ప్రపంచం స్వేచ్ఛామయం కవిత

**57.** జనతలో వ్యక్తి స్థాయిలో మనుషులు ఎవరికి వారే
ఒక మినీ ప్రపంచానికి ప్రభువు !పరిమిత వలయంలో
విస్తరణలో సమాజ రూపంలో నయితే సమూహ బింబం
పరివర్తనలో బ్రతుకుల శైలీ మర్యాదలు మారవచ్చు

**58.** మనస్తత్వం మూలం మాత్రం ఒకటే మారనిదీ
పూల మధ్య ముళ్ళ మధ్య ఎండలలో చినుకులలో
సహన శాంత పీఠ కిరీటాలతో వర్తనలో సాధ్యమై
ఏ దేశ మయినా ఏ ప్రజలయినా ఏ భాష అయినా!

**59.** ఉండి ఉండి జారే కన్నీటి చుక్కలో తరలేను
గులాబి పూవో! సన్నని బూది పొరతో నిప్పు కణమొ
రెండిటికి తూకంలో సమన్యాయంతో కవి హృదయం
విధి పేరిట సమాధానం చెబుతుంది, విశ్వాస సమాజం

**60.** కాలం అవకాశమిస్తుంది, సందర్భం తలుపు తెరుస్తుంది
ఎవరినయిన కాదనదు ధరణి! తన ఆశ్రయ నిలయంలో
నేడు నుండి రేపు వరకు శ్రమ జీవన కళతో
గడిస్తేనే! ఏ స్థాయి బ్రతుకయినా ! అందం చేందం

**61.** శారీరకమో మానసికమో వివిధ అంతస్తులతో
ప్రజల పట్ల చింతన విభవం!సకల మోదకరం!
విరామ స్థితిలో అనుభవ సమయం
వ్యక్తిగతం తన వరకే పరిమితమై

**62.** ఎగసి ఎగసి ఒడ్డున చేరిన అలల్లా శాంతంగా
జీవన క్షణాలు కనుమరుగయ్యేను నిరంతరంగా
దీనికి మినహాయింపు ఎవరికీ కాదు, అవదు,
కాల గమనంతో నడచే మనిషిలో! ఎన్ని పరిమితులో

**63.** రాత్రి ధైర్య మవసర మవుతుంది మనిషిలో
నిద్రలో మాయమయి పోతుంది క్షణంలో
మెలకువ మనసుకు వరమై, దివికి దారి చూపేను
ఇలను వదలలేని, నవ జీవన వాస్తవ మెదురుగా

**64.** ఆశ్రయ మొసగే పృథ్విని హస్తగతం చేసుకోవాలనీ
వెలుతురు నిచ్చే సూర్యుని ఉన్న జేబు నింపుకోవాలని
జలధిని దోసిలిలో నింపుకొనిజలాంజలిని వదలాలనీ
మనిషి మనసులో ఆశా తూణీరం ఒకటొకటి బాణం దూస్తూ

**65.** మాట మంచు ముక్క కావచ్చు
అగ్ని శకల మయిన కావచ్చు
చల్లని వెచ్చని రేఖలతో మనసు ఒంటరి అయినా
ఉద్గమనం కోరుతుంది దివికి ఎప్పటి కయినా

**66.** మాట పాట ఆట కలిసిన రూపంతో
ఈ జీవితమొక హేలగ జరగాలని ఎందరికో
మాట పదును కత్తి మొనలాగ సూటిగ తాకవచ్చు
పాట దుఃఖ బిందువుపై తేలవచ్చు, ఆట ఓటమిలో

**67.** ఎవరికి వారు దారి తప్పి వ్యక్తి స్థాయిలో
మరో దారి మరో దారి ఎన్నో జీవితంలో
అన్ని అనుభవ జగతిని విస్తృత పరచేను
కొన్ని మరొకరికి ఉపదేశానికి పనికొచ్చేను

**68.** చరిత్రలో నేర్చేది కాల క్రమంలో కను మరుగయ్యేను
చైతన్య శిఖరాలను చూపుతుంది దూరం నుండి
గగన శూన్య స్థలాలను నింపాలని శాస్త్రజ్ఞుల కోరిక
పరిశోధనలో వివేచనతో శ్రమ కేతనం నీడ, అమూల్యం

**69.** తుఫాన్ వస్తుంది ఎన్నాళ్ళకో విధ్వంసంతో బీభత్సరసం
చిమ్ముతూ దారి కిరువైపుల కణకణం భయదంగా
ప్రకృతిలో విషాద దృశ్యం! జీవితం దీనికి భిన్నం కాదు
మతి నుండి సృజన శక్తి నిర్మాణ రక్తి కలిసి పునర్భవం

**70.** ప్రకటిత మయ్యే ముఖం ఒకటే భావ రేఖలెన్నో
అంతలో చిత్రార్పితంగా నవ్యజగం పలు రుతువుల సంకలనం
తన వెనక నున్న నీడ బరువు కాదు, తోడుగ మనో బలం
రాత్రి చుక్కల్నీ పగలు చెట్లనూ లెక్కపెడుతూ పోవడం కాదు

**71.** అడవి నుండి పట్టణానికి చేరే సంకల్పం
పట్టణం నుండి అడవికి వెళ్ళే యత్నం
దారిలో ఎన్ని వస్తువులో ఎందరు మనుషులో
వీటి నుండి ఎన్నికతోనే పాలన జరిగేదీ

**72.** పిడికిలిలో మట్టి నుండి దారి చేసుకొనీ
పూల మొక్క పండ్లతోట పైరు పంట లెన్నో
మానవ చరిత్రను దిద్దేను యంత్రానికి మారేను
ఒంటరి నుండి ప్రజల లోకి బంధుమిత్ర బలంతో

**73.** మనిషి కోరిక ముందుగ వ్యోమయానం విహార సమం
ఆలోచన శాస్త్రజ్ఞుల చేతివేళ్ళ కొనలపై నృత్యం చేసేను
సూరీడొక! దీప కళికో ! సముద్ర మొక ముత్యమొ అనిపించేను
గగన మొక స్వప్న దృశ్యమొ, స్వేచ్ఛలో హృదయం స్పందన నిలయం

**74.** గతం భవిత నిష్క్రమణం ఆగమనంతో
వర్తమాన ముఖాని కిరు వైపులలో
“నేను” నుండి జన శక్తిలోకి పయనం
ఉద్యమ చేతనతో ప్రతి మనిషీ నిరంతరం

**75.** తెర ఎత్తబడేదీ తొలగేదీ ఒకే మారు బ్రతుకులో
జననం మరణం రెండూ ఎంతో దూరంలో
ఉత్సవంతో మొదలయింది విషాదంతో ముగిసేను
బ్రతికినంత కాలం ప్రతిక్షణం ఒక పూవై అలరించాలని

**76.** ఆలోచన ఆచరణం త్రాసు కిరువైపుల పళ్ళేలు
మారే వస్తువును బట్టి విలువలతో ఆయువులు
కాలచక్ర వాస్తవ గతిలో భాగ్య సూచికలయి
భ్రమణంలో ఎక్కడ? ఆగేదీ, తెలియని రహస్యం

**77.** నడవ లేని అమాయక శిశిర తరువుకు
శుష్కమయిన స్థితిలో నిప్పంటించే వారు లేకపోలేదు
కఠినులు క్రూరులు ఆచటచట తారాడుతూ నిశ్శబ్దంగా
చలి కాచుకునేందుకని జవాబు విసరేరు, వితండంగా

78. విపరీత సమాధానాలతో సందేహ వాదాలకు చేరువలో
విపదల కవకాశంతో అనల భయం ! సహజం మనిషిలో
కవి హృదయం మాత్రం జల సేచన భావనతో సత్వరం
అక్షర యోగంతో జలదాకృతిలో స్వేచ్ఛా కవిత్వం నవం

79. వెలిగే దీపం ప్రకాశం చుట్టూ నాల్గు దిశలలో
దార్శనికానికి ప్రతీకయై విలసించేను కవితలో
ప్రకటనలో విజయంతో స్వేచ్ఛకు వాహనమై
ఎల్ల లెరుగని భావ జగతిని బింబించేను మదిలో

80. మనుషులు కలిసేరు వీడేరు శాశ్వతంగా వెనక్కి చూడకుండా
ఎవరూ పట్టించుకోరు, ఏదీ చేసేదేమీ లేదు కాబట్టి
కాలం ఆగదు ముగింపు లేదు, నిరంతరం గమనంలోనే
శ్రమ జీవనం లోని ఫలితమే! నిలిపేను మనిషి యశోభవం నవం

81. యుగాలెన్ని గడచినా తరాలెన్ని కదలినా అలల వలె
ఇంకా పొందే విషయాలెన్నో భౌతిక మానస స్థాయిలలో
సుఖలాలసతో పాటుగ మానస పరివర్తన సంకాశం
ఎంతో మిగిలీ రోజు కొక ప్రశ్న విడుదలతో, జవాబు, కవితలో

82. రెండు అడుగులతో దూరమెంతైనా భూమిపై
మూడో అడుగును సాధించే యత్నంలో విజ్ఞానం
ఖాళీలను పూరించే అనుభవ వాస్తవం విమానం
యానాలలో మౌలిక సాధనమై విజయం అద్భుతం!

83. పూవు లెన్ని విధాలో రూపం రంగు విభేదాలతో
మనిషి మనసు అస్తితలెన్నో! గుణ మేళనంతో
నిప్పు రంగు ఒకటే ఎరుపు! శాంతి రంగు తెలుపు
అందరిలో అన్నిటితో పరిచయమొక కవితలోనే

84. ఎందరితోనొ ఎన్నిటితోనొ! పరిచయ ప్రభావ సంపద
రక్తిని పెంచేను దీప్తిని మార్చేను బ్రతుకులో
మనిషికి మనిషే సాటి, మరొకటి లేదు
అన్నీ ఎదురుగ నిలబడ లేనివేను

**85.** అగ్ని అవసరం పూవు ఫలం పట్ల అభిలాష
ఉత్తేజం మనోజ్ఞం ఉత్సుకత ప్రేరణం ముఖ్యమై
స్వేచ్ఛా కవిత్వ మొక అభిరుచితో వాగ్విభవం
ప్రయోజన ప్రక్రియలో మౌళిభూతమై స్వనించేను

**86.** అంజలిలో నీరు పూలు ఫలం బదులుగా
మట్టిని వదలేరా? శూన్యం మిగిలేనా?
మబ్బు నుండి భూమిపైన దూకే తొలకరి జల్లులతో
సృజన రూపం! శక్తి యుక్తి రెక్కలపై, కవి మనోభవం

**87.** మనిషిలో రెక్కలు లేని లోపం కుదట పడేనా?
దోసిలిలో ఫలమొ! పుస్తకమొ! బొగ్గు ముక్కలో
ఆకాశం ఆశలు సాచి ఆశీర్వదిస్తుంది
మనిషిలో ప్రతిదీ స్వంతం చేసుకోవాలనీ

**88.** వీధిలో దీపం వెలుతురులో పేద పిల్లల చదువులు
ఎన్ని అవసరాలకో బహు దూర దూరంగా
ఒంటరి నుండి ఏకాంతంలోకి యువ గణం
చేయి చాచి కావలసింది పొందాలని పెద్దలు

**89.** చీకటి కలవాటు పడిన మదిలో జడత
మెలకువలో చేతనతను మరపించేనా?
సరికొత్త దారులలో ఆధునిక యుగ గమనం
నిరాకృతులు లేని సమాజ నిర్మాణ మందరిదీ

**90.** మేఘ మెవరి అధీనం లోది కాదు
ఉదయ బింబ మెవరి బంధన మెరగదు
మౌనంగా ఉన్న శిల్ప భాష తెలియని కవి ఎవరు
నిశ్శబ్దమనేది తెలియని అక్షర హృదయం ఒకటే

**91.** ప్రతి క్షణం పంక్తిలో వరసలో వెలుగు తూన్నపుడే జీవితం
లేకపోతే చీకటిలో జడతను పొందేను మనసు భయ భావంతో
అవసరమొ ఇష్టమొ రంగుల బల్బుల వెలుతురు క్షణాలు
నిరంతర కాంతి ప్రసార రేఖలతో మనసును అలరించేను

**92.** ఆలోచన అనుభవమూ రెండూ (పాజిటివ్–నెగటివ్) విభాగాలు
తీగెలు కలిసిన శక్తి ప్రసారం ఒక వైజ్ఞానిక విజయం
ఇది కొన్ని తరాలకు పనికొచ్చే ప్రయోజనం కవిత లోను
భూమి నావరించి ప్రకృతిలో ఇమిడిన నవ చేతన రూపం

**93.** దీపానికి సూర్యునితో పోటీ లేదు, ఉండదు
దేని స్థానం దానిదే భౌతిక మానస దైవిక భావనలతో
గగన తలం నుండి రవికిరణం భూమి పైకి
భూమి తలం నుండి దీప కాంతి నభం లోకి

**94.** స్వేచ్ఛా కవితలో ఇరు ప్రయోజనాలు స్నేహ సుందరాలు
లౌకిక జీవన గతిలో మానవ ప్రగతి చరిత్రలో
మానవ హృదిలో దీపం బయటికి కనబడేది కాదు
అంతరంగ కారణంగా వర్తనలో ప్రతిఫలించేను

**95.** స్థల నిర్దేశం నుండి విశ్వ బంధుత వరకూ
ఎన్ని విషయ రేఖలతోనో ఏర్పడే సృజన చేతన
ఆగని కంటి చూపుతో బాష్ప కణం సాగేను
నిలవని కరుణ జలం శతద్రులో అలలయ్యేను

**96.** ఒక గాంధి సనాతనంగా ఒక అంబేద్కర్ ఆధునికంగా
ప్రేమ కరుణ శాంతి స్వచ్ఛత సమానత మానవతలతో
నవ యుగ సంప్రేరణలు దార్శనిక మతి ప్రభలు
ఏ వస్తువయినా తనలో ఇమిడే శక్తి కలది స్వేచ్ఛా కవిత్వం

**97.** ఆగని కాల మహా ప్రవాహం ! ఇరు పార్శ్వాలలో యుగాల
ఆదర్శంలో నైతికం సంతృప్తిలో జన రంజనం సంశ్లిష్టంగా
లౌకికంలో ఘర్షణ సమరం! వక్తి ప్రత్యయం సమకూడీ
సంస్కృతి సంపన్నతతో వైజ్ఞానిక చేతనలో వర్తమానం

**98.** ఓటమిలో వ్యక్తిత్వం, ఎండిన గడ్డి పోచ సమంగా
విజయంలో అస్తిత్వం, పండిన పొలం చేను తోటలా
విజ్ఞాన సూచి యంత్ర బలంతో భాగ్యం వాస్తవ మవుతూ
ఎన్ని ఉన్నా దరిద్రం దారి చేసుకొనీ దయ చేసేను

**99.** నిర్బంధంతో నీలి బ్రతుకులు ! పూర్తిగ తొలగేనా?
స్వేచ్ఛలో వెలుతురు లందరివయి! సుఖదమయ్యేనా?
సమాజ రుగ్మతకు దారులెన్నొ ! మానుష వర్తనంలో
కర్తవ్యం మరచిన స్థితిలో, పోరాట మవసరమవుతుంది

**100.** స్వేచ్ఛా జగత్తులోకి ప్రవేశంతో బాధ్యత పెరిగీ
విధి నిర్వహణంలో జాగరూకత అవసరమయ్యేను
బొగ్గు ముక్క ఒక నిప్పు రవ్వ కావచ్చు
నిప్పు కణం వజ్ర ముఖం చూపవచ్చు

**101.** మహా నదిని చూస్తే ప్రవాహ రూపంలో కవిత
మేఘం కనబడితే విద్యున్నవ భావ జగం
మనిషి ముఖం ఎదురయితే దారి తప్పిన కిరణం
అక్షరాకృతిలో సమీకృత మయిన కళాత్మకం

**102.** ఆకాశం భూమి మనసులో ఆలోచన అనుభవమూ
మార్పులతో జీవితమూ బాగుకై సుఖంకై త్యాగంకై
పరివర్తనపై కోరిక సహజం! వికాసమో విప్లవమో
తెలుపు ఎరుపు మధ్య ఇతర మయిన రంగు లెన్నొ! చేరేను

**103.** క్షుద్రమయిన చర్యలతో వ్యర్థమైన జీవితా లొకటొకటీ
వెలుతురు స్తంభాలయి నిలిచేందుకు యత్న మవసరం
శ్రేయమయిన సత్క్రియతో ఆయువు బలంతోనే
ప్రజాస్వామ్య విజయం సమ సమాజ లక్ష్యంగా

**104.** అంటిస్తే దగ్ధమయి బూది అయ్యేది కాదు చీకటి
వస్తువుదొ! మనుషులదొ! ఆశ్రయ నిలయం నీడ
మొదటిది పరంపరలో భాగమై నిలిచేను
మరొకటి మార్పులతోనె కొత్తదనం వెలుగులతో

**105.** అశాంతి చక్రంపై మంటల మధ్యన విప్లవ చైతన్యం
ఇంకొక వైపున ప్రకాశ మల్లుకొనీ ప్రజాస్వామ్య తేజం
దేశ దేశాలలో స్వచ్ఛతతో పరివర్తనం సవేగంగా
జన సుఖదం కయి ! మంటల నార్పే జలద హృదయంతో

**106.** స్పందన హృదయంతో వివేక మతితో నిర్మాణానికి
ఎంతటి విపరీతం విడంబనంలోను క్షతి లేదు
అనుకూలం కాని దశలలో తత్కాలం ఆగవచ్చు
లక్ష్యం నెరవేరే దాకా ఉద్యమం అలసట లెరగదు

**107.** కాలాన్ని ఏదో! ప్రాణి యంత్ర వాహనం చేసుకొనీ
సాగేరు, కవులు కవితలో దిశ దిశ అక్షర పథంలో
చీకటిని నిషేధించి తిరస్కృతికి గురి చేసే ప్రశ్నలేదు
ఇది సృజన ప్రణాళికలో ఒక భాగం అనివార్యం

**108.** విప్లవ చైతన్యం సాధనలో విజయం సులభం కాదు
ప్రజాతంత్ర భావన, జన సమష్టి సంకేతం
రాజకీయ తలంపైన పార్టీలన్నిటికీ సమ ప్రాధాన్యం
విరిసిన మహా కమల దళ పంక్తుల వలె, స్వేచ్ఛా రుచిలో

**109.** కవితలో వెలుతురు చీకటి నీడల స్థానాలు పదిలం
సమభావన సమతులనం సమన్యాయం విలువలతో
వ్యక్తి స్థాయిలో ఏమయినా కానీ పోనీ నిబద్ధత ముఖ్యం
హ్లాద సుందరమయిన శశిలో నీలి మచ్చను దాచే దెవరు?

**110.** రవి ఉత్సాహకరమై శశి ఉల్లాసకరమై రోజు
రెండిటిలో జీవిత మొక మహదాశా బంధంతో
ఈ రెండూ లేని స్థితి కూడ ఉంది బ్రతుకులలో
భయాక్రాంత వలయంలో విసరబడీ, చీకటిలో

**111.** ఉదయ సమయం వస్తుంది మనీ పర్సు నుండి
బయటికి తీయబడే పెద్ద కరెన్సి నోటులా
టాస్‌లో పైకెగురవేయబడీ తరలి మరలి
తిరుగుతూ పడే కరెన్సీ నాణెంలా కవిత

**112.** ప్రతి వ్యక్తిలో ఒక్కొక సమయం తన కిష్టమైన
ప్రాణి ఆవహిస్తుంది, ఆకర్షణలో తిప్పుతుంది
అశ్వమొ ! ఏనుగొ! పక్షియొ నెమలియొ! వృషభమొ!
మరొకటొ బ్రతుకును అలరించేను ! వెలిగించేను

**113.** గాయాలను పలకరిస్తూ పోవడమే కాదు
బాధా హృదయాన్ని హ్లాదమయం చేయాలనీ
ద్వేషం దరిచేరకుండ శమనం వరణీయమై
స్వేచ్ఛా కవిత్వ విభవం స్వాగత మొసగుతుంది

**114.** రణ రంగ ప్రవేశం తప్పనిదీ ప్రతి జీవితంలో
ముందుగ ధైర్యానికి పట్టం కట్టవలసి ఉంటుంది
ఇది మనిషిని నడిపిస్తుంది, మదిలో కవితను పలికిస్తుంది
కావలసిన సహకారం సహభావం తోనే సఫలతలో విజయం

**115.** విత్తిన అగ్ని బీజం పెరిగి పెద్దదయి శాఖా కీర్ణమయి
తన నీడలో చల్లదనం తరిగేనా? మంటలెగసేనా?
నిప్పు పూలు పూచేనా? అనల ఫలం కాసేనా?
స్వేచ్ఛలో ప్రతిదీ, సాధ్యమవదు నిజ జీవన గతిలో

**116.** క్షణాలు గడుస్తూన్న కొద్దీ మార్పు లెన్నో
కాలం లోనే కాదు, బ్రతుకుల తీరులలోనూ
అనిశ్చయం సంశయంతో భవిష్యత్తు
అరచేతిలో అరటి పండు వర్తమానం

**117.** ఏది ఆగుతుంది! మంచి చెడుల మధ్య పోటీలో
ఒక దానినొకటి మీరాలనీ, వేగ మందుకొనేను
అన్నీ తనవశమయి ! ఏలాలని నేతలొకరొకరు
సంక్షుబ్ధంగా మారేను సమాజ చిత్ర దృశ్యం

**118.** ప్రతీక్షలో ప్రతి మనిషి కార్య సాధనలో అంకితమై
అప్పటి వరకూ తెలియని జగతిని, దర్శించేను
అడవికి పరిమిత మయ్యే క్రూర మృగ మొకటొకటీ
అప్పుడపుడు దారి తప్పి మనిషి మదిని చేరేను

**119.** రాజకీయ చదరంగంలో ఎవరి ఆట సూత్రాలు వారివి
ఎవరి నిబంధనలు వారివిగా, ఎక్కడి వక్కడ చెల్ల జేస్తూ
వివాదాలు నినాదాలు ప్రవాదాలు, నీలి ఎరుపు వార్తలు
కొమ్మ నుండి కొమ్మకు మారే పక్షులవలె, కింద అగ్నులతో

**120.** కొండలు మండేను, ఏరులు ఎండేను దుస్థితిలో
అన్నీ విపరీతాలే, నాశన గుణ వర్తనలేనా?
చర్యలు ప్రతి చర్యలుతో మణిపురి కావచ్చు
మరొకటి అవచ్చు, ఏదయినా బీభత్స సర్గలోనే

**121.** కెరటం! పైకి లేస్తుంది, మృత్యు పాశమయ్యేనా?
శాంతి ప్రస్థానంలో ఉగ్రత ప్రమాదకర మయ్యేను
మానవ సంస్కృతి శిఖరం విశ్లథమై కూలేనా?
మనుషుల బ్రతుకులు వికృత భావలోకం పొందేనా?

**122.** కొడవలి కత్తెర గొడ్డలి పనిముట్లు చకితంగా
ఆయుధ బలమయి! దారుణ కాండను చూపేనా?
మంటలకు నీతి సూక్తులు సమిధలుగా మారేనా?
మానవ వర్తనలో ఎటు చూచిన, శిశిర ప్రభావ దృశ్యమే

**123.** అద్దం ఎదురు చూస్తుంది, ముఖ బింబం కయి
మనిషికీ మనిషికీ మధ్య నిశ్శబ్దం మౌనాకృతిలో
పగిలిన గగన శకలం జారి అతికినట్లు అందంగా
ప్రతి ఫలనంలో అర్థం తెలిసేది! అనుభవ సూక్ష్మతలోనే

**124.** ఎప్పటికపుడు నవ్యత నభిలషిస్తుంది సమాజం కవితలో
కాలం గడచే కొద్దీ నేడు నిన్నయై గతమై చరిత్రలో
చర్చకు మిగిలేను, స్వేచ్ఛా కవిత్వమిపుడు ప్రతీక్షలో
విశాల వేదికపై వివిధతలకు ప్రేరకమై అవసరమై

**125.** బ్రతుకున కయినా అడుగుల గుర్తులు ముందునకే
గాలికి మెరసే అనల కణం ధైర్యం నింపేను
పూలదండ నందుకొనే సందర్భంలో ఉత్సాహంగా
అందే ఆయుధాన్ని! చేయి గ్రహించేను రక్షణలో

**126.** లౌకిక జీవన గతిలో అవసరాల తీరు వేరుగా
నైతిక భావన రుచితో దార్శనిక పథం వేరుగా
జరిగేవీ జరగనివీ నిండి ఒకే బ్యాగ్‌లో కలిసిపోయి
ఏది ఎపుడు బయట పడేదీ తెలియని రహస్య "పర్వం"

# మేనిఫెస్టో 2

## 1. తెరచిన పుస్తకం ముఖం

క్షణాలు అక్షరాలతో కరగుతూ కదలుతూ ముందుకు
కాలాన్ని తన వశం చేసుకోవలెననీ, కవితలు
వ్యక్తి యశో మూర్తి నుండి సమాజ చింతన వరకు
స్వేచ్ఛా పథాన ఆధునిక వికాస బలంతో

మనిషి నుండి వినేమాట, ఇష్టపడని దేదయినా
సరె! వినబడుతుంది ! అందరితో పాటుగ చెవులకు
మనిషి ముఖం కనబడితే పుస్తకం వలెనయి
పుటలు తెరచి మనసులోది చదవాలనీ

సంస్పందమాన హృదయలిపి తెలియని దెవరికి?
వ్యవహారంలో అందరికిని తెలిసిన నిజం
ఇప్పటిదా? ఎప్పటిదో? భావనా శక్తికి ప్రతీక
గుడి గంట మాటి మాటికీ మ్రోగుతుంది

మనుషుల మాటలు, ఎన్నబడీ వినిపించేను
శుభ్రమయిన మనస్సులో ప్రతిఫలించేను

ఎదురు పడిన మనిషి ముఖంలో అనిల తాండవం
తలపై ఆశీస్సులతో వర్షా బిందువు నృత్యం
నలువైపుల వలయాకృతి ! శిశిర భావ జగం
ప్రతి రోజు వసంత శోభ! చూచే కోరిక ఎందరిలోనో?

ఒకరి ముఖం మరొకరికి తెరచిన పుస్తక మయితే
ఒకరి మాట మరొకరికి ఊదిన శంఖ మయ్యేనా?

నిరంతర కాల చక్ర భ్రమణంలో బ్రతుకులు గతిలో
ఎచట నిలిచేది ఎచట మలుపు తిరిగేది తెలియదు
మనిషి మనిషికీ రేఖా చిత్రాలు వేరు
విషయ చయం పూర్ణతలు వేరు వేరుగా

# 2. అన్నిటికన్న

మనిషి మనిషిలో పరిచయ మొక సుందర వాస్తవం
మనసు మనసుతో కలయిక ఒక విపుల మనో జగం
ఈ ప్రపంచమొక పుస్తకాల మయం! అమరం, సమాజమై
మానవ విభవ వికాసంతో, అందరిదీ, ఎప్పటికీ!

నింగి తనలో చుక్కలెన్నైనా వహిస్తుంది
మనసు ఎన్ని అనుభవాలయినా సహిస్తుంది
పయనంలో మనిషి గమ్యం ఒకటైనా దారులెన్నో
ప్రతి మనిషి ముఖం, ఒక తెరచిన పుస్తకం

గుర్తుకు వచ్చే గతమేదీ! బరువు కాదు
పయనానికి సంసిద్ధంగా ఎదురుగా విమానం వలె
రాత్రి పక్షికి వాలడానికే చెట్టు కొమ్మో దొరకుతుంది
మనిషి రాత్రి విరామానికి మరో చోట నిలయమెచ్చటో

వర్తమానంలో భూమిపై అనురక్తితో కవిత
భవితను స్థాపించేను, పరివర్తన గుర్తించేను
కొత్తవి పాతవి కలిసిన స్మృతులు కవితలో
దేనికయిన తయారయి ఉండేను సృజన రూపం

పడవ పయనించేది జలాలలోనే
విమాన యానం గగన పథంలోనే
శ్రమ చక్రం తిరిగేది ధరిత్రిపైనే
జీవన నిర్మితిలో మనిషి! గాలి పటం కాదు

లోకంలో వస్తువులో దేని గుణం దానిదే
ఎన్నిటితోనో కలిసిన రూపంతో జీవితం
అన్నిటిలో ఉత్తమత ఉజ్వలిత ఉన్నతి మనిషిలోనే
అన్నిటికన్న గొప్ప సృజన రూపం మహనీయం కవిత

# 3. జీవన గీతం

తెరచిన పుస్తకంలా ఎదురు పడిన మనిషి ముఖంలో
ఎన్ని రేఖా చిత్రాలో! అక్షర పంక్తులతో కొత్తగా
భావ రూపాలెన్నొ! తీరు తీరులుగా
జీవన ప్రతిఫలనాలు ! చూపులో చిక్కినవి

పూర్వ పరిచయాలు పునర్నవ మయ్యేను
ఆ మధుర మధుర జ్ఞాపకాలు రంగు దుస్తులతో
కొత్తవి పైకి వచ్చేను అనుకోని జీవన గతిలో
వై చిత్రిని మనసులో సచిత్రంగా ఆవిష్కరించేను

గగనాన అందనిది, అందినట్లనిపిస్తుంది
కల్పనలో మానసికం, వాస్తవాన సజీవమై
'నిజం' నిగ్గు తేలి అంతః కరణంలో నిలిచేను
స్వేచ్ఛా కవిత్వమొక వివిధ రుతువుల సమ్మేళనం

స్వేచ్ఛా సంచార శీల ఘనులు నేతలు కవులు
అక్షర పద ఘటితం రుచిరం కవితలు! ఎన్నో
రసార్ద్రమయి, ఏ రస నిర్వహణానికయినా
ఒదుగుతూనే తన ప్రత్యేకత చూపుతాయి

నిప్పు అంటిన మంట నుండి బయట పడేను
సువర్ణ రూపంలో కవిత స్వేచ్ఛా ప్రగతిలో

సహనం సమరం స్వయం పరం జంటలతో
వెలుగు నుండి చీకటికీ, చీకటి నుండి వెలుగుకూ
రాకపోకలతో జీవన వాస్తవ దృశ్యాలు
విరామ వేళలో తాత్విక వైజ్ఞానిక కళాకృతులు

కిరణానికీ కిరణానికీ మధ్య ఎడంలో చీకటి
బ్రతుకుల నలంకరించేను శాంత కళతో
దగ్గరలో సహృదయుల మెడలో దండయై
అమృత గీతం వినిపించవచ్చు జీవన చలనంలో

# 4. రక్షణలో

చుక్కల మెట్లపై నడచి నడచి
ఉదయ శిఖరం చేరిన వారు
తిరిగి వెనక్కి నడచే ప్రశ్న లేదు

రాత్రి అంతా శిల వలె పడి ఉన్న కాలం
ఒక్క మారు చేతనతో ప్రభావ రూపమొందేను
కల్పనలను వీడి, వాస్తవ జగత్తులోకి జారేను
చోటు నుండి చోటుకు మారాలని తాపత్రయం

వెలుగు నుండి వెలుకుగు తరలడం విశేషం
ఇదే బ్రతుకులో జరగాలని అందరూ!
కోరిక నెరవేరేది కాదు! ఎంత కాలమయినా
దేని నియత గుణం దానిదైనా కాలానికి బద్ధమై

ప్రతిక్షణం పుణ్యమొ పాపమొ! తెలిసో తెలియకో
క్రమంగా దండయై అవనిపై మనిషి నుండి
శ్రమ ఫల రూపాన్ని మనిషి చేతుల కందించేను
పర్యవసాన ప్రభావం తప్పనిదీ ఎవరికైనా

పుణ్య పాప ఫల చలనం వేరు వేరుగా
మనిషిని నడిపించేను! సుఖంలో కష్టమైనా

శబ్దం ! గగనం చేరుతుంది! నష్టం కాదు
ఎండలలో నుండి కవిత ! స్వర్ణమూర్తియై
బయట పడుతుంది స్వచ్ఛమై శుభ్రమై
ఎవరికి తోచిన అర్థం వారిలో సుహితమవుతుంది

పశుబలాన్ని జంతు తత్వాన్ని మనిషి నుండి
వేరు చేసి మానవతకు రక్షణలో ప్రజాస్వామ్య పథం

# 5. పరిగణనం

క్షణమొక వెలిగించిన దివ్వెయై ! అన్నీ కలిసి మాలయై
కాలాన్ని సమలంకరించే, సుందర చేతనతో
మనిషిని నడిపించేను! ఆశల మెట్ల పైన
స్వర్ణమొ వెండియొ పూవులొ మరొకటో సమభావనతో

శూన్యాకృతిలో విశాలమైన గగన గళమొ
పాపం పుణ్యం ఖాళీలలో చేరేనా? అలంకరించేనా?
తరాజులో వస్తువులు తూకానకి సిద్ధంగా
శ్రమ జీవనం, మానవ గుణం రెండూ దేని కదే!

మనిషి మనిషికి వేరు వేరు గుణ వర్తన విలోల
దృశ్యం! మారుతుంది చరిత్రలో ఏ రోజు కారోజు
నేడు ఆగే వీలులేదు రేపు రావలసిందే! వస్తుంది
మనిషి మార వచ్చు ! రూపం భేదించవచ్చు ! తొలగ వచ్చు

స్వర్ణంతో శ్రమ చేతన తులతూగేనా?
మానుష ధర్మ గుణం పాత్ర! వహించేనా?
శ్రమ జీవన స్థాయి భేదాలెన్నో!
నిజ వాస్తవ చక్ర పంక్తి క్రమణంలో
కవిత! బయట పడుతుంది రాపిడిలో
నిగ్గు తేరి పదు నెక్కి ఒత్తిడిలో

మంటలలో కలిసిన రూపం మారేను
స్వర్ణ ప్రతిమ యై చక్షూరమణీయమై

అప్పుదాకా ప్రాణ సమమయినది, బంధం తెగేను
ఎగసిన జ్వాల నుండి కొత్త రూప మెదురుగా

ప్రజాస్వామ్యం స్వేచ్ఛా కవితకు హృదయం
పశు బలాన్ని మృగ తత్వాన్ని దూరం చేసేను

వ్యక్తిలో గుణ సంపదను పరిగణిస్తుంది
నవ చరిత్ర నిర్మితికి పూర్తిగ సహకరిస్తుంది

# 6. సంచిలో నింపుకొనీ

పైన మబ్బులతో కలసి సంచరించాలనీ మనిషికి
పూకి ఎగర లేని దుస్థితి! ఆటంకంగా మారేను

ఆధునిక జీవన దృశ్యం తరం నుండి తరం
హేతు దృష్టితో వివేచన గుణ బలంతో
వివిధ వృత్తులు పనులు బ్రతుకును తీరుస్తూ
శ్రమ చేతనలో అమూల్య ఫల సంపదతో

ఎప్పటివో కోట గోడలు నిశ్చలంగా ! రాళ్ళతో
పై కప్పు ! తెరచీ శుత్రువు దాడికి వీలుగా
విమాన యాన  రణాని కనుకూల గతిలో
నూటికి నూరుపాళ్ళు ఓటమి కవకాశంగా

పూర్వపు వ్యూహాలు వేరు, సాధనాలు వేరు
ఇప్పటి తరహాలు వేరు, ఆయుధాలు వేరు
ఎప్పటి కప్పుడు కాలానికి తగిన మార్పులతో
రక్షణ కటచాలంతో రణవ్యూహం ఆధునికమై

పర్యవసానంలో రణ ఫలితం మారేను
చరిత్ర దృశ్యం మంటల కాహుతి అయ్యేను

అక్షర దర్పణంలో ప్రతిబింబం, స్వప్నం కాదు
పూటపూటకూ మధ్య తప్పని భేదం అఖాతంలా
మనిషి మనిషికీ అంతరంలో ఆటంకం పర్వతంలా
భిన్నతలలో వివిధతలతో బ్రతుకు సాగవలసిందే

మనుషుల స్వర సామ్యంలో లక్ష్యం పొందే హృదిలో
విశ్వమయత ! తప్పనిదీ నాదం మానవతా బంధురమై
కవిత వినే శిలాకృతులకు తెలియనిదేముంది?
తెలిసినవే సంచీలో నింపిన కూరగాయలవలనే

# 7. యత్నం ముఖ్యం

కవిలో స్పందన చేతన నుండి కవిత వెడలుతుంది
శబ్దంలో తరలుతూంది స్వేచ్ఛగా ప్రవాహ గతితో
గాలి సహకరిస్తుంది, తనంతన సహజంగా
చల్లదనంతో విశ్వమయమై, ప్రాణదమై

కవితలో మొదటి పద మెంత శరణీయమో
నవతతో చివరి పద మంత వరణీయమై

అలలపై పయనించే పూల చెండు లా
కవితలో జీవన వాస్తవం, నిర్భరమై
వచన రూపంలో బరువులు దింపగ చూచేను
గుండెపైన బండరాయి మోపినట్లు కాదు

నల్లని బోర్డుపైన తెల్లని చాక్ గీత లాగా
కవిత వచ్చే సూచన, పిడుగులేని మెరపులాగా

సూర్యబింబం చూడాలనీ ఉదయం తల ఎత్తితే
రెండు కళ్ళు మూత బడేను తత్ క్షణంలో
చంద్ర బింబం చూడాలని చూపు నిలిపితే
ఆ క్షణం వలలో బంధితమైనట్లుగా శశి

జలధి తలాన పడవలానో, జలధిదాటే ప్లేన్‌లానో
అర్థమైన కవిత మానస మయ్యేందుకు యత్నం ముఖ్యం
ఇది ఉపాయంతో కూడిందీ ఉదార చరిత కోరేదీ
వ్యక్తిలో మహనీయతను బయటకు తీసేను

కాల స్పర్శ లేని సమాజ పురోగమనం లేదు
కవిత వహిస్తుంది! రవి చంద్రులనే కాదు
సమస్త విశ్వం కవి మదిలో పెన్ డ్రైవ్‌లో వలె
అంతర్జాల శక్తి ప్రసార రేఖల దృశ్య ప్రపంచం స్వేచ్ఛలో

# 8. తెరచిన పుస్తకం

తెరచిన పుస్తకం వలె కనుల ఎదుట మనిషి ముఖం
ఎవరి కిష్టమైంది వారు చూచి చదివి నిశ్శబ్దంగా
తెలిసి నంతవరకు అవసరమైనంత వరకు సాగి
వదలేసేరు! చెదరిన ముగ్గుల వలె ముఖ చిత్రాలెన్నో !

పలు విధాల ముఖాలతో పుస్తక శాలా రూపం
ఈ సమాజ మొక మానవ విజయ గాధా కలనం
మధ్య మధ్య నిరోధాలను విరోధాలను పక్కకు పెడుతూ
ఆగుతూ, అధిగమించి! నవచేతన రూపం చూపేను

అపుడు కాని మహనీయుల దృష్టి ప్రసరించదు
వలయానికి హేతు పూర్ణత చేతనే స్థితి సార్థకత
ఇంతవరకు జీవన విభాగాలకు చెందిన
కవితలు ! వెలువడేవి! ఇపుడు! విశ్వమయమైనవి

ఎక్కడికక్కడ చిన్నవొ పెద్దవొ ! శాఖలు వెలసేను
ఎవరి కిష్టమైంది వారు ఎన్ను కొనే స్వేచ్ఛా పథంలో
స్థానిక విషయ చేతనతో ఎవరికి వారు
సంకుచిత రూపానికి పూల దండ తొడిగేరా?

ఆకాశమెత్తు పీఠానికి ఆశ పడేరు
దిశలను ఒరసే కిరీటమణులను కోరేరు
దర్పం చూపే అధికారంచే స్వంతం కావాలనీ
ప్రజా స్వామ్య మూల బలం విచ్ఛేదం ప్రమాదకరం

ప్రతి వ్యక్తికి తెలిసినదే ప్రమాద సంకేతం
ప్రతి మనసుకు తెలిసినట్టే తాత్త్విక శోభాకృతి
తెలియనట్లు ఉండడమొక లౌకిక వ్యవహారం
రెండిటి గుణ భావన మేళనమొక చిర బంధం

# 9. ఆచరణ సుగంధం

జలద శకలంకై పరితపించేను అవని ముఖం
పచ్చదనంకై అలమటించేను ప్రకృతి గణం
మనిషి బ్రతుకు! సృజన చలన నిరీక్షణం
అన్నీ వేళకు వర్తిస్తేనే ఈ జీవితం సమగ్రం

ప్రతి ముఖమొక పుస్తకమై ఎదురుగా
జీవన స్మృతి పేటికయై బ్రతుకులో
భద్రపరచ బడేను అనుభవ సార సంగ్రహం!
ఖేద మయిన మోదమయిన ఓటమి జయమయినా

అన్నీ మానవ చరిత్రలో విషయాలకు చెందిన భాగాలే
ఒకరు నిరాకరిస్తే పోయేవి కావు
ఒకరు సమాదరిస్తే ఉండేవి కావు
జీవన మౌలి కాలై నిలిచేను సదా!

చివరి చూపు, స్వరం మాట, గాలి
చివరలో ముఖాన తారాడే జీవ కళ
దప్పికలో చిట్ట చివర తృప్తికరమైన క్షణం
అమృత మయమయి బిందువులుగ మారేను

పొయిలో మండే కట్టె చివరి దశలో
తనకు తోడుగ అదృశ్య కరం తీసుకవెళ్లేను
నిరాటంకంగా ఎవరయినా సరె ఆప్తంగా
కవిత్వం చివరి మాట అమృతం గుప్తంగా

గాలిలో ఎవరి మాట వారికి ప్రియమైనది
యాన పాత్రలాగ ఎంత దూరమయినా
ఎంత కష్టమయినా ఎంత నష్టమయినా
ఆప్త వాక్యమన్న మాట ఆచరణ సుగంధం

# 10. ఉత్తమ సాధనం

సూర్యుడు నాలుగు మెట్లు ఎక్కగనే
ఉదయం చూచే కను రెప్పలు వాలేను
రాత్రులు శశి అవతరించగనే క్షితిజంలో
కను రెప్పలు విప్పారేను హ్లాద కళతో ఎదురుగా

మనిషికి మనిషికి మధ్యన కలహానికి
దేశం దేశానికి మధ్య రణానికి
సహనం కోల్పోయిన మనసులో దారులెన్నో
ఇవి ఎప్పటికీ తెరచే ఉండేవి మదిలో

ప్రకృతి వికృతుల మధ్య ఘర్షణతోనే పరిణామం
ఇది లేనిది సమాజ చలనం లేదు, మార్పులేదు
ఈ మహా క్రమంలో ఎవరికి మేలు జరిగినట్లు ?
ఈ వాస్తవ గతిలో ఎవరికి కీడు జరిగినట్లు ?

వృత్తికారుల చేతులలో అమరిన సాధనాలు
తిరగబడి ఆయుధాల వడమొక దౌర్భాగ్యం
ఇందాక వచ్చింది, పోయేది ఎందాకో?
ఎవరికి తెలియని, రాజ్యం తంత్రంలో భాగం

గోడలు, తలుపులు కిటికీలు ఆవరణలు కోటలు
అంతస్తులతో బహు సౌధ నిచయ పంక్తులలో
చరిత్ర నిర్మాణంలో ఎదిగే మనుషుల వ్యక్తిత్వాలతో
తరతరాల సంస్కృతి అస్తితలొక అవిరళ వాస్తవమై

ఒంటరిగ అనుభవ ప్రపంచం వేరు, విశిష్టం
మరొకరి ప్రవేశ ప్రమేయ దృశ్యంచే వేరవుతుంది
కవిత ఆయుధమై రణంలో ప్రవర్తించలేదు
సమరాని కమరిన అక్షర పంక్తుల నొసగవచ్చు

చివరన శాంతికి నీరాజన భావంతో అంతర్నాదంతో
నష్టం తక్కువగా కష్టం దాటించవచ్చు, ఉత్తమ సాధనమై

స్వేచ్ఛా కవిత్వం - Vol. X - **136 & 140**

# అక్షరయానం

మాదిరాజు రంగారావు



**2025**

రసధుని

సాహితీ పరిషత్తు

శాంతినగర్, హైదరాబాద్-28.

# SWECCHAA KAVITHVAM

(Free Verse)

**Vol. X - 136-140**

**AKSHARAYANAM**

by

Prof. Maadiraju Ranga Rao

Edited by

Dr. Maadiraju Charitha, U.S.A.

Secretary

Rasadhuni Sahithi Parishath, Hyderabad - 28

© Dr. M. Santhosh Kumar

Y.P. 2025

Price Rs. 30/- (Thirty Rupees)

For Copies

1. Navodaya Book House
   3-3-865, Kachiguda X Roads
   Hyderabad - 27
2. Vishalandhra Book House
   Bank Street
   Hyderabad - 1

Printed at

**Anupama Printers**

126, Shantinagar,

Ph: 040-23391364

## విషయ సూచిక


1. కవిత సర్వస్వతంత్రం 1 & 2 (136)
2. ఇది మలి తెలంగాణ (137)
3. నిజ యానం 1 & 4 (138)
4. స్వేచ్ఛా మేఘం & మెరపులు తలపులు (139)
5. స్వేచ్ఛా పవనం (140)

# పీఠిక

ఈ సంవత్సరం "సంక్రాంతి" సందర్భంలో ప్రచురితమైన స్వేచ్ఛా కవిత్వం "అక్షర యానం" క్షరం కానిది, నశ్వరం లేనిది. అమరమైంది. సహృదయ భావనలో ఉన్నంత వరకు క్షతి లేనిది. సమాజ గతిలో శాంతి–సౌఖ్యం – భాగ్యం ఆనందంలో ప్రమాణాలు పెరుగుతూ మన్నింపబడేది. అర్థాలు నర్పవచ్చు. ప్రయోజనంలో తేడా రాకూడదు. గ్రాఫ్‌లో ఉద్గమన రేఖ కనిపించాలి. మానవ సంబంధాలు సుఖ శాంతి సమర్పకాలుగా రాణించడమవసరం.

"బొన్సాయి" – మినీ ప్రకృతి శకలం. కుండీలలో వివిధ పుష్ప ప్రతినిధులు! బయట లోకంలో పలు విధాల మానవ రూప మనో నిలయాల సూచికలు, అందంగా అమర్చిన నివాస స్థానాలు, పరిమళాలలతో రూప గుణ శోభితాలు దృష్టికి వస్తాయి. ఇదొక విధంగా "మిని" సమాజమనవచ్చు.

చిన్న చిన్న మొక్కలు పెద్ద పెద్ద మనసుల్ని తలపిస్తాయి. మానవ గుణ గణాలను చూపిస్తాయి. ఇంటికి అందం, నివాసానికి పేరు, మనిషికి ప్రతిష్ఠ. వ్యక్తిలోని పరిమళ సంస్కార రూపాల్ని ప్రతిఫలిస్తాయి. మట్టి నుండి సృజన గంధంతో పవిత్రమైన సుందరమైన వాతావరణ శోభను హృదికి అందజేస్తాయి. వికాసమా? విలాసమా? విభాతమా? వినోదమా? అన్నీ ఒకచోట చేరిన సమూహ శక్తియా? ప్రతి మనసు మనసులో విచికిత్సతో లాలస, రమణీయం ! కార్నల్ లోనో బహిరావరణంలోనో, తమ ప్రత్యేకతలతోనో! ఏదైనా సౌందర్యం కళాత్మకం, ఆశానవం మనిషిలో సుందరతకు కళాభిజ్ఞతకు మనో విభవానికి ప్రతీకలుగా, పచ్చ పచ్చని ఆకులతో రంగు రంగుల పూలతో, అపూర్వమైన పరిమళ ప్రసార రేఖలతో ఆకర్షణీయమైంది. ప్రతి వ్యక్తిలో బీజభూతంగా ఉన్నది అనుభవంలో పెరిగి పూర్ణత చేకూర్చాలనీ సమగ్రత వాటిల్లాలనీ కోరిక! ఎప్పటికీ. ఈ బ్రతుకులో! ఇది హీనం కాదు దీనం కాదు. సతతం నవం వరం జన్మ సార్థక బంధం. ప్రకృతినీ మనసునూ కలిపే పూల వంతెన! "బొన్సయి" అణువులో వికాస జగం, సృజన మినీ ప్రపంచం, ప్రతిరూపం, నిజ చేతన చిహ్నం.

పూల వని సంగ్రహ రూపం లాగా 'బొన్సయి' ప్రతీకాత్మకమైన భావ జాలంతో మనసును సుందరమయిన ఆలోచనా ప్రపంచానికి దారి తీస్తుంది. కళాత్మకమైన

మనో రూపాన్ని అవగతమొనరిస్తుంది. కళాభిజ్ఞతకు చోటు కల్పిస్తుంది. నివాసానికి మనిషిలో నిహితమయిన విశేష స్ఫూర్తికి నిలయంగా భాసిస్తుంది.

పారిశ్రామిక వాతావరణంలో ఇది ప్రకృతి స్పర్శతో కమనీయతకే కాదు. మానవతా మనోజ్ఞమైన గంధంతో బంధం నిలుపుతుంది. కవిత్వంలో దీని స్థానం అనితరమైంది, స్వేచ్ఛా జీవన రూపానికి నిదర్శనమైంది.

## స్వేచ్ఛా మేఘం

ప్రకృతిలో జలదం నది తరువు కుసుమం స్వేచ్ఛకు ప్రతీకలుగా వెలసాయి. జీవితంలో తటస్థపడే ప్రతి వస్తువు అంతో ఇంతో స్వేచ్ఛా ధీనమై మానవ హృదయాన్ని బంధిస్తుంది. ప్రత్యేకతను చూపిస్తుంది.

స్వేచ్ఛా మేఘం ఈ కోవకు చెందింది. మేఘం గురించి విఖ్యాత వ్యాఖ్యాత మల్లినాధ సూరి “స్వేచ్ఛాధీన విగ్రహస్సన్” అంటాడు. మేఘాన్ని స్వేచ్ఛా జీవన పుట బంధంగా భావించాడు. స్వేచ్ఛకు ప్రతీకగా, ఆర్ద్రతకు చిహ్నంగా సాహిత్య సహృదయుల దృష్టిలో కదలుతుంది.

**“అవనిపై జీవన పుట బంధం**
**పై కెగసి దృక్ప్రసార రేఖపై జలదం**
**గగనంలో పవన సహాయంతో మేఘం**
**భావితమై స్వేచ్ఛా ధీన విగ్రహం ఉదారమై” నిలచింది**

**ఈ మేఘ రూపం ప్రయోజనం, ప్రాణ హేతువులతో కూడింది**
**ఇది కిందకు దిగదు, తేలిక గుణ కలనంతో**
**ఆకాశంలో స్వేచ్ఛలో ఉరుముల ఆలాపనతో**
**మెరపుల సూచనలతో తలపుల వర్షధారలతో**

**ఆపదలూ బాధలూ చకితంగా ఉండకపోవు**
**ఋతు చక్రం ప్రభావం! బ్రతుకులపై అంతో ఇంతొ!**
**ఉదారమైన ఘన చరిత్రతో మేఘం కదలుతుంది**

**ప్రమోద హృదయంతో మానవ జీవితాలు గడచేను**
**పవనం మేఘానికి ఆయువు నింపుతుంది**
**దూరం కదలే కొద్దీ స్వచ్ఛత కవకాశంతో**
**దాహంలో ఆకలిలో ఆశా మయ రూపం పైరు పంటలు**
**మదిలో ప్రతిఫలిస్తాయి, ఎప్పటికీ**

## స్వేచ్ఛా పవనం

స్వేచ్ఛా పవనంలో గాలి స్వేచ్ఛకు సంకేతం. మంద్ర మధ్య తీవ్ర స్థాయిల్లో సంచార భేదాలు కలిగి ఉంటుంది. ప్రాణ నాదం నుండి స్థూలమైన గాలి వరకూ అనివార్యంగా బ్రతుకునకు ఆయువు నిచ్చేను. గాలి లేని ప్రదేశం నిర్జీవం. ఉచ్ఛ్వాస నిశ్వాస క్రమం మొదలుకొని ప్రక్రియ జీవిత మున్నంత వరకూ సాగుతుంది.

ఇక దైనందిన జీవితంలో పవనం 'పునాతి ఇతి పవనః' అని పవిత్రం చేసేది. శుభ్రం చేసేది ఎప్పటికపుడు కాలుష్యాన్ని తొలగించి శుచిత్వానికి దోహదం చేసేది. భౌతిక – మానస స్థాయిల్లో దీని అవసరం ఎంతో ఉంది. ఇది అనివార్యమైంది

1) బోన్‌సాయి 2) స్వేచ్ఛా మేఘం 3) స్వేచ్ఛా పవనం. ఈ మూడు సృజన కృతులు చిన్నవి. అయినప్పటికీ జీవనంలో, సమాజంలో ప్రాముఖ్యాన్ని సంతరించుకున్నవి విశేష ప్రాధాన్యాన్ని పొందాయి.

ఆధునిక యుగంలో ఈ దృష్టి తక్కువ. వీటి ప్రభావం – పర్యవసానం – గుణాత్మకంతో కవిత్వానికి అనితరమైన శోభ విలసిస్తుంది. సామాజిక దృష్టిలో దార్శనికత – సమస్యలు పరిష్కారాలతో పాటు ఈ సౌందర్యతత్వ కోణంలోనూ ఆలోచన ఆంతరమైన సుస్థితికి దోహదం చేస్తుందనడంలో సందేహం లేదు. ఈ అనుషంగికమైన స్థితి చేత సృజన రూపం మరింత శక్తివంతం కావడం జరుగుతుంది అనుభవాత్మకమయింది.

చిన్న చిన్న సృజన రూపాలు మొక్కలు, పలు విధాలయని రంగులతో ఆకృతులతో సమాజంలో ఎదురయ్యే పుష్పాలు మెదలుతాయి. ఇవి మానవ మనో రూపాలకు చిహ్నాలుగానూ నిలుస్తాయి. ఒక్కొక రంగు కొన్ని రంగుల కలయికచే ఏర్పడే ప్రత్యేకతలు

జీవన వ్యవహార స్థితి గతులను తలపుకు తెస్తాయి. "బోన్సయి" కళాత్మకతను అలంకార సౌందర్య శాస్త్ర శోభితంగా మనుషుల స్థాయిని, శాంత భావ రమణీయతను ప్రతిఫలింపజేస్తాయి. ఈ కృతిలో దృశ్యాలు చూచే కంటి చూపులో తేలే సౌందర్య స్పందనల్ని ప్రభావితం చేస్తాయి.

"స్వేచ్ఛ" అనగానే మేఘం – పవనం మొదలైన ప్రకృతి శక్తులకు కవిత్వంలో ఏలాంటి స్థానం లభించేదీ స్ఫుటంగా గోచరిస్తుంది. భూమిపై మట్టి అంటకుండా ఆకాశంలో విహరించే, విలసిల్లేవి మేఘాలు! మానవ జీవనానికెంత అవసరమో, దాహం తీర్చడం మొదలు పంటలతో ఆకలి తీర్చేవి గానూ ఉపకృతికి నిలయాలయి అదొక మనుషుల బాధ్యతగా వరిస్తాయి. జలధార ఎంత ప్రాణాధారమో అనుభవాత్మకమై విలసిస్తాయి. రంగుల నుండి కాపాడే చల్లని వాతావరణంలోకి ప్రకృతి మారడం మనుషుల ప్రాణుల హ్లాద చరిత్ర విశిష్టమయింది. వికాస హేతువయింది.

ఇదే విధంగా పవనం స్వేచ్ఛా సంపన్న మయింది. శుభ్రమైన గాలి దీర్ఘాయువు కెంత అవసరమో వేరే చెప్పనవసరం లేదు. ఇది అనుభవాత్మకమైంది కంటికి కనిపించనిదయినప్పటికీ ప్రభావ స్పృహాలోలం అనుభవైక వేద్యమయింది. ఆలోచనలో అనుభవంలో ఆహ్లాదంతో సృష్టిలోని అసాధారణమైన ప్రభావ శక్తి గురించి హృదయానికే కాదు. మదికీ ఆనందదాయకం అవడం మహనీయం కాక మరేమిటి?

అపారమైన ప్రపంచంలో ఎన్నో వస్తువులలో నుండి ప్రతినిధులుగా మూడు వస్తు విశేషాలపై చింతనకు కవిత్వంలో స్థానం పదిలం! ప్రకృతి శక్తుల ప్రసారాలు కవి భావ జగత్తుకు విశిష్టమైన గుణాన్ని కలిగిస్తాయి.

ఈ కవిత్వంలో స్వేచ్ఛ కేంద్ర బిందువుగా, ఆలోచన అనుభవం కలిసిన మనో రూపంతో రాణింపుకు రావడం జరుగుతుంది. తెలుగు కవిత్వంలో ప్రకృతి వర్ణనంలో ఈ అంశం స్థూలంగాను ప్రతీకాత్మకంగా సూక్ష్మంగాను ప్రకాశమానం అవుతూంది. ఏ దేశమయినా ఏ భాష అయినా ఏయే మనుషులయినా ఇపుడయితే తనదైన అనివార్యతను భావింప చేస్తుంది. అవసరాన్ని తలపింప చేస్తుంది.

ఈ మూడు విషయాలకు పరిమితమైన సమాలోచనం మిగతా భాగాలలోని ప్రత్యేకత తెలుసుకొనే ఉత్సుకత, ఉద్దేశం, సత్ప్రయోజనం గుణాత్మకతను రంజింప

చేస్తుంది. కవిత్వం మౌలికంగా అనుభవ స్పృహాలోలం కావడం దీనికి పెద్ద పెట్టని కోటగా పరిణమించడం సహజం! మనుషుల మనో రూపాలెన్ని విధాలో కవిత్వమన్ని విధాలుగా ప్రవర్తిత మవుతాయి. కవికి మరో కవి సన్మిత్రులు. కవితకు మరోకవిత బంధు రూపం! ఎప్పటికీ.

రామ రాజ భూషణుని వసు చరిత్రలో ప్రకృతి ప్రాధాన్య విలసనం స్పష్టంగానే కాక కథ పౌరాణిక మయిన దయినా దాని నిర్వహణం అద్భుతంగా వెలసింది. ఇంతకన్నా ఎక్కడి కక్కడ రచనా సౌందర్యంతో ప్రబంధాలలో మహాభారత కవులలో సాహిత్య వేత్తల్ని ఈ దిశలో ప్రవర్తింప చేస్తుంది, ఆలోచనకు పురికొల్పుతుంది.

ఆధునిక యుగంలో రామాయణ భారత మూలాలతో కవిత్వంతో కొంతమేర గుప్తంగా సామాజిక కవిత్వంలోను అలరిస్తుంది.

'బొన్సయి', మేఘం, పవనం మూడు అంశాలతో వ్యక్తి వికాసం సమాజ సంస్పృహలతో దేనికదే సాటి అన్నట్లు ఉంటుంది. ఈ కాలంలో జీవితాలు ఎప్పుడూ లేనంత విపులతలతో ప్రయోజన తత్పరతలతో మనసును మేల్కొలిపి ఉంచే ప్రయత్న శీలంతో కొత్తదనాన్ని సంతరింప జేస్తూంది. ఒక్క మాటతో చెబితే ప్రకృతి శక్తి భూమికలో జీవన దృశ్యం అనుభవంలో ప్రత్యేకతలతో హృదయ తర్పితంగా రచన శబ్ద మహిత మవుతూంది.

అక్షర యానంలో కవిదే కాదు, పాఠకుల శ్రోతల మనో రూపం! సుధీర్ఘమైన ప్రయాణానికి శ్రీకారం చుడుతూంది. ప్రకృతితో సమానంగా సమాజంలోని జీవన వాస్తవాలు మనిషికి తన చరిత్రను స్మరింప జేస్తాయి. మనిషి చిట్ట చివర కోరే సుఖమూ, శాంతి, తృప్తి, సంస్కృతితో హ్లాదకరమైన సంస్కృతి వాతావరణానికి దోహదం చేయడం ఇది అపూర్వమైన అనుభవ భాగ్యం.

'మెరపులు తలపులు' రెండూ ఒకటి గగనంలో క్షితిజావృతమై మరొకటి మనుషుల మేధలో పాత్రలను నిర్వహించేది. ఇదీ కవిత్వంలో ప్రతిభాసిస్తుంది. చీకటిలో ఉన్న వస్తువుల్ని అప్పటికపుడు గ్రహింపచేస్తుంది. అభిజ్ఞను స్ఫూర్తికి తెస్తుంది. ఇది వర్షాగమన సూచిక. ఆర్ద్ర భావ రూపానికి ప్రాతినిధ్యం వహిస్తుంది. తలపులు అంటే ఆలోచనలు, స్మరణైక శీల సంపన్నాలు, కావ్య జగత్తుపై గొప్ప ప్రభావాన్ని నెరపేది.

మెరపులలో కన్నా తలపులలో విషయం విశాలతను పొందేను. అస్తితను వ్యక్తి రెండిటిని విడివిడిగా విశ్లేషణలో చూచేను. ఆకస్మిక ప్రత్యవ భాసాన్ని రూపు కట్టిస్తుంది. కవిత్వమెన్ని విధాల కోణాల్ని చూపవచ్చునో అన్నిటిని ముందు పరచినట్లు ఉంటుంది. ఇది ఆంతరమయింది. ఆలోచనా పూర్ణమయింది. పైకి కనిపించని ప్రకాశ రూపాన్ని కలిగింది. దీనికి ఆంతర దృష్టి అవసరం దీని చేతనే విమర్శలో విషయానికి బలం వస్తుంది.

మెరపులు తలపులు ప్రధానంగా బయటికి చూపేకన్నా లోన దర్శింపజేసే సాధనాలు. ఈ అంశాల చేత అధికమైన ప్రభావ శక్తి ఉన్మీలితమవుతుంది. తెలుగు సాహిత్యంలో ముఖ్యంగా కవిత్వ విషయం ఈ అంశాల్ని అధ్యయనం చేయడం వీటిని అన్వయం చేసుకోవడం ఉపయోగితను పొందడం నలుగురిలో ప్రపంచ స్థాయిలో తల ఎత్తుకొని తిరగ జేస్తుంది. ప్రకాశవంతమయిన మానసికమయిన స్థితిని చేకూరుస్తుంది.

**– మాదిరాజు రంగారావు**

స్వేచ్ఛా కవిత్వం - X - 136

# కవిత సర్వ స్వతంత్రం

## దీర్ఘ కవితలు

మాదిరాజు రంగారావు



**2024**

రసధుని

సాహితీ పరిషత్తు

శాంతినగర్, హైదరాబాద్-28.

**SWECCHAA KAVITHVAM**

(Free Verse)

**X - 136 KAVITA SARVA SWATHANTHRAM**

**X - 136 కవిత సర్వ స్వతంత్రం**

by

Prof. Maadiraju Ranga Rao

© Dr. M. Santhosh Kumar

Y.P. 2024

*Presented*

*to*

*Smt. M. Indira*

*my wife*

*with*

*Blessings & Best Wishes*

*on*

*her Birthday*

# పీఠిక

స్వేచ్ఛా కవిత్వం. ఇది అలరించే కిర్మీరం. వికాస బంధువు.

కవిని గురించి కవిత్వం గురించి వాటి స్వతంత్రమైన స్థానం గురించి ఎందరో వివరించారు. దీని స్థానాన్ని ప్రయోజనాన్ని ప్రస్తుతం జ్ఞాపకం చేయడమే ప్రస్తుతోద్దేశం.

స్వేచ్ఛా కవిత్వం గురించి చాలా సందర్భాలలో వివరించడం జరిగింది. ఎప్పటికప్పుడు కొత్త రూపం వహిస్తుంది. నడిస్తుంది. ఇందులో జీవితంలో అనుభవాత్మకంగా ఎదురయ్యే చూచిన వినిన చదివిన అంశాల్ని కేంద్రంగా చేసుకొని కవిత్వ రూపంలో ఆవిష్కృతమయింది. కవికి ఉన్న స్వతంత్రం, ఇప్పుడే కాదు పూర్వం నుండి చర్చితమైన విషయం మనసులో మెదలడం సహజం. ఈ విషయాన్ని ప్రక్కకు పెట్టి ఈ కృతిలో 1) వర్తమాన జీవితం 2) సమాజం 3) సంప్రదాయ బలం 4) ఆధునిక – స్వేచ్ఛా సంకల్పాని కనివార్యాలుగా దృష్టికి వస్తాయి.

ఈ ఆధునికం ఎంత మహా శక్తివంతమైనదంటే ఇది కవుల దార్శనికాన్ని కవిత్వంలో కళాత్మకతనేకాక ప్రయోజన పరంగాను ప్రభావితం చేయడం జరుగుతుంది.

మానవ జీవితం – మారే సమాజంతో పాటు వ్యక్తిలోని వ్యక్తిత్వ రేఖలలో అనితరమైన ఆకర్షణ దృష్టికి వస్తుంది. ఇది అంతో ఇంతో అతీతమైన తత్త్వికమైన శోభాకృతి కదలుతుంది.

చైతన్య స్ఫోరకమయిన అంతరంగ ప్రకాశాన్ని సూచించడం జరిగింది. ఒక్కొక కవిదీ కవిత్వానికి సంబంధించిందీ రెండు భాగాల కలయిక చేత ఏర్పడే మానవతా రూపంతో పాటు ప్రగతి శీలమైన మనోరూపం జీవన లక్ష్యంతో సమాహితమైంది. ఇది 1) వ్యక్తిత్వ విశ్లేషణం 2) సమాజ వివేచనం 3) విశ్వ చేతనతో సమాలోచనాని కందుతూంది. ఇందులో విషయం స్థానికం నుండి ప్రపంచం వరకు విశాల భావనా ప్రసారాన్ని గమనించవచ్చు.

తెలుగులో సాహిత్య విమర్శకు Challenging task ఎట్టెదురుగ ప్రశ్నావళి నిలుస్తుంది. ఎవరి జవాబు వారిదే. ఎవరి కవిత్వం వారిదే. ఎవరి వ్యక్తిత్వం వారిది కావడం సహజం. ఎదురుపడే కిర్మీరం, ప్రజాస్వామ్య, సామ్యవాద దార్శనికం ఫోకస్‌లో

‘ఆరు రుతువుల ప్రభావోన్మీలనం సమాహితం
నవ రస భావ సమీకృత లోకనం జన హృదయం
వర్తమాన జీవన ధునిలో నిజ చేతన నవ కృతి
దార్శనికం, ప్రజాస్వామ్య సామ్యవాదం ఫోకస్‌లో”

– మాదిరాజు రంగారావు

# 1. అపూర్వం

భాష ఏదయినా దేశ మేదయినా సంస్కృతి వేరయినా
కవిత ! స్వేచ్ఛామయం స్వతంత్రం! అక్షర నిజభవం
అంతర్వ లయాలతో, ఇది మానసిక నిలయం
అనుక్షణం ప్రతి అనుభవంలో పూర్ణతకై ఆరాటం

సృజన శక్తిమయం, సంప్రేరణ నవం
నైక ప్రయోజనాలతో విశాల విభవం
శబ్ద సమాహితమైన పటంపై జన దృశ్య
ఆంతర విషయాలతో ఇది సద్యో భవం

చింతనలో మరో స్వరం ఒక నాటితో ఆగదు
నిరంతరం సాగుతుంది, నాల్గు దిశలు చుట్టీ

ఆవిష్కారానికి కారణా లెన్నో
ఒక్కొక్కరిలో ఒక్కొక విధంగా
ప్రవర్తమాన మవుతాయి సూక్ష్మంగా
దీని స్థూల పర్యవసానం కవిత్వం

ప్రయోజనం లక్ష్యంతో ముడివడి ఉండేను
స్థూల సూక్ష్మ స్థాయిలలో పరచుకొనీ శబ్ద గతం
ఎవరికి వారు ఏ క్షేత్రానికది స్వతంత్రమయిన స్థితిలో
స్వేచ్ఛా జగత్తుకు పూర్ణత చేకూరాలనే కోరేను

గగనం తోటలో విరిసిన తెల్లని మల్లెల వలె
జలధిలో దూకిన చంద్రబింబం ప్రతి ఫలనంతో
పైకెగసిన చిమ్మిన నీటి తుంపురుల వలె
నింగి మేడ బయట గోడల గూడులలో, దివ్వెల వలె

చూపులోన భేదాలెన్నొ ! మానసికంగా
అన్ని తీరులలోన వాస్తవాకృతులొకటొకటి
పగలు అన్నం దొరకని స్థితిలో వెన్నెల రాత్రిలో
నిరుపేదకు కనబడేను చుక్కలు మెతుకులవలె

ఈ దృశ్యం నీది నాది అందరిది ప్రపంచంలో
లభించేది! ఉదారత లోనా?హక్కుల సాధనలోనా?

# 2. నిరీక్షణం

సృజన కాల రచనా సందర్భంలో ఇది మనో భవం
మనిషిలో మానవ శక్తి ప్రసారానికి ప్రేరణం అభి నవం

విశాలమయిన లక్ష్యంతో నైక ప్రసారాలతో
ప్రయోజనం ! మానవ సంస్కృతి శిఖరాన్ని పెంచేను
పేద నుండి అన్ని అమరిన స్థాయిలోని వారి దాకా
సమ భావనతో అందరికీ స్వాగతం లభిస్తుంది

రుతు భేదం లేని అక్షర సాధనంతో కవిత్వం
స్వేచ్ఛా గతిలో పూర్ణత సాధించాలనే తొందర
ఏది పూర్ణత అక్కడి వరకు ఎంతగా ? ఎప్పుడు?
జవాబులు బయటి నుండి వచ్చే అంశాలతో కూడీ

ఎవరూ ఎవరిలో సగం కాదు పావు కాదు
భాగం కాదు స్వయం కృత జీవన భాగ్యం తోనే
పరిపూర్ణత, సంపూర్ణతకై మనసులో చేతనతోనే
ప్రతిభ చేత మనిషలోన శక్తి ప్రసారం తోనే సాధ్యం

నిర్వహనంలో కవి పాత్రకే ప్రాధాన్యం
సృజన కళ కంకితమయి ఎవరి నైపుణి విధం వారిది
కృతిలో ఎంతో కొంత! తృప్తి సంతోషంతో
రెక్కలపై ఎగరజేసేది మనో గగనం లోనే

రాత్రులు విరామం! శ్రమ జీవన గణాలకవసరం
ఉదయ కాంతిదే పరిశుభ్రమై పనులకు సంసిద్ధంగా
రాత్రులు చల్లదనం మెత్తదనం హృదయాలకవసరం
కనులు మూతబడీ తెరపిడి పడదం మనిషికి ముఖ్యం

రణరంగ మయినా మారణ తేజో వలయ మయినా
ఇతి హాసమొ కావ్యమొ! అవతరించవలసిందే
విజయ మయినా కూటమిలోను స్థానం రావలసిందే
కవి కోరే దార్శనికంతో ఆదర్శం కావలసిందే

శిశిరం వస్తుంది, చెట్టు ! దీనంగా హీనంగా ఉండదు
గ్రీష్మం వస్తుంది మనుషులు మబ్బును దూషిస్తూ తిరిగేరా?

# 3. ఏ భేదం లేకుండా

ఈ దేశం ఆ దేశం ఈ మనిషి ఆ మనీషి
భేదం లేని ఆలోచనలతో సరికొత్త ప్రపంచం

విషాద ఛాయలు క్రమ్మిన సమాధిపై
తొలకరి చిరు జల్లులతో సృజన భవం
కవిలో తాదృశ సమాజ విషయాల బింబం
వికాసశక్తిని ప్రకాశ రక్తిను బయటకి తెచ్చేను

ఇది సద్యో నిర్గత సృజన కృతి కళాత్మకం
తరతరాలకు పనికి వచ్చే వెలుతురు ! నిజరూప
చీకటి రాత్రులతో పని లేనిది, అక్షర నవ తేజం
జీవన శాఖాకీర్ణం నుండి మానస తేజో బంధం వరకు

ఇదొక సద్యో జీవితం ! శబ్ద విలసనంతో భావ జగన్మయం
రాత్రిలోని పైని చుక్కలు నుండి ధైర్యం వెలిగేను
ఉగాది వస్తుంది ప్రతి వత్సర మొక పేరుతో
అరవయి ఏండ్లు మానవ జీవన చక్ర భ్రమణం
మోదం విభవం సన్మతితో కలిగే విజయం
కోరికతో సుమ మాలాలంబిత మయిన ఫాలంతో

గుండె బలం! మతి విభవం ! ఎక్కడయిన ఒకటే ప్రభావం
కోరే మనిషిలో సృజన బీచం బయటి మొలిచేను
స్వేచ్ఛా చరణ పరిమళ లహరిలో కవిత్వం
స్వతంత్రమయిన జన చేతన ఉపజ్ఞచే సృజన భవం

ఇరువైపుల మనిషిలో ధైర్యంతో పాటు భయం
ఆరోహణంతో అవరోణంలో సమాజ చలనం

భయం వదలి జయం కోరి నడక సాగవలసిందే
నిజం తెలిసి మార్పు కోరి బ్రతుకు పండవలసిందే

అగ్ని పర్వతమయినా పైనుండి క్రిందికి తరలే
జలపాతంలో చల్లదనం ఆర్ద్రత ఉండి తీరుతుంది
కష్టంలో నష్టంలో బాధలో ఆర్తిలో కలహంలో
మలుపులు తిరిగే చరిత్ర లక్ష్యం నవ సమాజ సంస్కృతియే

# 4. సమ దర్శనం

కవిత బహు స్వతంత్రం ! సమదర్శన మహితం
నిప్పులపై నడచే మనిషి నుండి
నీలమేఘ రూపం ఆగమనం దాక !

జలధి అలల తలలపై మెత్తని అడుగు పడే
విశేష చరిత్రలతో మనుషుల వరకూ
దేని కయినా సిద్ధంగా మనసులతో ఎవరికి వారు

వ్రాసిన కవి గళం నుండి వినాలని ఉత్సుకత
అదే కవిత! మరొకరి స్వరం నుండి మరో విధం
సూక్ష్మమయినది అనుభవ రేఖ ఏర్పడేను
అర్థ బలాన్ని దాటే ! భావమయం ఈ జగం

పఠనం శ్రవణం మననం దేని హద్దులు దానివి
గళగళానికీ భేదం ! తాదాత్మ్యంలో సహజం
ఇది విశాలమైన అనుభవ లోకం అందరికీ
కళాత్మకమయిన సంస్పృహతో అపరిహరణీయం

కవిత అంటే రుతువులన్నిటినీ మ్రింగేను వసంతం
మబ్బు నుండి చల్లని తటిత్ రేఖానుభవంలా ప్రభావం
ఛందో బద్ధమంటే ! జైలు నియమం కాదు
సుహితం సుగమం సుపథం కోరే స్వయం నిర్మితం

సమస్య నలంకరించుకొని ముంజేతికో మెడలోనో
పూల, దండ పైన దృష్టి మనిషిని మరపించేను
ఆట పాటలతో వీధులలో నేతల కాలంలో స్నేహం
ఈ కాలానికి నప్పిన ఉద్రేకంలో మార్పులలో

రాజకీయ తంత్రంతో చతురతల ప్రభావాలతో
కవిత్వ మిపుడు సరికొత్త విలువలతో ప్రత్యక్షం

తెరచిన జీవన గ్రంథంలో అక్షరాలు ! ఏ రోజూ ప్రతి పేజీలో
తడిసిన కన్నీటి చుక్కలతో నిశ్శబ్దంగా విశ్వమయమయ్యేను
క్రియలో ఉత్సాహం ఇనుమడించి అనలమై తీవ్రమై సమరమై
దహన దృశ్యంలో మానవం సరికొత్తగ సహజ దృష్టిని ప్రేరేపించేను

# 5. సమాజ చలనం

కవుల నుండి విశేష తంత్రాలతో కవితలు
మనిషి మనిషి కొొక పసందు, వ్యక్తిత్వంలో భాగం
చీకటిలో కనిపించని స్థితిలో రాత్రివేళ మాట
పయనంలో పడవలానో బ్యాటరీ పోకస్‌లానో

గుహా నిలయాల నుండి శిల్పా రాగాల దాకా
సుఖా పాదక రూపాలొకటొకటీ, ఉన్నతిలో
ఊరు వాడ పట్టణ మెచ్చుటయిన కలుపుకొనీ
కవిత బ్రతుకు తుంది మనిషిని బ్రతుకగ చేస్తుంది

గాఢరాత్రి ! మెరపుతో పిడుగు భయం పోయేనా?
అక్షరాలగా సూత్ర బంధనంతో కవిత అపూర్వ విషయం
కవిత తలుపులు తెరవబడీ ఎందరికో
స్వాగత ముఖాన్ని కనిపింపగ చేసేను
తాను నడుస్తూనే నడిపింపగ చేసేను
చరిత్రను తన బుజాలపైన నిలుపుకునేను

మనిషి మనిషినీ హ్లాదమయం చేస్తూ
సందేశానికి బహు సన్నద్ధం చేసేను
చరిత్రలో బయట పడని వాస్తవాల్ని
రేఖా చిత్రాలుగ నిలిపేను అక్షరం

నిజరూపం అందించే యత్నం ఫలించేను
విజయ భావ జగంలో భ్రమింపగ చేసేను
యశో రూప మమరడమొక విభవం
సహజమైన సుందర భావ జగతికి నిలయం

చరిత్రలో పీఠాన్ని వాహన మర్యాదలతో తీర్చి
కిరీటం తొడిగిన రాజరికం కనబడ చేసేను

చేతిలో ఆయుధమవసరం లేకుండా
విజయం సాధించిన ఘట్టాలెన్నో ! రాజ్యాలెన్నో
వినువీధులలో పక్కనే శాంతి స్వరం స్వనిస్తూ
విప్లవ గళ ధ్వనులు ఉదయం సాయం సమాంతరంగా

# 6. పిల్లల సందడిలో

ఒక పిల్ల ఏరు అంతలో క్షణాల కొనలపై
వరదలుగా ప్రవాహోద్రగతను ప్రకటించేను
వెచ్చని రవి కిరణంకై ఆరాట పడేరు
చల్లని చేతులతో దీవించాలనుకునేరు

చేతిలో వేడి వేడి టీ / కాఫీ కప్‌లకై
పెదవులపై గళం దిగే కోష్ణ రుచులకై
చూపులెదురు చూచేను; బీభత్స ముద్రల మధ్య
సిగరెట్ వెలిగించే! పనిలో నిమగ్నమయ్యేరు

పసి పాపలు వెచ్చదనం కయి హత్తుకునేరు
వృద్ధులు చింతనలో చితుకులనంటించేరు
కవులకు కవిత ఒకటే చాలు ! ఏ కాలానికైనా
సహకారం సమభావం సహజీవన రోచులతో

పిల్లల్ని ఇల్లు దాట రాదనీ శాసనం
పెద్దల్ని గడప దాట రాదనీ సునియతం
కథలు నింపుకొనీ ఏండ్లు గడచిన మాట చరిత్ర
విజయ గాథలు ఒంపుకొనీ బ్రతుకులు నిలచినున

తన చుట్టూ ఉన్న వాస్తవమూ దార్శనికంలో
అనుభవంలోనిది తనలో ఇముడ్చుకోవడమే
కవితలో కవి చేసే పని ! శిల్పవంతంగా
శబ్ద భావ జగదను పంధానం ఈ కళ దివ్యం

చిన్నదొ పెద్దదొ విస్తృతమొ సుదీర్ఘమొ కవితలు
ప్రకటిత మవనంత వరకయితే తనదయ్యేను
ముద్రిత మవడంతో సమాజ పరమయ్యేను
విత్తు నుండి రూపం దాక సద్యోభవం విశ్వమయం

ఎవరి చేతి కందితే అది కొత్తగ ప్రవేశంతో
కొత్త మనిషి పరిచయం వలె గుప్తంగా ఆప్తంగా
మనిషిని మేల్కొలిపి ఆచరణంలోనికి దింపేను
అది నది జలధి పరసి బావి ఏదయినా కావచ్చు

## 7. అనుభవ గతి దాటుతూ

మేఘం రావచ్చు తరలి పోవచ్చు; అందకుండా
మనోహర దృశ్య ప్రపంచంలో భాగమై పోవచ్చు
శబ్దంలో అర్థం దీప తోరణమై
దృష్టిని ఉత్సవ కళతో రాణింపగ జేసేను

ఈవల ఒడ్డున నిలిచిన మనలను
ఆవల ఒడ్డుకు చేర్చే సంకల్పం
ఉదార చరితకు ప్రేరణ గుణ పవనం
అక్షర శక్తికి జీవన రుచి నిచ్చేను

పదపదం అగ్ని కణమయి ఎగరవచ్చు
విప్లవ భావనతో నడిపించ వచ్చు
హతం చేసేది, కాదు
పొంతన కూర్చేది, అవును
భౌతిక మానస స్థాయిలతో ఆధునికం
సుఖ సంపద కోరేను! ప్రపంచీ కరణం
పావురాయి ఆగమనం శాంతికి సంకేతం
మృగరాజు, ఉత్సేకం బలావహం ఈ ఇలపై

నాల్గు దిశల నుండి తన స్థానానికి మనిషి మనిషికీ
చలనం సహనం లక్ష్యం తోనే శ్రేయోలక్ష్యం
ప్రవాహాన్ని ఆప గలిగే దెవరని? మట్టి! విలలు కలసీ
తరంగాలు ఆపగలిగే దెవరని? ఆ చెలియలి కట్టయే

పోయేదానికి ఏడుపు కన్నా !
వచ్చే దానికి సంతోషంలోనే
జీవన గమనంలో స్వరసుందర విభవం
సుమ వికాస జన మనోజ్ఞ సమాజ దృశ్యం

ఉదయం సాయం జీవిత చిహ్నాలతో కాలం
మోదం ఖేదం రెండూ తెలిసిన వాస్తవాలే
కల్పనలో తేలుతూ, స్మరింపజేసేను
అనుభవ గతి దాటుతూ సరింపగ జేసేను

# 8. మనిషి లేంది

మనిషి లేంది కవిత లేదు తోడు నీడ తప్ప
శూన్యమైన వలయంలో పరిభ్రమించేను జీవితం
వెలుతురులో తన నీడ ఒకటే ! సహ బంధువు
ఒంటరి నుండి ముక్తం చేసేనా? సమాజం

మనిషి నుండి కుటుంబానికి చోటు నుండి చోటుకు
నేను నీవు మనం అందరంతో విస్తృతమై వలయాలలో
వ్యవస్థిత మవుతూ, బంధం పెంచేను పలు వైపుల
వివిధ వస్తుజాలంతో మనిషికి ఉన్నత స్థానం లభించేను

చిన్న పిల్లలలో కోరిక ఎప్పటిదో! ఇప్పటికీ ఎప్పటికీ
ఎన్ని తరాలు గడచినా ఎన్ని యుగాలు వీడినా
చంద్ర బింబం హ్లాదమయం అందనే లేదు
అద్దంలో చూచి చక్ర భ్రమణంలో తిరగడమే

కవిత సర్వ స్వతంత్ర మన్న మాట మనో మయం
నవతలో శాంతి సమర్పకమై ఎదకు హత్తుకొనీ
స్వచ్ఛమయిన స్వరంతో శుభ్రమయిన మాటతో
కదలే సంతోష లహరులపై అడుగులు వేయాలని

దేశమనీ జాతి అనీ భాష అనీ భేదంలేని సమాజం
ప్రజాస్వామ్య సామ్యవాద దార్శనిక ప్రకాశంలో ఈ తరం
సర్వం యంత్ర మయ మయిన సమాజ శ్రేణులతో
కవిత సర్వ స్వతంత్రమైన స్వేచ్ఛా సందర్భం ఉగాది

ఉప దేశానికీ సిద్ధాంతానికీ నిజ తత్వానికీ
మధ్య దాటరాని అఖాతాలు ఔ పయనంలో అడ్డుగా
ఇది పూడ్చే దాని కన్న వంతెన పైనే జనం దృష్టి
బహుళార్థక సాధకాలు సమ సమాజ ప్రగతిలో

రవి దగ్గరికి చేరేది లేదు చంద్రుడు దిగేది లేదు
ఉన్న చోటు ! భూమిపైనే చూచేదిఅద్భుతాలొకటొకటీ

ముందు అగ్ని శిఖలు చెలరేగేనని
తలపై పొంచి ఉన్న జలదం వేచి ఉండేనా?

# 9. కాలాన్ని తన వశంలో

గాలి కదలని చోట మనిషి ప్రాణం నిలిచేనా?
నీరు ఎరుగని చోట భూమి జ్వాలాకృతి అయ్యేనా?
నీరు లేని చోట ! ఎడారిలో ప్రాణానికి ముప్పుగ
బ్రతుకుల జాడలేని జీవన వ్యవహారం సాగేనా?

గగనం లోనే ఏ రహస్యమయినా ? దేని ఉనికి అయినా
తెలియని సమాజ శక్తులతోనే ఏ విజయ మయినా
కర్షక కార్మిక శ్రామిక వృత్తులు భేదాలెన్నో !
ఎక్కడికక్కడ మానుష ప్రగతిని ప్రశ్నకు గురి చేసేను

సర్వ స్వతంత్రం తోనే కవితకు ఆదరణం సంఘంలో
స్వేచ్ఛా రాగంతోనే వ్యక్తిలో సమాజ బల సంపద

కవిత జాడ లేని వ్యక్తి లేదు, సంఘం లేదు
శూన్య భావ జగంతో ఎదిగేరా? మనేరా?

పర్వత శిఖర పంక్తుల నుండి మహానది ఒడ్డున
మనిషి రూపం కదలికలు ! సృజనోన్మీలనంతో
నీడను నమ్ముకొని చెట్టు క్రింద ఇల్లును వదలేరా?
దీపం వెలిగేనని రాత్రులు చీకటులను మరచేరా?

చీకటిని ఛేదించే ప్రజ్ఞ ఉన్న మానవం వెలుగై
మనిషిలో నిర్భయతను ప్రగతిని సాగించేను
ఏ రోజూ వస్తూ పోయే వెలుతురు చీకటులతో
ఆషామాషీ కాదు, ఆటల సందడి కాదు, బ్రతుకులు

కవిత ఎప్పటి నుండో ఉన్నది మంత్ర తంత్రం కాదు
విపణి వీధిలో పరచిన వస్తు చయం కాదు
తల్లీనం తాదాత్మ్యయంతో నిర్దిష్ట యశో రూపం
సమయం సంస్థితి విజేత చర్యలతో శబ్ద భవం

భద్రత రక్షణలకు ఆయుధ మొక పదం
మానస పరివర్తనలో కీలకమైనది నిత్యం
లౌకిక జగతిని పాలించే నైతికంతో మానుషం
కాలాన్ని తన వశంలోకి తెచ్చే యత్న మెప్పటిదో?

# 10. ఏ కవి అయినా

ఏ కవి అయినా ఎచట నయినా సందర్భమేదయినా
కోరే దొకటే! జీవన గతిలో మానుష చింతనలో
ప్రకాశమాన రూపం! హృది స్పందన కళతో
ఏ రూపంలో నయినా! ప్రకటితమై అక్షర యోగంలో

ధనం బలం కీర్తి స్ఫూర్తి భౌతిక మానస స్థాయిలలో
ప్రతి దృశ్యంలో మానవ జీవన దృశ్య రూపక భేదం
మిత్రత బంధుత విజ్ఞత లొకటొకటీ శిఖరాలుగా
కిందికి దిగే అనుభవ జలధారలతో నిండీ

ఇక కావలసినదేమిటి? అనిపిస్తుంది జీవితంలో
పై పొరలో సమాజ జీవన వైవిధ్యం సౌముఖ్యం
లో పొరలో మానస భావనలో అతీత నిర్మాణం
పైన సూర్య తేజం క్రింద భూమి కండ బలం

అదుపు తప్పే సమాజాన్ని క్రమ గతిలో నడిపించడం
విపణిలో పరచిన వస్తువులన్నీసంచీలో వేసేరా
కవిత్వమంటే ప్రదర్శన శాల కాదు నిజానుభవ విలోలం
అవసరానికి ఆయుధం ! ఆశీః ప్రసారరుచిర రేఖలతో

మానస పరివర్తనచే గుణాన్ని సారించవచ్చు
మిసైల్‌కు దీటుగా శబ్ద విస్ఫోటనం జరగవచ్చు
స్వార్థ చింతనలో మకుటం పక్కకు తొలగవచ్చు
జనరుచి నవ యుగం పుస్తకం పుటలు రెపరెపలాడేను

కవిత మాటలాడుతుంది, దిశా చక్రం చుట్టూ
సహృదయ రూపాలను పలకరిస్తూ ఒకటొకటిగా
కవిత ప్రవహిస్తుంది మానవ క్షాళన సంస్పృహతో
దేశాలను దాటి నవ మానవతను మేల్కొలిపేను

కవిత ఎవరి ఒరపిడకీ రాపిడికీ లోనుకాదు
తన దయిన ప్రకాశమాన, వర్ణ సంగతితో విశిష్టం
వ్యక్తిత్వంలో కవి ఆంతర నూతన చేతనతో
అక్షయమౌ అక్షర నిజ గంధంతో బంధంతో

# 11. అతీత శక్తియై

స్వార్థంలోనొ వ్యర్థంలోనొ లాలసతో మరో మనిషిగా
కనిపడేది మనిషే మానవతా పూర్ణమైన ఆలోచనలో
సమాంతరమయినా పోటీలోనో వ్యతిరేకంలోనో
స్నేహమయినా బంధువయిన శిష్టులయిన దివ్యులయినా

ఎవరికి తోచిన వచ్చిన మెచ్చిన అర్థం వారి వరకు కాదు
ఇది అందరికీ తెలిసిన వాస్తవమై పూలు పూయవచ్చు
ఎక్కే మెట్టు అంది విజయం తాననుకున్న చోటుకు
దిగే మెట్టు తాకి ఓటమి నుండి అనుకోని చోటుకు

యాతా యాత కేంద్ర నిలయంలోకో నికేతనంలోకో
ఉన్నంత వరకు తనది ! ఆపైన ఎవరి పరమొ అయ్యేను
కవిత! స్వతంత్రమైంది ముగియని స్వేచ్ఛా పథం తోడుగా
రెండూ ఉన్నంత వరకు శ్రేయానికి తలుపులు తెరవబడీ

ఏది న్యాయం? ఏది ధర్మం? ఎవరికి ఎంతవరకు ? ఎంతగా?
వస్తూపోయేవీ! ఎన్నో ముందుగ రికార్డు అయ్యేను కవితలో
ఎన్ని బరువులయిన వస్తువులయినా! భరించేను
ఈ సందర్భంలో కర్తవ్యం బాధ్యత ఎవరికైన తప్పనివీ

హ్లాదం వేదన రెండూ పాత్రల వ్యక్తిత్వాలలో
ఎన్ని ఏండ్లయినా అమరమై నిలిచేను కవితలో
గుడ్డి కళ్ళముందు వెలిగే దీపంలా
స్వతంత్రం కోల్పోయి, స్వేచ్ఛ తెలియని స్థితిలో
బాధ్యత గుర్తుకు వచ్చీ కర్తవ్యంలో మగ్నమవడం
మనిషిలో కనిపించని మనిషితనం చూపట్టేను
సమాజ చక్రాలను పని కల్పిత మయ్యేను
పనిలేనిది! శూన్యమైన మదిలో శిల్పాకృతితోనే

మనిషిలో కనిపించని నిజం కనబడేది చేతనతోనే
కాలంతో పాటు కవిత ఆగని సమగతితోనే

కాలంతో తాదాత్మ్యం లక్ష్యంలో తప్పని గురి
స్వేచ్ఛా కవితకు కాలాతీత శక్తిని ఒసగేను

# 12. ఘనకార్యం

అవసరాల నుండి ఆదర్శాల దాక విలువలలో మానవం
ఒకటి కాదు ఎన్నో దీనిని బట్టే వ్యక్తికి మారేను
ఎవరి శక్తి యుక్తి రక్తి వారి వరకు రంజితమయినా
వెనుక నుండి కలిసిన ప్రేరణతోనే, సమాజ స్థితిగతులు

ఒక తరువో ! గిరియొ! వ్యక్తియొ! విజయమొ!
ప్రతి మనిషిలో హృదిలో శుభావహాలు ప్రత్యేకతలతో
ఆశీః ప్రసార రేఖలతో ఎదురుగ రమణీయ పదం
తనకు తెలిసినా తెలియకపోయినా కవితలో
ఉత్తేజక రూపాలెన్నొ దేశ అనుభవ సంపదగా మిగిలేను
గత స్మృతులలో భాగమై చరిత్రను మార్చేను
వీధులలో వివాదాలు నినాదాలు ప్రతీకార స్వరాలతో
కత్తి మొనల వాడిని మరపించేను ఆ సమయం

రాయిని విసరి, కత్తి దూసి బాంబు జార్చి మిసైల్ వదలి
వివిధ స్థానాలను తన వశం చేసుకోవాలనే వాంఛా బీజం
జరిగే వెన్నొ! తెలిసిన పరివర్తన సమాజంలో
ఎప్పటి కపుడు నవతను కోరేను, స్వేచ్ఛా కవిత్వం

స్వేచ్ఛా విభాగంలో సమాజ లక్ష్య చింతనతో
చెప్పవలసిన వెన్నొ! రాయవలసిన వెన్నొ! అసాధారణాలు
ఇప్పటి దాకా చేరిన రాసుల శిఖరాలపై కూర్చొని
నేతలు ప్రదర్శనలో రాజకీయ నిపుణత చూపేరు

అంతరంగ స్పర్శతో నవ మానవ సంస్పృహతో
స్పందమాన హృదయం తోనే జీవన గతి సార్థకం
బ్రతుకు బరువు తగ్గజేసే మానస రూపంతో ఇది
అమృతాయమాన మయినది, రస భర నవ జలదం

ఏ మనిషికామనిషి దృశ్యంలో కొత్త పాత్ర చూపాలనీ
ఉదయం భూమిపై నవ్వు ముఖంతో కనిపించే మనుషులు
రాత్రులు మట్టి అంటక ఒడ్డు నుండి ఒడ్డుకు ఊయెలపై
ఏరోజు కారోజు బాల సముద్రాన్ని దాటే ఘనకార్యం

# 13. స్వయం సృజన పథంలో

స్వయంలో తనదయిన యోజనలో బలమైన
ఇష్టమైన భవనానికి నిర్మాణానికి పునాది యోజనలో
బయటి అంతస్తులెన్నో; నింగి వైపు చూస్తూ
లోని అంతర్విభవాలెన్నో! వ్యక్తిత్వాన్ని బట్టి

ఇది జీవన భాగ్య స్థాయికి బహిరంతర్విశేషాలతో
మౌలిక రూపంగా నిలిచేను! ఆకర్షణ గుణంతో
మనిషిలో బ్రతుకుల పయి ఆలోచనలతో
మండే కట్టెల వలె లోలోన జ్వాలా శిఖలు

కాలం గడచే కొద్దీ తరగి నట్లనిపించవచ్చు
మానవ జీవితంలో పెరిగి నట్లని పించవచ్చు
కాలం గడచే కొద్దీ సమయ సమయం
ఆయువులో కొంత భాగం తగ్గేను
ఆకాశం కొంత దూరం తగ్గినట్లయ్యేను

ప్రతి క్షణమొక పుష్పమై రాలిపోయేనా?
కొత్తదనంతో క్షణాల్ని తీర్చే పని మొదలయ్యేను
అడవిని తలపించే స్థితిలో అరపులు
జంతువులు మృగాలు కొంత దూరంలో వచ్చి నిలిచీ
మనిషిమాత్రం మనిషికి దూరంగా భయంతో
ప్రతీకార నైశిత్యాన్ని పరీక్షించు కొనేరు

కవిత్వ మిపుడు పూర్వపు హద్దులు దాటి !
విశాలమయిన విజయ రూపాల నతిక్రమించేను
ప్రతి దశలో ఆ స్థితికి చర్యలతో మాత్రం
విజయ రహస్యం గుప్తంగా నిలిచేను

వ్యక్తిగత అంధకారాన్ని అతిశయ శిఖరం పైనుండి
నిశ్శబ్దంగా చలి కాచుకొనే యత్నంలో మునిగీ
నిప్పుల్ని ఆర్పే జల సేచన అవసరమనుకుంటే
దానికై సిద్ధంగా ఉండడమొక విధి నిర్వహణం

పోరులో అడుగు వెనక్కి పడితే అవమానమే
భూమిపై అడుగు ముందుపడితే సన్మానమే

# 14. చలి వేడి - అవసరాలలో

చలి కాచుకునే అరచేతుల్లో వేడి
పిడికిలి బిగింపగ చేస్తుంది
ప్రక్కనున్న వారి ముఖంలో వెలుగు
ఆలోచన కుపక్రమింప చేస్తుంది

తనను తదేకంగా వీక్షించే వారితో నిశ్శబ్దంగా
జీవ శక్తి మాట్లాడుతుంది! హృదయం విప్పి
ఏ రోజున కారోజు ఆకర్షించే హెచ్చు తగ్గులతో
అగ్ని మయం జీవితం, ఆపై జలమయం శాంతం

బ్రతుకులో పూవు ఫలం ఎంత ప్రియమో
ప్రకృతితో సన్నిహిత సంబంధమొక వరమై
చేతిలో తూటాను వహించి నడచేవారు
దీని బదులుగా శాంతి పుష్పం వహించిన వారూ

మనసులో కలల సంగతి ఎవరికి తెలుసు
మునుముందర ఎదుర్కొనేందుకు సిద్ధం కావు
పీడనం ఆదరణ ప్రతి ఒక్కరిలో అంతో ఇంతో
కవిలో అవశ్యం! చోటు చేసుకునే చెరొక వైపున

అక్షర పంక్తులలో దృశ్యంలో మనసుకు తోచే
మానవ చరిత్రలో ప్రేమ కరుణ శాంతి త్యాగ శీలంతో
కవి వ్యక్తిత్వం పూర్ణమయినపుడే అందేది చంద్రబింబం
సమాజ బంధుతతో శాంతి సమర్పకంగా సంఘంలో

ఇది వాస్తవ శకలం వేదనా సముద్రమయ్యేను
జీవితంలో అనుభవ సంపదలో భాగమై
మోదమొ, ఖేదమొ, తాపమో, హ్లాదమో, ప్రేమయో
అన్నిటికీ చోటుగా కవిత్వం, యధార్థ జగంతో

కలల కవకాశం మంచి చెడు రెండిటికీ ప్రవేశం
మనిషి మనసు భరించక తప్పదు జీవికలో కవచాలయి
ఒకరిపై ఒకరి నిందలతో తీగెల పందిరులు
ఎదిగే చీకటి తీగెలతో తీర్చిన ముగ్గుల వలె

# 15. స్వయం నిర్మితమై

సాయం సంధ్యలో కమ్మిన అగ్ని సదృశ చిత్రాలు
మనుషుల మనో రూపకాలను తలపించేను
బయటికి మాత్రం పొగలు సెగలుతో
అపుడపుడు ఎగసే చిటపట రవ్వల కదలికలతో

నిందమెన్ని మోపితే వైషమ్యమంత దట్టమయితే
ప్రతీకార మెంత నిశితమైతే శత్రుత ఎంత లోతులోనో
అంత గొప్ప సమర్ధులుగా నకిలీ కరెన్సి చెల్లుబాటులా
ఇక ఆలోచన లెట్లా ఉండేనో ! క్రియ లెట్లా ఉండేనో.

మెదడు పని చేసే స్థానం నుండి తలను తీసేస్తే
శిక్ష లభించినట్లయ్యేనా? సరి అయిన సమాధానం దొరకేనా?
ఆలోచన చేసేందుకు పది తలలతో పనిలేదు
ఒక్క మెదడు చాలు ! మస్తిష్కం లెబొరేటరీలో

అన్ని నిరంతరం కలహంలో ద్వేషం మోసం! కలహంతో
సృజనలో మానవ సహన కలహ పరిమితులతో
శాంతి దిశాపథం వైపు పయనం అందరికీ ఆమోదం
అయినా దారితప్పే అపమార్గం పట్టేను జారేను

రణం కోరే వీరులు ఒక స్వార్థంతోనే కాదు
సజాహర్దమై కూడ యత్నించిదభిలాషతో
వ్యూహంలో కొత్త రచనకు శ్రీకారం చుట్టేరు
ఉత్సాహం ఉద్రేకం సౌభాగ్యం సంస్కార వ్యక్తిత్వాలతో

కవితలో విషయం అగ్ని శిఖలవలె ప్రతిఫలించేను
కావలసి వేడి స్థాయి ఉపయోగంలోకి రావాలి
జీవితంలో ఏది ఎంత అనుభవానికి వస్తే
అది కవిత్వంలో ఎంత నప్పుతుందో కవికి మాత్రమే తెలుసు

విషయం చింతన శిల్పం - ఉపయోగం నాలుగు కలిసిన
మనో రూపం కవులను భేదిస్తూ వేరవుతూ పోయేను
ఏ కవిత అయినా కవిలో స్వేచ్ఛగా స్వయం నిర్మితమే
అంచెలుగా రచనలో క్రియాత్మకతను పొందుతుంది

# 16. వాస్తవ రేఖలపై

అనుభవం అనుభూతి ఆలోచన పరిశీలనం వివేచనం
వాహనానికి చక్రాలుగా ఉపకరించేను సృజనలో

ప్రకృతిలో కనిపించే స్థితులలో కవిత్వం ప్రతిఫలిస్తూ హ్లాదంగా
జలధారల్లో జలధి అలల్లో మేఘ చలనంలో శాంతి ముద్రలు
జీవితాన్ని ఆదుకొనేను సమాజాన్ని అలరించేను
ఎవరెన్ని చెప్పినా సృజనకు చివరిమాట కవి మనోజగమే

మానవ జీవిత ప్రస్థానంలో జీవిత దృశ్యంలో ఎన్ని చిత్రాలు
ఎన్ని వ్యధలు ఎన్ని కథలు మలుపులు తిరుగుతూ చకిత పరచేను

అన్నీ కవిని బట్టి, అంతో ఇంతో మానవ శ్రేయంతో
ముందుకు పురోగమింప జేయడమే లక్ష్యంగా ఉన్నవే

అన్నీ కవి ప్రణాళికను బట్టి అక్షర జగత్తుతో
భావ బంధురమైన బంధుతలతో నిండీ
అన్ని కవి మానవ ప్రపంచంలో నుండి పైకి తీసి
చూపేవే! స్వప్నం తలపై కిరీటం వెలసేనా?

ప్రేమ కరుణ శాంతి, ఆశ నాలుగు దిశలలో
విజయేచ్ఛతో నాలుగు దిశలు చుట్టేను ఆలోచన
అపుడే ఆయా సందర్భాలలో రసాత్మకం
కోపంతో పాటు తమ బ్రతుకులపై చింతనతో
యశో రూపమైనా త్యాగం అవసరమవుతుంది
మానుష తేజం అన్నిటిలో ముఖ్యమవుతుంది

సమాజ శక్తిని పెంచడానికీ రక్తి నింపడానికీ
అక్షర జగత్తునుండి మనిషి వేరు కాలేడు, కాడు

పయనంలో భూమిపై అటుఇటూ ప్రకృతి రమణీయం
ఆకు పూవు ఫలం కనిపించగనే సృజన రూపం! మెరసేను
తన బ్రతుకులో దీని ప్రత్యేకత చూడాలని పొందాలనీ
మానుష సంబంధంతో, బ్రతుకు విలువలు పెరగాలనీ

జీవితమొక సుదీర్ఘమైన జీవన యానం
ఇది మనుషుల మనుగడలను సార్థక మొనర్చేను
దశదశలో దేనికది ప్రత్యేక సంచికలవలె ప్రమోదమై
మనుషుల బ్రతుకుల్ని వాస్తవ దృశ్యంలోకి మార్చేను నైతికం

# 17. అన్నీ అవసరమే

మనిషికి అవసరం లేనిది లేదు ఈ జగత్తులో
అన్నిటితోనూ సహకారం స్నేహ సుందరంగా పాటించేను
ముక్కలు ముక్కలుగా ఇది అనుభవ ఖండాలుగా
మానవ పరిపూర్ణత కవకాశం లభించేను ఇష్టంగా
అన్ని కలిపేస్తేనే సార్ధకమవుతూంది, ప్రయోజన రూపం
జూదంలో పోగొట్టుకొని అన్నీ ఆకాశంవైపు చూడొచ్చు

పక్షి! ఎగరని చెట్టు లేదు
మనిషి పొందని నిజం లేదు
కాని అన్ని తమ తమ సమూహాలలో
గుంపులలో విశిష్టంగా రాణించాలనే కోరిక

నిరసన ప్రతిఘటన వ్యతిరేకం మార్పులతో జీవితాలు
ఏది కోరినా కోరకపోయినా కవిత్వాన్ని కోరేరు
రాజకీయ శక్తికి ఉద్యమ రక్తికి శాంతి జీవితానికి
బాసటగా నిలిచేను అంతిమ దశలో ఎచటైన

కవిలో బాధ్యత మరవడానికి వీలులేదు
దాని కోసమే తాను పుట్టినట్లు ఉంటుంది
రపజల ముందు విజయ గాథలతో జరిగే సన్మానం
సమాజానికే కాదు నిఖిల మానవహృదయ తృప్తిగా
మనిషిలో మంచిమనిషి ఎప్పటికీ ఉండేను వీడకుండా
కావలసిన ఉపయోగం ఉపకరణం చేతికందవలసి ఉంది

లోన ఏది శూన్యం కాదు ఏ మనిషిలో
ఎంతో వస్తుచయంతో అవసర దీప్తితో బ్రతికేను
ఎపుడేది అవసరమో అపుడది పైకి తీస్తూ
సాధనాలెన్నో నిర్మాణానికీ సంహారానికీ సమాజంలో

ఒక కవిలో సుందరమైన కవితావతరణం
అందరు కవులు కలిసిన వేదికతోనూ
అనలంతో పాటు జలం అవసరం వలె
భూమిపై నివాసంతో తేజోరూపంతో విజయం వలె
సంపదతో పాటు కవులు కోరేది యశస్సు
యశస్సునంటుకొనీ ! మానవ శ్రేయోరూపం

# 18. ఎదురు పడే ఎడారి

ఒక మౌనంలో పరచిన నిశ్శబ్దం
ఒక శూన్యంతో గుండెచప్పుడు
మనుషుల మధ్యనే ఎందరయినా కానీ ఉండనీ
మనిషి జీవన రహస్యాన్ని వెలిగించే దీపం మనిషి

ఎవరి మాటపై కాక స్వేచ్ఛగా బయటికి వస్తుంది
కవిత్వమొక మానసిక క్రియామూలం
మౌనం నిశ్శబ్దం! శబ్దం గుండె చప్పుడు
మనిషి ఉనికిని తెలియజేసే జీవ సాధనాలు

దృష్టి సారిస్తే కనిపించేది చెట్టు
వీటి నధిగమించి ఏ మనిషో సంతోషదమై
రాత్రి వేళ వెన్నెల నతిక్రమించి
వెలుతురు రేఖలతో మనుషులు

ఇంతకన్న కావలసినదేముంది?
వెలతురులో మౌన సంబంధం గురించి
వీధులలో మనుషులు వస్తూపోతూ బొమ్మల్లా
అంతరంగ సుతీక్షణంలో తనదైన విశిష్టతతో

మనిషిలో ఏడుపులో ఎదుటి శక్తిని దహించే
అగ్ని కీల బయటపడేను అందుకే మనిషి
సజల నయనాలతో సిద్ధంగా ఉండేను శాంతగుణంతో
బాష్ప జలం నుండి కాంతి కిరణం ముందుకొచ్చేను

భౌతిక స్థాయిలో గాయాలను మరపించేను
మానస రేఖపై మంటలతో మనోజ్ఞాలు
ఎడారి సంగతి తెలిసి మనిషి మదిలో జలదగీతం
సృజన కళను పొందాలనుకోవడమే మనిషి గొప్పతనం

ఉదయ సూర్యకిరణాలు ! చిత్ర విచిత్రంగా విరిసి
స్వర్ణ హార సంస్కృతులతో కొందరి ఎదలపై
ఆ వెనుకనె ! బహు కుసుమ దామ పరిమళాలు
నవ బంధుత దృశ్యంతో కొందరి మతులలో

# 19. చుక్కలలో ఒకరై

మనిషి బ్రతికి నంత వరకు రాత్రి చుక్కలలో ఒకరు
మినుకు మినుకు మని మెరసే నిజ కళలతో వ్యక్తిత్వాలు
లోకం నుండి నిష్క్రమణం తరువాత గగనంలో
రూపొందిన చిర యశో చిహ్నాంకై గవేషణం

గొప్ప నేత కావచ్చు మహాకవి కావచ్చు మహా త్యాగి కావచ్చు
విశ్వంలో ప్రతి వస్తువు మనుషుల నుండి చేతనతో
సాగుతూ క్రమిస్తూ నిరంతరం ప్రసారరేఖలతో
మనిషి మనిషి నుండి అతీతం నిఖిల విశ్వమయమై

చిత్రంగా ఈ రోజులలో నేతలు ! భయస్తంభితులయి
ప్రభుత్వ రక్షణ కోరేరు ప్రభుత్వాన్ని అర్థించేరు
కొందరయితే ఇదొక దర్జాగానూ ఎంచేరు
మరికొందరిది ఒక స్థాయిని మించిందిగ భావించేరు

బయటికి వచ్చి చూస్తే బుజాలపై పిల్లలతో
వీపున కట్టిన సామానుల పెట్టెలతో, కాందిశీకులు
చోటు నుండి చోటుకు భయా కుల మనస్కులు
ఎంత పాతవో ఎంత గొప్పదో సంస్కృతి గొంగడి కప్పుకొనీ

దీని భద్ర పరచుకోవడం అవసరమా? ముఖ్యమా?
ప్రాణం కన్న గొప్పదిగ భావించేరా? దాచేరా ఎప్పటికీ
దీన్ని దైవ ఘటనగ తలచడమొక మానసికం
అగ్ని శిఖలు చిమ్మే సమాచార రూపాలలోనే బ్రతుకులు

బీభత్స ప్రభావాల దృశ్యాలొకటొకటి దాటుతూ
కాలిబాటలు, శైశిరాన్ని తలపించే చెట్లు వరసగా
ఎక్కడా ఆపన్న హస్తం చాచిన జాడలు కనిపించవు
ఎపుడు మండేదీ తెలియదు! కట్టెలు ఇరువైపుల దారిలో

మనిషిని మనిషి తన రైఫిల్‌తో చంపిన నేరాన్ని
ఎవరు సమర్థిస్తారు ఎవరు మౌనం వహిస్తారు సహిస్తారు
సానుభూతి కూడ ప్రకటితం కాదు చిత్రం
సమాజ మింతగా కఠిన ఫలకం కావడం ఘోరం

గతాన్ని నెమరువేస్తూ ఆయువులా, చెట్ల క్రింద
సుఖంగా పడుకొనే స్థితిని కోరేరా? ఇష్టంగానే
మారేది మారుతూ, కరగేది కరగతూ వేడికి
హిమాలయ శిఖరాలు ప్రవాహ రూపాల్ని పొందేను
జరిగేది జరుగుతూ ఉంటుంది, గడ్డకట్టేది కదుతూ ఉంటుంది

# 20. అహంకార శిఖరం నుండి

అహంకార శిఖరంపై నుండి సహన సమాన భావ చలనంతో
దిగేది క్రింది క్రిందికి దిగడం, ఒక అపూర్వమైన సంతోషం
భవితకు స్వాగతం, వర్తమానానికి ఆహ్వానం
లేంది మనిషిలో భీరుత కృతత కవకాశం జాస్తి
చూపులు పరచినంత మేర పచ్చదనం
సుఖానికి అవసరసూచనగా ప్లవించే పడవలా

ఇది వసంతం గతాన్ని నెమరువేయడం మాని
వర్తమానాన్ని అనుభవించడమే దీని కర్తవ్యం
రైలు పట్టాలపై వాహనంలా! పరుగెత్తే జీవితం
ఉగాది భావ సంభారంతో అందరినీ ఆకర్షిస్తుంది

పూర్తిగ చేదుకాక కొత్త బెల్లంతో ఇతరమైనవి
కలిసే విజ్ఞాన సంపన్నమయింది సశాస్త్రీయంగా
ఒంటరిగా ఈ రోజున ఏదీ ఉండదు ఉండలేదు
కిసలయ పత్ర మయమైనట్లుగా చెట్టు పూలు ఫలాలతో
బ్రతికే సుందర వన రూపం! అందరిదీ
మనిషి మనిషిలో చేతనకవకాశమిస్తూంది

మనిషి కొక రుచి అన్ని రుచులు కలిసిన విషయం
అమృతమయం పూర్తిగ మధుర భరితం కాదు
ఈరోజు ఉగాది జీవితం ప్రకృతి బంధంతో
మనోజ్ఞం! కవితలో తనముఖం కనబడేను మనిషికి

హృదయ పంజరంలో ఇంతకాలం ఏడాదిగా
చిక్కిన చిలుక పావురం చెరొక వైపున
కవి బుజాల నాశ్రయించి స్వేచ్ఛగా బయటికి విడువబడీ
సత్త్వ గుణాలతో సంపన్నమయిన చరిత్ర కోరేను

చిలుక పావురం దూతలు, శాంతి ప్రతీకలు
వసంత శాఖపై అమర హృదయ స్పందనతో చూపట్టేరు

కవి వేదికపై వెలువడే కవితలు సార్వజనీనాలు
విశ్వమయం కావడం చేతనలో విచిత్రం కాదు

ఆనోట ఈనోట విన్నది మేరకు పూర్తిగా తెలియనిదీ
జీవితం చక్రాల వాహనంలో పయనమే తెలిసింది
ఒంటరి తనం వీడే శాఖోపశాఖల విస్తరణం
తరువు వలె జీవితాలు కదలేవీ చైతన్యం నిలిపేవీ

# 21. ఒంటరిలో మానవం

పండుగ రోజున ఎవరూ ఒంటరిగా ఉండే
దిగాలుగా గడిపే సమయం ఉండదు
నిశ్శబ్దం ఆవహించి నప్పటికీ హఠాత్తుగా
ఏ మూలనుంచో ఏ వీధిలోనో ప్రాణిస్వరం వినబడుతుంది

ఇలను తలచి దివిని మరచి ఉండేవారు లేకపోలేదు
దివిని తలచి భువిని మరచి ఉండేవారు ఎందరో !
ఒంటరితనం మానసికంగానే, సాధారణ తలం నుండి ఉత్ప్లవనంపై కోరిక
ఆలోచనలో ఎన్ని భవన నిర్మాణాలో ! ఎన్ని రాజ్యతంత్రాలో, ఎన్ని ప్రణాళికలో

శబ్దం శుభ్రంగా మారుతుంది! ఆశయ గతిలో
ధరించిన దుస్తులపై ఏ రాతలు ఇష్టమైనవి
అర్థంలో భావజగంలో భ్రమించేను మనిషి
ఒంటరిలోను సమాజ బంధంతో స్థిరగతిలో

మంచి చెడుల నిర్ణయం మనిషి మనిషికీ విభిన్నం
ఆశల జ్వాల కావచ్చు మబ్బు ముక్క కావచ్చు

నిర్ణయ శక్తిని ప్రదర్శించే ఆ రోజు పండుగే
చకితంగా సమాజం చికిత్సాలయ మయ్యేనా?
సమాజంలో బయటపడే ఆర్తిని
ఎవరు స్వీకరిస్తారు తమ వంతుగా

భీకర జలధి ఘోషను దాటి సమాజం
చెట్లతో పాటు శిలలూ ప్రేక్షకులూగానే
స్వేచ్ఛను కోరే మనుషులలో స్వతంత్ర
రూపమొకటొకటీ మనిషిని విచకితం చేసేను

సమాజాన్ని తలపించే దృశ్యాలెన్నో
సముద్ర ఘోషతో పాటు జారిన గాలుల్ని తలపించేను
ప్రతిపండుగ విశ్లేషణలో మనిషికి తగిన
సమాలోచనార్హత అవసరం ! వివేచనకు

ప్రతిపండుగలో ఒక మనోజ్ఞ గుణ విశేషం
అరవై ఏండ్ల సంకలన పూర్ణతకు దారి తీసేను

# 22. ఆదర

అరవై ఏండ్లు గడవగనే ఒక ఆవర్తం పూర్తి అయి
మరొకటి ఆరంభమయ్యేను అవే పేర్లతో కొత్త పరిస్థితులతో
అంతా కొత్తకు అంకితమై శాంతిని వరించేరు
పాతను చిలక కొయ్యకు తగిలించేరు

కాలానికి ఒదిగిన మనో రూపాలు స్వతంత్ర భావ మయం
జీవన చక్ర భ్రమణంలో వర్తమాన భవితలకు పంచాంగం ఆదర్శం
ఎవరికి వారు తమ తమ సుస్థితులను దుస్థితులను
తెలుసుకొనే ఆరాటంలో సమాజ సంబంధాలతో వర్తించేరు

ఈనాడు జరిగే విపరీతాలకు దుశ్చర్యలకు సమాధానం
శుభకృత్ నుండి క్రోధానికి తరలక తప్పని మార్పు
మనసులో సమాజాన్ని సరిచేసే ఉత్సాహం నింపుతుంది
ఏది ఎట్లా ఉన్నా యథాస్థితిలో పండుగకు స్వాగతం పలికేరు

బ్రతుకులో చిక్కుముడుల జోలికి పోరెవరూ ఈనాడు
ఆరు రుచుల సమ్మేళనం! కవి సమ్మేళనంలో కవితల వలె
బాధల గాధల్ని పాత సంచిలో మూటను మూలకు
విసరేసేరు, అందులోని వస్తువులు చుక్కలై పోయేనా?

పాత పట్ల అభిమానం దృశ్యం నుండి అదృశ్యం లోకి
కొత్త పట్ల అభిరుచి వసంత గుణ రేఖలతో
అభినవ సృజనకు తోరణం సుందర వాస్తవం
ఇది కాలం మెడలో అలంకరించిన సౌభాగ్య రూపం

అప్పటికే చుట్టు ముసరి ఉన్న విషమతలను
ఛేదించే సమభావన సమన్యాయం సమ సంగతితో
కాలం చూపే క్రోధం నుండి కాపాడేను వసంతం
మాటలో ఉద్రేకం చేష్టలో ఉత్తేజంతో క్రోధి బలం

క్రోధం తొలగి వ్యధను మరచి బాధకు దూరమయి
మనిషి నిన్న మాట మరచి నేటి గుర్తులతో అభినవం
ఈ రోజు నుండి ఒక వత్సరం ప్రభావం
ఏ ఒక్కరిపైనో కాదు; అందరిపై అన్ని విధాలుగా

కవిత సర్వ స్వతంత్రమై నిజ రూపం చూపేననీ
కవితో ఆదరణీయం వీడని బంధువుగా ఉగాది నిలిచేననీ

## 23. ఎవరికి వారు

మబ్బులతో గగనం మంచుతో క్షితిజం
శుష్కమైన ఆకృతితో శిశిరం శూన్యంగా
పూల శోభ పరిమళాలతో సర్వం అభినవం
దేని కది హద్దులలో మార్పులతో సంసిద్ధంగా

ఇక మనిషి సంగతి వేరు; ఎప్పటికపుడు
తమ మనసు చెప్పిన విధంగా ఎవరికి వారు
విజయంతో వికాస చరిత్రలో తల ఎత్తుకొనీ
వెలిగే దీపం అడుగున నీడగనై, ఓటమి

గ్రీష్మం! క్రోధంలో చండంగా రౌద్రంగా దహన గుణంతో
ఎక్కడ బడితే అక్కడ ! ఏ సమయమయిన మృత్యువు జాడలతో
భయ భరితం ప్రమాద సంకేతం! రెపరెపలాడేను
అహంకార గిరిశిఖరం నుండి మనసు నావరించేను

మోదమొ ! ఖేదమొ వర్షా బిందు సమూహ
శక్తులు ! హర్షం కావచ్చు! శోకం వెదలొచ్చు
భూమిపైన నివాసం గగనాన వెలుతురు చల్లదనం
కావలసిన వెన్నో! ఇంకా జీవన రూపానికి ఆహారం

ఇంటి ఆవరణంలో మొక్క నుండి పలు అవతారాలలో
తోట పొలం అవసరాలతో శ్రమజీవన చక్రభ్రమణం

ఎప్పటి నుండో పడి ఉన్నవెన్నో? చుట్టూరా
అప్పటికపుడు అటో ఇటో ! కావలసిన వెన్నో

కవుల దృష్టిలో వాహనాలేవయినా కావచ్చు
ఏవీ సమకూడక పోతే కాలి నడకయే

నిన్న ఉన్న పచ్చదనం నేడు కోరుకునే ఎర్రదనం
తెలుపు సరె! నీలి గట్టుపై, కాల క్షేపం ఒక సరదా
అన్ని రంగుల్ని ప్రేమించే కవులలో కోరేది
సూర్యుని వెలుతురు, చంద్రుని వెన్నెలయే
ఏదీ స్థిరంగా ఉండే రంగు లేదు బ్రతుకులో
అన్నీ పరమంగా ఆలోచనలోనే అతీతం!

ప్రతిభతో నైపుణి కలిసి అన్నీ సమకూడడం అందరిదీ
ఇవి ఎంతటి మనిషికీ అసాధ్యం ప్రజాస్వామ్యంలోనూ
యత్నించి సాధ్యం చేయడం లోనే మానవ ప్రగతి విజయం

# 24. అనుభవ రుచి ఎప్పటికీ

దారి మధ్యన ఎదురయిన కోప ముఖం
ఏ క్షణాన ప్రేలేదీ తెలియని దెవరికినీ
తన ప్రభావం పరోక్షంగా సామాన్యులపై
ఈ మాత్రం తెలియని అమాయకు లెందరో?

ఆలోచనలో వర్తనలో పరాకాష్ఠచెందిన కోపం
ఒక వాదం ఉగ్రతలో కోపారుణముఖాలెన్నో!
అందరిలో అంతో ఇంతో శాంత బింబం
మానుషానికి చిహ్నంగా నిలిచేను! అందరిలో

వచ్చే విశ్వావసువుకు హ్లాద జగంపై మక్కువకు
దారులు మూత బడరాదు; క్రోధ ఘూర్ణితంలో
శాస్త్రంలో శిల్పీకృతమయిన ఒక వత్సరం పేరు
ఇది ఆనుషంగికం కావచ్చు, అన్వర్థం కావచ్చు

బ్రతుకులో వివిధ ఘటనలు ఊహల సమీకరణం
జరుగుతుంది! ఎవరి ఇష్టంపై ఆధారపడకుండ
మంచిపైరుపై భరోసా! కాకపోతే కాస్త అనుమానం
మనిషి వేట సాగుతుంది! మనస్తత్వ రేఖలపై మారుతుంది
విశ్లేషణలో పేరుకు తగిన సమాచారం ఎంతో నిరవధికంగా

భారతీయుల చింతనలో సంప్రదాయ బద్ధతకూ
జీవన వాస్తవ రేఖపై సమాంతర గమనంలో ఏకత ఎంతో
వర్తమాన లిప్తల శిఖరాల నుండి చూపులో ప్రపంచం
కవితలో సర్వ స్వతంత్ర నిర్మాణరూపం శబ్దమయం

అలంకార సుందరతలపై శ్రద్ధ కనిపించేను సంస్కృతిలో భాగమై
క్రోధానికి భిన్నమైన హ్లాదానికి దగ్గరగా కనిపించేను

కంటికి కనిపించని దెంతో? కనిపించని విజ్ఞానమనంతం
కోరికలో రత్నంలాంటి వెన్నో? దప్పిక తీరేనా? ఆకలి అణగేనా?

అమ్మమ్మ తన వెనకటి ముచ్చట్లను ఓపికగా ప్రియంగా,
అపుడే పొపు పెట్టిన పాత చింతకాయ పచ్చడిలా కమ్మగా
ఎప్పటిదో కవిత్వం! ఇప్పటికీ మాగిన అభిరుచితో
దివిపై ఆలోచనలో కల్పన, భువిపై అనుభవ మతిరుచి ఎప్పటికీ

## 25. పూలుగ మార్చేనా?

తనకు తెలియకుండగనె పుట్టుకతో మనిషి మనస్సు
కవిత్వ స్ఫూర్తిని వహిస్తుంది, సూక్ష్మసూక్ష్మ గతులలో

శబ్దం గానో మౌనంలోనో తల్లికి సుందర సౌభాగ్య ప్రియం
నాలుగు పేటల రత్నహారంతో జీవిత రూపానికి సధన్యంగా

ఇక్కడి నుండే సాధారణ జీవిత రూపానికి మెట్లు
ఆలోచనలకు ద్వారం తెరవబడి, చకితంగా మదిలో
స్ఫూర్తి విశేషం చూపులో నవ కిరణమై జయమై తనలో
తరం నుండి తరానికి జీవన రసగతిలో పడపలవలె మనుషులు

చుట్టూ పలు దారులతో జీవన యానం! ఎవరి దారి వారిది
ఎందరో ? ఎవరి అనుభవ కృతి వారిది, కళాత్మకం
ఎవరికి తట్టిన అర్థం వారికి ప్రియం,
ఎవరికి నప్పిన అన్వయం వారికి సముచితం
పూల మాలయై ఎదుట నిలిచేను కాలం
ఆయుధమై ప్రక్కనే! చేరేను! ససందర్భంగా

ప్రతిపండుగ ప్రతి వ్యక్తికి విశేషతను తలపిస్తుంది
అంతరంగ స్పందనతో సంగీతం వినిపిస్తుంది
వికాస చరిత్రలో అక్షరం స్వర్ణాకృతి పొందుతుంది
పుష్ప మాలలతో నిలయం శోభాకృతి నిండుతుంది

మంచి అనుకున్నది హాని అనుకునేది రెండూ ఒకే పేజీలో
ఉగాది! రోజు ఉండదు, కాని ఆ పరిమళం వత్సరమంతా

పండుగలో ఆకర్షణ ప్రత్యేకతతో నిలబెడుతుంది
ఉగాది నుండి ఉగాది వరకు విశ్వాసం పెంచుతుంది
క్రోధం నుండి విశ్వాసానికి దార్శనిక పథ సూచనతో
ఇది ఎవరి స్వంతం కాదు, అందరిదీ కవితలో భద్రంగా

క్రోధం రక్షణ కవచమై అగ్ని శిఖలను సహిస్తుంది
రాక్షస చర్యలకు భయదమై అమరత ఒలుకుతుంది
ప్రేయోరూపం నుండి మనిషి శ్రేయో సమాజానికి
నిశిత తీవ్ర తీక్ష్ణ ప్రమాద లిప్తల్ని పూలుగ మార్చేనా?

# 26. పండుగ రోజున

ఉదయం నీడే మనిషికి తోడుగ వెలుతురులో
బహు చిత్రంగా ఉండొచ్చు వివిధ స్థలాలలో
ఉగాది ఉల్లాసంగా తిరిగేను మనిషి చుట్టూ
జీవన తత్త్వంలో అందంగా ఉన్న సీతాకోక చిలుకలు

ఆమ్ర శాఖపైని కోకిల పలుకులలో రస బిందువు జారుతూ
కవితలో ప్రవేశం ఒక మానస వాస్తవానుభవం
ఇంటిముందు మొక్కలకు పూచిన నాల్గు రకాల పూలు
కావ్య భావ పరిమళాల్ని హృదికి హత్త చేసేను

కవితలో అక్షర మిపుడు మంత్రపూతమై
వివిధ స్థాయిలలో కళాత్మకం తాత్త్విక శోభాకరమై
ఉగాది అయినా సంక్రాంతి అయినా దీపావళి మరొకటి
మనుషులు! ఆ సమయంలో పునర్నవంతో చేతనలో

అన్నిటి లక్ష్యం! హృదయంలో ఉత్సాహంతో ఉత్తేజం
ఏదయినా! ఎంతయినా! నిజ జీవన భాగ్యమనే
కోరిక? సహజం! ఎంతకు? అంతే ప్రతి ఫలనం

బావిలో జారిపడిన బొక్కెనలా నిన్నటి
బాధా హృదయం! ఈ రోజు కుదట పడేననీ
ఎపుడో మునిగిన వస్తువు బయట పడిన సంతోషం

దిగుడు బావి చుట్టు మొలిచిన మొక్కలు తీగెలుతో
ఆకులు పూవులు క్రమ్మిన సమస్య తీరే నీ రోజున

గతంలో గాయాలు కారణమేదయనప్పటికీ
ఈ రోజు ప్రదర్శనలో భాగమయి
ఉత్సవ కళలలో ఒకటై నిలిచేను

పూర్ణ మానవాని కొక్కొక పార్శ్వం
ఒక్కొక పండుగ ! ప్రతినిధి బింబం

కాలి నడక! మనిషి మనిషిని విడదీసేను
భూమిపై నింగిలో కడలిలో పయనం
పయనంలో మనుషుల్ని ఒకటిగ చేసేను పడవ
గమ్యం చేర్చే సాధనమై సార్ధకమయ్యేను కవిత

# 27. అన్నిటికీ అవకాశం

కవిత దేనికయిన ఎన్నిటికయిన ప్రవేశించే వీలుతో
బహు స్వతంత్రం భావ క్రియాచరణ సంకేతం
అక్షర విజయానికి సన్నిహితం ఎన్నికచే శబ్ద కలనం
కవుల వ్యక్తిత్వం పెంచేను, అస్తిత్వం చూపేను

గత మొక సంస్కృతి భాండాగారం, అదృశ్యమయం
వ్యక్తుల ప్రమేయమున్న సమాజ విషయ భద్ర పేటి
నవత అనుభవ సుందరతలతో సాగుతుంది
చరిత్రలో పొందిన విలువల యశోరూపం

కలహ ఘటనలతో శాంత దృష్టి నీయ వచ్చు
స్నేహ జగత్తును మరింతగ ఆర్ద్ర పరచవచ్చు
ఉత్సాహాన్ని ఉత్తేజం వైపు మరల్చ వచ్చు
ఆలోచనా కెరటాలపై పడే అడుగులు జాగ్రత్తగా
ఆదర్శ చిహ్నాలుగా నిలబడ చేయవచ్చు
మేధ ఆయుధాగారమై చూపు వాడి కత్తియై
వ్యక్తిని నిరంతరం వీర వైర స్ఫూర్తితో నిలపవచ్చు
సంస్కృతిలో భాగమైన దేశ గౌరవాన్ని నిలిపేను
రావలసిన వచ్చే మార్పుకు దారులేర్పడ చేసేను
తేవలసిన పరివర్తనకు కవిత స్వాగతమిస్తుంది

ప్రగతికి ఆటంకం కారాదే సిద్ధాంతమయినా
కత్తిని చూస్తే రక్షణ మెరవాలి! మనసులో
హింసకు సమాయత్తతను బలం చూపరాదు

గాలి మాటను కదలిస్తుంది, తరలిస్తుంది
అదే! పాటను పాడిగిస్తుంది శాంత పరుస్తుంది
అక్షర నిహితమైన కవిత గుడినీ గుడిసెను అలరిస్తుంది

పయనంలో రాత్రి రాక తప్పదు, ప్రతి బ్రతుకులో
కవిత ! అందరిదీ మనిషిని చేతనతో తీర్చే సంకల్పం

ఈవలి గట్టు నుండి ఆవలి గట్టుకు చేర్చేను
దాటించే బంగరు గుణ వంతెనయై నిలబడేనా?

## 28. 'నిజం' ఎక్కడ

ఇది నవ స్వతంత్ర గాథా చరణ "నిజ" పదం
చేతనతో నిండిన వ్యక్తి కీల ప్రసరణం
సమాజ హిత గంధంతో వాస్తవ తేజం
పౌర భావ బంధురమైన వినూతన యుగం

మట్టి పైని శిఖర నిమ్న భేద భావ సంగతులెరుగనిది
టేక్ ఆఫ్ ఒకటె! విమాన యాన సమ భవమయం
మనోజ్ఞ మయిన వివేచనతో సుందర తర ఘటితం
ప్రజాస్వామ్య గుణం తోనె సాధ్యమిది, ఆంతర విజయం

కవిత కొకవైపు ఉదయం జ్వాలా నిభం
మరో చివరన శరత్పూర్ణ హృదయ నవం
మధ్యన దేని కయిన అవకాశం
నిశి! ఆశ్రయమెందరికో?సుఖదం!
పైన చుక్కలు! కావచ్చు
క్రింద మనుషులు కావచ్చు
ఇది మానవజీవన సర్వస్వం
అక్షర చేతనతో విరాణ్మయం

అనుభవ తీరాలలోని దృశ్య పరంపర
"అవునా?" అన్నది! పయనంలోనే తెలిసేను
ఇది ఆషామాషీ వ్యవహారం కాదు, అవదు
వర్తక మసలే కానేరదు ఉదార చరితయై

కవితను వినగోరే చదువగోరే సహృదయులు
శ్రేణులుగా సామాన్యులు మాన్యులు తత్పరులు
కవిత పట్ల అభిరుచి అభిమతితో అంకితభావం
తప్పనిదీ కళాత్మకంగా మెరసే వ్యక్తితతో

ఏది నిజం? అది తెలిసే దెవరికి. ఎంత వరకు
ప్రతి మతిలో తన కిష్టమయిన గోడ లేర్పడీ
స్వార్థంలో మానుష ధర్మం! మరచేనా?
ఏ మరపును ఈ కెరటం ! శుభ్రం చేసేను?

# 29. కొత్త మాట

కవితలో పరంపర నుండి విప్లవ భవం సృజన హృదయం
కవి వ్యక్తిత్వం ఎప్పటికీ కాలాంతర మయి భాసిస్తుంది
ఒక నిలయానికో ఒక నగరానికో ఒక సందడికో
విషయం నియతమయితే వస్తువు పరిమితమవదు

ఇది స్వేచ్ఛా కవిత్వం విజయపథాని కెప్పటికినీ
దారులు తెరవబడీ ! నవ సృజనకు సంకేతాలవుతూ
దార్శనికంలో వికసిత పద్మ వనం
ఆచరణంలో శ్రమ జీవన నవం

ఇది జలదాగమన హృదయ సమ మనుకుంటే
భయదోగ్రంగా పిడుగు పాటు కలవర్తమొనరించేను
దీనితో మెరపు ఉత్సవ కళ చూపేను
రాలే జల బిందువులతో ముత్యాల శాలగ మారేను

మోదం ఒక వైపయితే! వరదల ప్రమాద మొకస్థితి
భయదంలో ధైర్యం మనిషిని కాపాడేను!
పచ్చదనంతో అవని పరవశతలో
కవిలో సృజన ముఖం సరికొత్తగ మాట్లాడేను

పురుగు పక్షి జంతువు మృగం మనిషి
ఎవరికి తగిన ఆశ్రయ రక్షణ భద్రతలో వారు
క్షేమం పోషణ మొట్ట మొదటి ప్రాధాన్యంగా
కవితలో పదపద మమరి బంధు సుందరమై

కాలం జాడలను బట్టి మనుషుల అడుగులు
తరం నుండి తరం కోరేను! మార్పులనవతరం
నిన్న, ఉత్తేజంతో చరిత్ర! యానం, ప్రధానమయి
నేడు, ఉల్లాసంతో జీవన విభవం కోరుతూంది

దైన్యం హైన్యం వికారం దరిద్రం దుర్గతులు
ఈ భువన భవనానికి నాల్గు స్తంభాలుగా
ఎప్పటినుండో పాతుకొని సమాజ దుస్థితులలో
ఇంటర్నెట్ స్పందనతో అక్షర లోకం, స్వేచ్ఛాకృతిలో

# 30. భవితను తీరుస్తూ

అక్షర విభవం ప్రపంచ స్థాయి నిపుడు
వ్యవహార చలన రంగాలలో సహజమై
మార్కెట్‌ల నావహించేను నీలి మబ్బుల వలె
డోలాందోళనలో సంశయ వార్త లొకటొకటి!

సందిగ్ధ భ్రమణంలో నిలకడ తోచని సామాన్యులు
ఒక వైపు నుండి జ్వాలా చలనం
ఎగసెనగా త్రోసే వారూ నీడలతో
దూరంలో డ్యాములు కూల్చేవారూ

నిర్మాణంలో వినాశనంలో విశీర్ణ స్థితిలో అల్లికలో
ప్రమేయమెరుగని కవిత లేదు, స్వేచ్ఛలో కళాత్మకం
ఇతిహాసం కావ్యం మరొకటి అక్షర గుణమయం బ్రతికేను
ఇదిజీవన సర్వస్వంలో భాగం, స్వేచ్ఛా స్వతంత్ర విభవం

స్వతంత్రమయిన గుణంతో, సృజన చేతనచే కవిత
కాలానికి బద్ధమవని సమాజ బంధువు బింబం

రాజకీయ చతురతలో సారాంశం! రేఖామయం
మానవీయ కోణంలో అస్తిత్వం వీడని "నైజం"

కవిత దేశ యశో బింబంలో భాగమయి వరలేను
నవత ! జాతి భవిత అమరగ నవ భావనతో నిలిచేను
అక్షర పద పంక్తుల పయి పరుగెత్తే
జీవన వాహన దృశ్యాలను చూపేను

గిరి శిఖరం నుండి క్రిందికి జారే జల ధారలా
కవిత ! మనిషి మనిషి కొక విధం హ్లాదైక బింబం
అక్షర ముకురంలో కనిపించే వన్నీ! యధార్థాలె
భ్రమలు కావు! కల్పనా జగత్తు అసలు కాదు

ఇది స్వేచ్ఛా కవిత్వం! అభినవం
సర్వ "స్వతంత్ర" బిందువు కేంద్రంగా
దిశ దిశలో ఏర్పడే కోణాలతో
సమాజ భవితను తీర్చేను నిజ హృదయంతో

# 31. ఏ రోజు కారోజు

"నిజం"పైన నమ్మకంతో ఎదిగే కాలం పోయింది
కల్పనలో భ్రిమ్మరే మనుజు లిపుడు దేహ కళలతో

బయట కట్టిన తోరణం, ధ్వంసమయి చెదరి
జరుగ నున్న ఉత్సవ దృశ్యం, నిలిపి వేయ బడేనా?

సంక్షోభంలో ఏమైనా జరగవచ్చు ఎవరికి తెలిసేను,
క్రోధికి దగ్గరగా ఉగ్రవాద క్రియాచరణం సవేగంగా

ఈ స్వతంత్ర ప్రతి పత్తి ఎవరి బహూకరణమొ? కాదు
సృజన మూల గుణం చేత సహజంగా సంక్రమించింది

వ్యక్తిగ రెక్కలు లేని కవికి భావ విహరణంలో
ఊరేగించేను, మనీషతో మనస్విత, మానసికంగా
కవులు సృష్టి కర్త స్థాయిని పొందడం జరుగుతుంది
కవితలో పరిణతిచే అర్థాంతర మెగసేను

శాఖోపశాఖా కీర్ణమై విస్తరించిన తరువు విశాలతలో
పాక్షికంగా సంపదను పొందదు, చూపదు
పూలయినా పండ్లయినా మానస వశీకృతాలే
జీనవ విషయంతో మనిషి మనిషిలో కొత్త జగం

ప్రకృతి దృశ్యం నుండి సమాజ సన్నివేశం వరకు
బింబం ప్రతి బింబంతో వెలుగులు ఛాయలతో
ఏ పాత్రను ధరించని జీవిత మెచ్చట?
వేషం వహించని అమాయకులెవరు?

సమాజ పథమయినా తత్వ రేఖలయినా
ధనం బంధువయినా, రాజకీయ పణమయినా
అన్నిటితో కలిసిన నవ స్నేహం తోనే
జీవన వాస్తవ పాఠం! ఏ రోజున కారోజే

ఉదయ రశ్మికి చూపును చేక్కని వనితో నింపాలని
బాల రవికి చేక్కగా బుజాలపైన కూర్చోవాలని
పట్ట పగలు తలపై సూటిగ నిలవాలని
సాయం వేళల నాతో షికారు కొట్టాలని

# 32. లోన అంతరంగం

అణచిన కోర్కెలతో నిదురించిన మనిషిలో
కలలు సగం మెలకువతో స్పృహాలోలమయి
నిజం కావడం జరగక పోయినా తెలియని స్థితిలో
ఆగని సంసేచనమై, ఉద్గమనం! దృశ్యమేర్పడేను

కలల విశ్లేషణం శాస్త్ర విషయంగా మారేను
ఇది తెలిసిన మనసు వికాస రూప మొందేను
సమగతిలో ఆలోచన సాగుతుంది, మానసం
సాధారణ సుస్థితిని దారి ఏర్పడేను వెంటనే!

కలల పాత్ర వాల్మీకంలో రమ్యమైన సృజన
మనసులోని లోపొరలను పైకి తీసి ఒలిచేను
ఏదయినా ప్రతిభ చేత కవితలో
కవుల స్వతంత్రమయిన శక్తికి నిదర్శనమై

లోతులు ఎత్తులుతో విశాలతలకు
నిర్వహణంలో నైపుణి బయటి జగంతో
తెలియని  వాస్తవ రేఖలు దృశ్యమయ మయ్యేను
జీవన బంధాలొకటొకటీ మానుషాలుగ నయ్యేను

రవి రశ్మికి స్వాగతం, అనివార్యమై
ఇంటి ముందు తలుపులు తీయ బడేను
అడుగులు ముందుకు పడే నవలీలగా
మనిషి వెనక జలధి అలలు గట్టు దాటాలనీ

బయటి ప్రపంచంతో నిలయంలో మనుషుల సంబంధం
ఆహ్వాన ముఖాలతో మనుషులు తమ పనులలో
పరిమళ పవనంలో మనసుల లక్ష్యం పలు దారులలో
మానవ జీవన వేగం రోజు రోజుకూ పెరుగుతూ

ఒంటరిగా ఏ మనిషి బ్రతుకు తృప్తిగ సాగదు
మనిషికి మనుషుల సహాయ మవసరమయి ఎప్పటికీ
ఏ యుగమయినా ఏ తరమయినా జ్వలనం వెనుక
పై నుండి జలదం అంతా కనిపెడుతూ లోన అంతరంగం

# 33. ప్రేరణయై

అంతరంగ కళతో ముందుకు వచ్చేను కవిత
జీవన శిఖరాల నుండి ఆలోచనా ప్రసారాలతో
అనుభవ గుణ సాంద్రంగా కదలేను కెరటాలతో
ఎదురు పడిన పూలు పండ్లు ఎన్నుకొనీ, బ్రతుకులో

బ్రతుకు తెరువు చక్ర వాహనానికి బదులుగ
తిరిగి తిరిగి చక్ర పంక్తి క్రింద నలిగి నలిగి
మనిషి నుండి మనిషి పనులొకటొకటి బయట పడేను
అమరిన పూల వాహనం అగ్ని రథమయ్యేనా?

ఎవరి కోసం ?పేద కోసమనేరా? దానిని తలచేరా?
గాలి నీరు కల్మష పూరితాలయి అంతరంగం మిగిలేను
మనిషి వెనుకనే నీడ ! వక్ర రేఖలతో కాచుకొనీ
మంచికో కీడుకో దేని కయిన అందనిదై

అన్నిటికీ సిద్ధంగా కవిలో మౌలికమై దృఢ సంకల్పం
అందుకేను కవిత! సర్వ స్వతంత్రమై స్వేచ్ఛామయమై
నవతను ప్రభుతను విభుతను చేరవచ్చు కోణాలలో

నిజం నుండి తప్పుకొని ఏ దారిన వెళతారు
నిజం నుండి దూరమయిన మనుషులెవరని? తెలిసేను
గమ్యం మారేను లక్ష్యం చెదరేను మనుషులు మారేరు
అనల శిఖ లెదురు కావచ్చు, చేయి చేయి కలపాలనీ

కొత్త మిత్రులు కొత్త మనుషులు పూల దండలతో
కొత్త శత్రు సమూహ పంక్తులు ! అందరిఓ కొత్తజగం
ఏ దేశమయినా! ఏ మానుష ముఖాలయినా
చిరు భేదాలతో, మానవతా సూత్రంలో కట్టబడీ!

పాయలు పాయలుగా చీలిన మహా నదుల దృశ్యాలు
ఒకటొకటి మిత్రం బంధువు పరిచయం మనోజ్ఞం
సరికొత్త చరిత్రకు తలుపులు తెరవబడీ
వ్యక్తిలో సమాజ గమనానికి ప్రేరణయై కారణమై

# 34. వరణం

ఒంటరి తనాన్ని కోరి చీకటిని వరించే వారూ
సంఘంలో భాగమయి వెలుతురు కోరేవారూ
భౌతిక మానస క్షేత్రాలకు ప్రతినిధులుగా
తమ చిర లక్ష్యానికి కట్టుబడిన బ్రతుకులు

ఆరాటం పోరాటంతో ఉద్యమయి
సాధించే తీరులలో ఖడ్గ వ్యూహం
చరిత్ర నిర్మాణానికి రాళ్ళను కదలించేను
వ్యక్తులలో జీవన సార్ధకత నుబికించేరు

జనహిత ఘనకార్యం మరొకటి
తలపుకు రాకపోవడం ఎవరి దౌర్భాగ్యం
చరిత్ర నిర్మాణానికి పెను బండలు కదలేను
వ్యక్తులలో జీవన సార్ధకతను ఉబికించేను

సూక్ష్మ సూక్ష్మ స్థాయిలలో సౌందర్య కళకు
పట్టం కట్ట బడేను, అనర్ఘం అనన్యం అమరం
చిత్తశుద్ధి భావ నవం లక్ష్య సిద్ధి కలిసిన వెన్నెల కృతి
వ్యక్తి ప్రేమ నుండి విశ్వ బంధువై ఎగసేను విజయం

ఇది తొలి సృజన భవం! అక్షర గుణ కలనం
జీవన వాస్తవ తలాన హేతువుచే తీర్చబడీ
ఉదయ రశ్మి ఆలోచనలో తేలే నవ బింబం
మనిషిలో నిలిచే అస్తితకు ప్రతినిధి, ఎప్పటికీ

ఈవలి నుండి ఆవలి గట్టు దాకనే పడవ పయనం
తత్కాలంలో అవసరాన్ని బట్టి మాత్రమే యానం

బ్రతుకులో ప్రతి వస్తువు వాడకం నియతం గానే
ఎవరి కయిన దేనికయిన వర్తిస్తుంది! జీవితంలో

అంబరంలో పయనంలో విమానం
జలధిపై యానంలో పాత్రలో
ఈ ప్రయాణ సూత్రం మనుషులకూ వర్తిస్తుంది
విధి విధానాలతో యంత్రాల వినియోగం వేరుగా

# 35. ఆర్తి హరణం

కవిత్వమొక తాప హరణం ప్రపాశాల అక్షరమయం
గ్రీష్మ తప్త హృదయానికి, శామన కామన గుణ నిలయం
శిశిరం మెడలో అక్షర పద సుమ మాలయై
ఈ విజయం ఎవరిది? ఈ విభవం ఎవరికి?

గగన శూన్యగళంలో ముక్తాహార కళాత్మకం
ప్రజలందరికీ చెందిన శబ్ద గత మనోజ్ఞం

కలహం సహనం ఓటమి విజయం వ్యర్థం గంధం
అందరిపట్ల సమచిత్తంతో ఘనమై ఝరి అయి

దుర్భరతను నిర్భరతను చెరొక వైపు నుండి
కావడిలో బంగరు పాత్రల వలె పయనం తప్పనిదీ
హింసకు స్థావరం బాధకు వేదిక పగలు రాత్రులు
స్మృతిలో కాలాంతర విభేదాలు, మాయమయ్యేను

శ్వాసలో అనల వల్లి చిగిర్చేనా? పూలు పూచేనా?
కనుల నుండి ప్రకాశ బిందువు రేఖా చిత్రమై సాగేనా?
రవి రశ్మి భావన సహృదయుల నలంకరించేనా?

అర్థవంతమయిన భావన దిశల నాక్రమించేనా?
"మిత్ర పదానికి సహనం శాంతి ప్రేమ త్రిపుటి అవసరమై

క్రోధిలో కోపం వైరం విలయం ధూళిలో కలిసే
కష్టం నష్టం బాధలు వేదన వేదికపై మారే.
భిన్నభిన్న అనుభవాలతో వివిధతలు చూపేను
విలయం విభవం రెండూ జనహిత చింతనలో

కాలం గడచే కొద్దీఆయువు దీర్ఘ దీర్ఘ తరమై
తరుగుదల పెరుగుదలలో రహస్యం తనలోనే

ఇవి అక్షర హృదయ స్పందనలకే తెలిసేను
అనల శిఖలు అమర రాగం వినిపించేను

మానవ చరిత్రలో వికాస రేఖా చిత్రాలు
చూడాలని! కోరిక, మరో రుతువులో ఆలోచన

# 36. వాస్తవ కృతి

ప్రతి రుతువుకు తన ప్రత్యేకత చూపాలనీ
తన అనుభవ సంపదను ప్రదర్శించాలనీ!
ప్రజలకు లోకానికి వివిధ సమూహాలకు
సరికొత్త ప్రభావాన్ని చూపాలనీ మెప్పు పొందాలనీ

సర్వ స్వతంత్రమైన కవిత క్షణాలలో విశ్వమయ మయ్యేను
దూకుడు ప్రభావంతో అదుపు తప్పితే?
ప్రమాదం ఎందరికో తెలిసిన వాస్తవం
ఎంత ఇష్టమయినా వాస్తవాన్ని అధిగమించి పోయేరా

పోవడం అసాధ్యం! ఎంత స్వతంత్రమయినా నియతంలోనే
సౌభాగ్యం వరిస్తుంది సౌజన్యం చివురిస్తుంది

దూకుడులో శక్తిని నియంత్రిస్తుంది కవిత
సహనంలో శాంతి వికసన మొందేను

అక్షర పద పంక్తులలో న్యస్తమైన కవిత
ఎన్నిమార్లు బయటకు ప్రకాశిత మయినా
ఎప్పటికీ అభినవ సుందర తేజం ఒలుకుతూ
ఎంత మాగితే అంతకంత భావ స్నిగ్ధత పెరుగుతూ

కాలం గడచే కొద్దీ, మన్నన అధిక మయ్యేను
భాషా సంకుచితాలు తొలగి విశాలత చేకూరేను
సుందర వాస్తవం మానవీయ మధు బిందువు జారేను
భావనా ప్రసార దిశ లధికమై తరలేను

ఇపుడు సమాచార వార్తా కథనాలకు పెద్ద పీట
పత్రికా స్తంభాలకు కట్టుబడిన పరిభ్రమణ విశేషాలు

అంతా విని చదివి చూచి తెలిసి పర్యవసానం
షరా మామూలే! కల్ల బొల్లి మాటల గారడీ
మాయలేని మర్మమెరుగని అమాయక దర్ప
కవిత ఇపుడు విరామస్థితిలో డ్రెసింగ్ రూమ్‌లో

రాజకీయ చర్చా వేదికలపై ఉబుసు పోక కాలక్షేపం
ఎవరి వెనక ఎవరు మండే కాగడాయై వెలుగులో
కదలేదీ, జేబులో చేయి పడేదీ తెలియదు
"అవును' "కాదు" వోటింగ్‌లో భ్రమాలోల జన విలోలం

# కవిత సర్వ స్వతంత్రం
## (రెండో భాగం)

### 1.

స్మృతి నిలయంలో అణగి మణగి కనిపించనివి
అనుభవాలెన్నొ ! రాసులు రాసులుగా భద్రంగా
వ్యక్తి జాతి సమూహ సమాజాలు ప్రతీకలుగా
కాలంతో పాటుగ వ్యక్తుల ఆయువు పరుగెత్తేను

పిడికిలి బిగించినంత మాత్రాన కార్యం సాధించి నట్లేనా?
పిడికిలిలో మట్టి నుండి బాష్ప కణ స్పర్శతో
సృజన ముఖం తల పైకెత్త బడ వచ్చు
అది అనల శిఖయొ ! జలద శకలమొ ! కావచ్చు

ఏదయినా ఎవరి ఇష్టంపై కాలం విచరించదు
మోదమొ ! ఖేదమొ ! ఆలాపన ఆరంభం కావచ్చు
సుఖమొ ! జయమొ ! రక్షణయొ భద్రతయొ
ఈ జీవన చలనమొక అనుకోని వాస్తవ లోకం

ఎవరి స్వంతమొ కాదు, భాగస్వామ్యం అందరిదీ ఎప్పటికీ
మానుష శ్రమ కేంద్రం చుట్టు పరిభ్రమించేను
కోరినా కోరక పోయినా రుతువు లొకటొకటీ
మనిషి మనో రూపం చేత పాలింపబడేను

ఆటలేని బాల్యం లేదు, పాటలేని కౌమారం లేదు
కవిత లేని యౌవనం లేదు, హితం లేని ప్రౌఢం లేదు
కవితలో రుతువుల క్రమణం తమ పథంలో
ఎవరి సూక్తులతో పనిలేదు, అంతా మనో వశం

దారి మధ్య ఆటంకాన్ని తొలగిస్తూ పోయేరు కొందరు
దారి నుండి తప్పుకొని మరో చోటికి వెళ్ళేరు కొందరు

కవిలో సర్వ స్వతంత్రమయిన సృజన మూలంతో
స్వేచ్ఛా యానంలో ఎవరి దిశ వారిది

సంక్లిష్ట సమయంలో ఎవరి విశిష్టత వారిది
అక్షర గుణ సమాలోచనలకు ప్రభుతను కూర్చేను

సంశ్లిష్ట స్థితులలో పరిష్కార సాధన మయ్యేను
స్వతంత్రమైన సృజన రూపంతో వ్యక్తిత్వం చేతనే కవిత!

# 2. ప్రతిఫలనం

ఒంటరిగా ఉన్నప్పుడు చుట్టూర ప్రతి వస్తువు
కవితో మాట లాడాలని ఉత్సాహపడేను
అంతర భాషణమొ ! స్వగతమొ ! దేనికయిన సిద్ధంగా
కళాత్మకం అంత సులభంగా అందేది కాదు

కలల అలలపై అడుగులు వేసి నట్లు ఉంటుంది
మబ్బు మెట్లపై అడుగులు ఆనినట్లు ఉంటుంది
మధ్య మధ్య పరీక్ష లెన్నో ! ఎదుర్కోవలసినవి
గమ్యంలో గట్టును చేరేంతవరకు భయ ముద్రలతో

మెలకువలో తూగాడేను మనసు
వాస్తవ దృశ్యంలో భాగమయ్యేను

మనిషి కనబడితే చాలు పుస్తకానికి
అందులోనిది తెలిస్తేనే
జీవన సార్థక మయ్యేననీ
ఎవరి చేతులలోనో నిలవాలనీ తాపత్రయం

ఉదయం పక్షుల కలరవాలతో మేల్కొన్న మనిషి
తన పనిలో నిమగ్నమై కదలేను
ఉదయ వేళనో చల్లని సాయం సమయమొ
వసంతం ఆగమన సూచి సీతాకోక చిలుకలు
ఎగురుతూ మనిషి చుట్టూర, మనోజ్ఞంగా
భ్రమణం ! నాదమమమొనర్చేను రుచిరంగా

కల్పనలతో వాస్తవాలు బ్రతుకుల నలంకరించేను
ఏదీ నిరాకరించే అవకాశమసలు లేదు

మాట మొదలు నినాద వాద వివాదాల వరకు
శబ్దమయమీ సమాజం ! శ్రమ జీవన రేఖలతో

వ్యక్తికి అందం తెచ్చేను చేందం అలవడేను
సమాజ శక్తిని చూపేను, నిర్మితిలో నిలబడేను

పైనుండి రవి శశి పవనం మేఘం చుక్కలు వీక్షణంతో
భూమిపై మరో మనిషి తోడుగ, కవితలో ప్రతిఫలనం జరిగేను

# 3. కవిత పుష్పకం

కవిత్వ వేదిపై ఎన్నిక చేసిన కవుల సమావేశం
వివిధ రుచులతో బహు వ్యక్తిత్వాలతో అమరి
ఇంతవరకు చూడనివి ప్రేక్షకులు చూచేరు
అంతవరకు వినబడని వెన్నో, శ్రోతలు వినేరు

ఇంటిముందు పలు విధాల పూవులవలె
ఇంటి లోన పుస్తకాలు బహు విధాలుగా
పరిహరింపరాని ఆశయ జగతికి చిహ్నం
ఒక స్థాయికి చెందిన జీవితాన కళాత్మకం

ఈ రోజున తొలి రవి కిరణం "ముందుగ దిగేనని"
అనిపించడం సహజం! ప్రతి హృదయంలో
పండుగ రోజున ముందుగ మనుజులతో కరచాలనం చేయాలని
ఈ సమయంలో మనసున వాస్తవమై నిలవాలని

శబ్దానికతీత మయిన భావ జగత్తులోకి పయనం
కిరణం మనిషిని ప్రవేశ పెడుతుంది సత్వరం

అనుభవంలోకి రాకముందు నీరు దాటే సాధనం
కాగితం పడవతో ఆడుకునేరు పిల్లలు
తీగెలతో తాళ్ళతో అల్లిన గంపల వినియోగంతో
తమ తమ మతి రుచులతో ఒడ్డుకు చేరేరు

వ్యక్తి మేధలో ప్రయోగాలు స్థూల సూక్ష్మ స్థాయిలలో
మేధలో ప్రకాశ గుణం ప్రేరణ శక్తిగ మారేను
స్పందనలో రక్తితో హృదయం జీవన గతులను తీర్చేను
అక్షర జగత్తుతో నిలిచిన బంధంతో కవిత్వ కళ తేలేను

మనిషి మేధ ప్రయోగశాల అవడంలో ఆశ్చర్యం లేదు
కొత్తవి చేయిస్తుంది, చూపిస్తుంది, మది నలరిస్తుంది

సమస్య దాటరాని దనిపించవచ్చు చరిత్రలో భాగమై
పరిహరింపరానిది కావచ్చు జవాబులో సృజనయై

సర్వ స్వతంత్రమయిన కవిత! అందరికీ స్వాగతం
ఇచ్చే పుష్పక విమాన సాధనం! నిరంతరం బ్రతుకులో

# 4. స్టెప్పులు కలిపేరా?

బ్రతుకులోన అందం, సాధించేది
తెలిసొచ్చేది కవితల లోని సొగసు
రెండిటి మానుషయత్నం అనివార్యం
కలసి వచ్చినప్పటి పండుగ అందరిది

ఎవరి బోధతో పని లేనిది
స్వీయ ప్రతిభ చేతనే సాధ్యం
కవితకు తనలో పసందు ముఖ్యం
ఎవరి సిపారసులతో పనిలేదు

వైరుధ్యంలో మనసులు కొత్తదనంకై
అను శీలనం పరిశీలనంతో సాగేను
మనిషి మనిషికీ విభేద మనివార్య మనుకుంటే
సమరస భావనకు చోటు అవసర మవుతుంది

నవ్యత సాధించే కోరిక కవిలో
తప్పనిదీ! ఎవరి మెప్పులు కోసమొ
స్టెప్పులు కలిపేరా? స్వంతం అయ్యేనా?
తన రాగం వినిపించని రుతువు లేదు

మనిషి మనిషిలో ప్రయోజన తత్పరత
వేరు వేరుగా తనలో వికాస బల సంపదలు
లేకపోయినా! సూర్యుడు చంద్రుడు చుక్కలు
అందుకునే చేతనతో అహరహ యత్నం ఎప్పటికీ

ప్రయోజనం మారిపోయి ఫలితం వేరయి
చికాకులో మది అందలమెక్కే తొందర
ఏ మయ్యేదీ తెలియని స్థితిలో ఊగేను
సంతోషం అలలపైన బాల్యం తరలేను

కనుగొనల నుండి బాష్ప కణం ! ఏదయినా అవచ్చు
మల్లె మొగ్గ నిప్పుకణం ! శిశిర పత్రం గ్రీష్మ ముఖం
వసంత హృదయంకై ప్రతీక్షలో దిశలన్నీ
కలసి రాని దానిపైన శాప శరం దూసేను

# 5. ఉత్సవ కళ - ఉగాది

ఏదో గోరంత కాస్త తెలిసీ తెలియని దెంతో
ఈ గగనం ఏ రోజూ ఒకటి రెండు జవాబులతో
మిగతాది సూటిగ ప్రశ్నలతో ఆలోచనలకు గురిచేసేను
రాత్రికి ప్రశ్నలు రాసులు రాసులుగా ! చుక్కలు, ఉదయం మాయం

చూపుడు వేలెత్తి చూపితే గాని గుర్తింప బడనిదీ గగనం
భూమి నుండి నింగికి, నింగి నుండి భూమికి గమనాగమనం ఇష్టంగా

అడవి అనీ పల్లె అని పట్టణమనీ నగరమనీ భేదం లేదు
ఎక్కడనో ఏ మూలనో సరిపెట్టుకొని బ్రతికే అవకాశం లేదు
విశాలమై నీలి తెలుపు పసుపు ఎరుపు చీకటి రంగుల
కలయికతో ! జీవన గుణ ప్రకాశ ప్రసార కళలతో

చూడ కలిగే చూపులో నుండి, ఆపై యంత్ర సహాయంతో
అంతా బట్టబయలుగ రహస్య ప్రకారాలు లేవు
ఉన్నది మోద భరం, అభిలాషా మతులకు అద్భుతం
మనిషి మనిషికీ అనివార్యమై స్వీకార్యమయిందీ

శాస్త్రవేత్తల మదికి తప్ప పరుల దృష్టి పడనిది
సామాన్యులలో ఉత్సుకతను నిలిపే ప్రేరణ రూపం
మనిషిలో ఉదార చరితను మేల్కొలుపుతుంది
అవనిపై నింగిలో దేవతా విభవం ఒక సుందర కాల్పనికం

సామాన్యులకు తెలిసినది, తిండి బట్ట చోటు తృప్తిరేఖ
కవితలో కళాత్మక హృదయానికి దగ్గరగా
పెద్దదో చిన్నదొ జీవన వాహనం పయనంలో ఇప్పుడు
విలువలు తరిగిన సమాజం, బీభత్స దృశ్యమయం

ప్రజా స్వామ్య ప్రస్థానంలో దీనిని కాపాడేదొక వ్యక్తి విధియే
బాధ్యతలను గుర్తించడం నైతికంతో కూడిన వివేచన కిరణంతో

సుఖమూ హ్లాదం భాగ్యం ఉన్నతి! కోరే మనిషికి
కావలసిన అర్హత లేవో ! అందరికీ తెలిసనవే పుట్టుకతో

ఉన్న సమస్యలే ఉరితాళ్ళుగా మారుతూ ఉంటే
కొత్తగ పూల దండలు ధరించేరా? ఉత్సవ కళతో

# 6. సూట్‌కేస్

అంతరంగాన్ని ఎందరో మరవడం ఉన్నదే
లౌకిక జీవన కళతో ఆరోహణలో భాగంగా
సంశయ పథాలలో సంకుచిత దిశలలో గతులతో
ఎవరేమనుకున్నా తనది కాదనుకుంటేనే ఏదో అయ్యేది

తన విభవం కోసం ఎడతెగని ఆరాటం
ఎవరెవరొ ఎచటెచటొ రణ రంగం వ్యూహం
రుధిర రేఖలతో ముఖాలు తీర్చబడీ
ఇది వ్యక్తుల పుట్టుక పరమార్థం తెలిపేనా?

వ్యవహారం వ్యాపారం అధికారం వృత్తుల విధాలు
రాసులు రాసులుగా తన చుట్టు ఎందరితోనో పని బడీ
మూకలు వేసిన శిలా శిఖరాలతో నేతలు
మదిలో ఉత్సవ మర్యాదల నభిలషించేరు

పగలు రాత్రి లాగ తెలుపు నలుపు సంపదలు
చీకటిపై ఆధిపత్య ధోరణి నెరపాలని కొందరు
విద్యుత్తు ఇస్తుంది వెలుగూ విస్ఫోటనం మోదం ఖేదం
మహా మానవ చరిత్ర సమస్తం మృత్యువు చేతిలో చిక్కినట్లే

విద్యుత్ తంత్రుల అనుభవ జగత్తులో దేనికదే
ప్రమాద దశ నుండి భస్మ వేది దాకా

కవితలో విద్యుదున్మేషం పలు రంగుల పూల వనిలా
అక్షర తేజంతో కృతులు వెలుగుల తోరణాలవలె
అక్షర తేజం మానవ శక్తికి వ్యాఖ్యానమయితే
ఇది కాలం గడచే కొద్దీ ముగింపులేని పరిశోధనం

ఇది ఊపిరి ఆగే లోపల మరంచింది జ్ఞాపకం రావచ్చు
ఇది ఇంతవరకు మోసిన గుప్త ప్రపంచం, లౌకికం

స్వయం కృతానికి తప్పు, ఎవరికి తెలుసునూ రహస్యం?
గగనాన వెలుతురు వలె భద్రంగా 'సూట్‌కేస్' లో

## 7. ఆగమన రాగం

మండే గ్రీష్మంలో ప్రభాత సమయంలో
భళ్ళున వెలుతురులను వదలేను సూర్యబింబం
సామాన్యులలో శ్రమ చేతన ముత్తేజితమై
ధగధగ వెలుగులు తమ ఆధిక్యం చూపేను

ఉన్న స్థితి కనుగుణంగా ప్రజలలో కార్యశీల రూపం
రాత్రి వస్తుంది వెలుతురుల అవసరాన్ని తలపిస్తుంది
అవసరాల మేరలలో విద్యుదున్మేషం జరిగేను
ప్రకృతి పైన మనిషి చేయి ప్రకటనం సహజం

అలంకార శోభితాలుగా వెలిగే రంగుల నైట్ బల్బులు
ఈ సందర్భం మాత్రం చీకటిని కాదన లేని విశేషం
కాలం సరి కొత్త డ్రెస్సులలో తీర్చిన విచిత్ర రూపం
చందమామకై శిశువుల మారాములు బుజ్జగింపులు

అమ్మ ముఖం కనబడితే చేతులు చాచి పిలుపులు
శ్రమ విరమణ సంకేతాలతో సుస్వర వాతావరణం
తొలి కిరణం బ్రతుకుల్ని అర్థవంతం చేసేదయితే
చిట్ట చివర కిరణం భావ జగంలో తిప్పేను
నినాదాలు ప్రదర్శనలు ప్రచారాలు క్రిక్కిరిసిన జనం
విభేదాలు విరోధాలు రాజకీయ స్వప్న దృశ్యాలు
సంక్షోభంలో ఏదో ఒకటి చేయాలని ఎవరికివారు
తమ స్వర్గం అందే నని ఎవరికి వారు ధీమాతో తృప్తిగా

జలధికి అలసటలేదు మనిషికి ఉబలాటం ఎక్కువ
పాల పొంగు లాగ క్షణంలో గగన మెత్తు దిశలతో
పయనంలో అలలు తోడుగ ఎంత దూరం రాగలవు?
జననంతో పవనం, వీడని స్నేహంతో చివరి వరకు

పయనంలో అలలు తోడుగ, ఎంత దూరం రాగలవు?
వీడని స్నేహంతో చివరి వరకు జననంతో పవనం

అర్ధరాత్రి దహనానికి పట్టపగలు పీడననూ
తొలగించేందుకు బహు స్వతంత్రమైన కవిత ఒకటే
సృజన భావ జగతిని దగ్ధం చేసేందుకయితే
అంతరంగ స్పందనతో వెడలే అనురాగమయం

# 8. ఆత్మరాగం

ఆత్మ నెరిగిన మనిషి ఎవరు?
ఆత్మ తెలిసిన మనో రూప మెచట ?
ఒకరికి తెలిస్తే అందరికీ తెలిసినట్లే
పవనం విహరిస్తుంది! బరువులు మోసుకొనీ

వర్తమాన స్థితిగతుల నల్లుకొనీ
నిజ గుణం సుమ ప్రేరణతో
ప్రకాశమానం చేతనయే అంతరంగం మూలం
సృజన జగతి చేతనయే మనోభవ వేదిక

ఇది జీవన భాగ్య వశం
భావనలో బహిరాకృతియై
అనుభవ స్పృహలో అంతరాకృతి
అలల వలె క్షణాలు! ఒకదాని తరువాత మరొకటి
రావడం పోవడం ప్రేక్షక పాత్రలో కవి రూపం
సృజన క్రియలో నిరంతర కాలానికి సంకేతం

చిన్నవౌ పెద్దవౌ వ్యక్తిత్వ శిఖరాలతో
మానస మాత్మకు సన్నిహితం కావాలనీ ఉన్నదే
స్వేచ్ఛా కవిత్వ ప్రసార విజయంలో
    అంతరంగం పాత్ర అమేయం! అనంతం

ఆత్మ నిజ రూపం ఎవరికి తెలుసు?
పలు రంగులతో క్రమ్మిన బ్రతుకులలో

చోటుమారే చకిత స్థితిలో బుజాన కావడితో
ఇరువైపుల తట్టలలో కూర్చున్న పిల్లలు
సామానులుండనే ఉన్నవి, ఉన్నవారి నలంకరిస్తూ

అంతరాత్మ మూలంతో అంతరంగ వేదిపై
సమాజ దుస్థితి దృశ్యాలు సవేగంగా
ఎంత పెద్దవారయినా ప్రజలను అంతగా
మరవడం దారుణం! విషాద గాథామయం

పగలు రాత్రి చెరొక వైపు బుజాలపై కావడిలో
వ్యక్తిలోను సమాజానికి బాధలు కథలుగా మారేను

ఊగే బరువుల కావడి మాత్రం ఆ సందర్భంలో
మనుషులు మరచిన "ఆత్మ" రాగాన్ని జ్ఞాపకం చేసేను

# 9. ఉగాది భాగ్యం

సృష్టి మొదటి రోజు, అది ఉగాది
ఆ రోజున దీని పట్ల సద్భావనచే
ఎందరిలోనో ఉత్సవ కళ పొంగేను

ఏడాది కొక మారు ! అరవయి ఏండ్లుగా
జీవ శక్తి రూపంతో అవతరించేను
కాలం ప్రకృతి మనిషి అతీతాలు కలిసి ఆనందం

వసంత శోభతో సంస్కార గంధంతో కమనీయం
అరవయి వత్సరాల కొక ఆవర్తంతో పునర్భవ క్రమం
ఎవరి నిజ రూపం వారికి స్వనించేను మనసులలో
ఎవరి రుజు గతి వారికి! లాభ నష్ట జాతక పరిభ్రమణం

అరవయి పేరులు ఏవయినా హిత వాక్యం వినిపించేను
చిన్న ప్రాణి అయినా ఎగిరే రెక్కల వరమై
ఆయువు ఎంతయినా, నమ్మకమొక శాంతి కవచం
బయట మనిషి చుట్టు భ్రమించేను, సీతాకోక చిలుకలు

ఎగిరే రంగుల ప్రాణుల వెనకన పరుగులతో పిల్లలు
తమ భాగ్యం పండేందుకు పెద్దల పరుగుల పందేలు
పరితృప్తులు కొందరు ఆశా జీవులు ఎందరో
మనుషుల వివిధ భాషా స్థానాలలో సంస్కృతిలో భాగాలై

నిన్నటివరకు పేదరికాన్ని నింపుకొనీ తరువులు
ఈ ఉదయం వచ్చేనా అవసరంగా
ఆకులతో పూలతో నవ నవలాడుతూ
కవుల మనసుల వేదిపై పూల సమావేశం జరిగేనా?

పరిమళ వాతావరణంతో ప్రశస్తి మెరసేనా?
సంస్కార సమ తేజంతో ఆకర్షించేనా?

ఉదారగుణ మొక మానుష ధర్మ మయితే
ఉదయాశయమొక విశ్వ మనోజ్ఞ హృదయం

ఇప్పటి వరకు గాలి వెలుగు లేని గుహలలోకి తరుమబడీ
ఇప్పటికయినా తరువుల నీడలలోకి ప్రవేశించేరా?

# 10. ప్రశ్న ఎప్పటిదో?

విజయంలో పూర్తిగ "లాభం ఎవరికి?" ప్రశ్న ఎప్పటిదో
లాభం ఎవరికి? తలకొక సమాధం, రాసులుగా
యుగాలుగా సామాన్యుల నుండి విశేషజ్ఞుల వరకూ
ఎప్పటి కప్పుడు సంక్లిష్టత లెక్కువవుతూ బహు విరివిగా

ఓటమికా? గెలుపునకా? సామాన్య ప్రజలకా?
ఎవరికి వారెప్పటి కప్పుడు తమ తమ వాటాలను
పంచుకొనేరా? తగాదా లిప్పటికిని సాగుతూనే
ఇరువురి మధ్యన శత్రుత చిట పటలతో
అనలంతో పాటుగ జల సేచన లవసరం
సమరానికి శాంతికి మనిషి మనసు సిద్ధంగా

ఇది అందరికి తెలిసిన సంగతి! తెలియనట్లు
రాజకీయ తంత్రంలో భాగమై మరచేరు
దారి తప్ప వచ్చు, దారి వేరు కావచ్చు
గమ్యం మారవచ్చు, లక్ష్యం చెదరవచ్చు
నష్టాలను తెచ్చుకోవచ్చు, లాభాలను పొందవచ్చు
సుఖాల నమ్ముకోవచ్చు! బాధల బంది కావచ్చు

ఈ భూమి సంపద భాగ్యం  రాజ్యం అధికారం
ఇది ఎన్నిటికో ఇంకా! కలిసిన ఆకర్షణ యంత్రం
మనో బలం ధైర్యం ఉన్నవారికే సాధ్యం
కష్టం నష్టం బాధలు గాధలు కొని తెచ్చుకునేరు

తల ఉన్నందుకు ఎత్తవలసి వచ్చినట్లే
భద్రంగా ఉన్నది పంచవలసి వచ్చేను
పయనంలో గిరి శిఖరం తలపై అడుగులు వేస్తూ
నడవాలని కోరిక! అంరదికీ, అడుగులు వేస్తూనే

పగలు వెలుగులో ధైర్యం రాత్రి చీకటిలో భయ బంధం
అనివార్యంలో మనిషిగా దాటే సంకల్పంలో యత్నం
పొందే వరం ఒకటే మిగతావి అలంకార విభవాలు
ఆయువు తరలీ యుగాలు గడచీ అదే గుణం మూల బలం

నిన్నటి కశ్మలం కల్మషం నేటి ఉదయ స్పర్శకు శుభ్రమై
మనిషి హృదయ విజయంతో కవి మనోజ్ఞ నవ తేజం

# 11. అమరమై

అనుభవంతో అవసరం పరితృప్తి చేత ఆనందం
వ్యక్తి సుఖానికీ సమాజ శాంతికి తోడ్పడే కీలకాలు
ఘటనలతో దేని కయిన సిద్ధ మయ్యేను మనిషి
బ్రతుకున వికాస చరితను కోరేను విజయ గతిలో

కవిత కెన్ని ముఖ నిలయాలో తలుపులతో కిటికిలతో
కల్పనలో ఒదిగేవి కావు, వాస్తవ చలనం లోనివి అవును
గాలితో వెలుతురు, జంట కవుల వలె
సమావేశ మందిరాన, స్వేచ్ఛా సమ రాగం

ఒక్కొకరి కొక్కక విధంగా అవగతమవుతుంది సమస్య
ఘటన ఏర్పడుతుంది, మానుష గుణ క్రియలతో
ఏ సాయం సంధ్యా సమయం, నిష్పుకణం జారేదీ తెలియదు
ఏ ఉదయం ఎవరికే కుసుమం చేతి కందేదీ తెలియదు

ఉత్సాహం ఉత్పవింప చేయవచ్చు
అభిలాషను ప్రకాశింప చేయవచ్చు
దగ్గరలో గుడిసెను దగ్గర చేయవచ్చు
బీదరికంలో మనసును చుట్టేయవచ్చు

లక్ష్యం గురి మారవచ్చు ప్రయోజనం వేరవచ్చు
అన్నిటికీ ఎదురుగ ఉన్న మేనిఫెస్టో కనిపించని దైవంపైనొ
చుట్టూ ప్రకృతితో ప్రాణికోటి వస్తు చయ మనంతం
మౌనంగా మానవ దుష్క్రియలకు సాక్ష్యంగా

అశాంతిలో ఆందోళనలో, అక్షరాక్షరం పూవై
పద పద మొక సంస్కా గుణ పమిమళం వనమై
సర్వలక్షణ సమీకరణ మొక సుందర వాస్తవమై
హ్లాదంతో ప్రతి హృదిలో కవి మనోజగం బింబించేను

శక్తివంతమైన కాలాన్ని వశం చేసుకొనీ
రాగవంతమైన మనసును దోసిలిలో నింపుకొనీ

ఎంత వరకు పయనం? అంటే, మనిషి మనిషి దాక
యుగ యుగాల కీర్తిని మెట్లుగ మలచుకొనీ అమరమై

# 12. భవితకు నిలయం

అధికార బలాన్ని సదుపయోగం లోకి తెచ్చే
అలంకారం గానైనా నిరంకుశాన్ని వదలి వేసి
వెన్నెల వేదిక పైనైనా కటు చీకటిలో సరె! రాణించేరా?
దేని కోసం? ఎంత ఉన్నతి? విశాలతలనిట కోరేరు?

అహంకారం పైకి కనబడని మనుషులు మనసులలో
గుప్తంగానో సుప్తంగానో కుంచితమై చుట్టుకొనీ
లోలోపల భగభగ లాడుతూనో బయట అణగి మణగి
మనిషిలో మరొక మనిషి గుర్తించగలేని స్థితిలో గతిలో

సమయం సందర్భం మార్పులతో చీకటి వెలుగుల
బొమ్మల వలె తిరిగేరు వెన్నెలలో, తెలియని సమాజం
ఎవరే ఆయుధమెప్పుడు తీసేదీ తెలియని స్నిగ్ధమతులు
స్వేచ్ఛా సంచారాన్ని ప్రశ్నించే ఒత్తిడిలో స్వతంత్రంలో

కుతంత్రం పన్నవచ్చు దుర్మతిని విసర వచ్చు
ఏదయినా మనిషి మనిషిగ వెలగడమే కావలసింది
ఒకరి బుజాలపై మరొకరు! నిలబడాలనీ
ఆక్రమణమొక వ్యాపారమై ఏమేమో సమకూడేను

ఉపదేశ గ్రంథాలెక్కడ? గూడులోనొ పెట్టెలోనొ
నవ మానవీయం ఎక్కడ ? జేబులోనొ పర్సులోనొ
ఆట బొమ్మల వలె! వ్యక్తిత్వాలు బూదియై ఎగిరి
గాలిలో కలిసేనా? మాటల గారడీలు వదలేనా?

మానవ జీవిత మంతా ప్రశ్నలకు సమాధానాలయి
ఎన్ని పొరలొ ఎన్ని అరలొ ఎన్ని శ్రేణులొ ! వర్గాలో
ఎన్ని మాటలో ఎన్ని చేతలో పనికిరానివి వ్యర్థమై
ఏ విజయ మయినా స్వేచ్ఛలో స్వతంత్రమైనవి మిగిలేను

ఏ పేరు పూవయినా చేతనలో ప్రతీకలే కవితలో
దుమ్ము ధూమం ధ్వని మాటలు పాటలు మధ్యన
తన అందం చేందం వ్యక్తికి జ్ఞప్తికి తెచ్చేను
ఇది నవ మానస లోకం! భవితకు నవతకు నిలయం!

## 13. ఏలిక అయినట్లే

ఆత్మీయంలో మదిలో మనిషి రేఖా చిత్ర మేర్పడేను
అంతలో మాయమై ఏవేవో రూపాలతో పక్కపక్కనే
వర్తమాన స్థితిలో అనల నృత్యం చేసే బ్రతుకులలో
బెదరిన ఆలోచనలు ! వాడి తేలిన మాటలు చర్యలు

ఎప్పటి నుండో ఇప్పటి వరకూ మును ముందయినా
విషమ గతులలో మానవ యానం ఒడుదుడుకులలో
జీవితంపై రక్తి వీడని మనిషిలో భాగ్యానికి దారులు వెదకుతూ
నిలయ ముఖ ద్వారానికి తోరణ పంక్తులు వ్రేలాడేను
పని పనిలో యత్నం మనిషిని మార్చేను, తీర్చేను
ఇతరులలోను కనబడేను అనల శిఖల నృత్య భంగిమలు

వర్తమాన తలంపై ఆప్తంగా గతం తొంగి చూడవచ్చు
అవసరంలో చకచ్చకితంగా ఆవహించవచ్చు
భవితకు సూచన కావచ్చు నవతకు ఉత్సాహం గానో
ఎవరి బాట వారిదై దిశదిశలో ఆకర్షణతో

వైయక్తిక భావన ననుసరించి సమస్య
సామాజిక ప్రాధాన్యం కూడ ఆ వెనకనే
ఎవరి కథ వారిది సర్వ స్వతంత్రమయి
సమాజ దృక్పతమెవరికయినా తప్పనిదీ

ప్రతి మనిషి జీవితం అంతో ఇంతో కొద్దో గొప్పో
అమూల్యమైన విషయ చయంతో "ఖజానా" చరిత్రలో
తమ తమ పనుల కంకితమై
నిఖిల మానవాళి భాగ్యరాశికై ఊతగా

కురవని మేఘం ! రాజకీయ దృశ్యంలో
ప్రజాస్వామ్యం లేబుల్‌తో, గగనంలో
ప్రగతి దశను మార్చేను హఠాత్తుగా
ఇది సాగే కథకు సమాప్తి సూచియా?

ఇది జరగరాని వాస్తవ మయినా జరిగితేనో
ఆ సమయం దౌర్భాగ్యం పీఠానికి ఏలిక అయినట్లే

# 14. అనుక్షణం

నట్ట నడుమ అడవిలో చుట్టూ రాళ్లు చెట్లు
భయదమైన వాతావరణంలో ఇతర ప్రాణుల
అపాయకర స్థితుల మధ్య ధైర్యంగా మనుషులు
మంది చెదరి తరిగి ఒదిగిపోయేరు సమూహాలు

ఊరు పొలిమేరలలో మరికొందరు బాధా గ్రస్తులు
విషమ స్థితులలో అసమ స్థాయిలలో ఎందరో?
ఇప్పటికీ భయంకరం వైపు చూచే వారు లేరు
రెక్కల బదులు విమాన యంత్రంలో కొంత విజయం

ఎక్కడికక్కడ శిలల వలె కలలు కంటూ ప్రజలు
మౌన బంధంలో ఎక్కువ భాగం కాలం గడిపేరు
మహాత్ములెందరు వచ్చినా వీరి పై దృష్టికి బహు దూరం
ఆకాశం నుండి పిడుగులతో జలాలు తప్ప
నిర్మాణాలు కనుచూపు మేరలలో కానరావు
మనుషులు మాత్రం జలధిలో కెరటాలవలె కదలాలనే
కవితలో దర్శన మిచ్చేను, మంచితనంతో భాగ్యం
అమాయక ముఖాలలోని వెన్నో అక్షర దర్పణంలో

పర్వత శిఖరంపై రాళ్ళ మధ్య సుడులు తిరుగుతూ
చుట్టుకొని తిరిగే ప్రవాహం! దారి తప్పవచ్చు
ప్రకృతి నుండి సహజంగా సంక్రమించే ప్రభావాలు
అంతకంతగ తీర్చే సౌకర్యాలుగ మారాలనీ

ప్రజలకు తెలిసో తెలియకో చరిత్రలో తప్పిదమో
వ్యక్తులెవరైనా బాధ్యత ఎపుడయినా సమాజానిదే
పూవు రాలిన స్థానంలో మొగ్గ వేయడం సహజం
మనిషి విషయంలో అట్లా ఉండడం లేదు

కవితలో అక్షర పంక్తులు అమృతాయమానమై
ఈ స్థానమెంత గొప్పదో అనిపిస్తుంది మనసుకు
ఇంకా కృత్రిమాలు ప్రవేశం లభించని స్థానం
మనిషిలో నిజాన్ని స్వచ్ఛతను కాపాడేను అనుక్షణం

# 15. విజయ రేఖ

ఎందరు దేవత లెక్కడ దిగినా భూమిపై
ఇష్టమైన చోట ! నిలిచినా నిర్వివాదంగా ఎప్పటికీ
అవే సమస్యలు భూమిపై ప్రకృతి నుండే కాదు
పెంపులో సమాజం నుండి, మనిషి బాగు ఓగు కోసం

పిల్లల నుండి వృద్ధుల దాక ఒక మాట ఒక బాట
అదవి బ్రతుకు ఒకే విధంగా సమాంతరంగా
కాలం గడుస్తుంది, రైలు పట్టాలని తలపిస్తూ
పౌరునిలో కావాలసిన నాగరక చిహ్నాలను చూపుతూ

చేసిన దుష్కృతికి పశ్చాత్తాపం ఉపయోగపడదు
పుణ్యఫలాని కింకా ఎంతో స్వచ్ఛత అవసరం బ్రతుకులో
దైవం ఉనికి ప్రబలినా, అతీతం ఆవహించినా
తమలో విశ్వాసం నిజమన్న ధైర్యంతో మనుషులు
ఇది జీవన భాగ్య దశను చేకూర్చేనా?
ఇది మానస గీతను మార్చేనా? తీర్చేనా?

ఎన్ని విషయాలలోనో మనిషి బలం లేని వ్యక్తిగా
తలవంచి ముందుకు సాగేను, ఇలపై అడుగులతో భద్రంగా
సాధారణమైన కోర్కెలయిన తీరకుండా
అనాధలుగనే బ్రతకడం అలవాటయి పోయేను

మనుషుల వర్తనంతో దృశ్యం మారింది
వేదికపై నాటక రూపం మారింది
అనుభవ పరంపరలో భాగమై జీవితాలు
కళాత్మకత కయి ప్రయోజన సిద్ధికై
యత్నం ఇంకా ఇంకా కావలసి ఉంది;
ఎప్పుడు వచ్చేనో? ఇంతకాలం వేచి ఉన్నది చాలదా?

భూమి నుండి కలిసిన వాద్య విశేషం నుండి
సంగీతం వినిపించేనా? వైజ్ఞానికులు మునుముందు
అపుడపుడూ పిడుగుల ధ్వనులతో నిండిన ఆకాశం
విమానయాన ధ్వనులతో చెవికి ఇంపుగ తోచేను

అడవిలో బ్రతుకు గడిపే మనిషికింకా
పరిచయం కావాలని మానవ విజయంతో

# 16. లేని కోరిక

ఊరు అదే పరిచయమే దూరమని పిస్తుంది
పోరు మటుకు కొత్తది దగ్గరని పిస్తుంది
ఊరులో మనుషులు ! పోరులో ఎవరి నీడలో
మనిషి బ్రతుకులో అదృశ్య హస్తం పాత్ర వేషంలోనే

తను చేసే తప్పుకు దైవం కారణం అనుకోవచ్చు
ఏ శిక్ష దేనికి సరిపోదు ! పశ్చాత్తాప మసలే పనికిరాదు
పనికి వచ్చేట్లు చేసేందుకు నియమాలు నిబంధనలు సూక్తులు
ఆంక్షలు, ఆకాంక్షలు, ఆలోచనలు, చర్చలు వేదికపై

రాత్రి చీకటిలో భయపడే మనిషికి
చంద్ర బింబాన్ని చూసి సమయం వెళ్లిపోతుంది

చౌరాస్తాలో మరో నేత విగ్రహం
పూలదండకై ఎదురు చూస్తుంది
జన్మ దినమో, మరొకటో ప్రత్యేకత కలిగీ
మనిషిని కదలించేదీ మనసును ప్రమోద పరచేదీ

డబ్బు సంపద వస్తుచయం విలువైనవి కూడబెట్టి
నిష్క్రమిస్తే దీన్ని స్మృతులలో అలంకరించేను కాలం
ఇది దేశం జాతి ప్రజకు మిగిలే వారసత్వం
అస్తితలో వ్యక్తిత్వాన్ని వాస్తవీకృతం చేసేను

దారి తప్పే ప్రజలను విగ్రహ ప్రభావం దారిన పెట్టేనా?
ఎవరి విశిష్టత వారిది, ఇది సూచన చేసేను సందర్భం
గాథల కన్న బాధల్ని బాగా ఎరిగిన మనుషులు
బ్రతుకులో జ్వలించే అగ్నినీ వీచే తుపానును వహించేరు

అక్షరాకృతిలో కవితకు గాఢత సూక్ష్మత తీవ్రత చేరే
భౌతిక మానస రూపాల సమన్వయం ప్రయోజన దిశలలో

మనిషికి మనిషియే పోటీ, ఏదీ లేదు జగత్తులో
అందుకేనా? అవని నింగివైపు చూస్తూ ఉంటుంది
మనసుకు మేఘమే పోటీ ఎన్ని ఉన్నా క్రింద పైన
దోషి అయినా ద్వేషి అయినా ఉండేది ప్రజలలోనే

# 17. మార్పులకై

ఏ గుణం కలిగిన వ్యక్తి అయినా, సమాజంలో
అందరికీ స్థానం; బ్రతికే దారులు, తెరవబడీ
వేరే నివాస మెచ్చట? అడవిలో చీకటి గుహలో
రహస్య ప్రకారంలోనా? లేదు! నిర్భయంగా నిలచే

వచ్చే కాలంలో భవితలో ఈ విగ్రహం
నినాదాల హోరు నుండి తేరుకోని నిశ్శబ్దంగా
మౌనాకృతి వహించినా, అందే సందేశం
నిరాఘాటంగా నిశ్చయంగా చరిత్రలో నినదించేనా?

బయటికి వచ్చి చూస్తే మనిషి మనిషికీ భేదాలెన్నో అగణితం
సామ్యాసామాన్యాలలో పనిలేకుండానే రోజులు గడచేను
ఒక్కొక కోణంలో మనిషి చూపు నవ్వేను ఒప్పేను
ఒక్కొక సమస్య విశ్లేషణ కందేను సులభ గతిలో

వీటిని అక్షర పద పంక్తిలో ఇమిడ్చే ప్రతిభ కవులది
ఏ కాలమయినా ఏ దేశమయినా ప్రజల ప్రత్యేకతలతో
ఏ సందర్భమయినా వ్యక్తి శీలం పైనే సృజన దృష్టి
వ్యక్తిత్వ స్ఫూర్తిని గాయ పరచడం అనుచితం కూడనిదీ

పనిలో శిఖరాన్ని చేరే కోరిక అందరికీ సమ్మతమే
శ్రమకు తగిన శక్తి ఆరోహణలో తప్పనిదీ
దేనికి రాజీ పడినా మూలం పైనే ఆధారం సర్వం
చీకటి వ్యవహారంతో రాజ క్షతికి దారి తీసేను

అగ్నికి పరీక్ష పెట్టేవారూ లేక పోలేదు
జీవన కలహ సమర స్థాయిలలో
జల సేచన అవసరం ఉదార మతితో
భూమిపై సృజన వికాసం చూడాలని అందరూ

ఒంటరిగా సమరం కన్నా సంఘ శక్తితోనె
మేలు ప్రయోజనం పరిణామంతో భాగం
ఉద్యమాలు సాధించిన విజయాలు చరిత్రలో
వ్యక్తుల్ని తీర్చి దిద్దడమే కాదు, మొత్తం పై మార్పులకూ

# 18. రాజకీయ భ్రమణంలో

దేశాలన్ని కలిసి ప్రపంచం జనగణ బంధువు
మనుషుల బ్రతుకులతో సమాజ మొక ప్రయోగశాల
ఎవరికి వారు తమ తమ నిలయాలలో సుభద్రంగా
క్షేమం కోరే మనోరూపంతో భయ రహితంగా

ప్రాణాలకు తెగించి రణంలోకి దూకే మనిషి
మానుష తత్వాన్ని మరచి మరొకటి ధరించేను
ఎండల కెండి వానలకు ముద్దయిన శరీరం గురించి
శిశిర వసంతాల్ని గురించి ఆలోచన జరిగేను

అసమ విషమతలం జవాబులెన్నో! నిజ గతిలో
ఆమర బంధువు కాలం అందరికీ స్వాగత మిస్తుంది
మనిషి వెనక మనిషి ఆధార సహాయ ముఖాలతో
వంకర టింకరగా మెలకలు తిరిగి మలుపులు మలగి

ఒకరొకరు కలహంతో ఒరిగినా పణంతో ఒదిగినా
మరొకరి రాకతో నిర్వహణం యధాతథం, సర్వం
సంఘానికి క్షతిలేదు, నిలయానికి విపత్తు లేదు
విజయంకై యత్నంలో ఎవరి పాత్ర వారిది వలయంలో

కవిత మొలకెత్తేది వర్తమాన క్షణం నుండి
భవితకై ఆశా లోకంపై చేతులు చాచేను
ఏదీ ఆగదని తెలిసి కూడా తెలియనట్లు ప్రవర్తనలు
హేతువుచే నిర్దిష్టం జీవన వ్యవహారం సర్వం

ఆశ్చర్యభరిత మవరెవరూ విపరీతమయిన స్థితులలో
రోజు రోజుకూ పెరిగే అలజడుల సంఖ్య
ప్రజాస్వామ్యం యశసును దేశం ప్రతిష్ఠను
దగ్ధం చేసేను బూది దిబ్బపైన నృత్యం

ఎవరెదయిన కావచ్చు ఎప్పుడయిన కావచ్చు
ఇది జన గతిలో నిరంతరం సాగే ప్రక్రియ
స్వార్థంలో నీతిని వదలడం మానుష గండం
రాజకీయ కటు చక్ర భ్రమణంలో నలగడమే

# 19. అక్షర సంబంధం

పొరపాటో గ్రహపాటో దోషమొ నేరమొ
జరుగ తూంది, చీకటి శాలువచే కప్పబడీ

సన్మానితులయి వీధులలో తిరగడమే చరితార్థంగా
చీకటి పాలనకూ నేతలకూ సంబంధ మిపుడు ఘనమై

ఎవరి వైపు వేలు చూపినా ముఖంలో దృశ్యం స్ఫుటంగా
గోయి తవ్వుతూనో అగ్గిపుల్ల గీస్తోనో దహనానికి
కవిత వెడలతుంది వర్తమాన తలంపై రాత్రులు
భవితలో తన అదృష్టం పండేననీ విశ్వాసం

ప్రతి ఒక్కరూ చేతు లెత్తి హిమ శిఖరంలా
నిలబడాలనీ ముఖామోటమి లేకుండా
తన నుండి జారిపడే జలధుని ఆప్తంగా
ఆర్ద్ర గుణంతో ఎన్నిటికో అక్కర పడేను

రోజు రోజుకీ పెరిగే అవసరాల ఒత్తిడిలో
మనిషి ప్రమేయం ముందుకు సాగించేను

అక్షర పథంలో పయనించే కవుల కన్న
పాలనా గుణ మర్యాదలు గొప్ప! అన్ని విధాలుగ
నీతికి కట్టుబడి జనహితం కోరే హృదయంతో
ప్రణాళికతో పాటుగ వాస్తవానికి ఆదరణం

నిన్న నేడు రేపు కాల భేదంతో అనుభవ జగత్తులోను
ఆయువు పొడవు లోనొ తరిగిన శతమానమొ
వెలుతురు చీకటి వెన్నెల మూడింటిని
బ్రతుకును ప్రభావ సుందర వాస్తవ నిలయంగా మలచేను

ఇరుగట్ల మధ్య ప్రవాహం మానుష జగన్మయం
ఈత రాకపోయినా రెక్కలు లేకపోయినా
పరవాలేని ఉదయం! సమయ సమయ భేదాలతో
కలలు వెనక్కి పోవు, అలలవలె మునుముందునకే
పనిలో శ్రమ ప్రతిఫలనం లేనిది సమాజమెక్కడ?
ఎన్ని పేజీలు నిండినా ఇంకా మిగిలే అక్షర సంబంధం!

# 20. కవితకు పనికి రానిది లేదు

అనుకోకుండా విచ్చేసే అతిథుల వలె కలలు
కాసేపు నిలిచి నట్లే నిలిచేను నిష్క్రమించేను
స్మృతి విశేష సంచికలో చేరేను మదిలో
అరచేతుల దొప్పల నుండి జారే అలలవలె

మనిషి అడుగు మునుముందుగ తరలేను క్షణాలు
కలలు అలలు అడుగులు వెలుగులు ఒక సంచయం
ఒకటొకటి వివేచనకు గురి అయ్యేను కవితలో
వాస్తవ జీవన శక్తులకు శ్రమ కేతన చలనంతో

వ్యక్తుల అన్వేషణ వివేచన యత్నం సాధ్యంలో
ఎంతటి మహనీయత లోను జరిగేది జరుగుతుంది
నిశ్చయ రేఖలపై పట్టాలపై రైతు యానం వలె
ఒకరిని మరొకరు పీడనకు గురి చేయవచ్చు
బొమ్మల వలె ఆడుకోవచ్చు
ప్రాణ హాని జరగనూ వచ్చు

శ్రమ చరిత్ర లేనిది మానవ జీవన సందర్భంలో
పరిణామ దశ లెక్కడివి? అనుభవ దృశ్యాలెక్కడివి?
కనులు మూసుకొని మౌనంగా నిశ్శబ్దంగా వహిస్తే
నాగరకత సంస్కృతి చెరొక వైపు నుండి
నాణేలు చెల్లేదెక్కడ? ఎప్పుడు? ఎవరికి?
సుగతిలోనొ ప్రగతిలొనొ! కాలం పరిణతి కూర్చేను

రెప్పలు మూత బడిన మెలకువ స్పృహలోనే
జీవన రాగం వినబడేది, సమాజ లక్ష్యం తెలిసేదీ
ఆగని జీవిత చక్రం తిరగడం లోనే మనిషి అస్తిత్వం
పెరిగే సమాజ బంధంతోనే, వ్యక్తిత్వం పెరిగేదీ

ఇది రహస్య నిలయం మానవ మేధ భిన్నభిన్నం
దివినుండి ప్రభావ ప్రసారం జరిగేది కానే కాదు

అనుభవ లోకంలో వాస్తవ స్పృహతో నాలుగు దిశలు
వెనువెనుకనే మనిషి అడుగులు సవేగంగా
అంతటా ప్రకాశ మాన రుచిరతలతో వెలుగులు
అనుకోనివి ఆజ్ఞా చక్రంపై తిరిగే ఆకర్షణలో కలలు

# 21. నిశ్చయ పదంలో

అసలు చేయాలిసిన పనికి ముందుగ ఆయుధం
గాలితో మాటలాడుతుంది ఇది సస్నేహంగా
అటు నుండి వచ్చే మనుషుల ముఖం చూడదు
ఇటు వైపు ఎగిరే పక్షి ముఖం ఎరగదు

ఆ తరువాతనే చేతిలో రైఫిలో టార్జెట్
గురి తప్పితే చూచే సామాన్యులకు మోదం
వేటలోని అడుగు వెనక్కి జరిగేను
తోడు కోసం ఎదురు చూడడం సహజం

ఎవరి భయం వారిది
ముందు జాగ్రత లవసరం
ఎవరి పనులలో వారు ఆదారిన వెళుతూ
మరో దారి గురించి ఆలోచనలో సలహాలు

ఎవరెవరి నుండో తెలిసిన వారు తెలియని వారు
సహనం శాంతి కరుణ ప్రేమ గురించి తెలియని దెవరికి?

చేతిలో ఆయుధం దేనికి?
మరో ప్రాణి నుండి భయ హృదయంతో
మనిషి నుండి భయానికా? తన వినోదానికా?
తూణీరంలో దాణాల వలె జవాబులు
విప్లవాన్ని సాధించే ప్రయత్నం లోనా?
తన విభుతను ప్రభుతను చూపడానికా?
తన పెద్దరికం ప్రదర్శనలకా?
ఎవరికీ తలవంచని రాజసానికా?

ఈ దారిన వెళ్ళే వారు సాధారణం
సహన శీలురు, శాంత మనస్కులు

అనుమానం అనిశ్చియంతో విషమ వాతావరణం
ఎవరికి తోచిన సార్థకం వారికి పరిమితం
ఎవరు ఏది చేసినా? మంచి బ్రతుకు కోసమనేరు
సంఘంలో ఉన్న ప్రతి వ్యక్తికీ ఏ అంతస్థులో వారైనా
ప్రజాస్వామ్య పథంలో స్వేచ్ఛా కవిత్వం అపూర్వం
సందేహం తొలగించి నిశ్చయ పరచేను రాజనీతితో

# 22. బ్రతుకులో స్వేచ్ఛ

ఆధునికం కోరుతుంది వర్తమాన చరిత్రలో
సమత నవత మమత భవిత స్థితులలో సమాజం
నాల్గు దిశల నుండి అన్నీ కలిసిన కేంద్ర బిందువు
మానవ జీవన గుణ ప్రగతి రూపం

అనుభవ చలనంలో యోజనతో నిరంతరం
తన సార్థక పాత్రను నిర్వహణ మొనర్చేను

ఏ అవరోధం; ఏ వైరుధ్యం ఆపలేదు అయనాన్ని
కష్టంలోనూ నష్టంలోనూ జరిగేది జరుగుతూ
ఏ సిద్ధాంతం దార్శనికం ఏ వాదం ఏ రాద్ధాంతం
సూచనతో ఫ్రేమ్‌లో బిగింపబడేది కాదు

జీవితం వలె కవిత దిశ దిశ నుండి
విషమ సమీకరణంతో భావ జగం
సృజన గుణ విభవంతో బహు స్వతంత్రం
వచ్చేవి చేరుతూ పోయేవి పోతూ రాగమయం

పాలకులు పాలితులు మధ్య స్నేహ సుందరమైన
వంతెన ప్రవాహాన్ని దాటించేను, ఆపదలో

జలధి గట్టుకు చేర్చేను దార్శనిక ప్రపంచంతో
ఈ విశాల క్షేత్రంలో స్వేచ్ఛా కవిత్వ మీనాడు
ఎప్పటినుండో మదిలో తిష్ఠవేసిన కోరికతో
రాత్రి వేళ నక్షత్రం దిగే ఆలోచన నెరవేరేనా?

ఏ రోజున ఏ మలుపును తీసుకునేదే ఎవరికినీ
తెలియదు, వివిధ పక్షాల వర్తనలో అనిశ్చయం
తెలుపు ఎరుపు నలుపు పసుపు పచ్చన గుణ వర్తనం
మార్పులతో సమీకరణాలు! కొత్తదనం కోసం

అభివ్యక్తిలో స్వేచ్ఛ నుండి కవిత ఎన్ని మంచి లక్షణాలో
కోల్పోయినా ఉన్నవాటి పట్ల ఆకర్షణ సులభంగా

మనిషి జీవితం వలెనే కవిత స్వేచ్ఛా నవంలో
ప్రజా స్వామ్య దార్శనికంతో పౌర స్వతంత్రమయం

# 23. ఒకదానికొకటి

ఈనాటి కవిత రాజకీయ గతిలో భాగమై
జీవితాన్ని అస్థిర పరచేను; శూన్యత ఏర్పడేను

వస్తువులో ఉన్నతి విషయంలో విశాలత లేని
స్థితి ఏర్పడడంతో పరిమితి కుంచిత మయ్యేను

సమాజ చింతనలో సాగే కవి దృష్టిస్వేచ్ఛలో
విపులత నొందేను; ఉన్నతిని సాధించేను భౌతికంగా

ఇపుడు కావలసింది ప్రయోజన రూపంతో పాటు
కళాత్మకమైన విలువల్ని పొందాలిసిన అవసరం
ఇది శబ్దం మొదలుకొని, ఉపయోగంతో కూడి
ప్రాంతీయం నుండి విశ్వమయం దాక! ప్రస్థానం
ప్రతీదీ రాజకీయ సమస్యలో చిక్కుకొనే
కవి స్వేచ్ఛకు భగ్నత చేకూరేను చకితంగా

పూల రేకులవలె విప్పారే స్వేచ్ఛా కవిత్వం
నిప్పు కణాలకు బదులు మల్లె పూలు రాలవలసి ఉంది
పార్టీల చిత్తశుద్ధిలో అంకిత భావం తరిగిపోయి
స్వలాభం సంకుచితం పెచ్చుమీరడం విచిత్రం
విషయం వెనకన తారాడే “నిజం” మాత్రం
ఎవరూ ఏ పెట్టెలో దాచే వస్తువు కాదు

గతం లోని మేలిమి స్పృహ మరవబడని
మాట గుణాత్మకమైన రుచిరతలోనే

విత్తు పాతదే, చివురు ఆకు పూవు ఫలం
కొత్తవి పొందెవారు తరం తరువాత వారు

జగత్తులో చాలా వరకు వస్తువు
పునర్నవమయి తీర్చబడి అవసరాలు తీర్చేను

మనిషి మదిలో అనల స్ఫులింగం
మనిషి ఎదలో మేఘ మనో హరం

రెండిటి అవకాశం ఇరుపక్షాలుగా
ఒకదాని కొకటి సహాయకరాలుగా

# 24. సహభావనతో

ఎందరి నోటనో పెదవుల గడప దాటి ముఖాలు తలపించేను
లిఖితం కాక ముందే మాటలు గాలిలో కలిసి పోయేను
ఎవరికి కనబడకుండా స్మృతిలో నిలవకుండా
అందని ఎత్తులో గుప్తంగా శబ్దం ఎంతకాలం? పరిభ్రమిస్తూనో

జలధిలో పడవల వలె నింగిలో విమానాల వలె
ఎక్కడో మరొకరి కందిస్తూ గాలి నుండి అక్షరాకృతులు
హృదయం మేధ రెండు మనిషిలో అంతర్విధ రూపాలు
వేరు వేరు ప్రయోజనాలతో బయటికి పనిచేసేను

గగనాన కనిపించిన జలదాన్ని పట్టుకొని
కిందికి దించి ఈ భూమిపై ఆనందించాలనుకునేరు
మెరపును పిడుగును నీటి బిందువును వేరు చేసి
పరిశోధన చేసే విశ్లేషణం మనిషి శక్తిలో భాగం

ప్రకృతిలో కనిపించే మార్పు మనిషిలో జరిగేనా?
చేతన ప్రకటనంలో భిన్నతలు, దేని ప్రకారం దానిదే
భూమిపై మట్టి సృజనలో చినుకుకయి ఎదురు చూచేరు
విత్తు నుండి మొలక మొఖమెత్తి లోకం చూడాలని

భూమిపై దృశ్యం గుండెకు హత్తుకునేట్లుగా
చల్లని గాలి వీచి, లోకాన్ని ఆశీర్వదిస్తుంది
మనిషి మాత్రం అన్నిటిని వశం చేసుకోవాలని
కళ్ళలో వేదన! ఎండిన సరస్సులను తలపించేను

సమాజంలో వివిధాలు విభేదాలు ఎప్పటివో?
మనుషుల అవసరాల్ని బట్టి వేరయిపోయేను

దేశం జాతి వర్ణం వర్గం పక్షం ఇంకెన్నో
వీటి మధ్య సహభావన సూత్రం ఆచరణంతో

ఎదురుగ నెమలి హంస చిలుక పారావత మిట్లా ఎన్నో
సీతాకోక తుమ్మెద సృజనకు కళాత్మకత నిచ్చేను
కవితకు వైవిధ్యంలో విలువ లేర్పడేను హ్లాదకరంగా
ఇప్పటికే కాదు ఎప్పటికీ సహభావనతో నిజరుచులతో

# 25. అదృష్ణ సుమం

గాలిలో విలీనమయి పోయే శ్వాస కనిపించేనా?
గాలిలో పైకి లేచే ధూళి బూడిద కనిపించవచ్చు

మనసులో పేరుకొన్న కల్మష శిఖర పంక్తులు
రవి కిరణాలకు కరగి ప్రవాహ రూపమొందేనా?

ఎవరికి తోచింది వారు ప్రకటనకు పూనుకునేరు
ఒకరికి మంచి అయింది, మరొకరికి చెడ్డగ మారవచ్చు

ముందు అనుకున్నా అనుకోక పోయినా
ప్రగతిలో అడుగు ముందుకే పడుతుంది
అది అల అయినా శిల అయినా తప్పనిదీ
నిశ్శబ్దం కోరుతుంది వేగాన్ని ఆశిస్తుంది

శిలల ముక్కలు దారిన పడి ఉంటే; దీనంగా
ప్రతి ఒకటీ సామాన్యుల వలె శిల్పం కావాలనీ
నీల మేఘ శకలాన్ని చూస్తే అనుభవ స్థాయిలో
ఆనందంలో చింతనలో ఏదైనా కావచ్చు

ఇది కవితకు ఆకరమై సృజన బంధువయ్యేను
నవతకు చిహ్నమయి మానవ బంధం కూర్చేను

మనిషి మనోరూపం సాధారణ పదం నుండి
ఉన్న లౌకిక జగత్తును దాటాలని చూచేను
అతీతాన్ని స్పృశించే కోరిక ! సహజం ప్రతి మనిషిలో
మదిలో ఎవరూ పుష్పంకై వెతక నక్కరలేదు

సృష్టిలో ప్రకటిత మయిన తోటలో
ఎన్ని రకాలో అందం గంధం కలిసీ
ఇష్టమైంది హృదిలో ఒక కుసుమం చాలు
దీనికై మనుషులలో ఎక్కడెక్కడో వెదక నక్కరలేదు

సంగ్రహంగా వసంతం అరచేతిలో ఉన్నట్లే
ఒకటి తరువాత ఒకటి మారవచ్చు నవత చూపవచ్చు
ఏమీలేని శూన్యాకృతి "అదృష్ట" సుమం పూయవచ్చు

# 26. హేతువు సహితం సర్వం

"నేనొక కవి"ని అనుకుంటే బాధ్యత ప్రకాశితమయ్యేను
విధి నిర్వహణంలో భాగమై వహించవలసి వస్తుంది
హింసను హంసగ మార్చివేసి వదలబడేను
చీకటికి వెన్నెల ఎద రూప మీయవలసి ఉంటుంది

అక్షరాక్షరమై సాక్షాత్కరించిన కవిత కవిదే కాదు
జన మనోహరమై జీవన రేఖలను దిద్దేను
సమాజ చరిత్ర కాకరమయి వెలసేను
కాల లలాటం పయ అదృష్ట చిత్రం చూపేను

ఖేదానికి మోదం డ్రెస్ తొడిగి బయటికి
మనిషి మనిషి గుండెలోన చిన్న హాయి స్పందనం
వినబడేను ధ్వనిలో కనబడేను పదంలో
"మాట" ప్రవాహకృతిలో అలయై ముందుకు తరలేను

నేనొక కవిని అనుకుంటే మొగ్గ తొడిగిన మోమును
ఉదయానికి పరిపుల్ల కమల రూపమై వెలసేను
చీకటి బంధువు బదులుగ హృదయ పీఠ మలంకరించేను
వెలుతురు మిత్రంగా హృదయ పీఠ మధివసించేను

ఇల్లు అయినా ఊరు అయినా దేశమయినా ప్రపంచమయినా
ఒకే విధం కావు! తలకొక ఆలోచనా రూపం విశేష చలనం
ఇజాలన్ని ఒకటి కావు "నిజా"లన్నో వేరు వేరుగా
వేరులతో పలు భంగుల చెట్లయి ఎదిగేను

మరణానికి సమరమే రానక్కరలేదు
ప్రకృతి సమాజ వైపరీత్యాల ఘటనలెన్నో?

లోకం విడిచే కోరిక! ఉండే దెందరిలో, మూలం వేరై
పని చేయాలనిపించక పోవచ్చు కొందరిలో జడతలో

నిప్పంటుకోవాలని కట్టెలలో ఉద్రేకం
ఇది సహజం! అది దేని కన్నదే ప్రశ్న?

జల బిందువు చిత్రం చూడాలని ఉత్సాహం
ఇది సహజం, కృత్రిమం లేదు, హేతువు సహితం

స్వేచ్ఛా కవిత్వం - X - **137**

# ఇది మలి తెలంగాణ

దీర్ఘ కవిత

మాదిరాజు రంగారావు



**2024**

రసధుని

సాహితీ పరిషత్తు

శాంతినగర్, హైదరాబాద్-28.

**SWECCHAA KAVITHVAM**

(Free Verse)

**X - 137 IDI TELANGANA**

**X - 137 ఇది మలి తెలంగాణ**

by

Prof. Maadiraju Ranga Rao

© Dr. M. Santhosh Kumar

Y.P. 2024

# ఇది మలి తెలంగాణ

# స్పందనలో

ఇది తెలంగాణ ధాత్రి నిజ మనోహర నిలయం
మూడు కోట్ల జనత మదిని వసంత సమాకలనం

వీరులు నేతలు విజయులు వెలుగులు కుసుమితమయి
స్వాగత తోరణ మిదె! ఇంద్ర ధనుసు తలపులతో

దశాబ్దాల శతాబ్దాల నిరంకుశం ముక్తమయి
సృజన శీల మాంతరమయి ! ప్రకృతి హేల ఎదురుగ

అంతర్బహిరాకృతులు మానుష తేజో లహరులు
ఇది తెలంగాణ వసుధ ! విశాలాశయ విభవం

ఇది తెలంగాణ భూమి! జన పదలయ విస్ఫారం
కోటలు చెరువులు బ్రతుకమ్మల జీవన సురుచిరం

శౌర్యం మధురిమ కలిసిన విభవ కళా నిస్వానం
స్పందనలో పేరణి, చేతనలో స్వేచ్ఛా జగం

తెలంగాణ రాష్ట్రమిది పరిపూర్ణంగా
చరిత్రలో పాతుకున్న సంస్కృతి శకలం దీప్తం

ఎప్పటివో పురావస్తు భావ సంపదతో
ఈ రోజున హృదయ తంత్రులు మీట బడేను

ఇది బహు భాషల శోభాకృతి పూల తోట
ప్రవేశ మందరికీ పరిమళ మందరిదీ

ఎవరి జగం వారిది యోగ్యతలను బట్టి
ఉదయ కిరణ పంక్తులతో శ్రామిక చలనం

కాలం ప్రవహిస్తుంది నిర్ఝరిలా ఆగదు
నినదిస్తూ జన హిత బంధంతో నావలా

సమాజ చరిత్ర ! జీవన కటు వాస్తవమై
నీవు నేను వారు అందరికీ రసధుని ఉత్సేకం

## 2.

అర్ధరాత్రి చీకట్లను చీల్చి దారి చేసుకొనీ
ఉత్సాహం ఉద్వేగం రెక్కలపయి రాష్ట్రావతరణం

ఉద్యమ చరణాలపైన శాంత భావ సమర్పకం
ఈ పొరులలో హ్లాద ధనీ! దృశ్యం, చారిత్రక ఫలం

ఆర్ద్ర హృదయ తెలంగాణ స్నేహ తరువు
పుష్ప పరిమళ ఫల భావనతో కవిత

ప్రజాస్వామ్య వర్తనలో సమాజ వ్యవస్థ
అనితర సాధ్యమయినదీ ఈ ఆరోహణం

కలహగతం స్నేహ ప్రియం కావాలని కోరిక
శాంతి ప్రియుల స్పందన విజయాశయ గీతం

రా రానీ కాలం! జన హృదయం సంతృప్తిగా
పో పోనీ సంస్కృతి నవ జీవన కళామయంగా

రాజకీయ విడంబనం సమాజ చింతనలో
విలువలు కోల్పోయిన దీన హీన ముఖాలతో
త్వర త్వరగా కోలు కోవాలని అభిలాషలు
కవి కోరే వరం ఒకటే ఎపుడయినా ఎచటయినా

సమస్యలున్న దేశ రాష్ట్రం ఎచట నయినా కానీ
సమాధాన పడే సమన్వయంతోనే పరిష్కారం

విశాలతలతో వివిధతలతో ఆయువులో శ్రేయం
ప్రతి మనసులో శైశిరం బదులు, రాగ రంజితం

ఉత్సాహం ఉద్వేగం రెక్కలపై రాష్ట్రావతరణం
ఈ పొరులలో త్యాగ భావ ప్రపంచం, చారిత్రక వాస్తవం

విశేషానుభవం మోదకరం యశోమయం, నవం
ఈ రాష్ట్రం వ్యక్తితకిది పెట్టని కోటను తలపించేను

# 3.

ఇపుడు వాడుకలో ఉన్న పదాల పూర్వ పూర్వం
తెలంగాణ పల్లెలలో ప్రజల నాల్కలపై ఆడేను

ఇది తెలంగాణ రాష్ట్రం రాజధానికి కావలసిన
అన్ని హంగులు చేరుతూ దశ దశలతో "హైదరాబాద్"

వికాస శక్తులతో యంత్ర చలన గతులతో
ఎవరి ప్రశ్నకూ జవాబు ఇచ్చే అవసరం లేదు

తెలంగాణ రాష్ట్రం అవతరణంతో అస్తిత
నవం నవ మనోజ్ఞమై వరలేను ఎప్పటికీ

స్వతంత్రమయిన పథంలో ఈ ఆయువు
స్వేచ్ఛా పద గంధంతో మానస విజయం

భూమి తలం దేశం చరిత్ర సంస్కృతితో జన హితం
పాలనా క్రమంలో ప్రకాశ దళ పద్మం! తెలంగాణ

మనిషి చుట్టూ జీవిత చక్రం నిరంతరం
తిరుగుతూ ఆకర్షణ యంత్రం లాగా

ఆహారం బదులుగ, ఎన్నో రెట్లు విలువయినది
బంగరు నాణెం, మ్రింగేరా? ఆకలి తీరేనా?

ప్రగతికి కట్టు బడిన జన హృదయం సమాజంగా
ఎవరూ కాదనలేనిది, సన్మిత్రం! ఎప్పటికీ

రుతువులన్ని ఒక్కచోట సమావేశ మయ్యేనా?
అయ్యే వీలులేదు, దేని ప్రభావ శక్తి దానిది

కవితలో మాత్రం ఒకే అక్షర వేదికపై
ఈ రాష్ట్ర శక్తి ప్రదర్శనకు సృజన దర్పణం

బ్రతికినంత వరకు ప్రజలు వాస్తవానుభవాల తోనే
ప్రతి మదిలో పోతలో స్వర్ణ విగ్రహంలా, ఘన తెలంగాణ!

# 4.

ఏ శ్రమ జీవన సాధనమయినా ఉపయోగంలో సార్థకం
కొంత వరకే, ఆపై పరిమిత మయ్యేను బ్రతుకులో

ఓటమిలో వేడిగా, విజయంలో చల్లగా
గ్రీష్మాన్నీ జలదాన్ని తలపించేను అవసరంగా

ఇది పరంపరలో భాగమై మనోవశమయ్యేను
వీటి అనివార్య ప్రభావంచే స్వంతమయ్యేను

శాంతం వీరం భక్తితో ఉద్యమ శక్తులు కలిసిపోయేను
వర్తమాన తెలంగాణ రాష్ట్రం, ఉన్న జనత అస్మితం!

దేశం ప్రపంచం స్థాయిలలో తెలంగాణ ఇపుడు ఎదురుగ
ప్రత్యేకతతో వికాస చేతన కవకాశంతో, నిలచేను

ఎన్ని జాగ్రతల్ని తీసుకున్నా వీధిలో క్షణాలు నిప్పులుగా
మనిషికి మనిషిపై విశ్వాసం, లేకపోవడం అభాగ్యం

ఇది ఆధునిక తెలంగాణా నవ నిర్మాణంలో
లౌకిక నిపుణతతో రాజకీయ చేతనతో
సాహిత్య కళా సంస్కృతుల సంపుటం
వైజ్ఞానిక స్పృహకు యశో రేఖల దృశ్యం

తొలి కిరణ వల్లి నల్లుకొనీ, కార్మిక కర్షక శ్రామిక
జీవితాలు ! సమాజ చరిత్రలో ప్రకాశ రూపాలు

భౌతిక మానస స్థాయి వలయాలను దాటి
అతీత భావన మనసులో గుప్తంగా సుప్తంగా మెరుపులా

ఈ విమోచనంలో స్వేచ్ఛా ఘట్టాలు, ఈ మనుషుల ముఖాలలో
మల్లె పూలు రాల్చేనా? తమ నిజ రూపం చూపేనా?

మనిషికి మానవతను కాపాడే యంత్రాంగం
అవసరమీ సందర్భంలో తొలి నాళులలో బలమయి

# 5.

విధ్వంసం విలయం వెనకనే నిర్మాణంలో సృజన
రెండిటికీ సిద్ధంగా ఉండవలసినదే! మనుషులు

రోజు ! అదే వస్తుంది, మరో రోజు తయారుగా
కాలానికందరూ సమానమే, ఏ భేదం లేదు

మనుషులలోనే అసమానత అమాయకత ఆందోళన
తత్త్వం తెలిసిన మనిషికి లోకం బాగా తెలియదు

తన కత్తి కెంత మంది బలి అయిందీ
తన అడుగు క్రింద ఎందరు అణగిందీ

కవులకు తెలిసినంతగ మరొకరికి తెలియదు
ఆ లెక్కలు చిత్ర గుప్తునకే తెలుసు సమగ్రంగా

ఎవరికేమి తెలిసినా తెలియక పోయినా సరె
తన సత్సంకల్పానికి తోడుగ వివేక మవసరం

ఉద్యమం నడపడమంత సులభం కాదు
అడుగుల తీసి వేసే లోప లెన్ని కష్టాలో! నష్టాలో

విప్పారిన నెమలి పింఛంలా ఆలోచనలు
నేలపైన ప్రాకే సర్పాలవలె అనుభవాలు

మౌనం నిశ్శబ్దంగా ఉండలేదెప్పటికీ
ఉద్యమం నినాద పంక్తులతో శబ్ద మయం

కలహం సమరం జీవన నదికి చెరొక వైపున
మౌనానికి వ్యతిరేకం ఉద్యమం, ఆక్రందనలో

కూడ బెట్టిన ధనం మౌనం, త్యాగ శీలం ఉద్యమం
తెలంగాణ సాధన మీ రెండు రెక్కలపైనే; ఉద్గమనం

ఆనాడు గాంధి మహాత్ముడు చూపిన త్యాగ హృదయం
ఈనాడు పౌరులలో బింబించడం విశేషం ఆనందకరం

# 6.

ఇట నదుల రంగ వల్లికలు లేక పోయినా
బహు వ్యథల బాధల గాథలకే లోటు లేదు

పేదరికం పేలికల వలె శూన్య ముఖాలతో
దిశ నుండి దిశకు ఆందోళన ఊయెలపై

శిశిరం తలపైన ఖాళీ పూల బుట్ట వలె
గ్రీష్మం ఎదపై బూడిద కుంపటి వలె
వరదల అంచున బీభత్సం దృశ్యం వలె
భవిష్యత్తు కల్పనలో వసంత భావన వలె

ఎచ్చుటెచనైనా పాలకులు శ్రద్ధ చూపవలసినవే
ఇవి మరపులు నిర్లక్ష్యాలకు సూచికలవకూడదు

ప్రజాస్వామ్య విమానంలో పయనం పైన నింగిలో నయినా
జీవన కటు వాస్తవాన్ని గ్రహించడ మవసరం ఎవరికయిన

ఇది తెలంగాణ ! స్పష్టత చేకూర్చిన రాజ్య తంత్రం
రాష్ట్రం రూపంలో జన చేతనతో నవ సమాజం

అడ్డంగా ఒరిగింది, ఇపుడు నిట్ట నిలువగ వెలసేను
చిన్నదో పెద్దదో ఉద్యమమో! విప్లవమో అలజడియొ

ఏదయినా ఆయధమొ! నిరాయుధమొ ! రాజనీతిలో
నేతల దార్శనిక పథమొ, కవితలో కవి హృదయమొ

ఆలోచనలో అనల స్వరం వినిపించేనా?
అనుభవ గతిలో జలద ముఖం కనిపించేనా?

కవిత కలుపుతుంది, గుడిసె నుండి మేడను అనుభవగతిలో
మనిషి నుండి మనిషిని అనుభూతి గుణంతో స్థాయిలలో

కలల నుండి వాస్తవానికి ప్రియమయిన వస్తువుగా
ఇప్పుడున్న క్షణం వర్తమాన చేతనలో నిర్మాణం నవం

# 7.

ప్రజా తంత్ర వ్యవస్థలో ప్రశ్నల పరంపర సహజం
సమస్యను గురించి చింతనలో విమర్శలు జరిగేను
సాధారణ మయిన ప్రమాణాల్ని దాటిన విమర్శలు తీవ్రంగా
ఎదురుగ మండే జ్వాలా రూపాలను తలపించేను

నిశి నిశి శయనించే సమయం దగ్గరలో
కనురెప్పలు మూతపడే స్థితిలో
మెలకువ తావన్మాత్రంగా ఊగే లిప్తలలో
ఆ రోజు లోని సమస్యలు ప్రశ్నలు చూపెను

కల్పనలకు చోటు లభించ వచ్చు సులభంగా
ప్రశ్నల విత్తుల నుండి మొలకల కవకాశంతో

ఏమి లేదనుకున్నది, ఎన్నో కలిసి బయట పడేను
మెలకువ పొలి మేరలలో ఇది తెలంగాణ వికాసం

తెలంగాణ రాష్ట్రావిష్కార పర్వదిన మిది
స్వేచ్ఛా సమాచరణంలో దీనికిదే దీటుగా
నిర్బంధం లేకుండా ఉదారతను చూపేరా?
క్షమాగుణం మండే అగ్నుల కాహుతి అయ్యేనా?

సమాజంలో ఎక్కువ తక్కువలు లేని సమతను సాధించేరా
మానుష ధర్మానికి బద్ధమయిన విజయం లభించేనా?

నేరానికి దోషానికి క్రూరత కుటిలతలను బట్టి
సీట్లు రిజర్వులో ఉండేనా? ఉంచేరా?

రాజ్యాంగం పార్లమెంటు నేతల నిపుణత దార్శనికం
ఎన్ని హంగులున్నా 'తోడుగ నీడగ' పీఠం నిలిచేనా?

మాటిమాటికీ తూనికరాళ్ళు మారిపోయేనా?
చేసిన ప్రమాణ పంక్తులు, గాలికి కొట్టుక పోయేనా?

# 8.

ఉదయ రాగంతోపాటుగ బయటికి
బయలు దేరిన కర్షకులు కార్మికులు శ్రామికులు
తిరిగి ఇళ్ళకు చేరేరు, సూర్యుని వదిలి
చూపుల కెదురుగ చీకటి! ఎగసే జలధి లాగ

చీకటి ముద్దలతో చేసిన బొమ్మలవలె
మనుషులు కాకూడదు, ఇవి ఒక రాష్ట్రానికి
పరిమితం కావు, మనిషే మట్టి చీకటి కలసిన
రూపాలు వెలుగులకై స్తబ్ధంగా నిశ్శబ్దంగా గడపేను

సమస్య లెన్నో విశ్వమయమైనవి జాలికలగ జేసేను
ఉదయం రాగానే జీవితానికి ఉత్సవమనుకునేరు

సాయం కాగానే అదే అడవిలో ఉగ్రవాద భరమై
ధైర్యంగా ఉన్న మనసును, విషాదంలో విసరేసేను

భారతదేశ రాష్ట్ర పటంలో చేరిన కొత్తది తెలంగాణ
పూర్వ యశో విసర రూప మొకటయినా! అది సహజం

మణి మణిక్యాలు విలువలేవీ, సరి తూగేవి కావు
చరిత్రలో విప్పారిన మనో రూపాలు వేరు వేరు దశ దశలో

మానవ సంస్కృతితో పాటు మానవేతర సంపదతో
ఆందోళనలో కష్టాల జలధి నుండి బయటికి, అదృష్టం

ఏండ్ల తరబడి పొందిన ప్రత్యేకతలతో
నిరంతరతలకు క్షతియై వచ్చే పెను మార్పులు
వ్యతిరేకానికి మలుపులు తిరగడం “నెగటివ్”
ప్రజా స్వామ్య శక్తితో లక్ష్యం చేరే సంకల్పం అమేయం

విడిపోయే దృఢ చిత్తంతో అలజడులు ఉద్యమాలు
ప్రతి ఉదయం రాగ ధునితో ఉత్తేజం పొందేను

# 9.

తెలంగాణ చరిత్రలో మిగిలేది సారభూతమయింది
మనిషి జీవితంలో బీజమైంది మొక్కగ నిలిచేను
కొమ్మ పూవు ఫలంతో విపులత శిఖరం ప్రయోజనం
ప్రకృతితో అనుబంధమొక కమనీయమైన విషయం

కవితలో శబ్దంతో అర్థం నుండి భావ జగం
వ్యక్తికి వ్యక్తికి వేరువేరుగా భిన్న భిన్న కళా రుచులతో

బ్రతుకులో వ్యవహారం నడపడాని కయితే
చారెడు మాటలు, దోసిలి చేతలు చాలు

సకలం విభవం విజయం కోసం ఎంతయినా
రాసులుగా ఎత్తులుగా నీడల వలె వెనుకనే వదలనివీ

గాయ పడని బ్రతుకు లేదు, చిన్నదో, పెద్దదొ
స్మృతి పవన వీచితో చల్లబడేను ఆ క్షణం

కొన్ని ఏండ్లుగా దశ దశలో ఉద్యమాలు ఆందోళనలు
ప్రత్యేక రాజ్యం కయి, సదభిమాన విజయానికి ప్రాధాన్యం

ప్రతిచోట నిరసనలు ప్రతిఘటనలు విరోధాలు నిరోధాలు
భౌతిక మానస స్థాయిలలో బాధల గాధ లోకొటొకటిగ

గాయాలచే అలంకృతమయి, ఉద్యమ వీరులు వీధులలో
అప్పటి లౌకిక వేదికపై ప్రజల చర్చా కమనీయ వాస్తవం

ఆలోలంగా బ్రతుకులు, పంటల కెదురు చూచేరు ప్రజలు
పెనుబండల చాటున, చిక్కని పొదల మాటున దాగేది కాదు

బాధల గాధలతో నిరంకుశ శబ్దంతో
అగ్గిపుల్ల గీసి అంటిస్తే ఎగసే జ్వాలా రూపం కాదు

సదహకారంతో స్వాభిమాన హృదయంతో తేలేదీ
సహనం సహకారంతో శాంతికి పీఠంగా నిలిచేదీ

## 10.

ఊరు బయట తవ్వుతూ ఉంటే నిర్మాణానికి
దొరకిన అస్థి పంజరం పై దృష్టి పడేను
ఆలోచనలో ముంచి పైకి తీసేను తేలికగా

దీని కెదురుగ కాస్త దూరంలో అందిన స్వర్ణ పాత్ర
తళ తళలాడుతూ చూపును నిలిపేను
ఇది చకితంగా సంచిలోకి భద్రంగా తరలేను

బెంచిపై కూర్చున్న వ్యక్తుల చుట్టూ తిరిగే
సీతాకోక చిలుకల రెక్కలకు చుట్టుకొని
దగ్గరలో ఎగిరే పతంగి మాంజా దారం

ఏమయ్యేనో? అదే జరిగేను! విషాద దృశ్యం
దోష మెవరిది? శిక్ష ఎవరికి? సమస్య శూన్యం లోనా?
"తెలంగాణ" పిల్లల ఆటలలో ఒకటి, చూపేనా? మళ్ళీ మళ్ళీ

వర్తమాన చేతన గుణం సంపదతో చర్యలతో
తెలంగాణ ముక్తమయింది! కల్పనల నుండి

సమాన భావ శాంత ముఖంలోకి పయనం
మానస పరిణామంలో మనోజ్ఞమయిన దశయే బాల్యం

సుకుమారమయిన ఉర్దూ కవిత్వ రుచి నెరిగిందీ
ఇంపు సొంపులతో విస్వనించేది హాయిగ

ప్రేమ కరుణ శాంతి విజయ భావ బంధువు
విశ్వాత్మను ప్రతిఫలించేది, ఈ రూపమొక విధం

విశాలతను కలిగిన ఉన్నతులను పొందిన "హైదరాబాద్"
భారత వని ఘన హృదయం మెడలో సుమమాలతో

సహన శమన భావ చలన శక్తిలో ప్రగతిని
రాజకీయ చతురతలను చూపేను సృజనలో

# 11.

త్యాగం బలిదానం మానుష తేజస్సుతో
పైకెగసిన కీర్తి యశుల తెలంగాణ ఇది

ఉదారతతో త్యాగం మానుషం కలిసిన తేజం
ఎగసిన తారలు! యశోకీర్తి మూర్తులతో ఇది తెలంగాణ

చరిత్రలో కట్టుబడి స్థానిక దేవతలుగ మారిన
మనుషులు దైవంతో సమాన భావనతో బ్రతికేరు

ఇచట జన పదంపై మోజు యశసుతో
తాత్విక శోభా హృదయాన్ని స్పృశించేను

ఉదారతతో త్యాగం మానుషం కలిసిన తేజం
ఎగసిన చుక్కల మూర్తులతో ఇది తెలంగాణ

చరిత్రలో కట్టబడిన స్థానిక దేవతగా మారేను
దైవంతో సమ భావనతో తీర్చబడేను, బ్రతుకులో

ఇచట జాన పదంపై మోజు యశసుతో
తాత్త్విక శోభా హృదయం ! స్పృశించేను

పేదరికంలో గుడిసె గడప దాటని వారెందరో
నాగరకులు పైపై సౌధ నివాసులు సకల సౌకర్యాలతో

బాధా తప్త ప్రపంచంలో కనుల నుండి
జారే, బాష్ప బిందువు లెవరి కోసం

గగనాన ఆగని అందని మేఘం
తప్త భూమి కోసమా? సమాజ చింతన కోసమా?

వీథిలో భిక్షువు రూపం, ఇంటి ముందు దరిద్రాకృతి
దృశ్యం తొలగేది కాదు, సాగేను అవిరళంగా
కాలం గడచేను స్వేచ్ఛా స్వతంత్ర ప్రియంగా నవంగా

## 12.

తెలంగాణ పోరులుగా అస్తితపై కోరిక
ఉద్యమాలకూ వాటి అనుబంధాలకూ
ఆచరణ పథంలో కవిత! గొప్ప ఉపద
ఆవిష్కరణకు అవసరం! ఉదయ బింబ మాదర్శం

ఉద్యమాల ప్రభావ మర్యాదల ఎప్పటినుండో
ఆవిష్కారాని కవసరం! ప్రకాశ భావమాదర్శంలో

ఆంధ్రలో కలిసిన తెలంగాణ
ప్రత్యేక రాష్ట్రం హద్దులతో కావాలని డిమాండ్

హృది నుండి హృదిలోకి విద్యుత్ ప్రసార భావ వికాసం
పూర్య మున్న స్థితికి దగ్గరగా ఉద్ధరణకు చర్చలతో

ఈ సత్‌ఫలితం కోసమెన్ని పాట్లో
భౌతిక మానస బాధా విఘాత వర్తనలెన్నో

క్షతగాత్రులు మృత జీవులు కల్లోల సమాజం
ఎప్పటి కప్పుడు నిర్బంధాలు! నినాదాలు! ఉద్ఘోషలు

అశాంతిలో ఉద్యమం బీభత్స స్వప్న దృశ్యమై
ఏది వాస్తవమో తెలియని స్థితులలో సమాజం సర్వం

ఆయుధ ధరు లయి కొందరు అడవికి చేరేరు
మనుషులలో మార్పుల కయి చండ వేగం కోరేరు

లౌకిక జీవన బాధలలో నిరసిస్తూ ఎవరి మీద కోపం ?
సంహారానికి దగ్గరగా, సమరానికి చాలా దూరంగా

ఆ రోజే వస్తే రానీ ఎవరు పాల్గొనేరు, రణంలో
ఎవరికేమి సాధించేరు, ఎవరికెంత జయం "రుచి"?

అద్దంలో తన దయిన ముఖం ఏది? కనిపించే వాటిలో
జీవితానికి పూలదండయై మెడలో అలంకరించాలని ప్రతిరోజూ

# 13.

ఉద్యమ విజయానికి కావలసింది స్వచ్ఛమైన హృదయం
స్థిర చిత్తం ! అంకిత భావంతో ఉదయ కిరణ తేజం

ఏ వ్యక్తి నిది ఆవహిస్తే ఆ విషయంలో కార్యసిద్ధి
తెలంగాణ రాష్ట్రం! ఈ కోవకు చెందిన వాస్తవ సంకేతం

బయటికి కనిపించని అంశాలెన్నో అందులో ఇదొకటి
మనిషి మనిషిలో ఇంకా ఎదగ వలసిన మానవతా శిఖరం

రేపటికి ఒడ్డున చేరవలసిన చంద్రనౌక
ఈరోజే చివరన మునిగి పోవడమొక విచిత్రం
తలపైనొ బుజాలనొ వీపునొ బరువుల సంచయం
మోసుకొనీ పోవడం విచిత్రం! చరిత్రలో విషాదం

ఎరుపు తెలుపు నలుపులో సమయ సమయం
కలిసిన రేఖలతో ససందర్భంగా, ఇది తెలంగాణ

తెలంగాణ రాష్ట్ర మేర్పడి పది ఏండ్లు గడచీ
అంతలోన 'కొత్త' మాట వేగమందు కునేను

ఎందరు పౌరుల లోనొ ఏకమై ఉత్సవ కళ తీర్చేను
మానవ హక్కులతో మానవతా రస మనోజ్ఞ మయి

ప్రతి ముఖాన స్వతంత్రమయిన స్వేచ్ఛా పరిమళ పవనం
పాలనలో ఆధునికత రావలసి ఉంది ఇంకా ఇంకా

శిక్షణలో ఆరితేరిన జవాబుదారి నైపుణితో
నైతిక వ్యక్తిత్వానికి పట్టాభిషేకం జరగాలిసి ఉంది

ఎద ఎదలో కొత్తదనం ఏ రోజూ చివురించాలనీ
కోరికతో నిరీక్షణలో మానవమయి, ఇది తెలంగాణ

## 14.

ఉద్యమాల జ్ఞాపకాలు ఎన్ని పనులకో ప్రేరకాలు
రాష్ట్ర మేర్పడీ చేయవలసినవెన్నొ! మిగిలిపోయి
కార్య తత్పరతకు ప్రజలను నడిపేను వేగంగా
భౌతిక మానస శిఖరాల నుండి మానవ శక్తిని తెలిపేను

ధనం పోగు చేయడ మొక పని అయితే
బలం పెంచు కోవడం మరొక విధి ముఖ్యం

ఊపిరి సలపనీయని కార్యక్రమాలు ఒత్తిడులు
అన్నీ ఒకే సమయంలో హడావిడికి అదుపు తప్పవచ్చు

ప్రకాశ మతిచే సాధించిన ఆశయ దర్శనం
ప్రత్యేక రాష్ట్రంలో వీడిన తలపుల ఆనవాళ్ళు

మంచిని చూచే తృప్తిని నిలిపేను, ద్వార తోరణం
ప్రతి పౌర ముఖంలో ఉదయ బింబం ప్రతిఫలనం

స్వేచ్ఛకు తాత్వికం వర్ణనంలో కన్నా
అనుభవంలో వాస్తవ స్థితితోనే సాధ్యం

విశాలతల కవకాశంతో దిశ దిశ మారే కోణాలతో
పెరుగుదల దేనికి? పార్టీలు మారేనా? కొత్త కథలతో

కాలం పరుగిడుతుంది, స్వేచ్ఛలో ప్రవాహ సదృశంగా
మనిషికి వాహనమయి జీవితం! ఆగని పయనం సాగేను
నావ లానొ విమానం వలెనో మధ్య మధ్య సరికొత్తవి
జలధి తటం లేని లోపం తీర్చబడేది కానిది తెలంగాణ

వ్యక్తి స్వేచ్ఛలో పయనానికి సంసిద్ధంగా
మనసు యంత్ర మవడం! సహజం! కాలానుగుణంగా
ఆధునికాన్ని అందుకునే ఆరాటంలో తెలంగాణ
మౌన స్థితి వహించేనా? తటస్థమా? పార్టీలు మారేరా?

# 15.

ఒక రాష్ట్రం అవతరణంతో పరివర్తన దృశ్యం
గమనంలో అనుకున్న విధం రూపొందేనా?

తెలంగాణ పౌర జనుల బాధ్యతలు పెరిగేను
కర్తవ్య పాలనలో ప్రమోద కరంగా విధిగా

శ్రమ జీవన కళామయమైనదీ భాగ్యం
కింది నుండి పై స్థాయి వరకే ఆనంద హేల!
అనల రాగం బదులుగ అమర రాగం
నలువైపుల నుండీ, స్పందమాన హృదయ మొకటే

ఎన్ని మాటలు పలికినా ఎన్ని వ్రాతలు వ్రాసినా
కవిత్వ బంధం ఒకటే ప్రపంచ స్థాయిలో

అందరినీ కలుపుతుంది నిజ యశో రూపం
కవి హృదయం! మానవ విజయంలో సకలం

ఇది తెలంగాణ! చివరి మాట అంటూ లేదు
కవితలో దీని స్థానం, నింగిని పుష్పక విమానం సమం
ప్రశాంత తేజో రేఖల వెనక ఉగ్రవాద జ్వాలాశిఖలు
చరిత్రలో కరదీపికలవలె! నిశీధికి భయపడని వారికి

నిన్నకు నీరాజనం, నేడుకు స్వాగతం, రేపుకు ఆహ్వానం
కాల త్రయమెప్పటికీ జీవన పరిణామంలో

కవిత ఆయుధం కాదు, రక్షణలో సిద్ధంగా ఉండే సాధనం
అవసరమున్నా లేకపోయినా తోడుతో కొండంత ధైర్యం

అభయ భావ శిఖర తలంపై స్వేచ్ఛా రూపం
లౌకిక శక్తుల చేత బంధింప బడవచ్చు
గాలికి జలధిలో అలలవలె, చెట్టు ఆకులవలె
లిప్తల సంకలనంతో ఆయువు రూపం! తెలంగాణ

# 16.

పగలు కన్న కలల్ని బుజ్జగిస్తూ ఒక చోట పోగు చేసి
స్వేచ్ఛా లోలమయ సంతోషంలో తేలుతుంది మనస్సు

తెల్లవారే సరికి పక్షులుగా మారేను హాయిగా
నిర్బంధం నుండి ముక్తమయినవి! అదృష్ట కళికలు

ఈ విచిత్రం! జరిగే దొంక సృజన భవంలోనే
అక్షర కలనంలో పద చలనంలోని ప్రభావంతో

మౌనంగా ఉన్న నా తలపై ఎదపై బుజంపై
ముంజేయిపై వాలేను! దిశ దిశ నుండి వచ్చినవి

అక్షరాభ్యాసం వేళ చేతిలో పలక వలె నిశ్శబ్దం
తలుపులు తెరచిన ధ్వనికి పక్షులెగిరి పోయేను

ఎచట నుండి వచ్చినవని ఆరా తీస్తే తెలిసింది
ఇంటి కెదురుగా మీనార్ గూళ్ళ నుండి "హై" బాద్ అనీ

ఇది స్వేచ్ఛా రూపం బీభత్సం నుండి విముక్తం చేస్తుంది
జన పదం వలె అడవిలోను చెట్టును మనిషిగ గుర్తిస్తుంది

మనిషి మనిషిలో వేరు వేరు దార్శనిక మనోజ్ఞతలను ప్రకటిస్తుంది
కవిత వెడలుతుంది ఉదయ రశ్మి కవచంతో తెలంగాణ

విషాద ముద్రలను మరచిన గాయాల అస్తితతో
కర్మవీరులు సంసిద్ధంగా, జన చింతన హితంగా

రుతువుల ప్రభావ తీవ్రత లెదుర్కొన్న సంకల్పంతో
బ్రతుకున కష్ట నష్ట గతుల నీతినతిక్రమించేను

విజయంతో చెనక రాని ఉదయ కీర్తి రుచిరంతో
రాత్రులు వెన్నెల శాలువతో చంద్ర కళలతో

చీకటి వెన్నంటి నీడయై ఓడయై విమానమై సదా
పయనంలో వెలుతురు బంధువు ఇది విశ్వసనీయం!

స్వేచ్ఛా కవిత్వం - X - 138

# నిజ యానం

మాదిరాజు రంగారావు



**2024**

రసధుని

సాహితీ పరిషత్తు

శాంతినగర్, హైదరాబాద్-28.

# SWECCHAA KAVITHVAM

(Free Verse)

## X - 138 NIJAYANAM

## X - 138 నిజ యానం

by

Prof. Maadiraju Ranga Rao

© Dr. M. Santhosh Kumar

Y.P. 2024

*Presented*

*to*

*Dr. M. Santhosh Kumar*

*my son*

*with*

*Blessings & Affection*

# పీఠిక

ఇది దీర్ఘ కాలంగా 1953 నుండి "కిర్మీరం" మొదలుకొని విషయ విస్తృతితో వివిధలతో, స్వేచ్ఛా కవిత్వంతో విరాట్ రూపాన్ని పొందింది. 1) కవిత్వం నిర్మాణ శిల్పంతో 2) విషయం వాస్తవానుభవ స్పందనలతో దార్శనికం ప్రజాస్వామ్య సామ్యవాదం దిగ్దర్శనం లక్ష్యంతో సమాహిత మయినాయి.

ఆధునికంలో అపరిహరణీయాలయిన సామాజికత వ్యక్తిత్వ స్ఫురణం ప్రగతి శీలం భావరూపాలు ప్రతీకలు మనస్తత్వ ప్రకాశనం అనుభూతి గాఢత, ఒక్కొక చోట ఒక్కొక్క విధంగా అనుభవంలోకి వస్తాయి. ఈ సంశ్లిష్ట శిల్పం, మానవీయ భావనా ప్రకాశ ప్రసారాలతో సంపుల్ల మయినాయి.

మనిషి – ప్రకృతి – మానవతతో ప్రత్యేకతను పొందడం జరిగింది. ఒకచోట ప్రకృతి నేపథ్యం మరొకచోట సమాజ నేపథ్యం ఇంకొక చోట మానవీయ భూమికలు సృజనకు నిండుదనాన్ని చేకూర్చాయి. అంతరంగ దర్శనాన్ని స్విచ్ ఆన్ చేసి అక్షర యోగాన్ని పొందడమే ! ఇది శబ్దం – అర్థం – భావం విశ్లేషణలో గమనించవచ్చు.

కౌంటరింగ్‌తో తృప్తి పరచవలసిన బాధ్యత కవి – కవితదీ, వైవిధ్యంతో పాటు విశాలతను పొందుతుంది.

ఆధునిక యుగంలో వైవిధ్యంతో సంపన్న మయిన కవిత్వం విస్తారమైన వలయాకృతిలో ప్రచలితంగా వర్తిస్తూంది. ఇతర భాషలలోని కవిత్వం అనువాదాల్లో అందుబాటులోకి రావడం మంచి పరిణామంలో భాగమై ఉత్సాహ శక్తినిచ్చేను.

మానవ జీవిత చక్ర భ్రమణంలో వచ్చే మార్పులే కవిత్వంలోను కనిపించడం సహజం, అనివార్యం కూడ. కవిత్వ పోషకులు, పాఠకులు, శ్రోతలు, పరిశోధకులు గుర్తించి స్పందించడం ఈనాటి అవసరం. లేకపోతే కవిత్వం అసందర్భమవుతుంది. కవిత్వం ఎన్నటికీ ఈ స్థితికి రాకూడదనే కవిత్వ ప్రియుల ఆకాంక్ష. ఈ పరిణామం స్వేచ్ఛా కవిత్వానికి పుష్టిని శక్తిని విస్తృతిని, ప్రవాహతను కలగచేస్తుంది. ప్రజాస్వామ్య సామ్యవాద దార్శనికత దీనికి బలమైన వేదికగా వరిస్తూంది.

ఈ కాలంలో వస్తువు ఎన్నిక విషయ పరిచయం పై దృష్టి వర్తమాన జీవితాల గమనంలో అనివార్యాలుగా ఉన్నాయి. ఇవి ప్రస్తుత సమాజ దృశ్య చలనంలో తగిన స్థానాన్ని పొందాయి. ఇవే కాకుండా వీటితో పాటుగా వివిధ పార్శ్వాల్లోని అంశాల్ని స్పృశించడం జరిగింది. ఈ విశలత చేత సమగ్రత కవకాశం కలుగుతూంది. ఇది దార్శనికం నుండి సాధారణం వరకు పరివ్యాప్తమైంది. ఈ కృతి తన ప్రత్యేకతను ప్రతిఫలిస్తూంది. సమాలోచనార్హతను పొందుతుంది.

– మాదిరాజు రంగారావు

# 1. దివి నుండి దీవెన కోరి

అణువణువున అవని పొరలలో
నిదురించే చేతన ! జలసేచనతో
సృజన ముఖ మెత్తుతుంది! అపూర్వంగా
దివి నుండి ప్రకృతికి దీవెన లభిస్తుంది

ఆప్తతతో మనసుకు గుప్తత తెలిపేను
పైకి రాని రహస్య శక్తిని ప్రకటించేను
కోరికలో సంపదకై ఎగబ్రాకేను
విశ్వాసంతో సంకల్పం దృఢతర మయ్యేను

పరివర్తనచే లోని శుభ్రమైన మానసం
ఎప్పటికపుడు కాలగతిలో కొత్త దనంతో

రవి కిరణం తొలగే సమయంలో సాయంవేళ
ఎదురపడే చీకట్లను వెన్నెల ఆదుకునేను
అవనిపై సమాజ సంబంధంతో
మనుషులొకరొకరు తమ తమ ప్రత్యేకతలతో
నింగిలో ఆశా రూపాలు నీలిమబ్బులు
మనిషిలో ఉదార వర్తనకు తోడుగ మారేను

రాత్రులు మెరసే చుక్కలు కళ్ళు తెరచి
లోకాన్ని పరిశీలించేను, సంస్నిగ్ధంగా

నవతపై భవిత వేచి ఉండేనా?
అక్షర హృదయం మనిషి కథ శబ్దించేనా?

ఏ విజయ మెంత వరకనే ప్రశ్న
భావ జగంతో మనస్సు వికసించేనా?

ఏవేవో అనుభవాల జ్ఞాపకాలు మదిలో
తొంగి చూచేను మబ్బుల చాటున కిరణాల్లా

ఉల్లాసం ఉత్సాహం ఉద్రేకం ఉత్తేజం
తనలో వచ్చే పరివర్తనలకు ప్రేరణలై

స్వేచ్ఛా భావనలో ఎదురుగ శ్రమ జీవనం
బ్రతుకులో పురోగమన దృశ్యాన్ని సరిదిద్దేను

## 2. కొత్త చరిత్రతో

వర్తమాన నిరీక్షణంలో ఆకాశం
భవితకై ఆపైన నవతకై ! పురో గమనంలో
తన గుప్పిట జలదాన్ని నిలిపే కోరిక ఎందరి లోనో
తన అంజలి జలధిని, నింపే కోరిక అందరిలోనూ

యుగయుగాల అనుభవాల మేలిమిలో
గడచే జీవన చలనం! భిన్న విభిన్నం
వ్యక్తి నుండి సమూహ శక్తికి తరలుతూంది
మానవ సంగతియై బ్రతుకులు కాపాడేను

గాయంతో జీవితాన కొత్త పాఠం వినిపించేను
ఎవరికి వారు తమ ప్రత్యేకతలతో నిలవాలనే
ఎంత నీరు చేరినా జలధిలోకి
ఇంకా ఇంకా కావాలనే దాహంతో కనబడేను
క్రింద తనలో చేరే నదీ నదాలు
పైన తనలో కోరే మేఘ బృందం
ఉద్గమన మొకటే ! ఉన్నత శిఖరారోహణంలో
రెక్కలపై ఎగిరే కోరికతో మనోరూపం

ఎవరు ముందు! ఎవరు వెనుక ! ప్రశ్నలేదు
సమూహ శక్తులు అందరిని ఒకటిగ నడిపేను

సమస్యల పరిష్కారంలో నైతిక కోణాలెన్నో
ఓటమిలోనూ అనుభవ సంపద ఎంతో

అవసరాలు ప్రయోజనాలు మనిషిని నడిపేను
మానవ సూత్రంతో అందరినీ కలిపేను

అవతలి లోకం గురించి కల్పనలెన్నో
అవి సాధారణ జీవన రూపాలను తీర్చేను

మార్పులకు భయపడే వారెందరో
మార్పులకు స్వాగతం పలికే రెందరో!

ఆధునికానికి ప్రగతి గుణం పయనంలోనే
ముందుకు సాగే మనిషిలో కొత్త చరిత్రతో

# 3. రంగులద్ది

జీవన రూపం ప్రవాహంగా కదలితేనే అందం
బహు విధాల ప్రయోజన విభవంలో విజయాలు

మంచి పనికి ఉత్తమ లక్ష్యానికి దారు లెన్నో
అన్నిటికీ మానవత తోనే బలం! పురోగమనం
అలలవలె కలలు వచ్చి పోవడమే
చెదరిన రూపంలో క్షణ క్షణం గట్టు వైపు చూపు
అంతలో మాయమై అందనివై పోయేను

ఎపుడు బడితే అపుడు వచ్చేవి కానే కావు
నీరు గ్రహిస్తుంది ఏ రంగు నయినా
తనలో కలుపు కునేను స్వేచ్ఛగా
పడే చినుకులు కదలే అలలు రెండూ
ప్రియమైనవి మనుషులకు ప్రాణాధారాలయి

వీచే గాలులు తమ శక్తిని ప్రకటిస్తాయి
ఎంత దూరమయినా? ఎంత బరువయినా
అగ్ని ఎప్పటికీ నిలుస్తుంది తేజోమయమై
ప్రాణులన్నిటిలో సుందర వాస్తవమై బ్రతుకులలో

జీవన భావనలో గడుస్తుంది జీవితం
ఎవరి నిర్వచనం వారిది! ఎవరి గమ్యం వారిది

ఊరు శ్రమ జీవన దృశ్యంలో క్రియాత్మకమై
నగరంలో మానవ కృషి వైభవాల ప్రదర్శనం

కదలలేని శిలామయం మనుషులలో
దారిన గుట్టలుగా దీన ముఖంతో పేదరికం
దీని వెనక అచ్చటచట జలనిధులు
జనుల స్థాయిని భేదాలు భూమితో అనుబంధంతో
మనిషి చూపు సంపదపై భూమిలో ఉన్నదీ
సమాజ గతిలో జారిపోయిన నిరుపేదలు

చీకటిని ముక్కలు చేసి అనుక్షణం కాలం
కల్పనలో పరచి, వాస్తవ చలనంలో కవిత

స్వార్థానికి రంగులద్ది పట్టణ వీధులలో
అందమైన ప్రదర్శనకు వీలు కలిగేను

# 4. స్వప్నం కాదు, యథార్థం

శబ్దం వంతెనయై భావ జగతిని నిర్మిస్తుంది
ఇపుడే కాదు ఎప్పటికీ ఈ జగత్తులో
ఒకరి ఆలోచన మరొకరికి
ఒడ్డు నుండి ఒడ్డుకు వంతెన వలె
ఉపకరించేను అవసరాలు తీర్చేను
రాకకు పోకలకు విశ్వమయ మయ్యేను

చారిత్రక సామాజిక మనస్తత్వ పాత్రలలో కవి
తన నిఖిల కవిత్వంలో ప్రపంచమై రూపొందేను

జీవితాలు ప్రవాహాలవలె సరిస్తూ
పాయలుగా చీలి దూర దూరం విస్తరించేను

ఈ భూమి అనీ ఈ దేశం ఆ దేశం భేదం లేదు
నిరోధం లేదు, విరోధం లేదు స్వేచ్ఛాయుతం

ఇది సమాజ దృశ్య పరంపరా గత రూపం
ఆకృతి చింతన లక్ష్యం ప్రయోజన పరమై
మనిషి మనిషిలో చేతులు చాచి ఉన్నతికై
మనసు మనసులో భావనా నిర్మితం ప్రపంచం

అర్థం కావడమనేది అనుభవ సుందరతలోనే
వ్యర్థంగా పడి ఉండేది లేదు ఎవ్వరిలోనూ

మనిషిలో మనిషి సంబంధం! ఏకతల్ని
స్థాపించేను! వర్తమాన చరిత్రను తీర్చేను

జన సమూహంలో నిరంతర సబంధంతో
వరణీయమె కాదు! రమణీయం కూడా
క్రింద భూమిపైన మనిషి కొన్ని హద్దులతో
మానవ యత్నం జరుగుతూనే ఉంటుంది

ఆయువు ఉన్నంతవరకు జనచలనంతో నవం
జలధిలో అలలవలె నిరంతర యానం
దూర దృష్టితో పయనంతో అన్వేషణం
స్వప్నం కాదు, యథార్థ జీవన రూపం

# 5. వ్యక్తిలో

మనిషితో మనిషి అనుబంధంతో
సమాజం ఉదయ రశ్మిలా పూల తీగెలా

కప్‌లో వేడి కాఫీ! మంచు పొగలా
సన్నగ కదలుతూ, ఉత్తేజం నింపేను
కవితలో ఎవరి ఆలోచనా రూపం వారిది
ఎవరి వాహనం వారిది, జీవత గమనంలో

మదిలో ఎవరయితేనేం పూలే కాదు
అబద్దాలు మొలకెత్తుతూ చాటుగా నేటుగా
సంకల్పాన్ని బట్టి నిరాకరణాల్ని బట్టి
ప్రయత్నాల్ని బట్టి ప్రయోజన రూపాలు

కప్పులో ఉదయం కాఫీ నుండి లేచే
సన్నని మంచు పొగలా ఉషస్సు
కవిత్వంలో ఎవరి అస్తిత వారిదే
ఎవరి జీవిత గమనం వారిదే, వాహనంతో

హృదిలో ఎవరియితేనేం పూలే కాదు
అబద్దాలూ తల లెత్తుతాయి
సంకల్పాన్ని బట్టి అభిలాషను బట్టి
యత్నాల్ని బట్టి విజయాల్ని బట్టి

ప్రయాణంలో దారిలో ఎన్నో మలుపులు
ఎన్ని మార్పులున్నా చివకు పొందేదీ
కావలసింది సామాజిక సంబంధం
చేతనకు మూలం సమాజం స్పందనతో

వివిధ శ్రేయాలలో వ్యక్తుల కూడలి సమాజం
ఎవరినైన తనలో ఇముడ్చుకొనీ సులభంగా

క్షణక్షణం అనుక్షణం ప్రతి క్షణంలో
గతం స్పర్శ వర్తమాన నిజ గతిలో
మానవ విజయం నవతమై భవితవైపు
పుట్టుక నుండి వ్యక్తిలో సమూహ శక్తితో

# 6. దారులెన్నో

ప్రయాణంలో దారులెన్ని మలుపులో
ఎన్ని మార్పులు జరిగినా చివరకు పొందేది
కావలసింది ! సామాజికం మానవం, నవం
పయనానికి మూలం సమాజ సంస్పందనం

వివిధ రంగాలలో వ్యక్తుల కూడలి
ఎవరి నైన తనలో ఇముడ్చుకొని సమాజం

కంటికి కనిపించని అంధకారం నుండి
వెలుతురు ముఖం చూడాలని కోరిక మనిషిలో
ఎవరి కోసమీ వస్తు చయం జగత్తులో
మనిషికై సుఖమానంద విభవం విజయం

ప్రశ్నలతో ఆరంభ మయిన కవిత
అర్థవంత మైన జవాబులతో ముగిసేను

అనుభవ స్థాయిని బట్టి ప్రయోజనాలు కలిగేను
ఎవరికిష్టమైంది వారికి 'అభిమానం, ప్రియం'
వ్యక్తిని కాదన లేదు సమాజం
సంఘాన్ని వదలలేదు! వక్తిత్వం

దరిద్ర మున్నంత వరకు అడుగు సాగదు ముందుకు
ఒక వేళ జారినా ఏ లోయలోనొ రాళ్ళపైనొ

బుజాన ఇరువైపుల దారిద్ర్యం అజ్ఞానం బరువులు
ఎంతో కొంతగ శూన్యాకృతులలో అఖాతాలుగా

ధన స్వామ్య జలాలపై తేలుతూ పోతేనే
ఒడ్డుకు చేరేది! ఆత్మ విశ్వాసంతో
పయనంలో ప్రమాదాల నెవరూ కోరి కోరి
తెచ్చుకోనేవి కానే కావు! యాదృచ్ఛికాలు

కష్టాలను తేలిక పరచే యంత్రం ప్రవేశం
మౌనంగా తన పనిలో మగ్నం చేసేను మనుషులను
భాగ్యాన్ని వరించే మనుషులలో సంపద
హద్దులలో ఉన్నపుడే అందరికీ అందేదీ!

# 7. తెలియని రహస్యం

సగటు మనిషిపై దృష్టితో జీవితాన్ని విశ్లేషణతో
కవిత ! సమాజ శక్తుల్ని ప్రతిబింబిస్తుంది
ఈ కారణాల పయి సమాజం ఆయత్తమవుతుంది
ప్రయోజన కరమై ఉపయోగంలోనికి వచ్చేను

సమాజ చైతన్యం కీలకమై జీవ రేఖలతో
పరివర్తనతో సరికొత్త రూపమేర్పడేను

మనో రూపానికి ముఖా పంక్తులెన్నో?
తీరని దాహంతో ఒకటొకటీ
ధనమో బలమో పదవో యశసో చదువో
లేమిలో అగ్ని గీతం చిమ్ముతాయి తలపిస్తాయి

నీలి మబ్బు భాష పిడుగుల కన్న
మెరపును చినుకును ప్రేమించేను మనిషి
ఉదయ భాష వెలుతురుతో పాటు
చేతన గుణ ప్రేరణ కోరేను

మట్టి భాష! ప్రకృతి సంపదతో పాటుగా
మానుష గుణ రాశిని కోరేను ఎప్పటికీ
మానవేతర జగత్తు మనిషితో మట్లాడేను
ప్రతి మనిషిలో చూపుల వంతెనపై నడుస్తూ

అవసర సమయంలో హృదయంతో
వికాస రూపంతో మనోజ్ఞమై మదికి

మనిషిని మనిషి బంతిలా ఆదుకునే సందర్భాలు
సమాజంలో లేక పోలేదెన్నో ? బ్రతుకులో

జూదంలో ఓడిపోయి చంద్రకళ నుండి హఠాత్తుగా
అగ్ని శిఖ లాగ మారి వర్తించే వారూ ఉన్నారు

గడ్డ కట్టిన మంచు శిల కావచ్చు! నిలువునా
మండుతూన్న అనల జ్వాల కావచ్చు! మానసం

ఏ క్షణంలో ఏమయ్యేదీ తెలియని స్థితిలో
ఏ రూప మెత్తేదీ తెలియని రహస్యంతో జీవితం

# 8. సమాజ చలనంలో

ప్రజాస్వామ్య సామ్యవాద మానవీయ త్రయంతో
స్వేచ్ఛా కవిత్వం? ఒక సుందర చారిత్రక వాస్తవం
సాహిత్య జగత్తుకు మరో ఉషా గమనం
జీవితాన మరో గ్రంథం ఉగాది పుటలు మొదలుగ

ధన స్వామ్యంలో స్వేచ్ఛా వాణిజ్యానికి "చెక్"
సామ్య వాదం! సమతకు నవతకు భవితకు
బంధువు! గుప్పిట్లో నిలుపుకునే స్వశక్తిమయం
ఆధునిక యుగంలో జనతకు అవసరమైనవి

పనిబడిన మనిషి ముఖంలో చీకటి బొమ్మలు
ఒక దాని తరువాత మరొకటి నిరంతరంగా
ఒక నిద్రా ముద్రలలో తప్ప! సమయ సమయం
వెలుగు రేకుల కయి వెదకు లాట! ఆ చూచే వ్యక్తిలో

విసరిన మృత సర్పం దూరాన
తెలియని మనిషి మెడలో పూల దండ
అయ్యేన? క్షమా గుణంతో సర్పం
విస్మృత మయ్యేనా? ప్రతీకారం వెడలేనా?

సమరంలో విసరిన బాంబు! చకితంగా
పూల గుత్తియై అరచేతుల నలంకరించేనా?
ఏదీ మరో విధం కాదు, అన్నీ వాస్తవానుభవాలే!
అనల గీతం నుండి, అమృత రేఖను తలపించేనా?

శిశిరం తలపై మల్లీ సుమ శోభను
తలపించేనా? చంద్ర కళా బింబం
ఏదీ దేనికీ బదులు కాదు, అవదు
దేని కదే! దేని స్థానంలో అది! మాత్రమే

మనిషి మారవచ్చు, మనో రూపం సంగతి వేరు
వేరు వేరు పథాలలో భిన్నమైన రుచులలో
అలల కలలపై తేలే వాస్తవ ప్రపంచం
మనిషికి మనిషికీ మారే సంచలన సమాజం

# 9. రోజు తరిస్తుంది

ఆరు రుతువుల మేళనంతో! కమనీయ రూపం
జీవితం కవిత ఒకరొకరి కొక్కొక విధంగా కాల్పనికం
కవిత అమరేను ఊహా పక్షాలపైన ఎగిరి
వచ్చి! బుజంపైనొ? శిరసుపైనొ! ఎదపైనొ!

ఈ జగత్తు తనదే అన్నట్లు వాలుతుంది
ఎక్కడెక్కడి వార్తలో వినిపిస్తుంది; స్వనిస్తుంది
కదలని అక్షర పట్టాలపైన కదలుతూ
పరుగెత్తే రైలులాగ ఆలోచనలెన్నిటినో మోసుకొనీ

ఎవరికి కావలసింది వారికి చేరవేస్తూ పోయేను
శబ్దం అర్థం భావం తత్త్వం రహస్య ప్రపంచాలు

ఎవరెవరికేది ఇష్టమొ స్థాయిలో భేదాలతో
లౌకికేతర విషయ విభవ పరిణతుల తో తమలో

వాహనమొక అవసర ప్రయాణోపకరణం
ఇది చేతనా చేతన రూపాలలో ప్రాణులతో
యంత్ర మయం, ఆధునికం యాన సమయంలో
లక్ష్యంలో వేగం పెంచేను దూరం కత్తిరించేను

ఇది నేటి జీవన పరంపరా సారభూతమైంది
మనిషిలోని సహజాతాలను హత్తుకొని అమూల్యాలయి
ధరాయానం నుండి నభో యానం దాక దృక్ప్రసారం
శాఖోపశాఖలుగా విస్తరించి మానవ కథకు పూలు పండ్లుతో

భేదాలు వాదాలు ఖేదాలు మోదాలు కోరే
మానవ ప్రస్థానం అందరికీ అందరిదీ తరం తరం
ఆధునికంలో ప్రజాస్వామ్య సామ్యవాద వర్తమానం
స్వేచ్ఛా కవిత్వానికి నవ భావనలో నప్పిన పథాలు

శబ్దాకృతి ప్రవాహంలో ప్రగతి శీల హృదయ స్పందనం
కష్టంలో నష్టంలో పీడనలో రోదనలో
నిశీధి రాలిన మల్లె పూల చుక్కలవలె నింగిలో
ఆశా రూపాలతో, రోజు తరిస్తుంది జన సంరంభంతో

# 10. జీవన సాఫల్యం

శ్రమ శక్తికి పట్టాభిషేకంతో నవ సమాజ నిర్మాణం
ఆధునికంలో నిజ మానవ రూపం, మానుష శక్తులతో

వెనకాడని చరిత్ర విచిత్ర గతులలో నిఖిల మానవం
అవనిపై నెత్తురు చుక్కలొకటొకటీ పోటీ పడుతున్నా
తమ తమ దోసిళులలో పట్టేందుకు సిద్ధంగా
నిశితమైన ఆలోచన ఏ రోజూ విడువకుండా

ప్లస్ మైనస్ ఇరువైపుల ఎత్తులలో ఎవరి లెక్కలు వారివి
లాభం! నష్టం! ఎవరి అంచనాలలో వారు మునిగి తేలుతూ

చెరువు చెలమ బావి నది ఒయాసిస్ మరొకటి
దేని ప్రత్యేకత దానిది! ఒక ఉప్పునీరు జలధి తప్ప

మనిషి అయినందుకు మతి ప్రతిభతో వెలగాలని
తన పని బహు సులభంగా చేయాలని అయి పోవాలని

అనురాగం కారుణ్యం ఆహ్లాదం సహనం శాంతం
పునాదులపై సమాజ నికేతనం! పలు అంతస్తులతో

ఏ రోజున కారోజు రవికిరణ స్పర్శతో దేనికది
జీవితం! స్వతంత్రం! అన్వేషణలో నిజ రూపం

కొత్త మాట కొత్త పాట! కొత్త రూపంతో ఏ రోజూ
మనిషి మనసు వజ్రంలా తళతళలాడుతూ ఉండాలనీ

ఏ రోజున కారోజు మొలకెత్తిన సృజనగుణ పదంతో
తనలో నిరంతరం పచ్చదనంకై మానవ యత్నంలో జీవితం

కాలం పయనిస్తుంది ఒంటరిగనే, మనిషి మనో జగంతో
జలధి అలలపై మానుష ధర్మం! మునుగుతూ పైకి లేస్తూ

పరచిన నిప్పులపై క్రమ్మిన బూది పొరల వలె జీవితం
గాలి కెగురుతూ చినుకు చినుకుతో భూమిపై
కొత్త సృజన రూపంతో ప్రకృతి సమాంతరంగా
సంఘం ప్రకృతి మనోభవం జీవితం వాస్తవ చక్రం

జలధిపై తుషార దృశ్యం! కల్పనా రమణీయం నిరంతరం
అనుభవంలో నిజ యానం కవితా లోకంతో మనస్సులో

ఇది స్వేచ్ఛా కవిత్వం జలధిపై అవనిపై నింగిలో
నిజ బంధంకై అన్వేషణం! పొందే జీవన సాఫల్యం

# 11. అంతా కొత్తే

ఈ భూమి తలానికి శ్రామిక సమూహాలకు సంబంధం?
ఎప్పటిదో? సృజన రేఖ సమాంతరంగా సాగేను
జీవన రుచులకు సంకేతితమయి బహు కాలం
భిన్న గుణ సమాకలనంలో వ్యవస్థా రూప మేర్పడేను

ఒక దశలో బ్రతుకుల్ని పోషిస్తూ శాసిస్తూ పాలిస్తూ
సమాజమూ ప్రకృతి మానవం సందర్భాలను జ్ఞప్తికి తెచ్చేను

గుహావాస తరు శాఖా సందర్భాలు దాటి
వనవాసం నిలయ నిర్మాణ పరం పరా జన పదాలు

పీల్చే గాలి త్రాగే నీరు ఉండే భూమి పొందే అగ్ని
ఒకటే! ఎక్కడయినా ఆకాశం! ఆత్మకు సంకేతం
అన్నిటికి కేంద్ర బిందువు మానవత - మానవ మతీతం
ఎన్ని సమస్యలు బంధాలో! తనలో శాంతిని కోరుతూ

అనుక్షణం వికాసాన్ని ప్రకాశాన్ని కోరుతుంది మనస్సు
మానవ సంబంధాలను విజయ భావనలో నిలుపుతూ
ప్రతిక్షణం నవమై కొత్త పలుకు కొత్త ఊహలు
కొత్త ఊరు కొత్త పట్టణం అనుకోనివి చేరుతూ

కొత్త వేష భాష మర్యాదలతో మనుషులు
అనుకున్నా అనుకోకపోయినా చేరేదీ వచ్చేవీ

ఇంట్లో కొందరిలో ఒకరొకరు, ఊరున ఎందరిలోనో
బయట ఎందరిలోనో ఒకరు తమ తమ వ్యక్తిత్వాలతో

అస్తిత్వాలతో మనుషులు, సమాజ బంధాలతో ఆపూర్ణమై
కాలాన్ని ఉత్తరింప జేసేరు , పీఠం పై శక్తికి కేంద్రమై
కింది నుండి పైకి మానవ గుణ వర్తన చలనంలో
ఆరోహణమొక సుందర అనుభవంలో జారుతూ

చరిత్రలో ఎందరిలోనో కొందరు ఒంటరిగానూ
పూల కిరీటం బదులు జ్వాలా తోరణముఖంతో
పోషిస్తూ శాసిస్తూ పాలిస్తూ ఉండాలనే చిర బంధంతో
విద్య విజ్ఞానంతో విభవం! విజయం! నాలుగు దిశలలో

ఋతువుకు విలయం లేదు, ఎప్పటికీ సుగుణమే సజీవమే
కవితకు పాత లేదు, కిరీటం బదులు జ్వాలా మకుటంతో

# 12. అన్నీ సిద్ధంగా

దినమణిలా కవిత కాలాన్ని ప్రకాశమానం చేసేను
ఉన్న శబ్ద కళకు అర్ధ గతికి భావహృదికి నిలయం
కాలానికి శశి కళాత్మకతను ప్రసాదించేను
మణి మకుటం బదులుగ వైప్లవ బింబ కాంతితో

చంద్ర బింబమెవరి కష్టం అంటే అందరికీ రమ్యం
విప్పిన వెన్నెల కప్పుకొనీ కవిత చదవాలనీ వినాలనీ
పుట్టుకతో ప్రశ్నలు! జవాబులు వాటికి జీవిత కాలంలో
నడవ లేని చెట్టు క్రింద నడచే మనిషే ఏ ఉద్దేశంతోనో

పయనంలో నిజమెంతో ఎవరు చెప్పగలరు?
మనిషిని మనిషి దాటుతూ పోవడమే జరిగేనా?
సాధించిన విజయంలో ఉన్న మనిషి మరో జయంకై
ఏ దారిన? ఎవరి కెంత దూరం! చేతిలో బ్యాటరీ వెలుగుతో

ఇది చీకటి రేఖల చిత్రమని అందరికీ తెలిసినదే
ఇది వెలుతురు వ్యూహంలా చూడాలని ఒక కోరిక
ఎవరి కేది కావాలో అన్నీ కూర్చే యత్నంలో ఫలితంకై
అర చేతిలో అన్నీ సిద్ధంగా సమకూరేనా? ఎవరికి?

పయనానికి కొత్త దారులకయి అన్వేషణ! మనిషిలో
కావలసిన సమయానికన్నీ సమకూర్చే యత్నంలోనే ఆలస్యం
తన అరచేతిలో తిరిగే చక్రంలా ప్రభుత్వాలు
నైపుణి కోరే మనిషికి అందని ద్రాక్షపండ్ల వలె ఎన్నో

బోనులో పులుల వలె పంజరంలో చిలుకలవలె
కవితలో విమోచనం కయి వేచి చూడవలసిందే
కవిలో సృజన నిబద్ధంగా నిజానికి బహు దగ్గరగా
మతిలో వివేచనం! నిర్ణయ శక్తికి సూచనగా

వినాశనం విధ్వంసం తప్ప మరొకటి ఎరగని కొందరు
చెట్టు వేరులు మట్టిలో గాలిలో కొమ్మలు ! పూలు పండ్లు
మనిషిలో కోర్కెలకు అందీ అందని ఎత్తులో పైపైనే

రాడికల్ ఖితాబు పై తహతహలాడేను మనిషి అడవి నుండి
ముళ్ళ కంపకు చిక్కుకున్న ఆలోచనలలతో నడకలో పయనం
శాంతికి పూలదండలలతో సిద్ధంగా ఎందరో అశాంతిలో

# 13. ఏ కవిత అయినా

ఏ కవిత అయినా ఏ విధమయినా ఏదో ఒక స్థాయిలో
అర్థం లేనిదీ కానిదీ ఉండదు ఏ కవి నుండీ
అర్థానికి ఆలోచన అన్వేషణ అవసరమంతో ఇంతో
దాని విధం లోతు నిడివి తెలిసేదొక అనుభవం చేతనయే

స్ఫురణచే స్పందనచే కళాత్మకత కవకాశం
సామాన్యం నుండి ప్రత్యేకతలకు దారులు చూపేను
ఇది కొంత శాస్త్రం మరికొంత వివేచనంతో
సుస్థితిచే సంయోజిత మయ్యేను స్వంతత్రత పొందేను

దీనికి కవితలో ఉన్న విషయం కన్న
మిన్నగ పరిజ్ఞానం విమర్శన దృష్టి అవసరం

వెలుతురు చీకటి పట్ల వివక్షలేని
నిర్ణయ శీలం అభిప్రాయాల విలువల్ని పెంచేను
దినికిదే సాటి అన్నట్లుగ ఉంటుంది ప్రతి జీవితం
ప్రకాశ రూపాన్ని గుర్తించవలసి ఉంటుంది

ఏ కవిత అయినా ఏ దారి అయినా గమ్యం ముఖ్యం
ప్రతి మనిషి బ్రతుకొక క్షణాల రేకులతో మహా పద్మం
భావ జగంతో కవిత విద్యమానమయ్యేను
నవనవోన్మేషాల లిప్తల పరిమళాలతో రూపొందేను

ఏ రోజునకారోజు కొత్తది చేరుతుంది
అనుభవ జగత్తులెన్నో! కవిత్వ హృదయాలన్ని
దేనికది భిన్నతలో తన ప్రత్యేకతలో నిలవాలనీ

కాలాన్ని తన గుప్పిలి నుండి వదలుతూ ధారలా
నిరంకుశంలో అంకుశం మొన ఇంకా మిగిలీ
కాలం పాతబడి కనుమరుగయినా
ఇంకా వదలని ప్రభావ ప్రసారణులు

జీరో నుండి మొదలయిన జీవిత వాస్తవం
ఏ క్షణాన ఏది చేరేదీ తల క్రిందులయ్యేను
ఎవరికినీ తెలియని వాస్తవం అందరిలోనూ
చివరి దాక తిరిగే తెలియని జ్యోతిష చక్రం

తనదయితే, అది ప్రియం! సుదర్శన సమం
మరొకరి దయితే, నిశిత హేతు దృష్టికి బలి

# 14. సమూహ దీప్తి

కదలే క్షణాల అలలతో కవి జీవితం అపూర్వం
చిన్నదో పెద్దదో సముద్రమో కావచ్చు ఎడారి కావచ్చు
ఎంతసేపు ఎంత వరకు అంటే కాల నియతి లేనిది
చెలియలి కట్టతో నిలిచే శాసన రేఖల వరకు

భౌతిక మానస స్థితులు దాటి అతీతం వైపు చూచేను
ఉద్గమనంలో కనిపించేది ఆకాశమొకటే
రోజూ తప్పని భౌతిక మానస స్థితులెన్నో
వదలే ఆలోచన తత్కాలం తోనే సాగేను

అడ్డంకులతో ఆటంకాలు! యానంలో సంభవించేవి
భూమి నుండి నింగిలోకి దృక్ప్రసారంతో జరిగేను

కాలి నడకను యంత్రం అందలమెక్కిస్తుంది
మౌనానికి శిఖరం వదనం తరువాత మస్తకం

దప్పిక నిశ్శబ్దంగా ఉండదు, సంరంభం చేసేను
ఆకలి నిశ్శబ్దంగా ఉండదు హెచ్చరికలిస్తుంది
పిడికిలి బిగిస్తుంది, పోరాటానికి సంసిద్ధంగా

నేలపై కన్నీటి చుక్క జ్వాలా శిఖ కావచ్చు
మోదమొ ! ఖేదమొ ! శోకమొ ! రాగమొ! బ్రతుకులు
ఏ రోజు కారోజు జవాబుకై ఎదురు చూచేను

ఎవరికి కావలసిన అర్థం వారే వెదకకునేరు
కవితలో నిశ్శబ్దంగా దొరకని దయిపోతుంది

కాలి నడకను తగ్గించిన యంత్ర రూపం
అందల మెక్కించినంత సంతోషం మనిషిలో

ఇక గగన విహరణం సంగతి చెప్పనవసరంలేదు

భూమి జలం గగన పథంలో మానవ ప్రస్థానం జరిగేను

కల్పనలకు చోటుతో వాస్తవానికి విజయ గతితో
మానవ శక్తికి సోపాన క్రమమేర్పడేను

ఒంటరిలో లోపాలను గుర్తించి వ్యక్తి

వాస్తవ గతిలో సమూహ రక్తిని తలచేను

ప్రజాస్వామ్య వాహనానికి ప్రబలమైన
శక్తిని చేకూర్చేను ప్రజలతో కలిసి పోయేను

# 15. యశస్తోరణం

ప్లవన గమన కలనంతో మనో రూపం
భ్రమణం లోనా! గూడులోనా! నివాసలు
మనిషికి తప్పనివీ తలుపులతో కదలేవీ, దారిలో
ఎండలో మామిడి పండు మాడేనని నీడకు తెచ్చేరా?

ఒకదాని తరువాత ఒకటి బ్రతుకులో
పూవు పక్షి కిరణం వెన్నెల చీకటి
ముందు మొగ్గను తలచేరా? తుంచేరా?
ఎండలో మాడేనని పూలపై జాలితో

ఏ వసువు ఏ విషయం ఏ బ్రతుకు లెట్లా
సాగాలో అట్లాగే జరిగేను జీవన వాస్తవంలో
మైలు రాయి కావాలని అది వెనక బడి
వాహన మెగాస్టేషన్ కావాలని
ఎవరో రావాలని వచ్చే వారికి స్వాగతమిచ్చేరని
స్టేషన్‌ల వలె అన్నీ ఒకే మోడల్‌లో జీవితాలు

పనులు వేరు మదిలో పూచే కోర్కెలు వేరు
నడచే తన వరకు ఎండలో వెన్నంటి ఉంటుంది నీడ
వాహనం చేరగనే ఎండ దూరమయి పోతుంది
నీడకు మనిషికి సంబంధం వెలుతురు తోనే

నిన్న ఉన్న మనిషి ముఖం ఈరోజున మారేనా? మాడేనా?
నేడు ఉన్న మనిషి ఆలోచన, రేపు నిలిచేనా?
ఎంత సహన శక్తిలోను నిప్పు రవ్వలు కోరేరా?
ఎంత సహన సంపద ఉన్నా తన చేతిలో

కత్తితో నాలుదు వీధులలో తిరిగేరా?
ఆయుధం లేకుండ అడుగు ముందుకు వేయని స్థితియా?
జైలు గోడల్ని తలపించే నీడలు తొలగించే దెవరు?
శాంతి చక్రాన్ని తలచే వెలుగును వదలేదెవరు?
శాంతి పట్ల కోరిక లెన్ని పూలు స్వేచ్ఛగా విరబూసినా
మనసుకు కావలసింది కొన్నే అవి నచ్చినివీ వీడనివీ

# 16. ఉన్మేషం

ఆయువులో జీవితం దేని కయినా సంసిద్ధం
మేధలో సూర్యుడు! ప్రతిభ రూపంతో వికసించేను
తనువులో అగ్నిశిఖలు రేఖలు రేఖలుగా సరించేను
శ్వాసలో గాలితో ప్రాణ చలనం నిలుపుతూ
నీలి మబ్బు సరే సరి! ప్రాణం నిలుపుతూ జల కణాలతో

శరీరానికీ భూమికీ సృష్టికీ అవసరమై నితాంతం
ఆయువు చలనంతో మనిషి ఉనికి అస్తిత చరిత్రయే
అన్నీ కలిసే పని చేస్తాయి, ఒక సుందర జీవికకై

ఏ ఒకటి అవసరమైనది తక్కువ అయినా
ఎక్కడి దక్కడ పని స్తంభించి పోవడమే

అన్నీ విశ్వ శ్రేయో రూపంకై ఉన్నవా? అనిపించేను
బ్రతుకులో జరిగే కాలం వ్యర్థం కాకూడదనే అంతటా

ప్రతి విషయంలో మనిషిలో సర్వహిత చేతనతో సంతోషం
ఇన్నిటిలో అన్నీ ఒరిగించేవే ఏదో విధంగా బ్రతకులలో

భూమిపై శాంతి యాత్ర జీవన సార్థకమై
మనిషికి సుసంస్కృతి రూపాన్ని ఇచ్చేను నడిపేను

నిరంకుశం నుండి బయలుదేరి క్రౌర్యం హింస
సహనం శాంతి ఉదారతలతో ముగిసేనా?
జల వాయు యానం నుండి భూమిని చేరినపుడు
మనిషిలో తృప్తి రేఖ మనసులో చిత్రపటమయ్యేను

ప్రగతి వేదిక గత స్మృతులకు ప్రతినిధి అయ్యేనా?
మనిషి మనిషిలో చరిత్రలో పారభూతమైన సంస్కృతి
అగ్ని దహన కాండతో బయలు దేరేను
మబ్బులు వర్షా రాగంతో పైన కదలేను

నిన్న నేడు రేపు త్రయంలో జీవితం
నిన్నటి ఊహ నేటి సృజన రేపు విభవంగా
కాల గమనాన్నీ జీవన పథాన్ని తెలుసుకునేందుకు
మనిషిలో శాస్త్రాలెన్నో అనుభవ సంపదలన్ని

అన్నిటిలో మానవ విజ్ఞానం పలు ముఖాలతో
చెకుముకి రాయి నుండి విద్యుదున్మేషం వరకు

# 17. సమాంతరంగా

కలకూ కళకూ భేదం చెరపిన విభవం వాస్తవం
రాజ పథంలో ఉద్యమయానం ఉద్యమ తీరులోనో

ఉదయం బంగరు పూల వికాస తేజం! ప్రతి మనిషిలో
ఉదయం రవి కిరణం శాసన పర్వంలో భాగమైంది
పగలు నుండి సాయం సమయానికి కాలం మెల్ల మెల్లగా
తరలే కొద్దీ వరలే కొద్దీ రాత్రికి చీకటి సంసిద్ధంగా
బొగ్గులుగా ముక్కలు రాసులుగా అక్కడక్కడ
నిశా సమయానికి పూర్తిగ ఆవహించి నిలిచేను
పగలుకు ఉన్నది కణకణలాడుతూ మెరసేను
మండాలని! మనసులో ఉబలాటం! అనుక్షణం

సస్యరాశి గడ్డిమోపు కావడం విచిత్రం
రెండూ స్థాయిలలో తిండికి పనికొచ్చేవే
ఇటు మానవేతర శ్రేణులకూ మనుషులకూ
ఉన్న భేదం! విశిష్టం! సామాన్యం కాదు అనల్పం

ఎవరి అవసరం వారిది భిన్న భిన్నం
ఆహారం రుచులతో అన్వయం రంగులతో

సర్వ చేతనాచేతన మయం! జగత్తు
    మనసు ఉన్న మనిషికి వివేచనకు ప్రాధాన్యం
కీర్తికి దీప్తిని కోరేను మనిషి అచంచలంగా
ఒకరిమాట మరొకరికి చెల్లదనీ తెలుసు

మానుష స్ఫూర్తిని మరచేను అగ్ని శిఖల నుండి
అమృత బిందువులు పొందాలనే కోరిక

ఇది సాధ్యం కాదని తెలిసే ప్రయత్నం
ఎన్నిమార్లు ఓటమిలోనూ, ఒక యత్న తృప్తి
ఇది మానవ జీవన  శక్తికి పెంపుగనే! తలచేను

ఎక్కడికక్కడ మనిషిలో రహస్యం
ప్రయోగాల్ని జరిపేను, మృత్యువు పాలయ్యేను

మరణం అమరం ఘడియలు కాస్త ముందు వెనక
అనుభవంలోకి వచ్చేను రైలు పట్టాలవలె సమాంతరంగా
ఇది మానవ జీవన శక్తికి క్లీన్ చీట్‌గనే తలచబడేను

## 18. జీవితం ఆగదు

ఆదాయంలేక మౌలికాలకు కరువులు దేశ జనత దౌర్భాగ్యమా?
భౌతిక మానస స్థాయిల్లో చండత తీవ్రతలతో
పాలకుల పార్టీల ప్రజల తీర్చరాని బాధా ప్రపంచం
స్వచ్ఛత కోల్పోయి కవిత రాజకీయ ప్రభావాలలో సతమతమయ్యేను

గాయకులు చేతులు చాచి నిలిచేరు పైకి చూస్తూ
ప్రతి రుతువుకు ముందుగ భయపడుతూనే
మానుష యత్నం మరచేరు స్వార్థంతో ఒకటయి
బాధ్యతల్ని విస్మరించి ఆపై ఆందోళనకు దిగేరు

పైనుండి యశః కాయులు నక్షత్ర కళలు
క్రింది తరగతి భాగ్యంకై అర్థ వివరణలు విమర్శలు
ఉన్న చోటే ఇష్టం కొందరికి! అనుబంధంతో
చెలియలి కట్టను చూస్తేనే భయం కొందరికయితే

తెలియని స్థలమంటే ఎంత భయమో మనుషులకు
అలలు ఎగసి తనపై పడేననే మానసికంగా
క్షణం తీరిక లేని విధాలతో పిల్లలు వెలుగులో
పెద్దల కన్న పిల్లల కెక్కువ పనిలో పడడం ఇష్టం

ఏ రోజున ఏ ఆలోచన ఎవరిలో మారేదీ తెలియదు
కోరే సౌఖ్యాన్ని బట్టి నిర్ణయ మాధారపడేను
ఎంత అనిశ్చయంలోను జీవితం ఆగడంలేదు
ఎవరి జీవితం ఆగదు, ఆగేది లేదు

ప్రతి క్షణం జీవితంలో మోదం కోరేరందరూ
కాలం పెరగడం ఇష్టం అవును
ఆయువు తరగడం నష్టం లేదు
నిర్మానుష్యంలో జలధిని చూస్తేనే భయం

ఉదారత ప్రవాహ రూపమొందితేనే
ఆర్ద్రమైన భూమి సుమఫల వికాసాల్ని పొందేను

మరణం మృత్యువు రెండూ చెరొకవైపు నుండి
రైలు పట్టాలవలె సమాంతరంగా
దృఢ సంకల్పంతో వజ్ర హృదయం తలపించేను

ఉత్సాహాల కోసం అనల కళలు కనబడేను
ఉదారతను చూపేందుకు జలధి గీతం

# 19. బ్రతుకు వేరు చరిత్ర వేరు

చరిత్రలో తేజశ్శిఖరాలొకటీ
ప్రభావ సుందరంగా, చీకటి మెట్లపై
ఆలోచనలకు గురి చేసేను, అప్తంగా
పాత బడిన కొద్దీ దాని విలువ పెరిగేను

పరివర్తన కవకాశం మనిషికి లభింప జేసేను
తనకేమీ తెలియదనుకున్న మనిషిని, వెలుగుగా మార్చేను

సమాజ నిర్మాణంలో తన పాత్రను జ్ఞాపకం చేసేను
విజ్ఞానంతో పాటు సంపద విభవానికి కారణమై
మనిషిలో సంస్కృతీ శిఖరాల్ని భ్రమింప జేసేను
జీవితాలకు సమున్నతిని నైతిక ప్రతిఫలనాన్ని చూపేను

అలవోకగ అందజేసేను అందరికీ సమంగా
పరంపర మును ముందుకు సాగేందుకు ప్రగతిలో
అంతరంగంలో చేతన ప్రకాశించడానికి ఉన్నది
ఇది చేకూరేది వ్యక్తిలో జీవ నిర్మితితో పాట్లు
ఆలోచన అనుభవం దర్శన రూపంతోనే

మనిషి బ్రతుకు సాగేది నిరంతరాయంగా
ఈ జీవితం స్వప్నం కాదు కనబడకుండా పోదు వాస్తవం

ప్రభావ గుణంతో మనిషి మనో జగం మారేను
కవులు దీనిని పునరుద్ఘాటన చేసేరు

జ్ఞాపకం చేసేరు రసాకృతి కావించేరు

భూమి మనిషి పద పంక్తిని కోరుతుంది
మునుముందు విశాల స్థితికి దారి తీయాలనీ
గగన మయితే ఒకటే సువిశాల రూపం
గోడలేని ఆటంకం లేని అంతరాయం లేనిది

గగన మెవరి స్వంత సంపద కాదు
సూర్య చంద్ర జలద పవనంతో మరో జగం
భూమి నుండి మాత్రం దరిద్ర మన్నిటికీ
ఇది అందరంగ ప్రకాశ ప్రసార రేఖలతో

ప్రకాశ మాన మవుతుంది! సహృదయులకు
వేద్యమై అందరికీ తెలిసిన సాధారణ విషయం

# 20. అవసరంలో చీకటి

ఏ రోజూ రాత్రి వచ్చి పోయే చీకటిని
కోరే వారెందరో? సమాజంలో
దేని కోసమో ఇంకా ఇంకా నడవాలనే
మనసులో ఎదుగుతూ శాఖోపశాఖలుగా

కాలం ఏలాగో గడవాలనే ఉంటుంది
గడుస్తుంది! అలవోకగా నిరీక్షణలో వేలాడుతూ
వెన్నెల వస్తే కాస్త ఊరట! ఇది సరికాకపోయినా
హ్లాదంగా నిశ్శబ్దంగా మౌనంగా యానం సాగేనా?

గుంపులుగా పక్షులు! నెరవేరని ఆశల వలె
సరిగా సమయానికి తమ గూడులకు ఎగరేను

మనుష లెందరో? వారి వారి పనులలో
సాయం వేళా కోలాహల శ్రామిక జగం ఒత్తిడిలో
ఒకరొకరు వ్యక్తులు ! గుంపుల నుండి
జారుకునేరు, ఇంటి ముఖం పెట్టేరు

చీకటిపై దృష్టి! ఏ కొందరికో ముఖ్యమై
ఇంటి ముందు దీపంలా నిశ్చలంగా ఏర్పాటు

నా వెనుకనే మరొకరు రావచ్చు తోడుగా
వ్యక్తి శక్తి నుండి ఎదురుగ చేతిలో దీపంతో
మరొకరు రావచ్చు గాలికి ఆరని భరోసాతో
వెన్నెల విహారమో! చీకటిలో వెలుగు సహాయమొ
దూరం నుండి ఎదురుగ చేతిలో దీపంతో
అనివార్యమై మనిషిలో సర్దుబాటును చూపేను

భయం లేని అడుగుల్ని ముందుగ వేయించేను
లోన ఆశ! గాలికి కదలే ఆకుల వలె దీపం వలె

ఎవరు వచ్చినా రాకపోయే స్థితిలో ఒంటరిగా
ఆఖరికి ఏ మనిషి తోడుగనో తరలేను
మనిషికి మనిషి సహాయం కోరినా కోరకపోయినా
ఎంత ముఖ్యమో కోరని చీకటి కూడ అదే మోస్తరు

ఎవరు విన్నా వినకపోయినా దిశలనుండి విషాద స్వరం
ఆశా మయం వినిపిస్తుంది తేజోమయం విజయ శబ్దం

# 21. చివరి శ్వాస దాక

ఏ రోజూ వచ్చే చీకటి గురించి అనుమానం లేదు
చుక్కల గాథలతో వెలిగే బల్బుల కథలతో వస్తుంది
ఆ రాత్రి మంచి నిదురతో మరునాటికి సిద్ధమవుతుంది
ఆ నాటికి సూర్యుని కిరణం భూమిపై నీడలతో ప్రత్యక్షం

ఆ సమయం చీకటి కావలసిన వాంఛామతులు ఉంటారు
వారు చేసే పనుల కనుగుణంగా నిశ్శబ్దంగా చరించేరు
చీకటి అనుకోగానే భయం లోన ఎగసే ఆందోళన
మనసును సుడిగుండంలో తిప్పి నిద్రలో ముంచుతుంది

చీకటితో స్నేహం చేసే వారూ లేక పోలేదు
చీకటిలో అమూల్యాన్ని పొందేవారు ఎందరో?
ఒంటరిగా బయటి కెళ్ళాలంటే భయం ముసరేను
కాలి బాటలో ఒంటరిలో భయాన్ని చెట్లపై విసరేసేరు

ఇవి ధైర్యంగా నిలబడేను రాత్రులు తోడుగనూ
మనిషికి మనిషి సహాయం లేకపోతే మిగిలేది, చెట్లే
ఒంటరిగా నృత్యం చేసేను చెట్లు మౌనంగా
అజేయాకృతిలో ఎందరికో సహాయ పడేను

చీకటిలో నిర్వహించిన చేక్కల వెలుతురు పాత్ర
చర్యలతో నిష్క్రమణం మనుషుల స్మృతులలో చేరేను
ఎప్పటికీ అన్నిటికీ సిద్ధంగా ఉండడం ఉన్నదే
ఇపుడు నింగివైపు చూచే అవసరం మరో విధం

చేతిలో దీపం ఒకటే ఒంటరిగ సరిపోదు రాత్రి
మనసులో వెలుతురు ఉంటే తనదే అంతిమ విజయం

అంతరంగ చేతనతో బ్రతికే మనిషి ఎక్కడ?
వెదకుతూ వెదకుతూ రాత్రులు వెన్నెల కయి వేచి
ఉండవలసిందే! ఆశ నిలుపుకోవలసిందే
త్రిదశలలో పగలు వెన్నెల రాత్రి గడవాలిసిందే

చీకటితో స్నేహం ఏర్పడేను హఠాత్తుగా
అది చివరి శ్వాస దాక వేలాడుతూ కాలం గడచేను

# 22. అన్నీ తెలుపు నలుపులో

ఎందు లోను మాయలేదు మర్మం లేదు కానీ
అంతా వాస్తవ దృశ్యమే! జీవితం ఉన్నది యథా తథం
ఇది కవితలో రహస్యంగా బయట పడవచ్చు
అర్థంలో దారి వెదకే వారి కేదో ఒకటి కొత్తగా

కళ్ళు తెరచి నిశ్శబ్దం అభిమాన ఘనంతో దీపం
కాస్త వెలుగు ముక్కలతో అన్నిటిని పాలించాలనీ
దేని కయినా సిద్ధంగా ఉంటుంది! కర్తవ్య పాలనం
ఇంతలో అనుభూతి విశేషం! చుట్టుకునేను ఆప్తంగా

మనిషిలో మరో మనిషి కదలిక
వెలుతురు రేఖల చిత్రం వలె, మానవీయం
అడుగులు పడేను భూమిపై నిర్భయంగా
ఘన శిలా పథంపై ధైర్యంతో స్థైర్యంగా

చీకటి రాత్రులు! అర్థమవనివెన్నో గుప్తంగా
ఎవరికి తెలిసేనని ఎంతవరకు న్యాయం జరిగేనని
ఇదొక మాయగా మర్మంగా రహస్య మయం చేసేరు
కనబడని రహస్య ఛేదనంలో మనిషి! నిరంతర యత్నంలో

చీకటిలో నడచేంత సేపు మనసులో
కాంతి గీతం వినిపిస్తుంది ఉజ్వల మతిలో

మనిషి నుండి మనిషికి వినిపిస్తుంది ఇష్టంగా
ఎంత చీకటి అయినా నియతమైన వేళలో
పయనం సాగుతుంది జిజీవిష నిశ్శబ్దంగా

మనిషికి ఇష్టమైనదే బయటికి వినిపిస్తుంది

చీకట్ల నెవరూ వెదక నక్కర లేదు
ఆ వెనుకనో పక్కలనో రహస్యమయమై

పక్షి గణం వలె, ఏ గుబురు చెట్టు కొమ్మలలోనో
భయాక్రాంత వాతావరణంలో బ్రతికేవన్నీ ఒకటై
ఎవరికే పనిలో నయినా స్వార్థమనే ప్రశ్నలేదు
స్వార్థం చుట్టూ చేరే తేనెటీగల వలె ఆశలు
ఎవరికి మధు బిందువు దొరకేదీ తెలియదు
ఎవరి నెవరు కుట్టేదీ తెలిసే ప్రశ్న లేదు

# 23. గుండెకు హత్తుకొనీ

జీరో నుండి మొదలయ్యే జీవిత వాస్తవంలో
ఏ సంఖ్య ఎప్పుడెటు మారేదీ తెలియదు
ఏ క్షణాన ! ఏది తలక్రిందులయ్యేదీ తెలియదు
చివరి దాక! తిరిగే తెలియని జ్యోతిష చక్రం వలె

చదువుతూనో వింటూనో శబ్ద మహితం కవిత
స్పృహాలోలమయి అందనిదేదో అందినట్లనిపిస్తుంది
నిజంలో దాగిన రహస్యం బయటపడి నట్లు ఉంటుంది
వెన్నెలలో పొందే హ్లాదం, ఎదకు హత్తినట్లు ఉంటుంది

మౌనంలో నిశ్శబ్దం పైకెగసి నిలిచినట్లు ఉంటుంది
ఇది 'జీరోకు అస్తిత చేకూర్చే స్థితి అయ్యేనా?
నిశా విశాల శాంత సముద్రం నుండి
పగటి కలల్లో జలధిపై పయనం సాగేను

ముళ్ళతో గులాబి నెవరు సహిస్తారు వహిస్తారు
ఏది ఎంత అలంకార సుందర వాస్తవ మయినా
ఎంత వారయినా పూవును సమీపించవలసిందే
మహా జలధి లహరులను స్పృశించవలసిందే

కవితలో ఉన్నది తెలిసేది, శూన్యంలో శబ్ద ప్రపంచం
శబ్దంలో దాగిన రహస్యమయిన భావ బంధనం
శూన్యం నుండి శూన్యానికి గాలి పయనంలో వాహనమై
మనసుకు మనోజ్ఞమయిన శాంతిని ప్రసాదించేనా?

చెట్టు కొమ్మ నుండి పూవు ఫలం దిగి రావు
ఎంత ప్రజ్ఞ కలిగినా ఏది సాధించినా చలనంలో
ఎంత తపసు చేసినా మానవ యత్నంతోనో
అద్దంలో అందరికీ కనిపించే ముఖం ఉన్నదే

మైలు రాయి వలె నిలవదు, కవిత స్తబ్దంగా
ఈ జగత్ తత్వానికి ఎవరెంత వ్యాఖ్యానం చేసినా
ఈ మానవ భావనకు ఎవరు ఆమర గుణ మిచ్చేరు?
బంగరు నాణేని కిరు వైపుల వలె కవితలెన్ని ముఖాలో

ముళ్ళు తొలగిని గులాబిలా కవిత ! కళాత్మకం
గుండెకు హత్తుకోబడి, అలంకృతమవుతుంది

# 24. జీవన బంధువు

ప్రశ్న ఒకటే! బహు ముఖాలతో
మనిషి కొకటి అనుకున్నా
చుట్టు చేరిన పిల్లలవలె తిరుగుతూ
ఒక సమయం ఝుంకారాలతో తేనెటీగల వలె

పై మబ్బు కదలినా
క్రింద వార్త సడలినా
దిశదిశలో మనిషి యశసును అల్లేదీ
గాలితోనే ప్రాణ దీపం వెలిగేదీ

మనిషి అడుగులు పడితేనే భూములు
పంటలు పండేదీ ఫలితం దక్కేదీ
అది చేతి కందితేనే భాగ్యం
సంతోషంతో కాలం గడచేదీ

వేదికపై వేదాంతం ప్రవచనం
పొలాలలో శ్రామిక పంక్తుల చలనం
ఇవి లేంది సమాజ గమన మెక్కడుంది
నినాదాలు ప్రవాదాలు కడుపులు నింపేనా?

ఏ ప్రశ్నకు సమాధానం తృప్తికరమయింది
లభించినట్లు లేదు, ఆనందమెక్కడ
క్రింది నుండి పై దాకా అందరికీ
చాలీ చాలనివే అన్నీ, ఎప్పటికీ

శిశిర జీర్ణ శీర్ణతలకు భయపడే వారూ
తుఫాను వానలకు బయటికి రాలేని వారూ
క్రమ్మే మంచు తెరల వెనక తిరిగే వారూ
చండ గ్రీష్మ తాపానికి నీడకు చేరేవారూ

ధైర్యమిచ్చే వసంతంపై ముందు చూపుతో
భవిత పై అపార విశ్వాసం నిశ్వసించే వారూ
మనో జగంలో చేరిన ఋతువుల ప్రభావాలు
నిజ జీవన రూపానికి రంగుల కళ లొసగేను

# 25. సన్నాహం సంరంభం

ఇంతవరకు ఎవరికీ తృప్తి కరమయిన
సమాధాన సోపానం దొరికింది! గమ్యానికి ?
ప్రశ్నల బోను నుండి బయట పడడం ముఖ్యమయ్యేను
పయనమే దిశలో ఎంతవరకు సాగింది

భూమి నలగి కలగి దుమ్ములేచి పొరలై
ఎదురుపడి ఆటంకం! అడ్డుగ నిలిచేనా?

ప్రశ్న నుండి ప్రశ్న అను సంధానంతో
ఘనీభూతమయి మూలం ఆర్ద్రతకై ఎదురు చూచేరు
నీటిలో బావిలోకి తొంగి చూచేను
మబ్బుకై నింగిలోకి చూపులు విసరేను

ఎప్పటికీ ఉండేవే ప్రశ్నలు మనుషులలో
మనిషి మనిషికొక విధం! పాఠాంతరాలతో
కోరేరు మనుషులతో అభిరుచులు మారేను
తప్పని మార్పులతో సమాజం ఎదురుగా
దాపరికం లేని మనో జగం ప్రతి మనిషిలో
అన్నిటికీ స్థానంతో సంబంధ బంధనంతో

ఆకురాలి వసంత స్పృహ మదిలో మెదలేను
ఇది పార్లమెంట్‌లో ప్రతి పక్ష పాత్రను పూర్తిగ
ప్రతిఫలిపంచేస్తుంది ప్రకృతి దృశ్యం
సమాజ పరిణామానికి ప్రోత్సాహకరమయి

అక్కడక్కడ నదులు ఇసుకు మేటలతో
మధ్యమధ్య పూరించవలసినవి మిగిలీ
ఖండ ఖండాలుగా వస్తువుల ప్రవేశాలు
జీవితానికి కొత్త దనం తేవాలని రావాలని

ముక్కలు ముక్కలుగా విషయ సంపదలతో
జీవితానికి పూర్ణత నొసగే సంకల్పంతో
అనుక్షణం కొత్తదనం కోరే సంకల్పంతో
ప్రతి మార్పుకు సిద్ధంగా మనోమయ రూపం
అక్కడక్కడ ఇసక మేటల మధ్య సన్నగా ధారలు
దాహంతో చేరిన ప్రాణులు నీటికై అవసరాలు

# 26. ఇష్టమైంది

ఎదురుగా ఉన్న వస్తువులెన్నో తెలియదు
చిన్న చిన్న ముక్కల సమాహారంలో
తాను ఎన్ని ముక్కల కలయికో తెలియదు
ప్రతిదీ! వస్తు విషయ భావ జగంతో

విత్తు నుండి గడ్డి పోచ వరకు
దేని కది భిన్నం! చిహ్నం బ్రతుకులో
వివిధ దశలలో సమస్యల పరిష్కారంలో
చేరినవీ వదలనివీ, మరో దారిన ప్రవేశం

సకలంలో భావించేప్పుడు మోదం
ప్రత్యేకం, తాను, శకలం అయినప్పుడు
జీవితంలో ఉదయం మోదాన్ని
సాయం నిశ్శబ్దాన్ని ఖేదాన్ని చూపవు

కాలానికి సందర్భం అవసరంతో
సంబంధం అనివార్యంగా ఏర్పడేను

లేలేత సూర్యబింబం గులాబి పుష్పమయ్యేను
రవిబింబం కావాలనీ గులాబి అనదు
చంద్రకళలు మల్లెపూల దండవలె
మనిషి నలంకరిస్తేనే సార్ధకత

ఇవి ఏవీ పాతబడేవి కావు ఏ రోజూ
ఆ రోజుకు స్వస్తి, మరునాటికి కొత్తవి

విశాల సమాజ హిత చర్యల నుండి
వ్యక్తిత్వంతో సరసిలో పద్మంలా
మనిషి బాగుకై హితంకై ప్రగతిలో
ఈ మధ్య బ్రతుకులో ముక్కలెన్నో

ఒక ముక్కలో మరో ముక్క చేరుతూ
కొత్త రూపం ధరించేను; ఇష్టమైంది
విశాల సమాజ హితకార్యంకై వ్యక్తిత్వం
ఎవరికి వారు నిర్మించుకునేరు అంతర్భాగాలతో

# 27. మాటయొ కవితయొ

మనిషీ సమాజం చుట్టూ ప్రకృతి వలయం
బలమయిన శక్తిగా ఎదిగేను ప్రభావ సంపదతో
విపరీతాలు విశేషగుణాలతో మానవ పదం
చరిత్ర సంస్కృతి రూపాలకు కేంద్ర బిందువు

ఉదార వర్తనతో నిలబడేను, ఆదర్శంతో
ఈతి బాధలు పద ఘట్టనలోకొటొకటీ
కష్టాలు నష్టాలు తుపాను భూకంపం ప్రమాదాలతో
మనిషిని తక్కువ చేసే ప్రభావ పర్యవసానాలతో

ప్రకృతిలో ఒక్కొక్క దృశ్యం
జీవిత ఘటనలను జ్ఞాపకం చేసేను

పూవు ఫలం చెట్టు గిరి నది ఎన్నో అన్నీ
దేని కది విడివిడిగా కలసి మెలసీ
దేని కది ప్రత్యేక సంపుటంగా వెలసేను
ఎవరికి వారు విశిష్టంగా వికసించాలనీ
అన్నిటిలోను విజయ పతాకతో నిలవాలనీ
మనిషిలో గుణ వర్తన విశేషాలు విచిత్రలు
ప్రకృతిలో దేనితోనో, పోల్చబడేను, సంతృప్తిగా
పోలికలతో సగం సమాధానం దొరికినట్లే

ఇది అంగుళం వెనక్కి రాలేని పయనం
మునుముందునకే ప్రగతి నీడతో కూడా

సద్గతియొ దుర్గతియొ ఏదయినా కానీ
వినోదమో విషాదమొ స్వీకరించక తప్పదు
గడచిన కాలం దూరదూరమయ్యే కొద్దీ
మనిషితో అనుబంధం దగ్గరవుతూ దృఢమవుతూ
తెలిసిన వాస్తవ ప్రపంచం కనుమరుగువుతుంది
తెలియని కల్పనలు చేపట్టేను మనసు సదా

అందరినీ ఆ క్షణం బంగరు నాణెమవాలనీ
కరెన్సీ నోటుగా చేతిలో రెపరెపలాడాలనీ
అనల జ్వాల నుండి అమృత కుంభం బయటపడి
తన చేతిలో భద్రంగా నిలవాలని ! ఆరాటం

ఈ సంవేదన సంచయం ఆలోచన అనుభవం
కూడ బెట్టిన దంతా ఎవరి కోసమంటే
మనిషి కోసం మానవతా బంధంతో పుష్పమో
బంగరు నాణెమో వీటిని మించిన
మాటయొ కవితయొ స్వేచ్ఛగా
దీనితో సమాధానం ఏ మూలకు దొరకినట్లు

# 28. ఆకర్షణ అవసరం

ప్రతి ఒకరి జీవితం ఏదో ఒక ఆకర్షణలో
అలంకారమై ప్రకటనలో ఒడుదొడుగులతో
మధ్య మధ్య మారుతూ ఆగుతూ ఉంటుంది
అనుభవ ప్రభావాల మేళనంతో జలధిని తలపిస్తుంది

కవిత దీనికి భిన్నమై స్వర్ణమై
పెట్టెలో దాచబడే వస్తువు కాదు
చలనంలో చేతన సత్తాతో ప్రతిభా మయం

జననం నుండి మరణంతో అంతమయ్యేను జీవితం
మానవ జీవన వేదికపై ఒక నిశ్చయ భావనతో ఆయువు
మధ్యలో బరువు నెవరు మోస్తారు? ఆపైన స్వంతంగానా
అవును! కాలంతో సమాజ భుజ స్కంధాలతో తప్పనివీ

బాధలు హింసలు వేదన నాశన విధ్వంసకరాలు
ఉండేవీ తలలెత్తేవీ, మధ్యమధ్య పలు రంగుల
అనుభవ దృశ్యాలతో హ్లాదం ప్రేమ ఉదారతలతో
సృజన కళలతో జలధిలో పడవల్లా పయనించేవీ

భూమిపై నింగిలో నీటిపై వ్యక్తిత్వ స్ఫోరకాలు
నిలబడేవే నిజ యానంలో శాశ్వత గతులతో
ఎవరి జీవితం వారికి ప్రియం అన్వేషణలో
నీది నాది భేదం లేని శాశ్వతమైన ఉపకృతితో

ఏ మెట్టుపై గమనంలో లక్ష్యం ఆశయమై కోరేరు
ఏ యశస్సు సుఖకరం మెడలో హారాల పతకాల శాలువాలతో
దూరం నుండి ఆకర్షించే ఎత్తులతో నిటారుగ నిలబడాలనీ
దీని కెంత తృప్తి స్వచ్ఛమైన నిజం కవితలో అవసరం

మెలికలుగా తిరుగుతూ పోతుంది సర్పం అందంగా
సూటిగా దూసుక పోతుంది విడిచిన బాణంలా
మనిషి ఊహలు చెట్టు నీడలో ఆడే నెమలిలా
సరసి జలాలపై హంసలా నేలపై తోడు మనిషిగా

# 29. గడప దాటి

పూవును చూస్తే ఉదయం ! పగలు సాయం పాత్రల
ప్రభావ భేదాలు కవి మనసులో బారులుగా తీర్చబడీ

మనుషుల మనసులను పలు విధాల రంజింపజేసేను
ఇతరులు హృదయులు నిప్పు కణాల్ని చూస్తే
వాటి స్థానంలో వారి వారి కల్పనా మహనీయాలు
ఉత్తేజిత మొనర్చేవి ప్రకంపిత మొనర్చేను

రవి చంద్రులు సరేసరి! ఎవరి విఖ్యాతి వారిది! శుభ్రంగా
జ్వాలన్ముఖంలో రవి, అన్నీ తన వశమైన భావనతో
హసన్ముఖంతో శశి, అన్నిటికీ తనదైన హ్లాదంగా
ఒకరి గురించి  మరొకరికి చెప్పే అవసరం లేదు

దూరం నుండి అరుపులు కేకలు అలజడులతో
సమాజంలో సమూహశక్తులు మేల్కొనేను
వ్యక్తితో సమాజ రేఖకు విపులత చేకూరేను
ఆలోచనలో ఉంది దూరంలో అనుభవంలో దగ్గరగా
వ్యక్తి శక్తి పరిమితుల నుండి ఉన్నతిని పొందేను

మరపున బడని సత్ సంబంధాలొకటొకటీ
దుర్ఘటనలచే ఏ మూలనో చేరేను, కనబడకుండా
ప్రగతిలో మునుముందునకు వేళ్లేను నావ
శాంతికి మూలమయింది! విజయ పథంలో

కవిలో అందరికీ అన్నిటికిన ఆశ్రయమయిందీ
మానవ జీవన చలనానికి ప్రతీకమై నిలచేను కవిత

తనదీ మరొకరిదీ స్వస్వామ్యంతో విభాగాలు
వివేచనలో గొప్ప పాత్ర పోషించేను వ్యవస్థలో
చాచిన చేయికి తనచేయి కలిపే మార్పుకు
ఎవరి ఆనతితో శాసన పర్వంతోనూ పనిలేదు

సర్వ సమాజ బంధుత విశ్వమయం కళాత్మకం
కవిలో గడపదాటిన క్రియాశీల సంబంధాలతోనే

# 30A. అమృత బింబం

ఒక సుందర స్వప్న దృశ్యం వాస్తవాకృతిపై వాంఛతో
కాలం జరిపే అగ్ని పరీక్షలు వదలేనా? సడలేనా?
కావ్యంలో నిజ కిరీటం వహించేనా నిరంకుశం తొలగేనా?
ఒక మానుష విజయం కవితయై దార్శనికమయ్యేనా?

స్వర్ణ కాంతి రేఖలతో భాషా బంధుత లేర్పడి
ఆమర హృదయం ! ప్రాణిత మయ్యేనా?
ఊరు వదలి సీమ దాటితే ప్రపంచ పటం
మాట దాటి ఊహ చిలికితే అమృతాక్షరం

సమాధానం సగం దొరికి నట్లయ్యేనా?
ప్రశ్నకు జవాబు పై ఆశాలోకంలో ఊగుతూ

ఈ సంవేదన సంపాదన ఆలోచన అనుభవం
కూడ కట్టిన మాట! తరాల కందేనా?
మనిషిలో మానవతా బంధంతో ఏ సుమమో
బంగరు నాణెమో! మాటయో ఊహయో విజయమై

విరుగట కన్న పెరుగుటలో శ్రద్ధతో సమాజం
జనత నుండి సగంపైన సమాధానం అందినట్లేనా?

ఈ దేశం గుండెలోని ఆమరం హ్లాదకరం
రాబోయే తరాల సమస్యలు ప్రజాస్వామ్య సామ్యంలోనే

మిత్ర కిరణ తంత్రులపై స్వరం వినబడేను
అనల జ్వాలా శిఖలపై జలద పంక్తులు కదలేనా?

యానంలో నిజ సంకల్పం సాగాలన్నది వాంఛ
రాష్ట్రం ఒక గౌరవం అభిమాన జగానికి ప్రతీక అయింది

ఆరోహణం తెలియక పోవడం విచిత్రం
ఈ కాస్త పనికే ఖడ్గంతో రణంతో పని లేనేలేదు

మాట పాట దీటుతో ఆప్తత అమరణించాలనీ
జనత రాజ్యతంత్రంలో భాగంగా పాత్ర చూపాలనీ

శిలలను ఆర్ద్ర పరుస్తూ దారి చేసుకొని పోవడమే
జన హితమై నదియై అంజలి దాహోదకమై

దీటుగా మారే కాల వాహనంపై యానంలో
అమృత బిందువు తెలంగాణ అక్షర యానం

# 30B. అమృతాక్షరం

ఇది ధరిత్రి గుండెలోని నరం నరం హ్లాదకరం
బహుభాషలు సంస్కృతులతో "భారత్" ఇపుడు నవంగా

అందులో తెలంగాణ ఘన ఘటిత శిల్ప మయం
కళామయం రుద్ర భావ సమాహితమైనది వీరం

వైష్ణవ మర్యాదలతో తీర్చబడిన సత్త్వ జగం
గడప దాటితే ఇది అందరిదీ మానవీయం
కీర్తి తోరణానికి ముడివడిన మహా జీవితాలు
ఎప్పటివో చరిత్రలో ఇప్పటికీ సరిక్రొత్త రుచులతో

పేరు ఊరు వదలి లోన బంధుభావ మయాలు
మిత్ర కిరణ తంత్రులపై మీటుతుంది ఆప్తతల్ని

ప్రత్యేక రాష్ట్రం మాటతో పాటతో వేగమందుకొన్నదీ
పూలతో పాటుగ ఊహలు, హంగులు కావాలనీ
రాజ్య తంత్రంలో భాగంగా రోజులు వెలగాలనీ
చిమ్మే గంధంతో అభినవ గుణం కళలతో
యానంలో నిజ సంకల్పంతో సాగాలనీ
మాట పాట దీటుతో మానసాన ఆప్తతలు

శిలలను తడుపుతూ దారి చేసుకపోవడమే
భూమిపైకి రాగానే నదియై అందరిలో
ఆరోహణం తెలియకపోవడం విచిత్రం
ఈ పనికే ఖడ్గంతో పని లేనే లేదు

కాలం జరిపే అగ్ని పరీక్షలు వదలేనా?
కావ్యం 'నిజ' కిరీటాన్ని సహించేనా? వహించేనా?

ఒక సుందర స్వప్నం వాస్తవమై సృజనలో
ఒక మానుష విజయం మది దార్శనికంగా
స్వర్ణ కాంతి రేఖలతో భాషా బిందు సంచయం
చేతనతో అమర హృదయం ప్రాణితమయ్యేను

ఊరు వదలి సీమ దాటి ప్రపంచ పటం
బంగరు నాణెమొ మాటయొ మించిన కవితయొ
మాట దాటి ఊహ చిలికితే అమృత బింబం
చారిత్రక స్పృహాలోల సహజాకృతి అక్షర తేజం

# 31. అభినవ తేజం

చీకటిలో ఉరుములు మెరుపులు
భయం కలిగించే దొకటయితే
ధైర్య కవచం తొడుగు తుందొకటి
ఆపద వలయ మంతరించేను క్షణంలో

గగనాన చుక్కలు రాత్రులు తళతళలాడుతూ
భూమి తలాన్ని చేర లేని స్థితిలో

మనిషిలో తన ఉనికిని నిర్దిష్ట పరచేను
ఇంటి ముందు మల్లె పూల పందిరితో
పరిమళ వాతావరణం ! అనుభూతిమయం
'ఇది' అని ఎవరూ చెప్పరాని అనుభవ రూపం
మెలకువలో నుండి నిదురలో తేలేను
పడవలా! ఎవరి అనుభవ సుందరత వారిది

పాటతో పద్య గేయ వచనకు వేదిక ఒకటే
స్పందన ఆలోచనా గుణ సంకలనం హృదయం
రాత్రికి పగలుకు భేదం లేనట్లుగ తోచేను
గళ స్వరంతో మొదలై మౌనం ఛేదింపబడీ
ఖేదం తొలగి, మోదం హ్లాదం అల్లుకునేను
ఏదో ఒక కోరికతో మనుషులు ఎప్పటికీ

చీకటిలో కలిసిన నీడలు! బయట పడే
ఆశలు లేకపోలేదు, ఎప్పటి కయినా కానీ
ప్రస్తుత మయితే మనో ముకురంలో ఒదిగేను
మౌనాకృతిలో రహస్య నిలయం లోనే

మనుషులలో అనుకోని జ్ఞాపకాలు వెలిగించేను
గతాన్ని తలచుకుంటూ చీకటిని మరచేను

రాత్రి అయినా చీకటిలోనూ కవిత!
ఎదకు హత్తు కోబడేను కళాత్మకంగా

పగలు రాత్రి ఓటమి విజయం అన్నిటిలో
సమాన స్థాయిలో కవిత ఒక అభినవ తేజం

# 32.

తెల్లవారి ఎండ వేడి ఎక్కే కొద్దీ
వాడిపోతూ రాలి పడి నేలపై
ఒదిగి పోయి దీనంగా పూలు గతమై
మారేది మారడం! దాని సహజ లక్షణం

ఎవరు జాలి పడేరు, గాలికి కొట్టుకపోయేనా?
మేల్కొన్న మనుషులు ఎవరి పనులలో వారు
భయద మయిన రాత్రి, హ్లాదకరమైన వెన్నెల
మనసు తిరస్కరించలేని జీవన కోణాలు

కళ్ళ ముందు విధ్వంసం నిర్మాణం దేని కది
ఎవరి కిష్టమైంది వారు; చేపట్టేరెప్పటికీ
జీవన రూపం కోసం తీరిక లేకుండా
మగ్నమై! ఎవరి జగత్తు వారికి బహుప్రియం

ఒక వస్తువు పూర్తికయి,
మరొక వస్తువుతో అవసరమెంతో పనిలో
చేరికతో కొత్త దనం చూపేను
నిపుణత అవసరం, మనిషి మనిషికొక విధం

బండ రాయి నుండి ముక్కలు ముక్కలయి
శిల్పం కయి వేచి ఉన్నవి ! దారుల కిరువైపుల శిలలు
పూవు ఫలం కాక కట్టెలకై గొడ్డలితో
ఎదురు చూచే వారు లేక పోలేరెందరో

సమత మమత నవతతో ఎప్పటి కప్పుడు
తనకే కాదు, అందరికీ నచ్చే, కావలసిన
వస్తు చయంకై తమ ప్రతిభ చూపాలనీ
కవితలో కాలాన్ని యశోమయం చేయాలనీ

గగనాన ఎదురుగా తేజోమయంగా వచ్చిన
సూర్యుడు! అందరికీ పంచబడే అమూల్యం
సాయం సంధ్యా సమయానికి విషాద
దృశ్యంతో! సర్వం అదృశ్యం చీకటి మిగిలేను

# 33. అనూహ్యం

పేద కడుపు మంట ఉన్నది ఆర్పనిపుడు
నీరు కాదు, నేత కాదు అదృశ్యంగా కవియైన
సృజన రూపంలో అనుకోని బొగ్గు కణ రాశులు
చలి కాచుకునేది కూడ కావచ్చు నేమొ!

పై నుండి రవి అసంఖ్యాక కరాలు సాచి
క్రింద భూమిపై కోరిన వస్తువుల్ని చూపేను
పై నుండి శశి అదే స్థానంలో
బ్యాగ్ తెరచి అన్నిటినీ చూపేను ప్రసన్నంగా

వెలుతురులో స్ఫుట తరమై ప్రపంచం
రాత్రి చీకటిలో సంశయ లోల మయ్యేను

చంద్ర బింబం తలుపులు తెరవబడీ, సుగమంగా
వేచి ఉన్న చీకటి నిష్క్రమణం జరిగేను
ఒక సుందరమైన అనుభవ ఖండంలో మనసులు
ఎన్నో సృజన కృతులలో ఏది అసలు కవిత్వం

కవి అయితే కవితకు ఉద్గమనం తథ్యం
ఏది కాదు ఏది అవును ఇరు వైపుల నుండీ
ఏ భీభత్స దృశ్యాలకో దారి తీసేను
కవిత వెదలిపోయేను ఉత్ప్లవనంలో బయటికి

ప్రతి దశాబ్దికొక మలుపుతో కవిత్వం
కొత్త దనానికి బోణీ కొడుతుంది! ఘనంగా

ప్రతి సహృదయ ముఖంలోన చంద్ర బింబం
ప్రతి ఫలిస్తుంది, ఈ దివ్యమైన సమయంలో

కవిత సృజనలో, గిరి నది గగనం ధరణి
సూర్య చంద్ర తరువు మనిషి ఏదైనా కావచ్చు

వివిధ భూమికలలో ప్రతీకలలో కల్పనలలో
మరో ప్రపంచంతో శబ్ద, భావ సమర్పకమై భిన్నమై

ఎవరి హృదినొ అలంకరించేను ఆశ్చర్యంగా
ప్రతీకయై నిలుస్తుంది అమూల్యమైన దైనదై

బొకేలో జ్వాలలు పూల దండగా మారవచ్చు
    ముఖాన పూలదండలు జ్వాలలుగా మారవచ్చు

ఎడారిని సస్యశ్యామలం చేయవచ్చు
మనుషులను సంస్కరణ ప్రియంగా మార్చుదం బహు కష్టం

# 34. భావ దీప్తి

చైతన్య రూపమొక్కటే విశ్వమయం
జీవన నవ వసంతో బీజం మొలక నుండి
పూవు ఫలం ఆవర్తన కోణాలతో వేరుగా
ఇది వాస్తవానుభవ గుణ సమర్పకం

ఎవరికి? అంటే వ్యక్తి స్థాయిలో
బంధు గుణంతో సమాజంలో వారికి
ప్రజ్ఞా పాటవ కళతో రాణించే వారికి
దశ దశలో చరిత్రలో మార్పులతో

ఉదయం తొలి కిరణ ప్రసార ప్రభావంతో
పగలు రాత్రి కూర్పులతో, కాల విభజనం
వస్తువు విషయం సంవేదన దార్శనికం ఆనందం
అక్షర సంపన్మయమయింది కవిత విభుతలో

కరుణ అయితే జల కళ తప్పనిదీ
ప్రేమ అయితే సుమ హృదయం ఎప్పటికీ
వీరమయితే ఉత్సాహ పదపదం ముందుకు
హృదయ బంధువు ! వసంత మెప్పటికీ

ప్రతీకలై మనిషిని నిలబెట్టేను కవితలో
కవితను సుగంధ యశోమయం చేసేను

జలదాన్ని పట్టుకొని కట్టేసి
తమ స్వంతం చేసుకోవాలనీ కొందరు

శతాబ్దాల దరిద్రం పొయ్యేది కానే కాదు
మనుషుల మాటతో మొదలయి, చేతలో చూపేరా?

అందకుండా పైన తిరిగే మేఘం ఆశావహం
భయంతో ఆందోళనల జ్వాలా శిఖలను ఆర్పుతూ

దైవం కనబడదు కవితో మాట్లాడేను
శాంతికి సోపాన క్రమంలో అంతరంగంతో
ఏది సాధ్యమయ్యేదీ, చెప్పగలిగింది ఒక ఆకాశ వాణియే
శిల్పి నిపుణతలో శిలలు దైవ దీప్తిని ప్రసరించేను

# 35. లౌకిక గతిలో

ఎవరి లౌకిక ప్రపంచం వారికి పరిమితం
మరొకరికి ప్రవేశ ద్వారాలు తెరవ బడవు
ఎపుడో కాని జరగదు, క్వాచిత్కంగా
రహస్య రేఖల వలె, దారు లొకటొకటీ

ఒక దాని నుండి మరొకటి మీరుతూ దాటుతూ
గాలిలో వెలుగులో విశాల శాలామయమై

అల్లబడిన సాలె గూడు వలెనో
అమరిన తేనెటీగల గూడు వలెనో

ఇంటి ముందు ప్రక్కన చెట్టుపై
కొమ్మలలో శ్రమ జీవుల గూడు వలెనో
ఒకరి శ్రమ ఫలం మరొకరికి వశం కావాలని
యత్నంలో మానవ సమాజం ఇప్పటికీ

అగ్గి పుల్ల గీసి మంటల పంటను చూపాలనీ
విజయమొ! అవసరమొ! ప్రజ్ఞయొ వినోదమొ
ప్రభావ ప్రమాద దృశ్యం వింత కాదు
ఇది పెద్ద పని కాక పోయినా పరిణామాలకు తీవ్రం

ఏ లాభం వచ్చినా, ఏ నష్టం కలిగినా
ఏదీ ఆగదు! మనిషి ముందు అంతా యథా విధిగా

అంతా తెలిసీ తెలియనట్లు నటనలు
కల్పన కున్న వాస్తవం లోనే మనిషి నడత సార్థకం
కల్పనలో నిద్ర ఆవహిస్తుంది మనసును
మనిషిలో అంతరంగ పుస్తకం అనివార్యమై
అవసరాల మెట్ల పైన నడత తప్పనిదయ్యేను
కనులు మూస్తే ఆలోచన విమాన మయ్యేను

ఎక్కడెక్కడో తిరగాలనినిపిస్తుంది నలుగురితో
నిద్రకూ మెలవకువకూ అతీతమైంది మానసం
కవిలో నుండి కవితలోకి చేరేను సర్వం
అల్లిన తంత్రంలో చేరి సుభద్రంగా
ఏదో ఒక విధం, కాలక్షేపంతో లౌకిక గతిలో

# 36. సార్థకమై

ఉదయం తూరుపు దిశలో అరుణ పీత సిత మిశ్రమ
విభాత సుందర దృశ్య మెవరి కోసం
జగత్తు కోసమని మనో వికాస కళతో ఆకర్షించేను
క్షితిజంలో ఎగసిన మంటల వలె కొందరికి తోచేను

అంతలో అణగి ఉన్న నిశ్శబ్దం కిరణంతో వెలిగేను
దూర దూరాన దిశాంచలాలలో నాటిన
ఆ మిగిలిన ముళ్ళ కంచెలవలె వరసలు
ఎవరి ఇష్టంగా వారు లౌకిక మలుపులు

తూరుపు దిశలో మంచు తెరపై వెలుతురు బొమ్మలు
ఇది అందరికీ మోదకరమైన విషయం అవుతుంది

విధాత పెయింటింగ్ పై అభిప్రాయ మందరిదీ
ప్రతి మనిషిలో అటు చూస్తే తెరచిన పుస్తకంలో
పేజి వలె వివిధ వర్ణ కిరణ చిత్ర సమంచితం
కనురెప్పల అంచున నడయాడేను కలలు

రాత్రి కలల నుండి జారినవీ మిగిలినవీ
ఒక రోజున వాస్తవ చక్రంపై తిరగాలనీ

ఉదయ దృశ్యం అమాంతం మనసు నెత్తుకొనీ
బాల్యంలో దింపేను, ఇది మరో జన్మ అన్నట్లుగ

శబ్దం ఇనుప గుండు కాదు ఎవరికయినా
శిల్పం కావచ్చు శాసనం కావచ్చు మంచు గడ్డ అవచ్చు

చేతిలో పుస్తకం ఎదురుగ నిల్చిన కవి అంతలో
పుస్తకమై నిలవడం, ఆ మనిషికి విచిత్రానుభవం

కాలం ఉదయం ఊయలపై ఊగేను కాసేపు
ఇది దాటితే పగలు అనాసక్తంగా మార్పు పొందేను
కలల నీడలు దాటితే జరిగేది విమాన యానమే

చేతిలో అగ్ని వీణ నుండి మాటలో అనల కణాలు
ఒకరొకరిపై ఎలక్షన్‌లలో విసరుకుంటూ గడిపేరు
ఒకరి కొకరు శత్రువులా, వర్తనలో సమాన స్థాయిలలో

శబ్దం వెనక నుండి భావ జగం
అర్థంతో సార్థకంగా స్పందన కమనీయమై

# 37. సమాజ బంధువులు

ప్రజాస్వామ్యంలో వేదికపై
సహ సమ సమాలోచనలతో
పాలు పంచుకునే భాగమయ్యే
అవకాశం అందరికీ ఆయా స్థాయిల్లో
చివరలో వోటింగ్‌లో మెజార్టి బలంతో
నెగ్గడం అందరినీ కలుపుక పోవడమూ
వ్యక్తి స్వేచ్ఛతో స్వతంత్రమయిన భావన
ఎప్పటి కపుడు కొత్తను ప్రవేశపెట్టేను

సామ్యవాద ఛాయలతో సమత నవత స్వరంతో
స్థానికం నుండి ప్రపంచ వాస్తవ మైందీ దార్శనికం
ఇది మండే వ్యతిరేకాలను అదుపులో ఉంచేను
సామాన్యుల జీవితాల్ని పచ్చదనంతో నింపేను

ప్రజాస్వామ్యంలో వేదికపై సమ సహ సమాలోచనలతో
పాలు పంచుకొనే అవకాశమందరికీ
ఆయా స్థాయిల్లో మనుషుల మనుగడలు
ఒకటొకటి పరిష్కరిస్తూ, గడుస్తుంది రాజ్యం

ఒకరి కెదురుగ మరొకరిని వైరం మోహరింపచేయదు
ప్రేమ కరుణ శాంతి అభిమానం సహనంగా నిలిచేను

కాలం ఆగదు మలుపులు తిరగవచ్చు
ప్రతి వ్యక్తిని సమాజంలో స్వతంత్రంగా
స్నేహంతో, సుందర పుష్పవనిలో భాగంగా
ఏది అడ్డమయినా గమ్యం చేరే కర్తవ్యంతో

పరిచయం లేని భవితపై ఆశలెన్నో
దృఢ సంకల్పంతో ముందుకు పోవడమే

వర్తమాన ప్రగతికి గతం మూల హేతువు కావచ్చు
అనిశ్చయ మయిన భవిత గురించి స్థిరత అవసరం
ఎన్ని మైలు రాళ్ళు దాటినా ఇంకా ఇంకా మిగిలీ
పోవలసిన గమ్యాలెన్నో  మిగిలినవెన్నో ఎన్నో

ఎందరు మిత్రులేర్పడినా ఇంకా ఇంకా మిగిలీ
వైరులు కాదు, కవిత్వ బంధు సహృదయులు

# 38. నిరంకుశం

ఆకాశాన తన కందని ఎత్తులో వెళ్ళే
నీల మేఘ శకలాన్ని నిలిపి అదుపులోకి తీసుకొనీ
ఆపైన కిందికి రాకుండా స్వేచ్ఛగా గడపాలనీ
అది తన గృహ ధారా యంత్రంగా ఉపయోగపడాలనీ

కోర్కెలకంతం లేదు! తన శక్తికి అర్హతకు
బాగా మించి దేని నయినా పొందాలనే ఉంటుంది
ఇది రాసి పెట్టి లేదని చింతనలో లోపాలెన్నొ
కల్పనలో ఎక్కువ భాగం గడిపే వారి కథా విభాగం
సంస్కృతి పేరిట కీర్తి స్తంభాలు వెలయాలని కోరేరు

వాడి మయూఖాల్ని కప్పి వేసే చతురు లెవరు?
ఒక నీల మేఘ శకలం తప్ప! అభయంగా
ఇంక కాస్త పైకి వెళితే రాత్రి చీకటి! ఏ రోజూ
సమయం తప్పదు, కాలం భాగంలో పెద్ద విభాగం

నేరాలు దోషాలు కష్టాలు కలహాలు జీవన గతిలో
వ్యక్తి నుండి సమాజ రూపాలకు! చీకటి ముక్కలు
ఇది విరామానికి సంకేతం! అనివార్యంగా వచ్చేను
ప్రకృతితో సమాజ సంబంధాలు పథకంలో భాగాలు
కాలం ఆగదు, మలుపులు తిరగవచ్చు హద్దులలో

నిశ్శబ్దం ఎక్కడుంది? మాటలు పిలుపులు అరుపులు
ఇంకా మానవేతరాల, శబ్ద ప్రపంచం మేళనం
అవసరమైనవి గ్రహిస్తూ, లేనివి వదిలివేస్తూ
ఈ సంక్లిష్ట జగత్తులో ప్రతి కవి యంత్ర సమం
అర్ధరాత్రి ఒక రోజు మారిన మహనీయ ఘటనతో
కాలం ఆగనిది కవిత వలె, అతీతమైన ప్రేరణతో

భాగ్యాన్ని దరిద్రాన్ని ఇరువైపుల బుజాలపై
వహిస్తుంది సహిస్తుంది ఆశయ సాధనలో
కవితలో భద్రంగా చరిత్రకు నిలయంగా
మరవని మానుష ధర్మంతో, సిద్ధంగా కవి హృదయం

# 39. మిగిలిన కోట గోడలు

రోజుకొక రవి బింబం ! తూర్పున ఆగమనంతో
వ్యక్తులలో ప్రతిచోట మార్పుకు సంసిద్ధంగా
భౌతికాన్ని ఆశ్రయించిన మానసికంతో నవమై
పూలు విరిసేను కాయ కాచేను ఫలం పొందేను మనిషి

జీవన వివిధలతో ఏ రోజూ అందరిదీ, ఏ ఒకరిది కాదు
తనలో అహంకారం కేంద్రంగా అధికారం కోరే రెందరో
అలంకార శోభతో ప్రదర్శనం జరపాలనీ
వికాస విషాద వినోద అశాంతి మిశ్రమ గుణ రూపంతో

మాట మారుతుంది పాట నిలుపుతుంది, దశాబ్దాల పైది
ఈ దేశం ఆ దేశం ఈ ప్రజలు ఆ ప్రజలు  భేదం లేదు
సమానత కోరే ఎజెండాతో ముందుకు సాగడమే
నీడలు ఓడలయినట్లు విమానాలు మాత్రం కావు
నీడకు స్వేచ్ఛ లేదు; వస్తువు నాశ్రయించి బ్రతకడమే
వెలుతురు చూపుతుంది! బ్రతుకు అంచుల్ని పలు కోణాలలో

ఉనికి నుండి అస్తిత కయి ఆరాట పడేను ప్రతి వ్యక్తి
అనుకున్నది జరిగితే, ఇక కావలసింది ఏముంది?
ప్రతి మనిషిలో ఎపుడో రూపొందిన రాతి గోడ
రాజ్యానికి రక్షణగా నిలిచింది, బాధ్యత వహించింది

పై కప్పు లేని అసౌకర్యాన్ని తలచకుండా
కోటలో గోడల భద్రతలో చారిత్రక బలంతో
ఆదరణను చూపేరు, లోన నివాసంతో పేదలు
విజ్ఞానంతో ఎత్తు పెరిగేను, అనుభవంతో లోతు తెలిసేను

ఈ కోట గోడ పూర్వం రక్షణ వ్యూహంతో ప్రధానం
బయట భయ భావంతో చుట్టూ రక్షణగా భావించేరు
పేదరికంతో పాటు, దాపరికం కూడా అవసరమై
భద్రతతో జాగ్రత చర్యలు, తప్పనివీ రాజ్యానికి

ఆధునికంలో బాధ్యతతో కర్తవ్యంగా పాత్రలో పౌరులు
కోట గోడ వలయాకారంలో రక్షణ కవచం
ప్రీతికరమైంది ఇష్టమైంది చరిత్రలో భాగమై నిలిచిందీ
మానసికంగా దేశ భద్రత రక్షణలకు, ప్రతీక అయిందీ

# 40. నేటి అవసరమెంతో ఎన్నో

ఆధునికంలో ఎప్పటికపుడు ప్రగతి శక్తులతో
తప్పని పరివర్తనకు నిశ్చయ వేదిక అయింది,
నాదీ నీదీ అందరిదీ కలిసి ఎప్పటికీ
విశ్వాత్మను స్పందించే సమాజ చింతనతో

సమ జీవన సమభావన ప్రతి వ్యక్తి స్థాయిలో
సహలోకం సహకారం సంఘ ప్రగతిలో
జన మతి భా లోకమై మనోజ్ఞ బంధువై
పరిష్కార యోజనలో నిజ తత్పరతతో

త్యాగ విగ్రహంతో గాంధీ అనుగ్రహంతో అడుగు జాడలలో
దారి తప్పడ మంటూ లేని రాజ పథంలో
ప్రజాస్వామ్య సామ్యవాద దార్శనిక కోణాలలో
మానవీయం కొత్త రూపంతో ప్రయోజన దిశలో

పద్యమయిన గేయ మయిన వచనం కూడ స్వీకార్యాలే
కావలసిన ప్రేరణలకు మూలమైన పథాలతో
స్వాగత దీప ముఖం స్వేచ్ఛా నవతతో రాణించే
కవిత్వ మిది! హృదయాశయ విభవం చారిత్రకం

సమాజ ప్రగతి! ఎక్కడ స్తంభించిందీ జడమైందీ నిలచిందీ
సృజన బంధుతను కోల్పోయిందీ నవంగా రావలసిందీ
ఈ దేశ భవిత ఈ జాతి సంస్కృతి ఈజనం అభిలాష
వరసగ శక్తిలేని యుద్ధాలతో క్రుంగిన వాహనం మళ్ళీ లేవనే లేదు

యంత్ర బలంతోనే కోలుకోని సుస్థితికి చేరిందీ
రాజనీతి ఒక కళ అందరికీ అబ్బేది కాదు, రాదు
గ్రీష్మంలో శుష్కమైన నదిపై ఆశ అంతరించదు సజీవమై
జలధి నుండి మబ్బులు క్రమ్ముకొనీ, వర్షాగమనంతో పరితృప్తి

ఒక గాంధీ త్యాగ నిరతి, జన గణం సంకల్ప శక్తి
తరం నుండి తరం నడచిన స్వాతంత్ర్య సిద్ధికి జీవం
లలాటాన అనల శిఖల నృత్యంతో, ఏదీ సరిపోదు
హృదయ వేదిపైన రస ధునీ రాగ విసరణ మవసరం

# బోన్ సయి

## 41. నిజ బంధం

ఇంటి ముందు వరెండాలో అలంకృత మయి
అమర్చిన కుండిలలో బోన సయి మొక్కలు
అటు వైపు తల ఎత్తి పరామర్శించే ముఖాలను
మనుషుల్ని అపుడపుడు పలకరిస్తూ చిన్న పూల వనిలా

ఇవి మట్టిని హత్తుకొనీ వేరులతో
భూమితో బంధం నిలుపు కునేను
చూచే వారికి, దూకే ఎదలో సంతోషం లా
సౌందర్య సీమల్ని పరిమితులలో స్థాపించేను

మొక్కలు నిటారుగా ఉన్నట్లు తోచేను
తీగెలు గగనాన్ని అల్లుకోబోతున్నట్లుగా
మానవ తదితర సంబంధాలతో ఆర్ద్ర రేఖ
పరిమిత మెన్నటికీ సరియైనది కాదని

గాలిని స్పృశిస్తూ సృజన కళకు దీప్తి నిస్తూ
తగిన విధంగా హ్లాద గుణాధానంగా
లోనికి అడుగిడిన వారి నెవరి నయినా అంతలో
పలకరిస్తుంది, హృదయ వశమవుతూ మౌనంగా

దేనికీ భయపడని ధైర్యంతో సిద్ధపడే
బాధా గాథలలోని మనిషి మనిషికీ
కావలసిన హ్లాదంతో మోదంతో స్వేచ్ఛగా
ఎవరయినా తన దగ్గరకు రావచ్చు సులభంగా

పంచ భూత ప్రకృతి ఈ రూపంలో
వివిధ భావ బంధుర మయిన అమూల్యం
అసలు మనిషి పొందేను ప్రత్యేకమైన నిజ బంధం
కులాలు మతాలు భేదాలు గోడలవలె అడ్డంగా

# 42. ఆకర్షణం

విశాల మయిన ఇల్లు హాలులో పరచబడి ఒక చోటు
చిన్న బల్ల పైనో అమర్చబడీ నేలపైనో తీర్చబడీ బొన్ సయిలు
ఇష్టాన్ని బట్టి వీలు ననుసరించి ఒక్కొక విధంగా
ప్రకృతి హృదయంతో పురా సంబంధం ఉన్నట్లుగా

ఇది కళ ఇనుమడించే జీవన ప్రసారాలతో
మనుషుల మనసులను రాగమయం చేసేను
నవ నవంగా విలసిల్లే "బొన్ సయి", ప్రియం కాని దెవరికి?
ప్రసార ప్రమోదంతో కాల మహా ప్రవాహం ఒడ్డులతో

నిరంతరం చేతన గుణ ప్రతీకలయి, జీవితాన నిలిచేను
ఎప్పటికీ ఆకర్షణ కోల్పోని కవిలో కవితల వలె కాలంతో
ఆరు రుతువుల శోభలు పొదివికొని భద్రంగా
సమాజ చలనంలో మానుష జీవన చరిత్ర ప్రతిబింబిస్తూ

'బొన్సయి' ఆదర్శ జగంలో చరిత్ర జీవితం కూడా
పయనంలో సూచనలను స్ఫురింప జేస్తుంది చూపులో
అనుభవంతో విజయంలో పాఠాలను నేర్పుతుంది
ఆవరణంలో మనుషులకు ఆదర్శం చూపుతుంది

సాధారణ జీవన మయినా ఉన్నచోటు కళామయ మయి
ముంగిలిలో పూల కుండీకి దక్కేనని సంతోషం! మనసులో పూర్ణంగా
తీక్ష్ణమయిన రవి కిరణాల్ని భరించలేనివై ముఖాలు
సత్వరం రాత్రి శశినీ చుక్కల్నీ మనసా కోరేరు

ఉన్న చోటులో కాస్త ప్రదర్శనకు ప్రతినిధిగా
తన ప్రభుతను చూపుతాయి పూల కుండీలు
పరిమిత ప్రయోజన వలయాలతో రమణీయాకృతులు
ప్రకృతిలో దేనికీ తీసిపోని ఆకర్షణ స్థాయిలో నిలుస్తాయి

# 43. పచ్చదనం పరిమళంకై

సాగే తీగెల పూలు తల లెత్తినవి ఈ నాటిన మొక్కలు
చిన్న పాటి పలు స్మృతులకు ఆకారాలుగా
అక్షయ మయిన ప్రకృతి స్పృహను పెంచేను
అనవరతం ! స్పందన కళతో, నవ సమున్మేషంతో

పలు విధాల రకరకాల కుండీలు ! వివిధ కోణాలలో
అమర్చబడినవి పరిసరాల ప్రభావ జనితాలయి ఏ రోజూ
భువిపై ఆశలు చుట్టుకోనీ కొమ్మలకు భద్రంగా
దివి చేరే ఊహలతో బయట పడాలనుకునేను

ఇంట్లో మనుషుల కెన్ని ఆలోచనా తరంగాలో అన్ని కలిగీ
అనుభూతి లహరులొకటొకటీ! మనో జలధిలో
ఏ భయం లేని చిన్ని చిన్ని రూపా లొకటొకటీ
మనుషుల్ని మానసికంగా కొత్త జగం లోకి దింపేను

ఎవరి స్థానం వారి దయి ఎవరి పరిమితి వారిదిగా వాస్తవం
ఎవరి లక్ష్యం వారిదిగా ఉండడమే విషయంలోనూ సహజం
మరొకరు బయటికి రెక్కలు అంటించుకోవడం కృత్రిమం
రెక్కలు లేని స్థితిలో పై ఎగర బోయి నట్లే

దీనికి నిలబడిందిదే, దేనికీ తీసి పోనిదీ ఇదే
ఈ సుమ వనీ జగతిలో ఈ ముక్కలే నిలిచేను
వచ్చి పోయే వారిని చూస్తూ ధైర్యంగా నిలబడేను
పచ్చదనం మాయని నిత్య కళ్యాణంలా సంతోషంగా

రవి కిరణంతో సమంగా ఈ ఇంట్లో నివాసం
భూమి నుండి తొలగినపుడే దీని విలువ తెలిసేది
మనిషి కంటబడితే, రక్షణ ఇచ్చేనని ఆశలు వరసగా
ముఖాన విసరతూ, అలంకార రుచిరంగా పచ్చని కుండీలు

# 44. సమాంతరంగా

గాలి వీస్తుంది ఆశీఃకరాలతో చలన గమన ధృతితో
వెలుతురు సోకుతుంది స్నేహమయంగా అలల వలె
మిత్ర రుచిర బంధంతో చుట్టు మనుషులు ఎప్పటికీ
సమాజంలో భాగంగా పరిగణింపబడేను, దీని రూపం

ఒక్కొక్క కుండీ దృశ్యం ఒక్కొక విధంగా
ఆకులు పూలు కొమ్మలతో దృశ్యం ప్రత్యేకం
ఒక స్థితిలో పైపై కెదగాలనీ ఎత్తుగా
ఒక విధంగా ఇంకా బాగా బ్రతకాలనీ

సుహితులయిన మనుషులచే సురక్షితులు!
మధ్య మధ్య సంస్కార చలనంతో మార్పులు
చూపులు పడే వాలకం మనసును చుట్టుకునేను
సాధ్యం కాని దేనికయినా దూరంగా ఉండడమే శ్రేయంగా

మనుషుల కన్న ఎక్కువ రక్షణలో శిక్షణలో
సాధ్యమైనంతగా విలువల్ని రాగ రంజితం చేసేను

తన ప్రేమలో భాగం కన్నా అంతా నిర్వ్యాజంగానే
ఇది తెలిసిన వారు జనాభాలో చాలా తక్కువయే

ఈ చిరుప్రాయంలో ప్రకృతికి సే వ చేసే భాగ్యం
దొరికి నందుకు సంతోష స్వాంతులు కొందరు
ఇది లౌకిక స్థాయిలో వ్యవహార జగతిని దాటేను
తలచే అతీతాన్ని గురించి ప్రతీలలో తోచేను

తాత్విక జగత్తులో ఆధ్యాత్మికాన్ని సూచించేను
రోజులో కొంత దీనిని వినియోగించేరు కొందరు
ఏ విత్తు అయినా ఏ పూవు అయినా ఫలకమయినా
సమాజానికి! సమాంతరంగానే ప్రకృతి దృశ్యంలో ఒదిగీ

# 45. ఏ రుతువు కదే !

ఇన్ని జాతులు ఎన్ని రంగులలోనో ఇంటి స్థలం
సంగ్రహంగా వనరాజి అవతరించినట్లుగా
ఈ వాతావరణం చుట్టుపట్ల స్వచ్ఛంగా శుభ్రంగా
మానసికంగా కావలసిన శాంతిని మనిషికి నిశ్శబ్దంగా అందించేను

కోలాహలం లేదు! హడావిడి లేదు! అలజడి లేదు
ఇవి అన్నీ బయటనే ! కలహాలు హత్యలు సమరాలు
వ్యక్తి నిష్ఠమయిన బంధుత నుండి సమాజ చలన గతిలో
స్పష్టమైంది ప్రియమైంది ఎన్నుకొని స్వేచ్ఛగా మనుషులు

దొరికిన దానితో తృప్తి రేఖలలో "బొన్సయి"లు వరసగా
నీటి కోసం గగనం లోకి చూడవనసరం లేదు
ఎవరో ఒకరు తెచ్చేరు సాదరంగా సమర్పించేరు
జలదం వచ్చేదీ పోయేది తెలియని స్థితిలో ఉన్నవి

తెరచిన  కిటికి నుండి మెరసే చూపులతో
వచ్చి పోయే మేఘం! వీటికి ఆప్తమని తెలియదు
చాలా మందికి ప్రగతికి ప్రాధాన్యం వహించేనని
అపుడపుడు మాటలు చిన్న పిల్లల్ని స్ఫురింప చేసేను

గాలికి ఊగుతూ వెలుతురులో సంతోషం
సృజనలో బయట పడేను మనిషి అవసరా లెన్నో
ఎప్పుడు చూచినా విజయ భావ ముఖాలు
కనువిందును కూర్చేను హృది స్పందన తెలిపేను

వర్షం వస్తుందని భయపడనవసరం లేదు
బయట ఉండి జల్లుగా సన్న సన్న గాలులతో
దూకే గ్రీష్మం మంటలతో భయపెట్టదు కానీ
మనుషుల నిర్లక్ష్యం ఆపదలకు గురి చేసేను

# 46. మనిషి కొక వరం

అలలతో పొంగే జలధిలో తేలి గట్టుకు చేరాలనీ
ఒక్కొక అల ఒక పరిచయమైన మనిషిలా కదలేను
ఈ మధ్య ఎత్తులతో వనీ భూము లెన్నో ఖండాలుగ
ఏదైనా ఎవరైనా మనిషికి తోడుగ ఉంటే చాలు

బొన్సయిలన్ని ఇళ్ళలో ప్రదర్శన కళా బంధువులే
కెరటాల శబ్దం! మనిషిలో గుండె చప్పుడు లాగా
శబ్దంపై ఆసక్తి అర్థంతో పై అనురక్తి భావంపై అభిమానం
ఇవి తలచుకుంటే, విజయంలో కవిత జ్ఞాపకం వస్తుంది

స్థానికం దేశం, ప్రపంచం అనుభవం, ఆలోచనలో అతీతం
వివిధ శ్రేణులలో ఏదో ఒక విధం సంబంధంతో మనిషి
ఒకటొకటి పొరలు పొరలుగా మలచబడిన వ్యక్తిత్వాలు
అనుభవ విశేషాలతో అనుభూతి సంపదతో జీవితాలు

ఆలోచనా తరంగాలు మెట్ల వలె ఉపకరించేనా?
పిల్లల మాటలలో అంతరార్థ మవగత మయ్యేనా?
ఏ కల నిజమై పోయేదీ తెలియదు, కానీ కుండీల
ముద్ర మాత్రం మిగలవచ్చు కొంతకాలం మదిలో

కవిత అంటేనే, ఊహించని అక్షరాల షోకేస్‌లో వస్తు చయం
వాదాలు వివాదాలు ప్రవాదాలు జరుగుతూనే ఉంటాయి
వీటి కతీతమై కవిత ! ఆకర్షణతో అలరిస్తుంది
విజయ భావనయే మనిషికొక వరం కావచ్చు

లోన శబ్ద ప్రపంచం; ఎంతో విశాలమై సిద్ధంగా
జలధి ఘోషలానో, నదీ ధ్వనిలానో, ఎప్పటికీ
మానవ కథలను వరసగ దేవతల కప్పు చెప్పడమే
చివరకు తానే ఒక దేవతగా ప్రతిమలో వెలియడమే

# 47. పరిష్కారాలెన్నో అన్నీ

దేని రూపం దానిదే స్వంతం
దేని మితం దానిదే ఎప్పటికిని
ఏదో ఒక పయనంలో కలసి అందరూ కదలేరు
ఏదో ఒక చోటన నడచే వారే అందరు

సరసులో ఉంగరం జారి పడిందని చింతనలో
విలపిస్తూ కూర్చుంటే దొరకేనా? సమయం రానిది
పాట పాడుతూ పైకి ఎగరాలని కోరిక
ఆట ఆడుతూ బ్రతుకు సాగాలని తపన

ఆ వైపు ప్రజలు ఈ వైపు కవులు
రంగుల రేఖలతో ఎన్నిటికో ప్రతీకలు
కాల మెంత సర్వ స్వతంత్ర మయినా
మనిషిలో మనసు తోనే ఏ పని చేసినా

అలసి సొలసి చెట్టు నీడకు చేరేరు
వారికి కావలసింది చల్లదనం
దాహం తీరే మంచినీరు
కదలని కొండ కదలే జలధి ఒకటి కాదు

సంక్షోభం ఎంతటిదయినా !మనిషి తట్టుకునేను
కష్టాలను గట్టెక్కే ఉపాయమాలోచించేను
చరిత్రలో ప్రగతి అంతా ఈ విధమైందే
అవసరాలో! కష్టాలో ఏదో ఒకటి పనికొచ్చేను

దీపం వెలుతురులు రాత్రి అవసరం
కనబడితే దీప మక్కరలేదు, ధైర్యంలో
చారిత్రక సామాజిక సమస్య వెన్నెలలో
ఆకాశం భూమి రెండిటితోనే పరిష్కారాలెన్నో

# 48. అనైతికం

నైతికం దిగజారితే ఆకాశం బద్ద లవదు
అంతా యథా విధం ఎక్కడివో పిడుగులు, పైన బడవు
ఇది తెలిసిన మనసుకైన ముల్లు గుచ్చుకోవచ్చు
తెలియని మనసుకంతా, నిశ్శబ్ద ప్రకాశ రూపం

'బొన్ సయి' లో పూలు భయపడవు
దగ్గరిలో పెద్దలు జాగ్రత పడేరు
తన వికాస శక్తిని వీడదు ఎండలలోనూ
కుండీలో భద్రంగా స్తిమితంగా ఎప్పటి వలె

ఉన్నది ఉన్నట్లుగనే అవికలంగా
యజమాని రక్షణలో ప్రేమగా
పసి పిల్లల వలె బాలార్క కిరణాలవలె
బయట నవ్వు ముఖాలతో పూల బ్రతుకులు

అక్కడున్న వారిని శాంత పరచేను
ఎక్కడున్నా భయపెట్టే పిడుగులు
ఆరు రుతువుల కతీతంగా బొన్ సయిలు
మానవ గుణ వర్తన భేదాలు తలచకుండా

ఒకదానిని దాటాలని మరొకటి
ప్రభావ పర్యవసానాలటో డిటో? కావచ్చు
అన్నిటిలో వసంతంతో ప్రాణ జీవన సందేశం
శిశిరం ఉన్నది కాస్తా రాల్చి శూన్యం చేస్తుంది

మంచు శాలువ కప్పుకునీ హేమంతం
చండతను చూపుతూ వేగంగా గ్రీష్మం
వర్షం సృజనకు కాల్పనికమై ధారా పాతంతో
ఎప్పుడేది వచ్చేదీ తెలియని స్థితులు! మధ్య మధ్యన

# 49. ప్రకృతికి సమాంతరంగా

బొన్ సయి ప్రకృతి ముందు చిన్నది, పసి పాపలా
మాటలో నడకలో ఆటలో అమాయకం మనుషుల్ని అందిస్తుంది
అంతా నిశ్శబ్దం! వర్తమాన క్షణంలో ఆరంభాక్షరం వలె
చూచే వారిని మరో జగత్తు లోకి తీసుక వెళ్ళేను

వర్తమాన క్షణంలో అనుభవ కటుతలను మరపిస్తుంది
ఉన్న వస్తువుల్ని మరపిస్తుంది, విశేషతలను నింపుతుంది
అవి సమస్త వస్తు సంకలనంలో ఎవరికేమి కావలో? తెలియదు
వీటిపై ప్రభావం నెరపేదొక మనిషి మనసే హేతు దృష్టితో

మనిషి నుండి మనోజగం! దీని చేత మానవతతో
శాఖోపశాఖలుగా ప్రతి జీవితంలో సందర్భాలు
భూమికి నింగికీ భేదం తెలియని చిరు రూపాలు
దీనితో బాధలు కష్టాలు వేదనలు పీడనలు

రాత్రి గడచే కొద్దీ స్వచ్ఛతను పొందుతూ
తెల్లవారే సరికి శుభ్రంగా ఉన్నది హఠాత్తుగా
ఉదయ బిందువుతో మొదలయ్యే రేఖా చిత్రాలు
పయి రంగుల రేకా దృశ్యాలతో ఆపూర్ణ మయ్యేను

అనుకూలం కాని స్థితులలో కుండీ చూడాలని ఎందరో
ఇచట కవితకు దొరకని స్థలం లేదు
మనుషులు దారితప్పవచ్చు ఎక్కడున్నది అక్కడే కుండీ
నిశ్చలంగా మనుషులు కదిలిస్తే తప్పు ! మారిస్తే తప్పు

స్పృహ నుండి భావజగం హితకరం వదలి
ప్రతి కుండీలో మానుషంతో, ఆత్మీయ బింబం
ఏ రోజున కారోజు గడచే కాలానికి సమంగా
జీవిత చక్రం! దశలు మారుతూ, కథలుగా వెదలుతూ

# 50. వాస్తవ దీపం

ప్రతి మదిలో "బొన్ సాయి" కల్పనలు ! వాస్తవ రేఖలపై
కిటికి నుండో బయటి దృశ్యం లొనొ సంసార జీవితం
బహిరావరణంలొనొ! ఎక్కడయిన సంసిద్ధంగా
చేతుల వలె కొమ్మలు సాచి బయట పడాలనీ

ప్రతి హృదిలో మరొకటి! సంగ్రహ ప్రకృతి రూపంతో
క్షితిజం లోకి ప్రసరించే చూపులతో ఆకాశంలో
ఆనందంగా గడపాలనీ, కోరిక ఇప్పటిదా? ఎప్పటిదో
మట్టిలో వేరులతో, దృఢమైన సంకల్పంతో ఆసక్తిగా
భూమిలో తన లోతును తెలుసుకోవాలనీ
అవని తలంపై నడవాలని, తన గమ్యం చేరాలనీ

ఆకాశం చూడాలని విశాలతను కొలవాలని
బ్రతుకులు ఆయువు కాలం సుఖదంగా గడవాలని
మట్టి తప్ప అవనికి దూరంగా! కుండీలు
ఎవని చేతుల నుండో దయాజలం ! చేరుతూ

బ్రతుకులో పచ్చదనం నిలిచే భాగ్యంతో
నడవలేని చెట్టు గుణం స్థిరమై కుండీలు
వెలుతురు ! చీకటి! వెన్నెల ననుభవిస్తూ సమంగా
మనిషిలో ఆదర్శ జగతిని చిగుర్చేను, స్నేహంగా
ప్రజాస్వామ్య భావనకు దగ్గరగా కనబడేను
సామాజిక స్పృహను మెరపించేను, మనిషిలో

ప్రకృతి లోని వస్తువుతో బాధా విర్భావం తెలిసేను
మనిషి లోని తేజం వాస్తవ దీపంగా సహకరించేను
వస్తువు చిన్న దయినా అస్వతంత్రమయినా పరాధీనమయినా
అణువుతో సమానమైంది మానసికంగా క్రియా చరణంతోనే

# 51. తెలిసేది

మధు బిందువుల్లో వసంతం ! తోచేను బొన్ సయితో
వాన జల్లులో విసరి విసరి సాగే పిల్లల నవ్వు తెరల వలె
వస్తువు ఒకటే తీరు తీరు నటనల్లో కుండీలో
చిన్న చిన్న ప్రకృతి కళలు! ఇంద్ర ధనుసు శకలాలు

అద్దంలో ఎవరి ముఖం వారికి ప్రియం! అచంచలం
పిడుగు పడుతుంది నాశన పర్వం మొదలవుతుంది
గోడ కూల వచ్చు చెట్టు ఒరగ వచ్చు ఆపదలో
వ్యక్తి తలలో నుండి సమాజ దృశ్య పరంపరల దాక!

ప్రకృతి శక్తి ప్రకటనలకు పగలు రాత్రి భేదం లేదు
స్వేచ్ఛలోని పిడుగు ఒక పద్ధతి ప్రకారమే, దూసేను
సృజన లోని మెరపు సూచనగా ప్రతిభా లోకనంలో
కవితకూ ప్రకృతికీ వ్యక్తికీ సమాజానికీ సంబంధ మమేయం

అద్దంలో ఎవరి ముఖం వారికి బహు ప్రియం
బొన్ సయిలో జీవిత వాస్తవం ప్రతి ఫలించేను
పుట్టుక నుండి ఇప్పటిదాక జారిన కన్నీటి బిందువులు
ఒకటొకటీ కలిసి ప్రవాహమై లోన నిరంతరంగా సాగేను

గులాబి పూవును ముళ్ళ మధ్యనుండి ఒడుపుగ
బయటికి తీయడం రక్షించడమా? ఆనందించడమా
మనో రూపానికి ఇరువైపుల ప్రయోజన గుణాలు
వేరు వేరుగా మరెన్ని ఉపయోగాలో వివిధ సుస్థితులలో

నీలి మబ్బును చీలిస్తే వాన చినుకులు జారేనా?
పూర్ణిమా చంద్ర బింబం రాత్రివేళ స్విచ్ ఆన్‌లో
బ్యాటరీగ ఉపయోగ పడేనా? మహా యానంలో
ఏది దేని కుపయోగపడేదీ తెలిసేది, కవిలో కవితతోనే

# 52. అనుబంధం

ఆ చోట ఈ చోట ఈ దేశ మాదేశం ప్రపంచం
అన్నిటికీ సంగ్రహ సూక్ష్మతలలో ప్రతినిధి "బొన్‌సయి"
జన సమూహ వికాస మనోజ్ఞం కుండీలో మొక్కలు
సృజన కళా సంస్కృతికి నవ సంకేతం వనీ విభవం

నిశ్శబ్ద వాతావరణంలో పచ్చని తీగెలపై
మొక్కలలో రకానికొక రాగధుని హృదయమలంకరించేను
ఇది జగన్మయమైంది అశేష మానవతా పూర్ణమైంది
జడం నుండి ప్రాణ దశకు జీవ శక్తి ప్రసార రూపం

పాక గుడిసె ఆవాసం సౌధం కార్నర్ హాలు వరండా
ఎక్కడయినా ఏ విధమయినా అమరుతుంది సొంపుగా
మనిషి మనసులో కళాత్మకత ఉండాలే గాని మెరపులా
కలహం స్నేహం సమరం సంగ్రామంలో అవసరం సమాజంలో

ఇది! మినీ శాంతి వనంలా హ్లాదానికి అనుభవ రుచిరం
మేఘం అందకపోతే వాహన యానం జరిగేనా?
సుడులు తిరుగుతూ పైకి పోవచ్చునని, ఆలోచన
సహజం కానీ, అనుభవంలో మాత్రం విషయం ప్రమాదం

ప్రతి మొక్కకు వేరు కొమ్మ ఆకు పూవు! అన్నీ కలిసిన
జీవ శక్తి సమున్మీలనం మనిషిని తలపిస్తుంది
ఒక కోణంలో కమనీయం టేబుల్‌పై ఆదర్శం
ఉత్సవ కళతో ఆకర్షించేను, ఉత్తేజం నింపేను నవంగా

ఇది ప్రకృతి సంబంధంతో రమణీయమైన హేలాకృతి
సమస్త రుతు శోభ లొకచోట ప్రేక్షణీయమైనవి
ఒకటొకటీ తన దయిన ప్రత్యేకతతో
మనిషి మనసు నలంకరించేను, సమాజానుబంధంతో

# 53. జీవన గతిలో

కుండీలలో ఒక్కొక వస్తువు తెలిసే మనుషుల
మనస్తత్వంలో ఒక్కొక రూపానికి ప్రతీకగా మొక్కలు
జీవన చింతనకు అనుభవ గుణ స్ఫూర్తికి
చిహ్నంగా వదలుతుంది విశాలతను పెంచుతుంది

ఇది బహు సంగ్రహ ప్రపంచం, నిర్వివాదంగా
కవితలో వివేచనకు ముఖ ద్వారం తెరవబడేను
సత్యానికి సుందరతకు శుభావహ సుస్థితికి
వెలుతురులో దారిని మనసులో నిలుపుతుంది

మనిషి మతి ప్రభకు నిర్వచన కవిత అయ్యేను
నిజం లోని రహస్యాన్ని ఒకటొకటి విప్పారగ జేస్తుంది
ఇది తృప్తి రేఖతో తీర్చబడిన జయ లోకం
మనిషి బ్రతుకులో తెలియని అంచులు చూపిస్తుంది

మనిషిలో అడుగుకు చేరిన ప్రకాశమాన నిజాన్ని
బయటపడ చేస్తుంది, చేద తాడు లాగ మారి
పోయిన వస్తువు దొరక వచ్చు సంతోషంగా
గభీరమైన మనో రూపం లోతులు చూపవచ్చు

ప్రతి మనిషిలో మనస్తత్వం వెనుక నుండి పని చేసేను
బయటికి మాత్రం అమాయకం, లోతు తెలియని జలనిధి
ఒకరికి తరగల కదలికలో మువ్వల మోతలు వినిపించేను
ఇంకొకరికి కిందికి దిగిన చుక్కల ఆత్మీయం తోచేను

ఇది కలహ చరిత్ర నుండి సమాజాన్ని మరలించేను
ఇది నవ వికాస పథంలో మనిషిని నడిపించేను
ఇది మనుషుల సంబంధాన్ని దృఢ తరం చేసేను
జీవన గతిలో స్నేహ సుందర మయిన కళా ప్రపంచం

# 54. ఆలోచనా ప్రపంచం మేల్కొనీ

ఇది విలాస విభవ కళా దృశ్యమయమే కాదు
స్వచ్ఛమైన పరిమళ స్పర్శతో పరిసరాల్ని అలరించేను
"బొన్ సయి"ని చూచే మనిషికి తెలియకుండగనే
మానసు విశ్వమయమవుతుంది, ఇంద్రధనుసు లాగా

పిల్లలలో ఉల్లాసం నిండితే, పెద్దలలో పరితృప్తిని ఒంపుతుంది
కాలానికి  వేగవంతమయిన నవ చేతన నిచ్చేను
విసుగును తొలగిస్తుంది కలతలను మరపిస్తుంది
వినోదాన్ని ఊపుతుంది, మనిషికి దిశలను స్పృశించాలనీ

ఎందరి లోనో ఇల్లో, ఆఫీసో మరొకటో ఏదయినా
భౌతిక సమాశ్రయం తగిందా లేకపోయినా
మానసికంగా మనసు ఏ కార్యంలోనో బొన్ సయి'
విప్పారిన రేకులతో సమాజ చేతనలో ఆలోచనా ప్రపంచం

విజయంలో ఎచటనో దృష్టి నాకర్షించే కోణంలో
'బోన్ సయి' అలంకారమే కాదు, ఆరోగ్య యుతమూ
భౌతిక శ్రేణులు దాటి మానసిక సోపానలపై మదిలో
కళాత్మకం సౌందర్య భావనా సమన్వితం, జీవితంలో

ఉదయానికి పుష్పానికీ, తేజానికీ చేతనకు సంబంధం
వెలుతురుకూ దృష్టి భేదానికీ అనుబంధం అనివార్యంగా
బ్రతుకునకూ పరిసర దృశ్యానికీ అవగహనలో సేతువు
జీవితాంతం అంతర్వ్యక్తిత్వం వాస్తవ జగత్తులో వెలిగేను

కవిలో ముఖ్యంగా కవితకు చెందిన ఆంతర వ్యక్తిత్వం
ప్రధానమై అభిలాషతో తత్పరతకు ప్రకాశ రూపంగా
ఇందులో మనో బలాన్ని తక్కువ అంచనా వేసేరు కానీ
బ్రతుకులో వలె ఇందులోను గుప్తంగా అతీతంలోన మేల్కొనీ

# నాలుగో భాగం అనంతం

## 1. ప్రజాస్వామ్య గమనం

కరచాలనమొ! నమస్క్రియయొ!
మనిషికీ మనిషికీ మధ్య నున్న
మనసుకు మనసుకూ మధ్యలోన
దాటేందుకు కావాలి వంతెనయొ ప్లేనో

ఇది సమూహ శక్తిని పెంచుతుంది
అవకాశ విశాలతలతో స్థాయిలలో
ఆటంకాల నెదుర్కొని ధైర్యంగా ముందుకు సాగేను
ఇది పరంపరాగతమై సంఘంలో భాగమయ్యేను

అక్కడక్కడ నదులు మరలించాలని ఆలోచనలు
లోయలు పూడ్చాలనీ కాలం గడపే వారెందరో
స్వంత లాభం దృష్టిలో అడుగు తీసి వేసేరు
జన శక్తితోనే కార్యాచరణంలో పురోగమనం

అశాంతిలో పవన పథంలో శాంతంగా
ఉన్న తృప్తి! సమాజ ప్రయోజన గతిలోను
అమేయం ! అనంతం! ఎప్పటికీ ఈ స్థితి
గమ్యంలో సుందర స్వప్నం యాథార్థ్యం కావచ్చు

అనుభవ ప్రభావాలతో మనిషి వెనక చరిత్ర
నాదే కాదు నీది కూడా! అందరిదీ ఏకాకృతిగా
దేని నయిన కానీ మూల్యం చెల్లింసాలిసిందే
వ్యాపార వ్యూహాలలో రాజకీయ చతురతలతో

ధన మాన ప్రాణ యశో బింబాలపై మనుషులు
ఏమయ్యేదీ ముందు తెలియదు ఎవరికినీ
యంత్రమయితే కాదు మనిషి అమాయకంలో
ఎవరికెంత అవసరమొ వారు పొందాలనే తప్ప

కోరికతోయత్నం! ఆర్థిక యోజనాలతో
తెలియని స్థితులను దాటేరు, ప్రణాళికలతో

ఈ సందర్భంలో సామ్యవాద ప్రవేశం సమంజసం
ప్రజల దృష్టి వలయంలో నియతమయిన విధానంలో
ఏలాగో జరిగేది ఆగదన్న భావన సరికాదు
ఇది ప్రజాస్వామ్య గతిని పరికుంచిత మొనర్చేను

# 2. తృప్తి - దీప్తి

ఒడ్డున నిలిచిన నన్ను జలధి నుండి తరంగం
ముందుకు వచ్చి తన లోకి లాక్కోవాలనే
నేను దగ్గరయి నప్పుడల్లా దూకుడుగా
నా ఎదపై హారాకృతి పొందేనని తెలియదు

ఇది కాల్పనికం కాదు, ఇంద్రజాలం కాదు
ఆయువు ఉన్నంత వరకు ఈ జీవితం
మనిషి దేని కయినా సిద్ధంగా, పుణ్యమొ పాపమొ
అగ్నియొ జలదమొ హిమ ఖండమొ వసంతమొ

ఎన్ని ఉన్నా ఎట్లా ఉన్నా దరిద్రం వదలనిదేదో రూపంలో
చంద్రునిలో మచ్చవలె, రవికి గ్రహణం వలె
సుక్షేత్రంలో ముళ్ళ పొదలు పెను బండల వలె
ఎవరి ఇష్టం వారి దయిన స్వేచ్ఛలో పరీక్ష లెన్నో

సుడులు సుడులుగా తిరిగే గాలులతో స్వేచ్ఛలో
విషాద మారణాల కన్నా నియంత్రణ వివేచన మవసరం
అంతలో వాన చినుకుల ప్రభావంతో
మట్టి నుండి సుగంధం సంస్కరణ సారమయి

వచ్చే కెరటమెంత ధైర్య శాలి అయినా
చూచే కను చూపులో ఆశ్చర్యం ఆనందంతో
మనిషిలోని అనుభూతి విశేషాన్ని బయట పెట్టేను
ఎవరి ఇష్టంతో పనిలేకపోయినా సమాజ స్పృహ తప్పనిదీ

విధి నిర్వహణంలో బాధ్యతను గుర్తు పెట్టకోవడం
అందరికీ వర్తిస్తుంది! పిల్లల నుండి పెద్దల దాకా
ఇది తిరిగే శాంతి చక్రాన్ని మధ్యలో ఆపుతుంది
మధ్య మధ్య శాంతి బిందువులతో రేఖా చిత్రమవతరించేను

బిందువు బిందువును దూరం కలిపే రేఖా చిత్రాలు
ప్రతి వ్యక్తి జీవితంలో సాగవలసిందే అవిరామంగా

ఏది ఉన్నదో ఏది లేదో తెలియదు కానీ
ఉన్న దనే నమ్మకం సాహసానికీ విజయకాంక్షకు దారియై
మనుషుల వ్యక్తిత్వాలను మిన్నగ నిలుపుతుంది
శ్రమ జీవి రూపానికి తృప్తి దీప్తి నొసగుతుంది

# 3. మరో రూపంలో

చిత్రాలో శిల్పాలో భంగిమలలో కవితలో ఏదైనా
మానసికంగా శూన్యాన్ని ప్రపుల్ల మొనర్చేను
శిలలను విగ్రహాలుగ తీర్చేది సృజన కళా హృదయమే
మనిషి ఊహ తోనె! క్రియాశక్తితోనే ఈ సమాజ రూపం

అడుగు వెనక్కి పడదు
చూపు దూర దూరంలోని
వస్తువు పై ఆశ పెంచుతుంది
ముందుకే సాగడం మానవ జీవితం

ఆగడమంటూ లేదు ఎక్కువ కాలం
ఎక్కడ నయినా మానుష స్పృహతో లోకం
చీకటి ఒకటే ఆపుతుంది
నిద్ర ఒక్కటే నిలుపుతుంది

నేనొక్కడనే కాదు, నాతో పాటు ఎందరో
ఎవరి గమ్యం వారి దయినా
ఎవరి లక్ష్యం వారిదయినా
అందరూ నడచేది అంతవరకూ ఇంతదాక

స్నేహవల్లి పూవు కోసం చేయి చాచే మనిషిలో
సూర్య రశ్మి సోకాలనీ, మేఘ శకలం కదలాలనీ

తాను పోయాక విగ్రహం వెలయాలని కోరిక
తాను ఉన్నపుడు మానవ నిజ రూపం మరచేను

ఎవరికి వారు తమ రక్షణలో గోడలు
నిర్మించుకొనీ, కోటలలో సుభద్రంగా

కిరీటం తొలగిన ఆ బుద్ధి బలంతో రాజ్యమేలాలనీ
రహస్య విషయాలు తన వరకే పరిమితమై ముసుగులలో

పుట్టుకతో మొదలైన జీవన యానం ప్రవాహంలా
మునిగిపోయిన పడవలెన్నోచ కొట్టుక పోయినవెన్నో
పడవతో పయనించినంత వరకే! అస్తిత మహనీయం
ఆగని ప్రవాహంలో ఎక్కడనో భౌతిక సంబంధం చరిత్రలో

మనిషిని దేవతగానో తీర్చేను తన పనికై
ఏ రాక్షస రూపంగానో మార్చేను భయదంగా

# 4. దృక్ వలయంలో

ఉన్న మెట్ట స్థలం నుండి జలధిపై చూపు
ఆవల ఏముందో తెలిసీ తెలియని స్థితిలో
తాను కోరేదీ ఉన్నదనే సన్నని నమ్మకం
దాన్ని చేరే సాహసానికి దారి తీస్తుంది

అచంచల మయింది దాట చూస్తుంది
కానిది! భయం నీడలో కాలం గడప చూస్తుంది
అనంతంలో అనిశ్చయం వివిధ వర్ణ రేఖలతో
దృశ్యం! కళామయమై మనసును ఆకర్షిస్తుంది

శిల కెవరయినా స్వేచ్ఛను ప్రసాదిస్తే
లోనుండి మనసు నియంత్రిస్తుంది తక్షణం
అంతరాత్మ నాల్గు దిశల తలుపులు మూసేస్తుంది
లోనికి చొచ్చే సాహస చర్యలు నిలిచేను మానేను
దహ్యమాన దుస్థితిలో "అగ్ని" కయితేనో
శామన గుణ జలసేచనం సంసిద్ధంగా
నిర్మాణం విధ్వంసం ఇరువైపుల నుండీ
సృజన విలయ వేదిపైన నాటక దృశ్యం

ఇది దైవ ఘటన అని మౌనంగా ఉండే వారూ
విధి ప్రేరితమని సమస్య పట్టించుకోనివారూ
వ్యక్తి మేలులో క్లిష్టమైన స్థితులు కొన్ని
సమాజ చింతనలో శ్లిష్టమైన గతులు కొన్ని

ఎప్పుడేది జరిగేది ఎవరికినీ తెలియనప్పుడు
ఉన్న లిప్త నుండి మరో లిప్తలోకి క్రమించేను
వదలడమో పొందడమొ ప్రజలు చేయ కలిగినదీ
ఏ జీవన వాస్తవ మయినా జరిగేది మాత్రమిదే

అదే జరుగుతుంది ఎదురు పడే ముఖంలో
ఒక్కొక భాష వినబడేను ప్రబోధ మొకటే
సాహిత్యం సంగీతం నాట్యం చిత్రం దిశ దిశ నుండీ

కళల దర్శనంలో స్థల మేదయినా దృష్టి ఒకటే
కోణాలు వేరు కావచ్చు హృదయ స్పందనమొకటే
పర్యవసానంలో ప్రయోజనం వేరు వేరుగా

# 5. అపేక్ష

బ్రతుకులో శాంతం శాశ్వత స్థిర రూపం కాలేదు
మధ్య మధ్య అశాంతి రెక్కలపై వస్తుంది అలజడి చేస్తూ
స్పర్థలు బాధలు కష్టాలు నష్టాలు సంఘంలో అనల శిఖలు
ఇవి దాటేందుకు వేసే యత్నాలు మనుషులలో

పణం రుణం కలహం సమరం నాల్గు దిశల నుండీ
ఎపుడో ఒకపుడు తీరిక చేసుకనీ నియతంగా
చీకటి తోనే అశాంతి కాదు వెలుతురులోనూ దాగి
పూర్వం జాతులు దేశాలలో ఏ కారణాలతోనో అశాంతి

చుట్ట చుట్టుకున్న పాము సుస్థితి నుండి, హఠాత్తుగా
పడగ విప్పి సాగినట్లు, సమాజంలో విభేద రూపాలు
మనిషి లేకపోతే ఏముంది? అంతా శూన్యం
బ్రతికే వారు బ్రతుకుతారు లేనివారు వెళ్ళిపోతారు

బ్రతుకులు క్రీడాలోల పతంగాలు కావు
చీకట్లను నమ్ముకొని బ్రతికే వారూ ఉన్నారు

దొంగతనం నీలి చర్యలు నేరాలు దోషాలు
చేసే దుశ్చర్యల్ని బట్టి శిక్షలకు సిద్ధంగా

హఠాత్తుగా దారంతో సంబంధం తెగి
ఎక్కడో చిక్కుకొనీ ఆగే పతంగం కావచ్చు

కవుల నుండి కవిత వినాలనీ ఉత్సాహ సమాజం
జగన్మోహనంగా సిద్ధమవుతుంది వాతావరణం
చల్లదనంతో హ్లాదం కలిగించే స్నిగ్ధమైన రూపం
సృజన రహస్యానికి వ్యాఖ్యాన సుందరంగా

పొలంలో మనిషి వర్షా బిందు సేచనతో స్నపితులై
భూమిపై చినుకులకు లోనుండి ప్రాణులు నిర్భయులై

ప్రకృతి రమ్యతల ప్రతి ఫలనంతో చుట్టూ వాతావరణం
సంఘాలను పుష్ప మయంగా భాగ్యవంతం చేసేను

అణువుల వలె మనుషులు వికాస ప్రతిభలతో
సమాజ సంస్కృతి చిహ్నాలై శక్తిని రక్తిని ప్రదర్శించేరు

శక్తితో రక్తిలో అనుభవ ప్రతిమలు జీవం కయి
శబ్దాసార రసాకృతులనపేక్షించేను కవిత్వ శిల్పంలో

# 6. తీరం నుండి

కాలం అనంతం, గగనం అమేయం
జీవితం అపూర్వం, మారే రూపంతో
ఏ మనో లోక మయినా, అసమగ్రం అసంతుష్టం
అందుకే ఈ పాట్లు చివరి వరకు సాగేను

ఎవరూ ఆపలేనిది! ఆప చూచినా ఆగనిది
పైగా ఇంకా చేరుతూ పోయేను, ఎప్పటికపుడు
పరంపరలో కొత్తదనం మలుపులతో ప్రకృతి నేపథ్యంలో
చరిత్రలో ఆధార మొకటి పట్టుకొని సాగేను

అడుగులు ముందుకు పడడమే మనుషుల పని
మనిషి మాట దగ్గర నుండి దూరం నుండి వింటూ
ఎంత దూరమయిన కానీ అలసట అనిపించదు
పుస్తకం పుటలు తిరుగుతూ రోజులు గడచేను

తన పిడికిలి సైజు గుండె అవసరంలో
ఎంత బరువు మోసేనో; కర్తవ్యం నెరపేనో
బాధ్యత లెన్ని వహించేనో తప్పనిసరి అయినవీ
ఇప్పటికీ ఇవి ఎప్పటికీ మొదట మెట్టుపూనో ఎందరివో

ఆరోహణంలో ఆలోచన స్వప్న ఖండం కారాదు
ప్రతి మెట్టుపై అనుభవ సంపదలో భాగమయేను బ్రతుకులు
నది ఒడ్డున నిలిచిన కవి హృదయాలోలం
మార్పుల కెదురు చూచే సమాజ శక్తి లోనివి

ఆ వెనకే పచ్చదనంతో చెట్లు హొదంలో ఊగుతూ
దూరాన ఇసుక మేటలతో ఎడారులు తళతళలాడుతూ
నీటి అలల పయి ఊగుతూ తేలుతూ పడవలు
మానవ నిపుణతను తలపింప జేసేను ఉపాయాలు

అంతలో పైన విమానం నిపుణంగా దూసుక పోయేను
మానవ ప్రజ్ఞకు ఆశ్చర్యంతో ప్రకృతి ప్రభావ స్థితిలో

జీవితమూ ఇంతే! ప్రకృతి నుండి ప్రతీక దృశ్యాలతో
కోర్కెల సమూహాలొకటయి, మార్పుకు మెట్లనుండి ఆరోహణలో

ఉల్లాసం ఉత్సాహం ఉద్వేగం ఉత్తేజం కలిసిన
మానవ రూపానికి ఆరోహణం! తీరం నుండి సమాజానికి

# 7. రమణీయం

స్వప్నాల కెవరి అనుమతి అక్కరలేదు
ఎవరి శాసన భాషకూ లోబడేది కాదు
తన ఇచ్ఛా గతిలో మలుపులు తిరిగేను
తన మానవ చేతనలో ఏ మార్పయినా

అందరికి ఎల్లపుడు స్వర్గ సీమకు దూరం
అంగుళమొ బెత్తెడొ జానెడొ మూరెడొ
ఉన్నది, ఇది భౌతిక వ్యవహార జగం
లౌకిక మైనది! నవ జీవన హేతువు

కవితకు సాదర నిలయం! సహృదయ లోకం
సమస్య లేని క్షణం ఊపిరి ఆడదు ఉంటేనే హాయి
పరిష్కార యోజనలో జీవితాలు గడచేను
ఆయువు సమాప్తి వరకు ఈ లోకంతో కథగా

ఏ కథ కది వేరు వేరు అనుభవ జగాలతో
ఏ హృది కది భిన్న భిన్న సంస్పందనలతో
అనల రాగమో! సూర్య బింబమో! తేజో మయమొ
బండి నుండి విమానం దాక బ్రతుకును నడిపించేను

ప్రతి వస్తువు తనదిగా చివరిదాక! భావించేరు
ఆపై ఎవరిదయినా కానీ! ప్రజలలో విలువలతో
ఒకరి అనుభవ చరిత్ర! మరొకరితో తూగేనా?
ఈ అస్తిత ప్రత్యేకతల తోనే! మానవ మనోజ్ఞం

కను రెప్పలు తలుపుల వలె మూతబడినపుడే
స్వప్నాలకు నిలయాలయ్యను కళ్ళు నిశ్శబ్దంగా
గిరి శిఖరం నుండి క్రిందికి దూకే జలపాతానికి
తన గమ్యం ప్రయోజనం తెలిసేనా? తెలియదు

ప్రేమలో కరుణ హృదయ సుందరత దాగి
కనబడేది శూన్యంలో రంగుల రూపం తోనే
ఇది లేంది మానవ జీవన విభవం లేదు
బయట పడే కొద్దీ వీటి విలువలు పెరిగేను

పలు రంగుల దారాల అల్లికతో ఏర్పడిన వలలో
చిక్కిన ఆలోచనలు చర్యలు ఒక వాస్తవ రమణీయం

# 8. నిప్పు - నీరుతో

సమరంలో విజయ శంఖ మెవరిదో ధ్వని చలనం
ఇది తెలియని వారెందరో అశ్వం రథం సారథి వీరులతో
విశాల మయిన ధరణిపై పెరిగిన మనుషుల ఎత్తుల నుండి
కుసుమ హృదయం తల మేధ ఉన్నవారు తక్కువ సంఖ్యలో

కలహం నుండి యుద్ధానికి మార్గం బహు సులభం
విజయ తలం నుండి నిరంకుశ శిఖరానికి తేలికగా
ఆటోమేటిక్‌గానే, ఉన్నత పదవిలో చేరిక
దీనికై ఎవరినీ కోరవలసింది లేదు, అంతా విభవమేనా?

ఇది అందరికీ వర్తించేది కాదు
కొందరికే రాజ్య తంత్రంలో సాధ్యం
చుట్టూ చిన్న చిన్న సమస్యలెన్నో! మూగేను
కాలం గడచే కొద్దీ పరిష్కార దిశగా నేతలు

ఆలోచనా జగంలో అహంకార శిఖరంపై
జ్వలించే అగ్ని! దీనికి జజల సేచన మవసరం
ఇంతలో గాలి వీచి భగభగ మండ చేసేను
జలసేచన పరికరాలతో కర్తవ్యానికి సిద్ధం కావలసిందే

ఇది సత్వరం ప్రమోషన్! కొందరికే అందుతుంది
అందరికీ వర్తించే సూత్రం కాదు, కానేరదు
చిన్న చిన్న కోణాలలో నిర్ణయ రూపాలు
ఏది సరి అయింది! చెప్పగలిగింది ఎవరు?

దహన కాండకు దీటుగా ఆయత్తం కావలసిందే
విజయ భావనతో కవిత చిరంగా మన వలసిందే
ఎప్పటినుండో బయట పడాలని చూచేను
అగ్ని లేంది శరీరంలో ఆయువుకు తావులేదు

నీరులేని హృదయంలో మానవతకు కరువు
భూమిపైన మనిషి బ్రతుకు పలురంగుల మేళనం

ఆకాశం వైపు చూస్తే కవిలో రవి కిరణం
ఎప్పటికపుడు అమేయమైన మానవ శక్తికి ప్రతీకగా

పయనించే లహరులపై దాహానికి గురి అయితే
మంచినీరు బాటిల్ కెదురుగా జలధి గభీరత

# 9. అగ్ని భయం లేదు

చీకటికి మండే అగ్ని భయం లేదు
తనకు తోడుగ ఉన్నందుకు సంతోషంలో
వస్తువుల్ని కనబడకుండా చేసేను చీకటి
అనలం దగ్ధం చేసేను బూడిద మిగిలేను

ఇది చీకటిలో కలిసే ఉద్దేశంలో
మనిషి కళ్ళు మూసినట్లు అంతటా
ఎవరేమనుకున్నా ఎవరి గుణం వారిది
మనిషిలో అన్నిటికి చోటు భేదం లేదు

ఎండిన ఆకులు రాలి పడే ధ్వని
వీధిలో ఉదయం పొలం వెళ్ళే
ఎద్దుల మెడలో గంటల మ్రోతలు
అక్కర లేకపోయినా అందరూ వినేరు

కవిత్వ విషయంలో జరిగేది ఇదే
వినబడినది వింటూ, కాలక్షేపం చేసేరు
అక్కర లేకపోయినా ఉత్సుకత చూపేరు
అందరూ వినేరు! ఏదో జయించినట్లుగా

కాలం మాత్రం నిశ్శబ్దంగా జరుగుతూ
ఎన్ని రోజులయినా మనషులు వెంట రాగా
రైలు పట్టాల కట్ట పక్కనే కాలి బాట
వాహన గమనంలో బండికి దారి! పైనుండి విమానం

కష్టంలో నష్టంలో ఇష్టానికి మోదానికి దారులు వెదకుతూ
మనో రూపం నిర్భయంగా వాస్తవ జీవన తలంపై

గాలికి కదలడం చెట్ల కొమ్మలు, ఆకులతో శూన్యమై
వెచ్చదనంలో శరీరం చల్లదనం కోరేను

తాపంలో ఉపశమనానికి పలు విధాల యత్నాలు
వాటిలో కవిత ఒకటి మానస శ్రేణిలో
మనస్తత్వ భావ జగంలో మానవం మానవత మెరపులా
ఇపుడు ప్రధాన పాత్ర వహించేను కవితలో

వెలుగు లేని నిశా ఖండం ప్రతి మనిషిలో
చిన్నదో పెద్దదో తలుపులు కిటికీలు మూసిన స్థితిలో

# 10. మారే బాటలలో ప్లేనై

కాల విభజనలో సమయ సమయం బంధువులు
ఉదయ సాయం సంధ్యలు దివానిశలు ఒకే విధం
ఎవరి పనిలో వారు ఉన్నతమైన విభవం కోరుతూ
ఏ రోజూ మరో రోజుకు డిటో కాదు అనుభవంలో

వెలుగు లేని నిశా రూపం మనిషిలోను
తలుపులు కిటికీలు మూసిన గదిలాగ
శబ్దానికి ఏ అడ్డూ లేదు ఏ స్థితిలోను
చేరుతుంది వినిపిస్తుంది మందంగా తీవ్రంగా

మనిషి బ్రతుక్కి ఆదర్శంగా నిలచినా
ఎవరి జీవితం వారికి ఉన్నతంలో కథలా నడిచేను
జీవితంలో 'నిజం' దూర దూరంగా వర్తిస్తుంది
కవితలో దగ్గరగా వస్తుంది హృదికి హత్తుకుంటుంది

చీకటి తప్పులు చేరిన వెన్నెలతో పోయేనా?
శాంతిని వరించే మనిషికి బ్రతుకు సులభమా?
ఎందరో పెద్దలు! అపుడపుడూ తగిలిన గాయాలలో
గుండెల లోని జ్వాలా తోరణం వ్రేలాడే స్థితిలో

బయటికి కనిపించని పూల దండ మెడలో
రక్త సిక్త యశో బింబంలా సాయం సంధ్య
చీకటిలోకి వెళుతుంది విషాద ఛాయలతో
వెన్నెల చూపలేనివి? ఉదయ బింబం బయట పెడుతుంది

ఎందరివో కవితలు శిశిరాకృతిని పొందుతూ
వసంతం ఆగమనంకై ఎదురు చూస్తూ చూస్తూ
ఆయువును బిగబట్టి నీరులేని చెరవులో దిగి
ఈతకు సిద్ధంగా నీరు ఉంటే శక్తిని చూపే మనిషిగా

ఉదయ రాగం వెన్నెల తళతళ జల వేగంలో
చీకటిని పక్కకు నెట్టే సాహస చర్యలతో
రణ మారణ గీతం అడుగున బడి అమర గతిలో
నవ జీవన చలనంతో పైకి లేచి ఎగసి నిజమై ఎయిరో ప్లేనై

తిరిగి కాలి నడకలో భూమినై బ్రతుకులు
తరలి ఆలోచనలో నవనవంగా సంఘంలో

# 11. కష్టంలో బాధలలో

వర్తమాన సంకేతం ఈ జీవన రూపం
భవిత నందుకునే కోర్కెలతో ఎప్పటికీ
రెండిటి లక్ష్యం ఒకటే పోటీ లేనేలేదు
వర్తమాన చివరి క్షణం భవితకు మొదటి క్షణం

వీరుని చేతిలో ఆయుధ ముంటేనే సొగసు
తానే ఏదో ఒక ఆయుధ మయి పోవడం విపరీతం
కవితలో కాలానికి సంబంధించిన రుచిని స్పృశిస్తూ
భేదాల్ని పరీక్షలో వివక్షను చెరపేస్తూ స్వచ్ఛంగా

కాలాన్ని మీరి కవిత నిలుస్తుంది, సదభిముఖంగా
సత్పాత్రలో ప్రతి ముఖంలో పతాక కదలుతూ
గాలిలో ఈదుతూ గగనాన్ని అందుకోవాలనీ
ఇది మనిషి స్వశక్తి చేత ప్రజ్ఞ చేత సాధ్యం

కష్టంలో బాధలలో గళం నుండి స్వర రాగం
జలధిలో కెరటాల వలె శబ్దం గుణంతో కావ్యం
కార్య సాధన పర్వంలో ఉత్తేజానికీ ఉద్వేగానికీ
నినాదంలో అర్థం వినోదం కోసం కాదు

దీనికి తగిన చర్యలొకటొకటీ చేరుతూ
మనసును గాజు కేసులో భద్రంగా చేర్చేను

అరుణోదయంతో కాలం రోజు రావలసిందే
లోకంపై ఆశీస్సులతో శాంతి చక్రం తిరుగవలసిందే
నిన్నటి అనుభవ దృశ్యం ఈ రోజుకు మారేను
భూమి తలంపై మహానదిలా కవిత సాగవలసిందే

ఆకురాలిన శిశిరాన్ని చూస్తూ ఉండవలసిందే
మంటల చలనంతో గ్రీష్మం అందం కనబడవలసిందే

ఎప్పటి కప్పుడు తమ తమ పరిమితులతో
ఏరోజు కారోజు దృశ్యపరివర్తనలో
రుతువు రుతువు చేతన మనిషిలో
జీవ శక్తిని పరీక్షకు గురిచేసేను

తమలో ఆర్ద్రతతో ఎండిన చెట్లపై పూలు
దీనంగా చూస్తూ సమాజ దృశ్యమొకటొకటీ

## 12. మానవ విజయ పథం

ఆలోల లహరులపై తేలుతూ రవి ప్రకాశం
ఉదార చరితకు కారణమై మహనీయం
శబ్దిస్తూ సాగే కెరటాలొకటి ఒడ్డు దాకే
ఒడ్డుపై మనిషి ప్రస్తుత కథను నిర్మిస్తూ

వస్తువుపై అభిలాష అభిరుచి ఇష్టంగా
ఎవరికెవరు యథా తథం నుండి వేరుగా

ఎంత గొప్పదయినా ప్రవాహం
ప్రజలందరికీ సర్దుబాటుతో నడచేను
మనిషి మనిషికీ మధ్య ఎడంలో
పూల మొక్కలతో వనీ శోభను కూర్చేను

ప్రతి పనికీ ఆరంభ క్షణాల నుండి కోరిక
ముగింపు వరకు నిబద్ధత అంకిత భావంతో
గతం నీడలా వెన్నంటి ఉంటుంది
వర్తమాన క్షణం ఎదురయిన బంధువులా

కాలాన్ని వదలి వర్తమానం ఎక్కడిది?
స్మృతిలో తిరుగుతూ గతం ఎప్పటికీ
సృజలో మానస బలంతో ప్రతిభ
మానవం ప్రేయం శ్రేయం రెండిటినీ వహించేను

మనిషిలో ఆశా బంధువు మరో మనిషి
మానుష ధర్మానికి కట్టుబడీ ఉండవలసిందే
గుప్తంగా సుప్తంగా కవితలో ఉదారత
అగ్ని పథం నుండి అమర గుణానికి దారి తీసేను

ముందు వెనకల క్షణాలొకటొకటీ
నిలయ నిర్మాణానికో విలయ విషాదాలకో
ఆరు రుతువుల మేళనంతో మనిషిలో
మరో జగత్తు సమాజ చేతనతో తీర్చబడీ

అల్పమైన ఊహలతో శక్తిలేని మనిషి
సర్వ మైన సంతోషంతో గడపేను కాలం
వెల కట్టలేని ప్రేమ కరుణ శాంత సూచనలతో
అన్నీ సక్రమంగా సాగితే విజయ పథంలోనే మానవం

# 13. ఎవరికి తగినవి వారికి

ఏరోజు కారోజు ఉదయాస్తమయాలు రాత్రులు
అదే చివరి రోజు అనిపించే విధంగా ముగింపుగా
అంతలో మారుతుంది కొత్త రోజు వస్తుంది
కాలంతో జీవితం మెలకువలో జన సమూహ కోలాహలం

సుఖమయిన కష్టమయిన లాభం నష్టం అంచనాలతో
ఎంత వారికయిన ఇంత వారికయిన భరించక తప్పనివి
మారే డ్రెస్‌లు వలె హేంగర్‌లకు వ్రేలాడుతూ సమయాలు
కావలసిన వస్తు చయంతో పాటు అలంకార విభావాలెన్నో

అల్పమయిన ఊహలతో శక్తికి మించిన అంచనాలతో
సంపాదన వినియోగం సరిచూసుకొననే ఆలోచనలో తరాలు
ఎవరి లెక్కలు వారివి జీవిత మొక వ్యాపార జగమయి
జీవితాలు హిమ శిఖల నుండి అనల కణాల దాకా వివిధలతో

ఇక కొన్ని అవసరమయినపుడు చూద్దాంలే ధోరణిలో
కాలం గడుస్తుంది, జీవితాలు నడుస్తాయి పలు విధాలుగా
"గుడ్ మార్నింగ్" అంటూ తొలి రవి కిరణం కరచాలనం
వెలుతురు ఆకర్షిస్తుంది, పట్ట పగలు నిజ కీర్తికి పీఠం

గోడ బయట లోన "బొన్ సయి"లు ఆలోచన ముద్రలలో
హ్లాద రేఖలు విసరుతూ పోయే మనుషులు కొందరు
ప్రసన్నమయిన మొక్కలతో ఈ దారిన విచిత్రాను భవం
చూచే మనిషిలో రాగ రంజితమైన ఆశా మయ దృశ్యం

డుబ్కిలే ప్రాప్తమో ఎగుడు దిగుడు విషమత తొలగిన
దారియో సత్క్రమ మార్గంలో మనిషిని నడిపించే సూచన
చుట్టూ వలయాకృతిలో బయటికి వస్తే దిశలలో
కావలసిన పోవలసిన దారికై అన్వేషణ ప్రతి ఒకరిలో

దారి దొరికినా గమ్యం చేరలేని స్థితులు
మానవ శక్తిని పరీక్షకు గురిచేసేను కొంతసేపు

రాసులుగా అనుభవాలు చేరిన వని మురవడం తప్ప
పయనం ఏ గమ్యం చేరేదీ తెలియని స్థితులెన్నో
వలయంలో బోన్సయి ప్రదక్షిణం చేస్తే సరిపోయేనా?
చిక్కుముడులతో సమస్యలు ఎవరికి తగినవి వారిలో

# 14. సృజన కవచం

భూమిపై మట్టిని వదలి మొక్క గగనంలో వెలసేనా?
నింగిలో మేఘం ఈ నేలపైన విహరించేనా?
మనిషిలో మనో రూపం ఎక్కడ ప్రతి ఫలిస్తుంది
సత్క్రియా చరణమొక వరమై నిలబడితేనే

ఇంద్ర ధనుసు ఎంత సుందరమైన వర్ణ సామరస్యమయినా
ఎంత సేపు కళ్ళముందు? ఉంటుంది? క్షణాలలో తొలగేను
అదే బోన్ సయి కుండిలో మొక్కల సంచయం ఒకచోటు
ఒక సమయంలో ఒక సుందర రూపం ప్రకృతిలో కనదేను

ఒక సుస్థితిలో ఒక ఆనంద లహరి అనుకోనిది గతిలో
మార్పులతో చిత్ర విచిత్ర దృశ్యాలు వాస్తవ కళాభిజ్ఞంగా
ఉదయం మొదలు రాత్రి గడప వరకు ప్రకాశ రూపం
మనిషి నుండి ఒక మాట పాట ఊహతో కవితయై పలికేను

మనిషి జీవికతో పాటు సమాజం గురించి ఆలోచనతో
ఆయువులో చివరి క్షణం పూచిన పుష్పమో జారిన వజ్రమో
ఎవరేమి చెప్పినా శాశ్వతమేదీ కాదనుకున్నా కావాలన్నా
చాచిన అరచేతుల్లో పడేది పైనుండి మనోవాంఛయే

మనసులో ఉన్నదే ముఖంలో మాటలో
కవితలో బింబాలవలె అన్వర్థంగా
సమస్య జీవన నిజరూపంలో ఉన్నదీ
నిష్క్రియా చరణంలో శిలలవలె నైనదీ

కుండిలో వ్యర్థమైన లేదు! ఏదీ అన్ని సార్థకాలే
తనకు నచ్చినవ నచ్చనివీ కలసిన రూపం
ఉపయోగంలో వహించే పాత్ర ఒకటే! పొందే ఫలం
తిరస్కరణం లేదు, కవితలో, మూలం గగనం కాదు భూమియే

జీవన గ్రంథంలో తెరవబడీ రోజుక పుటలో
తానెచటికో? సమాజ గతిలో తెలిస్తే మంచిది
ఉండి ఉండి మనిషిలో ఊపులో విసరులో కనబడేను
లౌకికేతర స్పృహ అతీతమైన విషయం మానుష తేజంతో

తనదైనది వదలి కానిది గ్రహించి మహనీయంగా
స్వేచ్ఛను సూచనయో బ్రతుక్కి బంగరు బాటో సృజన కవచమో

# 15. చరిత్ర పుటలో

ఒంటరిగా యానంలో దారిన దృశ్య పరంపర
మనసులో నిజ రూపం ఛాయలు ఒకటొకటీ
చుట్టూ పలు దిశలలో సమయ సమయం వెలుతురులో
మనిషి కెన్నో జ్ఞాపకాలను మదిలో కదలించేను

చలన చిత్రం రీలులా తిరుగుతూ సమయ సమయం
గళం నుండి పాట అనుసంధానంగా నయి
పల్లకి యై వహించేను, మనిషి మనో లోకంలో
ఆలోచన ! మేఘంతో కలసి తేలి పోవాలనీ మనిషిలో

తోడును కోరుతుంది మనసు, నాల్గు దిశ చూడాలనీ
కనుమరుగయిన వసంత స్పృహలో పయనంలో మనిషికి
తీరం తలంపై పడవలో పయనంలో మనిషికి
తీరం చేరాలనే, నీటి లోతులతో పనిలేదు

మనిషి మనిషికీ మధ్య స్నేహం వంతెన వలె
దాట రానివి దాటిస్తూ సాహసాలకు ఆకరమై
పడవలో మిత్రత ఆ దరి గట్టుకు చేరేంత వరకే
గట్టును హత్తుకొనీ చెట్లు ఆప్త వాక్యాలవలె

ఆకు పూవు కొమ్మలతో ఊగేను చెట్లు
భూమి లోన వేరులతో నడవలేనివి, ప్రేమగా
మనుషుల పరిచయాలతో ఒకటయి మురిసేను
బ్రతుకులలో ఆదర్శమై నిలిచే నెప్పటికినీ

నేలపై నడచే పాత్రలతో మనుషులు! చెట్ల మధ్య
జీవితం! గిరి నది పైరు పంటలతో విశ్వ రూపం

చిర బంధువుగా తోడుగా నీడలతో
ప్రయోజన వరమై ఆయువు కాలం

సమాజానికి విశ్వ బంధువయి సర్వం
సుగమత తో నిజ రూపంకై ఆరాటం
పరిశీలన హేతువుతో వాస్తవ బింబం
మనిషి మనిషిలో తన దయిన వేరు ప్రపంచం

ఒంటరి తనం నుండి జన సమూహ బింబంతో
ప్రకాశించేను అక్షర పంక్తులు! చరిత్ర పుటలలో

## 16. విడి విడిగా క్షణంలో

వెన్నెల ఎవరి సొత్తు కాదు
రవి రశ్మి ఎవరి స్వర్ణ ప్రతిమ కాదు
మనోమయం, సంపద నిలయం కాదు
కిరణ పంక్తి ముక్తమయిన బాణ క్రమం కాదు

వీరుని తేజో నిలయం కావచ్చు
ఆదర్శం ఎవరికి మితం కాదు; ఎప్పటికీ నవం
ఎవరి అస్తిత వ్యక్తి మహనీయం వారి ఆశయం
చివరకు అగ్ని పథంలో చీకట్లను బంధించి వెలుతురులో

ఈ వెలుతురు ప్రజాస్వామ్య సామ్యవాద దార్శనికం
స్వచ్ఛమయిన శుభ్రమయిన ప్రేమ కరుణ వీర శాంతం
అంతో ఇంతో ఏ స్థాయిలోనో తప్పనివీ
మాటలో ముఖంలో "నిజం" బయట పడేది కాదు

లోని భావ బలంతో వర్షంలా పుష్పంలా ప్రేమలా వచ్చేను
కవులతో మాట్లాడతాయి పగలు రాత్రి భేదం లేదు
చీకటిలో అగ్ని మండుతుంఇ కవి హృదయంతో
గుండ్రాయిలా మనుషులు నిదురలో నిశ్శబ్దంగా ముడుచుకొనీ

జంట కవుల వలె పనిముట్లు కొడవలి గొడ్డలి
వీటి తరువాతనే అన్నీ మిగతావి ఏవయినా
సమాజానికి వీటి ఉపయోగమంతా ఇంతా కాదు
యంత్ర పరికరాలెన్ని వచ్చినా! కావలసినవి అంతా ఇంతాకాదు

కవి మదిలో నది ప్రవహిస్తుంది అక్షర రూపంలో
విశాలమయిన అడవి విడిది చేసినట్లు ఉంటుంది
నిలువెత్తు అలంకారాలతో నగరం ఆధునికంగా
కొలువు తీర్చిన వికాస హృదయ స్పందనలతో

వైతరణిని దాటించే ఏక వీరుడెవ్వరు?
వచ్చిన వారందరికీ ఒడ్డున నిలబడడమే
ముక్కులు మూసుకొనీ, కన్నులు తెరచీ గొణుక్కుంటూ
ప్రాణానికి ప్రాణం వ్యక్తి రూపానికి ఎవరూ బదులు కానే కాదు

స్నేహంలో వంపులలో పారే నీరు గుణ మవసరం
లేకపోతే నెరియలు పడి శుష్కత పొందేను
చీకటిలో వస్తువులన్నీ తమ ఆకృతి కోల్పోయినట్లు
ఏకాకృతిలో భేద భావం లేని సమతను పాటించేను

ఒక్క మెరపు బాకుతో చీల్చబడి రహస్యం బయటపడేను
చీలికలతో దేనికది ఏ వస్తువునకది విడివిడిగా క్షణంలో

# 17. ఆమోదం

ఇది జన మనోజ్ఞ విషయాశయ భూమిక
మానుష తేజో వికాస రూపంతో వెలిగేను
సమాజ ప్రగతికి నిజ చింతనతో రాణించేను
వ్యక్తుల స్థాయిని పెంచే దార్శనికం, ఇది మేలైనది

శాఖోప శాఖలతో ఆహ్వానం పలుకుతుంది
బడుగులు బలహీనులు శాంతి పథం సమభావం
సమన్యాయం తో మానుషాన్ని జ్ఞప్తికి తెచ్చేను
ప్రతి పౌరుని పై శ్రద్ధ పాలనలో విధిగా మదిలో నిలిచేను

సృజన ముఖాలతో పూల మొక్కలు, పూలతో
ఇవి కుండీలలో అమర్చిన మొక్కలతో
పలు రంగులలో బహు జాతుల సంకలనం
ఇంటి నుండి విశ్వం వరకు ఒకే బ్రతుకు తీరులో

నిప్పంటిన ఇల్లు మనో ముకురంలో కాంతి మయంగా
మంచు క్రమ్మిన కప్పు, ముసుగులో తెరలు తెరలుగా
ప్రకృతితో సహజ సుందర రంగ స్థలంగా
సృజన పరిణామంలో ఆనందం నిర్మాణంలో విభవం

ఇరువైపుల నుండీ ప్రశ్నావళి, ఎదురుగ సందేహాలు
ఇది వ్యూహమా? తంత్రమా? జల పాతంలా భావధార కవితలో
స్వేచ్ఛలో భూమిపై శిలలపై చిందులు తొక్కుతూ పోయేను
చుట్టు ముట్టి పరవశింప జేసే, ప్రకృతి దృశ్య పరంపరలు కవిత

జలపాతం ధ్వని సహజం! ఎదలో గీసిన నిశ్శబ్ద చిత్రమై
అన్నీ కలిసిన రూపం! ఎక్కడ బడితే అక్కడ దొరికేది కాదు
సమరస భావంతో స్వేచ్ఛలో రుతువులన్ని ఒకటే
జలధి హృదయ తలం నుండి శబ్దం గుండెలయతో

తనకు తానేర్పరచుకున్న పరిమితుల నియతిలో
జలధిలో ఉప్పు నీరుతో అవనికి పచ్చదనం రావాలనీ

ప్రకృతి సమాజం రెండిటితో అనుబంధం కాల వశమై
"తులసి" మొక్క అన్నిటిలో పూజనీయం భాగ్యం బంధువు
గులాబి కమనీయం మల్లియ రమణీయం పారిజాతం పరిమళం
ప్రమోదంగా మందారం అన్నీ ఆ సమయం స్తిమితమైన లహరులుగా

# 18. ఏదీ ఆగదు

అగ్గి పెట్టెలో నేత చీరలా ఒదుగుతుంది కవిత
అక్షర పంక్తిలో జలద బంధంతో గగన మావహిస్తుంది
చేతనతో కదలుతుంది తేలుతుంది జలధి అలలపై
మనసుకు పుట్టినంత బుద్ధికి ఇమిడినంత అక్షరంలో

ఏది నిజం? పాత్రలలో యధార్థ భూమికలు వహించి
వ్యధనా వృథానా సృజనయా సమాజమా! కల్పితమా!
వర్తమాన కవితలో ఇది! ప్రకాశ మాన తేజం నవం
అనుభవ సుందరమై కవి మాటలో తీరు తీరుగా వెడలీ

ప్రసన్నమయిన భావ గుణంతో పరితృప్తిగా
అక్షర యోగంలో పొందే తన ఆయువు పెంచేననీ
ఇది పూల మాలయై ఎద నలంకరించ వచ్చు
ఆయుధ రూపమై భద్రతకందవచ్చు, సంరక్షణలో

జీవితంలో ప్రభాత సంకేతం! మెలకువ కమరిన రూపం
దేశం బుజాలపై నుండి దిశలు చుట్ట వచ్చు నిర్మాణంలో
తెలుపు నుండి వివిధ వర్ణ శోభిత మయి కలసిపోయి ఒకటై
బొన్సయి లో పలురకాల మొక్కలకు జీవ భూతమయ్యేను

స్వేచ్ఛలో లభించే స్వతంత్రంతో ఆధిపత్యం నిరంకుశం
ఒక చోటు నుండి మరో చోటికి! నగరీకరణంలో
ఆకాశ మంత ఎత్తుకు ఎదగాలని ఆత్మ గౌరవం, నిటారుగా
జల పాతం పాయలుగా చీలి భూమి నార్ద్ర పరచేను

సస్య శ్యామలమైన అవని ఆకలి బాధను తప్పించేను
సంస్పందనతో మనిషిని సంతృప్తి పరచేను
గ్రీష్మ ప్రభావంతో మానవ హృదిలో ఆర్ద్రత
చండమయిన వేడితో ఏమయ్యేనో తెలియదు

తెలియని విషయంలో అలజడితో సంతాపం
మరో ప్రపంచానికి "గుడ్‌బై" చెప్పేవారూ ఉన్నారు
నెరియలు పడిన సందులలో పాములు దూరి విశ్రమించేను
కాస్త చల్లబడితే హ్లాదంగా బయటికి వస్తాయి మెరుపు తీగెల్లా

పరితాపం ఆహ్లాదం మనిషిలో "నిజ"మేదో కనబడకపోయినా
అధికతలో శిఖరారోహణం మాత్రం ఆగేది కాదు

# 19. పనిలో న్యాయం

శాంతి నిలవలేదు స్థిరంగా ఒకచోట
ఏ వైపు నుండో లేక ఏ విధియో
మనిషి పనియై స్వతంత్రమో తన పాత్రను నింపేను
ఏదయినా ఏమయినా అనుభవించవలసిందే

జీవన గతిలో భాగమై వర్తించేను
మంచికో వ్యక్తితకు వృత్తిగా స్థాయినుండి
మరో స్థాయికి చేరడం సామాన్యం కాదు
వివిధ సాహిత్యాలలో పైపై శ్రేణిదాకా

నిప్పులేని ఇల్లు ఉండేనా?
ఒప్పును కోరని మనసు తనకు దివ్యంగా
అయినా దౌర్భాగ్యం ఆకాశంలా పరచుకొనీ
తిరిగే ఆశా చక్రంపై పయనం సాగేను

పచనానికి కావచ్చు దహనానికి కావచ్చు
యజనానికి నిజరూపం పై వివేచనలో
అక్షర పథ భావ కలనం విరాట్ మయం
భూమిలోని సృజన శక్తి అణువణువులో

మనిషిలోని ఆత్మ శక్తి అంతర్జగంలో
కలసిన కళాత్మకం స్వేచ్ఛా కవిత్వం
ఏ పార్టీ అయినా వేదికపైన హంస "బొలిసయి"

అక్షర పద భావ కలనం విరాణ్మయం
భూమిలోని సృజన శక్తి అణువణువున
మనిషిలోని "ఆత్మశక్తి" అంతర్జగం
పరస్పరాదాన ప్రదానంలో స్వేచ్ఛా కవిత్వం

ఏ పార్టీ అయినా వేదికపైకి "హార్టీ వెల్‌కమ్"
ఏ పతాక అయినా యానలోన సంరంభం
వైరంలో దహనానికి కారణమయ్యేను అగ్ని
తిరస్కరణీయం అవును, పురస్కరణీయం కాదు

వ్యాఖ్యానం జరుగుతుంది కొత్త శీర్షికలతో పుటలలో
ఎవరి దారి వారిది చేసే పనిలో భేదంతో న్యాయం

సమాజ పరివర్తనలో ఉద్యమ రూపాల పాత్రలకు
స్వేచ్ఛలో ఇచ్ఛాధీనమయి ఏమైనా మారవచ్చు

# 20. హంస అడుగులు

ఒకటి రెండు గుడిసెలకు నిప్పంటించిన చేతులకు
తదుపరి ఉన్న వాటిని బూది చేయడం విశేసం కాదు
పోను పోను ఇదొక వృత్తిగా అందులో భాగం కావచ్చు
ఆ స్థితి రాకుండా చూడడమే ఉన్న పాలకుల కర్తవ్యం

మట్టికి తగిన విధంగా ఆదరించే వారూ కావాలి
దీనితో అనుబంధం తెగేది కాదు
పూలు పండ్లతో సంబంధం చిరమైంది
పాట ఇష్టపడని వారెవరు? ఆట ఎరగని వారెవరు?

తరం నుండి తరం పయనంలో వేగంలో తీవ్రంతో
మార్పులకు రంగం సిద్ధంగా ఉంటుంది ఎప్పటికీ
పరీక్షలో సరికొత్త నడతలలో నిశితం చతురంగా
శాంతికి చిహ్నంగా బోన్సయ్ ఆప్యాయంగా

బాల్కనిలో చేతిలో కాఫీ కప్పుతో కూర్చున్న వ్యక్తి
ఎగిరి వచ్చి పావురం తలను స్పృశిస్తూ
బుజంపైకి దిగి, చుట్టూ తిరిగి ఒకటి రెండు సార్లు
ఆపైన ఎదపై వాలేను నేనెవరో తెలిసేనా?

నేనెవరో తెలిసీ తెలియని మనిషి ఆశ్చర్యంగా
ఊయల వలె మనసు నూపి నిష్క్రమిస్తుంది

నైతికంతో నిపుణతతో నిర్వహణంలో సమగ్రతకు
ప్రజా స్వామ్యానికి సామ్యవాదం చేర్చబడేను

ఈ ప్రపంచానికి సంగ్రహ రూపంగా బొన్సయి
ప్రకృతి భూమికలో శోభాకృతితో మానవ వర్తనం

మానవీయ పతాక ఛాయలలో
మునుముందు భవిత, కొత్త రూపంలో

ఈ కుండి ప్రపంచానికి సంగ్రహ రూపమై
కుండీలో మొక్కలతో పూల రంగులెన్నో
అన్ని రేఖలతో దృశ్యం అవతరణం జరిగేది
ప్రేమకు  తృప్తి పడీ పావుర మెగిరేను

ఈ బ్రతుకులో సగం హింసకు తావులేని ప్రేమ మయం
పార్క్ సరసిలో హంస అడుగులు వేసేను దార్శనిక ప్రతీకయై

# 21. ఆధార నిలయం

స్వర్ణ  రశ్మి కార్పెట్ రవి ఆగమనానికి
రజత కాంతి కార్పెట్ నిశి వెన్నెల కార్పెట్
భూమి తలంపై విరిసిన వెలుతురు గీతం
చీకటి ఉండనే ఉంది వెనకనే ఉండి కానరానిదై

వాద వివాదాలకు చర్చల కవకాశం పుష్కలంగా
ప్రజాస్వామ్య సామ్యవాదం లోపాలు నధిగమించింది
చేసే వారికి చేతినిండా పనులతో నిర్విరామంగా
తేజంతో హర్షం అందరికీ కావలసిన అనుభవం

ఇది ఎన్నిటి పరీక్షలకో నిలబడి సమంజసంగా
సర్వజన హిత భావనతో లక్ష్యం చెదరకుండా
స్వేచ్ఛా కవిత్వ సృజనకు తగినదయి నప్పుతూ
దార్శనిక పాలనలో అన్ని విభాగాలకూ సమతూకంగా

జన సమూహాల ప్రాధాన్యం గుర్తించడం జరిగేను
నిరాకృతులు దరిద్రులు దీనులు హీనులు కనిపించేరా
ఆశయాల సాధనలో త్యాగాన్నీ ఉదారతనూ
క్రియాశక్తి నిబద్ధతలను బాధ్యతల్ని విస్మరించదు

మనో జగంతో కవిత భావమయం
దార్శనికంతో భవిత శాంతి మయం
కళా కృతిలో సృజన యశోభరం
స్వేచ్ఛలో ఎదిగే కవిత! కవి ప్రతిభ ఫలం

అక్షర యోజనలో సూక్ష్మ విపుల నిర్మాణం
వాస్తవ చక్రంపై తిరుగుతుంది మానవం
ఇది యంత్ర మయం కాదు, కలేదు
జీవన వికాస గుణానికి అనువు సమయం

వసంత శోభను పొందే ఆలోచన
మనిషి మనిషిలో చిత్ర విచిత్రాకృతులలో
చూపు లోన నిటారుగా నిలిచిన అకు పచ్చని
చెట్టు ఎప్పటికీ ఎవరూ అనుకొనేది చేసేనా?

## 22. జీవన నిలయం

చంద్రుని ఆగమనంతో పరచిన వెన్నెల  కార్పెట్
ఎవరికి వారు తమ వశం చేసుకోవాలనే
బాణాన్ని ఎక్కు పెట్టినంత మాత్రాన సరిపోదు
లక్ష్యం ఛేదించే దయినపుడే సార్థక విజయం

చెట్టు చివరి కొమ్మపైన పతాక ఎగిరితే చాలదు
ఇది ఉత్సాహాన్ని గిరి శిఖరానికి చేర్చేననే
ఉదయం రెడ్ కార్పెట్ కదలే క్షణాలు
వెలుతురులను గుండెకు హత్తుకొనీ బ్రతికేను

జీవన రాగంతో సర్వం అమృతమయం చేసేను
చెట్టు క్రింద ఛాయా రూపం! నిజాన్ని తనంలో దాచేనా?
ఉదయం సాయం సంధ్యా సమయాలలో
భిన్న స్వరాలలో తేజో రాగం వినిపించేను

రాగానికి స్వరాలెన్ని మార్చినా సమ కూర్చినా
మోదం ఖేదం సంతోషం ఉత్సేకం మాత్రం ఒకటే
వ్యక్తి నిష్ఠమైన జీవన గతిలో విశ్వమయంగా
రంగులెన్ని మారినా! లోని జీవ ధాతు వొకటే

చేతిలో పతాక పూని వీధులలో తిరిగితే చాలదు
చెదరని ధైర్యంతో అంకిత భావంతో కదలితేనే
బొగ్గులు అగ్ని కణాలుగ పరివర్తన చెందేను
బ్రతుకులు విజయ గాథలుగా జనం నోట పలికేను

జీవితాన్ని కళాత్మకంగా తీర్చబడినదే కవిత
ఆయుధం అవసరం, ప్రయోగించక పోయినా
ధైర్యం వీరాన్ని నింపేను చైతన్య గుణంతో జిగీష వరలేను
పత్రికలో శీర్షికల వెనక నుండి బలం సేనయే

ఎంత పాండితితో కదలని బండ రాయి అయినా
నిర్దిష్టం లేదు దిశలన్ని చరిస్తుంది
ఆగ్రహం ఆందోళ ఉద్వేగం ఉత్తేజంతో ఎంతయినా
ఆర్ద్ర భావనా రూపం మానవం అవసరం అణువణువునా

ఆకాశం మౌన ముద్రలో కాలం గడపలేదు మారదు
తటిద్వంతం గర్జా మేఘచలనం జీవనాధారం ప్రాణ నిలయం

# 23. కాలం కవితయై

ఇది సమాజం సమ సమాజ పరిమళ ధునులతో
స్నేహ సుందర చలన యశస్సు తో చిరాయువుతో
స్వనించాలని నదించాలని సమార్ద్ర ధరిత్రితో
మానవ శక్తి ప్రసరణం జరగాలని హృదయంలో

శిశిరాహత తరువుల ఛాయామయం కాదు జీవితం
వసంత శోభలు మనసుల నావహించేను కాల పరిమితం

ఆ బ్రతికిన ఏండ్లలో కొన్ని స్వర్ణమొ రజతమో మరొకటో
మూడు స్థాయిలలో బ్రతుకులలో ఆరోహణ పర్వాలెదరుగా

అధికారం పొందడమెంత కఠినమో
బాధ్యతలో నిర్వహణమంత కన్న
దుష్కరమే కాదు తోడుగ పరీక్షలు
దాట వలసి ఉన్న నైతిక సూచికలు

బుజం బుజం కలిపి నడవడమెంత సుకరమొ
మనసు మనసు కలిసి బ్రతకడమంత కష్టం
ముళ్ళపైన నడక బ్రతుకులో సహజం
అలలపైన నడక మృత్యు సన్నిహితం

చంద్రునిలో మచ్చలు దగ్గరి నుండి రాళ్ళు లోయలు
దూరంలో నయితే ప్రియమై మంచు తెరలు వెన్నెలలు
మనుషుల బ్రతుకున మచ్చలు చరిత్రలో అలంకృతులు
ఎవరి కిష్టమైనవి వారికి కడు అభిమాన ధనం బలం

గ్రీష్మం వస్తుంది అంతరిక్షంలో భగభగలతో
ప్రభాత కాలాన్ని అన్వర్థం చేస్తూ ధగధగలతో
వర్షం వచ్చి తీరుతుంది ప్రజ కన్నీరు తుడుస్తూ
కణ కణాన రసహేలా నృత్యం సంరంభంతో

పొలం పైరు పంట క్రమం తప్పని సన్మిత్రం ప్రకృతి
జలధి నుండి గగనంలో దాచిన ఆశల ఖజానా
శిశిరం వస్తుంది శూన్యమైన ముఖా కృతులతో
ఎదురుగ సున్నా లెదురు చూచేను సరి అయిన అంకెలకై

వస్తుంది వసంతం సృజన మనోజ్ఞంగా ప్రతి ఎదలో
పిడికిలి నుండి ముక్తమైన పక్షిలా కాలం కవితయై మిత్రమై

## 24. ఏ భేదం లేనిది

ఇది అనంతం ఈ సృజనలో జీవన వాస్తవం హృదయంతో
ప్రకృతి సమాజం వీటి మొదలు తుదలు ఆలోచనలో
భిన్న భిన్న దృక్ మయాలు అన్వేషణలో అరదబోతూ
అనవరతం దూరం జరిగేను నవ విజయ భావనలో

అణువు నుండి బ్రతుకులు సంఘం దేశం విశ్వం
అతీతం కల్పనలో అనుభవంలో వాస్తవాలు కలిసీ
ఎన్నిటి మేళనమో ఈ జీవితం తగిన శక్తులతో
మిన్నగ రూపొందాలనీ తహతహతో మనుషులలో

ఎంత అయిన శాశ్వత రూపం కాదు ఇంకా మిగిలీ
ప్రకృతి నేపథ్యంలో వర్తమానం చలనంలో ఆగనిదీ
విత్తు మొలక చివురు ఆకు పూవు ఫలం కలిసీ అన్నీ
ఏకాకృతితో విడివిడిగానూ తమ తమ ప్రత్యేకతలతో

ఒక మాట ఒక పాట అడుగులు ఊహలు మానుషంలో
పరిణామ వికాసాల తీర్పులు చరిత్రను మార్చేను
ప్రేమ ద్వేషం గుణం బంధుత భిన్నం స్నేహం వైరం
సంస్కృతి శిఖరాలతో మనిషిలోని ఎత్తులు లోయలు చూపేను

ప్రవహించే నదిలో ఎగసి వాలి జారి పోయే
అలల కదలికలో లయలో నాద విభవం
కవితలో అక్షర పద చలనంలో సమాంతరంగా
అనుభవ వాస్తవ గతులకు ప్రాధాన్యం అలవోకగా

లహరులపై అడుగు జారి అదృశ్యమై పోయేనా?
ఉత్సాహం ఆలోచన అనుభవం పాల పొంగు అయ్యేనా?
కొత్త జీవితానికి తలుపులు తెరవబడేను
ఉపజ్ఞ నిపుణతలతో అస్తితకు పూర్ణత చేకూరేను

అన్నీ మన మంచికే అనుకొని మిన్నక ఉంటే
మానవ నిజ యత్నాలతో పని లేదు
ఇది అనంతం ఎక్కడికక్కడ తలుపులు మూతబడీ
దీని బాధ్యత కర్తవ్యం మనోమయం వ్యక్తులదీ

దేవతలుగ తలచబడే స్త్రీలు పరుషులు లేకపోలేదెందరో
ఏ భేదం లేని జనహిత రాగ రంజిత రూపాలతో

# 25. పరివర్తనం

ఏదయినా ఎక్కడయినా ఉద్యమం పరివర్తన సంకేతం
విధ్వంసంలో విలయ దృశ్యం విప్లవ భావ సూచనయై
కొత్త రోజు అభ్యుదయంలో ప్రకాశ మనోజ్ఞ రూపం
ఇది పూర్తిగ నవ యుగంతో కవితలో చిర విధానమయమై

పాలక వర్గాని కందనిదీ అతీతమైంది ఒక స్థాయిలో
జన హిత కర కార్య కలాపాలకు మోద గుణమయింది
ఉత్సాహ లహరులతో కోలాహలానికి సన్నద్ధంగా
మునుముందు స్మరణీయమై నిలిచేను చరిత్రలో

అమానవీయమైన ఘటనలు, తుడవబడీ మరవబడీ
కవుల మనసులో జనదృశ్యం సమాజ కళలతో
నిండి పూర్ణ చంద్ర విభమై నిరంతరం ప్రవాహంగా
ఆపనిపై నదిలా బ్రతికే యశోరూపం చేతన రుచితో

జలధారా సమమై విశ్వమయాకృతి తరలేను
హృదయ విదారకాలకు చోటులేని శాంతిమయం
ఇది అనవరతం మార్పు కోరే చేతనతో నిష్కళంకం
దేశానికి గౌరవాన్ని యశసును తెచ్చే అమూల్య వరం

మనుషులు కోరేరు కవులతో నిజ బంధువు లవాలనీ
వెలుతురు చూపేను ముందు దారిన అడుగులు పడుతూ
జడతలో చేతనకయి నిరీక్షణంలో సాధారణ ప్రజలు
శిలా ఖండం కట్టె ముక్క రెక్కలపై సత్వరం పైకెగరాలనీ

మనిషి తలను మీటి నాద ఝరిని సృజించాలనీ
ఎవరే మనుకున్నా కవితలలో సంస్పందనలో
ఇట ఈ దేశం ఆ దేశం నీవు నేను భేదం లేనే లేదు
కాకపోతే జలాలలోకి పడవ కమరింది యంత్ర మయమయి

కవితా యానంలో వెనుక నుండి సుందరమైన అనుభవ విశేషం
పథ నిర్దేశంలో దార్శనిక విజయం తరింప జేస్తుంది
వ్యక్తి ఒకరుగ లోన పలువురు, వివిధ కోణాలలో
అంతర్ వ్యక్తిత్వాలతో లోన విజయ చేతన పతాకయై

# 26. ప్రవర్తనం

ఉద్యమ మొక బాధామయమైన అశాంతి నుండి
శాంతికి పయనం విలోలమైంది, గాధాకృతిలో
నేరం శిక్షలు సహనం శాంతం ప్రేమ కరుణ వీరంలో
అన్నిటికీ వేదికయై సమరానికి శంఖం ఊదేను

లోక సహజ తలంపై చలన శక్తి ప్రకటితమై
జటిలమయిన సమస్యలను తీర్చే ఆయుధమై
ఉద్యమమసలు కోరని మనిషి ఉండదు పృథ్విపై
ఇది లేనిది మనిషి బ్రతుకు బీటలు పడిన భూమియే

మట్టి పని అయినా జల బిందు స్పర్శతో
సార్థకమైన శోభలను పొందాలనీ, చూపాలనీ

శ్రమ జీవన రూపంలో మనసు లీనమై
భువిలో పదమై నింగిని దివిలో విమానమై
జలధిపైన వాస్తవమై మానవ విజయం
సృజన విభవ చలనంలో మనిషిది పై చేయిగా

నేరం శిక్ష సహనం వేదన స్తిమితం నుండి
గాథలలో ఎప్పటికో ఇప్పటికీ అవశ్యాయంగా
సందర్భాలను బట్టి మనిషిని పరీక్షలోకి దించి
దిశ నుండి ఆ దిశకు అనిశ్చయ డోలికపై ఊపేను

ఎంత చిన్న దయినా ఎంత పెద్ద దయినా
కాల గమనంతో దృశ్యంలో మార్పులు! తప్పనివీ
మనిషిలో జీవ శక్తి ప్రాణాన్ని నిలుపుతుంది
శంకాకుల సమస్యను ఒడ్డున చేరుస్తుంది

రక్త పాతం హింసలో నెత్తురు చుక్కలు రాలుస్తూ పోయేనా?
వికృత రూపాలకు బదులు విషాద చర్యలు కదలేనా?

పశ్చాత్తాపానికి బదులు ప్రతీకార చర్యలతో కాలం
చిత్రవిచిత్రమైన దారుణ మారణ ముఖాలు అమరేనా ?
దేశ ప్రయోజనాలలో ఎవరి ఊహలు వారివి
మల్లె పూల బదులు నిప్పు కణాలను వదలేనా?

# 27. నిజ బంధం

ఆకాశానికి నిచ్చెనపయి ఆలోచనలో మనుషులు
అప్పటి కయినా దివికి ఎవరు చేరారో కాని
ఇప్పటి కయితే ఎవరు లేరు! భూమిపై ప్రజలలో
రెక్కలు వేగంగా జీరో లెవల్‌లో బహు న్యూనంగా

ఆయువు ఉన్నంతవరకు అనుభవ చక్రంలో తిరుగుతూ
మైనస్‌లోనే ఆశా మయమైన భవితతో అదృష్టం
తనకు రెక్కలు లేనంత వరకు బెంగ లేకపోలేదు
ఈ లెక్కలు మైనస్‌లోనే గగన విహారణంలో

దీనితో శిఖరారోహణంలో మనిషి విలువ తరిగేనా?
ఈ ఖాళీలో ఏదయినా దిగవచ్చు విమానం కావచ్చు
అధిరోహణంలో ఒక మెట్టు పైకి వచ్చినట్లే వచ్చి
ఆగవచ్చు అడుగు జారవచ్చు పడిపోవచ్చు

అనుమానం అనిశ్చయం అసంపూర్ణం చీకటి ముక్కల వలెనో
ఎక్కడి కక్కడ పతంగిలా వాలిపోయే వారూ ఉన్నారు
భౌతిక మానస శక్తుల జమేళనంతో విజయం పొందవచ్చు
నిలయంలో కార్నర్‌లో చీకటి బొమ్మలు మనుషుల నాడిస్తూ శాసిస్తూ

హేతువు మరచినపుడు మదిలో చీకటి క్రమ్మేను
ఉద్యమ విజయం ఏ కొందరికో పరిమితం కాదు
ప్రజల హృదయ చర్యలతో బ్రతికేను బ్రతికించేను
పైకి వెళ్ళే కొద్దీ మనసుకు తెలిసీ తెలియని స్థితిలో

ఉత్సాహం ప్రీతికరమై ఉద్రేకం ఉత్తేజితమై
ఒక సుందర కల్పనను వాస్తవ దృశ్యం చూపేను
సూర్యుడో చంద్రుడో కవితలో ప్రతిఫలిస్తూ సదా
మనుషుల ప్రవర్తనచే పరివర్తన జరిగేను

భయమా భ్రాంతులు ఎక్కడివి అక్కడనే
శిల్పాలుగ వెలసేను కలలను మరపించేను
శ్రమ గుణమయమైన సమాజం ఎప్పటిదో
నిర్మాణంలో సమాజ భాగం వ్యక్తుల అదృష్ట విశేషం

స్వేచ్ఛా కవిత్వం - X - 139

# స్వేచ్ఛా మేఘం
## మెరపులు - తలపులు

మాదిరాజు రంగారావు



2025

రసధుని

సాహితీ పరిషత్తు

శాంతినగర్, హైదరాబాద్-28.

**SWECCHAA KAVITHVAM**

(Free Verse)

# X - 139-140 SWECCHAA MEGHAM

**&**

**MERAPULU - TALAPULU & SWECCHA PAVANAM**

# X - 139-140 స్వేచ్ఛా మేఘం &

## మెరపులు – తలపులు & స్వేచ్ఛా పవనం

by

Prof. Maadiraju Ranga Rao

© Dr. M. Santhosh Kumar

Y.P. 2025

# A. స్వేచ్ఛా మేఘం I

భూమిపై జీవన పుట బంధం
పై కెగసి జలదం దృక్ప్రసార రేఖపై
గగనంలో పవన సహాయంతో మేఘం
స్వేచ్ఛాధీన విగ్రహం భావితమై ! ఉదారమై

ఇది కిందికి దిగదు, తేలిక గుణ కలనంతో
దూర దూర ప్రయాణాన్ని ఆశించేదయి
సందేశం కావచ్చు సూక్తి హితం అవచ్చు
కవులతో భావుకులతో మాట్లాడుతుంది

ఇది బహిర్విషయ భావ జగం కాదు
ఆంతర ప్రేరణ రూపంతో స్నిగ్ధమయింది
అఖిల జీవులకు ప్రకృతికి బహు ఇష్టమయింది
చేతన పరిణామంలో మనిషి కేంద్ర బిందువుగా

ప్రజాస్వామ్య సామ్యవాదం దార్శనికం పతాకగా
గగన విహరణలలో వికాస రూపం భూమిపై లక్ష్యంగా
నింగి నుండి భూమికి ప్రగతి మతికి సంకేతం
విజయపథంలో మనిషికి నవ సందేశంతో

వితరణ గుణ సంపదను పంచి పెడుతూ
జీవన సుస్థితులకు సమగ్రతలకు ఆకరమై
సమాజ సంస్కృతి కళలను పెంచేను మార్చేను
వర్షంతో మనిషిలో హర్షం, చేతన ఫలరూపమై

మదిలో ప్రేరణలను స్పందనలను సార్థక పరచేను
జలధి నుండి క్షితిజంలోకి ఎగసి పైకి జలదం
దిశల అంచులు తాకేను శాంతి సందేశంతో
సమార్ద్ర భావ బంధురమై మానవ శక్తి మనోజ్ఞమై

దుర్విషయం దుర్మార్గం దురాలోచన దుష్క్రియలతో
భూమితలంతో మానవ జీవన గతిలో దుశ్చరిత్రను
క్షాళన మొనరించే శుభ్రం చేసే సూచనతో వచ్చేను
వ్యక్తి నుండి సమాజాన్ని సత్క్రియా రుచిర మొనర్చేను

# స్వేచ్ఛా మేఘం II

మేఘంపై చెదరని విశ్వాసం భూమి పైన గౌరవం
దేవతగా ఇనుమడింప జేసేను, అమూల్యమై సిరియై
ఆ సమయంలో తలపులలో మెరపులు ఆశారూపాలు
ఫలవంత మయ్యే సూచనలు, కర్షక హృదయాశయాలు

తప్తమైన భూమి జల సేచనతో మట్టిలో కణకణం
అమృత వాస్తవ కళ పొందాలని ఆరాటం ఎదురుగ
గగనంలో విహరణంతో భావ జగంతో మేఘం
అందరి సమస్యలు! వినేను ఓపికగా ఆప్తంగా

స్వేచ్ఛా సంచారంలో పై నుండి దేశ దేశ
పరిచయా లొక సుందర దృశ్య మయం ఆల్బం
పనుల సంబంధాలచే మిత్రులెందరో? ఇలపై
రైతు కళ్ళలో బాష్పకణం మోదకరంగా, జారేను

ఎన్ని వేల ఏండ్ల నాటిదో ఈ బంధం
ఇప్పటిదా? ఆహారం వ్యవహారం!
ముఖ్యమైనదై! జీవిత చలనంలో
ఇది బహిర్విషయంతో ఆంతరమై కదలికలు

“దుర్విధి”లో ఆలోచనల్ని మూట కట్టి
ఇంట్లో ఒక మూలన వదలి పదిలంగా
శ్రమ జీవన చేతనలో నవ జీవన భావనలో
అద్భుతమైనది అనుభవ లోకం, కొడవలి నాగలితో

మనిషిలో ప్రకాశ రేఖలు తేజో మయమై
వ్యవసాయం బయట పడే సృజనకు సమయం
కాలంతో పాటు తిరుగుతాయి శ్రమ జీవిత చక్రాలు
బరువుల బాధ్యతల విరామంగా, అంకిత పద పంక్తులు

మనిషిలో కమనీయమైనవి యశో ముద్రలు ! మూర్తులు
మేఘ రూపం వహించేనా? జాతకాలు మారేనా
అనుభవంలో మనోరూపం! నిజ రూపం పొందేనా?
ఇది “స్వేచ్ఛా ధీనం” మేఘం! ప్రాణికి జీవన ఘనం

# స్వేచ్ఛా మేఘం III

గగన పథం నుండి అవని వేది వరకు
స్వేచ్ఛా మేఘం! విభేదాలను పూర్తిగ చెరవేసేను
అన్నిటినీ ఒక సూత్రంపై నిలిపేను సస్నేహంగా
పై నుండి క్రిందికి ధారా బలం శాంతిప్రియం, నవం

యుగాలుగా సంబంధం నిలుపుతుంది ధారా రూపం
భౌతికం నుండి అతీతానికి దృష్టి మరల్చిన విశేషం
అనుబంధం, ఈ సృష్టి మొదలయి నప్పటి నుండీ
జల బిందు సేచనలతో, శాంత మయినదీ ప్రభావం

వరదలు రావచ్చు, విషాదాలు క్రమ్మవచ్చు
మెరపులలో స్ఫూర్తి రేఖలు, పిడుగులలో సమస్య
మనిషికి దారులు చూపే, గుర్తులతో గమనం
సృజన హేతువులతో ప్రకృతి విభవ రూపం

సమాజంలో విజయాశయ భావన పెరిగేను
మనుషులలో యత్న ఫలం అందరికిని అందేవి పొందేవి
సృజన ప్రక్రియలకు భూమిపై తోడుగ నిలిచేను
ఆగని పరిణామం సాగేను, జలద బృందంచే

భూమితలం నుండి ఎగసిన కీర్తి శిఖరాల
నతిక్రమించేను! ప్రేరణలకు చిహ్నామై
ఆగమనం నిష్క్రమణం తోనే, నిలిచే ప్రశ్న లేదు
భూమిపై నింగిలో, దేనితో పోటీ లేనిది, ఇది

ఈ దిశ నుండి ఆ దిశకు మెరపు చూపులతో
బాధ్యతల్ని నెరవేర్చి వెళ్ళి పోతుంది
ఇక కనబడని ఆ రూపం! స్మృతి పథంలో
వచ్చేది కొత్తది! హృదయ స్పందన వశమై

పై కెగసినది క్రింఇకి దిగక పోయినా సరే!
చకితంగా మెరపు చూపులతో సర్వం వీక్షిస్తుంది

ఇది సర్వ స్వతంత్ర రూపం! స్వేచ్ఛా మేఘం
ప్రజాస్వామ్య దార్శనికంతో సూచనలు హెచ్చరికలు

విజయంపై ఆశలతో! ఉదారతకు ప్రాధాన్యం
సృష్టి నాటకంలో తెలిసిన పాత్ర నిర్వహించేను!

# స్వేచ్ఛా మేఘం IV

దగ్గరలో పేదల ముఖాన దొరలే బండలు
దీనికి ఎడంగా లలాట పటంపై విషాద పంక్తులు
సుడులు తిరుగుతూ బయట పడ వేసేను
జలదం వైపు చూస్తూ, తిష్ఠ వేసేను దరిద్రం

ఎడారిలో ఇసుక తిన్నెలు దాహాన్ని జ్ఞాపకం చేస్తే
నడిచే మనుషులు సగం కాలిన కష్టాలను చూపేను
అంతలో కుంభ వృష్టి ఈ దొరకిన
ఆవాసాన్ని దూరం చేసేను

సాయం సంధ్యా సమయంలో నడకల దృశ్యం
తప్పని వయ్యేనా? పక్కకు తొలగేనా?
రవి బింబం లోకి ప్రవేశం తప్పని దయ్యేనా?
మెరపులతో మేఘం! అడ్డంగా నిలిచేనా?

చల్లని జలదం ఉపశమన హృదయ మయ్యేనా?
ఇది సూర్యుని ప్రియా రూపం అదృష్ట బంధం
ఏది జరిగినా అది అంజలి జలంలో
కుసుమం లాగా, అంతా మన మంచికే అన్నట్లుగా

బ్రతుకులో ఆశా తరువు శాఖా కీర్ణమయి
మెతుకుల కయి రవి కిరణాలతో సమానంగా

వీధులలో తిరిగే వారూ, బాధలలో తేలేవారూ
కఠిన వాస్తవ చరిత్రలో, ఎవరికి వారే బూదిలో

నిరాశా స్థితిలో తెరచిన దారు లెప్పటి కపుడు
మూత బడేది తెలియదు; చీకట్లు క్రమ్మి
మనిషిలో ఆశా లవం ఏదో బీజ మొకటి లోన
జల కణం కయి నిరీక్షణం, ఏ కాలమయినా

సృజన మూలం మేల్కొంటే అదృష్టం దృష్టమయినట్లే
ఏ మూలనో మేఘం ముఖమెత్తి చూస్తూ
వచ్చే సందేశాన్ని వినిపించేను గర్జాధ్వనిలో
మనిషిలో అనిల మున్నంతవరకు కదలుతూనే మేఘం

ప్రతి వ్యక్తిలో స్వేచ్ఛా యశో రూపమై
జన గణంలో విజయం విశ్వ బంధువై

# B. మెరపులు - తలపులు

## 5. అనుభవ కిరణం

నడచే కొద్దీ దృక్ వలయంలో ఉన్నవి
సంఖ్య పెరుగుతూ మనిషి చూపు నాకర్షించేను
వ్యక్తికి పెద్దరికం కట్ట బెట్టేను
ప్రతి కోణంలో అధిపతిగా చూడబడేను

భౌతిక ప్రపంచంతో సమానంగా
సమాజ చలనం మనుషుల మధ్య అధికంగా
కొత్త దన మెదో బయట పడేను
విశ్వంలో జన విలసనమతి ముఖ్యం

కదలే కాలాన్ని ఆపగలిగే దెవ్వరు?
కదలని శిలా మూర్తులను జరప కలిగే దెవరు?
మనిషిలో బహిరంతర్ వ్యక్తిత్వం కలవీ భాసురాలు
జీవ గుణంతో బహు భేదాలొకటొకటీ

వివిధతలకు పలు దారులు చూపేను
మనసు చుట్టు మూలాలంకృత సూచికలై
ఇది జగదస్తిత్వానికి మౌలికమయి
సమాజ రక్తికి కారణ మయ్యేను

జడమూ చేతన కలిసిన మనోహరాలు
మనిషికి ప్రబోధకాలు, అస్తితకు హేతువులు
జీవన స్థాయిలలో పలు భేదాలు
రకరకాల దృశ్యాలకు నిలయాలు

ప్రపంచ సమాజానికీ మానుష సంఘానికీ
వికాస పరిధిని ప్రయోజన పరతను పెంచేను
కిరీట మున్నా లేకపోయినా
శాసన మయినా, కాకపోయినా

గడచే కొద్దీ కాలం! పూలతో పాటు ముళ్ళూ
ఉదయ కిరణ పంక్తులలో అనుభవాల సంపదతో

మొదలు చివరలు కాంతి బిందువులతో
మనిషి జీవితంలో పూర్ణతకై యత్నించేను
ఊహలో చేష్టలో ఇది ఒక తేజోయుతం
భస్మం కాకుండా చూడడమే తన కర్తవ్యం

# 6. అనవరతం

ఎడారిలో చల్లని నీడ నిచ్చే పచ్చని చెట్టులో
కోరిక ! మనుషుల వలె తామూ కాస్త నడవాలని
సుమ ఫలం తదితరాలతో స్వాగత మిచ్చేను
మునుముందు వాస్తవేత్తలచే సఫలం కావచ్చు

శిశిరం గ్రీష్మం వర్షం వసంత సమయ మనుభవం
ఏ బాధలు లేకుండా గడచేనా?
ఏ కష్టం లేకుండా తరలేనా?
అతిశయ తీవ్రతలతో ఒకటొకటి పైబడేను

పేదల కఠిన సమస్యలు శిలల తునకల వలె
రాత్రులు ఘనీభవిస్తూ పగలు కరగినట్లనిపించేను
నిరంకుశ అడుగుల క్రింద నుండి ఒడుపుగ
విదలించుకొని, తప్పించుకొని పోయేరా ! ఎక్కడికి?

ఏ వైపుకు వెళ్ళినా అదే వ్యవస్థ జ్వాలా శిఖరాలతో
వచ్చే జలద బృందాన్ని తరిమేను విమానం వేగంగా
ఈ అగ్నులు చలి నుండి కాచు కునేది కావు
దహనానికి విచక్షణ మానవ ధర్మానికి కవచం

అడుగులు ముందుకు పడుతూ ఉంటే
స్వర్గ భావన ఆవహిస్తున్నట్లుగ ఉంటుంది
అడుగులు వెనక్కి పడవలెనుకకు ఉన్నట్లయితే
నరక భావన మండుతూ ఉన్నట్లుగా ఉంటుంది

తనలో ఆలోచనలో స్వర్గం ఛాయలు
తనలో మరపున బడి నరకం ఊహలు
మనిషి మనిషిలో రోజువారి తంత్రంలో
దాని కది భిన్నమై కవులను కికురించేను

సహృదయులను ఆరాట పడ జేసేను వెలిగించేను
నిజయానంలో వెలుతురు చీకటి, అనవరతం ఉండేవి

ఇది అర్ధరాత్రి చీకటిని అర్థవంతం చేసేను
ఇక్కడి నుండి మహాగ్రంథమై దర్శనమిచ్చేను

# 7. జనగళం

ఉదయ సమయం నుండి సాయం వేళ దాకా
రవి ఆగమనం జీవన చలనం ఒకటి కావు
భిన్నమైన స్థలమూ సందర్భం ప్రయోజనం
ఇరు సంధ్యలు ప్రతీకలయి, పాత్రల ప్రవేశం

దేని విశిష్టం దానిది! మోదంలో ఖేదంలో కష్టంలో శిష్టంలో
అర్ధరాత్రి ఈ దేశానికి స్వతంత్రం! మహా యోగం
భౌతిక మానస స్థితులు దాటి! అంతరంగ సరి సంస్పృహతో
ప్రతి పౌరునిలో కష్టం మరచి శిష్టం వరణీయం

దేశ గౌరవం జాతి ప్రతిష్ఠ ఒక దానితో మరొకటి
ముడి వడిన జీవితాలలో పాత్రలుగా రాణించేను
ఇది చారిత్రక విశేషంలో ప్రగతి భావ బంధువు
వివిధ శక్తుల సమీకరణం జన భద్రత రక్షణలో

పౌరులలో, ఈ దేశం పతాక రెపరెపలాడుతూ నవనవంగా
అమృత రాగం వినిపించేను సాదర నవ విజయంతో
ఉన్న స్థితి గతి రూపం లక్ష్యం మారి చకితంగా
సంకల్ప బలంతో అంతా మన మంచికే అన్నట్లుగా

ఈ మధుర లిప్త ప్రజల అణువణువున పొందే
రవి బింబం ప్రతి ఫలనం ఉత్తేజ మొసగేను
ఉత్సేకం అమర గణం మ్రోగేను నాల్గు దిశల
ఉదార చరిత్రకు మూలమైన ఘట్టం! మానవమై

కవితయై శిల్పమై చిత్రమై నాదమై మనోహరకళతో
ఆధునికం సంస్కృతిలో భాగమై అస్తిత వాస్తవమై
సుపరిపాలనకు శ్రీకారం చుట్టబడేను, ప్రభుతలో
స్వేచ్ఛా భావనలో సర్వ సత్తాకమై స్వతంత్రం

తెరచిన పిడికిలి అరచేయిలో రేఖలు నాల్గువైపులా
ఎక్కడికి దారి తీసేదీ తెలియని సుస్థితిలో
ఆవేశం ఆనందం ఉత్సాహం కలిసిన దేశ భావ జగం
ప్రతి హృదిలో జలదం! అగ్నిని సరసిగ మార్చేనా?

చారిత్రక పరివర్తన విజయం రుతు చక్ర భ్రమణం
నవ బాంధవ సహభావంతో ప్రజల గళం విశ్వమయం

# 8. అనుభవ లోకం

నడచే మనిషికీ నడవలేని ప్రకృతికీ అనుబంధం
సృష్టిలో మొదటి దశలో ఏర్పడిన సహయోగం
రాసులుగా నిలిచేను, ధారలుగా ప్రవహించేను
ఎప్పటికపుడు ఆధునికతను స్వంతం చేసుకునేను మనిషి

మట్టి నుండి పైపైకి ఎదిగే చెట్టు
ఆకాశం వైపునే చూపులు నిలిపేను
దిశల లోకి చేతులు చాచేను! నిర్భయంగా
ప్రాణ శక్తి గుప్తంగా జీవ కణాలలో

నవయుగ లక్ష్యంతో మానవ విభవం
సంకల్పం చేత యత్నం! ఎవరి శక్తిని బట్టి వారు

మనిషిలో విశాలత మదిలో పరచు కొనీ
ఆకాశంలా సూర్య చంద్ర నక్షత్రాలను కోరేను
మనిషిలో ఉన్నతి విపులతలు నిలపుకొనీ
వసుధలా వస్తువు లెన్నిటికైనా ఇముడ్చుకునేను

మట్టిపైన జీవనాన్ని సాగించే మనిషి అడుగులు
భూమి నావహించి, ఆలోచనలు సాగించేను
మది కొక విధంగా దేశ భవిత చక్రం
సమన్వయ శోభను పొందేను సమాజంలో

వర్తమానంలో విద్మున్మయమై మనస్సు
ప్రాణం ఉన్నంతవరకు ఊహలను చేసేను
అర్ధరాత్రి ఈ దేశం ఉజ్వల ప్రకాశ రూపం
మనిషికి తమ జీవితాలు గురించి ధైర్యమిచ్చేను

శాంతి సమర్పకమైనదీ రోజు, ఆనంద ధునులతో
ఎడారులు సస్యశ్యామలం అయ్యే కోరికతో

పరంపరా భావనతో, వర్తమాన చేతనతో
వచ్చింది నిలుపుకొనీ, రానుంది తీసుకొనీ సమాజం

వ్యక్తిని శుభారంభంలో సరికొత్తగా
అందరికీ చెందిన విలువలపై దృష్టితో
మనిషిలో సంస్కృతీ ప్రకాశాన్ని దర్శింపజేసేను
మనసులో భౌతిక రూపాన్ని సస్యమయం చేసేరు

ఇది అర్ధరాత్రి చీకటిని తేజోవంతం చేసి
అమూల్యమైన పరివర్తనలో గుణ చర్యాలోకం

# 9. తృప్తి రేఖపై

ఉద్యమంలో భావ చేతన పడి ఉండలేదు
పెను బండలాగ నిష్క్రియగా ఊరక ఉండలేదు
ప్రేరణ శక్తులచే ఉద్వేజితమయ్యేను
సామాజిక రాజకీయ వైయక్తిక సంక్షుబ్దంలో

శిల్పి చేతిలో పడవలసి ఉంది,
కావలసిన రూపాన్ని పొందవలసి ఉంది
శిల్ప శాలలోనొ దైవ ఘటన లోనొ
చేర వలసి ఉంది, మానవీయమైన స్థాయిలో

దరిద్రంతో పాటు బాధలు హింసలు తప్పని వయి
అన్నిటినీ సహిస్తూ వహిస్తూ పోవడమొక విధం
స్వప్నం లోనూ రాకూడదని దృశ్యం జీవితం
ఏ రోజునొ ఘటనలో చోటు చేసుకునేను

మస్తిష్కంలో మేధ నుండి కవిత దూకుతుంది
జలపాతం లాగా, క్రింద ఉంది బండలా?
లోయయా? తెలియకుండ ఆ వేగంలో
జీవిత మొక దార్శనకి పథంలో యంత్ర మయం

నినాదాల సంకలనం కాదు కవిత
ప్రభాత కాంతి పుంజం, వికాస భావ రూపం
వస్తువుకో విషయానికొ ఒక దానికి మరొకటి
తగినది కానపుడు ఏదీ పని చేయని స్థితిలో

గాలికి కాలే ఆకులవలె ఆశలు
వెలుగు చెరువులో ఒడల వలె నీడలు
కవితలో ఏది ఏమయినా కావచ్చు
కవి ప్రతిభా ధీనంలో సృజన స్వేచ్ఛ

మొదలయిన సందర్భం ఆగదు
ఏదో ఘటన జరుగవలసిందే
మధ్య మధ్య “శాంతి” శకలాలు
ఆశా రూపాలకు ప్రాణం పోసేను

“శాంతి ముఖంలో మెరపు! జలద సూచన చేసేను
మనిషి భవితకు భద్రత! తనలో నిజ తృప్తి రేఖగా తోచేను

# 10. సహకారం అభిమానం

మస్తిష్క నిలయంలో మేధ నుండి కవిత
ప్రతిభా ప్రకాశ రేఖలతో వెడలుతుంది
దూకుతుంది భూమిపైకి క్రింద ఉన్న
సూటిగ బండలో ? లోయలో ? తెలియని స్థితిలో

జల పాతంలా! భిన్నమై పాయలుగా చీలి
ఉద్యమమో విప్లవమో వినోదకర విశేషమో
పరంపరాగతమో? గతం బంధువు రూపమో
భవిష్యత్తు ఆశా నవ భావమో అనిశ్చయం

కవిత దేనినైనా ఎంతైన ఎప్పుడైన
భరిస్తుంది సహిస్తుంది చరిస్తుంది హ్లాదంగా
ఉద్వేగంతో సృజన కళకు మూలమై
శ్రమ జీవన దృశ్యంతో సంవదిస్తూ నిరంతరం

కను విందుగా పసందుగా సహృదయుల కిష్టంగా
మహాకాల గతిలో అపుడపుడు నిశ్శబ్దంగా
దార్శనిక ప్రపంచానికి పథ నిర్దేశకంగానై
సూచనలు వివరణలు ప్రకటనలు దారులలో

జన సమూహ పంక్తుల్ని స్మరింపజేస్తూ
చేతిలో పతాకలతో తలపై జలదంతో
హృదయ మాకాశంగా, కాలి బాట లక్ష్యానికి
మనో బలం నాల్గు దిశలలో విజయ పథాలు

నిశ్శబ్ద ఫలకాలపై రాతలు గమనికలు
సామాన్యుల గమనా గమనానికి మేలుగా

అరచేతులలో రాజ్యరూపం రేఖలలో గుప్తంగా
ప్రజాతంత్రం క్యాప్సల్‌లో పడికిలిలో కవిత్వ కళతో

ఇది తెలిసే లోపల ఆ పని అయిపోతుంది
నడకలో వర్తమానం ఆశలలో భవిత
రెక్కల వలె రెండే చివరకు మిగిలిపోయి
మనిషిలో ధైర్యం నింపేను, పయనం సాగేను

మిత్రుల సహకారం, బంధు గణం ప్రేరణం
సుహితుల అభిమానం తృప్తికరంగా సర్వం

# 11. పెరిగే విలువలు

ఏ వస్తువుకు చెందిన మితం దానికే వర్తిస్తుంది
కుదరనిది ప్రయత్నిస్తే అన్వయం చెదరేను జారేను
నిర్మాణంకై అంకిత భావ మొక కల్పన అది వాస్తవ మవడం
పక్షికి రెండు రెక్కల వలె మనిషిలో ఊహలు చర్యలు! పనిలో

విభిన్నాలు వర్గాలు వర్ణాలు దేశాలు జాతులు కలుపుకొనీ
పోయే దార్శనికం, ప్రజాస్వామ్య సామ్యవాద విశాల వేదిక
మొగ మాటమేమి లేదు మనిషిలో భావనా మనోజ్ఞంతో
సమభావం సమన్వయం సమదృష్టితో వికాసమై

నిర్దిష్టమైన చలనంలో బాధ్యత లల్లుకొనీ
విధి నిర్వహణంలో వాస్తవ దృశ్యం చూపేను
మానవీయ గమనానికి ఆశావహమయిన
యశో బింబం చేకూరేను సంస్కృతిలో భాగమై

ఉచ్చ నీచ భేదాలు లేని సమ గుణ బంధం
జీవన శిఖరాలను పెంచేను, గాథలు పెరిగేను
ఉద్యమంలో విప్లవంలో గతకాలం సారమో
కవితలో అంతశ్చేతనతో ప్రసార యోగ్యతలో

రాజనీతి నిపుణతతో నిర్వహణ దక్షతతో
గతంపై గౌరవం! వర్తమానం స్వీకరణం
భవితపై అభిమాన ధన, ఆశా సోపాన క్రమం
అతీతానికి ముచ్చట పడేను! సమాజం తెలిసీ

జీవిత మొక దార్శనిక యంత్రమయవు తూంది
ప్రగతిని ఆహ్వానించే ఆలోచనా చరణ ఘనం
గతాన్ని గౌరవించే ఉదార చరిత్రకు పట్టం
ఇది యంత్రంగా మారే కాలం ప్రగతికి చిహ్నంగా

మేలైనది వీలైనది చొచ్చుకొని బ్రతుకుల్ని శాసించేను
సమాజ చరిత్ర కొత్త లయను పొందేను
బిగించిన పిడికలి సడలి అరచేతుల్లో ఒదిగి
మట్టిని ప్రేమించేను ప్రగతిని వాంఛించేరు

మనోహరమయిన అస్తిత, ప్రజల వ్యక్తిత్వాలతో
పెరిగిన విలువలతో చరిత్ర పుటలు పెరిగేను

# 12. ఆగమనం నిష్క్రమణం

నేరాలు ఆగేనా? శిక్షలంతరించేనా?
ఎవరి రక్షణ కవచం వారిది, గుణగణంలో
బాధాతప్తమై నిలిగిన మనిషి మనసు తిరిగి
చేతనతో సుస్థితికి చేరునేనా? స్వచ్ఛంగా

అణచి వేత తొలగి, అధికారం వాడి తగ్గి
ఇంతవరకు వేసుకున్న ప్రణాళికలతో సర్వం
ప్రకాశ రూపంలో మార్పులతో కనిపించేనా
వికాస గ్రంథంలో సరికొత్త చరిత్ర పుటతో

మానుష ధర్మంలో చేతన నిండుకొనేనా?
తనలో గుండె లయను సరిదిద్దుకొనేరా

కథలకు వెదకనక్కరలేదు వివిధ స్థాయిలలో

కిటికీలు తలుపులు మూసిన గాథలతో రాత్రులు
కల్పన కవకాశంతో ఎన్ని ప్రయత్నాలో చేసేను
అర్థరాత్రి మేల్కొన్న మనసు స్వతంత్రంగా
అంతశ్చేతనతో విశేష సంధాయకంగా

ఉదయించే సూర్యుని ప్రత్యక్షంగా చూడాలని
ఆ దిశలో కిటికీలు తలుపులు మూయబడీ
అవకాశంతో చూపులు ప్రసరిస్తే చక్కగా
వలలో చిక్కేనా? వశయమయ్యేనా భావ జగం
అధికారులు ఆధిపత్య భావలోకం
తమ దారినే అంతా వెళ్ళాలనే కోరేరా?

కిందికి దిగిరాని సూర్యుడు నడచివచ్చేనా?
రెక్కలు కట్టుకొని మనిషి ఎగుర చూచేనా?
రెండూ అసాధ్యమే అయినా ఆశ అంకురించేను
విపత్తు వృక్షమై మనసు నావహించేను క్రమంగా

ఒక స్థలం నుండి మరో చోటికి వస్తువు విషయం
మనుషులు ఆలోచన అనుభవం రెక్కలతో
మానవ పరిణామంలో పరిణతి రేఖలే ఉండేనా ఎప్పుడూ
సమాజ మొక అద్భుతమైన విచిత్రమైన చిత్రం

అందరి ప్రమేయంతోనే అందరికీ అవసరమైనది
ఎందరి ఆగమనం నిష్క్రమణం ఉత్సవ సమంగా

## 13. జీవన చలం

ఇరువైపుల విప్పారిన రెక్కల వలె
ఆలోచనలో అనుభవం నాణెంలా చెల్లేది
వేగంగా పని సాధించే వికసన రూపం
నీడ వలె గతం ఓడవలె వర్తమానం భవిత గమ్యంలో

త్రిదశలతో ఏక కాలంలో జీవితం
భూమి జలం గాలి లాగా
చేతనలో ఆకాశం లక్ష్యంగా
అంతర్నిహితమై నది తేజస్సు

మనుషులు దేవతలయ్యే అవకాశంతో
విజయానికి అవసరమైన వెలుతురుతో
మానవ జీవనమొక సుందర వాస్తవం
జాగ్రత పడితే ఇంతకన్నా మంచిది లేదనే

ఇది అర్థం కానిది, అవును వ్యర్థం కానిది
కవితలో చిక్కుముడి ఆటలో భాగం
ఆలోచనకవకాశం అనుభూతికి ముఖ్యం
రెండిటి కలయికచే సృజనలో కళాత్మకం

ఇది భావ మనోహరం అర్థాల కతీత మయింది
విజయ కేతనంతో రెపరెపలాడేది, మనో నిలయంపై
మనిషిలోని మాయ మర్మం పై దృష్టిని పరచే
యంత్రం కాదు, అనుభవ గుణ మర్యాదాలంకృతం

లోనున్న మనుషుల ప్రపంచం గురించి
మనోజ్ఞ కళాత్మకం సామాజిక చలనంలో
తాత్విక చింతనంతో దార్శనిక పథంలో
బ్రతకు నుండి బ్రతుకునకు శబ్ద సార ప్రసారం

ఇది స్వేచ్ఛా కవిత్వం స్వతంత్రమైన భావజగం
వేగంలో అశ్వధాటి పయనంలో మానవం ప్రజాస్వామ్య
సామ్యవాద దార్శనికంలో సర్వ రుతు సమాకలన గుచ్ఛం
ఇది సహృదయ వేదిక! సృజనలో బంధుమిత్ర నిలయం

జీవన ధుని విశ్వమయం వినిర్భర రుచిరం
కోర్కెచే స్పర్శచే ప్రభావిత మొనరించే తేజం

## 14. శేషం ఆపదలో

ఇది స్వేచ్ఛా యుగం భిన్నభిన్న మయిన భావ జాలం
నుండిచ ఎంతో సేకరించి ఉత్తమత కయి, శ్రేయో
పదం అర్థం కోరి నిర్మిత మయి, రిస్కులోన ఉంది
భేదాల్ని వదలి భేషజ బంధాలను మరచి

ఉదార చరితకు కళయే, ప్రభాత మదికి రేఖయై
శబ్దా కృతులకు అంతస్సత్వ గుణోపేతమై
ఆధునికానికి తగిన విషయ వస్తు నవ్యతలతో
శ్రమ జీవన లోల క్రియాసక్తి రక్తి జయంతో

కవి నడచే భూమిపైన దారి, శిథిలాలలో కాదు
సస్య శ్యామల క్షేత్రంలో మూట కట్టిన అదృష్టం
ఘనీభవించిన కన్నీటి చుక్క గుడిసె ముందు
మొలకెత్తని భాగ్య రాశి రైతు, పొలం గట్టుపై

విజయులు విభవులు భోగులు యోగులు
వెన్నెల దుస్తులు ధరించిన చీకటి ప్రతిమలు
వెలుతురు ముఖాలతో రాత్రులు తిరిగేవారు
ఇంకా బ్రతకాలసి ఉన్న వ్యక్తి! రక్త రేఖగ మారేనా?

కదలే బండల వలె కనిపించేరా? చిత్రంగా
మనుషులు! పత్రికల రాతలలో భయదంగా
ఈ దేశం ఆదేశం అంటూ లేదు అంతటా
భయోద్విగ్నం భావోద్రేకం మనుషులెవరు? వీరిలో

మానవ వికాస చరిత్రలో ఏ రంగు అక్షరాలు
ఎవరెవరికి పని కొస్తాయో? తెలిసే దెవరికి?
నిజం బయట పడనీ! బుజం బుజం కలిపేరా?
రారానీ మనుషులను చూపులలో మెరసేరా?

ఇజ్రేయిల్ పాలస్తీనా? మణిపురి విధ్వంసాలా? కల్లోలాలా?
ఉక్రేయిన్ రష్యానా? అన్నిటిలో హింసయే పార్ములా
ఎక్కడయిన ఒకటే దహనం హత్యల జ్వాలాముఖ మృత్యు హేల
బారులుగా తీర్చబడిన వలసదారులు! బాధాగ్రస్తులు

నెత్తురు రేఖల చేక్కలతో పరిభ్రమించేరు
మిగిలిన కాందిశీకుల, బాధ్యులెవ్వరు? ఎవరికి?

## 15. తెలియని స్థితిలో

ప్రేమ రాగం వైరం కలహం జంటలు జంటలుగా
తాపం అనలం జననం ఆయువు స్నేహం బంధువు
జీవన వాస్తవ కృతులొకటొకటి; మనిషి మనిషికీ
ప్రాణులలో మొక్కలలో తనకు బహు ఇష్టులుగా

ఆలోచింప నక్కర లేకుండానే అనూహ్యంగా
మనో జగంలోకి దూకుతాయి చరిస్తాయి
మనుషులు చేసే పనులు చూపే యత్నం చేస్తాయి
ఒంటరిగా ఉన్నపుడు మరీ సందడి చేస్తాయి

అంతో ఇంతో అందరికీ అనుభవమైనా కవిలో మరీ
అల్లరి చేస్తాయి! చనువు తీసుకో చూస్తాయి కూడా
ఒక సమయ మంటూ లేదు, నిద్రలోనయితే ఫ్రీ పాస్ ప్రవేశం
ఏ భయం లేదు, అభయ ముద్రలతోనే కాలం గడచేను

శిథిలాలు త్రవ్వి చరిత్రను పైకి తీసి ప్రకటిత మొనర్చేను
అభిమానం గర్వంతో అభినందన పర్వం మొదలవుతుంది
దివానిశలు వెలుతురు వెన్నెల పోటీ పడతాయి, గర్వంగా
చీకటిని తరిమి తగలేసి మంటల్లో ఉదయ సంధ్య చూపేరు

పగలంతా కష్టపడి ఏరుకొనీ కొన్ని అయితే
లభ్యమానాలు కొన్ని దొరకించుకొని కొన్ని
రాత్రి వేళ భద్రంగా దాచు కొన్నవి కొన్ని
తెల్లవారి చూస్తే ఎవరో ఎత్తుక పోయినవీ

పూర్వం తిరిగే విమానాలతో కప్పబడీ ఆకాశం బయటికి
ఇపుడు వదలిన డ్రోనులతో, మూతబడీ ఆ దారులు
సులభంగా దివికి చేరాలనుకొనే వారికి
రణభయంతో విజయంలో అనిశ్చితమైన స్థితులు

ఈ స్వేచ్ఛా సృజన కవిత క్లాజిక్‌గా నిలవాలని
హ్లాదమొ ! మోదమొ విజ్ఞాన లహరియొ
వికాసానుభవమొ! అనుభవ పరిమళాలొ
అన్నీ మన మంచికే ప్రవర్తితమయ్యేనా?

ఎవరిచేత? ఎంతవరకు? ఏ పార్టి! ఏ హోర్డిగా
ఏ సమయమేది జరిగేదీ తెలియని మదిలో కథతో

# 16. అభీష్టం

సమాజ హిత మతిని హేతు దృష్టితో
చేర్పులు మార్పులు జీవన స్థితులలో పరివర్తనం
సందేహాలు అనిశ్చితాలు అవరోధాలు అమాయకులు
ఎందరో తెలిసీ తెలియని జీవులు విచికిత్సలో వాదాలలో

వివేచనా ప్రకాశంలో తప్పని దవుతుంది ప్రగతి
సముచితమో ప్రయోజనమొ ! తప్పనిదవుతుంది
రెండు చక్రాలపై వెళ్ళే వాహన మవుతుంది సమయం
కళ్ళు మూసుకొనీ వచ్చిన నిశీథి చీకటి కాదనేరా?

వర్తమాన యశో బింబం ప్రగతిని సాధించేను
భిన్న శ్రేణులు తరగతులు స్థాయిలులో సమాజం
అందరినీ కాదని నెట్టుక రావడం కష్టం ప్రజాస్వామ్యంలో
బాధల బంధనల నుండి సత్వరం విముక్తి కోరుతుంది జనత

ఆలోచనలో అగ్ని జ్వాలాకృతి వహించేను
ఈ బూడిద రాసులలో ఏ వజ్రం దొరికేను?
గాలికి ఎగసిన బూడిద పటలం తెరగా మారేన?
శాంతి చర్చల వెనక జరిగే కాలక్షేప మొక విరామం

సాధారణ ప్రజలు తిరిగే బొమ్మలుగా మారేరా?
రాజకీయ చతురులు వెనుక నుండి కథ నడిపేరా?
అంతా రహస్యం ఆచరణంలో, ఏ పక్షానికా పక్షం పోటీ
వీథులు కర్ఫ్యూలో నిశ్శబ్దం నిర్మానుష్యం రోజుల తరబడీ

ఈ అనలానికి ఆవేదన మంటూ లేదు
ఎక్కడో ఒక దేశం ప్రాంతం అరాజకానికి గురి అయి
మనుషుల మనోబలాలను శంకిస్తుంది? మరుస్తుంది
వారి చర్యల అస్తితలను ప్రజలలో నిలదీస్తుంది

ఏ దేశం చెట్ల నీడన చేరాలను కున్నా
శాంతి ప్రియులున్నారు లేకపోలేదన్న ధీమాతో
అనుమానం పెనుభూతం వెనకనే వదలేట్లు లేదు
పిరికి తనం వదలి మనిషి వెలగ వలసి ఉంది

బోనులో ఎలుక కాదు చాపక్రింద పాము కాదు
మనిషి! అంతరంగ చేతనతో అనుభవ రమణీయం

# 17. అందే అవకాశం

మనిషికీ మనిషికీ మధ్య ఎడం సందులో
ప్రాణి ప్రవేశిస్తుంది వరదయొ? భయదమో

అతిథులు వస్తారని తలుపులు తెరచి ఉంచితే
భయానక స్థితిలో దొంగతనం జరిగేనా?

సాహస చర్యలకు ధైర్యమొక్కటి చాలు ఎదుర్కొనేందుకు
ఇది నగరం, దేనికయిన అవకాశం చిటిక వేసేలోపల

మనిషి మరచి నంత మాత్రాన ఏదీ ఆగదు
జరిగేది జరుగుతూ పోయేది పోతూ

అన్నిటిలో దేని విభవం దానిది బ్రతుకులో
ఒకదాని కొకటి ఎదురుగ మిత్రం శత్రు భావమయాలు
పార్టీలను బ ట్టి తారు మారులతో, ఎత్తులలో
బయటకు వచ్చి పై అగ్నిలా వీధిలో పరుగిడుతూ

అరపులు పలు దిశల అంచులు తాకితే
ఒంటరి తనం పోయేనా; ఏకాంతం నిలిచేనా?
వస్తూ పోయే ప్రజలతో ధైర్యానికి పెద్దపీట! లభించేను
సమూహ శక్తి శాంతికి మెట్లుగ తీర్చబడేను

ఏ స్థితిలోనూ మనుషులు దిష్టి బొమ్మలు కారు
నష్ట జాతకములకు మాత్రమే వర్తించే అనుభవం
అందరికీ పంచబడదు, ఎందరికో తెలియబడదు
తెలిసిన పరిచయం బోధలతో గాయాలతో అలంకృతాలై

పగిలిన అద్దం ముక్కల్లో ప్రతిబింబాలన్నీ ఒకటే
ముఖాకృతుల వెనక మనో నిలయం మాత్రం గుప్తంగా
కనిపించని అనుభవ దృశ్యాలు కలలో కనిపించవచ్చు
బాధల ముడతలు! గాయాలు మచ్చలు చూపవచ్చు

మనస్తత్వ విజ్ఞానానికి పెద్ద పీట వేస్తుంది ఆధునికం
అనుభవ లోకానికి కావలసిన అవకాశాలనందిస్తుంది
పరిపూర్ణమైన పరివర్తనం ఏ కాలంలో ఎవరికి సాధ్యం
సందేహం లేనిది నిశ్చయమైనది ప్రశ్నించే వీలు లేనిది

# 18. నవత తిప్పుతుంది

కారాగారం నుండి దైవ నిలయం వరకు
అచటి నుండి జీవన గుణ బంధంతో తన ఇంటిదాక
ఇది వాస్తవ చక్రం బ్రతికనంత వరకు వర్తమానంలో
సమస్యలలో బహుప్రకారాల తగాదాలు దారిలో గాజు ముక్కలు

ప్రజా తంత్ర మయిన రాజనీతి అయిన
ఇరు బుజాలపై కావడి కుండలు వలె,
బరువులు ఎక్కడి కక్కడ దేని కది సముచితం
ఎప్పటి కపుడు కాంక్షలు గీతలు దాటగ రాని ఆంక్షలు

ఎవరికి వారు నవజీవన రుచికెందరొ !
చూడాలనే పీక్కొని తినాలనే
తెలుపు ఎరుపు పసుపు ఆకు పచ్చ గీతలు
ఉన్నవీ తెలిసినవీ! పలు రకాల సూచనలు
జీవన సుగమతలో కల నిజమయ్యేనా?

గగనాని కెగసి పైకి ఎవరెస్టుకై ఉబలాటం
ముద్దు పెట్టుకోవాలనీ, తల నిమరాలనీ
కాలం తెలియని ఎప్పటి వారో పూర్వ బంధువులు
ఇంకా ఎందరొ సూర్యచంద్రులు తారలు మబ్బులు

ఎవరు ఒంటరి? సూర్యుడా? చంద్రుడా? చుక్కలా? మేఘమా?
మనిషియా? మనిషితో చుట్టూ పరివారమెంతో? ఆప్తంగా
చెట్టూ మనుషులు! అన్నిటినీ మించి కవిత! రస నిర్భరమై
అవగాహనలో సమానతలు మునిగిపోక అలలపై త

గట్టుకు చేర్చే జీవన రక్షణ కారణ కళాత్మకం
నిరంకుశం అణచివేత మృత్యు భయం లేని మనోజ్ఞం

ఎవరికేమి కావాలో అది ప్రసాదించే జీవ బలం
సహన శాంతి ప్రేమ కరుణ వీర భాగ్య హృదయ వరం

జీవిత మాగదు ఏ ఆదేశంపై ఏ నిర్దేశం పై
జీవన బంధం తెలిసేందుకు
మృత్యు రహస్యం తొలగేందుకు
మనిషి ప్రయత్నాలు! వికాస చరిత్రలో

కవిత మాటలాడుతుంది హృదయంతో
నవత తిప్పుతుంది మనసును పరివర్తనలో

## 19. పొంచి ఉన్నవి

దిశా కోణాలెన్నో! సమస్యకు సమాధానాలన్ని
అన్నిటికీ సమన్వయం సహభావంతోనే జరిగేను
అక్షరంలో ప్రబుద్ధమయి శబ్దంలో ధ్వనిత మయ్యేను
అర్థంలో గగనమయి భావనలో జనతతియై

మేధలో చరించే మేఘం, ఉదార చరితతో
గగనంలో తారాడుతుంది, క్రిందికి దిగాలనీ
చినుకులతో పరివర్తనకు వీలు నిస్తుంది ఆర్ద్రంగా
వశం కాని మెరపులు చూపే దారులలో సాగేను

జల స్పర్శతో భూమిపై సృజన అవతరించేను
నవ్య భావ ప్రపంచంతో ప్రజలో కొత్త జీవితం
చినుకులులతో నాంది, వర్షంతో నాటకం
ఆనందమొ భీబత్సమొ ఆమోదమొ ప్రమోదమొ వరదలు

అనలతాండమాగి జల నృత్యం మొదలయ్యేను
పంటల్ని గురించి వివేచనతో జనతతికి హ్లాదం
రోజూ చూచేవే భూమితో ఆకాశం దిశలు
చెట్లూ కొండలు నదులు దృశ్యాలలో మార్పులు

మనుషులలో శ్రేణులు శక్తిలో రక్తిలో స్థాయిలలో
వెలుతురు రేఖలతో ఇంద్ర ధనుసు విరిసేను
ఇది చేతి కందేది కాదు, చూపులో నిలిచేను
కొన్ని క్షణాలు సమయ మాత్రంగా సంతోషంగా

జలధి లోతును కొలవాలని బయలు దేరితే
అందుకోలేని అలలు ఎన్ని మారులో జార విడిచేను
ఇవి అన్నీ క్రమంగా దండగా మారేను, ఒకటిగ కలసీ
చూస్తే నేను ఒడ్డున కనబడేను, క్షేమంగా శాంతంగా

ఉదయం సాయం సంధ్యలు గురించి ఎవరి వివరణం
అవసరం లేనివి, పుట్టుకతో పరిచయం మనుషులతోనే

పెదవులపై మాటలు గాలిలో కదలే పూవులై
అనుభవ గుణ కళకు స్థానంగా నిలిచేను
మనిషి పక్కల పరిమళాలు విశ్వసించనీ సమాజం
పొగలు కాదు సెగలు కాదు వర్తమాన గాధలతో

హ్లాదం వేదన మనుషుల ముఖాలలో లోకంలోకి
దిగే! కోరికతో తలపులలో పొంచి పొంచి ఉండేను

# 20. గమ్యంలో వెలుతురు

రాత్రి లేకుండా చేక్కలకు స్థానం లేదు
ఎంత చీకటి ఉంటే దట్టంగా అంత మెరపులు
చంద్ర కళల బింబంతో హ్లాదకరమయ్యేను
కవితకు హృదయ బంధువు తెలిసి వచ్చేను

రాత్రి చీకటికి తోడుగా నిశ్శబ్దం
ఏదో ఒక ధ్వని లేకుండా ఎక్కడ ఉంది?
క్షణాలలో ఆకాశాన్ని ఆవరిస్తుంది
ప్రాణ శక్తి ప్రసారం పవమాన వాహనంపై

తమ తమ సాధన సంపదలతో సిద్ధంగా
అన్ని పనుల వారు ! ఎన్ని ఆలోచనలతోనో
పని పని కొక వ్యక్తి పాత్ర ధారి అయ్యేను
ప్రభాత ముఖం చూచేది మళ్ళీ రేపు ఉదయమే

మొట్ట మొదటి ఆకర్షణ భౌతిక జగత్తు నుండి
మనోమయం వరకు! "స్త్రీ" యే వివిధ పార్శ్వాలలో
అమ్మతో మొదలయి పత్నియై మహితయై
వీడని వామ భాగమై విజయ శక్తి కళయై

ఎంత తలచినా తలపుల కతీతమైనది
జీవితం! విశాలమై గభీరమై ఎదుగుతూ
ఇంకా ఎంతో మిగిలీ కవితల కమూల్యమయి
విజయాలను శిఖరాలను కనబడనివి బింబించేను

చుట్టూ మనుషులు! తీరు తీరు వాలకాలతో విధులలో
జాతి మతం కులం ప్రాంతం దేశం గుర్తింపులతో
నదిలో అలలవలె ఎవరి గమ్యం వారిది; ఎప్పటికీ
వెలుతురులో దారులు తప్పేవారూ ఉన్నారు

ఎవరి పాత్రల్ని వారు ముందుగ తెలుసుకోవడం మంచిది
పరిభ్రమణంలో వలయాకారంతో ఆ రోజు గడచేనా?
రేపటి ఉదయ బింబంకై వెదకుతూ తిరిగేరా? అంతటా
వర్తమానం చింతనలో భవిష్యత్తు యోచనలో ఎందరో

గతంలో పని తక్కువ, అదీ ఉండేది ఆ వెనకే సుదీర్ఘంగా
చీకటిలో గుర్తులతో ఇల్లు చేరేరా? మరి వెలుతురులు, అగమ్యం?

# 21. వంతెన వలె

అన్నీ చలనంలో భ్రమణంలో జీవన గమనం
సూర్యుడు చంద్రుడు చుక్కలు మబ్బులు పైన
చెట్టు మనిషి గిరులు కింద భూమిపై
వీటి సమన్వయంలో వ్యక్తి నుండి సమాజ సంరంభం

దేని కది అన్నీ తగు స్థానాలలో సుస్థితిలో సాగాలనే
చక్కగ జరిగి నంతకాలం ! చరిత్రలో సవర్ణాక్షరాలు
బ్రతికి నంత కాలం యశో రూపంలో సంస్కృతి దీపితమయ్యేను
ఆహారం వసనం ఆవాసం, విజ్ఞానం విజయాలలో

ఉండేది ఏదో ? పోయేది ఏదో? ప్రశ్నలకు తావులేదు
సంతోషం వెనకనే పొంచి ఉండే కష్ట నష్టాలు
ప్రయోజన పథంలో సుఖాలు లాభాలు విభవాలు
శ్వాసకు వేలాడుతూ “శాంతి” ని “ప్రేమ”ను కోరుతూ

వచ్చే తరాలకన్నీ భద్రంగా ఉండడమే, కోరడం
చివరి దశలో చేసే ప్రతి పనిలో అమూల్యాలు
ప్రవహించే సమాజం నీరు లాగ వ్యర్థం కాదు
నేలను తడుపుతూ దాహం తీరుస్తూ సార్థకం

అద్దంలో తన ముఖం మనసుకు ప్రియంగా
పక్కన మరొకటి చేర్చబడుతూ ఉండేనా?
చెట్టుకు కొమ్మ ఆశారూపం మరొకటి చేర్చబడుతూ
బ్రతికి నట్లుగ నిండుగ, నాలుగు దిశలలో నవం

ముఖంలో ఏదో లోపించిన వాలకం, కావలసిందే
బ్రతుకులో కోరికలు మిగిలి పోయినట్లు ఇంకానూ
కాలం గడచే కొద్దీ దానితో పాటు తాను ఒకటై
అనుభవ మర్యాదలతో అందని పరిణతానికి చేరువలో

తాను చేసిన తప్పులకు శిక్షలు తలుస్తూ
కాలం నిలిపిన బరువుల్ని బుజాలపై వహిస్తూ
జరిగే వన్నీ కార్య సాధనలో భాగాలే తనవే
యశస్సు కాదారమయిన అదృష్ట రేఖలతో

హేతువుకూ హేతువుకూ మధ్య వంతెనలా వివేకం
నిర్మాణమొక సామాజిక మహితం పొందేను బహుమానం

# 22. ఆత్మీయం

ఆయుధం మృత్యుభయంతో అలంకృతమవుతుంది
దీని ఆకర్షణ ఏ భేదం లేనిది, వాదం ఒకటే ఒకటి
ఇది శత్రుతలోనే కాదు, రక్షణలో కూడా ఉపయోగమై
భద్రతలో ఆదుకొనే నమ్మకంగా సన్మిత్రంగానూ

యుద్ధ విరామంలో మౌనంగా, నిశ్చలనం అమాయకం
మునియొ! రుషియొ! దీక్షా మతి ధృతి గుణంతో
ఎవరికైన కష్టంలో సహాయ పడే వర్తనలో ఆమోదంగా
శాంత జలధి మధ్యలో నిలిచి నావలా సహాయంగా

పిల్లలతో ఆడుకుంటుంది, పెద్దలతో వ్యవహరిస్తుంది
ఎపుడో ఒక మాట బయట పడితే రత్నంలా విలువైనది
దీనికి వ్యాఖ్యానం మనిషి మనిషి కొక్కొక విధంగా
ఎపుడో ఆయుధం ధ్వని వినబడుతుంది ప్రతి ధ్వనులతో

దారిలో శత్రువు కనబడితే చేయి
తన ఆయుధ బలం పైకి పోయేనా?
చరిత్ర పుటలలో మోహరించిన పుట లేకపోలేదు
ఇప్పటికీ కనిపిస్తే కాల్చివేత లేకపోలేదెచటనైనా

ఇది కొన్ని విషమ పరిస్థితులలో
విపరీతపు పోకడలలో, విడంబనలలో
మనిషిలో మానవత సుడిగుండం భ్రమణంలో పడీ
ఇది ప్రజాస్వామ్య చేతన ఘనీభూతమవడమే

రాత్రివేళ పగిలిన చీకటి ముక్కలు
దూర దూరమయి మనుషులుగా మారేరా?
చీకటి తప్ప మరొకటి ఎరగని తెలుపులలో మనసులలో
ఆయుధంపై కన్నీటి బిందువు! భూగోళాన్ని భ్రమింపజేసేను

అనల కిరీటంతో రణ రంగంలోకి ప్రవేశించిన ఆయుధం
చిట్ట చివర దశలో కరుణలో బాష్ప బిందువులు దండతో
మనిషి మూల మట్టంలో దాగిన రహస్య ప్రపంచం
బీజ భూత మైన మానవ గుణం వివేచిత మయ్యేనా?

ఈ విశాల పృధ్విపై విశ్వ మానవ రూపానికి
ఆలోచన దుస్తులలో ఆత్మీయం, ఏ పుష్ప ఫలమందించేనో?

# 23.మానస హ్లాదం

విశాలమైన హృదయంతో పెద్దలు
యుద్ధాలను హింసలను మరవడం మంచిది
స్నేహం శాంతి సౌఖ్య భాగ్య సార్థకంలో
లిప్తల మెట్లపై ఆరోహణం ఎంతేని మోదకరం

చూట్టూ మానుషాన్ని జ్ఞాపకం చేసే శిఖరాలు
మానవ సంస్కృతిలో భాగాలైన మనో రూపాలు
ఉదయా లెన్ని వచ్చి పోయినా మౌలికమొకటే
అనల కిరీటం బదులు పుష్ప మకుటం కోరేరు

ధూళికీ ధూమ పంక్తికీ చోటు లేనిదీ
అద్దాల మనో నిలయం! ప్రతిఫలన గుణంతో
బయట నున్నది సర్వం ప్రతిఫలిస్తుంది కూడా
దుష్క్రియాలోలమయ్యే ప్రమాదం లేకపోలేదు

జన జీవన ప్రకాశానికి విఘాత మేర్పడేను
నవ మానవ లోకాన్ని ఆశించే వారెందరో
ఎక్కడికో వెళ్ళాలని ఎప్పటి మనో రూపమో! కాని
జరిగేది తెలియని దయినా ఎప్పటికీ సిద్ధమవుతూ

ఇంద్ర ధనుసును ఎదకు హత్తు కోవాలనీ
మేఘ బృందంతో కలిసి నడవాలనీ
భూమి తలంపై ఉన్నవి అన్నీ పొందేందుకూ
నైతిక బల సంపదతో అస్తిత వెలగాలనీ

భౌతికంగా శ్రేయో రూపం కోరే మనిషి
ఆంతరంగా శ్రేయో భావనలో మనసు
ఈ రెండింటి సమన్వయ చక్రంపై బ్రతుకులు
భ్రమణంలో మనిషి ఉనికి సరికొత్త దిశగా

మట్టి అంటకుండా ఈ భూమిపైకి వచ్చిన మనిషి
మట్టిలో కలసి పోవడం చివరకు జరిగేను విచిత్రం
విభవాల విశిష్టాల సంకలనం ఈ జీవితం
అభిలాషను బట్టి అనన్యమై, అశాంతికి గురి అయ్యేను

విజయంలో గగన విహారేచ్ఛ ఒక సరదా
ప్రతి వ్యక్తికి ఇది, ఉత్సవ కళతో మానస హ్లాదం

# 24. ఉండేది వాస్తవం

కలహ సమర వాతావరణం వ్యవహార జగత్తులో
మిత్ర బంధు సంబంధాలు శ్రమతో వృత్తుల స్థాయిలలో
తీసివేత కూడికలను ఏ రోజూ గమనించేరా
ఏడాది కొక మారు ఉగాది! శాస్త్రీయంగా లెక్కలతో

గది నుండి గదికి జూదంలో పట్టుదలతో
ఇప్పటికీ హార్సు రేసు ధర్మరాజు పాత్రల బింబాలు
మనుషులలో ప్రేమ కరుణ వీర శాంత రూపాలను
నిరంతర యత్నాలలో అతిశయ విడంబనలెన్నో!

వీధులలో నినాదాలు వేగంలో ప్రమాదాలు
బ్రతుకులో వివాద పక్షాలెన్నో! అన్ని విరోధాలు
విధ్వంస చరిత్రలో మనో గుణంతో పాత్రలు
భౌతిక స్థితులకు మానస రూపాలు సహాయం

యుద్ధ స్పృహలో మారణ చర్యలు వెలసేను
భిన్నమతుల విషాద దృశ్యాలలో అల్పోహాలు
ఎవరికి వారు తమ తమ అంచనాలతోనే
నిర్ణయాలకు వచ్చేరు, నైరంకుశ కాంక్షలతో

కులం మతం జెండర్ ప్రాంతం ఇంకా ఎన్నిటితోనో
చీలికలయి పేలికలయి వాటిని జెండాలుగ మార్చేరు
ప్రజాస్వామ్య వేదికపై అందరికీ స్వాగతమయినా
పరస్పర విభేదాలతో వివిధ పక్షాల శాఖోపశాఖలు

హేతువును గతం వైపు గురి చేయబడేను
స్వశక్తి ప్రదర్శనంలో వర్తమానం ఎదురుగా
అమాయక ముఖంతో భవిత పొంచి పొంచి
ఈ మూడు ప్రభావాల కాలం, మహా విశేషం

ఈ స్వేచ్ఛలో రోజొక ప్రశ్నకు జవాబు కోరేను
కాలం కనబడనిది, మహా మాంత్రిక రూపంతో

ఏది ఎపుడు జరిగేదీ తెలియదు, వెలిగి పొందవచ్చు
జరగవచ్చు చెదరవచ్చు క్లాక్‌లా హృదయ స్పందనతో
అనుక్షణం నిరంతరం మానుష తేజో రేఖలతో
ఎప్పటికీ మిగిలి ఉండేది తప్పనిదీ, వాస్తవ మొకటే

స్వేచ్ఛా కవిత్వం - X - 140

# స్వేచ్ఛా పవనం

మాదిరాజు రంగారావు



2025

రసధుని

సాహితీ పరిషత్తు

శాంతినగర్, హైదరాబాద్-28.

# స్వేచ్ఛా పవనం - 1

ఎన్ని స్థితుల సంకలనమో ! మనిషి జీవితంలో
శ్లిష్టమొ! సమాంతరమో! బహు సందర్భాలలో
తలలపై మణి మకుటాలు ! మారిన వెన్నో !
అట్టడుగున దేశ ప్రజల నొసట ! రాతలవే!

బుజం బుజం కలిసి నపుడు బల మధికం
మాటలవే! ఉదయ కిరణ పంక్తుల వలె
తెలియని గుప్త రేఖల వలె ఇప్పటికినీ
మానస చేతన తోనే గుణాపూర్ణ జయం

అర చేతిలో జారిన బాష్ప కణంతో సమం
పుష్పమవొచ్చు తోడుగ అనల లవ మెగర వచ్చు
దేని కయిన అంజలి ఘటించి ఉండ వలసిందే!
మంచి చెడ్డ సంగతి గగనంలో తేలుతూనే ఉండేనా?

తన చుట్టూ సెగలతో కణకణలాడే కొర కంచులు
ఈ సంరంభాన్ని ఆపే యత్నంలో మనుషులు
అనల గోళ భ్రమణ గతిని నిరోధించాలనీ
మంచు కొండ లాగా పరివర్తనం జరగాలనీ

రాజనీతి తంత్రంలో భాగమయిన జీవితాలు
కలల కేమొ కానీ ! కల్పనల కవకాశాలు మాత్రం
ఉండవు! కఠిన శిలా ఫలకం వలె
పరచ బడేను శిల్పంకయి ఎదురు చూచేను

ఎవరయినా ఎచటయినా తర తమ భేదం లేకుండా
బాధలు వేదన లొకటే! మోదం ఖేదం మానసికం

పుట్టకతో భూమిపైన పడే అడుగులతో ఏర్పడే
సంబంధం అనుబంధం సామాన్యం కాదు విశేషం
ఎవరి ప్రత్యేకతలు వారివి భిన్నమయిన కథలతో
వ్యథాభరితమైనవో, సుధా కలితమైనవో!

# స్వేచ్ఛా పవనం - 2

ప్రతి తరం చిన్నలు కానీ పెద్దలు కానీ
మార్పులు సహజంగా అంచెలు అంచెలుగా
ఓర్పులు చెదరేను, మార్పులు సాగేను
నైపుణిలో మార్పు, నిశితంలో నేర్పు

ఎవరికి వారు నీటి పాయల వలె
విడిపోవడం వేరు దిశలలో సాగడం
కొత్త దనంతో మనో జగం ! వికాసం
ప్రజా స్వామ్య చేతనతో మానుషీయం

భూమిపై అణువణువును ఆక్రమించాలని
నింగిలో దిశ దిశలో కీర్తి నాటాలని
మంచి చెడును గ్రహించక తప్పనిదీ
మార్పులో! మూలాధార బలంతో

వారసత్వ చిహ్నలతో భూషితమైన మార్పులు
కొత్త దనంతో దార్శనిక దృశ్య పరంపరలతో
ఏ రోజూ నేర్చుకోవలసింది ఎంతో రాసులుగా
చేక్కలెన్నో అన్ని, మనుషుల శ్రమ జీవన కేతనాలు!

నడచే మనిషికి కాలమయాలు సమయాలు
ఎదురు పడక తప్పదు! పగళ్ళు రాత్రులు
మంచి చెడ్డ విభజన రేఖ లెన్నో! బ్రతుకులో
ఎన్ని రంగులలోనొ! అలంకృతాలయి! పనులలో

స్టెతస్కోపు లేకుండా గుండె చప్పుడు
వినకలిగే దెచ్చట? ఒక కవితలోనె

చెప్పకూడని వెన్నో! చూడరాని వెన్నో
మనసులో దాగినవీ కలల లోనె బయటికి
ఇక ఎవరి మీద కోపం ఇక ఎవరికి శాపం
నా పైనె నాకా? శత్రుతలో ఇక మేల్కనడమే

# స్వేచ్ఛా పవనం - 3

ముందు కనిపించేదీ కనబడీ కనబడక
అద్దంలో తన ముఖం అందంగా, సార్థంగా
తరువాత చెట్టు నీడ, కప్పిన బ్లాంకెట్‌లా
ఆపైన బయట పడే, ముఖం కయి అన్వేషణ

ఎక్కడ ఉంటేనేం? పుష్ప పరీమళం నుండి
తప్పించుకునే దెవరు? ఎవరికి తెలుసు నసీ
మాటలో చూపులో చేతలో తన ఊహలో
మనో వేదికపై పాటలో కవితల ఆకర్షణలు

శుభ్రంగా శుచిగా బయట పడే మాటలో
ఉదయం స్వర్ణమయంగా, దొరుకుతుంది
వెన్నెల రాత్రి మబ్బు నుండి చంద్రునిలా
చివరకు మనిషి! ముఖంలో దోబూచు లాడేను

దప్పిక తీర్చే నీరు! ఈత రానిది ముంచేను
దైనందిన జీవితాలలో ఉపయోగ కరం అయినా
స్పృశిస్తే దగ్ధం చేసే అగ్ని, నిర్దాక్షిణ్యంగా
నీరు నిప్పు రెండు కండ్లుతో బ్రతుకంతా

తన కంటికి కనిపించక పోయినా నేరుగా
ఆశా రూపాలతో కవిత! సంపన్మయంగా
స్వర్ణ రజత భావనా బంధుర మయి
బ్రతికి నంత వరకు ఆభరణాలు అమూల్యాలు

ఎవరి నిర్ణయం తప్పు! ఎవరి అభిమతం మెప్పు
ఎదురుగా ఉన్న దిశలెన్నో? అన్ని ఆశలు
కాలాంతరాన విలువలు పెరుగుతూ పోయే
ఆభరణాలను కోరే ముఖంకై అన్వేషణలో

లేనిది కోరేను మనో జగంతో లోకం
తన కంటికి కనిపించనివి వ్యక్తిలో సంపన్మయం

# స్వేచ్ఛా పవనం - 4

మహా వర్షంలో వరదలయినా పాయలుగా
గ్రీష్మంలో పరి తప్తమయినా, నాల్గు వైపుల
శిశిరంలో శూన్య బంధువయినా, తత్కాలం
మట్టిలో విత్తు! స్వేచ్ఛా భావ జగంతో వేచి

ఎన్నిటిలోనో  సృజన గుణం ప్రకటిత మయ్యేను
దేని కది మిన్నగా స్వతంత్రమయిన రేఖలతో
ఆచరణంలో తన దయిన  వికాస ముద్రలతో
మానవ జీవన రూపాలకు సమ గతిలో

గుడిసె ముంగిట అవతరించవచ్చు
మేడ వైపున ఆవహించవచ్చు
ఏ భేదం లేకుండా సమ దృక్పథంలో
చూచే మనుషులలో, కళకు దీప్తి నొసగేను

పుట్టుకతో ఏర్పడిన సమాజ బంధం దృఢమయి
అడుగులతో నడకలోని, నడత భూమి వశమయి
మహా సృజన రచనతో విరాట్ రూపం తలపించేను
ఆయువు ఉన్నంతవరకు హ్లాదకరం స్నిగ్ధమయం

మానస వేదికపై జీవన గమనంలో స్వేచ్ఛ
మానవ భూమికలొ వైచిత్రిని చూపెడుతుంది

దీపమై కదలే మనిషి నుండి కాంతి మానవమై
భయాన్ని దూరం చేసేను, ధైర్య గుణం నాటేను

సంతృప్తి లేని గగనంలో విశ్వ విహారణం
తత్కాలిక మయింది, శోభాకర దృశ్యం లోనే

భూమిపైన మట్టిలోని సృజన సుందరతను
ఆచరణంలో గుర్తు పెట్టు కోవలసినదే అన్నీ

ఆచరణంలో స్వేచ్ఛ అగ్నిమయమయ్యే ప్రమాదం
ఎటు నుండైనా రావచ్చు! భస్మ రాశి నిలపవచ్చు
జలద చలనం మానవీయ అవసరమయినది
రాక తప్పని ప్రాణశక్తికి అమర రూపం ఇచ్చేనా?

# స్వేచ్ఛా పవనం - 5

ఆచరణంలో స్వేచ్ఛ రాజ్యాంగంలో భద్రంగా
అక్షర పద పంక్తులలో తళతళ మెరుస్తూ
ఈ మాత్రం స్నేహ సహన శాంతి బంధాలకు
ఆలోచనలో అద్దాల కేసు కాకూడదు ప్రజాస్వామ్యం

ఇది చేయలేని పనులను, చేపడుతుంది సామ్యవాదం
అందని వాటిని ప్రజలకు చేర్చే సాధనం సుస్థిరం వ్యవస్థ
మానవ హక్కులతో జీవన గమనంలో పరిమితాలు
వలయాలు భేదించడమొక సాహసం! అనుభవంలో

విధి నిర్వహణంలో బాధ్యతల పరిపోషణలో
లోపం! పోరాటాలకు సంకల్పింపగ చేసేను
అనుభవ చక్రంలో వాస్తవ రేఖలపై గమనం
సమాజ స్థాయికి చెందిన అనేక సమస్యల కాకరమై

ఇవి మనుషుల వ్యక్తిత్వాల చేతనే పరిష్కృత మయ్యేను
ధరణిపైన వాస్తవ దృశ్యంతోనే అంతా
కల్పనలో కమనీయం దివికి చెందినదీ
మనో జగం మాత్రం ! రెండిటికి అవకాశం

పవమాన లహరులపై వర్తమాన క్షణాలు
తమ దాకా రావాలని వ్యక్తుల నిరీక్షణం
ఇవి పరిమళ భరితాలై! మానవ హక్కులతో
వ్యక్తి స్థాయిలో సమాజ శక్తిని చూపేను

నేటి ప్రభావ రేఖలతో భవిత! రూపు దిద్దుకునేను
రాజనీతి ప్రజలందరి సొత్తు! ఏ ఒకరిది కాదు
స్వార్థంలో బంధించబడీ స్వేచ్ఛను కోరేను
ఇది నవ నిర్మాణంలో తప్పని భాగస్వామ్యం

కనిపించని రూపంతో పవనం! ప్రభావ శక్తులు
కాలాని కొదిగినవీ! సంఘానికి చెందినవీ
స్నేహం కలహం సహనం సమరం, నాణేనికి చిత్తు బొత్తు

అనవసరాల్ని బట్టి! విలువలు పెరుగుతూ తరుగుతూ పోయేను
ఆటలో గెలుపుకై యత్నం అనిశ్చయం
కవితలో స్ఫూర్తికై మదిలో అనవరతం

# స్వేచ్ఛా పవనం - 6

విలపనం సాయం సంధ్యకు నప్పేనా?
ఆమోదం ఉదయం సంధ్యకు ఒప్పేనా?
రహస్య పేటికి చీకటి సరిపడేనా?
అన్నిటికీ కవిత తనవిగా స్వాగత మిచ్చేను

మంచు తెలరలు అడ్డంగా దట్టంగా క్రమ్మినా
చీకటి రాత్రులు దారులేవి కనబడక పోయినా
కాలం ఆగదు! క్షణాల అడుగులు ఆగవు
నవ్యతపై అభిమానం చెదరదు, ఆ ముందునకే!

నీలి మబ్బు నుండి వర్ష ధారా ధుని గమనంలా
గిరి శిఖరం నుండి రాళ్ళపై దూకే జలపాతంలా
ఉన్న సంపదలకు కొత్తవి చేరేను మార్పులలో
అభిరుచిలో హార్దికమైన బలం పెరిగేను

ఇది నవ్యత రాకతో ఎంతో కొంత ఉన్నది మాయమయినా
దృశ్యమాన మయ్యేను ప్రజల జీవన ప్రమాణం
తరం నుండి తరానికి సూత్ర పంక్తిలా సాగుతూ
బరువులతో బాధ్యత పెరగడ మున్నదే

ఉదయ కిరణంతో పాటు బయట పడిన
సామాన్యుల ముఖాలలో శూన్యం స్పష్టంగా
ఇది దారుణం! ఉండకూడని, యధార్థం
ఇది ఎండిన చెట్టు కొమ్మలా! దీనంగా

ఈ విషాద ముద్ర! ఏ విధంగానూ ఈ స్థితిలో
నడప చేత కాని ప్రభుతకు నిదర్శనం
ఉన్న దానిపై చూపులతో ప్రగతియే లక్ష్యం
విధ్వంస కాండలలో ముక్కలు మళ్ళీ అమరేనా?

కవితలో సానుభూతి హృదయ స్పందనలనే కాదు
కర్తవ్య పాలనా చణతను కూడ సూచిస్తుంది
ఈ నిరీక్షణ మెవరి కోసమంటే? వ్యక్తి వికాసంతో
సమాజ నిర్మాణం, నైతిక శక్తి నిరూపణమే కావలసీ

అంకిత భావంతో గమ్యం చేరే సంకల్పం
యత్నంలో అనుభవ సుందరతను చూపడమే

# స్వేచ్ఛా పవనం - 7

ఊరు నగర జన పద స్థానాలలో
అడవిలో చెట్ల కొమ్మల లోనో
గోడల చాటునో బండల వెనుకనో
పొదల మాటనొ నీడల ముసుగులోనో

పొంచి ఉన్న మృత్యు రేఖలు స్ఫుటంగా
నాటకంలో పాత్రల వేషాలలో రహస్యంగా
ఎపుడు! పైబడేదీ దూకేదీ తెలియని విషమమైన
స్థితులు! జీవన వాస్తవ చక్రంలో పడి నలిగీ

ఇది స్నేహ సుందర మయిన పవన వీచి
నిజం తెలిసి భయం వదలిన స్వేచ్ఛా నవం
ఇది అభినవ చేతన కోరే కాలం గుప్తంగా
విజయంలో ముసుగులు వదలిని సహన తేజం

అక్షర వశమై పద వికాసమై, శిల్ప శోభతో
నిశీథి హ్లాద పూర్ణమై, వెన్నెల ఛత్రంతో
పగలయితే! గుణ వర్తన వేగం విభవంతో
కవులకే కాదు అందరిదీ సహృదయామోద కరమైః

ప్రాథమిక పౌర హక్కులు గాలిలో తేలుతూ
అందని ద్రాక్ష పండ్లు కాకూడదెవరికీ
వ్యర్థం కాకూడదు, సార్థం కావాలి బ్రతుకులో
మార్పులలో కవిత కానిది లేదు, ఉండదు

శిశిర మస్తకం పూల దండ ధరింప వచ్చు
వసంత హృదయం ఎడారిలో ఒయాసిస్ అవచ్చు
ప్రకృతిలో దృశ్యానికి భిన్నంగా జీవిత వాస్తవం
దేనికదే సాటిగా ప్రత్యేకతలతో విశిష్టమై

ప్రాథమిక హక్కులు గాలిలో తేలుతూ పోయేనా?
కవితకు నేపథ్యం భూమికగా వర్తించేనా?
ప్రతీకలలో ప్రకృతి అపరిహరణీయంగా
మనస్తత్వ విశ్లేషణల కవకాశం దొరకేను

# స్వేచ్ఛా పవనం - 8

తన ముఖం అద్దంలో చిత్రంలో శిల్పంలో
వివిధ కోణాలలో నిబద్ధమై కనిపించేను
సంతోష స్వాంతం ఒక అనుభవ ప్రియం
ఇది అక్షర దర్పణం ప్రతిఫలన గుణంతో

వర్తమాన పవమానం ప్రాణాల కాధారం
వ్యథాభరిత లోకానికి శాంతి సమర్పకం
భూమి తలం నుండి పైదాక జీవులకు ప్రాణదమై
ముఖ్య పాత్ర వహించేను శుభ్ర పరుస్తూ ఆవరించేను

జీవశక్తి ప్రసార రేఖలతో సంపన్న మయింది
కంటికి కనిపించని రూపంతో ప్రభావ మహితం
ప్రాణానిలానికి దేవతాతత్వం సిద్ధించేను
ఆత్మ రూపంతో ప్రాణినీ ప్రకృతినీ కాపాడేను

కదలికలో కల్మష హరం
వర్తనలో పవిత్ర గుణం
వ్యక్తులలో స్వచ్ఛతను కూర్చేను
సంఘంలో నైతికతను నిలిపేను

సృజన చేత ఆభూషితమయిన కవిత
స్పందనలో ప్రాణితమయి నిలిచేను
ఇది స్వేచ్ఛా జగత్తులో జరిగే ప్రకారం
సౌందర్య కళాలోల సూక్ష్మతల నొలికేను

పూలతోట పచ్చనైన చెట్టు పొలం అన్నీ
మానుష జీవన స్థాయిల గ్రాఫ్‌ను పెంచేను

మస్తిష్కంలో మేధ నావహించి అందని అతీతం
దైనానికి చింతనలో సంకేతమై నిలిచేను

కొందరిలో నిశ్చయ భావనతో ఆకర్షించేను
ఎందరి లోనో ఊగే ఊయలగా భయ భావం
వాతావరణంలో మార్పులతో "స్నేహ వీచి"
అపుడపుడు విషమ స్థితిలో నుండి గట్టెక్కించేను

వెనుక నుండి శ్రమ జీవన దృశ్య సమాజం
ప్రభావాల నెదుర్కొనీ, బయట పడేనూ చలనంలో

# స్వేచ్ఛా పవనం - 9

మనిషి ఉనికి మూలం మనిషే ప్రత్యక్షంగా
జగత్తులో ఉన్న వస్తువు లన్నిటిలో
బ్రతకడానికి కావలసినవి మాత్రమే
వారికి స్వీకృత మయ్యేను తత్కాలం

ప్రతి దిశలో ఎదురయ్యేను ప్రశ్నావళి
చుట్టూ ఉన్నవి తిరిగేవి! తిండి! తిప్పలు! ఆవాసం
ప్రవాహాన్ని దాటించే! ఈతలు పడవలు వంతెనలు
అన్నిటిలో ఆరంభం మనుషుల ప్రజ్ఞ తోనే!

దేనికది పలు భేదాలతో పరీక్షలకు గురి చేసేను
అగ్ని పరీక్షలు తప్ప అన్ని విధాలలోవీ
పనిలో ఉన్నప్పుడు కూడా బ్రతుకును గురించి
విరామ సమయంలో విశేష విషయాలపైన

అవసరమైనవితో అంతగ అవసరం లేనివీ
సంచయం, సకల సంకలనం! తన చుట్టూ
అధికం ఆధిక్యం చూపాలన్న ఆనందంతో
మనుషులతో మనిషి, ఎవరికి వారు ఆశా జీవులు

ఒంటరి వలయంతో పరిభ్రమణం సాగించేనా?
కాలం గడవడం ఆహారం కోసం తిరగడం లోనే
కొత్త రోజు కొత్తదనం కై ఆరాటం
ఏ మనిషికామనిషి అన్వేషణలో సంపాదనలో

కఠినమైన జీవన చలనం మేలులో సుఖం భాగ్యంకై
నడచే శిలాకృతులుగా, తోచేను! అడవిలో

దేని కయిన ఉన్న సమాజాన్ని వదలి
ఎక్కడికి? దేని కోసం? ఎవరి కోసం? ప్రశ్నలు

అవే ! అప్పటి నుండి ఇప్పటి వరకు
ఎప్పటికిని మునుముందు కూడ అవే
దీని కోసం కలహం సమరం బాధలు గాథలు
ఇప్పటికీ మారుమ్రోగుతూ "ఆర్థికం" చరిత్రలో నుండీ

# స్వేచ్ఛా పవనం - 10

మనిషిలో మానవత చెదరి పోనంత వరకు
మనసులో నిరోధాలు విరోధాల కవకాశం లేదు
ఏ రోజూ సూర్యుని ప్రమేయం ఉండవలసిందే
ఆగమనం నిర్గమనం తోనే, రోజుకు అస్తిత

మనుషులు కోరేరు బ్రతుకులలో నిశ్శబ్దంగా
ఒక చేతిలో పూవు ఒక చేతిలో ఫలం
ఇవి కళకూ దార్శనికానికీ ప్రతీకలయ్యేను
ఏ దేశమయినా ఏ మనిషి అయినా సూత్రం ఒకటే

అర్థం చేసుకునే గుణాలు మార్గాలు వేరు
భవన మొకటే! అంతస్తులెన్నో! యజమానులందరు
మనిషి మనిషికీ కథలు వేరు వేరు గమ్యాలతో
తన విషయం కన్నా మరొకరి స్థితి పైనే దృష్టి

ఒక వైపు నుండి వికాసం, ఇంకొక వైపు నుండి విధ్వంసం
రెండూ జరిగేవి! ఏదీ ఆగదు! సమాజ గతిలో
వ్యక్తుల స్వార్థంలో సమాజ సంబంధాల తీరులలో
ఎన్ని చెప్పినా! ప్లాట్‌ఫార్మ్ ఉండే నిలయం కాలేదు

స్వేచ్ఛా పవనం స్పృశించని దిశ లేదు
స్వేచ్ఛా భావన తెలియని మనసు లేదు
ప్రతి పనికి దాని వెనుక ప్రకృతి దృశ్యం
మనిషికి ప్రేరణగా, ఫలితంపై హేతువుతో

మాటలో తీవ్రతలో మనోగుణం ప్రకటితమయి
చర్యలో వేగంతో ఫలితం తారుమారయ్యేను
చొచ్చుకొని సాగే దూసిన బాణం
చెవి పక్క నుండి దూసుకపోయే తుమ్మెద

రెండూ తమ తమ విధులలో సమానమే!
నిపుణతలు వేరు వేరు; విజయ భావనలో

సంక్లిష్ట స్థితులలో స్నేహ వీచియై పవనం ఆగమనం
స్పందనలో హృదయానికి ఆనందంలో శబ్దం రాగమయం

# స్వేచ్ఛా పవనం - 11

వస్తువుల నుండి బ్రతుకుల వరకు దేనికది
ప్రత్యేకతలతో వివిధతలను చూపేను
వైవిధ్యంలో దేనికది సాటిగా నిలిచేను
దేనికదే వేరుగా అన్వయ శోభను పొందేను

విహగం నడవలేదు, మనుషు లెగర లేరు
ఈ లోపం పూర్ణతకు క్షతి కలిగించేనా?
మనుషులే స్థాయిలో ఎంత మహనీయులయినా
మరో ప్రాణి ముందు తక్కువ అవడం అభాగ్యం

కవిత పుష్పక విమాన సమం
ఎందరి కయినా సదవకాశం కలిగింది
ఇందులో తానొకరే పయనించాలని
మనుషులలో కోరిక ఎవరికి వారు గుప్తంగా

పరిసరాల ప్రభావంతో బుద్ధి బలంతో
సృజన కళా రూపం వాస్తవాల్ని అందుకునేను
ఏ ఉద్యమ మయినా అసహనం వైరంతో
హింసకు పూనుకోవడం ! మృత్యువు నాహ్వానించడమే

పైకి సుందరమయిన స్నిగ్ధమైన వాతావరణం
ధిక్కార స్వరంలో ఉద్రేకం ఉద్వేగం జమిలిగా
రాజనీతి జోడింపబడీ ప్రమాదకర మయ్యేను
ఆలోచనతో ఆచరణంలో నైతికం, వీడరానిదీ

వెలుతురులో స్ఫుటత ! చీకటిలో దాపరికం
అందరికీ అవసరమైనవి అశాంతి సమయంలో
అశాంతి నెవరు కోరతారు; ఇష్టంగా
హింస నెవరు అవలంబిస్తారు, విషమ స్థితుల లోను

నీరు నిలిస్తే చెరువు, ముందుకు సాగితే ప్రవాహం
రోజురోజు తరిగే ఆయువలో పొందేదే ఎక్కువ
హంస వాహనంపై పయనం! రెక్క లొచ్చిన కవితలో
ఏదో సాధించిన సంతృప్తి! కల్పనలో మానసికం

కలహ సమర దృశ్యం! శబ్దాకృతి పొందేను
ప్రేమ జాలి సానుభూతి గుణంతో సన్నాహం

# స్వేచ్ఛా పవనం - 12

స్వచ్ఛమయిన వేగవంతం తీవ్రతరం అయిన ఆలోచన
జన హిత కరమయిన పనిలో అవసరం ఆచరణం
చారిత్రక పరిణామంలో భాగంగా వర్తించేను కవితలు
ఉద్యమంలో నైతికం ఆందోళనచే కొంత సార్థక మయ్యేను

కవులలో చిన్న పెద్ద పాత కొత్త భేదాలు లేవు ఉండవు
తానున్న కాలానికి వ్యాఖ్యానమై జన ప్రియాత్మకమై
సమాజ తత్పరతతో లక్ష్య సాధనలో నిమగ్నమై
రానున్న కవితకు కావలసిన సరంజామలో నవ్యత

మనిషి జీవితం శ్రమ జీవన శ్రేయో యుతం
గమ్యంలో దిశ లక్ష్యంలో ఆకాశ విశాలతతో
ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరునికీ హక్కులు,
రాజ్యాంగంలో భద్రంగా ప్రయోజనకరంగా

మాటకూ వ్రాతకూ ఆకరం, అక్షరం తెలిసిన వారికి
చేతి గీత నొసట రాత నిఖిల మానవీయమై
రూప పరీమళాలతో లాగే పూల నెవరు విస్మరిస్తారు?
తాకి నంత మాత్రంలో మండే నిప్పు నెవరు మరచిపోతారు?

తనకు నీరు చాలునని జల హృదయం మరచేరా?
స్వార్థంలో వ్యర్థంగా పనికి రాని పనులెన్నో?
సూర్యుడు ఉదయం, నిశీధి వెన్నెల చుక్కలు అన్నీ
ఉండేవే! వేళకు రావలసిందే, ఆశా ప్రతీకలు

ఉద్యమం నడచే సమయంలో కలహ రాగం తప్పనిదీ
అనుభవ దృశ్యాలను వీడే! ప్రశ్న లేదు, ఉండదు
దివి గురించి కల్పనలో చింతన చేసే మనుషులు
అతీతం గురించి అభిప్రాయ భేదాలెన్నో!

బయట ప్రపంచంలో విజయకేతనంతో నిబద్ధులు
ఇది ఎవరి సొత్తు కాదు! సార్వజనీనం ! నిఖిల మానవం
దొరికింది అందుకుంటూ పోవడమే జీవితం
ఇచ్ఛా శక్తితో స్వేచ్ఛగా, శాంతి చక్రంపై నిరంతరం

సువర్ణ కవచంతో హృదయం దేని కయిన సిద్ధంగా
ఉద్యమ సందర్భాలతో చరిత్ర విలువలు పెరిగేను మార్కెట్‌లో

❀

# స్వేచ్ఛా పవనం - 13

చీకటి నుండి ఉదయం విమోచనం కాగానే
బయటికి దృష్టి పడగానే కనిపిస్తుంది
పచ్చని చెట్టు దగ్గరనో దూరానో మనోమయమై
ఇంటి ఆవరణంలోనో ! ఎట్టెదురు గనో

ప్రకృతి నుండి ఉపయోగిత! ఎందరికో! అందరిదీ,
మనిషిలో నవ మానవ తేజం విరిసీ! పరిమళ భవమై
ఇంటి నుండి మొదలయి ఈ జీవితం
మనోనుభవ రూపం వాస్తవమయి! ఆ రోజుకు

వివిధ సందర్భాలలో ఇతరుల ప్రమేయాలతో
దృశ్య ప్రపంచం ఎదురు చూచే పనులలో
ఒక రోజున స్వస్థలం నుండి
అంతరిక్ష యాన విజయ పథం గగనంలో

గతానికీ నేటికీ దూరం పెరిగేను
ఇది వర్తమాన లహరులపై మానవ జీవితం
విజయాలనాశించే, మనోవేదిపై చర్చలు
మానుష వ్యక్తిత్వంలో! కొత్త మలుపుతో

భూస్థలం నుండి అంతరిక్ష శోధనలో
నిర్వహణ క్యాబిన్ వరకూ సూక్ష్మ సూక్ష్మంగా
వ్యక్తుల చేతులలో మానవ స్నేహ బంధం
మస్తిస్కంలో ప్రయోగ శాల! మేధా విలసనంతో

ఇది రాజకీయ జటిలతలు లేని విజ్ఞానం
భౌతిక మానస వ్యక్తుల కలయికచే అనుసంధానం

చెట్టు నీడనో! పొదల చాటునో! చరియలలోనో
పొంచి పొంచి ఉండే మృగాలు ! వివిధ గుణాలతో
ఆపదలకు గుర్తులు ! విపదలకు నెలవులు
మనుషులలో బింబించే ప్రమాదకర ప్రాణులు

వీటిని సర్కస్‌లో వాడుకొనే వారూ ఉన్నారు
వినోద ప్రదర్శనంలో చూపే వారూ ఉన్నారు

# స్వేచ్ఛా పవనం - 14

తల ఎత్తి చూస్తే ఉదయం ఆకాశం పిలుస్తుంది
విలాసానికో వినోదానికో ముచ్చటకో మురిపానికో
అయితే మనుషుల కాళ్ళు! చేతులు! ఎగుర లేవు
వాహన మేదో సరి అయింది చూచుకోవలసిందే

అవీ కొంత దూరం మాత్రమే ఉపయోగం!
నడకతో పాటు నడత అంతర్నిహితమై
కవులతో మాటలాడాలనీ గాలికి ఉబలాటం
ఉచ్ఛ్వాస నిశ్వాస పంక్తులతో కవిత ఆప్తమయ్యేను

జ్ఞాపకాలు గాలికి బూదియై ఎగిరి పోయినవై
నిప్పు కణాలుగా మారేను కదలేను కొన్ని
అనుభవాలు పూలుగ మారి శాంత పరచేను
రోజు కొక మెట్టు ఆరోహణలో నిశ్చయమై

ఇది జీవిత కాలం సాగేదయినా
అంతా కొత్తగా మానసికానుభవ బంధంతో
సహన శాంతి కరుణ ప్రేమ ఉత్సాహంతో
గమ్య స్థానంలో సమాజంలో, సందర్భంతో ప్రత్యేకం

కాస్త దూరంలో నది! పతాక వలె రెపరెప లాడుతూ
మానవ పయనానికి ఏ అడ్డు ఏ ఆంక్ష లేదన్నట్లు
నా చుట్టూ చెట్టు తీగెలు ఉత్సాహానికి హేతువులై
హేతు పూర్ణమయిన జీవిత కాలం సుందర వాస్తవమై

కవితకు అనుభవ శాలీనత అనుభవ పరవశతలకు
అవసరమవుతుంది ! ఎవరు కోరినా కోరక పోయినా
కవిత్వ వాతావరణంలోకి ప్రవేశంతో అచట నిలవడం
సాధారణ విషయం కాదు, మనోజగం స్వచ్ఛత ముఖ్యం

శాంత రూపంతో హృదంతరభావ స్నేవహ గంధ వీచి సదా
సమాజంలో! ప్రతి పౌరుని విధి! ఇది విశ్వమయం! ఉపదయే

ఆదాన ప్రదాన చర్యలతో కథల జీవితాలు
ఎక్కడి కక్కడ పరిమితులలో నిలిపేవీ నడిపేవీ

# స్వేచ్ఛా పవనం - 15

విభేదాలు పీడన హింసలు క్రోధం ప్రతీకారం ఒకదాని నొకటి
కలసి అధికారం నిరంకుశం, రెక్కలపై పై కెగరాలని
ఇంకా ఇది నిశిత తీవ్ర వేగాలతో మరపున బడిన
కర్తవ్యం, మానసికంగా సంఘర్షణ నుండి సంహరణం

నెత్తురు చేక్కలు కనబడితే వీర భావోన్మీలనం
మనిషి మనసు జ్యోతీరూపం! కావచ్చు, నవం
రక్త తర్పణం వదలే వారూ లేక పోలేదు
సమాజ సందర్భ మొక క్షుభితాశ్రు కల్లోల జలధి

రాజకీయ నీతిలో వికృత ఘోషలతో మానవీయం
స్వార్థం గడ్డ కట్టి పర్వతాలుగ వెలసేను
ఎక్కడి కక్కడ ఆటంకాలుగ ఎదురు పడేను
రణ వీరులు క్షణంలో దూది బొమ్మ లయి పోయేరు

మరొకరు రంగుల మట్టి బొమ్మలుగా కనిపించేరు
అక్కడక్కడ ప్రాణవసాన నిశ్శబ్దం! దౌర్భాగ్యం
అగ్గిపుల్ల గీసి గుడిసెలో ప్రాణాల్ని బలిగొంటే
దహ్యమాన రూపం, ఉన్మద కీర్తిని పొందేను

ప్రబోధాలు! ప్రవచనాలు ! గాలిలో కనబడకుండా
పోవడమే మంచిదనుకునేరు, అలజడిలో కొందరు
సంస్కరణలు అలంకార శోభకు పరిమిత మయ్యేనా?
గడచిన రోజులు శిలలవలె! గుట్టలుగా చేరేనా?

నదీతీరాన చెట్లు పూలు పూచే దాకా
దాహార్తులు తన కడకు వచ్చే దాకా
స్వేచ్ఛా పవనంలో అలలు కదలి పోయినా
ఏదీ ఎచటికి పోదు! దేని అస్తిత దానిదే!

దూరం నుండి నది రెపరెపలాడే పతాక వలె
మనుషుల మనసుకు దార్శనిక శోభాకృతితో
రోజు కొక మెట్టు పోతూ, ఆరోహణలో అనుభూతి గుణంతో
గడచిన రోజులు! గతం కేసులో భద్రంగా, హృదయ స్పందనంతో

# స్వేచ్ఛా పవనం - 16

చేతనా చేతనలో ప్రాణ వస్తు విషయ రేఖలతో
సమయ సమయం మారే దృశ్యాలతో సమాజం!
ప్రతి మనిషిలో కాల్పనిక స్ఫురణతో యాథార్థ్యం
భూమి నుండి ప్రకృతి శక్తి ప్రకటన రూపాలు

మనిషి నుండి శ్రమ జీవన వికాసాలు
సార్థక జీవన చలనంకై ప్రయత్నాలు
నింగి వైపు దారులు వెదకే సమయ మెక్కడుంది?
ఉన్న దానితో తృప్తిని పొంది, ఉండలేని మానవం

అక్కడక్కడ చిన్న చిన్న మనో వేదికలు
విశాల తరమయి! అస్తిత్వం నెరపాలని
ఉబలాటం మనిషిలో సృజనోన్ముఖమయి
అక్షర విజయంతో విభవానికి పెద్ద పీట!

ప్రతి పండుగ ఏదో కొత్త దనంతో
కనిపించేను! మరో సందర్భంలో లేనిది
హద్దులలో కోరికతో మానవ శక్తిని
పెంచేవయి ! తరం నుండి తరం మార్పులతో

ఉత్సవమయినా ఉత్తేజమయినా కానీ
శిలలను శిల్పాలుగ కూర్చగలరు!
రస రూపాలుగా తరలింప గలరా?
దేని పరిమితులతో రూపం గమనం దానిది!

మల్ల రణం నుండి ద్రోణి ప్రయోగం వరకు
కలహ ప్రపంచ మదే! శత్రు భావ జ్వాలలతో
ఆరు ఋతువుల హృదయాలతోనే పని! సమాజానికి!
శ్రేయానికి కావలసినది! ఇదే పరిమితమైన వేగాలలో

శిల లెంతటి వయినా ! పూలను చూపేనా?
కల లెప్పటి వయినా నిజమై నిలిచేనా?
నిర్మాణానికి విధ్వంసానికి రెండిటికీ ఆకరమై
మనిషి మనో రూపం అణుమయమై నరవశమై

# స్వేచ్ఛా పవనం - 17

వరి గోధుమ జొన్నలు ఓట్సు తదితరాలు
ఏదయినా భేదం లేనిది క్షుధా శమనంలో
అన్నం రోటీ బ్రెడ్ బిస్కెట్ పులిహోర మరొకటీ
నిశీథి వస్తూనే ఆకలి మంటలతో అనల లతికలు

ఆకాశం పళ్ళెంలో ఇష్టమైంది సంసిద్ధ మయ్యేనా?
కల్పనలో కనుల వెనుక నుండి భ్రమావరణం
తన ఉనికి కయి చింతనలో, మానవ తేజం
తెలిసీ తెలియని స్థితిలో దారి తప్పిన మనుషులు

ప్రతిభ చేత మహనీయులయిన వారెందరో!
కావలసిన వాటి పయి అనిశ్చయం, అనూహ్యం
లేని వాటి పైన అన్వేషణ, పరిశోధన నిరంతరం
వ్యక్తిని శ్రమ జీవిగ నిలిపే కథలు భవితలకయి

జన సమూహాల మధ్య! కీర్తి స్తంభాలుగా
స్ఫూర్తి చేతనే తలపులు సచేతనమయ్యేను
నిద్రా ముద్రలతో ఉన్నది మేల్కొనట్లుగ
శాంతి సమర్పక మయ్యేను! స్వేచ్ఛా గతిలో

చివురు ఎరుగని చెట్టు పూలు పండ్లు ఇచ్చేనా?
ఫిలమెంట్ లేని బల్బు! వెలుతురుల నిచ్చేనా?
ఎండిన చెట్టు కొమ్మపై వాలిన పాల పిట్ట
వసంత భావ జగతి చూపేనా? స్వతంత్రంగా

ప్రతిభ లేని కవిత! వెనుక నున్న మెదడు
చూపు మేరలో ఎడారిలా పరచుకొనీ
రస బిందువు తెలిసిన అలలవలె హ్లాదకరం
అయ్యేనా మానస రూపాన కవిత్వ రుచిలో

ఏ సమయంలోను స్థితి ఉండదు వేరుగా క్షణం
ఏ పూవు ! రూప పరీమళం దానికే పరిమితం
వ్యక్తిలోని క్రియాచరణ ప్రక్రియ కూడ అంతే
అణువణువూ క్షణం క్షణం వ్యక్తిత్వం రూపు దిద్దకునేను

# స్వేచ్ఛా పవనం - 18

చెట్టు నీడలో దాక్కొనే ఆలోచనలో పోటీలో పిల్లలు
శాంతి వెలుతురుకై వేటలో తిరిగే కథలలో పెద్దలు
ఇక ప్రౌఢులు భూమి నింగి పట్టరాని ఉత్సాహం ఉత్తేజంతో,
ఈ విభజనలో తెలిసి పోయేను జీవన బంధ రహస్యం

చెడు క్షణం చెడ్డ రోజు చెడిన బ్రతుకు లేదు
ఇవి మంచి గోడ నీడలు కావచ్చు ఆసరగా
మును ముందు సమర భూమిని ఉపయోగించేవై
ఇవి భద్రతలకు తగిన విధంగా అమర వచ్చు

నిశీధి రానిది చీకటి వెన్నెల లేనిది
పగలు రాత్రి తమ తమ అస్తితలతో
శాంతం హ్లాదం కలిగించే విలువలతో
జీవితాలు! ఎక్కువగా ప్రమోదకరాలే

ఈ జగత్తు సర్వం నియత రేఖలపై
ప్రతిదీ చేతనతో సమాహిత మయ్యేను
బ్రతుకులలో ఇష్టమనిష్టం కష్టం సుఖం
ఆలోచన ఆచరణంతో మనసులో ముడివడీ

గడప నుండి గడప దాటుతూ
మనుషులు! వేరు వేరుగా భిన్న ప్రకృతులతో
మధ్యన గోడలు ! కావలసిన ఆవాసాలతో
తమ కిష్టమైన విధంగా స్వేచ్ఛా లోలంగా

ఎంత దూరమయినా నీడలు తోడుగా వెలుగులో
ముందునో వెనకనో కుడి ఎడమలనో ఆయా స్వేచ్ఛా ప్రకారంగా
తాత గారి ఆస్తి తనకు సంక్రమించినట్లుగా
మనిషి చుట్టూ సంపదల సంచయంతో ప్రియంగా

బాధలు కప్పుకొనీ గాథలు తలచుకుంటూ
మొదటి చివరి అనుభవాలు, క్రమంలో అమూల్యాలు
మనిషిలో అంతర్వ్యాక్తిత్వంతో మరొకరు! రూపొందుతూ
రైలు పట్టాల వలె ఎదురుగా! జీవన యానంలో ! అదృశ్యంగా

# స్వేచ్ఛా పవనం - 19

చెట్టు చివరి కొమ్మకు పూచిన పూవొ
కాసిన పండొ! అదృష్ట మయ్యేనా?
మనిషిలో సంతృప్తి అలరించేనా?
కాకపోతే కాలం కలసి రానిదయ్యేనా?

సృజన చేతన మనో నయనానికి కనబడుతుంది
హృదయ లయ సహృదయులకు వినబడుతుంది
ఎండి మ్రోడుగ మారిన తరువులో దురదృష్టం
విషాద స్వరాన్ని వినిపించేను సనసన్నగా

దిశాఫాల తలంపై చీకటి అక్షరాలు
ఉదయాశయ కిరణ స్పర్శకై ఎదురు చూచేను
గిరులు కదల లేవు చెట్లు నడవ లేవు
నడచే మనిషిలో నవ జగత్తులో చేతన

నడవ కలిగిన మనుషులలో ఉదారత
నిర్వహణ భూమికలో చరిత్ర కెక్కేను
ప్రమాద ఘటనలను మరపించేను
ప్రమోద రాగాలను వినిపించేను

వర్తమాన స్థితి దృశ్యం సూచనతో పతాక
రెపరెపలాడుతూ సస్యశ్యామలతను తలపించేను
స్వర్ణ రజత లోహ మృత్స్నా శిల్పాలుగా
మనుషులు, బయట యంత్ర నిర్మిత రూపాలతో

అద్దంలో బింబించే ముఖాలు ఒక కోణంలో
ఎవరి వ్యక్తిత్వం వారికి! స్ఫుటతరంగా
ఎవరికి తోచిన అర్థంలో వారు
నదిలో అలల పయి పడవల వలె సాగేరు

ఆకాశంలో విమానాలవలె! భావమయాలై
అర్థంలో భేదాలు, ఎవరి విధంలో వారు
భయాన్ని చీల్చుకొని పోయేను వీరం
ధైర్యంలో సాహస కార్యాలతో మానవ తేజం

అర చేయిని బ్లేడుతో గీసిన రేఖలు
దురదృష్టం చూపేనా? అదృష్టంగా వెలిగేనా?

# స్వేచ్ఛా పవనం - 20

తరం నుండి తరం భవితపై చూపుతో
వర్తమాన చలనంలో మనసు విజయం కోరేను
ఆశా వలయాలు క్రమిస్తూ బ్రతుకులు గడచేను
ఎవరు ఏ దారి పట్టేదీ తెలియనిది, ముందుగా

ఎప్పుడేది ఊహలో మెలిగేదీ, క్రియలో చేరేదీ
తెలియని రహస్యం! గుప్తంగా ఉన్నది బయట పడేను
సర్పంలా మెరపుతో మాయం కావచ్చు
గరుడునిలా ఎగసి అదృశ్యం కావచ్చు

పయనంలో అనుభవం దృశ్యాలు తప్పనివీ
ఇది ఎవరి తీరులో, వారి వారి ప్రత్యేకతలతో
ఎవరి కెవరు పరిచయమో స్నేహమో సరికొత్తగా
ఎవరికి వారు వలయాకార చక్ర భ్రమణంలో

భూమి తలంపై ఆవాసం! సహజంగా జరిగేను
మనిషి గగన విహరణం, ఆలోచనలో కాల్పనికం!
మనిషిలో ఎందరో వ్యక్తులు! శాఖోపశాఖల సంబంధంతో
ఎప్పుడేది జరిగినా, స్వీకరించక తప్పని స్థితులతో బ్రతుకులు

కాలి బాటన అడుగులో అడుగు నిలపడం
అంత సులభం కాదు, దార్శనికంలో అనుభవ గతిలో
ఎందరో! తెలియని పయనంలో బాసటగా నిలిచేరు
వచ్చే దారి ఒకటే, కానీ పోయేవి ఎన్నో ఎదురుగా

కవిత పై కెగిరే గాలి పటం కావచ్చు ఆశామయం
నదిలో అలలపై నావ రూపం అవచ్చు అవలీలగా
నేడు మెరపులు పిడుగులతో రేపు వరదలు బీభత్సంతో
వికాసానికీ వినాశానికీ ప్రభాతానికీ నిశీధి గుహకూ
సంసిద్ధంగా ఉండేను మనిషి! సృజన గుణంతో
జీవన గమనంలో! నవ స్వరంలో రాగమో రావమో!
అక్షర రూపానికి కవిత్వ మొక తేజోమయం
చరిత్రలో భాగమై శాంతిని వరించేను, స్వనించేను

మొత్తం 218 పేజీలు

స్వేచ్ఛా కవిత్వం - Vol. XI - **141 & 144**

# స్వేచ్ఛా పయనం

మాదిరాజు  రంగారావు



**2025**

రసధుని

సాహితీ పరిషత్తు

శాంతినగర్, హైదరాబాద్-28.

# SWECCHAA KAVITHVAM

(Free Verse)

**Vol. XI - 141-144**

**SWECCHAA PAYANAM**

by

Prof. Maadiraju Ranga Rao

Edited by

Dr. Maadiraju Charitha

Secretary

Rasadhuni Sahithi Parishath, Hyderabad - 28

© Dr. M. Santhosh Kumar

Y.P. 2025

For Copies

1. Navodaya Book House
   3-3-865, Kachiguda X Roads
   Hyderabad - 27
2. Vishalandhra Book House
   Bank Street
   Hyderabad - 1

Printed at
**Anupama Printers**
126, Shantinagar,
Ph: 040-23391364

Presented

to

Dr. M. Santhosh Kumar

my son

with

Blessings & Affection

on his Birthday

## విషయ సూచిక


1. జీవన దర్శనం - ముక్తకాలు (రెండు భాగాలు) (141)
2. అద్దంలో అనల చిత్రం (రెండు భాగాలు) (142)
3. నిజానిజాలు - ముక్తకాలు (మూడు భాగాలు) (143)
4. ఆశాబన్ధం (144)


### ఈ స్వేచ్ఛా పయనం

**మాదిరాజు రంగారావుగారి సుదీర్ఘ స్వేచ్ఛా కవిత్వ సాహితీ జీవన యానానికి శాంతి సమర్పకంగా పదకొండో సంపుటం ముద్రింపబడినది.**

**Prof. Maadiraju Ranga Rao**
Former Dean, Faculty of Arts, K.U

President
Rasadhuni Sahithi Parishath,
Shantinagar, Hyderabad - 500 028

Permanent Address
# 10-2-289/64, Flat No. 102
Jyothi Karthika Apts.,
Shantinagar, Hyderabad - 500 028
Ph: 040-23398899

# ప్రకాశిక

సాహిత్యంలో ముఖ్యంగా కవిత్వంలో భావానికి తగిన ప్రతీకల్ని ఉపయోగంలోకి వస్తాయి. దీనిచేత కవిత్వానికి కావలసిన సాంద్రతను గాఢతను తీవ్రతను అర్థవిస్తృతినీ బహ్యార్థకాలను సంతరింప జేయడం కవి ప్రతిభ చేత ఉపజ్ఞ చేత సాధించడం జరుగుతుంది. స్వచ్ఛమైన కవిత్వానికి (Pure Poetry) దీప్తినిస్తాయి.

భావ రూపాలు (images) ప్రతీకలు జంటలుగా విడి విడిగానూ ముఖ్యంగా ఆధునిక కవిత్వంలో స్పష్టంగా దృష్టికి వస్తాయి. వీటితో పాటు మనస్తత్వ భూమికలోను కవిత్వానికి కావలసిన విషయానికి లోతును ఉన్నతిని ప్రత్యేకతను భావింప చేస్తాయి. ఈ తరహా రచనలు కవిలోని సృజన శక్తిని సమున్మీలితం చేయడం పెద్ద కళాత్మకం.

స్వాతంత్ర్యానంతరం క్రమంగా వచ్చిన మార్పులు కవిత్వం దిశనూ దశనూ మార్చాయి. ప్రజాస్వామ్య సామ్యవాద భావజాలంతో దార్శనికతకు, అస్తిత చేకూరింది. దీనితో పాటు సమస్యల పట్ల అవగాహన జనగణ శ్రేయో లక్ష్యం సామాజిక సమాలోచనం మొదలయిన సరికొత్త అంశాలు చోటు చేసుకోవడం జరిగింది. వ్యక్తిగతం సామాజికం విశ్వజనీనం మూడు శాఖలుగా బృహదాకృతిని పొందాయి. వివిధ శాఖోపశాఖలుగా ఇపుడున్న స్థితిలో వ్యక్తి – సమాజం – విశ్వ స్థాయిలో పద్యాన్ని మరపించే అవసరం. రూపంలో (Form) స్పష్టంగా కనిపిస్తుంది. అది స్వేచ్ఛా కవిత్వం సాక్షాత్కరిస్తుంది. ప్రచార వేగంలో భావ ప్రసార గతిలో వచన కవిత్వ మన్న మాటకు చెలామణి లభించింది. స్వేచ్ఛా కవిత్వంగా పరిణత మయినదవుతూంది.

వచన కవిత్వమన్న మాట కన్నా సృజన దృష్టితో నవ్య విషయంతో ప్రయోజనంలో జనమతం విస్తారమైన విజయరేఖల్ని పొందడం గమనించవచ్చు. స్వేచ్ఛా కవిత్వమన్న మాట అన్వర్థ మవుతూంది. కవి తనదయిన ఇష్టం ప్రకారం తనదైన వ్యక్తిత్వాన్ని ప్రతిఫలించే అస్తితను దృధతరం చేసే విధంగా పర్యవసించడం కనిపిస్తుంది. ప్రజాస్వామ్య మన్న మాటకు సామ్యవాదం జోడింపబడిన ప్రజాస్వామ్య సామ్యవాద భావనచే

ఆచరణలో అనితరమైన ప్రయోజనాన్ని పొందడం జరుగుతూంది. ప్రజాస్వామ్యంలో తీర్చరాని, ఉపయోగపడని సందర్భాలలో సామ్యవాదం మార్పు భావ జాలాన్ని మన్నించడం జరిగింది. విశ్వ వ్యాప్తమైన స్థితిని గౌరవించడమూ ఉపయోగాన్ని గుర్తించడమూ ఒక విశేషం.

ఇది స్వేచ్ఛా (స్వ + ఇచ్ఛా) కవిత్వం ఆధునికతను ప్రయోజనాన్ని దార్శనిక సమగ్రతను అనుభూతి విశేషాన్ని తరతమ విభేదాలను విస్మరించి ఏక సూత్రంపై వివిధ పుష్ప సంతతులుగా మహనీయమైన అనితరమైనదిగా నిలచింది. ప్రజాస్వామ్యంలోని సమరస భావన దీనికి వెన్నెముకగా ఉపకరిస్తూంది. అధిక సంఖ్యాకులలో దీనిపట్ల సుముఖతను ప్రకటించడం అనుభవంలోకి వస్తుంది.

స్వేచ్ఛా కవిత్వం తనదైన వ్యక్తిత్వ స్ఫూర్తితో సమాజ చింతనతో ప్రజాస్వామ్య సామ్యవాద దార్శనిక ప్రకాశ హృదయంతో సంపన్నమయింది. 1952 నుండి ఈ పక్రియలో సృజన రచన కవిత్వానికి కొత్త దశను చేకూర్చింది. విశిష్టమయిన దిశను చూపింది. వికాసానికి దోహదపడింది. ముఖ్యమైన విషయం పద్యరచనను గౌరవిస్తుంది. గేయాన్ని ఆదరిస్తుంది. వచనాన్ని పలుకుతుంది. జన హిత, దృష్టిని కలిగి ఉంటుంది. ప్రపంచ శ్రేయో రూపాన్ని తలపిస్తుంది. కవులలో స్థాయి పెరిగే కొద్దీ, ప్రమాణాలు పాటించే కొద్దీ, ఈ ప్రక్రియ స్వేచ్ఛా భావనలో ప్రభావాన్ని, ప్రసరిస్తుంది. ఉదయకిరణ ప్రసారంతో చైతన్య విలసితం కావడం దీని ప్రత్యేకత. చీకటిని మరపించడం దీని విశిష్టత. కవిత్వ ప్రియుల్ని "సహృదయ" సమర్పకంగా ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దడం ఒక కర్తవ్యం. సుఖమూ భాగ్యమూ ఉత్తమ ప్రమాణాలలో జీవన విభవమూ సర్వ జనుల ప్రేయోనవం శ్రేయోజగంతో కాలం గడచే కొద్దీ స్థిరతను పొందడమే కాదు, వికాస ప్రసారాన్ని అనుభవింపచేస్తుందీ, స్వేచ్ఛా కవిత్వం అనితరమైందిగా నిలుస్తుంది.

**– మాదిరాజు రంగారావు**

స్వేచ్ఛా కవిత్వం - XI - 141

# జీవన దర్శనం (మొదటి భాగం)

# ముక్తకాలు

# జీవన దర్శనం (రెండో భాగం)

మాదిరాజు రంగారావు



2025

రసధుని

సాహితీ పరిషత్తు

శాంతినగర్, హైదరాబాద్-28.

**SWECCHAA KAVITHVAM**

(Free Verse)

**XI - 141 JEEVANA DARSHANAM**
**MUKTAKAALU**

**XI - 141 జీవన దర్శనం మొదటి భాగం**

**&**

**ముక్తకాలు, జీవన దర్శనం రెండో భాగం**

by

Prof. Maadiraju Ranga Rao

© Dr. M. Santhosh Kumar

Y.P. 2025

*Presented*

*to*

*Mrs. Haritha Devulapalli*

*M.A. Lit.,*

*U.S.A*

*with*

*Blessings & affection*

*on her Birthday*

# పీఠిక

ఇది స్వేచ్ఛా కవిత్వంలో, కవిత, తనదయిన ప్రాధాన్యంతో కూడింది. ఈ విషయంలో ఎన్ని చర్చలో ! వివరణలో! వ్యాఖ్యానాలో ఎన్ని సూచనలో ! దేనికది పరిమితమైన క్షేత్రాల్లో పరిభ్రమించేవి. అందువల్ల వచ్చే తరాలకు స్కోప్ ఏర్పడుతుంఇ. ఇది కవిత్వం యొక్క విపులతను, భిన్నతకు ఎంతో అవకాశాన్ని ఇస్తుంది. ఎందరు కవులు వచ్చినా ఇంకా ఇంకా మరొకరికి చోటు లభిస్తూనే ఉంటుంది. ఇదీ దీని మహనీయత. తనలో absorb చేసుకొనే assimilate అయ్యే ఆలోచనకు దారి ఏర్పడుతూంది. దీనిచేత వైవిధ్యం ఏర్పడుతుంది. భిన్నత చేకూరుతుంది. అన్ని సాహిత్య ప్రకియల్లో కల్లా కవిత్వానికి చేకూరే దారులు, అవకాశాలు నవ్యతను ప్రోత్సహిస్తాయి. దివ్యతను కలగ చేస్తాయి. నవ్యత – దివ్యతతో కూడిన విషయానికి సంబంధించిన మానవత – మానవం దృష్టికి వస్తాయి. దీనితో జీవ క్షేత్రంలోకి ప్రవేశం అనివార్యమవుతుంది. ఎన్ని చెప్పినా ఇంకా మిగిలి ఉండేదెంతో!

ఈ కవిత్వంలో సాహిత్యాన్ని సంపన్న చేసి అలంకార శాస్త్ర మర్యాదల్ని అట్లా ఉంచి, స్వీయ భావ జగత్తును విలోకిస్తే కనిపించే అంశాలు కొన్ని అవతరిస్తాయి. అస్తితలకు సంబంధించిన ఆలోచన మనసులలో పని చేస్తుంది. ఈ దృష్టితో ఈ స్వేచ్ఛా జీవన యాన కవిత్వంలో ఒక పొర (Layer) భావమయం ఊహానవం కొంత కల్పన ఎక్కువగా యాథార్థ్యంతో కూడింది. రెండో పొర అనుభవ సుందరమయింది. అనుభూతి స్పందనలతో ఆవిష్కృతమయింది. ఈ రెండిటితో పాటు మూడోది దార్శనికత చేత ఆయువు పట్టుగా ఏర్పడింది. చివిరి నాల్గవది, దివ్యత భవ్యత చేత కళాత్మకతను కలిగింది. ఈ నాలుగు అంశాలు కలిసిన సృజన రూపం అక్షరబద్ధమైంది. భౌతికంతో లౌకికవాద గుణంతో వికాస రూపాన్ని తలపిస్తుంది.

ఈ కారణంగా స్వేచ్ఛా వేదికపైకి అందరికీ స్వాగతమిస్తుంది. తమ తమ ప్రత్యేకతల్ని విశిష్టతల్ని కలిగిన సృజన చేతన వేరుగా స్పష్టంగా భావింపచేస్తుంది. ఇది సాహిత్య విమర్శలో భాగమై చేసే ఉపకృతి అమూల్యమైందీ, అనంతమైంది. ఎప్పటికీ ఆలోచనలో అనుభూతి చేత పద్యం గేయం వచనంతో మిళితమై పాఠకుల శ్రోతల మనసు నావహిస్తుంది. ఇరువురి భాగస్వామ్యంతో (కవులు, ప్రజలు, సహృదయులు) నిలుస్తుంది.

25.2.2025

**– మాదిరాజు రంగారావు**

# 1.

భౌతిక చర్యలు మానసరీతులు మనుషులలో పెరుగుతూ
ప్రతిఫలనంతో ఒకదాని కొకటి సహకార వర్తనంతో
కవుల భావ జగాలు వేరు, గుణ సీమలతో
విఫల సఫల మవుతూ అనుభవ కలనాలు

అనుక్షణం మార్పులతో వివిధలతో అనేకం
ఇంకా పరిపూర్ణత నందు కోని సంఘం
మనుషులలో ఏర్పడే జీవన బింబం
చీకట్లను వెన్నెలలను దూరం జరిపేను

ఎక్కడి కక్కడ కనులకు ప్రసన్నంగా
హృదయానికి పరిమళ గుణం హ్లాదకరంగా
సూర్యుని రాక కయి ఎదురు చూచేరు అందరూ
సువిశాల మయిన ప్రభాతాన్ని కోరుతూ
సులభమయిన సమస్యలు జటిల మవుతూ
చలన శీల మయిన మనిషి ! పురోగమనం

వస్తువల స్ఫుటతను వివేచనకు గురిచేస్తూ
పలు రంగులతో జీవన బింబమేర్పడేను
రాత్రి అయితే పదహారు చంద్ర కళలు
పగలయితేనో శత సహస్ర కిరణ పంక్తులు

మనిషి మనిషికీ ఎడం స్వతంత్రంలో
మనసు మనసుకూ కలిపే నిజ బంధం లోలోన
ఇష్టమయినా కాకపోయినా స్వీకరణమొ నిరాకరణమొ
జీవన భ్రమణంలో శ్రమ జీవుల సమాహారం
వివిధ స్థాయిలలో శ్రేణులలో ఆవహించేను
మానుష ధర్మం! మస్తిష్కంలో మేధా లోకంతో

## 2.

శైశిర ముఖాన తోడుగ చీకటి బిందువు
ఆకర్షణీయమయిన నవం నవాకృతితో
ఇది బయట ప్రపంచంలో బ్రతుకులలో
వహించే పాత్ర లెన్నో! జీవన నాటకంలో

దీనికి దివా రాత్రాల భేదం లేదు
తెలుపు నలుపు తర్వాతనే ఏ వర్ణమయినా
ఆకు పచ్చని భాగ్యం సమృద్ధికి సంకేతం
ఎరుపు రంగు పరివర్తన తైజస చిహ్నాం

వివిధ వర్ణ సమాహితం ఈ అనుభవం
ఒక దానితో మరొకటి కలిసిన వెన్నెన్నో!
కవుల మనోజగత్తు నలంకరించేను
కవితలలో ప్రతీకలుగా నిలిచేను ఎన్నో!

గ్రీస్మంలో కాలి బాటన అడుగులతో
ధగ ధగ లాడే ఎరుపు మాట్లాడుతుంది
దాహం క్షుధ బాధా రూపాల గురించి
అపాయం ప్రమాదం ఉత్తేజంలో మార్పులతో

ఎండల తీవ్రతలో కాస్త నీడను కోరి
వాన చినుకులతో రక్షణ సాధనమై
నీలి రంగులో నీడను కోరేను ఛత్రంగా
ఏ రవినో మేఘాన్నో! తలచుకునేను మానసం

మనిషిలో కావలసిన సహన శాంతి ప్రేమ కరుణ
వీర భావ మనోజ్ఞం కవితలో ప్రతీకలతో
పలు రంగుల అనుబవాలు కలిసిన జీవన చిత్రం
వ్యక్తి నిష్ఠమై సమాజ భావనతో వారి స్వంతం

రవి చండతను వానను అదుపులో పెట్టేను మనిషి
కవితకు నవత ప్రతీకయై కళాకృతి నిచ్చేను.

# 3.

తమ తమ విధులు బాధ్యతలు తప్పనివై
కర్తవ్యం మన్తవ్యం సహకారం సహభావంతో
దోషం మోసం ద్వేషం శత్రుతలతో
శ్రమ సమూహ సమాహారం ! విశ్వ జనీనం

మనుషులలో జీవన భాగ్య సంపాదనలో
ఒత్తిడిలో అవసరాలు లౌకిక వర్తనంలో
వ్యక్తిలోని అంతరంగ స్థితిని మరపించేను
ఉన్న దారి వదలి మరోదారి పట్టేను

గమ్యాలెన్నో దారులు కూడా అన్ని అయి
తంత్రాల సంఖ్య పెరిగేను అనూహ్యంగా
రాజకీయ క్రియా చరణ పర్వంలో
కలహ సమర చర్యలతో రొబొట్ ప్రవేశం

కల్పనలో తెర చాటుకు మానస దృశ్యం
మంచి చెడుల మధ్య రేఖ చెదరి పోయి
అందినంత వరకు మింగడమే పనిగా
ఆరాటం ఆర్భాటం, ఆడంబరం జీవితమై

లలాటాన రేఖ చెదరి కనుల నుండి
బాష్పకణం ! అనల రేఖ కావచ్చు
నీరస పడి మంచు బొమ్మగ మారవచ్చు
ఏదయినా సహించడానికి సంసిద్ధంగా మనుషులు

విధి పేరిట తప్పని దయి భవితను తలచేను
మనిషి మనిషితో అనుబంధం! ప్రతి రుతువులో
ప్రభావాన్ని జీవన గతిలో భాగంగా!
సమాజాన్ని ప్రభావిత మొనర్చేను ! మానవం

# 4. అపూర్వ స్వతంత్రం

మనిషిలో ఆలోచనలెప్పటి నుండో ఇప్పటికీ
తరాలు గడచే కొద్దీ ఉన్నది పెంపొందే
యుగాలు దాటే కొద్దీ కొత్తవి పొందేందుకు
నిరంతర చలనం గమనంతో పరిణామాలు

చీకటి నుండి వెన్నెల లోకి రావడం సులభం
వెలుతురు నుండి చీకటి లోకి అనివార్యమైన భయదం
యత్నంలో పరంపరా మనోహర బంధంతో
దార్శనిక లక్ష్యాన్ని చేరే, ఉద్దేశం బలంగా

కాలం అవిచ్ఛిన్న ప్రవాహంలా గడుస్తుంది
క్షణాల అలలపై హంసాకృతులు పంక్తులుగా
ఇంతవరకు పూర్తి కానిదీ సమగ్రత పొందనిదీ
వ్యక్తి స్థాయిలో సమాజ సంస్థితిలో ప్రమాణాలు

గిరులు నదులు చెట్లు ఊళ్ళు పట్టణాలు
దాటి ఎంత దూరం నడచినా బహు కాలం
ఇంకా కావలసినవీ, చేరాలసినవీ, ఎన్నో
అనంతంగా రోజు రోజుకూ మీరుతూ రాసులుగా

సాధ్యాసాధ్యాల వివేచనలో అవసరాలలో మనీష
భూమి తలం నుండి గగనం చేరే ఉత్సాహంలో
తానను కునే దొకటయితే తెలిసీ తెలియక
చేరేది మరొకటయి విడంబనం నెరపేను

యుగాలు గడచినా తరాలు తరలినా
జన జీవన చేతనతో వర్తమాన మెప్పటికీ
గతం భవిత మనుషుల కిరువైపులలో
సమాధులు శ్మశానాలతో ! విజయ స్తంభాలు కూడా

# 5.

చరిత్ర నిర్మాణంలో మనిషిది ప్రధాన భాగస్వామ్యం
భాగ్య స్థితకి సమాజ పరిణామంలో స్థాయి బహు ముఖ్యం
ప్రకృతి నుండి సమాజ రంగానికి చేరేను, మోదంగా
ప్రజల కోరిక లెప్పటి కపుడు అభినవంగా, అవసరంగా

రాజ్యాంగం హద్దులలో స్వేచ్ఛా సంచరణం
మనిషి మనిషికీ ఛేదించే అపూర్వమైన స్వతంత్రం
భద్రం సుహితం రెండు స్థితుల రెక్కలపై ఎగిరి
అందుకొని హత్తుకొని పయనంలో మహాకాలం
నిర్భయంగా సమాజ శ్రేయో రూప మయ్యేను
మనిషికి భూమితో గగన మాక్రమించేం కోరికలూ

ఇంటి ముందు చిన్న గార్డెన్ యార్డులో
విరిసిన కుసుమం ! హ్లాద గుణంతో
ఎచట నుండో తుమ్మెద ! ఝుంకార స్వనంతో
కుర్చీలో కూర్చుని చేతిలో పేపర్‌తో ఉన్న నా చుట్టూ
తిరిగి రెండు మూడు సార్లు వారింపబడుతూ
వేగంగా పూవు వైపు తిరిగేను బహు స్వేచ్ఛగా
దేని కోసమన్న సంశయం! కలగదు సహజంగా
మౌనంగా ఉన్న నాలో! శబ్ద ప్రపంచం రమణీయంగా

దృశ్యంలో కనబడేను ! ధ్వనివాహనంపై తుమ్మెత అన్వేషణ
ఇంట్లో నుండి వ్యక్తి వచ్చి ఎదురుగా
విరిసి ఉన్న పూవును రెండు వేళ్ళతో గ్రహించేను
అయితే మధుకర మెవరికోసం వచ్చేనో! తెలిసీ
దేనికోసం? ప్రశ్న అలంక్రియకా? ఆనందానికా?
సమర్పణకా? దైవానికా? అధిపతులకా?

కొన్ని క్షణాలు ఎవరికేమి జరిగేదీ ఒరిగేదీ
తెలియని స్థితిలో మనసును ఊగాడించేను
కొంతసేపు మధు బిందువు పేరిట నిలిపేను
కల్పనలో భ్రమావరణంలో గవేషణంలో తిప్పేను

తెలుపు నలుపు పలు రంగుల దరాలతో
అల్లబడిన వ్యూహ రచనలో ఆలోచనలు
చీకటిలో వెన్నెల నుండి కోరిక మరలేను
చీకటిపై వెలుతురు విజయంతో బ్రతికేను

## 6.

ఇది శ్రమ జీవన సంశ్లిష్ట సంక్లిష్ట సమాజం
లేమి నుండి కలిమి వరకు వివిధ స్థాయిలలో
తీరులలో ఎవరి పనులు వారివి! బాధ్యతలతో
అభిమానంతో ఆహారం తదితరమైన అవసరాలలో

ప్రతి వస్తువు విషయం కవితకు ప్రవేశ తోరణం
కవి మదిలో సృజనకు చోటు ఎంతో దొరకేను
లలాటన చిన్నదొ ! పెద్దదో భాగ్యరేఖ
ఉన్న జీవితాన్ని తల క్రిందు లొనర్చేను

ఎవరి మాట ఎవరి తీరు వారిది మారనిది
కవితకు దారులు చూపే సూచికలయి
పాతవి కొట్టుక పోయేవై
కొత్తవి తోడుగ వచ్చేవై

సమభావం సమన్యాయంతో
ఎదుట ఉదయ బింబం పంక్తులు
అనుభవ జగత్తులో అడుగులు పడుతూ
జాడలు! కొత్త చరిత్రను నిర్మించేను

మానవ శక్తిని జ్వలింప చేసేను చేతనతో
మానుష రూపంలో మానవతను బింబించేను
ఇది నవ యుగాలోకనం సృజన జగం
అక్షర తేజంతో వెలిగేను నవ భవం

భూమిని నింగిని ఉదయాస్తమయ దిశలను
అనుభవ దృశ్యంలో బంధితమయినవి ఒకటే
జీవన లక్ష్యం ఒకటే! అందరిదీ ఎప్పటికీ
స్నేహం భాగ్యం సౌఖ్యం సౌశీలం విజయంతో

ఆధునిక జీవన చలనం గమనంలో గగనంలో అమరినదై
కవిత ! సమాజంలో భాగమైంది ఏకమయింది
కవి వ్యక్తిత్వం చిర యశశ్శిఖరమయి నిజమయి
సమాజ పరివర్తనలో వాస్తవికతను చూపేను

# 7.

కనుల నుండి నీటి బిందువులు! చండ గ్రీష్మంలో
సన్నని నీటి పాయలా, ఆర్ద్ర బిందువు రూపంలా
అడవి కొండ నీరు తోడు నాలుగు చుక్కల్ని
రేఖలుగా తీర్చబడిన దిశ దిశలలో కలిసే చిత్రం

ఇది పలు అనుభవాల జీవన గ్రంథం
సతతం హరితాక్షర జగం కయి! కోరిక
అక్షర గతి చక్రానికి తుది అంటూ లేదు
స్వానుభూతి మాత్రం వ్యక్తిగతం, రుచిరం

అనుభవం సమాజ సందర్భంతో కూడినదీ
ఏదో ఒక చిత్రం లేని మనిషి ముఖం లేదు
నీటి అలలపై పడవల వలె ఆలోచనలు
సాగుతాయి ! ఎవరి ప్రమేయం లేకుండా

గాలికి జల రాశిలో వేగంగా ఎగసే అలలు
గుండె లయకు దీటుగా బ్రతుకులో సంధానంగా
ఎవరైనా తోడు మనిషితో, విజయం సాధించాలనీ
పడవో విమానమో ! వంతెనయో సాధనాలు!

మనిషి తోడుగా, సమయం బాధలు తగ్గించేను
సహకారంతో, వేదన మాయమయిపోయేను
యానంలో హింసకు అవకాశమే లేదు
పీడన భావనలో మనసుకు వీలు లేదు

ప్రకృతిలో కలిసి తన భాగ్యంగా తలచేను
సమాజం నుండి దూరమయిన మనస్సు శాంతంగా
సమాజ చింతనలో ప్రకృతి పరిసరాలకు చోటులేదు
ప్రకృతిలో ఐక్యంతో సమాజ బంధాలకు తావులేదు

గుండె వినిపించే శబ్దం! అర్థాన్ని విస్తృత పరచేను
దృశ్యం శ్రవణం స్మరణంతో మనిషి ఆవలి గట్టుకు చేరేను
మేధ నుండి మతి ప్రభలు జీవితాన్ని మెరపించేను
గుండె ఆగదు, ప్రాణమున్నంతవరకు, శాంత పదం వీడదు

# 8.

సమాజంలో సమూహ చేతన ఎక్కడయిన ఒకటే
స్థానికం నుండి విశ్వమయమయ్యేను, విపులతలో
స్నేహ సుందరతను తలచని దెవ్వరు? ఏ మదిలో
మనిషి మనిషికీ రంగుల వలె భేదాలు! లేని దెచట?

ఎవరి మనోదీపం వారి స్వంతం! చీకటిలో
ఎవరి నడత వారి ఇష్టం ! నడకలో
సంస్కృతిలో పురానుభవ దృశ్యం!
ఏ ఒక్కరిది కాదు అందరిదీ! ఆస్తిలా

కృష్ణ పక్షంలో చంద్రకళ తరలిపోతోంది
తనకే తెలియని చోటికి, చకచ్చకితంగా
మనిషి ముఖంలో మాత్రం సన్నని ప్రకాశరేఖ !
ఎదురు పడిన వారి ముఖంలో చూపట్టేను

ఎదురు పడే మనిషి ముఖంలో ఎవరి పాత్రలో వారు
మరొకరి మాటను చేష్టను చర్యను అందుకొనీ
సమాజ హితకర దృష్టితో వర్తించేను
ఎవరి వేషమయినా ధరించేరు

కనుల నుండి బాష్ప జలాసారం
ఎవుడు బడితే అపుడు బయట పడదు
దీనికీ ఒక సందర్భం ఉంది
జీవితమయినా నాటక మయినా !

మనసులో బాధ, కన్నులలో నీరు
తూకంలో దేని బరువు దానిదే
దేని విలువ దానిదే! మానుష ధర్మంలో
ఎదురు బడిన వ్యక్తిని బట్టి ముఖాన వెలసేను

మార్పు దివారాత్ర భేదాలతో, జీవితాలు
ఏ పని కయినా సిద్ధంగా, మనుషుల చర్యలు

ప్రతి బాష్ప బిందువు కలిసి మాలా రూపమై
అలంకరింపబడాలని కోరిక! ఇప్పటిదా?

ఎప్పటి దయినా కానీ ఉన్నది ఎదురుగా
చూచే మనుషుల నలరించేను ఆకర్షించేను

# 9.

స్వేచ్ఛలేని సమాజం వెలుతురు లేని రాత్రి
వీథి లేని జరుగుతుంది దాడి హత్యా బాధామయం
మనిషి పైకి మనిషి తోనె ! తీవ్రకర విఘాతం
ప్రజాస్వామ్య సామ్యవాద పంక్తికి వెరపై చెరుపై

వీథిలోన ముసుగులతో కనబడేను నేపథ్యం
ప్రకృతితలోన ఒత్తిడిలో జరగదు దారుణం
మార్పులు వచ్చేను సహజమయిన చర్యలతో
విశాల వేదిక పైనే చర్చా వేద్యమయిన సుఫలత

స్వేచ్ఛా పవన పరిమళ మెక్కడికి పోతుంది
ప్రాణాన్ని వదలి ఆయువు మధ్యలో ఎక్కడికీ పోదు
ఉన్న చోటునే ! తన చుట్టూ తిరుగుతూ జీవన చక్రంపై
అదృశ్య ప్రభావంతో విరామ మెరుగని స్థితిలో ! గతిలో

ప్లాస్టిక్ పూవో పైబర్ ఆకులో ! రెండు కళ్ళకు
చెరొక వైపున రమణీయమైన ఆకర్షణలో
ఆడంబరం ఆనందం విడంబనం పరితృప్తితో
ఎవరికేది అవసరమో అది అందిస్తూ, రూపం గంధంతో

బ్రతుకంతా మౌన బంధంతోనే గడపేను ఆయుధం!
అపుడపుడూ నెత్తురు జారలతో మేల్కొనడం తప్పించి
బలానికి ప్రదర్శనగానో రాజ్యానికి వాహనంగానో
సమస్యకు చిట్ట చివరి పరిష్కార సాధనంగానో నిలచేను

స్వేచ్ఛా కిరణాలకు ! రసధుని లహరులకు
పవమాన యాన సుందరమయి సృజన కవిత
అనిదంపూర్వమై ఎవరి పరిమితులు వారివే
భిన్న భిన్న రంగులలో హద్దులతో తీర్చిన దేశాలు

ఇది స్వేచ్ఛా సంకలనం! దేనికది స్వతంత్రం
రేకులు విప్పారడం తప్ప ముకుళన మెరుగని హృదయం
ఇది జీవన దృశ్యం! సమాజ గమనం! వాస్తవ బంధం
అందరు నడచే అందరు కోరే పొందే దెంతో కొంత మాత్రమే

# 10.

ప్రతి దేశం పౌరుని బాధ్యత కర్తవ్యం రెండిటి
సమతులనంతో జీవన గుణ రూపంతో అస్తిత
స్వేచ్ఛాలోలితమయి పయనం మానుష ధర్మంతో
గతం మతం స్తంభాలకు కట్టేసిన స్వంతాలు కావు

సమస్య సమాజ సంగతమయినపుడు
వ్యక్తి స్వేచ్ఛ సడలుతుంది! స్వీయబల వర్తనంతో

పుట్టుకతో మానవ హక్కుల వెలుతురులో
ప్రాథమిక హక్కుల జతతో అవసరమయిన వయి
జీవన భాగ్యానికి తప్పనివి, ఒప్పినవి అయిన వయి
ప్రజాస్వామ్య సామ్యవాద దార్శనికం కేంద్రమయ్యేను

నాటి వేద దర్శనం మొదలుగా, చరిత్రలో
నేటి వివిధ వాద చర్చల వివరణల వరకు
అందరినీ అన్నిటినీ ఆహ్వానించేను
పూల చేతులతో, మనో వేదిక పై నుండి

గభీర జలనిధిలోని లోతులతో
విశాల గగనంలోని విపులతతో
సమగ్రమైన అన్వేషణలెన్నో! ఇప్పటివరకు
ఆధునికతకు పరిపూర్ణత లక్ష్యంగానయి

ఎక్కడి కక్కడ అడ్డు గోడలతో గొడ్డలి గాట్ల తరువులు!
ముక్కలు ముక్కలుగా! సమూహాలు! వర్ణాలు వర్గాలు ప్రాంతాలు
స్వార్థ చింతనలో మతాలు సంఘాలు! మితిమీరిన ఆశలతో
మనిషికి మనిషికి మధ్యన న్వింటిన మానవం జ్వాలలుగా

ముష్టి ఘాతం భౌతికమయిన దాడులలో
కుర్చీలు విసర బడీ గాలిలో ధ్వని చిత్రాలు
అన్నిటికన్న మిన్నగ తలపించేను పతంగంలా
దూసిన టియర్ గ్యాస్ మోతలు దృశ్యంలో ఆటవికం

అనిల రవంలో అనల గీతం వినిపించేనా?
ఘోరమయిన స్థితిలో కవి హృదయం రస ఝరిని సరించేనా?

శీర్ణమైన పుస్తకం తునకలుగ కీర్ణమయి
స్వేచ్ఛలో చెదరిన నియతరేఖ తిరిగి చూపేనా?

## 11.

గతంలో మతంలో పాతుక పోయిన అమూల్యాన్ని
విస్మరించడం జరగదు, చెట్టు మూల మెవరు నరకుతారు

ప్రజాస్వామ్యంలో అదలింపులు బెదరింపులు నర హింసలు
భస్మ వేదికలను చేసే నిరంకుశ విఘాతాలకు చోటులేదు

కవితలో రాజకీయ మతి విభవం! జంటలుగా వేదులపై
తునకలు తనకలయిన శక్తులొకటొకటి చర్యలలో
స్వేచ్ఛలో స్వతంత్ర మయిన రాజ్య మేలాలలనీ
ఏ సమయం! ఎవరెవరిని కలిసేదీ తెలియదు

హేతు దృష్టిలేని అన్వయ గుణ బలం లేని
ఎవ్వరేమి చేసినా సరె పరవాలేకుండా
రాజ్యాంగానికి భిన్నంగా జరగరానిది జరిగినా
అలజడులకు గురి అయ్యే ప్రమాద కరాలెన్నో

విధ్వంస ముద్రలు పెరుగుతూన్న దాఖలాలు
క్షేమానికి నీడలు ! కావలసిన చోటులలో ప్రమాదాలు
రచయితలు కళాకారులు నేతలు ! ప్రముఖులు! కవులు
భద్రతా వలయాలలో రక్షణ కవచాలతో, పంక్తులుగా

నమ్మకాల బలాలపై నిలిచే సమస్య లెన్నో! ఎదురుగ
క్లిష్టతరమై రోజు రోజుకు గుట్టలుగా ! అడ్డుగ!
గ్లోబెల్చుకు చోటు తో విషమతలను పొందుతూ
మధ్య మధ్య తిరిగే అశాంతి వేషం! నిప్పులు విసరేను

ప్రజాస్వామ్య వ్యవస్థలో చెల్లని మాటలు! కోకొల్లలు
ఇవి! సర్వజనం సమంగా పంచుకోవలసినదేనా?
పురస్కృతమైన స్వర సంచారాలను స్వీకరిస్తూ
తిరస్కృతమైన గళగళత్ శబ్దం! ఉద్భవిస్తూ వెళ్ళేను

ధ్వని చిత్రం ! బయటికి రారానీ! గొంతు నుండి
ఆపై విశ్లేషణలో వివేచనం జరిగేది జరుగుతుంది

భూమితలంపై మెరసే బంగారు రథంపై కోరిక
ప్రకాశమాన సమాజంలో ప్రజాస్వామ్య కేతనంతో

## 12.

ఒకరికి ఒక విధం చెల్లేను లౌకిక వాదంలో నిలిపేను
దార్శనికం మనిషి నడతను మరో మార్గంలో నడిపేను
ఫాసిస్టుగ ఒకరు తలిస్తే మరొకరు ట్రౌలింగ్‌కు వశమై
మంచు కరగి తరలి ప్రవాహమై దాహార్తిని తీర్చేను

ప్రబలిన మౌఢ్యం రాతి గోడను ధిక్కరించేను
తరిగిన తేజం విజయ శక్తికి దూరమయ్యేను
ఎప్పటికీ క్రింద వరసలోనే కఠిన మయిన నరదర్పం
మట్టికి ఎత్తుగా ఉత్ప్లవనవానిన కోరేరు ప్రజలు

దారిలో ఏదయినా తటస్థ పడవచ్చు
మొదటిది శ్రమ జీవన దృశ్యం! నవ్యం
దేవాలయాలు విద్యాలయాలు వృత్తి జగం సాధారణాలు
లౌకిక గుణ వికాస ఖండఖండాలు, తప్పనివీ !

మనిషిని తల ఎత్తి చేసే శబ్ద ప్రపంచం
సహజ చలన రుచిర కళలతో
అవనిపైన భూమిపైనె తొలి సమస్య
హద్దులు దాటుతూ, తెలిసీ తెలియనివీ
స్వేచ్ఛా విహగం వలె పోయేరా? ఎంతదూరం?
ఎక్కడో ఒక చోట దిగ వలసిందే పృథ్విపై
యంత్ర రథాలపైన రాజులు, కవితలతో కవులు రచయితలు
కష్ట జీవులు నష్ట జాతకులు, లాభ మతులు కేతనీభూతులు

హద్దులు దాటిన మనుషులు తొలగిన చరిత్ర పుటలు
చింపితే అగ్నికాహుతి చేస్తే సరియేనా? కీర్తి కరమా?
క్షణాల్ని మండించే అగ్ని శిఖలు ! సిద్ధంగా
ఈ వైపు ఆ వైపు చుట్టుకొనీ పొగలతో క్రూరంగా

లక్ష్యాన్ని సాధించే తత్పరతలో ప్రగతి పంక్తులు
చీలికలుగ పీలికలుగ గాలికి ఆడుతూ పోయేను
సహనం మరచేరు, ఉన్మద రేఖా కలితులంతటా
అనుకోని విధంగా, జరిగే ఎన్నికలు అంతరంగ సాక్షిగా

## 13.

చర్యలు ప్రతిచర్యలు అనుచర్యలు సమస్యలతో
పొడిగింప బడే లౌకిక రూపాలు ! ఘర్షణలు కలహాలు

మట్టి బొమ్మలు క్రియా చరణాల నుండి మనుషులు
శిలా సదృశులుగా మారేను చకితంగా మనసులు

ఇజాలకు కట్టు బడిన తేజో రూపంతో
వెలుతురులకు సార్థకత చేకూర్చేరు
చీకటి వారసులు నీడల ఉపకృతులు లేక పోలేదు
అన్నిటికీ చిరాయువు దీవెనలు సృజనలో కవితలు

అణచివేత పీడన ధృతికి గుడ్‌బై లభించేనా?
ప్రజాస్వామ్య వేదికపై చర్చల ఫలితం దక్కేనా?
నిరంకుశానికి తావులేని ప్రజాస్వామ్య హృదయంతో
గుణ వర్తనలోని వాద పంక్తులు ముందుకు కదలేనా?

ఇటు అవసరమయిన వారు అటు ప్రభుత్వం వైపు నుండి
కలిసిన వేదికపై నిర్ణయ రూపంతోనే అంతా గుప్తంగా
పరిష్కార రేఖ సాధ్యం! శాంతి సమర్పకం ! విశ్వమయం
ప్రజాస్వామ్య రహిత బలం! ఆ క్షణం తిరస్కృతం కావలసిందే

ప్రజాస్వామ్య చేతనతో అదలింపులు బెదరింపులు హింసలు
తావు లేని జన భాగ్యం తోనే, విజయాశయ ఫల రూపం

ఏ పక్షమయిన వీధులలో ఉన్మద శిఖరాలు చూప కూడదు
వ్యక్తులతో పాటుగ మానవ హక్కుల పరి రక్షణపై దృష్టి కూడ
అంతే ప్రాధాన్యం సామాజిక సుస్థితిలోనే
అంతే సమన్యాయం ! రాజకీయ మతులలో

ఎవరి విశ్వాసాలు వారివి! ఎవరి అనుభవాలు వారివిగా
యువత ! మౌన భాషను ప్రకటిస్తూ ముందుకు దూకేను

సమస్య ఒకటిగ కనిపించి నప్పటికిని
జవాబు లెన్నో! మనిషి మనిషిలో తల లెత్తబడీ
చూపులు ప్రసరించేను ఉదయ కిరణ తంత్రుల వలె
మంచుగడ్డ కరగి రస ధునియై హృదయమావరించేను

# 14.

జీవన క్షేత్రంలో రణరంగం కనిపించడం యథార్థం
దీని ప్రభావంలో ప్రతి బ్రతుకులో కలసిన పలు రంగులతో

ప్రతీకలుగ ఎవరికి నచ్చిన రుచి వారికి ప్రియమే కాదు అమూల్యం
భావజగంతో తనదయినవీ రేఖలతో లోకస్థులొకరొకరు

బాధకు హింసకు గురి అయిన మనిషిలో చరిత్ర
స్మరణంలో మరొకరి గుండె విశీర్ణమవరాదు
పశ్చాత్తాపంలో క్షమకు అర్హతను పొందేదెందరో
మానసికం అనలం! జలదాకృతి పొందేననియే

ఏది నిజం? ఏది శక్తి? ఎవరు మనిషి
ఎవరు కవి? ఏది సృజన? ఎవరు ఏది?
ఇంతవరకేదీ కనబడ లేదు; సరికదా !
ఏది ఏదో ? పూర్తిగ తెలయని అనిశ్చయంగానే

అప్రజా స్వామికంలో మనిషి పురా రూపం
అద్దంలో బింబించేనా? ఆలోచనలో తేలేనా?
రాజ్యాంగ బద్ధం కానివి! చెల్లుతూనే ఇంకా
మానవ స్నేహ గీతం! కంఠ గతమై సాగేను

సృజన అయినా రాజ్యమయినా కవులు నేతలు
కలహ తత్వం సమర శీలం వదలి వేయ వలసిందే
చుట్టూ తిరిగే కన్నా ముందుకు నడిపేది రాజకీయం
ప్రశ్నలు నెదుర్కొనేది సమాలోచన కసలు పని! మొదటికే

స్వచ్ఛమైన హృదయంతో ప్రజాస్వామ్య సమాజం
నిరసన చర్యలతో దాపరికం లేని మహా దార్శనికం
ఏ రోజు క్షణానికాక్షణ శుభ్రమై బయట పడేను

మనిషిలోని శక్తి రక్తి తోనే దీని మనుగడ సంఘంలో
ఇది లోపిస్తే మిగిలేది భస్మరాశి! గ్రీష్మ హేల ఆపై పిడుగుపాటు

దేనికది విడివిడిగా తమ పాత్రలను నిర్వహిస్తేనే
రుతువులన్ని కలిసి మానుష విజయం చెప్పలేవు

చిన్న వాద విభేదాలలో వ్యక్తి నుండి పయనం
ఒకరి పై మరొకరి నమ్మకంతోనే చరిత్రలో సమ న్యాయం

# 15.

మౌనం వార్త నందిస్తుంది ఇన్ ప్రింట్‌లను తలపిస్తుంది
మనిషి మనిషి కొక ప్రతి! అందినంత వరకు సాగుతుంది
మాటలతో సమాజ హృదయ మందేనా? తెలిసేనా?
నిశ్శబ్దం మాట్లాడుతుంది! పరచబడీ వేగమందుకొనీ

శబ్దించే మానవ హృదిలో మనిషి చుట్టూ
తిరిగే తెలిసీ తెలియని వాస్తవాలు
పూలయి ఎగరాలని కోరిక
కాగితం ముక్కలయి పై కెగిరి పోవాలని ఉండదు

ఎండిన ఆకులు రాలి అగ్ని లరలి
బూది పొరలుగా ఎగసి, విహరించాలని
మనిషి చుట్టు వాస్తవాలు కమ్ముకొనీ
కలలయి బ్రతకాలని ఉండవచ్చు మదిలో

నిప్పు రవ్వ లెగసి చుక్కలయి
రాత్రి వేళ తళ తళగ ఉండాలని
సమాజ చరిత్రలో కొమ్మ కొమ్మకు పూలు
వసంత శోభా పరిమళ రూపాలోలంగా

దేని స్వేచ్ఛ దానిదయి! దారి తప్ప వచ్చు
ఎవరి నీతి వారి దయి బ్రతుకు పండవచ్చు
ఎవరి అడుగు కిందనో పడి నలగ వచ్చు
ఎవరి బ్రతుకు ఏ బండ క్రిందనో అణగవచ్చు

ఏ సూచన లేకుండ స్వేచ్ఛ హఠాత్తుగా
పెను నిద్దురలో నుండి మేల్కొన చేసేను
ఉదగ్రులయి ఆగ్రహంలో ప్రజలు నినాద పంక్తులతో
ఏ ఆనవాలు లేని స్వేచ్ఛ, ఆ వెనకనే మనుషుల నీడలలో

పల్లె కన్న పట్టణాన ఆధునిక చేతనతో
స్వేచ్ఛలోని కమనీయం పదపదం ప్రసారమై
ప్రజాస్వామ్య దృష్టి లేని పనుల తిరస్కరణం “ట్రౌలింగ్”
వ్యతిరేకంలో బల ప్రదర్శనలు, వీధి వీధిన జరిగేను

సాహిత్యమూ రాజనీతి కలిసిన కాల గమనం సృజనలో
శ్రేయోమయంగా కవి గళ స్వరాన్ని బయట అందుకునేను

# 16.

ఇది స్వేచ్ఛా కవిత్వం ! సృజన చేతనతో ప్రయోగ నవం
స్వేచ్ఛా మనః ప్రపంచాన్ని బింబించే అక్షర కళా స్వరం
ఇది మానవ జీవన చిత్రం! వ్యక్తి నుండి విశ్వానికి ప్రసారం
అనుభవ జీవన కిరణ కళా సమాజ మిత్రమయింది

భూమి నుండి నింగికి చివురించే ప్రజాస్వామ్య భాగం
వివిధ విషయ మేళనంతో భావ ప్రకటనకు ప్రాముఖ్యం
ఇది ఉదార మయిన ఆలోచనా ప్రసార లహరి
హృదయానికి ఆర్ద్రంగా విజయానికి సుదీప్తంగా

ఎన్నిటికో దారులు ఎదురెదురుగ ఆధునిక యుగంలో
అన్నిటికి పూర్ణత చేకూర్చే శూన్యత నింపేను సాధనం
స్వేచ్ఛా తత్వానికి వేదికయై చర్చా రమణీయ మయింది
ఇది సర్వ స్వతంత్ర రూపం, బహు భాషా సంస్కృతి బంధువు

స్వతంత్ర మయిన దర్శనాన్ని ప్రకటిత మొనరించేను
ప్రజల సమాచరణ గుణ సంపదతో దేశ హితకరం
కళాత్మకత ప్రతిఫలించే మానవ చరిత్రకు సూచన
ప్రౌఢ తేజంతో రూఢమైన కీర్తి నికేతనం! రెప రెపలతో

ఏ రోజున కారోజు ప్రేయోగుణంతో శ్రేయోమయం
ఆశామయమయి ఆవరించే రాజకీయ వ్యూహాత్మకం
పలు వ్యతిరేకాల నుండి బయటపడే అననుకూలాలు
సరిచేయ బడే యంత్రాంగం! అవసరం ప్రభుత్వంలో

సైద్ధాంతిక భాన వేరు, ప్రజల అవసరం చింతనలు వేరు
దేని దారి దానిదే! అనిపించవచ్చు మొత్తం మీద కలయిక
విశ్వమయం స్వేచ్ఛా పవనం! భిన్నతలను మన్నించేను
నైతిక మయిన విలువలతో బయట పడడం ఎంతో ముఖ్యం

ప్రభుత్వ బాధ్యతలతో జనత హేతు దృష్టి ప్రసారం
సమన్వయ సంబంధాలతో సమాజ హితకర చలనం
మబ్బుల చేతులలో పంటల భవిత, జనాళి భాగ్యం
ఇది నవ సమాజ కేతనం, పయనంలో స్వేచ్ఛా సంకల్పంతో

# 17.

పార్టీ ఏదయినా దార్శనిక దిశ ఏదయినా
హార్టీ వెలకమ్‌తో స్వాగతమిస్తుంది స్వేచ్ఛా కవిత్వం
స్వేచ్ఛా ప్రక్రియ ఒక మానస గుణ భవ థెరపీ!
మిగతా ప్రక్రియలకన్న ఆధునిక నవం సహ రూపం

సార్వజనీన మయిన స్వేచ్ఛా సమ భావనతో
ఆదాన ప్రదానమయిన రాకపోకల జీవన భరం
గమనం ప్రయాణ రేఖలపై నిరంతరంగా
ఆలోచనా కమనీయం అనుభవ గుణ విశిష్టం

స్వేచ్ఛలో స్వతంత్ర ప్రపంచ మపూర్వం
ఇంతకాలంలోని సంస్కృతిచే సంపన్న మయింది
మనుషుల వికాస ప్రకాశ సుందరతలతో
భౌతిక మానస శక్తుల సంకలన నైపుణితో

వివేక భ్రష్టులయితేనే, ప్రమాదకరం బ్రతుకులో
లాభాలకు లోభాలకు లాగుతుంది, తనవైపుకు
ఇది ఎన్నో అపమార్గాలకు తలపులు తెరవబడేను
విశాల భావ యుతులయినా జరిగేది అనన్యం

వ్యవస్థ అంతలో అలజడి పాలవడం జరిగేను
విషమంలో నీతి రహిత చర్యలదే పై చేయియై
మనిషిని తల క్రిందులుగా నడిపించేను చిత్రంగా
రాజ్యాంగంలో చేరిన వన్నీ విశేష స్థితులే విగతులే

ప్రాంతం దేశం కులాలు మతాలు వర్ణాలు విభాగాలు
కాలాంతరాన అవసర సమయాలలోనివే వచ్చినవీ
భిన్న భావ స్వార్థ జనకాలయి, ఇపుడయితేనో
బ్రతుకుల్ని సుడిగుండంలో దింపేను నిలువునా

ట్రోలింగ్‌లో వ్యతిరేకుల్ని తిరస్కరించవలసిందే
స్వేచ్ఛనంటుకొనీ రెక్కలవలె, సమన్యాయం సమన్వయం తప్పనిదీ

ప్రజాస్వామ్య సామ్యవాదానికి మలిన మంట కూడదనే
దేశం చెడు పేరుతో విలవిల లాడరాదనే కవి మదిలో

# 18.

కావలసిన వన్ని దూర దూరం జరిగి అందని వయ్యేను
దార్శనిక స్ఫూర్తికి భంగం రాకుండా ఉండడమే కవిలో చేతన పని
మదిలో జ్వాలా చలనంతో రోజు రోజు తప్పనివి
స్వేచ్ఛ నంటుకొన్న రెక్కలవలె సౌశీల సౌజన్య కళలతో

అడవిలో ఒకచోట కరుడు కట్టిన బండరాయి కాదు
ప్రవాహ గమనంతోనే జీవిత రూప మనుక్షణం
జల కణాలు కదలేది భూమిపైనె! సహజమయిన ధునియై
రావలసినవి వస్తే ఎదకు హత్తుకునేను ఆప్త శిల్ప రూపాలు

ట్రోలింగ్ వ్యతిరేక భావ సమూహాలను అదుపులో
ఉంచవలసినదే! ధర్మాలన్నిటిని తూచేను సూత్రపంక్తి

మనిషి మనిషికొక విధం తీరు తీరు బ్రతుకులు న్యాయంలో
మనసు మనసు కొక రాజ్యాంగ దర్పణం! వేరు వేరు ముఖాలతో

లౌకికానుభవంలో వాస్తవాకృతుల తోనే విజయం
దార్శనిక హృదయంపై క్రూరమైన నడకలు, నడతలు
ఎవరి ఆధిపత్యం వేటుకు సహించదు స్వీకరించదు
వాక్ స్వాతంత్ర్యం ఉదారతను ముక్కలు చేసేనా?
కొత్త కొత్త వేషాలలో విద్వేష దురుద్దేశాలలో పాత్రలు
ఎవరి కోసం? ఎందుకు? అని ప్రశ్నిస్తే జవాబులు లేవు

పౌరుల పయి ఎవరు దాడి జరిపినా, విధి నిర్వహణంలో
బాధ్యత విషయంలో ప్రభుత్వాల చేతుల్లోనే విశేష కర్తవ్యం

చరిత్ర నొసటన తగిలిన గాయాల బొమ్మలు
అలంకార రేఖలు కావు, ప్రతీకార చర్యలు కావు

ఏ తీవ్ర క్రియా చరణం వెనుక ఏముందీ? అంతా దుర్మార్గం
ఏ మౌన భాషలో అనల గీత మెగసేను, అదుపు తప్పి దహనం
ఒకరికొకరు ఉద్రేకం అదుపులో ఉంచుకోవలసిందే
ఉదగ్రమయిన జ్వాలా రూపం! బయట పడేను హఠాత్తుగా
తెలుసుకునే ఎదుర్కొనే స్వశక్తి మానస మవసరం
ఎక్కడి కక్కడ ఎప్పటికపుడు కొత్త కొత్త కూర్పులతో మార్పులతో

# 19.

ఆదర్శానికీ వాస్తవస్థితికీ మధ్యన లోయల్ని
ఏది నింపగలదు? మట్టియా? జలమా? కవితయా?

అసాధారణంలో ట్రోలింగ్‌కు సిద్ధంగా మానవం
చేయరాని పనులకు ప్రణాళిక తలచేరా? ఇంపుగా

అణచి వేతలు క్రూర కర్మల కవకాశంతో
జరిగే కాల చక్రం అరలలో మనుషులు! ఎప్పటికీ

ఊహలు అనుభవ గతిలో, మధ్య అంతరమెంతో
ఆకాశం భూమి ప్రతీకల మధ్య మానుష జీవితం

ఎప్పుడేది వశమయ్యేదీ తెలియదు
తన చేతుల కందాలని ప్రతి ఒక్కరి యత్నం
భౌతిక హింసలు మానస వేదనలు
దుర్భాషలు దుర్నీతులు కల్మష రూపాలతో

స్వేచ్ఛగా తాను చేసే పనులలో విజయం
సత్వరం ఆశతో మనుషులు, ఇష్టం లేనిది ధ్వంసంలో
నీతిని దండేనికి వ్రేలాడేసేరు నిలువునా
శాంతిని ఆకాశానికి ఆరవేసేరు నిర్మలినంకయి

తాను యశోరూపాన్ని కప్పుకొనీ కంటికింపుగా
స్వేచ్ఛా వర్తనలో గాయాల నలంకరించుకొనీ
ఒకరికి ఉత్సవకళ మరొకరికి  నిరసన రవం
అశ్లీలం దురుసుతనం తీవ్ర తరంగాలపై పయనం

ఘర్షణలో తగిలిన దెబ్బల గాయాలు
ఎవరికి పంచబడేను? ఎవరు దొంగిలించేరు

ఈ  విశాల వేదికపై! ఎవరి వ్యక్తిత్వం వారిది
స్వేచ్ఛలో మానవ హక్కుల పరిరక్షణలో సర్వం

మలిన మయిన హక్కును శుభ్రం చేసే దెవరు?
మంచి మానవత జంట కవులుగా వేదికపై చేరేరా?

జీవించే హక్కును తొలగించే దెవరు?
స్వేచ్ఛలో స్వతంత్రమైన వికాసం రేఖల గతిలోనే

# 20. పేక - రిషఫుల్

ఇది స్వేచ్ఛా స్వతంత్ర రూపం సంకల్ప బలంతో
వ్యవస్థకు సుస్థితి కరువు నుండి ముక్తం చేస్తుంది

విశాల వేదికపై స్థానిక ప్రపంచ పౌర మహా జనం
ప్రజాస్వామ్యం సామ్యవాద భావనా కలనం, ప్రత్యేకం

ఆధునిక చేతన కవకాశ మిచ్చేను నిరంతరం
సరికొత్త ఆలోచన ఆచరణంతో నిర్భరమైనది
మదిలో అపూర్వమైన వ్యక్తిత్వాన్ని పరిణత మొనరించేను
సంతోషం ఆనందం నవత సమత జనత తోడుగా

సామాన్యుల స్వప్నం కల్పన ఆశలు వాస్తవాకృతి దాల్చే
సర్వజనామోద హితంగా రాజనీతి విజయ రూపం
సంధించిన ప్రశ్నలు అమరిన 'బారికేడ్సు'లాగా
రేపు జరిగే దానిపై ముందుగ సమాలోచనా పర్వం

అరాజక దృశ్యాలు రోజు రోజుకూ ప్రబలుతూ
విరోధాలు ప్రతీకార స్థితులు, బరిలో కదలుతూ
సినిమా షూటింగ్‌ను తలపించేను ప్రేరేపించేను
నిర్ణయ రహితస్థితిలో అనిశ్చయ క్రియా రూపాలు

అజ్ఞానం సీమలు దాటరానివై సర్వం విషమం
ఏది దేనికి వ్యతిరేకమో తెలియదు
ఎవరు ఎవరికి శత్రువో తెలియదు
తెలియని స్థితిలో సర్వజ్ఞంగా ప్రకటనలు

సమయ సమయం మారే రాజకీయ గతిచిత్రం
ఎవరికేది కావలెనో అందనివై దుస్థితిలో

మాటకు మాట దెబ్బకు దెబ్బ డోలాందోళనం
పౌరులలో ఒకరెవరో? అనల గీతం వినిపించేరు

అందరితో కలిపి ప్రాణశక్తిని కాపాడుకొనాలనీ
తలపులకు రంగులతో, నాటక ఫక్కిలో ఆకర్షణం

ఇతరుల జీవన రూపాలపై తాండవమాడేరు నిరంకుశులు
తనకు అవసరమైన కార్డు వచ్చేదాక! 'రిషఫుల్'లో పేక

# కవి హృదయం
# ముక్తకాలు

ఆహారం వ్యవహారం చక్రాకారం పక్తులపై
తిరగాలని కవి హృదయం వాహన నవ యోగంతో
భూమి తలం నుండి గగన పథం వరకు
లౌకిక మయినది ఆంతరమైనది సంధానంతో

ఏదీ అంతం కాదు, చిరంగా ఉండదు, ఎప్పటికీ
పుట్టుకతో మొదలయి నిలచి బ్రతికీ
ఆ మేరకు! అంత వరకు! దాని కదే సాటి
అభినవ చేతన గురించి దాని కదే మేటి

అక్షర చేతనలో కవిత! ఎంత కాలమయినా
ఆగని పరిమళ రూపాలతో ఎవ్వరి కయినా
అద్దంలో తన ముఖాన్ని చూచుకునే తహతహ
ప్రతి మనిషికినీ సహజం! శూన్యంలో పూర్ణతకయి

కొమ్మలతో దట్టమయిన చెట్టు నీడ
నా కోసం వచ్చిందయితే కాదు కాని
నను చూడగనే స్వాగత మొసగుతుంది
మరి కొంత సేపటిలో తొలగే దయినా

నేలపై కాలి నడకలో కన్నా రాత్రులు
నింగిలో మెరపు తీగెలా విహరించాలనీ
ధైర్యంలో కోరిక ఉంటే సరి పోయేనా?
ఇది భయద పథాన్ని మరిపిస్తే సరియేనా?

స్నేహం కుసుమ దళంలా స్నిగ్ధ పరుస్తుంది
వైరం అనల కణంలా ఎగసి తాకుతుంది
చలి కాలం హృది వెచ్చదనం నింపవచ్చు
రణ సందర్భంలో గ్రీష్మ ముఖం చూపవచ్చు

రాత్రి వేళ గగన మెన్ని కనుల తోనొ
అవని పైని మనిషిలోని బాధలెన్నొ? గాథలన్ని
కని పెడుతుంది తెల్లవారుతూనే
రవి బింబం ప్రత్యక్షం, ప్రేయమొ! భయదమొ!

భౌతిక చర్యలు మానస రీతులు మనుషులలో
ప్రతిఫనంతో ఒక దాని కొకటి సహకారంతో
కవి భావ జగాలు వేరు గుణ గణ సీమలతో
విఫల సఫల మవుతూ అనుభవ సంకలనాలు

అనుక్షణం మార్పులతో వివిధ గతులతో
ఇంకా పరిపూర్ణత నందుకోని సమాజం
మనుషులలో ఏర్పడే జీవన బింబం
చీకట్లను వెన్నెలల నుండి దూరం జరిపేను

ఎక్కడి కక్కడ కన్నులకు ప్రసన్నంగా
హృదయానికి పరిమళ హ్లాదంగా

సూర్యుని రాకకై ఎదురు చూచే రందరూ
విశాలమయిన ప్రభాతానికి స్వాగతంతో
సులభ మయిన సమస్యలు జటిలమయ్యేనా?
చలన శీలమయిన మనిషి! పురోగమనంలో

వస్తువుల స్ఫుటతకు వివేచనకు వదలి
గురి అవుతూ జీవన బింబమేర్పడేను
రాత్రి అయితే పదహారు చంద్ర కళలు
పగలయి తోనో అసంఖ్యాకమైన సూర్యకిరణాలు

మనిషి మనిషికీ ఎడం సర్వ స్వతంత్రంలో
మనసు మనసునూ కలిపే నిజ బంధం కోరేరు

ఇష్ట మయినా కాకపోయినా నిరాకరణం
జీవన భ్రమణంలో శ్రమ జీవుల సమాహారం
వివిధ స్థాయిలలో శ్రేణులలో ఆవహించేను
మానుష ధర్మం పదిలంగా మస్తిష్కం నుండి మేధలో

తమ తమ విధులు బాధ్యతలు తప్పని వయి
కర్తవ్యం మంతవ్యం సహకారం సమభావంతో

దోషం మోసం ద్వేషం శత్రుతలతో
శ్రమ జీవుల సమాహారం విశ్వ జనీనం
గమ్యాలెన్నో దారులు కూడా అన్ని అయ్యేను
తంత్రాల సంఖ్య పెరిగేను అనూహ్యంగా

రాజకీయ క్రియాచరణ పర్వంలో
కలహ సమర చర్యలతో రోబొట్ ప్రవేశం

కల్పనలో తెరచాటుకు మానస దృశ్యం
మంచి చెడుల మధ్య రేఖ చెదరిపోయి
దొరకినంత వరకు మింగడమే పనిగా
ఆరాటం ఆర్భాటం ఆడంబరం జీవితమై

లలాట రేఖ చెదరి కనుల నుండి
బాష్ప కణం అనల రేఖగ మారవచ్చు
నీరస పడి మంచు బొమ్మగ కావచ్చు
ఏదయినా నాటకం జరగక తప్పదు

ఏదయినా స్వీకరించడానికి మనిషి సిద్ధంగా
తప్పని దయి విధి పేరిట, భవితను తలచేను
మనిషి మనిషికీ అనుబంధం ప్రతి రుతువులో
జీవన సమస్యలతో కాలం తన వశమయ్యేనా?

సంఘంలో జీవన భాగ్య సంపాదనలో
ఒత్తిడిలో అవసరాలు ! లౌకిక వర్తనలు
వ్యక్తిలోని అంతరంగ స్థితిని మరపించేను
ఉన్నదారి వదలి మరో దారిని పట్టేను

శైశిర ముఖాన తోడుగ చీకటి బిందువు
ఆకర్షణీయమయిన ఆకృతితో బందువుగ
ఇది బయట ప్రపంచంలో బ్రతుకులలో
వహించే పాత్ర లెన్నొ! జీవిత నాటకంలో

దీనికి దివా రాత్రాల విభేదం లేదు
తెలుపు నలుపు తరువాతనే ఏ వర్ణమయినా
ఆకు పచ్చని భాగ్యం సమద్ధికి సంకేతం
ఎరుపు రంగు పరివర్తనతో తైజస చిహ్నం

వివిధ వర్ణ సమాహితం ఈ జీవితానుభవం
ఒక దానితో మరొకటి కలిసిన వెన్నొ
కవుల ప్రతిభాలోకం జీవితాల నలంకరించేను
కవితలలో ప్రతీకలుగా నిలిచేను అసంఖ్యాకాలు

గ్రీష్మంలో కాలి బాటన అడుగులతో
ధగ ధగ లాడే ఎరుపు మాట్లాడుతుంది
దాహం క్షుధ బాధా రూపాల గురించి
అపాయం ప్రమాదం ఉత్తేజం మార్పుల చిహ్నం

ఎండల తీవ్రతలలో కాస్త నీడను కోరీ
వాన చినుకులలో రక్షణ సాధనకై
నీలి రంగులో నీడను కోరేరు ఛత్రంగా
ఏ రవినో మేఘాన్నో తలచుకునేను మానసం

కావలసిన సహన శాంతి ప్రేమ కరుణ మనిషిలో
వీర భావ మనోజ్ఞం కవితలు భావ రూప ప్రతీకలతో
పలు రంగుల అనుభవాలు కలిసిన జీవిత చిత్రం
వ్యక్తి నిష్ఠమయి సమాజ భావనతో వారి స్వంతం

రవి చండతను వానలను అదుపులో పెడుతూ
కవితకు నవ ప్రతీకలతో కళాకృతినిచ్చేను

మాస్క్‌కూ ముఖానికీ తేడా లేకుండా పోయేను
రెండూ కలిసి ఒకటిగ చలామణి అవాలనీ
బయట ప్రపంచాన్ని ఒకరు ఏలాలనీ
లోని సమాజాన్ని మరొకరు ఏలాలనీ

పరస్పరం ఆదాన ప్రదానాలకన్నా
ఒకరిపై మరొకరు ఆధిపత్యం కోరేరు
ఒకరిలో రహస్య పేటిలో ప్రమాదకరాలు
నిషేధాలు బయట పడీ! అశాంతి విస్తరించేను

# జీవన దర్శనం (రెండో భాగం)

## 1. మనిషిలో ప్రకృతి బింబం

ప్రతి మనిషి మనసులో అంతో ఇంతో శిశిరం
ఏ మూలనో ఒదిగి నిరాశా నిస్పృహతో
సృజనలో మొలక అయిన కాలం కలసి
వచ్చేదాక! వేచి చూడ వలసిందే

వసంత భావ రేఖలు సుందర రూపంకై
పొంచి ఉందేను తనలో నమ్మకంతో
మానుష ప్రతిభకు నిపుణత కవకాశం
రావచ్చు తలుపులు తెరవబడీ

ప్రచండ మయిన గ్రీష్మం తహతహలాడిస్తూ
మొత్తం సమాజాన్ని అగ్నులతో భూషిస్తూ
జల బిందువు కై ఆకాశంతో పాటు
భూమి తలం కూడ విలవిలలాడుతూ

నిరంకుశ ఘట్టాలను దాటించే
ఉపాయాల ధారలతో జల బిందువులకై
వెచ్చని నీడలు ఆశ్రయ రూపాలయి
మనుషులలో విశ్రాంతి! భావజగం నవం

పంటలతో పచ్చదం కోరే మతితో
బ్రతుకులెన్నో మనిషి మనసులో ఒక్కొక విధంగా
కాలం నిరంతరం ఆలాపించే నాదం
శబ్దమయం కవితలో అక్షర యోగంలో చేరీ

ఏదో ఒక సాకుతో కవిత అవతరించదు
దొరకిన అవకాశాన్ని వదలు కోదు
బయట పడుతుంది లోక హితం కయి
మానసికంగా హ్లాదంకై ఆలోచనలో

ఎవరి కెంత అవసరమొ! అంతంత మాత్రమే
సూర్య చంద్ర బింబాల్లా మనిషి మనిషిలో
చుక్కల వలె దూరం నుండి పెను తలపులతో
పూవుల వలె దగ్గర నుండి పిలిచేను మిత్రంలా

ప్రకృతి నుండి ఆదాన ప్రదాన పథాలతో
సుందర స్వప్నాన్ని సాకారం చేసే హృదయ ఘనంతో

# 2. అలంకరించాలనీ

సంధ్యాదీప మని చిన్నచూపు చూచేరా
రాత్రులు కాపల కాసేరా? రక్షా రూపమిది!
ఇది మనసుకు రాక్షా కవచం! వెలుతురు రూపం
అనలాన్ని మరచి అమృత గుణం వహించాలనీ

సమాజ దృశ్య ప్రదర్శనంలో
వ్యక్తిని నిద్రా ముద్రకు గురి చేసేను
దొంగకు తాళం చెవి దొరకేనా?
దొరలకు నిర్భయ రుచి ఒలికేనా?

వెలుగులు చీకటి పగలు రాత్రి భేదాలు
ప్రతి పనిలో ఊహలో ప్రవేశం జరుగుతుంది
మానుష కథలలో అనిల గీతం వినిపించేనా?
వ్యధలో అనల రాగమై విలసిల్లేనా?

ఈ రెండూ కలసిన జీవితం
దుఃఖమొ మోదమొ! అన్నీ స్వీకార్యాలయి
శాంతి శిఖరం చేరే కోరికను
పుష్ప దామ రూపం పొందాలన

అనుకుంటే అయ్యే పనియా? ఇది
దీని కెంత ప్రయత్నమో? మనిషిలో
ఎవరి ఆలోచనలు వారివి బ్రతుకులో
దేని విలువ దానిది జీవన గమనంలో

దేనికేది పోటీయో తెలియదు
చివరి క్షణాలలో మిగిలినదే, తనది
నిప్పయినా బొగ్గయినా దుమ్మయినా ఇదే!
భూమి నుండి పయనం ఎక్కడికి? దేనికి?

తెలిస్తే! పూల కిరీటంతో తృప్తి రేఖ
మనిషిని చుట్టుకొని మనోజ్ఞమై
దిశా వలయ గళాన్ని అలంకరించాలనీ
కోరిక మిగిలీ! సామాన్య విషయం కాదు

# 3. హృదికి దగ్గరగా

అద్దంలో తన ముఖం చూచుకొని మురిసేరు
అద్దం పక్కకు తొలగిపోగానే మసక మబ్బులు
ఒకటా రెండా? పరంపరా క్రమంలో
మనుషులలో బరువును మోసుకొనీ చింతనలో

ఇది మొత్తం మీద! అందమైన పుస్తకమయ్యేను
ఎవరి జ్ఞాపకాల తోనో బ్రతుకులు పూర్తిగ సాగవు!
కవి అయినా సాధారణ జీవితంలో
సామాన్య జీవన రూపాన్ని సహించేను వహించేను

కానీ! ఎక్కడో మనసులో దాగిన అనుభవం
మరొకరి కంద జేయాలనే తపన లోన
ప్రపంచ గ్రంథాల ప్రదర్శనం! చూపుకు
అక్షరాలు అలంకారంగా పరిణమించేనా?

చలి కాచుకొనే బొగ్గు ముక్కలయ్యేనా?
ఎవరైన నిప్పంటించి, ఆనందించేరా?
ఎగసే మంటలు దేనికి పనికివచ్చేను
అన్నం వండేందుకా? యజ్ఞం చేసేందుకా?

దేనికదే వేరు వేరు అవసరాలలో
మనిషిలో పరిమితుల్ని దాటుతూనే!

కలలకు సమయమంటూ లేదు,
నిద్రా జలాలపై పడవల వలె! మనసులు!
దేని కయిన ఎవరికయిన కానీ
అలలను కోరని వారెవ్వరు? చలనంలో

ఎదరు పడిన మనిషి ముఖంలో బాధను
పసిగట్టే చూపులు! రవి కిరణ సమానం
ఎవరినయినా సత్కరిస్తుంది పడవ స్నేహంగా
హృదికి హత్తుకునేను ఎగసి పడుతూ దగ్గరగా

# 4. చరిత్ర ఫలకంపై

ఇది చరిత్ర ఫలకంపై దర్శనమిచ్చే రాత కాదు
శాస్త్ర విదుల మతి దీప్తిని చూసే కాలసూచి
ఏ వెలుతురు లెపుడు ప్రసరించేదీ
భూమి తలంపై చిమ్మేదీ తెలియదు

నవనీతంతో చాచిన చేతిలో
కరవాలం ప్రత్యక్షం అంతలో మారేను
అంత మాత్రాన ఉన్న తలను సర్దుకొని
నూరుగ తిరుగ నక్కలేదు! మనిషి!

సమరంలో తలలు లెక్క పెట్టవచ్చు
ఎన్ని తలలు తరిగితే అంత కీర్తి! పెరిగేను
వచ్చే దృశ్యంలో భాగమై వెలసేను
అంతలో కనుమరుగయ్యేను ఒరలో

కొద్దిసేపటి క్రితం మనోజ్ఞమైన స్థితి
అంతలో ఆపదలో బీభత్స జలధిలో
సంతోషం నుండి విషాదానికి దారి తీసేను
నిరాశలో మనిషిని ముంచేసేనని కొందరు

చంద్ర బింబ ముఖంపై మచ్చపై ఎవరి ఊహవారిది
అలంకారంగానో ! పరచిన నీడగనో! కాల్పనికమో
ఏ కల్పన లేకుండా జీవితాలు లేవు
ఏ వాస్తవ తలం లేకుండా ఆధార భూమి లేదు

అనుభవం! కట్టె బొమ్మ కాదు!
జీవన రస బిందు సమూహ రూపం!
ఏ రసమయినా ఏ స్వరమయినా ప్రగతిలో
చివరన కోరేది! అంతవరకు లేని శాంతస్థితి

ఎవరి పాత్ర నిర్వహణం వారిదే! స్వంతం
భవితను లెక్కలు కట్టి ముందుగ చెప్పేరు
నిజమయ్యే దేమయినా, అంత వరకు వేచి
నిజరూపంకై శక్తి ధారపోసేరూ

ఒకరు ఇంటికి తోరణమై నిలిచేరు
ఒకరు రాత్రి ముంగిలిలో దీప మయ్యేరు
పగలు రాత్రి పనుల విభజన ! తప్పనిపై
మనిషి చలనశక్తిని నియతం చేసేను

# 5. దేని విలువ దానిది

ఏ అంకె విలువ దానిది! భిన్న భిన్న స్థితులలో
ఎవరి పరిమితులు ఆయువుల గతులు వారివి
జన వర్తనంలో అన్వయ శోభలతో
కాలం మారినా మనుషులు వేరయినా అంతా ఒకటే!

మోదం ఖేదం ఉత్తేజం నిర్వేదం విజయం
పైకి కనబడేవి! మానసికంగా కనబడనివి
జారిన కలల మొక్కల వలె నింగిని చేక్కలు
ఆశ పడే మనుషులు! పూర్ణత నాశించేరు

ఇది అందరి చంద్ర బింబ రూప మైన ఆశాకృతి
కదలిపోయేను! శూన్యమైనది వదలిపోయేను

దూసిన తుపాకు తూటా వలె
ధ్వనుర్విముక్త నిశిత బాణం వలె
కవితలో సార్ధకమయ్యేను ప్రతీ కలలో
మిసైల్ వలె క్షతుల కుపక్రమించేను

ఏది ఏ కవితలో సార్ధకమయ్యేదీ, అన్నిటికీ
మనిషిలో మౌలిక ప్రయోగశీలం నుండే
ఎవరి బ్రతుకు ఎంతటి దరిద్రంలోనూ
రాతి గుహ కాదు, ఎక్కడ బడితే అక్కడ బ్రతకదు

వ్యక్తి నుండి సమాజానికి పరివర్తన సహజం
వ్యక్తిత్వాన్ని బట్టి అస్తితకు ప్రయోజనం చేకూరేను
మాట ! ఆయుధమో పూల గుత్తియో కావచ్చు
కార్యసాధనంపై అంకిత భావంతో అంతా ముందునకే

ఎక్కడి కక్కడ పూర్ణతయే పరిపూర్ణతకు దూరం
విత్తు నుండి పండు వరకు క్రమంలో విడిగానే
కార్య సాధనలో మనిషి ఆశించేను సత్ఫలితం
ఎన్ని రంగులో అన్ని రకాల మనుషులు
మనసు మాత్రం తుమ్మెదయై భ్రమిస్తుంది లోన
వ్యక్తిలో వివేకం గుర్తిస్తుంది మనుషుల మధ్య
భేదాన్ని ఆలోచనా ధారలో ప్రవాహకతను
చైతన్య విలసితమైన జీవన నవ వాస్తవాన్ని

# 6. ఆరంభం

వ్యక్తిలో వసంత హృదయం
రస స్యంది అయింది, దయా గుణంతో
ఇది మనిషిని శక్తివంతం చేసేను
జీవ ధనంతో, చైతన్య పదంతో

ఒక ఉగాదియే కాదు ప్రతి పండుగ
విశిష్ట గుణాలతో ఒకటొకటీ హితకరం
జలధిలో అలలకు గట్టు దాటి
భూమికి చేరాలని! ఆక్రమించాలనీ

ప్రతి పండుగతో వ్యక్తి నుండి
సమాజానికి కనిపించని ప్రకాశరూపం
కొన్ని పరిమితులలో ఆకర్షించేను
సంగీతం సాహిత్యంతో వ్యక్తిత్వాలు

కంపనలు ప్రకంపనలు ప్రమాదాలు
ఘర్షణలు ఎన్ని వచ్చినా నిలబడేను
మనిషిలోని ఆర్ద్ర భావ సంచారాన్ని
సమాజాని కంద జేసే లక్ష్యంతో

తమలో ఇముడ్చుకున్న విజయ భావన
సమాజంలో ప్రతి వ్యక్తిలో ప్రతిఫలిస్తుంది

పై నుండి ఆశీస్సుల హస్తం ప్రతి పండుగలో
ఆనందంతో నవ ధునులను కదలించేను
మనిషి మనిషిలో మార్పుకోరే దివ్యమైంది
మనసుకు శిఖర రూపమిచ్చేను యశోమయమై

కనిపించీ కనిపించనిదయి మరునాటికి
యధాస్థితికి అలంకారమై పెద్దపీటయై

# 7. ఏదో సాకుతో

ఏ పండుగ ఉన్మత్త చర్యలకు దిగదు
మరో సంవత్సరానికి వచ్చేది, హృదయం విప్పి
ఉత్సాహం ఉత్తేజంతో బ్రతుకులు పండేను
ఒక పండుగ నందుకొని మరో పండుగ

ఏదో సాకుతో జీవితాలు దారి తప్పకుండా
కమనీయాన్ని ప్రతి ముంగిలిలో పుష్పదామంలా

లోకహితంకై ఆలోచన! మనో లోకంలో
ఈ రోజున మనిషి మనిషిలో
సూర్య చంద్ర బింబాలు మానస సంబంధంతో
దూరం నుండి చుక్కల వలె పరిచయంలో
దగ్గర నుండి పూవుల వలె సన్మిత్రులుగా
మనిషిలో మార్పుకు పండుగ, చక్కని అవకాశం

సద్భావన చూపుల్ని చిగురింపజేసేను
స్వయం శక్తి చేతనతో పూర్ణం చేసేను
లోకంలో ప్రతి వస్తువునూ విషయాన్నీ
స్నేహ బంధంతో చూచేను మానవం

ప్రతి పండుగచే మనసు క్షాళితమై
జీవబంధువయిన ప్రవాహ శక్తి
మనిషిలో నరనరాల సరించేను
విజయానికి దగ్గరగా సుందర వాస్తవం

పేదల ముఖాలలో పుష్ప గుచ్ఛం రేకులు
ఒకదానితో మరొకటి వరసగా
పోలికలేని స్వతంత్రమైన పరిణామం
కాల చక్రానికి సంకేతం; అమర దీప్తమై

# 8. అంతా ఒకటే

ఆర్తి నుండి గొంతు చీల్చుకొని మాట
ముందుకు సాగుతుంది ఆజ్ఞా పథంలో నవంగా
కవిత అంతర్నివహంతో బాహ్య నిలయంలో
ఆగమన నిర్గమన చలన శక్తితో, వ్యక్తిరూపం

ఇది జీవితంలో ఎవరికి వారు అపూర్వంగా
తలచేరు, కావలసిన వాటిని పొందుతూ
అనుకోని మార్పులతో జీవితంలో
చరిత్రలో సంతోషకరాలయ్యేను
పైబడిన ఘటనల ప్రసక్తితో
ప్రకృతి ప్రతి ఫలన గుణాలతో

ఎప్పటికపుడు ఆధారాలు కోరేను
ఆధునిక జీవన వేగంలో
కాల గమనంలో మార్పుల వలె బ్రతుకులో
పలు రంగులలో బహు వివిధతలతో

మనిషి చెట్టు ప్రాణి నీడ ప్రతిదీ
శూన్యాన్ని తనతో పాటుగ ఆక్రమించాలనీ

దైన్యాన్ని పోగొట్టే యత్నం అనుక్షణం
ఎవరి కోసమంటే వ్యక్తి కన్న సమాజంకై

ఊహలలో చలనంలో జీవితాలు గడచేను
మనిషితో మనిషి అనుబంధాలతో సమాజం
ఎవరో ఒకరు తప్పనిదై మనుషులలో
మిత్రంగానో శత్రువుగానో పాత్రలు వహించేను

మబ్బులలో ఉన్నది మనిషి కన్నులలో
నుండి జారిపడే నీరు ఒకటేనా?

ఉదయం లేచి బయటకు రాగానే తోచేను
పూవో ఫలమో చేతిలో పడాలనీ
బొగ్గులతో రాత అర్థానికి భంగం లేదు
కవితలో కవి దృష్టిలో అంతా ఒకటే

# 9. ఎదురుపడే దార్శనికం

చెట్టు కాదు గుట్ట కాదు గూడు కాదు
జీవనం, దీర్ఘ ప్రవాహోద్దేశంతో
రసధునిగా మధ్యమధ్య ఎడారులతో
పేద మనసు పొందే బాధలతో
భూమిని ఆర్ద్ర పరుస్తూ, అవసరాలలో
సృష్టిలో సజీవమైన పాత్ర నిర్వహించేను

జీవ భూత మయిన ప్రాణ శక్తితో మనిషి! గడపేను
కాలాన్ని వశం చేసుకుంటూ పోవడమే! ధ్యేయం

ఒక తూటాకో ఒక విషపు కాటుకో
రణమొ సహజ మరణమొ! అంతం తప్పనిదీ
బాధలోనొ వేదనలోనొ ఒంటరి తనంలో
మనసుకు సుందర మయిన వ్యాపకం కవిత

బ్రతుకుల నాదుకునేను నిలబెట్టేను
శాంతిని వరించేను సృజనకు నిలయమై

ఉద్యమ చలనం సంరంభంలో కవిత
ఆయుధమయ్యే వీలు లేక పోలేదు

ప్రత్యక్షంగానో పరోక్షంగానో చేతనతో
ఆయుధ సాధనమై సహాయ పడేను
జన హిత కర భావనతో మెరసి పోయేను
మెరపుల ముద్రలతో మనిషి మనసులో
అగ్ని శిఖ లెగసె వాతావరణంలో
జల బిందువు లొలికేను, అక్షరం
కంటికి కనిపించని శత్రువును
ఎదుర్కొనేను దార్శనిక పథంలో

ప్రజల బలం ఉద్యమ సందీప్తిలో
మనిషి మనుగడకు అర్థం దొరకేను
కవిత! సమయ సమయం తీవ్రమై గాథమై
అనలమై మేఘమై వచ్చేను సరికొత్త వాతావరణం

# 10. గుడ్ బై వెల్‌కమ్

వైరానికి గుడ్‌బై, స్నేహానికి వెల్‌కమ్
దేశం నలు మూలల సుందర వాస్తవం
కష్టాల్ని నష్టాల్ని భరిస్తూ, బ్రతుకులు సాగేను

అడ్డు గోడల్ని కూల గొడుతూ
ఇనుప ముళ్ళ కంచెల్ని తొలగిస్తూ
స్వేచ్ఛా గతిలో మైదానంలోకి మానస మందరిదీ

ప్రతి అక్షరమొక ఉపయోగితతో
మానవ వికాస చరిత్రకు దోహదమై

ఉద్యమమంటే దాగుడు మూతల ఆటకాదు
కఠిన పరీక్షకు గురిచేసే అమృత లక్ష్యం

మౌన గుహలలో చరించడం కాదు
బయటి మహా జనాభిప్రాయంతో కాలు కదపడం
మనిషి బ్రతుకులో చుట్టూ ప్రశ్నలు
ఎప్పటి కప్పుడు సమాధానాలతో సాగేను
జడత నుండి చేతనతో ఆదర్శంలో
స్వప్నాల్నీ కల్పనలను వదలి వాస్తవానికి చేరేను

వ్యక్తి మనసును మానవతతో తీర్చే
అవసరం ఇప్పటిదా? ఎప్పటిదో మునుముందుగ

అన్నిటికీ బాధ్యత ప్రజాస్వామ్య సామ్యవాదంలో
నిర్వహణంలో పాలకులదే; వారెవరయినా

బాధ్యతలలో పనులను బట్టి! ఆచరణం
అవసరం ముఖ్యమైనప్పటికీ నిరంతరం

నేరాలకు పడే బేడీలను తలపించే
ఆర్త స్వరం! వినబడుతుంది అందరికీ
ప్రతీకార చర్యలతో మనసులు నినదించేను
దీనికి స్పందించే దొకే ఒక ఒక మానుష బంధం

ముఖంలో మరో ముఖం అవసరానికి సిద్ధంగా
రెండిటి ఆయువు పట్టాలపై జీవన వాహనం

# 11. అమృత కళతో

సంకల్ప బలంతో ఆటంకాలను దాటుతూ
మానవ జీవితం భ్రమల నుండి వాస్తవాలకు

ఈ విశాలమయిన అవని తలంపై
మనిషి బ్రతకడానికెంత స్థల మవసరం?
అదియే దొరకని స్థితిలో పేద జనం
బ్రతకడమెట్లాగా? అన్న సమాధానం దొరకేనా?

శ్రమ చక్రంలో భాగమై చూపుకు
ఆకలికి అలమటించే వారెందరో? చూపులో
కోరిక తీర్చేదేదయినా? ఉన్నదా?
బ్రతుకున కనివార్యమయినదే! లేదు

కర్షక శ్రమతోనే ఆకలి తీరే విజయం
ఇది ఏ ఒకరిది కాదు, అందరిదీ

ప్రతి ఒక్కరిలో ప్రశ్నలు బ్రతుకుపై
ఎండలకు పందిరిలా సహాయ పడేనా?
ఇది మానవ జీవితాన్ని తృప్తి పరచేనా?
పనికి మాలిన దుర్దశను చూపించేనా?

ఏ ఎడారి భాగ్యవంత మయ్యేను
ఏది ఆగినా ఆగక పోయినా!
సమాజ చక్రం కోరుతూంది చేతన
మానవ జీవితాన్ని భద్రంగా తీర్చే గతితో

మనిషిలో పనికి వచ్చే చేతనను మరపించేనా?
మనసులో ఈ క్షణం రావలసిన శక్తిని చూపేనా?
ఆర్తిని తీర్చే శాంత భావ కమనీయంగా
ప్రతివ్యక్తి జీవితం అమృతకళతో రాణించేనా?

# 12. సంస్కృతిలో భాగమై

సమస్య లెన్నో! మనిషిలో భూమిక లన్నీ
ఈ దేశం మాదేశం అని లేదు ఏ భేదం
సార్వజనీనమయిన అవసరాలతో బ్రతుకులో
విలువలు సంతరించుకొని, చోటు నుండి చోటుకు

అనల శిఖల వెనకనే మేఘ జల సేచనం
నిరంతరం ఉత్సాహశక్తిని! ప్రవహింప జేస్తూ
దశలు దశలుగా అభినవ రూపం సరికొత్తగా
చరిత్రలో మనిషి! గతిని మార్చివేస్తూ
మానవ విజయం చిహ్నం! ఆధునికం ప్రవేశంతో
మానస తలంపై గుణ శోభను సరింపజేసేను

ఎవరు ఏది కాదని మౌన శిల్ప మయినా
ప్రచార తంత్రుల మధ్య చిక్కిన విలువలతో
ఆగనిదీ! చిత్రంగా మనిషి ఊహ నాక్రమించేను
ఆరోహణలో లెది ఎక్కడ నిలిచేదీ తెలియదు

వాతావరణంలో తాపం శమనం ఏ రోజూ
పగలు రాత్రి భేదాలలో మార్పులతో
దారిలో కలిసిన అడుగు జాడల దృశ్యం
ఒకటయి మిళితమై! సమూహ శక్తిని తెలిపేను

సామాజిక రాజకీయ ఆర్థిక ఆధ్యాత్మిక
ప్రపంచం! మనిషిలో కొత్త పోకడలతో

అడవులలో బ్రతికేవారు ఇప్పటికీ
ఒంటికి గుడ్డ కరువై, పొట్టకు తిండి లేక
కాలం వెళ్ళబుచ్చేరు ఇప్పటికీ,
భయాక్రాంతమై ఆయువు చలనంతో

అవమానం కళ్ళఎదుట తూగాడుతూ
జీవన వాస్తవ చక్రంపై రుతుగీతం వినిపించేను

మానవ నిజ రూపానికి రంగులద్ది
జీవన చిత్రం లక్ష్యం! హవణించేను
ఎన్నికల పుణ్యమా? అని జనజీవన ప్రదర్శనం
దృశ్యంలో రేఖామోదం పొందేను సంస్కృతిలో

# స్వాగతం

వెలుగులు చిమ్ముచున్ కదలి వీర మహోదధి వోలె సాగి, మా
తలపుల లోని బంధన వితానము ఛిన్నము చేసి నావు, మా
తలపయి రాతలన్ మలచి తళ్కులు దిద్దిన శిల్పి వీవు, వే
వెలుగల రుద్ర వీణపయి విప్పగ చేసితి అగ్ని గీతముల్

మా గాథల్ నినదించినావు జనతా మాన్యమ్ము మంజీరగా
మా గోసల్ వినిపించినావు కవితా మానోజ్ఞతా గర్జగా
త్యాగానన్ సుఖ భూమికల్ విడిచి స్వాతంత్ర్యైక మార్గాన కా
రాగారంబున నుండి నీవు ఒక వీరావేశ గోళంబు నాన్

ఈ కనువిందునైనది సుమీ! తెలగాణము రాష్ట్ర దీప్తితో
మాకయి వచ్చి మా హృదయ మంటప మందు వసింపుమీకృపన్
ఈ కమనీయవేళ తమ స్వేచ్ఛను పొందిన హ్లాదవేదిపై
నీ కిదె స్వాగతమ్ము నవ నీరజ మాలలు సాగు చూపులన్

Edited

**Dr. M. Charitha**

Secretary

Rasadhuni Sahithi Parishath

మహాకవి దాశరథిపై "జయంతి"లో తెలంగాణ ఏర్పడిన తర్వాత, గ్రంథాలయం కార్యదర్శి మా అన్నగారు ఎం.ఎల్ నరసింహారావు నిర్వహించిన కవి సమ్మేళనంలో వినిపించింది.

స్వేచ్ఛా కవిత్వం - XI - 142

# అద్దంలో అనల చిత్రం
## పార్ట్ 1 & 2

మాదిరాజు రంగారావు



**2025**

రసధుని

సాహితీ పరిషత్తు

శాంతినగర్, హైదరాబాద్-28.

**SWECCHAA KAVITHVAM**

(Free Verse)

# XI - 142 ADDAMLO ANALA CHITRAM

# XI - 142 అద్దంలో అనల చిత్రం

by

Prof. Maadiraju Ranga Rao

© Dr. M. Santhosh Kumar

Y.P. 2025

*Presented*

*to*

*Dr. M. Charitha*

My Daughter

*with*

*Blessings & greetings*

*on her Birthday*

# పీఠిక

ఇది స్వేచ్ఛా కవిత్వం బృహత్ కృతిలో చివరి భాగం. పద్యం పట్ల సంప్రదాయ బంధురమయిన ఆవశ్యక భావనతో అభిమానం, గాన యోగ్యమయిన గేయం పట్ల అభిలాష, సహజమయిన ప్రజల భాషలో వచన రూపంతో వచన పద్యం – ఈడూ కలిసిన విరాట్ రూపం దృక్పథాలతో నిలుస్తుంది. ఏ దార్శనిక మయినా కావచ్చు, ఏ విశ్వాసమయిన కానీ, వైవిధ్యంలో భిన్న రుచుల సమ్మేళనం అనితరమయింది. ఇదీ దీని ఆవిర్భావ నేపథ్యం. 1952 నుండి వ్రాయబడుతూంది. ఈ విశిష్టత తెలిసి కొందరు తెలియక కొందరు మిన్నకుండడం జరుగుతూంది.

వస్తువు వర్తమాన జగత్తులో సామాజిక భావనాయుత మయింది. గతంలో నిలిచింది. కొనసాగుతుంది. అది, భావ రూపం కావచ్చు ప్రతీక కావచ్చు. మనస్తత్వ విశ్లేషణం అవచ్చు. ఇంకా లోతు వెళితే గతంలోని విలువలకు సంబంధించిన విషయాలు కావచ్చు. ఇంకా తదితర మనస్తత్వ పరిజ్ఞాన విశేషాలు ప్రభేదాలు కావచ్చు.

ప్రతి రుతువులో కనిపించే ప్రత్యేకతలు కవిత్వంలో ఒకేచోట విషయ మర్యాదలతో నవ్యంగా రూపొందడం గమనించవచ్చు. ఇది ఒక మహా సముద్రం, ఇది ఒక విశాల గమనం, ఇది ఒక పవన వీచి, భూతలంపై విస్తారమైన నివాసావకాశాలతో జీవితాల ఉనికికి ఆధార భూతమయింది. ఇదీ దీని ప్రత్యేకత. సాహిత్య సహృదయులను ఆకర్షించే రచనా శిల్పం ప్రకాశితమయింది. ఇక తాత్త్వికంగా దార్శనికంలో ప్రజాస్వామ్య సామ్యవాదం ప్రతిపాదితమైంది. మనస్తత్వ ప్రసారాలతో ప్రసన్నతను పొందింది.

ఆధునిక యుగంలో పరిస్థితుల్ని బట్టి ఈ దేశం సాంస్కృతిక తేజాన్ని బట్టి భవిష్యత్తు ఆలోచనల్ని బట్టి ప్రగతిశీల భావ జాలలతో దార్శనిక రూపాన్ని పొందడం సహజం. అది ఇందులో అక్షరాకృతిని వహించింది, హృది స్పందన గుణాలతో ఆమోదాన్ని పొందుతూంది.

**– మాదిరాజు రంగారావు**

# 1. అనుభవ చక్రం

సంపన్మయ మయిన అనుభవ చక్ర భ్రమణంలో
తిరిగేను మనిషి! ఇష్టం అవనీ కాకపోనీ
జీవితంలో సమర సదృశ స్థితులకు కలహం
మొదటి టార్గెట్ ఇది భౌతిక వైరుధ్య జగం

గమనంలో దిశల నుండి మారే
దృశ్య పరంపరలలో ఎన్ని పాట్లు బాధలు !
అన్నీ విజయంతో ఆనంద ఘన రాగం
మనిషిని ప్రలోభ పెట్టేను నిరంతరం

కోరిక, ప్రవాహంలో ముంచేను
కొత్త రూపంలో పైకి తీసేను
అలజడి ఆగేను, హింస తగ్గేను
ఆయుధాల ప్రయోగాలనివార్య మయ్యేనా?

పూల దండలు ఆకర్షణలో
తన ప్రభుతను అధికార పీఠాలను
కొక్కెంలా ఆశా రూపం కాపాడేను
నిరంతరం కదలే బ్రతుకు బండిలో

దశ దశలో ఏదో ఒక ఉద్యమం చిన్నదొ పెద్దదొ
ప్రగతి దృశ్య పరంపర సాగాలనీ చలనంలో

అన్వేషణలో ప్రాప్తం అప్రాప్తం రెండూ ఎదురుగా
నవ సమాజ నిర్మాణంలో కాలం సంప్రీతంగా
మనిషిలో సమాజ శక్తి నినుమడింప చేసేను
ఇది నిరంతర చేతన తోనే సాధ్యమయ్యేను

ఒకరి ఆలోచనా రూపానికి మరొకరి అభిప్రాయం
ఎవరి విజయమెంతో తెలిసే దాకా! అనుభవాలు
తనలో పూర్ణకమయి గతి తనలో ఆరాటం
కాంతి బింబంగా మలచే సన్నాహంతో మొదలు

అడుగడుగున ప్రజల నడతలతో
మారే సమాజ వ్యవస్థ! ఒకరిది కాదు
నిన్న ఉన్నది నేడు కనుమరుగయి పోవచ్చు
నేడు ఉన్న పచ్చదనం, రేపు దహనం పొందవచ్చు

## 2. శ్రమ కేతనం

మనిషి కోసం మనిషి వెదకేను నిరంతరం
జీరో లెవల్ నుండి బయలుదేరి
పూలను లెక్కపెడుతూ తోటలో గడిపేను
జీవితమంతా లక్ష్యంకై మరో చోటికి పయనం
కావలసినది దొరకేనా? ఎప్పుడు
ఎక్కడ ఏ పూల తోటలోకి? కాకపోతే
మరో చోటికి? ఆశా మతితో
ఎక్కడయినా ఇది వ్యవహారం
వెండి బంగారం భూమి ఏదైనా కావచ్చు
శూన్యం నుండి శూన్యానికి పయనంలో
తాను పూర్ణ రూపం పొందాలనీ
ఏదో ఒక కళ అయితే చాలు ననుకునేనా?
దీనికి రాత్రి కావాలి! మేల్కొని ఉండాలి
పగలు రాత్రి విచక్షణలో భేదం తెలియాలి
పగలయితే శ్రమ జీవన గతిలో
కేతన బింబంలా ఒకటే పై నుండి

రంగు రుచి పరిమళ ప్రకారాల మానోజ్ఞం
మనిషికి దొరకని అందని దేవ రహస్యం

ఎదురుగా మనుషులలో కనబడేది వాస్తవం
రంగుల దుస్తులలో నిజ రూపం దాగీ
అందరిలో నీలో నాలో ఎదురెదురుగ నిలచీ

రేపటి సమాజ నిర్మాణానికి తన వంతు
ఉపద, మనుషులకు పూల తోట యేనా?
ఎన్నికలలో విరామ సందేశంతోనే జీవితం
తృప్తి రేఖతో నింగివైపు చూచేనా?

రంగు రుచి పరిమళ ప్రకారాల మనోజ్ఞం
మనిషికి దొరకని దేవ రహస్యం
ఇప్పటిదాకా ఆలోచన అన్వేషణ వివేచనలో

# 3. చిగురు వేసినట్లు

ఎవరయితేనేం? ఏ కథ అయితే నేం?
అసంపూర్ణ రేఖా చిత్రాలతో జీవితాలు
ఎక్కడి కక్కడ ముక్కలుగా రూపొందేను
మానవ సంబంధాలతో కలిపే సూత్రమొకటే

స్వార్థంలో అధికారంలో లోయలు ఎత్తులు
మనిషిని ఎక్కడికక్కడ నియతం చేసేను
అన్నీ మానవ కథలో భాగాలే ఇష్టంగా
ప్రాణ రహిత సహిత జీవ రూపాలతో

మనిషి తన అధికారం నిరంకుశం చూపేను
మనిషితో మనిషి తలపడేను! కలహంలో
చరిత్రలో తిష్ఠవేసిన వెన్నో
మనుషుల కందని పరిష్కారాలతో

ఒత్తిడుల నుండి బాధల నుండి తప్పుకునేను
తనలో ఉపాయాలతో నిపుణత ఎప్పటికీ
మనిషితో భావ జగం ఎప్పటికయినా
రసమయమయి! ఆకర్షణ వీడని గతిలో

రస హీనం కాదు జీవితం కవిత్వం మనిషిలో
అవసరాన్ని బట్టి అమృత బిందువు ఒలికేను
ఎప్పటికపుడు తమ ప్రభుతను చూపాలనీ
ఆయువు బలంతో ఆచరణ గుణంతో
జీవన చలనంలో సంఘర్షణ
అనివార్యమై అగ్ని గీతం వినిపించేనా

గుహావాసంనుండి జనపదాలకు పయనంలో
మనుషులు నేర్చుకునే గుణపాఠం లేదు
మూల శక్తి ప్రసారంలో లౌకికంగా
ఎప్పటిదే పాతది యథాతథంగా

ప్రగతి భావన పరివర్తనకు దారితీసేను
విజయభావం ఆలోచనా క్రాంతమయ్యేను
మానస వేదికపై పాత్రలు భిన్న భిన్నంగా
ఆకు రాలి కొత్త చివురు వేసినట్లుగా

# 4. అవసరాలలో

ఈ జగత్తు మరచిపోనిది! తరాలు గడచినా
అనుభవ స్మృతిలో పదిలంగా చేతనతో
స్పందన కవకాశంతో కవిత! మానవీయమై
అక్షర చరణంలో భావ చలనంతో

ఇదెవరి స్వంతం కాదు మనుషుల కోర్కెలతో
మతి విలనన లెన్ని విధాలో స్పందనలన్ని!
రవి రశ్మికి గగనమెంత దూరమో అంత
అక్షర యానంలో కవులను పయనింపచేసేను

నీడను కూడా మాయం చేసే
చీకటి హస్తం కింద భద్రంగా "పేద" బ్రతుకులు
ఉనికి తెలిసిని కనిపించని సమాజ శకలాలు
ఎవరి దృష్టి పడేను? వారిని వికల పరచేను

ఉదయ కిరణం అనల రాగం వినిపించేనని
ఆశతో ఉన్న మనిషి! చూపులో ఎగసిన
బూడిద రూపం లేకుండా వాస్తవాన్ని తరలించేను
పలు కథలపై మనుషులలో చింతన మొదలయ్యేను

అలలపయి పడవలా పోవడమే సంఘం పని
వ్యక్తిలో ఆలోచన! మేఘంలా సాగిపోవడమే
ఎన్ని అయినా ఆచరణంలో విజయమయితేనే
ఇప్పటిదాకా పూర్తిగ గగన కుసుమ సదృశమే

మధ్య మధ్య కుంటి దయినా గుడ్డి దయినా
చరిత్ర ! పయనం సాగక తప్పని వ్యవహారం
శతాబ్దాల తరతరాల ప్రభావ రూపాలు
పగుళ్ళు చూపే అద్దంలో ముఖ బింబాల వలె

మనిషి మనిషిలో పరివర్తన సాధ్యం కానిదై
ఏ సమస్యకూ ముగింపు లేని విషాద పర్వం
వాడి పోక రాలి పడక తప్పని సమయాలు
చరిత్రలో కాలాన్ని అలంకరించేను
తప్పని అవసరాలతో ప్రేరణం
అంతరమైన మనోమయం దృశ్యం

# 5. కొత్త విజయంతో

కవితలో కమనీయ కళాకృతి
ప్రతి కవిలో ఏదో ప్రత్యేకత
అస్తిత్వంలో భావమాన నిపుణత
ఆచి తూచి విడుదలైన విజయం

ఆధునిక యుగంలో ప్రగతిశీల
భావ ప్రపంచం, మూడు పూలు ఆరు కాయలతో
సామెత అన్వర్థమైన, సృజన హృదయంతో
కల్పతరువు అనితర సాధ్యంతో క్రాంతి పతాక
స్పందనతో వ్యక్తిత్వం చేతనతో సమాజం
ఎవ్వరేది కోరినా? ఇవి ప్రబోధ ముఖాలు

ఆధారమొ దృగ్వలయమొ! కోణమొ మార్గమొ
ఎవరి కేది ఇష్టమొ ! ముఖ్యమొ వారి కది ఉచితమై
కవితా జీవ రూపానికి బాహ్య రూప రమణీయమై
సౌందర్య శాస్త్ర మర్యాదలతో సంపన్నమయ్యేను
మరొకరి ఆలోచనా పథంలో పయనం సాగదు
ఏది అయినా బ్రతుకులు ఆగవు, కాలం నిలవదు

వెలుగు రేకలతో పాటు మధ్య మధ్య చీకటి
ఒకే రంగుతో మిగతావి పలు రంగులతో

ఇది జీవన రూపం! ఎవరికి తోచిన అర్థంతో
వారి నలంకరిస్తూ, మర్యాదలు నెరపుతూ

పరిమిత క్షేత్రంలో వెలుతురు ఒక విధంగా
మనిషి మనిషిలో భిన్నమైన ఆలోచనా మయమై
రణ రంగంలో విజయ భావ శాంతి ప్రసారం
వీటితో మనిషి సరిపెట్టుక పోయేను

జననం నుండి మృత్యువు దాకా నిశ్శబ్దంగా
రవిచంద్రులు ఆకాశాన సహభావనతో
వెలుగులు వెన్నెలలుతో చీకట్లను మరపించేను
వెలుతురునూ వెన్నెలనూ బుజాలపై వినోదంగా

రోజొక ప్రదర్శనంతో సమాజం కొత్త బలంతో
పగలయినా రాత్రి నిశీథ అయినా సర్వసమానంగా

# 6. వశమయ్యేనని

ఎవరు? ఎవరి నుండి తెలుసుకునేరు
తనను గురించి సమూహ చక్రంపై
తిరిగే సమయంలో నిజ స్థితి గతిలో
తనలో ఉన్న శక్తి, కళ్ళు మూసుకొని ఉంటే

ఈనాటి కవి పీఠం! వర్తమానం
చెరొక వైపున గతమూ భవిత! సదా
చెరొక వైపున విజ్ఞతలో ఆలోచన
రక్షణతో నిమగ్నమై నిశ్శబ్దంగా

మనో నయనం తెరచుకొనే అవకాశం
ఎక్కడుంది? ఎవరికుంది? సమాజంలో
సమూహ శక్తి చేత నడిపింపబడేను
ముందు చూపుతో వడివడిగా నడచేను

అడుగు జాడలు వెనక నున్న వారిచే
రూపు చెడి గుర్తు పట్టరాకుండా
ఆలోచనా రమణీయ వస్తువు లెన్నో
మరుగున బడిపోతుంటే కాలగతిలో

తల లక్ష్యాన్ని చేరే అవకాశం? ఎక్కడ?
ఎప్పటికపుడు దాని కది రూపం కోల్పోతూంటే
బ్రతుకులు భవనాలు కావు, కాలేవు
అద్దంలాంటి అనుభవంలో తన ముఖంతో

కాలం గడవడమే ముఖ్యమవుతుంది
మనిషి! చేతులు చాచి ఆకాశం వైపు చూస్తూ
ఇష్టమైనది కాక పోయినా చీకటి
చేతిలో పడుతుంది! చాచిన వేళలో

సమాజం అలలపై తేలుతూ మునుగుతూ
అక్కడక్కడ ఒడ్డుల్ని చేరుతూ మనుషులు
బయట పడినందుకు సంతోషంతో
మళ్ళీ వీటికి వశమయ్యేనని భయంతో

# 7. వేచి ఉన్న పాత్ర

బ్రతుకు బరువు తొలగి పోయి ఆ రోజు
వస్తుంది! రహస్యం లేదు, అంతా బట్టబయలే

వెలుతురు దుస్తులు ధరించి వచ్చే దీపం
కావలసినదే కాదు, అక్కరలేనిదీ చూపుతుంది

తలపై కనిపించని పెద్ద బరువుతో రావడ
మొక బాధ్యతగా తలచే వివేకులేవరు?

పయనంలో దారిలో ఎదురుపడే ఎడారి
విరామ చిహ్నం కాదు! పొడిగింపుకు ప్రేరణం

కవి చూపులో పడిన దానికి నిషిద్ధం లేదు
గుండెకు తాకింది! అక్షర శరణం కోరేను

మనిషి కోరనిది ఎక్కడుంది? లోకంలో లేదు
ఉండదు! అందుకే ఆ ఎన్నిక భగవంతునికి చెందింది

నివాసమయినా మందిరమయినా మనిషి వంతులో
తనతో పాటు ఉండేవే బంధంతో యశో రూపంతో

నడచినంత దాక! పూలు; ఎన్ని రకాలో చల్లగా
కోరేదేది? అంటే తన ముఖం చూపేనా? స్వేచ్ఛగా

కావలసిన దేది? అంటే ? అనల కణం ఎగసేనా?
ఇది పూవును కాల్చేనా? మనిషి ముఖం మాడ్చేనా?

దప్పిక వేసిన మనిషిలో గాఢమైన కోరిక
పై కెగిరి మబ్బుల్లో నుండి తెచ్చుకోవాలని?

సాధ్యాసాధ్యాలతో పనిలేని మనిషిలో ఆరాటం
ఆలోచన మారేనా? ఎడారిలో కాలిడేనా?

దూర దూరాన సౌధం దగ్ధమయ్యే జ్వాలా దృశ్యం
సాయం సంధ్యను తలపిస్తే కథకు బలమేర్పడేనా?

ప్రతి హృదయం అపుడపుడు కాసేపు రాయి అవుతుంది
అది శిల్పం కావాలని ఉబలాటం! మనిషిగ కాదు
ఈ మహా నాటక రంగంపై ఎవరు ఎపుడు ఏమయ్యేదీ? తెలియదు
ఇందాకా వేచి ఉన్న పాత్ర లభించేనో? లేదో

# 8. అమూల్య వరం

తొలి కిరణంతో రోజున భూమిపై మనిషి
ప్రకాశమాన మయ్యేనా? రాత్రి విరామ దశతో
నిద్రాలోల జగత్తుతో మెలకువ జాడలతో
కళ్ళు తెరవడంతో ఎదురుగ అవసరాలు నిలిచేను

చేమంతి బంతి గులాబి మందారం పూలు
పూచిన తొలి రశ్మి తాకిన భూమిపై
మనిషి ప్రకాశ మాన మయ్యేనా?
రాత్రి! విరామ దశలో! నిద్రాలోల మైన మనస్సు

మేడపై నుండి చూచే చూపులలో క్రింద
కార్మిక కర్షక వృత్తికార శ్రమ శక్తుల చలనం
తదితరులు! ఏదో పనిలో నిమగ్నమై
కాలంలో సమయానికి తగిన క్రియాగతులతో

వేగం కోరే ప్రగతి రూపంతో, నేలపై
పై నుండి సూర్యుని రథ చక్ర గతితో సమానంగా
క్రింద జీవన వాహన గమనంలో పయనం
ఏదో ఒక పేరుతో శ్రమ చక్రంపై భ్రమణం

ఏ చెట్టు నీడనొ ఏ గోడ పంచనో
జీవన హేతు గుణ ప్రకారాలతో
మనుషులు వివిధ స్థాయిలలో శ్రేణులలో
అందరిలో సంప్రేరణలు ఆ రోజు అమూల్యం

ఆర్థికమైన పలు పొరలతో సమాజం
దేనికది ప్రత్యేకమైన విశేష రీతులతో
ఆయా దేశాల జాతుల స్వరూపాల్ని దిద్దేను
వ్యక్తులలో వికాస పూర్ణతలకు తోడ్పడేను

దేశ రాజ నీతి విభవాలతో విజయాలతో
నవ సమాజ శాఖా సముదాయాలతో
కవిత్వమొక "విశల్య కరణి" అయ్యేను
ప్రజలకు సత్వర ముపయోగపడేను సుస్థితికి
బాధను పోగొట్టే ప్రాణం నిలిపే వస్తువుల
పూజావసరంలో బుట్టలా అమూల్యమైన పాత్ర

## 9. యశశ్శిఖరాలు

ఇది ఉగాది ఏడాది కొక మారు
పేరులో మార్పుతో ఏతెంచేను
అరవై సంఖ్యలలో ఒకటి ప్రత్యక్షం
వికాస గుణ మయమై, అభినవమై

ఇది దేనికది సర్వశ్రేష్ఠమై ఆవత్సరం
వసంత భావనా స్పృహను నిలిపేను మనిషిలో
ఎవరి లక్ష్యం వారిది, నిరంతర యానంలో
ప్రకృతి నేపథ్యంలో అనుభవ సుందరతలతో

దైవం స్థానంలో మహాకాల స్వరూపం
మనిషిలో ధైర్యాన్నీ స్థైర్యాన్ని నింపేను
ఇరువైపుల రెక్కలతో ఈనాడైనా ఎగరాలనీ
పైకి తన సత్తా చాటాలనీ, ఆరాటం

ఈరోజు మనిషితో మనిషి స్నేహ సూత్ర
బంధంతో షట్ రుచుల వినియోగం! తృప్తిగా
మహాకాలానికి దైవత్వసిద్ధి ఒనగూరేను
శ్రమ జీవన ఫలం పొందే సంకేతాలతో

గగనంలో గ్రహాల చలనంతో
పృథ్విపై మానవ జీవన గమనం
జ్యోతిషానికి ఈరోజు పెద్ద పీట
సమాజ శక్తులకు గౌరవ మర్యాదలు

వ్యక్తుల ఉపయోగానికి సమాజ శ్రేయానికి
అవసరమేదయినా దాన్ని స్వీకరించేను మనిషి
స్వంతం చేసుకో జూచేను కాలక్రమంలో
దివికీ భువికీ సబంధం ! దృఢతరమయ్యేను

కవుల నుండి కవితలు! తేజోరూపాలతో
మనసులోని మిగిలిన చీకట్లను తొలగించాలనీ
ఎవరి ప్రయత్నం వారిది ఈ మనోజ్ఞ సమయం
వాస్తవ బంధాలతో యశ శ్శిఖరాలను నిలిపేను

# 10. విశ్వసనీయత

ఇది ఉగాది కలహ వేదిక కాదు
అంతా ప్రియం! స్నేహాలోలం
ఎప్పటిది? ఆ ఏడుపు గొట్టుకు
బదులుగ! లలాటాన విజయ రేఖ

పాప నుండి మహా వృద్ధు దాక
అందరిలో ఉత్సవ కళ ఉదయ బింబమై

మానవ ప్రమేయం లేకుండా
గ్రహాల పంపకంతో నడుస్తుంది
జీవితం ఎందరికో! ఈ రోజున
కనిపించీ కనిపంచని వాలకంలో

సృజన నుండి పైకి ఎదిగిన భావ ప్రపంచం
సమాజ వాస్తవ స్థితికి ప్రభాత రేఖలందించేను
మనుషుల బుద్ధుల నుండి చీకటులు
మటు మాయం కావడ మొక విచిత్రం

పగలు రాత్రి భేదం లేకుండా ఏకాకృతిగా
గ్రహ సంచారం, భూమిపై ప్రభావాలు ప్రసారాలు
విశ్వావసులో విశ్వసనీయత పెరిగేను
మనిషిపై మనిషి నమ్మకం స్ఫటిక సదృశంగా

పొలాలు పంటలు తోటలు తరువులు
సనసన్నని పొరలలో చిరుగాలికి
నృత్యం చేసేను రుచిర మందహాస కళతో
మనిషి నుండి మనిషికి కావలసింది తృప్తిరేఖ

బ్రతుకులు కేవలం బాధామయాలే కాదు
సంతోష స్వాంతంతో మెరసే అనుభవాల సంకలనం
సమాజ వికాసం శ్రమతో తృప్తి రేఖతోనే
ఎవరేమనుకున్నా, ఇది కాలం ముఖాన కుంకుమయే

మదిలో దాహంతో గంగా జలపాతం
హృదిలో స్పందనతో జీవశక్తి మనోమయం

# 11. స్నేహ బంధం

ఈ విశాల పృధ్విపైన
అడుగుల సాగినంత మేర
ఎదురుగ దృశ్య పరంపరలు
కల్పన నుండి వాస్తవానుభవంలోకి

పోయినంత వరకు స్వంత మనుకునేను మనిషి!
తరులు గిరులు నదులు! ఉల్లాసంగా
ప్రకృతిలో సంపదలు
మనిషిలో ఆలోచనలు

ఆశామయమయిన ఆధిపత్య గతితో
అంతో ఇంతో కోర్కెలకు ప్రాధాన్యంతో
ఆక్రమణంలో అనల శిఖలు రేగవచ్చు
శాంత సమర్పకమయి దారులేర్పడవచ్చు

అమాయక వాతావరణం వీలు నీయవచ్చు
ఉధృతం ముందుకు వేగం పెంచవచ్చు
జన్మనుండి సమాప్తిదాక మనిషి మనిషినీ
కాల చక్రం అరఅరలో జీవన దృశ్యం!

కాలక్రమంలో వ్యక్తిని సమాజ పరం చేసేను
చరిత్రకు విశాలతను చేకూర్చేను

ఇంతవరకు సుప్తంగా ఉన్న స్వేచ్ఛ
మేల్కొన్న రూపంతో పాత్ర నిర్వహించేను

వానల కన్న అగ్నులు ఆకర్షణీయాలై
అట్టడుగున ఉన్న ప్రజలను ఆ పైకి
లేచేందుకు అవకాశం! స్వప్నం ఋజువై
శాంతి పథంలో, నడిపించేను

హక్కులకై రాజకీయ సమన్వయ పథంలో
కాలానికి విజయ శోభను కూర్చేను
మేఘాగమనం శుభ సూచనయై
గగనం నుండి భూమికి, స్నేహబంధం వెలసేను

# 12. విజయ ప్రయోగం

సత్కృతి దుష్కృతి పలు పాళ్ళలో
కలసిన రూపంతో జీవన గమనం
నూత్న ప్రభావాలతో పరివర్తనం
చారిత్రక సామాజిక పరిణామం సహజం

కాల్పనికాలు యాధార్థ్యాలు సమయం సమయం
విలీన చలనంలో మారే ఆశయాలెన్నో
నవయుగ నిర్మాణానికి అవకాశాలతో
పాయలుగా చీలిన నదుల వలె భూమి స్వంతమై

ఇది ప్రజల సొత్తు దారులెన్నైనా కానీ
ఎవరి లక్ష్యం వారికి బహు ప్రియం
సమస్య నుండి నిష్కృతి కోరేను మనస్సు
మానవ హక్కులు, వ్యక్తుల తలరాతలు కావు

పుట్టుకతో వ్యక్తితతో కలిసినవీ
మనిషి నుండి మనిషికి మర్యాదకు చెందినవీ
మానవ గౌరవ చింతనలో భాగమై
చరిత్రను విలువలతో అలంకరించేను

సవన వేది నుండి సహన పదం దాక
శాంత మనస్కు లెక్కడెక్కడి నుండో మనుషులు
నెత్తురు హస్తాలతో దేశాలు పాలించేరు
చెట్ల నీడల లోకి ప్రజలను తరిమిసేరు

నీడల వెనుక దాగిన మానవ వికృతాకృతులు
అనల గీతం వినిపించేరు చరిత్రను మేల్కొల్పేరు
కొత్త మారణాయుధాన్ని కనిపెట్టేరు
దీనితో కథ మొదటికి వచ్చి తిష్ఠ వేసేను

ఆయుధం నుండి పూలతో పరిమళాల్ని కోరి
స్నేహంతో మానుషీయం వరంగా మారేనా?
కావలసిందే ఇది! ఎన్ని సమరాలు జరిగినా
మనిషి ముఖాన విజయ యోజన తప్పనిదీ

# 13. నిన్న నుండి మిన్నదాక

అట్టడుగున పేద జనం ఆవాసం
పునాది లేనిది నేలబారుగా నిలయం
నాలుగు వైపుల అనిశ్చయ దృగ్వలయం
ఏ రుతు ఘోషకు నిలిచేదీ తెలియని వాస్తవం

విభవానికి విజయానికి దూరంగా
తిండికి నిలకడలకు సమాజానికి వేరై
లోన ఆశా కళికలతో, రాత్రులు,
ఊరుకు దూరంగా నీరుకు దగ్గరగా

బ్రతుకులు తెల్లవారేను, ఉదయ కిరణమందుకొనీ
శ్రమ పద బంధానికి సమర్పితమయి
ఇది, బాధా గాథలతో మనుషుల బ్రతుకులు
మెతుకులపైనే నలువైపుల చూపులతో

దిశా దర్పణంలో తన ముఖం చూచుకొనీ
ప్రతి ముక్కలో తీరు తీరు పేద ముఖంతో
ఇది మరో ప్రపంచం ఆనావాళ్ళు ప్రతిబింబాలు
ఒకటొకటీ దీనంగా హీనంగా శుష్క ముఖాలతో

ఆశా ప్రపంచంలో బ్రతుకులు గడచేను
శిశిరానికి సోదరభావం గ్రీష్మానికి బంధువు
పైకప్పు చుక్కల్ని లెక్కపెట్టేదిగా
చాటుకు తడికెలు! అందరికీ ఒకటిగా

కాలం గడచేను ఎగుడు దిగుడు పడకలతో
సాయం సంధ్యా విషాద పర్వంతో భ్రమిస్తూ

దరిద్రాన్ని ఇనుమడింప చేసేను జ్యోతిషంలో భవిత
సహాయంకై ఎదురు చూచేను చూపులతో చేతులు

రేపు గురించిన చింత యధాతథం
    ఈ రోజయితే దీపం మసి కమ్మిన గూడులా
దీన్ని వదలి ఆశ్రయాన్ని వదలే స్థితి లేదు
ప్రతి రుతువు తీవ్రతను, తప్పుకొంటూ
కాస్త తృప్తిగా ఆకలితీరే బ్రతుకు కై
అన్వేషణం జరిగేను; గాయాలకు గురి అవుతూ

# 14.రుచులు రోచులు

ఈ రోజున మనిషి ప్రకృతి బంధంతో
తొలిదై, అనివార్యం! అనల వేది నుండి
అమృత బంధంతో వెలసేను, వెలిగేను
అరవై ఏండ్ల కొకమారు దర్శన మిచ్చేను

అరవై పేర్లతో ! వ్యక్తుల చింతనలో చేరేను
వసంత భావ సమాహితమై కదలేను ఉగాది
మార్పులతో జీవితం విభవంతో ఉదారమై
హృదయ తలంపై దేవతా భావన మెరసేను

సుమఫల సంకలితమై వరలుతుంది, తరలుతుంది
జీవన సన్నిహితమై, మనిషికి దేవతను గుర్తు చేసేను
ఇది సంపన్మనోజ్ఞమయిన జీవన కరండం
ఈ రోజున శుభావహ ప్రసార దిశలతో

ప్రతి వ్యక్తిలో ఉత్సాహశక్తిని నింపేను
రసాసార నిజ బంధువు ప్రకృతి హృదయం
భవ్యమైన నవ్యమైన ప్రసార కళలతో
ఈ రోజు యశశ్శిఖరంతో మనిషి! సమంగా

కవి హృది నుండి కవితలో బింబితమయి
మనో వేదికపై దేవతా రూపం నిలిచేను

నైతిక చక్రంపై తిరిగేను మనిషి
నిజరూపం కొత్త పేరుతో ప్రవేశించేను
సుందరతను సంపదలను విభవంలో కోరేను
వాస్తవ కళామయంగా బ్రతుకులు పండేను

బ్రతుకులు పండి ఆకలి తీర్చేదేనా?
విజయ భావనతో ఆలోచన వెలిగేను
మరునాటికి గాని తెలియదు యధార్థం
ఏదో కొందరికే కాదు అందరికీ పర్వదినం

నిజ రూపం తెలిసేందుకు బ్రతుకులో
వెలుతురు కోరేను మనిషి నిరంతరం
మైత్రీ రమ్యంగా గ్రహాలు కదలాలనీ
భిన్న రుచులు వివిధ దోచులు మనోజగంలో

# 15. క్రియా శక్తిలో

ఆకనిపించే మనిషిలో ఎదురుగా మరో మనిషి
వస్తూ పోతూ ఉన్నట్లుగా మనసులో దిగేను
పండుగల కొక విధం, బయటకు మరో విధం
సాధారణ జీవన గతిలో మరొకటి, ఇంకో విధం

బాధల సుడిగుండంలో చిక్కుకున్న బ్రతుకులు
బయటపడే ఆలోచనలు సుందర వాస్తవమై
పండుగ రోజున అపూర్వమై బోధించేను
భూమి జలం మరచి గగనం తలపుకు వచ్చేను

దైవ ఘటనపై విశ్వాసం కలిగేనా?
మానుష యత్నంపై అవిరళ నిశ్చయమా?
ఎవరి కోసమో ఎదురు చూచే కాలం పోయింది
ఎవరికి వారు సన్నద్ధులై ఎదుర్కొనే రోజులివి

ఒంటరి తనం పూర్తిగ త్యజించి
సమూహ శక్తి అవసరం హెచ్చేనిపుడు
అది సహస్ర దళ పద్మం కావచ్చు
అరల పంక్తులతో స్వర్ణ రథ చక్రం కావచ్చు

పేదలకూ దీనులకూ సమాజ స్వర్ణ రథంలో
చోటు దొరకేనా, గమ్యం లభించేనా?
ఇంతవరకు దిక్కులేని వారి కిపుడు ఆశ్రయం
సమాజ సందర్భంలో ప్రతి పండుగ శ్రేయమై

అందునా ఇపుడు వత్సరం తొలిరోజు మనిషిలో
బాష్ప బిందువులో చీకటి ముద్రలు తొలగి
వెలుతురు రేఖలలో చిత్రరూపం చూపేను
గ్రహాల భ్రమణం తెలియక పోయినా ప్రభాతాలు తప్పనివీ

అడ్డంకులు తొలగిన దారులలో ఎందరో
సాగే రథంలోకి పేదల కాహ్వానం
ఇది ఒక సుందర భావనయే కాదు
ఆలోచనలకు క్రియా శక్తి జోడింపబడేను

# 16. పూర్ణతకై

లోకంలో దేని కదే సంశ్రేయమో
జీవన గమనంలో ఎవరికేది హితమో
సౌభాగ్యం ఆనందం కోరేను మనిషి
సంకుచితం నుండి విశాలతకు చేరాలనీ

ఈ పండుగనాడు నాల్గు దిశల నుండి
కవులలో కవితలు విశ్వజనీన మయ్యేను
కార్య సాధనలో తత్పరతకు ప్రాధాన్యం
నీతికి పడిన ముడులు మూల మాలగ మారాలనీ

లౌకిక వ్యవహారంలో శ్రమ చేతనతో
మానవ మతి పర్యవేక్షణంలో
శ్రమ చేతనతో పండుగ అర్థవంతమయ్యేను
విజయభావనతో ప్రకాశ గీత మావహించేను

సౌభాగ్యం సౌహార్ధం ఆనందంతో ప్రభా విభవం
ఇది చేతనలో అగ్నిమైలం! ఆలోచనతో
అరవై పండుగలలో ఒక్కొకటి ఒక్కొక విధంగా
జీవన గమనానికి ఉత్తేజం ఉద్వేగం కలిగించేను

ఉగాది మొదటి రోజు అందరి సంపద
చీలికలు పేలికలు లేని నవజీవన పటలం
ఏడాది పొడుగునా ప్రవాహ రూపంలో బ్రతుకులు
ఆర్ద్ర భావమయాలు! ఈ రోజున క్షణాల పూలదండలు

అందని ఆకాశంలా ఆనందం ప్రభా లోలమై
ఒక్కొక వత్సరం మరో పేరుతో విజయం కోరేను
వాస్తవానుభవ రేఖలు కొత్తవి! మారినవీ
అనుభవాల చింతనతో భవిష్యత్తు దర్శనం

గలగల జీవన వాస్తవాన్ని ధ్వనిస్తూ
తళతళ మానవ జీవితాన్ని బింబిస్తూ
ఎవరి జీవితం లోనూ లోటు లేని పథకంతో
    కాంతి రేఖలతో పంచభూతాల సంకలనం
    ఇవి వ్యక్తుల జీవితాల్ని పరిపాలించే రూపాలు
మానవ వికాసంలో నిమగ్నమై పూర్ణతకై యత్నం

# 17. దగ్గరలో దూరంలో

ఈ సమాజమెన్ని సంక్షోభ దశలను
దాటినదీ! ఎదుర్కొన్న మానవ రూపం
ఈనాటికీ అదే సమస్య! ఎప్పటిదో
ఆ పడవల దారులలో మానుష పయనం

నదులను దాటినదీ జలధిని తరించినదీ
ఈ భూమిని సరే సరి ధైర్యంగా నడిచినదీ
ఇక మిగిలిన గగనాన్ని దాటాలనీ మదిలో
కోరికలెన్నో! ఒకటొకటీ చరిత్ర కెక్కే బలంతో

అగ్నులవే! జ్వాలలవే! జలాలవే! పాయలవే
ఇది మానవ శక్తుల సంకలనం గుణాత్మకం
రుద్రంలో జ్వాలా రూపం
శాంతంలో మబ్బుల చలనం
కరుణలో రస ప్రసారం
వీరంలో సోత్సాహ పదం

హృదయానికి దగ్గరగనో
మస్తిష్కానికి ఉన్నతిలోనొ
మానుష తేజానికి వశమవుతూ
మానస రాగానికి గురి అవుతూ

వేసే నాటకమే ఎన్ని సారులో
విభిన్న పాత్రలు మరెన్ని మారులో
కథా భాగాలతో కవిత్వ స్పందనతో
మనిషికి తెలియని దింకా ఎంతో? ఎంతో?

రుతవు రాకకై పోకకై వేచి ఉండేవారూ
జీవన లోకం తనకు మాత్రమే ఉపకరించాలనీ
నష్టాలకు తట్టుకోలేనిదై సమాజం
దైవం వైపు ముఖమెత్తి చేతులు చాచేను

ఏమి చేసినా? ఎంత సాధించినా
ఇంక మిగలి చేయాలనే ఉంటుంది

# 18. ముందు మాట

ప్రతి హృదిలో తిన్నగనో మిన్నగనో
భవిష్యవాణి ఎవరు వినినా వినక పోయినా
క్షితిజంలో ఓంకార నాద తరంగం వలె
జీవన గతిలో శబ్ద ప్రపంచాన్ని మేల్కొల్పేను

ప్రకృతిలో పరవశమై ఉన్న వ్యక్తుల్ని
సమాజ చింతనవైపు నడిపించేను
కష్టాలు నష్టాలు బాధలు వేదనలను చూపేను
శ్రవణ పథం నుండి దృశ్య పటానికి నిరంతరం

పండ్ల గంప ముంగిట్లో సిద్ధంగా ఉన్నా
పసిగట్టిన కోతులు అతిథులుగా వర్తించేను
కడుపులో ఆకలి, అనల ముఖం చూపేనా?
ఇది దేనికీ వెనుకంజ వేయదు, వెరవవు

మనిషికీ కోతికీ సామ్యం! ఎన్నిటిలోనో
మనిషికీ మనిషికీ సామ్యం లేకపోవచ్చు
తిండి దొరకినా గూడు మాట ఏమిటి?
ఏవి ఉన్నా! అధికారం దక్కే దెవరికి ? ఎప్పుడు

నిరసన ఘర్షణలకు దారితీసే సంఘటనలు
ప్రవేశమందరికీ ప్రజాస్వామ్య సంచరణంలో
ఇది అధిరోహరణలో అవరోహణలో స్తంభం కాదు
నివాస నిర్మాణానికి సంకేతం! కావచ్చు? అయ్యేనా?

అయ్యేది! కానిదీ జ్యోతిష గ్రహాల మధ్య
భవిష్య కార్యం చిక్కుకొనీ, అదృశ్యమయ్యేను
శిశిర గ్రీష్మ వర్ష వసంత శోభలకై
మనిషిలో ఆరాటం మనిషిని బ్రతికింపచేసేను

జీవన రథ చక్రంలో అరలపై తిరిగే మనుషులు
మధ్యలో గగనానికెగరాలని యత్నం, ఎప్పటికీ
కాలం గడచే కొద్దీ బ్రతుకులు జారిపోయి
పారి పోయి మాయమై ముందుమాటతో నిశ్శబ్దం

# 19. ఉద్గమనం

పునర్భవ చేతనతో ప్రజలు పొందేరు విభవం
విపరీతాలు! హెచ్చరికలు! నినాదాలు వాద వివాదాలు
వీధులలో ఆధునిక ప్రభావ జాలం ఏ రోజూ
ఏ పార్టీలో ఎవరు? ఉండేదీ తెలియని స్థితి

ప్రజల మస్తిష్కం! కల్లోల తరంగాలతో
ఒక్కొక్కరిలో ఒక్కొక చిన్న సముద్రం
తరతరాల పీడనలో వాలిన ఆలోచనలతో
బ్రతుకులు బండలుగా మారడం జరిగేను

చరిత్రలో వదలని శాశ్వతంగా పేదరికం
చర్చలు వాదాలు ప్రయోగాలెన్నో ! రాజకీయాలు
ఆలన పాలనకై ఎదురు చూచేరు ప్రజలు
ఏ దిశ నుండైనా చేతికందేనని ఆశ!

వెనుక నుండి చాచిన ఉదార హస్తం
చాటుగానో నేటుగానో అందేననీ
వట్టి మాటలతో కాలం గడిపే రెందరో?
జ్వాలా రూపాలు కావచ్చు బాధాకరాలు కావచ్చు

వీటి నివారణకై ఇజాలెన్నొ మార్గాలెన్నొ?
పగలు రాత్రి రెండూ ఒకటే పేదకు

వెలుతురు చుక్కలతో చీకటి రూపాలు
చీకటి తలపులతో వెలుగుల బొమ్మలు
ఉన్నవారి చుట్టూ నాలుగు వైపుల నుండి
కథలో కళాత్మక ప్రదర్శనలు! ఒకటొకటీ
తృప్తి రేఖలతో శాంతి చక్రంపై
భ్రమణం! ఏ ఇజమయినా! ముఖ్యం
ఈ స్థలం దేశం ప్రపంచం దాకా
విస్తరిస్తూ ఆధునికం పూలదండలతో
లేని స్థితిని పొందే ప్రయత్నాలెన్నొ!
యధాస్థితిని కాపాడడంతోనే! అంతా
స్తంభాలపై ఫలకాలపై తమ ఉనికి తెలియజేస్తూ

రాజ్యాంగ రక్షణ ప్రతి వ్యక్తి కర్తవ్యం
అట్టడుగు నుండి ఉద్గమనం! కోరని దెవరు?

# 20. పురోగమనం

ఎవరి కల! వారికి మనః ప్రియం
ఎవరి పని వారికి బహు భారం
దోషాలు నేరాలు లోపాలు అక్రమాలుకు
ఏ పార్టీ అతీతం కాదు; మూలం నుండే

ఎవరి శ్రమ వారికి ఫలదం
చంద్రుని మచ్చ మనిషికి క్షంతవ్యం కాదు
రంగులు అనివార్యాలయినపుడు
నిజ రూపంలో మూలం కనిపించేనా?

కార్మిక కర్షక వృత్తికార సామాన్యులు
మానవ హక్కులతోనే ఆదర్శం పొందేరు

పుట్టుకతో సమాజం స్వాగతం పలికేను
సమాప్తితో యశోరూపం పొందేను
ఎన్ని గంటలు పనిలో గడపడం కాదు
ఎన్ని విలువలు! పెరిగేను మనుగడ వెలిగేను
చేసే పనిలో తాదాత్మ్యం కాలమానం
విజయంలో ఆనందం! ఒకటే
జీవన రూపానికి లక్ష్యం
గట్టు నుండి గట్టుకు చేరడం
చంద్ర బింబంలో మచ్చే ఉదాహరణ కాదు

దేశ ప్రగతిలో నిర్మాణ పాత్ర అవసరం
ఆధునికం దశదశలో తప్పనిదయి
మనిషిలో శక్తిని విజయానికి మలచేరు
నినాదాలు సమాజాన్ని ఉత్తేజ పరచేను
హెచ్చరికలు వ్యక్తిని ఆయత్త పరచేను
ఆధునికంలో చరిత్రకు వేరు ప్రతిష్ఠలు
సమాజ శక్తిని పూర్తిగ వినియోగంలో
మాటలతో కాలం సులభంగా గడచేను
శ్రమకేతనంతోనే ప్రగతి వాహనం ముందుకు సాగేను

# 21. శత్రు ఛేదనం

ప్రతి ఒకరు చిన్నవో పెద్దవో
బంధాలేవు దృశ్యాలతో వేదనా రేఖలతో
జీవన రుచికై బీదలు సాదలు వివిధ శ్రేణులు
నేలపై తరలే అనల కణాలపై నడిచేరు

వెనకనుండి జలకణ సేచన తోనో
పై నుండి వాన చినుకులు తడిపేనో
ఎవరు వచ్చేరు ఆర్ద్ర భావన జగంతోనో
నిరంతరం జరిగేను ఎవరి ఇష్టంతో పనిలేదు

జన సమూహ గణ బృందాలతో
స్వయం భావ స్వప్రయోజనంతో
జరిగేవన్నీ మనుషులకు చెందినవే
పొందేవన్నీ సమాజ వ్యూహంలోనే

అనుబంధం సంబంధం తగినదో తగనిదో
చరిత్రలో పాఠం నేరేవి కొన్ని
బ్రతుకులో జీవన వాస్తవ శక్తులు
ప్రభావ పరిమితులెన్నో చూపేను
అరణ్యాన్ని జలధిని గగనాన్ని తలపిస్తుంది జీవి
సమాజ సంబంధాలను వదిలే ప్రశ్నలేదు
వ్యక్తి నిష్ఠలో నిజంపై రంగులతో
చిత్రమో! శిల్పమో! కవితయో! సృజన శక్తిచే

అడుగుతీసి అడుగువేసే క్షణాలు
పుణ్య ప్రదాలు కావచ్చు
విశల్య కరణి తోచవచ్చు
పాప కర్మను చూపవచ్చు

ఉత్సాహం ఉత్తేజంతో మనిషితో
చేతనత! కొత్త ప్రపంచం విజయంతో
తనకు తెలియకుండా ఏమైనా కావచ్చు
శత్రు ఛేదనమొ మిత్ర బలసంపదయో

# 22. ఎప్పటికీ అందనిదీ

ఎదురుగ చీకటి బొమ్మల ఆటల కన్న
నింగి నుండి ఉదయ కిరణ పంక్తి మిన్న
వెలుతురు మెలకువకు చిహ్నామై మేలై
చీకటి నిద్రకు విరామానికి సంకేతమై

కాలానికి యశోరూప మిచ్చేను
భేదం లేని సమభావన చూపేను
అద్దంలో అనల భావ దృశ్యాలలో
బింబాలెన్నో? మానవ సమాజ రూపాలు

స్థలం నుండి మరో స్థలానికి పయనం
సుఖం తృప్తి బలం ధనం కోరుతూ

నాదం చిత్రం నాట్యం శిల్పం కవితలు
సాకారం పొందేను సృజన చేతనతో
సుఖమూ హ్లాదం మోదం పరిమళ రేఖలు
చోటు నుండి చోటకు మనుషుల పయనం

బాధల గాదలతో ప్రజలలో మరో విధం
వివిధ స్థాయిల్లో చరిత్రలో స్వప్నం
సాక్షాత్కృత మయ్యేనని ఆలోచన!
మనుషుల విలువలతో శక్తిని చూపేను

జటిలత కుటిలతలతో చుట్ట బడిన
బ్రతుకులతో బాధితులు పీడితులు నిరుపేదలు
పొందల చాటున పొంచి ఉన్న కర్కోటకులు
ఎవరి బ్రతుకును ఎవరు అనుసరించేరు?

ఉత్సాహ శక్తికి పూలు! పూయవచ్చు
చుట్టూ ముళ్ళు, రాళ్ళు, గుచ్చవచ్చు
పీడితులు దుఃఖితులు నష్ట జాతకులయ్యేరా?
సహనం శాంతం ఎప్పటికీ అందనివేనా?

## 23. అవసరాలు కలిసి

ప్రశ్నలెప్పటి కపుడు సృజనలో నవనవంగా
ఏ రంగులు కలిసి ఏ రూపంతో
అనుభవంలో వికాస శక్తినకి తోడ్పడేనో?
తెలియనిదీ! జీవితం సంశయంతో

ప్రగతి శక్తులు మనిషిలో సుప్తంగానో?
మెలకువకు రావడమొక ఉద్యమం
ఉద్యమ ఫలాలందరివీ, సమాజ చలనంలో
ఈ లోకం ఇంతే! నని నిరాశలో కొందరు

ఈ మనుషులు ఎవరికి వారు విగ్రహ రూపంలో
కోల్పోయిన చేతన కళలో
జీవన స్పందన సంధానించు కుంటూ
చలనంలో జీవన ప్రవాహ రూపంతో

కల్పనలో అస్తిత వికాస రేఖలతో
ఉన్నదానితో తృప్తి గుణం నింపుకొనీ
బ్రతకడమే ప్రయోజనం ఉపయోగకరంగా
హ్లాద శాంత వరమయినది ఆశామయంతో

ప్రశ్న లేంది ఈజవన మర్యాద లేదు
అగ్ని లేంది సమాజ తేజమెక్కడుంది?
మిగిలి బూడిదతో పని ఎవరికిని
గాలి మాత్రమే ఎత్తుక పోయేను

చరిత్రలో మిగిలిన బూడిద రాసులు
చిరు కొండలుగా! బలపడేనా?
కొండ రాళ్ళతో శిల్పమూర్తులు
కనబడని ఆర్ద్ర హృదయంతో నిలిచేనా?

కట్టెలు రాళ్ళు ఇసుక మట్టి ప్రకృతి
కలిసి ఒకే ఒక మనిషి నెదుర్కొనేను
తన వశమై సర్వ ప్రపంచం నిలవాలనీ
తన ఆనతితో అవసరాలు తీరేనా?

# 24. కొత్త ప్రశ్నలు కొత్త జవాబులు

జవాబు లెప్పటి కపుడు కూర్పుతో
మనిషి మనిషికీ చేర్చే మార్పులతో
ప్రశ్న వెనకనే జవాబులు సంసిద్ధంగా
కనిపించక పోవచ్చు అర్థం తెలియక పోవచ్చు

ఏ వాహనం కోసమో ఎదురు చూస్తూ ఉండేరా
విమానం కనిపించవచ్చు, క్రిందికి దిగేనా?
ప్రయాణికులను నిలయాలకు చేర్చేనా?
మనిషిని విజయానికి ఆహ్వానించేనా?

ప్రశ్నలకు జవాబు లెప్పటికీ
కాసే పండే పూచే పొందే సృజన రూపం
ఎవరి కోసమన్నది? తల ఎత్తదు, తెలిసినదే
మనిషి కోసమయితేనే సార్థక మయ్యేను

ప్రకృతి మనిషి సంపద సమాజం
కలిసిన స్థితి సందర్భం లెనిదెప్పుడు?
రోజూ ఉండే దానికి అలవాటు పడేరా?
ఆధునికంతొ సరి కొత్తవి ప్రవేశించేనా?

శాంతి కన్న సమరానికే ప్రాధాన్యమై
మనిషిని నిశ్శబ్దంగా వెనక్కు నడిపించేనా?

ఆపద చిహ్నా లెన్ని తటస్థ పడినా నిలిపినా
ప్రమాదాన్ని శంకించినా? జరిగినా
మానవ జయ గళ రవం అణగనిదీ
అంత వరకు లేని ఉత్సాహం పొంగులు వారేను
మానవ వ్యక్తిత్వంలో దైవభావన
చోటు చేసుకుని నిలిపేనా? వెలిగేనా?

నిన్న మొన్న బండిపై రథంపై కనిపించిన సమాజమిపుడు
నేడు ప్లేన్‌పై సమరం! ప్రగతిలో డ్రోణులతో
అతీత శక్తిపై విశ్వాసం పంచాంగంలోనా?
మనుషుల శ్రమలో ఉల్లాసం రవళించేనా?
ఏది అవసరమొ! తెలిసే దెవరికి?
యుగాలు పోనీ దశలు రానీ! కానీ!

# అద్దంలో అసల చిత్రం (రెండో భాగం)

## 1. నవమై మనిషిలో

ఈ విశ్వంలో జీవకోటి ప్రపంచాల మధ్య
కౌసుమ గుణ సంచయ కరణి
అక్షర పద సంపుటి నేటి కవిత
ఎప్పటి కపుడు నవమై నిరంతరం

సమాజ బాధ్యతలో ఆత్మీయం మనోజ్ఞం
నీది వేరు నాది వేరు ప్రశ్న లేదు
ప్రగతి లక్ష్యం నవ పథంలో చలనంలో
వ్యక్తి స్థాయి నుండి సమాజ బంధు మయం

సమాజ చింతనలో మగ్నమై శుభ్రంగా
వివేచనతో నిజం వాస్తవ గమనంలో
ఇది అగ్ని గీతమై వెడలేనా?
పైన సజల మేఘమై కదలేనా?

జీవితానికి అవసరాలు కావలసీ
పొందేందుకు రెక్కలపై ఎగిరేరా?
ఈ పయన మెంత దాక అంటే
గమ్యం పోవలసింది, చేరే వరకు

ప్రాణం ఉన్నంతవరకు శక్తిమయంగా
కాలం గుప్పిలిలో తీరులా క్షణాలు జారేను
ఒకరితో మరొకరు చేరుతూ పోయేరు
జన శక్తికి నిదర్శనమై ప్రదర్శనంగా మారేను

ఆటంకం లోనూ సంకల్ప బలంతో నిలిచేను
కాల చక్రం భ్రమణంలో భాగమై సాగేను
మనుషుల బ్రతుకులలో చెదరిన అదృష్టం
దీన్ని సరిచేసే నడిపించే గతి శీలంతో మనుషులే

## 2. మర్యాదా నవం

శిశిర భయాలు క్రమ్మేనా? హఠాత్తుగా
మంచు దాడులు జరిగేనా? అనుకోకుండా
ఎండల మంటలు చెలగేనా? చకితంగా
హృదిలో వసంత హాసం తల ఎత్తేనా?

ఏ భేదం ఏ వాదం ఏ హేతువు ఏ దార్శనికం
కోరిక లక్ష్యంగా భౌతిక జగదనుభవంలో
సామాన్యం నుండి విచిత్ర విశేషాల దాకా
ఏమయినా జనతకు హ్లాదం సుఖదం తోనే! సర్వం

మనిషి మనిషిలో సరికొత్త జవాబులు
మొజాయిక్‌ను తలపించే అనుభవ వలయం
ఆధునికంలో యధార్థ భాసుర తేజంతో
ఎవరి కెవరు తీసి పోని చతురతలు

దేనికదే సాటి వివిధ ప్రత్యేకతలతో
సామాన్య గుణాలలో ఒకటే! సశేషాలతో
వాస్తవ శక్తుల ప్రమేయాలతో విభేదాలు
నడవడిలో చిత్ర విచిత్ర భావోత్కర్షలు

ఒక జనగణం! పూల గుత్తివలె
మనిషిలో శుభ్రత స్వచ్ఛకై అన్వేషణం
మరచిన నిజాన్ని మాత్రం ఎప్పటికపుడు
తెలియజేసే సేద్యః యశోమయం

కవితలో సౌందర్య శాస్త్ర ప్రసారాలు
మనిషిలో మేధ సహస్రార పద్మం వలె
కవులలో సౌందర్య జగం అంతో ఇంతో
మనిషి మనో రూపం తాకి మర్యాదా నవమై

# 3. కాలి బాట నుండి

ఎవరి అనుభవ విజయం వారి దయినా
సామూహికమైన సాధారణ జీవన రేఖ ఒకటే
ఈ పునాదిపైన అంతస్తులెన్నో! పైపైన
జీవన శకలాలు! వివిధ స్థాయిలలో నిలిచేను

ప్రతి మార్పు తన బల సంపదలో
జీవన కాలానికి విశాలతను సమకూర్చేను
ప్రతి రుతువు దీర్ఘతను ఉన్నతిని చేకూర్చేను
ఎదుగుదల లేని బ్రతుకులు శూన్యాకృతులే

ఎవరి అవసరాలకు వారు స్పందించేరు
కాల క్రమంగా ప్రయోజన పర సౌఖ్యంగా
దేశం జాతి వ్యక్తి ప్రపంచం వలయాలలో
సంస్కృతి శోభతో ప్రశంసనీయ మయ్యేను

మతి ప్రభతో వ్యూహం బయటికి వస్తుంది
మెలికలు తిరిగే పాములు కావచ్చు నేలపై
చెట్టు కొమ్మపై నుండి నెమలి చూపు
తోరణంలా ఎదురుగా వేలాడుతూ

కింది నుండి పై స్థాయి వరకు మనుషులు
వస్తూ పోయే ప్రాణి కోటితోసస్నేహ
కొందరికి మస్తిష్కం ఒక ప్రపంచం
కాలి బాట నుండి స్వర్ణ రథం దాకా ఆలోచన

యంత్ర శక్తి ప్రయోజనం
ఆధునికంలో ప్రధానమై
మనిషిని సుఖ జీవన సాధనమై
పరివర్తనంపై పెరిగేను

# 4. అందరికీ

ఇది మధుకోశం కొత్త జగంలో జన హృదయం
మానవ జీవన సంచయం! కొత్త సంపుటం
మధు బిందువుకై తహతహ మనుషులలో
ఎందరిలోనో! మది మదిలో ఎన్ని మారులో

ఝుంకార స్వనంతో నాదమయం వాతావరణం
ఆకర్షణతో దూరదూరంలోని ప్రాణులన్ని
మానుష చేతనతో శక్తిని మేల్కొల్పేను
ప్రయత్న శీలంతో బ్రతుకులు సాగేను

ఎంత కష్టమయినా మధు బిందువుకై
నాద భ్రమణంలో మంచి పనిలో ఫలితంతో
వదలేదెవ్వరు? భాగం కోరేరెందరో
ఇది సులభం కాదని అందరికీ తెలిసినదే

షట్పద భ్రమణం నాద సుందరతను చూపేను
జీవన వాస్తవ రేఖలతో వ్యూహ రచన
అవసరం! మధు సేకరణంలో మనిషికి
పుట్టలోనుండి మెలికలుగా పాము పడగ

ఇది చూచిన వారిలో ఒక్కొక కల్ప
అక్కడక్కడ వాస్తవ జీవన శకాలతో
ఎవరి సంస్కారం మనో రూపం వారివి
బలమై దిద్దుతుంది వ్యక్తిత్వ రేఖల్ని

ఎవరి విశిష్టత వారిది
కనిపించని నిజంలో
ఉన్నవారి నుండి లేనివారి దాక

# 5. జన బంధువు - కవిత

తనలో తెలివి తేటలు పొంగులు వారేననే
ప్రతి ఒక్కరి మనసులో తాండవ మాడేను
సహనం శాంతి ప్రేమ కరుణ ఉత్సేకం
ఎప్పటి కపుడు కొత్తగ! పాతబడనివి

అంతవరకు దూర దూరంగా ఉన్నవి
అవసరాని కంతలో ప్రాణ మిత్రులయ్యేర
ఎక్కడ ఉంటేనేం? ఏమి చేస్తూంటేనేం?
సుఖ సంతోషాలకు నిలయం భాగ్యం అజేయంగా

ఉండాలనే కళలూ శాస్త్రాలూ అభ్యుదయ గీతమూ
వివేచన పరిశోధన అన్నీ మనిషి చుట్టూరా
అడవిలో ఉండేవారూ ఎప్పటినుండో ఇప్పటికీ
ఆధునికానికి దూరంగా నయితేనేం? హృదయంతో పనిలో

అడవిని నివాస రేఖల నిలయంగా నిలుపుకున్న
వారు! లేకపోలేదు, ఇప్పటికీ అగ్నుల మధ్య
వీరూ భారతీయులు పౌరులు శౌర్య ఘనులు
సాహస గుణ వర్తులు రాజ్యాంగం తెలియనివారు

కవి అనగానే ఏవేవో సమస్యలు
చుట్టూర వ్రేలాడుతూ తిరుగుతూ చకితంగా
తీర్చే బాధ్యత రాజకీయ వశమయితే
వినబడే దాన్ని వినాలిసిది అవశ్యం! కవిత్వం

కవుల చుట్టూ వలయాలెన్నో ఏర్పడీ
ఎందరికయిన చోటుతో పంక్తులలో
అగ్నులు ఆర్పాలని, బీభత్సం నిలపాలనీ
ఈ దేశం ఆదేశం కాదు జన బంధువు

## 6.

ప్రమాద కరం కాని గాయమెన్ని మారులో
కావాలని చేయ బడేవీ! ప్రతి బ్రతుకులో
ఎందుకో ఆరాటంతో పోరాటం మధ్యలో
గాలి వదలుతుంది దిశ దిశలు ప్రాణం నిలిపేను

వార్తా సేకరణం దాని పని అయితే
దాని నివారణం కవి కృతిలో కవిత! ఆయుధం
ఇది అలంకారం కాదు సమస్యను తీర్చేదీ
ప్రతి యత్నంలో ఎదురు చూచేను ఆలోచన

గాయం ప్రమాద వశం కాని వెన్నో!
కావాలని చేయబడేవి! ప్రతి బ్రతుకులో
ఎందుకైనా ఆరాటం! పోరాటం మధ్య రేఖలెన్నొ
గాలి తిరుగుతుంది దిశ దిశలో ప్రాణం నిలిచేను

వార్తా సేకరణం గాని పని అయితే
బయట పెట్టడమూ కవి కృతిలో ఆయుధం
ఇది అలంకారం కాదు సమస్యను తీర్చేదీ కావచ్చు
యత్నంలో ఆలోచన ఎదురు చూస్తూ గాలితో

మనిషిలో మధ! బొమ్మల శాల కాదు
మనసులో దాగిన మాట ఏదైనా కావచ్చు
బయట పడితే అక్షర చలన చాలనంలో
మనిషి జీవితం ఎవరి కథలో వారికి ప్రాముఖ్యం

ఊరుకు దూరంగానే నది
సమస్యకు దగ్గరగానే మది
నది దగ్గరిక వెళ్ళవలసింది మాత్రం
ఎంత గొప్పవారైనా మనిషే తలవంచాలిసిందే

# 7.

సమరంలో ఆయుధం ప్రయోగంతో గాయాలతో
చరిత్ర గతిలో చీకటితో పాటు వెలుగునూ
రెండిటి మధ్య మిత్రత శత్రుతలతో సందర్భాలు
చరిత్ర పుటలలో శాశ్వత స్థానం పొందాలనీ

ప్రతి వీరుని చేతిలో పదును తేలిన చిరు కత్తి
చలనంలో ఎవరి కత్తి ఏ పని చేసేదీ తెలియదు
తెలిసిన వన్నీ నిజాలను కోలేం అనుమానాలలో
వైరం అణగి స్నేహం హెచ్చిన స్థితులు ప్రజలలో

కనిపించని గాయాలతో లోలోన మండుతూ
ప్రతి మనిషి మనసు శాఖలపై పావురాళ్ళు
కవిని చూడగనే ఎగిరి కవుల బుజాలపై
వాలుతూ శాంతి కవితను స్ఫురింప జేసేను

రాత్రి వెలిసిన చుక్కలు మాయమై
పగలు చెట్ల కొమ్మలపై పక్షులుగ మారేనా?
మనిషిలో రణ స్పృహ జీవితాని కత్యవసరం కాదు
సమాజాన్ని తీర్చేది, ఆ కాలం తీరులలో

అందరికీ తెలిసినదయినా ఎంత భయమో? ఎదలో
అందరికీ తెలియని లెన్నో గాథలలో చరిత్రలో
చరిత్రలో ప్రతి పదం రక్త మయం కాదు
ఇష్టమైనా కాకపోయినా అన్నీ వినబడతాయి

గోడదాటి వినిపించేను కవిత పఠనంలో
ఎంత వరకు ప్రభావమన్నది రేవిషయం
సంగీత కళతో పవనం రూపొందేను
రణధ్వని మృత్యుహేలతో శబ్దం వికసించేను

# 8. గడచేను ఆయువు

ఏది విజయం! అది ఎవరిగి?
ఏ పక్షానికి గెలుపు! ఎవరిపైన
ప్రజలదా? కొందరిదా! నియంతలదా?
ఎవరికీ తెలియనిదీ! తెలినట్లే ఉండేరు కనబడరేరు

లేని బ్రతుకులు శూన్యంలో సాగేనా?
ఎందరితోనో భాగస్వామ్యం
మానుష చర్యలు స్వప్నంలో కావు
బ్రతుకులో వాస్తవమై కదలేను

ఎప్పటి కప్పుడు అభినవాలయ్యేను
కవితకు ఆధార తలం సమాజం
మానవ బాధ్యతలతో వక్తి విధులతో
ఏదీ నేరం కాదు అందరిదీ కలసి మెలసి

ప్రగతి భావ జగంలో ఉండేది
ఆత్మీయతతో పాటు విభేదాలు కూడా
ఒకరి ఆత్మ గౌరవంతో పాటు
మరొకరి సదభిమానం సమాంతరంగా

ఎన్ని పాట్లు పడతారో
అంత సుఖం పొందాలనీ
పిడికెడు ఆహారం కోసం
ఇంటి పడిగావులు! ఎండలో వానలో

వీధి వీధి ఎంత తిరిగినా ముష్టివారు
వేళకు తిండికయి తిప్పలెన్నో సంఘంలో
సమాజ చక్రంలో వివిధ కోణాలలో
పరిభ్రమిస్తూ ఆయువు గడపేరా?

# 9. శాంతి సమర్పకం

ఇది నిజ తేజంతో నవ లోకంలో ప్రజ విజయం
ఎంత వరకంటే వలయాకారంలో నిరంతరం
శ్రమ కేంద్రంగా సమాజ సందర్భాలు
వివిధ ప్రకారాలలో వైవిధ్యం ఒక అవసరం

రవి కిరణ స్పర్శతో ఉత్తేజం
పొందే మనుషులలో మానవ గుణం
అది చల్లారేందుకు రాత్రులు కోరేరు
చంద్ర బింబమో! నిశీధిని చేక్కలో

అమరత కోసం చరిత్రలో
యశస్సు కోసం పోటీలో
ఎన్ని ప్రయత్నాలో ఎందరివో
అనల కణాల క్షణాలపై తిరిగేరు

భవిష్యత్తు వర్షా మేఘంలా ప్రత్యక్షం
అదృష్ట రేఖల్ని తీర్చేను రస ధునులతో
ఏది పోయినా ఏది వచ్చినా
పట్టీ పట్టనట్లుగ ఉండేవారూ

బిక్షాటనలో ఏ పేదలు బిక్కులు
ఆరితేరిన గాథలతో బాధలతో
అందరికీ సామాజిక న్యాయం ఎప్పుడు?
ఎవరి స్తోమత వారిది! వేరు వేరుగా ఇప్పుడు

వర్తమాన చరిత్ర నుండి తప్పించుకునే దెవరు?
గతం ఏలాగో ఎంత హత్తుకున్నా దూర దూరమే
భవిష్యత్తుపై ఆశాలోకం మనిషి మనిషిలో
రణం మరచి శాంతి సమర్పకాన్ని కోరేరు ఎందరో

# 10. ఉన్నంత కాలం

ఏ రోజున కారోజు సూర్యునితో పాటు
నిష్క్రమించవు అన్నీ మరల మరల కనబడేను
ప్రతి మనిషిలో హృదయ జనకంగా
ప్రతి బ్రతుకులో యత్న శీలంతో

భౌతిక సమాజ శక్తుల సమాజం
స్వేచ్ఛ ఎవరి కిష్టమైనది కాదు? చలనంలో
చివరకు మిగిలేది ! ఎవరి బలం వారిది
చూచుకొని ఎవరిపై సమరానికి దిగేరు

గెలుపు ఓటమి ఏదో ఒక వైపునే
కవి మాత్రం చరిత్రలో అందరి హృదిలో
అగ్ని శిఖల మధ్య ధూమ రేఖ కావచ్చు
మబ్బులతో జల మోచనానికి సిద్ధంగా గగనం

ఇది ఎప్పుడు జరిగినా మనిషిలో నిశ్చయంగా
ఆశా రూపంపై విశ్వాసం చెదరనిదీ
గగనంలో పరచుకొన్న నిరాశతో
సూర్య చంద్ర బింబాలుగా మానసం

రథ చక్ర ధ్వని వినబడవచ్చు
విమాన యాన శబ్దం వినబడవచ్చు
విశిష్టంగా విశేషంగా కనబడవచ్చు
ఇది అందరిదీ ప్రజాస్వామ్య సామ్యవాద ఘనం

నడకలో నడత ప్రధానమై విజయంకై
పలు రుతువుల గుణ కలనం చేతనతో
భూమిపై ఎన్నో నింగిలో ! నేరుగా వస్తూ పోయేను
ఉన్నంత కాలం శాశ్వతమనుకునే విధంగా

# 11. రక్తి శక్తి

రాజ్యానికి కావాలి స్వేచ్ఛలో అనుభవం
అనుభవానికయినా అలంకారానికయినా
వ్యక్తికి అభిమానం ముఖ్యం, వర్తనలో
కవితలో అమరికతో అమరం గొప్ప విషయం

మనిషికి కావలసింది! భూమితో అధికారమూ
దిశ నుండి దిశలకు దీర్ఘ దీర్ఘంగా పరచుకొనీ
మేఘ పంక్తికై ఎదురు చూచేరు బృందాలుగా
చేతికందని సూర్యుని ముందు నిలిచి మనుషులు
ఎవరి ప్రత్యేకత వారిది

వేళ్ళ సందుల నుండి జారే నీరు
జలాంజలి! మానసిక తృప్తి రేఖ
మానవతను మేల్కొల్పే ప్రేరణ చేతనతో
ఉదయానికి పునర్భవం పొందినట్లుగా

చంద్రుడూ తన కిరీటంగా తళతళలాడాలనీ
ఎందరికో కోరిక, సూర్యుడు ఆయుధమయ్యేనా?
పగలు వెలుతురు లోనే పయనం
అడ్డంగా ఆటంకాలు! స్వేచ్ఛను వారింపగ చూచేను

వీధిలో నినాదాలు అంతలో పైనుండి
పిడుగులతో భయాక్రాంతమయ్యేను
ఇది తత్కాలికమని అందరికీ తెలిసినా
ఎక్కడో ఏదో ఒక విధ్వంసక రూపంతో

ప్రాణానికి హాని! రుతు సహజం కావచ్చు
చేతిలో పతాక మానవ శక్తికి చిహ్నం
రక్తిలో ఉత్సాహం! ముందుకు నడిపించేను
ఆత్మగౌరవం సమాజ ప్రతిష్ఠ, త్రాసులో తూకం వలె

# 12. అధిపతి తానుగనే

ప్రతి మనో నిలయం ఒక ప్రయోగశాల
తానుపొందే అనుభవ తరంగాల దృశ్యంలో
బ్రతుకుల పరిశీలనలో వికాస సందర్భాలలో
ఎవరికి వారు ఆరోహణలో "ఉగాది" వంతెనపౌ

సృజన భవం నిర్మాణం సముద్భవంతో విధ్వంసం
ఏ రోజూ అన్నిటికీ క్షణ క్షణం అన్నిటికీ సిద్ధంగా
దేనినయిన ఎదుర్కొనే చర్యలతో మును ముందుకు
పచ్చని జీవితంతో వెచ్చని ఆలోచన అంతటా కోరేరు

సత్ఫలమొ! దుష్ఫలమొ! తెలియదు ముందుగ కానీ
అనుకూల పవనం ఏ దిశకు తిప్పేదీ! ఎవరికెరుక?
వికాస చరిత్రలో పరివర్తన దశదిశల ఊహలలో
ఏది జరిగినా సమాజ పరితృప్తి పర్యవేక్షణంలోనే

నేడు తలపెట్టినా మేలు చేపట్టినా
చివరకెవరి లెక్కలు వారివే! జీవితంలో
బాణానికి గురి అయినా బాంబు జారిపడినా
ప్రమాదంలో గాయ ఇచ్చే ఉపద బాధ ఒకటే

వ్యా విశేషమయేదయినా తీగెలపై వినిపించే
స్వర లహరులు ఒకటే! అందరికీ వినిపించేను
విజయంతో విభవం కోరేను మనిషి
తన ప్రమేయం గురించి లేకుండా జాగ్రతగా

ఈ జీవితం వినోదమో ప్రమాదమో ప్రమోదమో
అన్నిటిని కలుపుకొని పోయే జీవిత మొక వాస్తవం
ఈ స్థలం దేశం ప్రపంచం మనిషి మనిషిలో
కొత్త జగత్తును నిర్మించాలని అధిపతి తానుగానే

# 13. ఎక్కడయినా ఎవ్వరయినా

ఈ కవిత ! ఎక్కడి దయినా ఎవ్వరి దయినా
స్వర పేటికలో ఎవరిదెలాంటి దయినా కానీ
హ్లాద గుణంతో శాంత చలనంతో మధురిమ
ఇది మానవ బంధం! ప్రతి ఒకరి ఆత్మీయం

ఇంటికి వచ్చేది మనిషి మాత్రమే
చెట్టు కాదు ఇంద్ర ధనుసు కాదు మేఘమయసలే కాదు
బాష్ప జలాలలకూ అతిథి మర్యాదలు
కవితలో కళామయ మయి, హృదయ వశమై

పైన గగన తలం కళా జగత్తుకు
ప్రతి ఫలన తలంతో ప్రతి రాత్రి
దీనికి కావలసింది వెలుతురులో
నిశాలోకం కూడా సహృదయ గతమై

ప్రతి రస స్థానాన్ని మనసు ఇష్టపడేను
ఎవరి కెంత వరకు లభించేదీ తెలియదు
అయినా సమాజంపై విజయాశయ భావనతో
అవకాశానికి ద్వారాలు తెరవబడీ ఎప్పటికీ

కాలాంతరాన కూలిన నిర్మాణ రూపాలు
భవిష్యత్తులో స్వర్ణ పేటియై నిలిచేనా?
వర్తమానం గతంలోకి చొచ్చుకొని పోవాలనే తొందర
మనిషిలో! ఆగనిదీ! మరో తరానికవకాశంతో

పక్షులు బిక్షులు ఒకటే సమాజంలో
ఒకరు నింగిలో విహారాలతో
ఒకరు చెట్ల కొమ్మలపై నివాసం
ఎండలు వానలు తప్పుకునీ మనుషులు

# 14. చరిత్రలో భాగం

ముందు మనిషి వెనక మనిషి
పుష్ప తోరణం లాగా కదలుతూ
మధ్యలో నేను నావలెనే మరెందరో?
సమాజాన్ని అనుసరించి మానవం

అనల గీతం అనిల రాగం చెరొక వైపు నుండి
కాలం వెనక్కి నడవదు ముందనకే ఎప్పటికీ
ఆకాశం గొడుగు క్రింద అడుగు ముందునకే
భగీరథుని వెనక గంగలా ఆలోచనా ప్రవాహం

ఏ క్షణానికాక్షణం ఆధునికం పుణికి పుచ్చుకొనీ
ఏ వ్యక్తికా వ్యక్తి తనదయిన జీవన యంత్రంలో
జీవన లక్ష్యం మోదం భాగ్యం ఉన్నతి ఉత్తేజం
లేని వాని నుదుట! ఆకాశం విస్తరించి ఛత్రంలా

ఉన్నవారి ఎదుట ప్రకృతి! జీవ లోక సంపదతో
నదిని చూచి ధైర్యంతో గిరిని చూచి స్థిరతతో
రవి రశ్మితో వివేచన విభవంతో
శశి కళలతో జీవన సార్థకం

రాత్రి వేళ చుక్కలలో జన చేతనతో
భూమిపై సమాజ గుణ బృందాలతో
ఏరోజున కారోజు కొత్త పేజి మొదలు
తెలుపు ఎరుపు ఆవేశ ప్రమాదాలు మనిషిలో

ఇది స్వేచ్ఛా కవిత్వం! చతుర్దశ భువన జనత
అనుభవ లోకంతో కాల్పనికం యాథార్థ్యం
ఇంద్రధనుసు రంగులతో కలసిన ఉత్తేజం
మానవ వికాస చరిత్రలో భాగం! సంస్పృహతో

# 15. కవి మనో నయనం

కవి మనో నయనానికి కనిపించేది
సామాన్యుల దృష్టి కోణం కన్న
విశిష్టమైన భిన్నమైన గుణకలనం
వసువు ఒకటే; భావ జగ మనంతం

కాలం  గడచే కొద్దీ క్షణ క్షణం
ఆలోచనలు సాగే కొద్దీ బ్రతుకుపై
హృదయం పలుకుతుంది! అంతరంగం
అనల స్పర్శ కావచ్చు జలద స్పృహ కావచ్చు

కవిలో నది అలలపై నావల వలె కవితలు
భూమి తలం నుండి జీవిత యానం
జల తలం నుండి బయట పడితే
గాలి విసరే విధాన్ని బట్టి! ఏ వైపున పడేనో

నదిలో పడే అపాయాలు దాటుతూ
రక్షణలో ఉపాయాలనవలంబిస్తూ
క్షేమంగా శ్రేయంగా ఆయువు గడపాలనే
కాంక్షా తత్పరులు మనుషులు! సమూహశక్తితో

గాలి పటం వలె పై కెగసే ననుకుంటే
ఏ స్తంభం తీగెకో ఏ చెట్టు కొమ్మలలోనో
చిక్కుకొనీ ఒంటరిగా అసహాయంగా శీర్ణమై
దిక్కు తోచని స్థితిలో పతంగి వదలే వారూ

ఎక్కడో ఉన్న మనసు కూడ ఏకాంతంలో దాగీ
వాస్తవాధీన జీవన రేఖలపై స్నేహం! కలహం సందేహం
పక్కనే వేలు పట్టుకొని పెద్దలతో నడచేరు పిల్లలు
వాస్తవధీన రేఖ దాటకుండా! జీవన దృశ్యం నవ్యం

## 16.

ప్రకృతి సంబంధాలతో మానవ వర్తనం నిరంతరం
వీటిలో ఏది వదలేదీ కాదు, ఆపలేదు
సూర్య కిరణం ఇచ్చే ధైర్యంతో
ఉదయం బయటికి, సాయం నిలయానికి

నడుస్తున్నంత సేపు ఇష్టంతో పని లేనిది మారుతూ
దృశ్య పరంపర సమయ సమయ గతులలో
ఇలపై తలపై శ్రమలో బుజాలపై బరువులతో
అవసరానికి మనిషి వాహనాల సహాయాలతో

కాల ఖండాలకు వాహనం ప్రాణుల ఆయువుతో
శాంతికి సహనం అభ్యుదయానికి కీర్తి ప్రతిష్టలే
మనిషిలో కోరిక అర చేతిలో పడాలని తొందర
పొందేదో ఎగిరేదేదో తెలియని భవితవ్యం

తెల్లవారే సరికి క్వచిదుష్ట కిరణాలు సమూహంగా
ప్రశ్నల స్వాగత తోరణ పంక్తులతో ఎదురుగా
మొగమాటం లేకుండా తమ విధి నిర్వహణంలో
కవిత నావహించే క్షణాలు! ఉదార చరితతో

ఊహలెన్నో! మనుషుల పనులన్ని అసంఖ్యాకాలు
అందరికీ  పనితో తృప్తిగ బ్రతకడమే ప్రజాస్వామ్యం
దీనికి సామ్యవాదంలో ఏర్పడే ఖాళీలను పూరించేను
తృప్తి రేఖలపై మానుష శక్తులు పయనించేను

ఆదర్శ రాజ్యంలో వికాస సమాజంలో స్వేచ్ఛా కవిత్వం
నైతిక చక్రంపై తిరిగే కాలం ఎవరిని విస్మరించలేదు
భౌతిక శక్తుల ప్రమేయాన్ని ప్రమోదాన్ని ప్రగతిలో
పుట పుట గాలికి రెపరెపలాడుతూ ఖాళీలతో

# 17.

నిజ రూపం ఏది? ఎచట?
ఎవరు? నాది ఏది? నీది ఏది?
శ్రమ జీవన సఫలత అందరి దయినా
సమాజంలో సమర్పణ మయ్యేదే!

నీతి నియమ పంక్తులకు కాస్త
ఎడంగా నయినా ఎవరికి వారు సంసిద్ధంగా
ఇది భౌతిక జగత్తులో వీడని దృశ్యం
లౌకిక వ్యూహ రచనలో ఈనాటి కవిత

భౌతిక ప్రపంచంతో ఎప్పటికీ సమాజం
కంటికి కనిపించని మనో నిలయం
ఆ మొన్న వెళ్ళే దారి మధ్యలో చిన్న ఊరు
ఆ నిన్న దారి ప్రక్కన పట్టణంలో భాగమైంది

అవసరాన్ని బట్టి ఆవాసాల స్థానం మారేను
గుడిసె కూడా లేని పేదరికం ఉనికి
నివాస నిలయం వలె ఛాయా ఛత్రం వలె
ప్రకృతి నుండి సమాజానికి సంప్రసారం

ఎంతటి శక్తి వంతమయిన యంత్ర రూపమయినా
కనిపించని నిజరూపం ! అంతరంగంలో బింబమై
ఎంతటి మేధావి అయినా ఆశీర్వచనంతో
ఆశాకృతికి కార్యసిద్ధి చేకూరేనా? ఎపుడైనా?

నిజ రూపం అలలవలె అంచున వ్రేలాడే వికృతులతో
    మానుష జీవన గతిలో కాలక్షేపంగా మారేను
ఒక్కొక మెట్టు దాటుతూ పురోగతిలో మనిషి
నిజ రూపమెప్పటిది? ఎచ్చట కనపించేదీ తెలియదు?

# 18. తెరచిన మోదం

నీడను పూర్తిగ తుడిచేసే దేవరు?
భూమిపై ఓడయై నడిపేరా? ఎవరు?
చీకటిలో మునిగి అంతరించేనా?
లోన దాగి మళ్ళీ పైకి వచ్చేనా?

అన్నీ ఘన కార్యాలే జరిగినా
అన్నిటికీ తత్కాల ప్రయోజనాలే
మనిషిలో నీడ భయం ఎప్పటిదో
తలపులో వెలుతురు గుణం ఎప్పటికీ

మెలకువలో నిద్రలో విరామంలో విలాసంలో
ప్రతి మనిషిలో ఊహకందకుండా
పిల్లలో చీకటి భయం చకితంగా
పెద్దలలో వెలుతురు కల్పనా నవనవంగా

నీడకు తెలియని రహస్యముందా?
వెలుగుకు నిలవని వస్తువు ఉందా?
వెలుగుల రేఖలెరుగని చరిత్ర ఉందా?
కళ్ళు మూసుకున్నా మదిలో ఎప్పటికీ

పగలు వస్తువులతో నీడలు ఎప్పుడైనా
రాత్రి వెన్నెలలలో నీడలు ప్రకృతులతో
ఓటమిలో నీడలు ప్రకృతిలో
దాగదలచుకుంటే అవకాశం ఎక్కడికక్కడ

ఓటమిలో భయ ముద్రలొకటొకటి
మనిషికి పాఠాలు నేర్పేను వీరులకైనా
కల్పనలో భయం కన్న ఉత్సాహం ఎంతో
వాస్తవ చలనంలో జీవితం! ప్రసన్న ధారగనో

సముద్రం చూస్తే భయం! గగనం చూస్తే ప్రియం
పైకి వెళ్ళేందుకు తలుపులు తెరచిన మోదంతో

# 19. దృఢమై

ఏ సంఘ మయినా ఏ పార్టీ అయినా
తొలి నాళ్ళలలో క్యాడర్‌లో చిత్తశుద్ధితో
అంకిత భావం త్యాగం నైతిక వర్తనం
మలి నాళులు క్యాడర్ నిలవదు నడవదు

పోను పోను విశ్లథమైనది స్వార్థ గుణంతో
ఉచ్ఛ నీచ గుణాలతో చక్ర భ్రమణం
చరిత్ర గతిలో పరివర్తనం స్తబ్ధమై
మైలు రాళ్ళవలె చేతన జడాకృతి నిలిచేను

ఒకవైపు బారులుగా క్షుద్రలోకం
యువగణం ఆధునిక జీవన గతిలో
మరో వైపు చెదరిన మారిన ఆధునికంతో
అనిశ్చయంలో చెదరిన చీలిన మానస రుచితో

ప్రతి మనిషి కథారంభం భిన్నం
పుట్టుక నుండి చివరి వరకు
వాస్తవ దృశ్యంలో కలలను వెదకుతూ
చలనంలో గమనంలో భ్రమణంలో
బాహ్య ప్రభావంతో రోజులు గడచేను
అంతర్నిర్దేశంతో శాంతి కవచం ధరించేను
కీర్తి కిరీటంలో మణులు చేరుతూ సంతోషంలో
ఉఛ్వాసంలో జీవితం విస్తరిస్తూ పోయేను

ప్రాణ నిశ్వాసంలో ఆంతరం ప్రవేశించేను
ఎవరి కయిన ఒకటే నాదంలో వాదంలో భేదం
తనలో బరువులు మరొకరికి పంచుతూ
సుగమంగా జీవితం సాగాలనే కోరిక దృఢంగా

# 20. దీని చుట్టూ

గమ్యానికి దృఢతర మనుకున్నది!
కురవని నీలి మబ్బులాగా
విజయం తనదే ననుకున్నది
తెలియని ముఖాన్ని వరించేను

తరం నుండి తరంలో తెలియని
ముఖాలెన్నో మార్పును  కోరే ఇచ్ఛతో
ఏది కూర్పు? ఆధునికం అవసరం అందరికీ?
కదలని మంచు కొండ కాదు కాలం

కోష్ణ రశ్మితో ప్రవాహం! మనిషి నలరించేను
చీకటిలో నుండి నిద్ర వదలి బయట పడే
శ్రమ జీవన లోకానికి శ్రీకారం చుట్టేను
వెచ్చని ఉదయం బహు సంపన్మయంగా

ఇంకా కావలసిన జీవన సహకారాలెన్నో
మిగిలిన నేతల గుండెలు నినదింపజేసేను
ఇది కర్ణ కఠోరం కావచ్చు మాటలతో
లలిత నాద సౌందర్యం చిమ్మవచ్చు

ఎవరు వచ్చినా పోయినా ఆగనిదీ
సమాజం సర్వ ఋతువుల సమ్మేళనం
మనిషి దేహ మనో రూపం కలిసి మెలసి
మోయక తప్పని చిరభాగ్యమయం జీవితం

అదృష్టం పేరుతో పోస్ట్‌పోన్ కావచ్చు
కర్మ సూత్రం హేతువుతో దూరం కావచ్చు
ఏది జరిగినా మనిషి మాత్రం కేంద్ర బిందువే
ఎంత పెద్ద ఎంత చిన్న జీవితమయినా దీని చుట్టే
భ్రమణంలో ఆనందం
వాస్తవ చరణ షట్పద నిస్వాసంతో

స్వేచ్ఛా కవిత్వం - XI - 143

# నిజా నిజాలు

## ముక్తకాలు

మాదిరాజు రంగారావు



2025

రసధుని

సాహితీ పరిషత్తు

శాంతినగర్, హైదరాబాద్-28.

**SWECCHAA KAVITHVAM**

(Free Verse)

# XI - 143 NIJAA NIJAALU MUKTAKAALU

## నిజానిజాలు ముక్తకాలు

by

Prof. Maadiraju Ranga Rao

© Dr. M. Santhosh Kumar

Y.P. 2025

*Presented*

*to*

*Mrs. Haritha Devulapalli*

*M.A. Lit.,*

*U.S.A*

*with*

*Blessings & Good Wishes*

*on her Birthday*

# భూమిక
# ఆధునికం

ఆధునికమేనది బహువిధ కోణాలతో విస్తరించిన అర్థాలతో సంపన్న మయింది. పరంపరా భావ క్రియా రూపాలను అంటుకొని ఎక్కువ భాగం వర్తమాన స్థితులు అవసరాలు ప్రయోజనాలతో వికాస రూపాన్ని కలిగింది.

వ్యక్తి స్వేచ్ఛ సమాగతి ప్రగతి లక్ష్యంతో జీవన ప్రమాణాల్లో ఉన్నతి సంబంధాలతో విపులతకు ప్రాతినిధ్యం వస్తుంది. ప్రగతి అంటే ఉన్న దాని నుండి ముందకు నడవడం లేనిది సాధించడం భవిష్య ప్రణాళికను సిద్ధం చేసుకోవడమన్న మాట. ఈ దేశం స్వాతంత్ర్యం పొందిన తరువాత జరిగే కాలం ప్రజాస్వామ్య సామ్యవాద భావ జాలం లక్ష్యంగా ఉంది. వివిధ పక్షాలు తమ తమ దార్శనికాల్ని బట్టి సామాజికిజ రాజకీయ వాతావరణాన్ని నిర్మించుకునే ప్రయత్నంలో ఉండడం సహజం. ప్రజాస్వామ్యంలో ఈ అవకాశం ప్రతి పౌరునికి ఉంటుంది.

ప్రపంచ స్థాయిలో ఈ పద్ధతి అనుసరించడం జరుగుతూంది. ప్రజాస్వామ్యం సామ్యవాదం వీటిలో చీలికలతో మరికన్ని ఏర్పడి కార్యకలాపాల్ని సాగించడం గమనించవచ్చు. ఎన్నికల సంఘం, న్యాయవ్యవస్థ తదితర సంస్థలు శక్తివంతమయిన ప్రజలకు ఉపయోగకరమయిన స్థితికి దోహదం చేస్తాయనే విశ్వాసం సహజం.

ఈ ప్రాతిపదికపై నడుస్తూన్న రాజ్యాంగానికి లోబడిన సమాజం ప్రభుత్వాలు, గణనీయమయిన పాత్రల్ని నిర్వహిస్తున్నాయి. స్వేచ్ఛా కవిత్వం ఈ మార్గోపదేశకమయింది.

స్వేచ్ఛా కవిత్వం సంపూర్ణమయిన స్వేచ్ఛా సముపేత మయింది. ఇందలో రాజ్యాంగం – మానవ హక్కులు మొదలుగా ఎన్నో యుగాలుగా వెనుకబడిన సమూహాల మనుషులు (సమాజ / వ్యక్తి స్థాయిల్లో) ఉన్నతికి ఎంతో ఉపకరిస్తుంది. వారి వారి సమస్యల్ని పరిష్కరించే సంకల్పంతో వ్యవహరించడం కనిపిస్తుంది.

ఈ దిశో విజయావకాశాలతో తెలుగులో స్వేచ్ఛా కవిత్వం స్థాపితమయింది. దీని ఆరంభం చేత స్వాతంత్ర్యానంతరం 1952 నుండి ఈనాటి వరకు సమాజ జీవన దర్శనంతో సంపన్మయం కావడం అందరికీ తెలిసిన విషయం. ముఖ్యంగా సాహిత్య

సహృదయులకు ఉపకరించింది. పరిశోధన సద్విమర్శ సమాలోచనం వివేచన మొదలయిన పేర్లతో గణనీయమయిన పాత్రను నిర్వహిస్తూంది. పద్యం, గేయం, వచనం మూడింటికీ సమానమయిన ఆదరణ భావంతో గౌరవ స్థానంలో కలిసిన విశాలమైన రూపంతో ఉన్నతమైన స్థితిలో విశ్లేషణ కందుతుంది. వీటి అవసరమయిన గుణాల్ని స్వీకరిస్తూ సజీవ ప్రవాహ రూపాన్ని పొందుతూంది. ఆర్ద్ర భావంతో ఆదరణ శీలంతో ఆకర్షణ గంధంతో సంస్కార బంధురంగా ఆవిష్కృతం కావడం విశేషం.

ఇది స్వేచ్ఛా కవిత్వంలో (1952–2025) వరకు 143వది. సాహిత్య విమర్శనం – పరిశోధన శాఖలో 20 కృతులు వెలువడినాయి. ఇవి సహృదయ సమర్పకమైనవి. ఈ ప్రక్రియల విశాలతకూ, ఉన్నతకూ గభీరతకూ ప్రాతినిధ్యం వహించేవి. ప్రత్యేకమైన గుర్తింపునకు అర్హతను పొందినవి.

– మాదిరాజు రంగారావు

# నిజా నిజాలు
# ముక్తకాలు

1. శబ్దంలో అర్థం అనురణనంతో
స్పందనతో హృదిలో లయ!
వినబడేను ! కనబడకుండ!
కవితలో దర్శనమొక రుచిర వాస్తవం

2. దీని తోనె "ఉన్నది" గుర్తింప బడేను
కవితకు సార్థకం, కవికి వశీ భూతం
బిందువుగా నైన నిజం తెలిస్తేనే
సృజన శక్తి మేల్కొనేది, కనబడేది

3. అన్వేషణలో నిజం పరచబడేనా?
సన్న సన్నని ప్రవాహ రూపమో!
దళ దళం కలిసిన మేఘమో?
ఇది దొరకని శాంతికి కవచం

4. కవచాన్ని ధరించే శక్తి అవసరం
మనసుకు ధైర్యం స్థైర్యంతోనే పని
గగన జలధిలో మబ్బులు పడవల వలె
పగలు రాత్రి మనుజులు చుక్కల మధ్య!

5. విహారమో వేడుకయో కానీ
ప్రాణికి అవసరం! భూమికి తప్పనిదీ
క్షితిజ గళంలో అలలకృతమై శోభగా
జీవన విజయానికి సానుకూల భావనతో

6. చెట్టు నీడకు చేరిన మనిషి పగలు
స్వర్ణ ఛత్రం వదలి శాంతిని కోరేను
రాత్రి జాడ! తెలియని మనిషి ఉండదు
చుక్కల్ని లెక్కపెట్టని వ్యక్తి లేదు బ్రతుకులో

7. కొన్ని ఉన్నవి తనలో తెలియక పోవు
చల్లని రాత్రులు! అనల స్వరం వినాలనీ
వెలిగే చిరు దీపంకై మనసులో తహతహ
వెచ్చని పగళులు జలద పంక్తి కనాలనీ

8. ప్రతి మదిలో ఒక చీకటి గుహ
ఇది ఎన్నటికి నెరవేరేనో తెలియదు
ఎంత దూరం? ఏ ఊరు వరకు రాత్రులు
ఎవరికి తోడుగా? ఏ మనిషిని చూడాలనీ

9. పెదవులపై నుండి మాటలు  పూలవలె
ఎన్ని రంగులలోనో? అన్ని కోర్కెలతో
ఉదయం మనిషి ముఖం గులాబిలా
రాత్రులు మల్లె మొగ్గలవలె ఊహలు

10. అనుక్షణం మనకి జ్ఞాపకం చేసేను
చరిత్రలో మానవ విజయంకై యత్నం
బ్రతుకులో కొత్త పాఠం నేర్పేను
పాతపాఠం చుక్కల అంచులలో వేలాడుతూ

11. నీతి నియమ నిజం వాక్యాలనంతో బ్రతుకులో
మృత్యు పదం పదని చోటు ఎచట వుంది?
అగ్ని శిఖ పయి విసిరిన పూవులా
చేద తాడు తెగి లోన పడిన బొక్కెనలా

12. సమరంలో మెడపై పదును కత్తి అంచులా
నిజం ముఖం చూడలేని కల్పనలో శిశిరంలా
మనిషికి దారిన మరో మనిషి తోడుగా
తప్పుక పో జూచేనా? పక్కగా దూరదూరం

13. ఒకరి గురించి తెలిసిన దెంతైనా కొంతే
నా గురించి తెలిసినదీ అంతే కావచ్చు
పరిచయయో? స్నేహమో? బంధుతయా?
ఏదీ కాక పోవచ్చు మరపున బడిపోవచ్చు

14. ప్రచార పర్వంలో ముందున్నవారు
ప్రభావ గుణంలో వెనుక బడేవారు
ఎన్నికలకు సిద్ధంగా బహు పక్షాలవారు
మానవ చరిత్రలో పుటలు! ఖాళీ చూపేవారే

15. బ్రతుకులు ఏడుపు నేపథ్యంతో దృశ్యం
అద్దంలో మాత్రం తళతళ థళథళలతో
కాకరపు మతాబాలు సుదర్శన చక్రాలు
చలనంలో భ్రమణంతో నృత్య విశేషాలు

16. ఈ ధరణిపై కొండలు నదులు చెట్లు జన పదాలు
నాలుగు శ్రేణులుగా తీర్చిన విభవం! ఎవరిది?
మానవ సంతతిదే! భౌతిక మానస స్థాయిలలో
స్నేహం కన్న విరోధాలు కలహాలు కుంఠిత మొనర్చేను

17. ఇవి అడ్డు తెరలు గోడలుగా మారేవయ్యేనా?
మనుషులను సంకుచిత పరిధులలో నిలిపేనా?
దేశాలు జాతులు ఎప్పటికపుడు వచ్చే మార్పులతో
స్థానికాలు! ప్రశ్నలు బోనులోని మనిషిని బంధించేను

18. దేశ దేశ సంస్కృతులను మేధలో ఇముడ్చుకొని
నిఖిల మానవ రూపంతో తేజో భావన
అనుభవం కల్పన కలిసిన వాస్తవమయం కవిత!
స్వేచ్ఛా పథంలో విజయ కేతనమెగిరేను

19. పయనంలో దారి పక్కన పూచిన
పూల చెట్టును గుండెకు హత్తుకొనీ
ముందుకు పోవడమొక! మానసికం
హ్లాదంతో నిజం తెలుసుకొనే యత్నం

20. చిన్న కిటికీ! బయటి తలుపులు మూసినా
గాలి వెలుతురుల కవకాశం! ఉండడమవసరం
పరిసరాలు మౌనంగా ఉండనీయని దృశ్యాలతో
స్వేచ్ఛా కవితలో ప్రతి బింబించడమొక విభవం

21. పట్ట పగలు గ్రీష్మంలో ఎండకు తాళలేక
ఉన్నత సౌధం నీడకు చేరిన బిక్షువు!
సుఖావాస సుందర పదం పొందేనా?
చల్లదనంతో ఆకలి చల్లారేనా?

**22.** ఈ జీవిత చక్రం ఆయువు! ఉన్నంత వరకు
సాగేన న వరతం ధారా గుణ గమనంతో
ఆర్ద్రత వీడని వేగంతో పట్టిన దారికే
సుడిగుండాలయినా ఇసుక మేట లయినా

**23.** అలలపై తేలుతూ పయనమొక సుఖకరమై
మనిషిలో సాహస జయ ప్రకటనం మోదం
గగన విహారమయితే మృత్యుంజయ భావన
ఉద్గమింపజేసేను! సామాన్యుల్ని మీరిన స్థాయిలో

**24.** కలలు మోసుకొని ఎక్కడికి? వెళ్ళేరు
దాన మెవరికి వదలేరు! రాత్రి వేళలో
దీని కోసం ఎదురు చూచే వారు చీకటిలో
వెలుతురు కనబడకుండా ముసుగు కప్పుకొనీ

**25.** ఎవరో నా కండ్లు కప్పి అడ్డంగా పోతున్నట్లు
ఉంటుంది మసక మసక రేఖా చిత్రం వలె
కలల పంపకంలో పాల్గొనే మనో భవ రూపమా?
రాత్రికీ నిద్రకూ కలల ముడి విప్ప కలిగే దెవరు?

**26.** అవనిపై గోడలు కట్టుకుంటూ ఎంత దూరం సాగేరు
ఇసుక దిబ్బ జలధి దాక, చెలియలి కట్ట వరకు
పైపై కెగసే గాలి మేడ లెంత వరకు?
మబ్బులతో కలిసి చరించేంత దాకా

**27.** కోరిక నెరవేరక పోతే, సీటు దొరకక పోతే
అధికారం అందకపోతే, గెలుపు రుచి పొందకపోతే
అంతా వ్యర్థ మనపించేను, స్వార్థం దూరమయ్యేను
కాలం తన తలపయి బరువుగ తోచేను

**28.** ఉదయ భాను బింబంలా నవ్యంగా
ముఖం దీప్త మవాలనీ మదిలో
రాత్రి చంద్ర కళల లాగ
తళతళ లాడాలనీ, ఫాలతలంపై

**29.** ఏదీ కాకపోతే అస్తమయ కిరణంలానో
జీవితాన్ని పాలించే అదృష్టం నిలవాలనీ
గ్రహ సంచారంతో యోగం కూడాలనీ
లేంది, ఉండనే ఉంది! చేతులు చాచి చీకటి

**30.** ప్రతి రుతువుకు బ్రతుకులో ప్రవేశించి
మార్పును చూపాలని ముందు నిలవాలనీ
ఆరాటం సరిపోదు మహా కావ్యానికి
ప్రకృతి క్రమంలో ఆనుకూల్యం లేకుండా

**31.** వీచే గాలికి నేలపైన రాలిన పూలు
వ్యక్తి నిష్ఠ నుండి సమాజ బంధం వరకు
దేని కయిన పనికి వచ్చేనా బ్రతుకులు
ఇది సమాజ భాగ్యంలో భాగం విభవం

**32.** మానవ సందేశాన్ని పూలు దైవానికి చేర్చేనా?
మనిషిలో మంచితనం వికసించేనా?
స్వచ్ఛతకు సుందరతకవకాశం దొరకేనా?
శూన్యాన్ని ఎక్కడలేని విలువలతో నింపేనా?

**33.** మనిషికి తన కథలో ఎన్నిటికో ప్రతీకలై
వ్యథలను తరింప చేసేను, ఒడ్డుకు చేర్చేను
అలలపై జలధిని సొగసుగా పయనిస్తూ
సుఖదంగా క్షేమంగా గమ్యం చేర్చుతుంది

**34.** విజయానికి హారమై విభవానికి సూచనయై
అగ్నికి శామన గుణ కల్పనలోకి దింపేను ఇష్టంగా
భౌతిక మర్యాదలకు ఆకరమై ఆనందంగా
మానస లోకంలో జ్ఞానానికి సంకేతంగా

**35.** సౌందర్య జగత్తును శాసించే పూవు ముందు
జీవితంలో వస్తువులన్ని తలలు వంచాలిసిందే
తన ముఖాన పొద్దు పొడవాలని అందరిలో
తన మాటలో పూలు పూసి చేతికందాలనే

**36.** నా నీడ నా సన్మిత్రం హిత రూపం శిల్ప మయం
ఆగలేని తాపంతో ఈ చెట్టును చేరేను
అన్నిటిలో కరుణ ఒలుకుతుంది కళా నవం
చెమట చుక్కల రూపంలో దయా హృదయంతో

**37.** అలలు కలరవాలతో ముందునకే కదలేను
కవిత ఎవరి స్వంతం కాదు, విశ్వ సంపద!
మనిషితో మాట్లాడుతుంది గాలితో పాడు తుంది
ఎంత ఖర్చు అయినా తరగని ఆస్తికి మూలం

**38.** శబ్దంలో సంగీతం తెలిసినా తెలియనట్లే ఉంటుంది
అమాయకంగా చలన గుణంతో అవిరామంగా
జల తలంపై ఆకాశం! దృశ్యమయం నవమై
పద పదం నుండి కవిత! సమాజ భావ జగంతో

**39.** చుట్టూ కూడిన వస్తు చయం విషయ బలంతో
పెరిగేది పెరుగుతూ తరిగేది తరుగుతూ నిలిచేను
మనిషికి ఇరు చివరలను జ్ఞాపకం చేసేను
పగలు సూర్యబింబం! రాత్రి చంద్ర కళల మధ్యన చీకటి

**40.** ప్రేమ నుండి మొదలయి వివిధ భావ స్థానాలతో
ఈ జీవిత మలంకృతమయ్యేను జన బంధంతో
స్వర్ణమయం కిరణం! ఆకర్షణ! అంతం లేనిది
బయట మనిషిని తీర్చి దిద్దేను ఆంతర ప్రేరణతో

**41.** ఉదయ మవుతూనే బయటి ప్రపంచం
రహస్య పేటి తెరచినట్లు ఉంటుంది! తక్షణం
నగలో నగదో శిశువో దొరకే నని ఆశ!
దొరకిన బరువులతో బాధ్యత కూడా!

**42.** వదలని చీకటి ముద్రల అడుగులతో
పయనం సాగేను! పలు రంగులలో
చూచి మనుషులెంతో ఆశ పడేరు
కోరినవి చేరితే ఇంకేమి కావాలి! బ్రతుకులో

43. పైన ఎగసే పక్షి! క్రింత నున్న మనిషి బుజాన్ని
తలనో స్పృశిస్తూ పోతుంది మిత్రం
మనిషి మనిషికి శత్రువు కాదు, ప్రియ రూపం
పక్కన నడచే మనిషి, మౌన శిఖరం! కావచ్చు

44. నదించే జల పాతం కావచ్చు, తన ఇష్టం
స్వేచ్ఛా సంచరణమొక అవకాశం
తెరచిన తలుపులతో పయనంలో
మానుషేతరాలతోను, పరిచయ భాగ్యంతో

45. ఎదురు పడిన మనిషి ముంగిలిలో వీధిలో
ఆరు బయట! మాటలాడుతున్నట్లుగ ఉండేనా?
మెలికలు తిరుగుతూ మాయ మయ్యేనా?
పైన చెట్టు కొమ్మపై పక్షి పొంచి ఉంది, తెలియకనా?

46. చెట్టు కింద ఆవాస మెందరికో ఇష్టంగా
పేదకు కవులకు, అయాచితంగా పొందే
అమూల్యమయిన సహవాసం ఎప్పటికీ
ఉరి తాడులు ఆత్మ హత్యలు పనికి మాలినవై

47. చేసిన ఘన కార్యాలకు భూమి పైన
ముఖం చాలక కనుపించని చోటుకు
మబ్బుల చాటునొ తెలియని ముసుగులోనొ
ప్రజాస్వామ్య ప్రకాశంతో ఇవి బయట పడేనా?

48. ఏది నిజం? ఏది కాదు? ఎంతవరకు? ఏ విధం?
పాత బడిన సమస్యలు మరవబడి, గతమై
"జీర్ణమంగే" "సుభాషితం" స్థానం పొందేనా?
శీర్ణమయిన నిలయం శిథిలాకృతి చూపేనా?

49. శిథిలాల దృశ్య పరంపర లెంతగనో
నిర్మాణాలకు పరివర్తన దృష్టి ముఖ్యమై
సామ్యవాద భావ జగం అవసర మయ్యేను
ఇది స్వేచ్ఛా సమాజం! ఎప్పటికపుడు నవతతో

**50.** ఆకాశం సింహ ద్వారం తలుపులు తెరవబడీ
స్వేచ్ఛా సందర్భంలో మానవ తేజంతో రూపం
చూడవలసిందీ, పొందవలసిందీ అదే
గర్జలు గాండ్రింపులు కాదు! నవ మానవ స్వరం

**51.** అద్దంలో తన ముఖం చూచుకొనీ పగలు
దిదృక్షా మతులు సంతోష స్వాంతు లయ్యేరా?
రాత్రులవే! తన అసలు ముఖం దాచుకొనీ
ఉల్లాసాక్రాంతులయి చరించేవారూ ఉన్నారా?

**52.** నిరాశ చీకటి శిల్పాలెన్నొ అద్దంలో
ఏ రోజు కారోజు భయాక్రాంత రేఖలతో
ఒక సమయం సందర్భంలో హద్దులు మారుతూ
నిజానిజాలు మారుతూ కొత్తవి చేరుతూ

**53.** ఈ లోకంలోకి వచ్చాక వెనక్కి వెళ్ళే ప్రశ్నలేదు
దీనితోనే ఆయువు గడచేదీ, ఆలోచన సాగేదీ
అనుభవం పొందేదీ, విలయం జరిగేదీ
కొత్త రూపం ఏర్పడేది, యశో విభవం తోనే

**54.** భూమి తలం నుండి ఆధారం చేసుకొని మెల్లగా
పైకి ఎదిగి గుడిసె తలకు కిరీటమై అల్లుకొనీ
తీగె కప్పిన పచ్చదనం! ఉదయ కిరణంతో
సృజన కర్తతో విజయ గాథను లోకానికి తెలిపేను

**55.** ఒక సందర్భంలో ఘటనలతో కవిలో ఈ
సృజన క్రీడకు సమానమైనది లేదు; అవదు
కవితలో శబ్దం వహించే బరువు బాధ్యత
సామాన్యం కాదు, ప్రకృతి బలంతో నిజ విశేషం

**56.** పైకెగసి ఎయిరోప్లేనొ సెటిలైటొ యానంలో
నభోమణిని గ్రహించి ఇరు చేతుల్లో భద్రంగా
ఆపై సూట్ కేస్‌లోకి మార్చి కిందికి దిగడమా?
ఇంట్లో ఏ కూలర్ లోనో ఉంచడమా? ఎంతకాలమైనా

57. ఇది జరిగే పని కాదని తెలిసీ
ఈ క్రమంలో చంద్ర బింబంచేరీ
కళల నందుకొని, సూట్‌కేస్‌లో దాచి
కిందికి దిగి కోష్ణ రుచి చూపడమా?

58. ఎడాది కొక పండుగ వస్తుంది ఆనందంగా
కొత్త బట్టలు ఊహలు చర్యలతో ఆర్భాటం
అప్పటి వరకు ఉన్నది, స్వచ్ఛంగా శుభ్రంగా మారేను
జన్మం సార్థకమయినట్లు, మనోవిహగం సిద్ధంగా

59. అగ్ని బయట తాండవిస్తుంది అజేయ శ్రేణులలో
అదే గృహావరణంలో లాస్య ప్రదర్శనంలో
నిజ రూపం ఒకటే! ఇతరేతర ముఖాలెన్నో
సమాజ ప్రయోజనాలెన్నో వ్యక్తి స్థాయిలెన్నో

60. వర్తమాన మానవ వికాస సమాజ భౌతిక చక్రం
అంచులలో జీవన దృశ్య పరంపరాలోకం
వివిధల మధ్య భేద రేఖల్ని కలిపే తుడిచేసే
ఆచరణంలో స్థితులను బింబించే అక్షర విజయం

61. ఇది జయ కేతనం! ప్రతి మదిలో
నవ జీవన చలన భావ పథం
జన గాథా లోల మనో జగంతో
నిహిత మయిన భౌతికావసరంగా

62. మనుషుల వంకర టింకర గతులతో
ఎవరి ప్రపంచం వారిది గోడలలో
ఎక్కడి కక్కడ హద్దుల విస్తరణంతో
ఎప్పటికప్పుడు విజయంపై కోరికతో

63. హక్కుల సాధనలో రాజ్యాంగం పరిమితులలో
సౌజన్యం సౌభాగ్యం హృదయాశయ రోచితో
కాలం గడచేను అనివార్య ప్రకారాలతో
అందరు కలిసిన విశేషమే, ఈ సమాజం సకలం

**64.** జీవితమంటే బాధలకూ వ్యథలకూ
తీవ్రమయిన చర్యలకు గురి అయ్యేరు కొందరు
తన చుట్టూ భాషితాలు గ్రంథాలు దూసే నీతులు
జలధి అలలపైన అందకుండా పోయే పడవల వలె

**65.** విమానాలు సరేసరి! ఎగిరినా మనిషి కందనివీ
సామాన్యుల కందుబాటులో లేని అసాధారణాలు
చేతులెత్తినా లాభం లేని నవ మానవం శక్తి రేఖలు
ఎవరి కోసమంతే! బహు కొందరి కోసం వరం

**66.** మాట! హృదయాని కందీ అందనిదై
జీవితానికవసరమయి, మరీ ముఖ్యమై
అనుకొనో అనుకోకనో బయట పడేను
అనల కణమై హిమ శకలమై శిశుముఖ రహస్యమై

**67.** ఆటలు కోరని ఆడని మనుషులు ఉండేరా?
బాల్యంలో సందర్భం దీనికి ప్రేరణ మూలం
పెరిగే కొద్దీ సమాజ మొక క్రీడా రంగంలో కలనం
ఒక ఆటలో రుచి మరో ఆటలో దొరకేనా? దొరకదు

**68.** ఒక వ్యక్తిలో స్నిగ్ధత మరొకరిలో దొరకేనా?
ఎంతటి స్నేహంలోనూ నిజమయ్యేనా?
మనసు కోరుతుంది వైరుధ్యం వైవిధ్యం లోను ఆర్ద్రత
ఇది లేనిది జీవితం! మౌన బంధనంలో ఘనీభూతం

**69.** కవితలో ఉద్యమంతో ఉద్యమ సృజనయై
దీని పైనె కవితా ప్రపంచం సర్వం నిలబడీ
బ్రతకడం జరగవని మనో ముఖాలెన్నో
జీవన గమ్యాలెన్నో అన్ని విధాలుగా కవిత్వం

**70.** అంతర్బహిర్వ్యక్తిత్వాలతో మనుషుల వలె
కవులు ప్రభావ సంపదతో కవిత్వం
లోతు నిడివి లక్ష్యంతో, అక్షర తేజం
కళామయమే కాదు, ప్రయోజనంతో నవ జగం

**71.** నిశీధి నింగినుండి జారి పడిన చుక్కలు
ఉదయం హృదికి పూలుగ తోచేను
వస్తువు డబ్బులుగా మారిన స్థితిలో
నాణే లయి మార్కెట్ లోకి ప్రవేశించేను

**72.** వస్తువు విషయం విలువలు పరివర్తనలో
ప్రయోజనోద్దిష్టంగా అంతా నడచేను
అవసరాలు భౌతిక మానస స్థాయిలలో
వ్యక్తి సంఘ శక్తులను తీర్చి దిద్దేను

**73.** విత్తు నుండి మొలక, మొక్క పరిణామంలో
ఏ విధమయిన కోలాహలం లేదు మాటలేదు
ఒక మౌన వాతావరణంలో, నిశ్శబ్ద ప్రపంచం
సృజన శక్తిని ప్రకటిస్తుంది! లోకానికి విభవంగా

**74.** జనన మయిన మరణ మయిన విశేష మేదయినా
సంరంభం అంతనా ఇంతనా? చెప్పలేనిది
మనుషుల ఉత్సాహాన్ని ఉద్రేకాన్ని ఉనికిని చాటేను
శిశిర శీకరానికి వసంతం తొడుగు నలంకరించేను

**75.** సుఖమూ సంతోషం వివేకం విభవంతో
దుఃఖమూ విషాదం వేదన వికలంతో
కవిత పొందే శిఖరభూతమైన అనుభవ స్థితిలో
ఆకర్షణ ప్రసారం! విశేష స్పందన హృదయం శేషంగా

**76.** బ్రతుకులో సగం ఆయువు గడచేది
ఉన్నది లేనిదిగా, లేనిది ఉన్నదిగానే
నమ్మకాలపైనే కార్యాలు సాధింప బడేను
ఇది ముందు తెలిస్తే గాని, అడుగు వేయబడదు

**77.** ప్రతి అడుగులో ఎవరి బొమ్మ కనిపించదు
నిఖిల మానవ రూపం మాత్రమే అభినవంగా
కాలాంతరాన విజయానికి సంకేతంగా మాత్రమే
నమ్మకాలపై చరిత్ర నిరాటంకంగా తోచిన అర్థంలో

**78.** ప్రతి మైలు రాయి  విరామ నిలయం కాదు,
కలిసిన ప్రతి మనిషి! ఆప్త నిలయం కాదు
ఈ విజయం! ఎన్ని పరీక్షలు జరిగితేనొ
ఫలితం దక్కేదీ, సఫలం తేలేదీ ప్రాప్తం వెలిగేదీ

**79.** ఎన్ని రోజులెగిరినా? విశ్వ  ప్రయత్నంలో
సూర్యుడు చేతుల కందే బింబం కాదు! జ్వాలామయం
మరి చల్లనైన చంద్రుని సంగతి? పరమ రహస్యం
తన రూపం చేతి కందితే, అదే మహా విజయం

**80.** వ్యక్తి ప్రతిభ! సంఘ రక్తి రెండూ కలిసిన
సమాజ శక్తి! అమేయమై మనిషికి తప్పనిదీ?
సహన శాంతి ప్రేమ ఉదారతలతో పొందే
శ్రేయో రూపం ! పరంపరా నవ గంధ:తో స్వచ్ఛం

**81.** దారిన పోయే మనిషిని చూచి పూవు
పలకరిస్తుంది పరిమళాల మాటలతో
మనిషి మాత్రం చూచి చూడనట్లు మౌనంగా
హృదయం,  ఏమో మాటలాడ వచ్చు! స్పందనతో

**82.** దారిన పోయే మనిషిని చూచి నది
చల్లని గాలుల్ని వసరుతుంది! పలకరింతగా
నదిని దాటే తొందరలో గమ్యం చేరే వేగంలో
మనస్సు స్వేచ్ఛాలోలమై మనిషి కదలిస్తుంది

**83.** నీడను చూస్తే ఉదారత ప్రసరిస్తుంది
నీడలో మనిషిని చూస్తే మానవం నిలుస్తుంది
కొమ్మపై పక్షిని చూస్తే సందేశం కదిలిస్తుంది
ఫలాన్ని చూస్తే మానవ కృషి జ్ఞాపకం వస్తుంది

**84.** చేతిలో మొబైల్ మ్రోగుతుంది పట్టువీడని వాస్తవం
అల్లరి పిల్లల్లా అదే పనిగా ఆప్యాయంగా
నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ శబ్దాన్ని ప్రవేశపెడుతూ
మస్తిష్కంలో అంతర్జాలాన్ని స్పష్టం చేస్తూ

**85.** కాస్త తృప్తిగా రెండు పూటలు ఆహారం కయి
కటిక దరిద్ర ఖండలో బ్రతుకులు కాస్త మెరుగు
పోనుపోను మంచి పనులకు పురికొల్పుతుంది
దేని నయిన సాధించే ఆలోచన! దేనినైన స్వీకరిస్తుంది

**86.** దేనినయిన కష్టతరమయినది పొందేందుకు
సత్ప్రయత్న మొక వరమై ముందుకు సాగేను
ధిక్కారం లేదు సత్కారం మర్యాదావశమై
మనిషిలో జీవన రహస్య పేటిని తెరుస్తుంది

**87.** ఎన్ని సహస్ర కిరణ పంక్తులున్నా బయట
చీకటి చెక్కలో ముక్కలో ముద్రలో భాగాలో
ఉన్న మనిషి వెనకనో పక్కలనో కాస్త చాటుగనో
వెలుతురు రూపంలో నడవాలనే, మనిషి కోరిక

**88.** కను రెప్పల మధ్య బాష్ప జల బిందువులతో
ఈ భూమికై బ్రతుకుతూన్నట్లు ఉంటుంది
రాక పోకలతో మబ్బులు! ఊహా గానాలతో
ప్రకృతి ప్రాణి మనుషులకై సంరంభంగా

**89.** ఏ వస్తువయినా ఏ విషయమయినా ఏ గమ్యమయినా
ప్రయోజనం ఉపయోగం ఇరు బుజాల వలె
ప్రమాణాలను పెంచేను విలువలపై శ్రద్ధతో
ఆధునిక భావ లోకానికి సంకల్ప బలం తొడిగేను

**90.** అద్దం సర్వస్వం కాదు, బయట పడని వెన్నో
కళ్ళలో చూపులు పలు భేదాలతో దూకుతాయి
దేనికయినా సిద్ధంగా ఉంటుంది
కవి మనో వేదిక పై కవిత! స్వేచ్ఛా విజయంతో

**91.** చరిత్రకు మకుటంపై ఖచితమయిన
నవ రత్నా లొకటొకటీ! బయటికి
రాజరికాలను కాపాడే విధిలోనా?
రాజ వంశ ప్రయోజనాలకు ప్రగతియా?

**92.** ఎక్కడి కక్కడ సంశయ ఖండాలతో
సమాజ దుర్భర బాధల కోష్ణ ఝరులు
పోరాటంలో చంద్రం ఉద్యమంలో తీవ్రం
రణ హననం నర హింసలు నియంతలకు పట్టు

**93.** శిశిరం తలపై వసంత హేలను చూడాలని
ఎందరికో కోరిక! ఇది సాధ్యంగా మారేనా?
అందాక జనత లేచి చూడవలసిందేనా?
క్రమ రహితంలో ఏదో రావడమే! చిత్రం!

**94.** కళల పట్ల నున్న అభిలాషలు మర్యాదలు
వేవేల వత్సరాల నుండి ఇప్పటికీ
దరిద్ర శకలాల పంక్తులపై ఉండేనా?
ఏ నగరం కార్నర్‌లోనో ప్రత్యక్షం

**95.** పరహిత ప్రసార రూపమొక ప్రవాహం
ఉదార చేతన ప్రగతికి ప్రవేశ ద్వారం
ప్రజలలో వికాస బలంతోనే సంస్కృతి
సమాజ సుస్థితికి పరిమళ తేజం నవ్యం

**96.** పురా గాథలెన్నొ నిన్న కవితకు ప్రేరణం
పచ్చని తోరణ పంక్తులతో వెలసీ
ఆధునికం నేడు కవి కవిత కవశ్యమయింది
ఎర్రని స్వాగత సంజ్వలనంతో ఎదురుగ

**97.** సహనం సమరం జీవన నిలయానికి
ద్వార పాలకుల వలె ఎప్పటికీ నిషూలో
అయినా జరిగేది జరుగుతూ పోయేను
కళ్లు తెరచినా మూసినా ఒకటే నన్నట్లుగ

**98.** ఉత్సాహం తరిగి, ఉద్రేకం ఇనుమడించేను
విషయం దారితప్పి, వికలత ఏర్పడేను
తరువుల వలె గుట్టల వలె మబ్బుల వలె ఎన్నో
అసంపూర్ణ చర్చలతో సందేహాలవే! అనంతం!

99. మైలు రాళ్ళ వలె సందేహాలను దాటుతూ
ముందుకు సాగే అడుగులతో జవాబుల వలె
కష్టాలను తరిస్తూ సుఖాలు చేరుతూ
కాలం గడచే మనిషి పనిలో అమరత

100. అమరిన జీవితాలు ఏ స్థితి కయినా
ఏ భయం లేకుండా, ఏ బంధం లేకుండా
కల్పనలన్నీ వెనుక బడేను కుంచితమై
వాస్తవ శిఖరాలను దాటేను స్తిమితంగా

101. యంత్ర బలం జీవన గతి సుగమం హ్లాదం
యానం లక్ష్యం ఇరు రెక్కలపై ఎగసేను
తల క్రిందులుగ భూమిపై నడక కృత్రిమం
సహజం కాదు, విచిత్రం! వీధిలో ప్రదర్శనకే మితం

102. శోకంచే హతమై జారే బాష్పకణం
కను కొనల నుండి క్రిందికి రాలే లోపల
ప్రేలవచ్చు, విషాదం చిమ్మవచ్చు నలువైపుల
సమర రంగం చకితంగా భయాక్రాంతంగా

103. ఇది మనిషిలో మానవం తల ఎత్తే
శిఖర సదృశమైన విషమ సమయం
చూచే కరుణ లిప్తలలో ఎన్నో జ్ఞాపకాలు
ఒక దాని నొకటి నిలిచే కోలాహలం

104. జన సమూహ బంధువు ఆప్త మిత్రం
మేఘం వస్తుంది కొత్తగా జల వితరణ ఘనం
స్మృతి పేటిక తెరుస్తుంది మెరపులతో మనస్సు
భవితను గురించి యోజనతో, ముందుకు సాగేను

105. జీవన రణ స్పందన లయ తప్పేనా?
మీట బడిన క్షణాలు విజయ కాంక్షతో
ఎవరికి వారు పట్టనట్లు ఉండేరా? సరియా?
ఈ ధ్వని తరంగాలపై గుండె! మీటబడే వయొలిన్

# 106. అందీ అందని

అందీ అందని పూవు గాలిలో ఊగుతూ
మరునాటికి బరువయి నేల రాలి
మట్టిలోనొ ఎవరి చేతికో చిక్కిపోయో
చేరాలిసిన గమ్యాన్ని సులభంగా చూపేను

చుట్టు దేనికీ కొదవ లేదన్నట్లుగా
చెట్లూ కొండలు నదలు జన సమూహాలు
మనిషితో మనిషికి స్నేహ సంపద అంతటా
స్వార్థంలో శత్రుతను విజయంకై పొందేను

దారి మధ్యలో ఆటంకాలు తప్పనివీ
వీటిని తొలగించే ముందుకు సాగేను
భౌతిక మానస శక్తులతో మనిషి
అగ్ని కీల వర్ధ ధార! వెను వెనుకనే!

కవితకు కావలసిందీ సామగ్రీ సముగ్రం
అందరి సొత్తు కొందరి దయ్యేను
జీవన రుచులు పెరిగి భాగ్యరాశి హెచ్చి
మనిషి మనసు బోనులోనొ పంజరంలోనో
నడచినంత మేర బ్రతికనంత దాక
విభవంతో వికాస చరిత్ర నిర్మిత మయ్యేను
తిరోగమనం ప్రశ్నలేదు! పురోగమన లక్ష్యమే

ఏ విజయంలో విశిష్ట సంస్కృతి బింబించేను
పుటపుటలో అక్షరాక్షరంలో నిప్పు కణమో
వర్షా బిందువో! మంచు పొరయొ శిలయో

నినాద పంక్తిలో ఉద్యమం నినదిస్తుంది
తన శక్తులెంతటివో తెలియని మనిషికి
మరొకరు జ్ఞాపకం చేయవలసి వస్తుంది
ఉదయంతో ఉత్సాహం జీవితం! ఆవాహన కోరేను
బ్రతుకుపై ఆశతోనే రణ సన్నాహం
గెలుపు ఓటమితో అనిశ్చయ సందర్భాలు

# 107. అంతా తన ఆధీనంలో

జననం నుండి బయటికి కనిపించని
అంతరాకృతి భావమయం! ఏదో వాద్యం
వివిధ విషయ చింతనతో జీవన గమనం
సార్థకత కయి మానవ యత్నం బహుధా

జీవన గ్రంథం నిశ్శబ్ద ప్రపంచంలో
బహువిధ రూపాలలో ఇంద్ర ధనసు కల్పనలో
దుఃఖ మయం నుండి ఉల్లాస మితం వరకు
ప్రజల సామరస్యం కోరే దేని కదే సాటిగా

విశేష సందర్భాలలో ప్రఫుల్ల మయేను స్వయంగా
పలికే మాట నుండి వినే శ్రోత వరకు

శుభం కావచ్చు తద్భిన్నంగా మారవచ్చు
చూడ బడని దృశ్యం ! అపుడపుడు
రేఖా చిత్రంగా బయటికి వస్తుంది తానుగా

పూర్వ పూర్వ యుగాల నుండి ఇప్పటి దాకా
అదే మనిషి! ఆహార విహార నివాసాలతో
మనస్తత్వ ప్రకారాలు అవే అనంతంగా
తోడ్పడే వెన్నో! విడతీసేవెన్నెన్నో!

బాహ్య మనో జగాల అనుసంధానంతో
కదలికలో చలనంలో గమనంలో లక్ష్యంలో
అంతా తన అధీనంలోని దన్నట్లుగ మనుషులు
పొందే దాని కన్న పోగొట్టు కొనేదే ఎక్కువగా

ప్రతి గొప్ప పనిలోను! మౌన విభవ శిఖరం
అనుభవ పథంలో కొత్త జీవన యానం
జీవితమొక వ్యర్థమయిన వరదల రూపం కాదు
ఎక్కువ తక్కువల లాభ నష్టాల అంచనాలో జీవితాలు

# 108. అనుబంధం

కిటికీ నుండి తొంగి చూచే పక్షుల్లా
కలలు ! కొమ్మపై కూర్చున్నవి
తమ కేదయినా పనికై నా వైపు చూపులతో
ఏది కాదు? అవును? తెలియని స్థితిలో ఉన్నవి

ఆశ్రయం దొరకుతుంది ఏ చెట్టో
ఆహారంకై బయటికి పోవలసిందే
వస్త్రం తో పని లేనిది ! ఏ రోజూ
మనుషులతో సంబంధం ఎదురుగనే

కొద్ది పాటి జీవన శైలీ ప్రభావాలతో
రుతువుల మార్పులతో పొందే ఏ కష్టం లేదు
పురాణ కథలలో బుద్ధి జీవి మనిషికి
ఉపకారంగా విన్ని విషయాలో ప్రతీకలుగా

నైతిక తలంపై ప్రపంచ వ్యాప్తంగా గుప్తంగా
అయినా మనిషి శిల్పంలో ఎప్పటి మాదిరిగానే
అయినా మనసు వర్తనలో అదే ! మనస్తత్వంలో
సందేశం తీసుకవెళ్ళే నిపుణత కూడ కలిగీ

పాలను నీళ్ళను వేరుగ చేసి చూపే
వివేచనతో కంటికి ఇంపుగా
మనస్సుకు శోభాస్పద విజయంగా
ఇది విశ్వమయాత్మక మైన ప్రాణి

భౌతిక మానస లోకాలకు ప్రతినిధి
కవిత్వ కళలో ఆత్మ భాగమయింది హంస
సౌందర్యం ఆనందం స్వేచ్ఛా శీలంతో ముందుగ
మనిషికి మాన్యమై శుభ్రత స్వచ్ఛతకు చిహ్నం

## 109.

ఎపుడే విషయమొ తెలియని విచిత్ర స్థితిలోనే
లలాట వేదికపై కరాళ నృత్యం భయదంగా
అద్దంలో తప్ప కనిపించని దృశ్యం, ఒకటే
ఒక పార్శ్వం లోనే కనిపించేను ఉన్న స్థితి గతి

సుధా సిన్ధు మంథనమో వృథా కలితమో
ప్రయోజన పరంగా చివర మరొకరి వశంగా
బ్రతుకులో మంథన మొక చేయరానిది కాదు
మంథన సందర్భం వచ్చే దెపుడో! మళ్ళీ ! ఎవరో?

అందాక అంతా నిశ్శబ్దం! అమాయకం
శబ్దంతో కవితలో అనుభవైక భాగ్యమై
ఏ కొందరికో మితమై ఇతరులకు శూన్యమై
కలహానికి సమరానికి దారితీసే వివాదమై

ప్రజాస్వామ్య సామ్యవదా రథ చక్రాలపైనో
వేగ రెక్కలపైనో ప్లేనో నవయానంలో
అంతరిక్ష యానానికి క్షిపణి సిద్ధమయ్యేనా?
శాస్త్ర సాంకేతిక ప్రభావంతో ఆధునికం చేసేనా?

రణ స్పర్శ లేకపోతేనేం? శాంతిని వరించె
మనో రూపం ఉంటే చాలు! సహృదయ పీఠంపై

ప్రతి పౌర హృదయ మొక వాద్య విశేషమై
అమృత లిప్తతలతో కాలం ప్రవహించాలనీ

ఉదయ కిరణ పంక్తుతో కలిసి ! జన సమూహాలు
ఇది నీది అది నాది భేదం లేనిది, అందరిదీ ఒకటై

ప్రగతి పథంలో నవత భావ జగంతో
సృజనలో నిర్మాణ పంక్తులు కనిపించేనా?
మేఘ జలంతో దప్పిక తీర్చేనా? అగ్ని నార్పేనా?
జన గణ సమూహంతో కిరణ పంక్తులకు స్వాగతం

## 110.

లోనుండి బయటికి బయటి నుండి లోనికి
ఏ రోజున కెన్ని సార్లో రాకపోకలతో
ఈ మధ్యలో ఎందరి పరిచయాలో స్నేహాలో
చూచి చూడనట్లు తెలిసీ తెలియక ఎందరో?

ఎవరి కయిన ఊరు దేశం ఖండం ప్రపంచం
ఎక్కడయినా ఎప్పుడైనా ఎవరయినా ఒకే విధం!
గాలి వాన ఎండ చలి భూమి నింగి
అవసరమయితే చెట్టు ఇచ్చే గొడుగు నీడ!

ఏ ఋతువు విజృంభణంలోనూ కలల కవకాశం లేదు
ప్రతి ఋతువు అవసరం మనిషికే! జీవితంలో
తమకు తెలిసిన దానితోనే విభవ దశలు
ఎవరెవరు ఎక్కడెక్కడో స్థాయి భేదాలతో నవంకై

భూమిపై చెట్ల నీడ! శాంతికి గొడుగుగా
పయనం ఆగిన మనిషి నీడలో నిలిచేను
విజయం కోరే మనసు మెడలో నడచేను
ఎవరి అనుభవ జగత్తు వారిది క్రింది నుండి పై దాకా

కశ్మీర్ అయినా పాలస్తీన అయినా మణిపూర్ అయినా
మంట లచిత్రాలతో స్వాగత మిచ్చేను మరొకటయినా

గల్లీలో జగడమయినా రగడ మయినా
ప్రతి మనసుకు హిత బోధను ప్రసరిస్తుంది

సమాజ సౌధం నుండి వ్యక్తుల గుడిసెల వరకు
మానవతా సూత్ర మొకటే! మానుష ధర్మంతో
వీధి మలుపులో నీడన బ్రతుకు జీవులు ! తృప్తిగా
ఉండక తప్పని ఆయువులో దరిద్ర జగంతో

జబ్బుకు ఔషధ మందరికీ ఒకటే! సేవనం
జీవన చలనంలో ఎవరి అనుభవ నిలయం వారిది
అన్నిటి కలయిక తోనే సమాజం
ఎన్నిటి కలనం తోనో జీవితం

# 111.

ఉదయ సంధ్యకు స్వాగతం
ఇది పురోగమన చేతనతో
సమాజాన్ని శ్రమ జీవన కళతో తీర్చేను
ప్రతి మనిషిని లక్ష్యా దిశని కాహ్వానించేను

సాయం సంధ్యా విరామానికి అనుకోనిది
చీకటికై వేచి ఉండేను
వెన్నెలకై నిలిచి పోయేను
సరికొత్త ప్రపంచంతో పరిఢ విల్లేను

వెలుతురు చీకటి వెన్నెల ఏదయినా రానీ కానీ
కాలంతో పాటుగ జీవితం మాగదు ! జరుగుతూ
ఈ మూడిటికీ అతీతమై మనసు ఆలోచనలో
సరికొత్త ప్రపంచాలు తనవి నిర్మించుకొనేను

కాలాన్ని వదలి మరచి జీవన గతిలేదు
మహా శిలా రూపంలా శిల్పికై ఎదురు చూస్తూ
అడవిలో పడి ఉండడమే సుఖదమనుకునేను
ప్రజల మధ్యకు వస్తే నిర్మాణానికో విశ్వాసానికో

పేదల దుర్భర బాధా దృశ్యాలతో కళాకారులు
అవార్డుల కోసమో యశో గగన విహారాలకో
ఎన్ని మెట్లకైనా సిద్ధంగా యత్నంలో విజయంకై
ఎన్ని మెట్లనైనా దిగడానికి సిద్ధంగా ఉండేరు

మధ్యలో ఒకరికి తోడుగానో ఎదురుగానో
కలహా సంగ్రహం స్నేహ బంధురం తప్పనివీ
రాజకీయం కుంభవృష్టి వరదల్లో ముంచితే బురద
సాహిత్యం కళలు వైజ్ఞానికం పడవలలోకి దించేను

విమాన యానంకై నింగివైపు చూచేరా?
ఆర్తిలో ప్రపన్నులు! ఉద్ధరణ కరా లకయి
ఎవరికే విధమయిన శాంతి అవసరమో
ఉదార చరితులదే మానుష ధర్మానిదీ వీరానిదీ

# 112. బహు సులభంగా

పద పదాన కొత్త శక్తి కొత్త రక్తితో
ముందుకు సాగడమొకటే యువ కర్తవ్యం
ఎంత దూర మయినా గమ్యం చేరే దాకా
మాటకు మాటతో స్పందనతో హృదయ వశం

ప్రపంచం నలుమూలల నుండి
బాధాగ్రస్తుల పీడితుల హాహాకారాలను
వినేదెవరు? ఆకాశమేనా? అవును
రవి చంద్రులు! చుక్కలు మేఘాలతోనూ
పైనున్న ప్రపంచంతో పరిచయం మాత్రమే

ఎగసి పడే అలలతో ! జలధి ఘోష
ఒడుపుగ ఒక పడవ అందితే చాలు
దగ్గరగా రానిస్తుంది! మ్రింగేసే చర్యలతో
జలధిలో గగన బింబం మౌనంగా నిలిచీ

తీరాన చెలియలి కట్టపై నిలిచిన మనిషిని
భయ భ్రాంతం చేసేను భీభత్స దృశ్యం
మానవ జీవన రూపం ప్రతి రూపంలాగా
మనిషిలోని మనో విహగాని కన్న సులభంగా

విజయానికి దారి చూపుతుంది అనుభవం
విభవానికి వికాస బీజంతోనే సాధ్యం
చీకటిలో చిన్ని వెలుగు దివ్వె ధైర్యాన్ని
ఇవ్వడమే కాదు! తరణిని మరపిస్తుంది

ఆశా ప్రవాహంలో పడవలా ప్రతి జీవితం
ఎంత దూరమయినా! మహా జలధి దాకానే
అలలపై తేలుతూ పోవడమొక అనుభవం
భూమి తలం నుండి వేరైనది కొత్త ప్రపంచం

# 113.

అర్ధరాత్రి వనిపించే చీకటి గీతం
తలుపులు లేని పేద ఇంటికి బాగా వినిపించేను

పగటి వేళ సార్థమో వ్యర్థమో మిగిలిన
అశ్రు బిందువులో మరునాటికి నివురుతో నిప్పుకణం

నలిగి విరిగి పడిన చెట్టు కొమ్మ
పూలతో సర్వం సహ భూమిని వీడని వేరులతో
ఇంకా ఆశా రూపం కొన మిగిలి పోయి
ఉదయం తొలి కిరణంకై నిరీక్షణంలో ప్రాణిలా

ఇష్టమున్నా లేకపోయినా టెబిల్ పై
భిన్న భిన్న రుచుల పదార్థాల ఆదర్శనం
కొత్తదనంలో ఆకర్షణ! అందరిలో ప్రకటిత మయ్యేను
సాహసింప జేసేను! ఆరగింప జేసేను ఆప్తంగా

ఒక విజయం విశిష్ట సంస్కృతిని బింబించేను
ప్రతి ఓటమి స్తబ్ధత నావహింప జేసేను
స్వయం వ్యక్తిత్వంలో మరొకరికి చూపట్టే
జీవన గధాలోల మయిన లక్ష్యం వేరు వేరు

ఒక మనిషి నీడ! ఒక వస్తువు నీడ
ఉన్నంత వరకు దరిద్రాకారంలో పడి ఉండేను
ఖండ ఖండంగా ప్రాణికి విజయం లేకపోలేదు
ఆ తాపంలో చల్లని హ్లాదమయం హెచ్చేను

ఇది స్వేచ్ఛా కవిత్వం! అనుభవ జగన్మయం
మబ్బుల వలె ఆలోచనలు మేధా వలయంలో
ఏ ఉదయం ఎవరూ మరచేది కాదు
ప్రతి మనసు మినీ రవిబింబంలా వెలుగుతూనే

## 114.

ఇది మానస వికసన గీత మభివనం
భౌతిక జీవన చక్రార భ్రమణంలో
ఆశా రూపానికి సాకారంగా తోడ్పడేను
కాలం! నడిపించేను అమాయక గతిలో

తాను నడవ బోయే అవని తెలియదు
మనుషుల వలెనే ! అంతా కొత్తే
చేక్కలు తెలీక పోతే పోనీ
ఉనికిని చూపే రవి శశి తెలియదు

పైకి కనిపించని మనసు ఎక్కడో
అంతరంగ వీక్షణలో నిశ్శబ్దంగా
మనిషి మనిషికి వేరు వేరు జాతకం
అనుకోని విషాద ఘటనలు విసరేను

గజ ఘనులు అశ్వ సతులు బండి రైలు విమానం
ఎన్ని దశలో అన్నిటినీ క్రమంగా దాటిన మానవులు
లక్ష్యంలో పరితృప్తి గమ్యం ఆనందం స్థితిలో విభవం
అదే! మూల భూతమయిన గుణాలచే బంధింపబడీ

దూరాలు మారినా ఘోరాలు హెచ్చినా
మసి అంటని ఉదయ కిరణం సోకనీ
నాటక సుమమాల కారాదు, మరవ రాదు
మనసులు ఎలర్జిలో ఆలోలం కారాదు

ఏ మూలనొ అందు స్వేచ్ఛను కోరేవారే
పద పదం కలిసి ముందుకు పోవలసిందే
ఏ మనిషి అడుగులు శిలలు కావు కానేరవు
ఏ విషయ ఘడియలోను జడత పొందవు

# 115. దృశ్యం

ఎడారిలో కాలి బాటవు అక్కడక్కడ జల దృశ్యం
స్వప్న కంథమయి, మదిలో తాండవ మాడేనా?
మైదానంలో ప్రదర్శనం వాస్తవాకృతులతో
భూమి నలంకరించేను పాయలుగా చీలుతూ

చరిత్ర పుటలలో ముందుగ అక్షరాల కన్న
ఆశల కాలంకార శోభనూ ఎన్నుకునేను
ఏ మనసు జడతకు ఆకారం కాదు
ఏ మాట ఎవరికినీ శిలాక్షరమవదు
దూరం నుండి భూమిపై పరచిన
శిలల వరుస శిలలా శ్రేణిని తలపించేను

ఏ దిశ నుండయినా అందరు స్వేచ్ఛను కోరేరు
పద పదం కలిసి ముందుకు సాగవలసిందే
సృజన స్పందనలో నడతకు ఆకరం కాదు
మనిషి మనిషిలో ఒక్కొక్క ఉదయం ..

పైకి అందంగా కన్పించే అలలు క్షణంలో మారేను
తీరం చేరే దాక ఎక్కడా ఆగవు, ఆగలేవు
జీవితాలు ఎక్కడవక్కడ ఆగవచ్చు
ఘనభూతమై స్థితులను కోరేను కొత్తవి

విజయం ఎవరిని వరించేదీ తెలియని
స్థితిలో మనుషులకన్న దైవానికి ప్రాధాన్యం
విశ్వాసంలో దారిలో కనిపించే శిల
విద్యుదున్మేషం రేఖలతో ఆకర్షించేను

వ్యక్తి స్థాయి నుండి సమాజతలంపై
మార్పులనివార్య లెప్పటి దాకనైనా
సామూహిక శక్తి చేత వికాసం
అందరికీ చెందినదై అవతరించేను

## 116.

ఒక విజయంలో ప్రవాహకత
ఎంత వరకు స్వనించేను
ఒక నిర్భరతలో అనురణనం
ఎంత దాక ధ్వనించేను

రోజు చూచే ప్రకాశ రశ్మలు
సమాజానికి జ్ఞప్తికి తేచ్చే అవసరాలు
ప్రకృతిలోని వస్తు చయమెవరి కోసమంటే
మనిషికి సుఖ సంతోష వికాసాల కోసం

ఎక్కడ కరువయినా దరిద్ర పాలనమే
పరిమితులెవరికి దాటి మీరి పోయినా
ఆరోహణలో ఏ శిక్ష కయిన అర్హులు
ప్రజల మధ్య ఒప్పందం రాజ్యాంగంతోనే

ఈ భూమిపై మస్తక శిఖరంతో మనుషులు
పాదముద్రలో అంకితమయి అలంకృతమయి
పలు విధాల గమనా గమనం సమాజ రూపం
దరిద్ర ఖండాలకు తోడుగ భాగ్య రాసులు రేఖలు

ఏ రోజున కారోజు ఘడియకు రిలీజయ్యేను
జాతక చక్ర భ్రమణంలో నిరంతరం
ఉన్నంతవరకు అనల స్వరం! వర్షా రాగంతో
నిత్యవసంత భావనకయి ఎదురు చూచేరు

అనుక్షణం సృజన మయం ఈ జగత్తు
ప్రతి క్షణం భౌతిక నిర్మాణ పంక్తిలో
ఎవరి శక్తి రక్తి రెక్కల సహాయంతో
కాల మహాపటం పయి యనిశ్చిత దర్శనం

# 117

సమయ సమయం ఏ వేళ నయినా వ్యక్తిలో
పునర్భవం తనలోని గతంపై సమీక్ష పరిశీలనం
వర్తమాన పరీక్షలో అభిప్రాయ భేదాలు విమర్శలు
ఏ పని చేసే వారయినా కొత్త అనుభవం కోరేరు

దివిని గురించి భువిపైన నిశితహేతు దృష్టితో
ఎవరికయిన హృద్గత భావ మనోహరంగా
ప్రాణంలో ఉన్నంతవరకు నిబద్ధమై మనసులు
ఈ దేహానికి జీవన వాస్తవంలో ఉత్సవ సదృశం

ఎన్ని చెప్పినా! స్వతంత్రమైన స్వేచ్ఛా శీలం గురించి
చేతి కందుతుంది! దగ్గరలోని భావ జగం
ఏ బోనో పంజరం ఏ బోను మరొకటో బంధనలో
వ్యూహంలో చిచ్చుబుడ్డి ప్రేలవచ్చు! గాయపడవచ్చు

సాహజ చర్యలలో ఆశారూపాలు విలవిలాడేను
వెలుగుల బల్బులు ఆరిన నిస్తేజం చీకటిలో
ఆశల సంచులతో మనుషులు! ప్రేలే సామగ్రితో
చెదరని ధైర్యంతోనే కోరిక నిపుణత నిరూపణం

ఇంకా ఇంకా బ్రతికి బట్ట గట్ట వచ్చునన్న న్యాయం
నిజంతో కలిసి వినిపించడం కనిపించడం
ఎక్కడో ఎవరిలోనో శాంతి సన్నని గళ స్వనం సాగేను
నిశ్శబ్దంలో మనిషి ఎపుడు తేలేదీ తెలియదు

ఇంటి గడప దాటితే లోనికి వెళ్లి
ఈ ప్రపంచం వేరు, దేనితో మారే ఆలోచన వేరు
గడప దాటి బయటికి వచ్చే కొద్దీ భిన్నభిన్నం
సంకుచితం కన్న విపులతకే ప్రాధాన్యం లౌకికంగా

స్వేచ్ఛా కవిత్వం - XI - 144

# ఆశాబన్ధం

## మినీ కవితలు

మాదిరాజు రంగారావు



2025

రసధుని

సాహితీ పరిషత్తు

శాంతినగర్, హైదరాబాద్-28.

**SWECCHAA KAVITHVAM**

(Free Verse)

**XI - 144 AASHABANDAM**

**XI - 144 ఆశాబన్ధం**

by

Prof. Maadiraju Ranga Rao

© Dr. M. Santhosh Kumar

Y.P. 2025

# ఆశాబన్ధం
# మినీ కవితలు

1. మెరపు వెంట పరుగెత్తే చూపులెన్నో
ఆపైన నడచే పద సమూహమంతగా
ఆ దివికి అనుబంధంతో బ్రతుకులు
జలద పంక్తి నీడలలో గడచేనా?

2. కవితలో ఒదగని విషయ మెచట నున్నది
కవి హృదిలో రవి శశి బింబాల మనోజ్ఞం
పురా సౌధ పంక్తి వెనక నుండి ఎవరెవరో?
చరిత్రలో కనుమరుగయిన గతాన్ని అంటీ

3. ఈ దేశం ఫాల తలంపై వ్రాసిన దేదో అది
బాధా కర పీడాకర మయింది అనుభవ రుచిలో
సునిశిత శోధనలకు గురి అయిన ప్రతి బింబం
విజయాలెన్నో విభవాలన్నీ ప్రతి మనిషిలోను

4. ఒక పీఠం పయిన మోజు! అనల పథం చూపేను
ఒక నైజం పైన రక్తి విమల జగం తిప్పుతుంది
ఒక శాంత వనంలో భ్రమణం ఎప్పటికీ
మనిషిని మరపిస్తుంది పూలు నిలుపుతుంది

5. మనిషి శక్తి కతీతమయిన కరువులు వరదలు
మృత్యు ముఖం తోనే కనబడేను అందరికీ
దరిద్ర మదిలో నిదురించే అగ్ని పర్వతం
ఏ వేళ నయిన ప్రేల వచ్చు గాయ పరచవచ్చు

6. శిశిరం వస్తుంది! నిలువునా త్యాగ మూర్తిలా
వర్షం వస్తుంది ! కష్టంలోను సంతోషంగా
గ్రీష్మం వస్తుంది! చండ వీర విజయంగా
వసంతమొ! ఓటమి లేని చోటును వదలదు

7. విలువలు సమభావన తృప్తి రేఖపై
తమ జీవన దర్శన కళతో స్నేహపదంగా
ప్రణాళికలలో నుండి తొంగి చూచేనా?
ఇది ఆధునిక జగత్తుకు అభినవ తేజం

8. దేని కోస మెవరి కోస మాగదు కాలం
దీని నాపే దొక కవితయె అక్షర చేతన
ఎవరికి ప్రియ మయినది వారికి అమరం
తరం నుండి తరాని కనుభవ పరంపరలు

9. గగనం పలు రంగులలో వివిధ వేళలలో
పలు జాతుల మొక్కలతో వసుధ ప్రకృతి
పరిణతులకు చేరుకొనే దశ ఒక మనిషిలో
అయినా ప్రభ్రష్ట స్థితు లెపుడో తప్పనివీ

10. అధికారం పదవి ధనంకై హేతువు కతీతంగా
తగనివి చాలనివి గుర్తులతో అరచేతులతో
తమకు తెలియని "కర్మ" కు కట్టివేసి
నాటకాన్ని కాదనే సాహస మెవరిలో

11. చీకటి గర్భంలో తల దాచుకునే రెందరో
ఇంటికి ముక్కు పుడకలా ఆభరణం
వెలుగుల తళుకులతో విషమ వేళలో
తన ఇంటికి దారిని గుర్తిస్తే చాలు

12. ఇప్పటికీ వివిధ దేశ గుహా నిలయాలలో
కొండల స్థలాలలో పలు జాతులు
అడవులతో ఏకమయిన బ్రతుకులతో
పేరుకు మనుషుల వింతలు శూన్యంలో

13. ఆశ్చర్యంగా ఉన్న వాస్తవ దృశ్య రహస్యం
ఆరోహణ మధిరోహణ మనంతమై కవితలో
ఇది ఎప్పటిదో ఇపుడు సరికొత్తగా
కను చూపు కలంకార కళయా ప్రశ్నతో

14. మానుష సంస్కృతులకు క్షతమా?
అనిశ్చయ స్థితిలో దారుణమైన నిజం
అడవులలో ఊరు బయటకో
విసర బడిన మానుష దేహా తతులు

**15.** రారానీ రాజ్యాలు! ప్రభువులు నియంతలు
ఒరిగిన దంతంత మాత్రమే! కంటి తుడుపులు
చరిత్రలో నిశ్శబ్దం! ఛేదింప బడే నంతట
పుట పుటలో రక్త సిక్తమయి అక్షరాలు

**16.** కంటికి కనిపించని గాలి అనుభవ స్పృహలో
స్పర్శామాత్రంగా అనుభూతి మయమైన
వెలుగు ముఖం విజయ కళా భావనతో
ప్రజలను ముందుకు నడిపించేను

**17.** మనిషి మనసు గాఢ నిద్రలో తప్ప
నిస్తబ్ధంగా ఖాళీగా ఉండే దెపుడు?
స్త్రీ పురుష విశిష్టతలతో సమాజం
ప్రకటిత మవుతుంది! చిరు భేదాలతో

**18.** ఎవరి కెవరు ప్రత్యామ్నాయం కాదు బ్రతుకులో
అనుభవ వశమయి ప్రత్యేకతలను పొందేను
పలు రంగుల దుస్తులతో మనుషులు ! ఒకటే
తమవైన తీరులతో వేరు వేరుగా అంతట

**19.** సృజనలో కవి పాత్ర మౌలికంగా భిన్నం
సమాధానంలో మరో విధంగా నవమై బలమై
భౌతిక మానస స్థాయిలలో కలిసిన పరివర్తనం
సమాజ బంధువుగా కోరిక నెరవేరేదవుతూ

**20.** మట్టిపై నివాసమనీ, బ్రతుకుల హేతువనీ
మనిషి మనిషిలో సుందర భావ ప్రపంచం
నెలకొనేను ఇది తన స్వంతం ఎప్పటికీ
మట్టి నుండి గాలిలోకి యశో మయం

**21.** పయనంలో దారి ఏది పట్టినా
చేరేది చివరకు ధాత్రి హృదయమే
ఎన్ని దిశలు! ఎన్ని స్థలాలు తిరిగినా
ఎవరితో పనిలేనిది పవన వాహనమె!

**22.** గగన విహార వాంఛ తీరినా
మానవ పరిపూర్ణత కయి
వేచి ఉండ వలసిందే కృషిలో
విజయ భావ సక్రియతో నిరతం

**23.** ఎంత కాలం జలాలలో గడిపేరు
ఎంత సమయం మబ్బులలో తిరిగేరు
ఒడ్డుకు రావలసిందే, భూమిపై
మన వలసిందే విషమ తలంపై ఆపై

**24.** పేదరికం బ్రతుకులు ధూళి పొరలలో
చెట్టు నుండి రాలిన పూవో! ఫలమో!
ఇంతలో ప్రాణి వచ్చి మరొకటి వేగంగా
ఎత్తుక పోయేను కనబడకుండా పొదలలో

**25.** ఎప్పటివో ఈనాటికి విజయ మెరుగని అదే స్థితి
చుట్టూ అలముకొన్న ఆర్ద్రతతో పర్వత శిలలు వలె
నిర్భాగ్యులు దౌర్భాగ్యులు అనాథలు చిన్ని గుంపులుగా
ఉలి శబ్దం కయి నిరీక్షణంలో మౌనాకృతులెప్పటివో

**26.** ఏది సబబు? ఏది కాదు? ఏది ఓటమి? ఏది విజయం
ఎవరికి? వ్యక్తి నిష్ఠం నుండి మును ముందుగా
ఆపై సమాజ పరమయి చరిత్ర కెక్కవచ్చు
సందేహం అనిశ్చయం ! అడుగడుగున సమస్య జటిలంగా

**27.** జలధి లోతు తెలిసిన మనిషి
గిరి శిఖరం ఎత్తున కెగసి
తోడుగ మనిషిలో మనో జగం
తెలిసింది శూన్య భ్రమణం

**28.** కవి కవిలో మనో జగాలెన్నో
కృతి కొక భూమిక నిరంతరంగా
గగనంలో రవి బింబ మొకటే! అదే మళ్ళీ
అదీ! పగలు రాత్రి కూడ కవిలో నవ్యం

**29.** పలు రంగుల పూలతో పండ్లతో పర్యవపాన రుచులతో
చారిత్రక భూమికలో సామాజిక పరివర్తన వికాసం
వైవిధ్యంతో వైరుధ్యంలో భౌతిక జీవన లౌకికం
వైమనస్యం లేని వైషమ్య మెరగని సమ సమాజ దార్శనికం

**30.** ఆధునికంలో అన్నార్తులు హృదయ రాగం వినిపించేరా?
వచ్చే తరాల భవిష్యకథను మోదకరం చేసేరా?
ప్రేమ సహన శాంతి రుణ వర్ణ చిత్రాలతో దృశ్యాలు
ఆర్త జీవితాలు కళాత్మకాలుగ తీర్చబడేనా?

**31.** మనుషుల మౌన శాంత భావన నీడన
వెనక కనబడకుండా సమర మతుల విభవం
ఇది చల్లని చీకటి నిలయ స్థానం
ఈ గుప్త బంధం, అందరికీ తెలిసిన వాస్తవం

**32.** గాలికి ఊగే కొమ్మల ఊహలతో ఒకటయితే
నీటిలో ఈదే, గాలిలో ఎగిరే ప్రాణులతో కొన్ని
భూమిపైన నడచే మనుషులతో మరొకటి ప్రత్యేకం
దేని ప్రయోజన పర్వం దానికి సునియతంః

**33.** మనిషి కథ ఎక్కడిది? ఎంతవరకు ? ఏమని?
ఈహలలో ఊహలతో మొదలయి ఆలోచనలో సాగేను
వివిధ ప్రకారాల ప్రకాశాలతో నిండుతూ తొలగుతూ
ఘటనలలో బాధలొకటే! వ్యధా కలనాలు వేరు

**34.** అవసరానికి ముక్కలుగా చీలిన సందర్భాలతో
నిజాలు కప్పబడి పలు రంగుల దుస్తులలో
భాషా భేదాలతో అనుభూతి ప్రసారాలతో
రజ్జు సర్పభ్రాంతులలో ఎండలలో నీరు భ్రమలతో

**35.** గ్రహాంతర యానంలో ఉజ్వలమైన చరిత్రతో
మనిషిని సహజోద్గమనం ఉన్మీలనం కావించేను
గగన విహారంతో విజ్ఞాన శాస్త్ర సాంకేతిక పరం
ఎన్నిటికో అతీత శక్తులతో మేధను బులిపించేను

36. కవితలో ఎన్నిటికో సృజన సూత్రం నిలయమై
నవతలో దీని కిదే సాటిగా పోటీగా
ప్రతిభా జనకంగా దేశ నిర్మాణ పరంగా
సహస్ర దళ మహా పద్మంలా గగన ప్రకాశంః

37. కవితలో ఎన్నిటికో! అనల పరీక్షలు ఒకటొకటీ
విమర్శ శిఖలచే! దగ్ధమయ్యేనా? బయట పడేనా?
ఉదయ స్వర్ణ ప్రతిమొ, వెన్నెల రాజతమొ మరొకటొ
ఏదయినా హృది స్పందనదే! రాజ్యం! భోజ్యం

38. పర రాజ్యంలో శత్రువు నగరం దహనం విజయం
ఏ ప్రమాణ గుణాలపైన ధర్మం న్యాయం తూకం
ఏ సంస్కృతి తలుపులు తెరవబడి నిరతం
దీనికి రక్షణ కవచాలయ్యేను చరిత్రలో

39. రుతువులు వస్తాయి పోతాయి మేలును చేస్తాయి
ప్రభావ ముద్రలతో జీవితాల్ని పాలిస్తాయి
మనుషులు వస్తారు పోతారు మిగిలేది కాల ఖండాలు
సమాజ రుచి బాగు ఓగు కథలతో గాథా శ్రవణీయం

40. అనల రేఖలతో వేదనలేని చిత్రాలతో ఎప్పటికీ
ఇది జల బిందు ధారలతో అవశ్యమైన దెన్నటికీ
ఎక్కడి కక్కడ ఏదో పేరుతో ఆక్రమణలతో నివాసాలతో
రణం పణం రుణం బల సంపదతో జీవితాలు

41. చతుష్షష్టి కళల సమన్విత మీ సుదీర్ఘ జీవితం
నిజ భావన గుణ విలోల వికాస ప్రసారాలతో
అస్తితలు! సమూహ శక్తితో సమాజ రూప సంస్కృతితో
అక్షర బిందు సహయోగంతో అమృతాయమానం

42. తన శత్రువు పరరాజ్యం నగరం దహనంతో విజయం
ఎవరి కారణమైదయినా ఎవరి హృదయ కమలం
ప్రభాత బంధువుగా దీవెన లెవరివి ఫలించేనో
మనిషిలో ఆత్మ తేజం బూది వేదికి మురిసేరా?
మనసులో "శాంతి" చక్రం స్వర్ణ చేతన విరిసేనా?

## మాదిరాజు రంగారావు కృతులు - 1953-2025

### A) స్వేచ్ఛా కవిత్వం

### ❖ I.స్వేచ్ఛా కవిత్వం - మొదటి సంపుటం రచనా కాలం 1953 - 2002

**i. స్వేచ్ఛా నవం :** 1. మానవీయం 2. పడగెత్తిన ఉదయం 3. ముక్తధాత్రి 4. ఇది వియత్నాం 5. యుగ సంకేతం **ii. 6. ఆవాహనం iii. 7. ముక్తకాలు. iv. సమయ దర్పణం :** 8. నాలో ప్రవహిస్తోంది నది 9. నాకు జ్ఞాపకముంది **v. 10. కిర్మీరం** 11.మనోభూమికలు **vi. వర్తమానం స్క్రీన్ పై :** 12. వెలుగులో ఈ నేలపై 13. మేల్కొన్న ఈ సమయం 14. శబ్దమయి ప్రాణమై 15. అగ్నిమయం జీవితం 16. కాలాన్ని నిలిపి క్షణం 17. ఈ తరం స్వరచిత్రం 18. అశాంతి ఆర్కెస్ట్రా 19. వర్తమానం స్క్రీన్‌పై **vii. 20. అగ్ని నుండి ఆనందానికి viii. ఈ శతాబ్ది రెక్కలపై** 21. జైలు కార్నర్ నుండి 22. ప్రయాణం నుండి ప్రయాణం 23. డైరి దర్పణంలో 24. ఈ శతాబ్ది రెక్కలపై 25. శాంతి స్వప్నం **ix. అగ్నిపీతం** 26. క్రాస్ ఫైర్ 27. సీజ్ ఫైర్ 28. నేడు రేపు మధ్య **x. 29. కిరణ పథం** 30. స్వేచ్ఛకు సిగ్నెల్

### ❖II. స్వేచ్ఛా కవిత్వం - రెండో సంపుటం రచనా కాలం 2003 - 2012

31. అభిషేకం 32. ఆగమనం 33. ఎప్పటికీ కొత్తే 34. సృజన దర్శనం 35. మరో వైపు 36. హృదయ మేఘం 37. సమకాలీనం 38. అభినవ యానం 39. ఆత్మ బంధం 40. సృజన మేఘం 41. ఉగ్ర చరణం 42. సవారంభం 43. గిఫ్ట్ ప్యాకెట్ 44. నవ దర్శనం 45. పునర్దర్శనం 46. నడిచే వెలుగు చుట్టూ 47. అపూర్వ 48. అజ్ఞాతం నుండి 49. రోజు వస్తుంది 50. ఉద్యమ చరణం 51. ఆల్బంలో ప్రజాస్వామ్యం 52. అద్దంలో ప్రజాస్వామ్యం 53. ప్రవాహంలో ప్రజాస్వామ్యం

### ❖III.స్వేచ్ఛా కవిత్వం - మూడో సంపుటం రచనా కాలం 2013-2015

54. ఖడ్గం కన్నీరు కార్చదు 55. చార్ ధామ్ 56. ఆల్ ఇన్ వన్ 57. ఉద్యమ పథం 58. అడవిలో ఆయుధం 59. చెదరిన ప్రజాస్వామ్యం 60. గాయ పడిన ప్రజాస్వామ్యం 61.ఈనాటి నిజం 62. ఇంకా బహు దూరంలో ప్రజాస్వామ్యం 63. సంస్కృతి & హృదయం నుండి 64. తెలంగాణ స్వరం, ఆత్మబంధం

### ❖IV. స్వేచ్ఛా కవిత్వం - నాలుగో సంపుటం రచనా కాలం 2015 నుండి 2018

65. వర్తమాన స్వనం 66. లైన్ క్లియర్, 67. వర్తమాన వాస్తవం 68. వర్తమాన లహరి 69. వర్తమాన యానం 70. వర్తమాన సంకేతం 71. ఇదే దారి 72. నవ మానవం 73. ప్రపంచీయం 74. హృది కిటికి నుండి 75. కార్నర్ కవితలు

### ❖V. స్వేచ్ఛా కవిత్వం - ఐదో సంపుటం రచనా కాలం 2017 నుండి 2019

**ఇది జీవితం :** 76. ప్రశ్నలతో ఇప్పటికీ 77. బ్రతుకులో కవితయై 78. గమ్యంపై గురితో 79. అస్మితలు, అస్తితలు 80. వాస్తవ చక్రంపై 81. ఎవరి దారి వారిది 82. అశాంతి పరిచయం 83. కవిత నా ఆత్మ 84. కాలం కప్పులో 85. నిప్పు రెక్కలపై 86. సమాప్తి కాదు 87. కాలానికి కృతజ్ఞతలు 88. సమయ పథం 89. ఇది అందరిదీ 90. సమాంతరం 91. ప్రాణం కన్న మిన్న 92.

వర్తమానం ఆనవాలు 93. నీడ నుండి వెలుగులోకి 94. అక్షర ముకురం 95. జీవితం స్వతంత్రం 96. కాలంతో నేను 97. కర్తవ్యంలో కవిత

**❖VI. స్వేచ్ఛా కవిత్వం – ఆరో సంపుటం రచనా కాలం 2019 నుండి 2020**

98. ఏది కవిత 99. వర్తమానం ముందుకే 100. మార్పుకు సిగ్నల్ 101 కవిత ప్రభుతతో 102 హృదయ దర్పణం 103. నేను నేనే 104. స్వేచ్ఛలో స్వతంత్రం 105. భవితకు సంకేతం 106. అక్షరంలో స్వేచ్ఛ – సమాజ యానం 107. స్వేచ్ఛలో బంధనం 108. కాక్‌టెయిల్

**❖VII. స్వేచ్ఛా కవిత్వం – ఏడో సంపుటం రచనా కాలం 2020 నుండి 2022**

109. రేపటికి రిజర్వులో 110. అక్షతం 111. లాక్‌డౌన్ 112. వర్తమానం మెట్లమీంచి 113 అజేయం 114 ఈ వారం కవిత 115. గుడ్ బై 116. అక్షర హృదయం 117. గాయ పడిన శాంతి 118. వార్తలో కవిత 119. నిప్పులపై మేఘం 120. తెలియని వాస్తవం

**❖VIII. స్వేచ్ఛా కవిత్వం – ఎనిమిదో సంపుటం రచనా కాలం 2022 నుండి 2023**

121. మార్నింగ్ వాక్ 122. విప్లవ ప్లవనం, స్వేచ్ఛలో మనోజ్ఞం 123. అదృష్టం 124. మేల్కొన్న కవిత 125. ఆగని పయనం 126. కవిత్వమొక థెరపి, తెలంగాణ స్వరం

**❖IX. స్వేచ్ఛా కవిత్వం – తొమ్మిదో సంపుటం రచనా కాలం 2023**

127. హృది నుండి హృదికి 128. రౌండ్ టేబుల్ 129. మానస తంత్రులపై 130. సరికొత్తగ 131. ఆశానవం 132. మౌనం మాట్లాడుతుంది 133.శిల నుండి రసాకృతి 134. అశాంతి చక్రంపై 135. మేనిఫెస్టో

**❖ X. స్వేచ్ఛా కవిత్వం – పదో సంపుటం రచనా కాలం 2024**

136. కవిత సర్వ స్వతంత్రం 137. ఇది మలి తెలంగాణ 138. నిజయానం – (బొన్సాయ్ అనంతం) 139. స్వేచ్ఛామేఘం, మెరపులు తలపులు 140 స్వేచ్ఛా పవనం

**❖ XI. స్వేచ్ఛా కవిత్వం – పదకొండో సంపుటం రచనా కాలం 2025**

141. జీవన దర్శనం 142. అద్దంలో అనల చిత్రం 143. ముక్తకాలు 144. ఆశాబన్ధం

**B) పరిశోధన – సమాలోచనం**

1. కవిత్రయం సృజనకళ (సిద్ధాంత గ్రంథం) 2. నవల స్వరూపం 3. పరిశోధనా స్వరూపం 4. అధికార భాష 5. అనువాద కళ 6. దాశరథి కవితా సమాలోచనం 7. ఆలోకనం 8. సమదర్శనం 9. సృజన రూపం–మానవీయ భావన 10. సృజన చేతన–భావ రూపాలు 11. Facets of to Free-verse 12. శ్రీశ్రీ మహా ప్రస్థానం–సమాలోచనం 13. రామాయణ కల్పవృక్షం–సృజన చేతన 14. స్వేచ్ఛా కవిత్వం ప్రజాస్వామ్య దర్శనం 15. స్వేచ్ఛా కవిత్వం – మానవీయ దర్శనం 16. స్వేచ్ఛా కవిత్వం–సహృదయ స్పందనం 17. గురజాడ ఆధునిక చేతన (2013) 18. కవితా సమాలోచనం–2017 19. కవితల సమాలోచనం 2019 20. సాహిత్య విమర్శ వ్యాసాలు

## సంక్షిప్త పరిచయం



మాదిరాజు రంగారావు గారి జననం జూన్ 8, 1935న పండితాపురం గ్రామం, ఖమ్మం, తెలంగాణ రాష్ట్రం. మాదిరాజు రంగారావు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యను పూర్తి చేసి నిజాం కాలేజీ ఉస్మానియా యూనివర్సిటీ (O.U), హైదరాబాద్, తెలంగాణలో చేరారు. మాదిరాజు రంగారావు తెలుగు మరియు సంస్కృత సాహిత్యంలో M.A. సంస్కృతం 1960 (O.U), M.A. తెలుగు 1962 (O.U), Ph.D. తెలుగు 1966 (O.U) మరియు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యు.జి.సి, UGC) యొక్క పరిశోధనా పండితులు.

డాక్టర్ మాదిరాజు రంగారావు ఆంధ్ర మహాభారతం మరియు ఆంధ్ర మహాభాగవతం యొక్క విమర్శనాత్మక సంచికా సంపాదక మండలిలో సభ్యులుగా ఉన్నారు. 1964లో హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు విభాగంలో డాక్టర్ రావుకు మొదటి విద్యా సంబంధ నియామకం లభించింది. ఆ తరువాత తెలంగాణలోని వరంగల్‌లో ఉన్న కాకతీయ విశ్వవిద్యాలయంలో ఆచార్యులుగా, బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్మన్‌గా మరియు డీన్‌గా సుదీర్ఘ కాలం పనిచేశారు. ఆచార్య రావు యు.జి.సిచే మంజూరు చేయబడిన రెండు ప్రధాన పరిశోధన ప్రాజెక్ట్ గ్రాంట్‌లకు మరియు భారత ప్రభుత్వ మానవ వనరుల శాఖ, న్యూఢిల్లీచే స్పాన్సర్ చేయబడిన ఒక పరిశోధన ప్రాజెక్ట్ గ్రాంటుకు ప్రధాన పరిశోధకులుగా ఉన్నారు. ఆచార్య రావు 'రసధుని సాహితీ పరిషత్తు' అనే సాహిత్య సంస్థకు వ్యవస్థాపకులు మరియు అధ్యక్షులుగా ఉన్నారు. ప్రముఖ కవి, రచయిత మరియు సాహిత్య విమర్శకులైన ఆచార్య మాదిరాజు రంగారావు, సాంప్రదాయ సాహిత్యం, ఆధునిక కవిత్వం మరియు విమర్శతో సహా తెలుగు సాహిత్యం యొక్క వివిధ ప్రక్రియలకు విస్తృతంగా సేవలనందించారు. మాదిరాజు రంగారావు గారు తమ స్వేచ్ఛా కవిత్వం మరియు సాహిత్య విమర్శ రచనల ద్వారా సమకాలీన ఆధునిక తెలుగు సాహిత్యంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారు. ప్రముఖ పత్రికలైన భారతి, స్వతంత్ర, స్రవంతి, జయంతి, ఆకాశిక, ఆంధ్రపత్రిక, ఆంధ్రప్రభ, ఆంధ్రజ్యోతి మరియు ఆంధ్రభూమి వంటివి, మాదిరాజు రంగారావు గారి సృజనాత్మక రచనలను క్రమం తప్పకుండా ప్రచురించాయి.

ఆచార్య మాదిరాజు రంగారావు కవిత్వానికి మూల స్తంభం మానవతా ఆదర్శాలు మరియు శాంతికి ప్రతీకగా నిలిచే ప్రజాస్వామ్య దృక్పథం. ఇదే వారి స్వేచ్ఛా కవిత్వానికి ఆయువు పట్టు. మాదిరాజు రంగారావు గారు స్వేచ్ఛా కవిత్వ ప్రక్రియలో సాగించిన ప్రస్థానం వారి విశిష్ట వ్యక్తిత్వం, సామాజిక స్పృహ, మానవతా భావాలు, ప్రజాస్వామ్య సామ్యవాద సామరస్య దృక్పథం మరియు శాంతి సందేశం ద్వారా సుసంపన్నమైంది. మాదిరాజు రంగారావు గారి 'పరిశోధన మరియు సాహిత్య విమర్శ' రచనలు సాంప్రదాయ సాహిత్యం, సాహిత్య ఇతివృత్తాలు, భావజాలాలు, మానవ అంశాలు మరియు సార్వత్రిక దృక్పథం యొక్క సృజనాత్మక మరియు కళాత్మక విశ్లేషణపై దృష్టి పెడతాయి. తన సుదీర్ఘమైన మరియు అత్యంత ఫలవంతమైన సాహిత్య జీవితంలో, ఆచార్య మాదిరాజు రంగారావు యొక్క సృజనాత్మక రచనలు జూన్ 21, 2025న వారు కాలధర్మం చెందిన నాటికి 'స్వేచ్ఛా కవిత్వం' పై 150కి పైగా, సాహిత్య విమర్శపై 20కి పైగా, మొత్తం సుమారు 170 పుస్తకాలుగా వెలువడ్డాయి.

## BRIEF SKETCH



Madiraju Ranga Rao was born on June 8, 1935, in Pandithaapuram village, Khammam, Telangana. Madiraju Ranga Rao completed High School Education from Govt. High School, Khammam and joined Nizam's College Osmania University (O.U), Hyderabad, Telangana. Madiraju Ranga Rao was a student of Telugu and Sanskrit literature, obtained M.A. Sanskrit 1960 (O.U), M.A. Telugu 1962 (O.U), Ph.D. Telugu 1966 (O.U) degrees and was a research scholar of the University Grants Commission (UGC).

Dr. Madiraju Ranga Rao was a member of the Editorial Board for the critical editions of Andhra MahaBharatham and Andhra MahaBhagavatham. Dr. Rao's first academic appointment in 1964 was with the Department of Telugu, O.U, Hyderabad, then a long tenure at Kakatiya University, Warangal, Telangana as Professor, Chair Board of Studies, and Dean for Faculty of Arts followed. Prof. Rao was the Principal Investigator on two major research project grants awarded by UGCand one research project grant sponsored by the Department of Human Resources, Govt of India, New Delhi. Prof. Rao was the Founder and President of 'Rasadhuni Sahithi Parishath' literary organization.

Prof. Madiraju Ranga Rao, an acclaimed poet, writer and a literary critic, contributed extensively to various literary genres of Telugu literature including classical literature, modern poetry, and criticism. Prof. Rao established his niche in contemporary modern Telugu literature through his literary works in 'Free Verse'(Swecchaa Kavithvamu) and Literary Criticism. Popular journals published his creative writings on a regular basis and this list includes Bharathi, Swathanthra, Sravanthi, Jayanthi, Akashik, AndhraPathrika, AndhraPrabha, AndhraJyothi, AndhraBhoomi and several others.

Central to Prof. Madiraju Ranga Rao's poetic purpose was humanistic ideals and a democratic ideology that symbolized peace. This was the very essence of his 'free verse' poetry. Prof. Madiraju Ranga Rao's journey in the genre of 'free verse' poetry is enriched by his unique personal spirit, social consciousness, humanitarian feelings, a democratic ideology, and a message of harmony. A substantial number of Prof. Rao's contemporary modern 'free verse'poetic works are based on his creative mindset pertinent to historical development, existing situations, social realism, element of reason and reform, humanistic sentiment with a sign of peace and harmony. Prof. Rao's 'literary criticism' works focus on creative and artistic analysis of classical literature, literary ideologies, human elements, and universal outlook. During his long and highly productive literary career, Prof. Madiraju Ranga Rao's creative writings culminated in more than150 books on 'free verse' poetry and over 20 books on 'literary criticism' – a total of about 170 books – published until his departure on June 21, 2025.

9 789356 792760